www.vaaradhionline.com

కాకలుతీరిన యోధుడు

రెండవ భాగము

రచన:

నికొలాయ్ ఓస్ట్రోవ్స్కీ

అనువాదం:

మహీధర రామమోహనరావు

విశాలాంధ్ర ప్రచురణాలయం

విజయవాడ.

ప్రచురణ నెం 289
ప్రథమ ముద్రణ
శ్రావణం, 1880
(సెప్టెంబరు, 1958)

సర్వహక్కులు
ప్రచురణకర్తలవి

www.vaaradionline.com

వెల : రు. 4-00

వైశ్యరత్న ప్రింటింగ్ వర్క్స్,
విజయవాడ-1.

HOW THE STEEL WAS TEMPERED

By

NIKOLAI OSTROVSKY

www.vaaradionline.com

www.vaaradhionline.com

ప్రకరణం 1

అర్ధరాత్రి అయింది. ఆఫీసు టామ్‌కూడా గణగణ లాడుతూ డిపోకు వెళ్ళిపోయింది. చంద్రకాంతి కిటికీలోంచి పక్కమీద పడుతూంది. మిగిలిన గదిఅంతా చీకటి. మూల నున్న టేబిల్‌మీద టేబిల్‌లైటు కిందకాంతి పళ్ళెంలో పోసి నట్లు గుండ్రంగా పడుతూంది. ఆ వెలుతురులో నోట్‌బుక్ తెరిచి, దానిమీదికి వంగి రీటా వ్రాస్తూంది. సూదిలాచెక్కిన పెన్సిలు అక్షరపంక్తుల్ని విడిచిపెడుతూ జరిగి పరుగెత్తు తూంది.

మే, 24.

"నా భావాల్ని కాగితంపైన పెట్టడానికి మరోమారు ప్రయత్నిస్తున్నాను. మధ్యని ఎన్నోరోజులు వెళ్ళిపోయేయి. గడచిన పర్యాయం వ్రాసి అప్పుడే ఆరువారాలు జరిగి పోయేయి. కాని, చేయగలదేముంది ?

డైరీ వ్రాయడానికి వ్యవధి ఎక్కడ ? అప్పుడే అర్ధ రాత్రి అయిపోయింది. ఇంకా రాస్తూకూర్చున్నాను. నిద్ర రావటమేలేదు. కామ్రేడ్ సెగాల్ వెళ్ళిపోతున్నాడు. ఆయ నింక సెంట్రల్‌కమిటీలో పనిచేస్తాడు. ఆవార్త మాఅందరికీ

బాధకలిగించింది. ఆయన మహాగట్టి పిండం. ఆయనతోకలసి పనిచేయడం కూడా అందరికీ ఎంత ఉపయోగకరం అయిందో ఇంతవరకూ మాకు తెలిసిరాలేదు. ఆయన వెళ్ళిపోతే గతి తార్కిక భౌతికవాద తరగతులు జరగవు. మేము ఎంతవరకు వచ్చేమో ఆయన నిన్న పరీక్షించేసు. అదయ్యేసరికి ఇంచు మించు తెల్లవారింది. అది పూర్తిఅయ్యేవరకూ మేము అక్కడే వున్నాం. గుబ్బిన్నయా కామ్‌సోమాల్ కమిటీ కార్యదర్శి అకిమ్, ఆపాదమస్తకం వాడు టప్టా ఇద్దరూ వచ్చేరు దానికి. టప్టా గర్వం, సర్వజ్ఞత్వంచూస్తే నాకు మహామంట. పార్టీ చరిత్ర విషయంలో ఒక ఘట్టంమీద చర్చవచ్చినప్పుడు పావెల్‌కోర్చాగిన్ ఆతని నోరు మూయించేడు. అదిచూసి సెగాల్ బ్రహ్మానందపడ్డాడు. ఈ రెండు నెలలూ బాగా గడిచేయి. ఫలితాలంత బాగున్నప్పుడు పడ్డకష్టం కనిపించదు. మిలిటరీపీరియడ్ స్పెషల్ డిపార్టుమెంటుకు జకరయ్‌ను బదిలి చేస్తున్నారట. ఎందుకో?

"సెగాల్ తన శిష్యుణ్ణి నాపద్దకు పంపించేడు. "నేను పని మొదలుపెట్టేను. దానిని నువ్వు పూర్తిచెయ్యాలి." అన్నాడాయన. "మధ్య ఆపెయ్యకు. మీయిద్దరి ఒకరినుంచి మరొకరు నేర్చుకోగలది బోలెడంత వుంది. ఈ కుర్రాడు ఇంకా దారిలోపడలేదు. దుందుడుకుతనం ఎక్కువ. ఆవేశంలో పడి కొట్టుకుపోతాడు. అతనిని దారిలోపెట్టాలంటే నీకే చేతనవును. రీటా! మరిచిపోకు. ఎప్పుడేనా వ్రాస్తూండు, మాస్కోలోనే వుంటాగనక."

"ఈవేళ సెంట్రల్‌కమిటీ సోలోమెన్‌స్కీ– జిల్లాకమిటీకొక కార్యదర్శిని పంపించేరు. ఆతనిపేరు జార్యూ. ఆతడిని నే నిదివరకే ఎరుగుదును.

డిమిట్రీడుబావా రేపు కోర్చాగిన్‌ను తీసుకువస్తాడు. డుబావా అంతపొడుగూ, పొట్టీగాదు. మంచి బలమైనవాడు. 1918 లో కామ్‌సోమూల్‌లో చేరేడు. 1920 నాటినుంచీ పార్టీ సభ్యుడు. 'కార్మికప్రతిఘటన' సంఘానికిసంబంధించినవాడనే కారణంతో కామ్‌సోమూల్ జిల్లాకమిటీనుంచి బహిష్కరించబడిన ముగ్గురిలో ఆతనొకడు. ఆతడిని దారిలోకితేవడం మహా కష్టం అయింది. ఆతడో అనంతజిజ్ఞాసువు. పాఠం జరుగుతున్నంతసేపూ ప్రశ్నలతో విసిగించేసేవాడు. మాట జరగనిచ్చేవాడుకాదు. పాఠం పక్కదారులుపట్టేది. నా దగ్గరే చదువుతున్న ఓల్గాయురెనేవాకూ ఆతనికీ అసలుపడేదికాదు. మొట్టమొదటిరోజునే ఆతడు మెను ఎగాదిగాచూసి వ్యాఖ్యానం ప్రారంభించేడు.– "నీ వేషం ఏంబాగులేదమ్మాయి! అడుగున చర్మంవేసి కుట్టిన పాంట్సు, బుడెన్నీటోపీ, కత్తీ, నీ వేషానికి సరిపడతాయి. నీ ఈ వేషంతో మగా కాకుండా, ఆడదీకాకుండా వున్నావు"–అన్నాడు.

"ఓల్గా ఘుంయ్‌మంది. తప్పేముంది? నేను కలగ చేసుకోవలసివచ్చింది. డుబావా కోర్చాగిన్ స్నేహితుడల్లే వుంది... చాలీపూటకి. ఇక పడకేస్తా."

*　　*　　*

సూర్యుని ఎండవేడికి నేలంతా బీటలు వారిపోతూంది. రైల్వేప్లాట్‌ఫారాలను కలిపే ఓవర్ బ్రిడ్జిమీది రైలింగులు మట్టుకుంటే చుట్రుమంటున్నాయి. ఆ ఎండవేడికి నీరసపడిపోయి కాళ్లుఈడ్చుకుంటూ జనం వంతెనఎక్కి దిగుతున్నారు. వారంతా రైలుప్రయాణీకులేకాదు. రైల్వే కాలనీజనం పట్టణంలోకి పోయేటందుకదే దారి.

మెట్లమీద దిగుతూ పావెల్ రీటానుచూసేడు. ఆమె ముందే స్టేషనుకొచ్చి వంతెనపద్ద నిలబడి వస్తున్నవాళ్ళని చూస్తూంది.

ఆమెదగ్గరవరకూవచ్చి పావెల్ ఆగేడు. ఆతనిని రీటా చూడలేదు. ఆతడు ఆమెవంక పరీక్షగానూసేడు. చారలబ్లౌజ్ చౌకబారు నీలిరంగుగుడ్డతోకుట్టిన గౌను వేసింది. మెత్తని తోలుజాకెట్టు భుజానవుంది. ఎండలో తిరగడంచేత నల్లబడిన ముఖం, చుబ్బులావున్నజుట్టు, ఆ ఎత్తినతల, ఎండపొడలో చిట్లించినకళ్ళు చూస్తూంటే తన మిత్రురాలూ, ఉపాధ్యాయురాలూ అయిన ఈమె జిల్లాకామ్సోమాల్ కమిటీ బ్యూరో సభ్యురాలేగాక ... ఆ ఆలోచనతట్టగానే ఆతడు తన 'పాపపు' ఆలోచనలకు విసువుకొన్నాడు. ఆమెను పిలిచేడు.

"గంటనుంచి నిలబడ్డా నువ్వుచూడనేలేదు. రా. మన బండి వచ్చింది."

ఇద్దరూ ప్లాట్‌ఫారంమీదికివున్న గేట్ద్వారా ప్రవేశించేరు.

కామెసోమాల్ జిల్లామహాసభకు రీటాను ప్రతినిధిగానూ, ఆమెకు సహాయంగా కోర్సాగిన్‌నూ గతదినం గుబ

ర్నియా కమిటీ నియమించింది. దానికి బయలుదేరేసరికి బండి ఎక్కాలి. ఆ రోజుల్లో రైలు ఎక్కడంఅంటే అంతితంలో లేదు. అసలు రైళ్ళు రావడమే అరుదు. ఒకవేళ వచ్చినా అయిదుగురితోకూడిన ఓకమిటీ దానిని దఖలుపరచుకొనేది. వాళ్ళకా అధికారం ఎవరిచ్చేరో తెలియదు. మొత్తంమీద ఎవర్నీ ప్లాట్‌ఫారమ్‌మీదకేనా రానిచ్చేవారుకాదు. వాళ్ళ మనుష్యులు గేట్లలో కాపలాపుండేవారు. అదివరకే బండికిక్కిరిసివుండేది. కొత్త జనం ఎందరో ఎక్కడం సాధ్యంకాదు. కాని, దిగబడేవారు ఎవరు? ఎవరికివారికే తొందర. మళ్ళీబండి ఎప్పుడొస్తుందో ఏమో. అందుచేత వేలకొద్దీ మంది గేట్లలో దూరేవారు. ఆరోజుల్లో, ప్రతిస్టేషనూ భయంకరమైన ముట్టడిలో వున్నట్లుండేది. తరుచుగా కచాకచి, ముష్టామిష్టి యుద్ధాలు జరిగేవి.

ప్లాట్‌ఫారంమీదికువున్న గుమ్మంవద్ద మూగినజనాన్ని ఒత్తిగించుకొని పావెల్ లోపలచొరడానికి ప్రయత్నించేడు. కాని, లాభంలేకపోయింది. ఆతనికి రైలుస్టేషన్ ఆనుపానులన్నీ తెలుసు. కనక ఆదారి లాభంలేదనుకొన్నాడు. రీటాను వెంటతీసుకొని 'పార్శిల్‌రూమ్' గుండా ప్లాట్‌ఫారంమీదికొచ్చేడు. అక్కడా జనమే. అతికష్టంమీద నాలుగో పెట్టె ద్వారందగ్గిరికొచ్చేరు. పెట్టెగుమ్మంలో ఒక 'చెకా' వుద్యోగి నిలబడి ఉక్కకి నీళ్ళుకారిపోతున్నాడు. తోసుకొస్తున్న జనాన్ని ఆపేస్తూన్నాడు. విధీ విరామంలేకుండా ఒకేమాట:

"పెట్టెనిండిపోయింది. మెట్లమీదా. టాప్‌నా ఎక్కొద్దు."

జనానికి మహాకోపంగావుంది. కమిటీవాళ్ళిచ్చినటిక్కెట్లు ఆతని మొఖానపొడిచి చూపిస్తున్నారు. తిడుతున్నారు, కేకలు పెడుతున్నారు, నెట్టుతున్నారు. ప్రతిపెట్రెవద్దా ఇదే స్థితి. ఇంక మామూలుపద్ధతిలో అయితే రైలెక్కడం సాధ్యంకాదని పావెల్ గ్రహించేడు. ఆబండిలో వెళ్ళక తప్పదు. లేదా అసలు మీటింగే ఆపుచేసుకోవలసివస్తుంది.

రీటాను ఒకపక్కకు తీసుకెళ్ళి ఆతడు తానుచేయదల చిన పనిని వివరించేడు: ఏలాగోటిలాగు పెట్రెలోకి వెడతాడు. కిటికీ తెరుస్తాడు. లోపలినుంచి చెయ్యి అందించుతాడు. ఆమె లోపలికి దూరాలి. మరోదారిలేదు.

"నీకోటు ఇల్లాఇవ్వు. అదితొడిగితే అధికార పత్రాలు వేరే అక్కర్లేదు."

కోటుతొడుక్కుని రివాల్వరు జేబులోవేసుకొన్నాడు. మూటాముల్లే రీటావద్దవదలి పెట్రెవద్దకువెళ్ళేడు. అక్కడ మూగినజనాన్ని ఒత్తిగించుకొని కమ్మిపట్టుకొన్నాడు.

"ఏయ్ కామ్రేడ్! ఎక్కడికి?"

గుమ్మంలోవున్న చెకావుద్యోగిని ఓరకంటచూస్తూ పావెల్ మెట్టుమీద కాలుపెట్టేడు.

"స్పెషల్ డిపార్టుమెంటునుంచి వస్తున్నా. లోపల వున్నవాళ్ళందరిదగ్గరా కమిటీయిచ్చిన టిక్కట్లున్నాయో, లేదో చూడాలి."

సందేహానికీ, మారుమాటకీ అవకాశంలేనంత బింకంగా వుంది, ఆమాట.

జేబులోంచి పైకితొంగిచూస్తున్న పావెల్ రివాల్వరు మడమచూసి, ఛెకావుద్యోగి నుదుటినున్న చెమట తుడుచు కొన్నాడు.

"లోపల అడుగు పెట్టగలిగితే వెళ్ళు."

మోచేతులతోనూ, భుజాలతోనూ, అవసరమైతే పిడికిళ్ళుపయోగించి పావెల్ ప్రవేశించేడు. క్రిందనున్న జనాన్ని దాటేందుకు పైబెర్తు అంచులు పట్టుకొనీ, బల్లచివరల మునివేళ్ళమీద నిలబడీ అతడు మధ్యకు చేరేడు. కూర్చునే బల్లలమధ్య విపరీతంగా సామాన్లుపడేసి, వానిమీద జనం కూర్చుని వున్నారు. వాళ్ళకిట్లూ, బూతులూ అతడు లెక్కచేయడంలేదు.

"కళ్ళుకనబడ్డంలేదట్రా నీదుంపతెగ!—అంటూ ఒక లావుపాటుయామె అతనిని తిట్టడానికి లంకించుకొంది. బెర్తు వంచవదలి కూర్చునే బల్లలమధ్యకు దిగడంలో పావెల్ కాలు ఆమెకి తగిలింది. అసలే వలమైనమనిషి. పైగా, నూనె డబ్బా ఒళ్ళోపెట్టుకూర్చుంది. ఎడా, పెడా నీట్లక్రిందా, మీదా, మధ్యనా ఏవేవో డబ్బాలు, సీసాలు, పెట్టెలు, సంచులు, బుట్టలు, ఒకటేమిటి నానావస్తుసామగ్రీ వుంది. పెట్టెలో వూపిరి తిరగడంలేదు.

పావెల్ తిట్లు లెక్కచెయ్యడంలేదు.

"ఏదీ టిక్కెట్టు?"

"ఏమిటీ?"—అంటూ ఆమె గయ్యిమని లేచింది.

ఎదుటి బెర్తుమీదినుంచి ఎవడో తొంగిచూసేడు.

"వాస్కా! పెదవమొహం ఎవడ్తోపచ్చేడు. టిక్కెట్టు కావాలట చూడు. పరలోకాని కోటిక్కట్టిచ్చిపంపు. లే."

పావెల్ నెత్తిమీదనే ఎవడో కదిలేడు. వేటకుక్క కళ్ళల్లాగ ఆతనికళ్ళు క్రౌర్యం వెలాగుస్తున్నాయి.

"ఆవిణ్ణి పలకరించనక్కర్లేదు. ఎందుకిప్పుడు టిక్కట్లు?"

ఆతని ప్రక్కనే మరో ముగ్గురు. నలుగురూ ఒకరి నొకరు ఒత్తుకొని కూర్చున్నారు. వాళ్ళ ముఖాలుచూడగానే ఎవళ్లో పావెల్‌కు అర్థం అయింది. వాళ్ళు ధాన్యం వర్తకులు. ఎన్ని డొర్జన్యాలైనా చెయ్యగలరు. ఎక్కడ ధాన్యం వుందన్నా కొనేసి, దాచి, విపరీతమైన ధరలకి మారుబేరం చేస్తుంటారు. పావెల్‌కు వాళ్ళతో పెచీపెట్టుకూర్చోడానికి వ్యవధిలేదు. ముందు రీటాని బండిలోకి ఎక్కించాలి.

కిటికీ ప్రక్కనేబల్లమీద పెద్దక్రపెట్టెవుంది. ప్రక్కనే రైల్వేయూనిఫారంలో వయసు మళ్ళిన ఆతడొకడు కూర్చుని వున్నాడు.

"ఎవరిదీపెట్టె?"

ముఖం కనపడకుండా పక్కకుతిరిగి పైబెర్తుమీద కూర్చున్న ఒకామె నాతడు చూపించేడు.

"ఆమెది."

కిటికీతెరవాలి. తెరవాలంటే పెట్టెఅడ్డం. మరో-చోట పెట్టేటందుకు చోటులేదు. పావెల్ దాటినిఎత్తి దాని యజమానురాలి చేతిలోనేపెట్టేడు.

"ఒక్కనిముషం పట్టుకోవమ్మా! కిటికీ తెరవాలి."

"నా పెట్టె నెందుకు ముట్టుకొన్నావు?"

ఆమె చప్పిడిముకూ వికారపుముఖమూ పావెల్ వేపు ఒక్కతీరణం తిరిగిచూసి తన పక్కకూర్చున్నవాడిని ఆదేశించింది.

"మోట్కా! ఏమిటి వీడి వ్యవహారం?"

మోట్కా బూటుకాలితో పావెల్ నడ్డిమీద ఒక్క తన్నుతన్నేడు.

"పోతావా, మరొకటి పుచ్చుకోనా?"

పావెల్ తన్నినా ఏమీ అనలేదు. కిటికీతియ్యడం హడావిడిలో వున్నాడు.

రైల్వేపనివానిని కొంచెం జరగమన్నాడు.

అడ్డంగావున్న ఇంకోడబ్బాతీసి పక్కనపెట్టి కిటికీ దగ్గిర ఖాళీచేసేడు. దిగువసప్లాట్‌ఫారంమీద రీటా నిలవబడి వుంది. ఆతనిముఖం కనబడగానే ఆమె తన సంచీ అందించింది. వెంటనే దానిని పక్కనేకూర్చున్న లావాటియామె బడిలోపడేసి, ఒంగి రీటాచేతులు పట్టుకొన్నాడు. గార్డు చూసేలోపున ఆమె బండిలోకి వచ్చేసింది. ఆమెను చూడగానే పెట్టెలోవున్న దొంగవర్తకు లొక్కమొయిని తిట్టడం ప్రారంభించేరు. క్రిందనిలబడ్డానికి చోటులేకపోవడంచేత ఆమె ఆమె పైబెర్తుఅంచుపట్టుకొని, కిందిబల్ల అంచున కాలుపెట్టి నిలబడివుంది. నాలుగుమూలలనుంచీ ఒకటే తిట్లు.

"దొంగ వెధవనిచూడు. తాను వచ్చిందేకాక తన ముండనికూడా తెచ్చేడు."

రీటా పైనే మరోగొంతు.

"మోటార్కా ! వాడిమొహాన ఒక్కటితన్ను."

ఆమె తనకర్రపెళ్ళె పావెల్ నెత్తిసపెట్టిపట్టుకొనివుంది. ఆమెతోసహా అందరూ తిడుతున్నారు. ఆమెను తిట్టిస్తున్నానేయని పావెల్ చాల విచారపడ్డాడు. కాని చెయ్యగలది లేదు. వున్నలోనే సర్దుకోవాలి.

"ఏమయ్యా దారిలో మూటతియ్యి. ఈ కామేడ్ కాస్త నిలబడుతుంది."—అని అతడు పైబెర్తులోవున్న మోటార్కాను అడిగేడు. కాని, వాడిచ్చిన బూతుసమాధానంతో ఒళ్ళు మండిపోయింది. ఆవేశంతో తలనరాలు ఉబ్బిపోయి పోటు ప్రారంభించింది.

"ఉంచు తొత్తుకొడక ! నీపని చెప్తా."

—ఆమాట ముగిసేలోపుగానే వాస్కా అతని నెత్తిమీద ఒక్క తన్నుతన్నేడు.

నలుగురూ వానిని హర్షించేరు.

"భేష్ ! మరొకటి."

పావెల్ ఇంక ఓర్చుకోలేక పోయేడు. అటువంటి సందర్భాలలో అట్టే తటపటాయించకుండా, చెయ్యదలచుకొన్న దేదో చేసిపారేస్తాడు.

"దొంగవ్యాపారాలూ మీరూ లంజ...మీయిష్టం వచ్చినట్లల్లా సాగిపోతుందనుకుంటున్నారేం ?"

—అంటూ ఒక్క ఎగురులో పైబెర్తు ఎక్కేసేడు. ఎదురుగానేవున్న మోటార్కా ముఖంమీద పిడికిలి బిగించి ఒక్క గుద్దుగుద్దేడు. అదెబ్బవిసురుకి వాడుదొర్లి క్రిందనున్న వాళ్ళ నెత్తిన పడ్డాడు.

వెనువెంటనే జేబులోంచి రివాల్వరు తీసేడు.

"మీరంతా దిగుతారా ? కాల్చెయ్యనా ?"

కథ అడ్డంతిరిగింది. రీటా అస్సేచూస్తూ రివాల్వరు సిద్ధంగా వుంచింది. కోర్చాగిన్‌ను ఎవడైనా ఎదుర్కొన్నాడా వాడుఖతం అయిపోతాడు. కాని, ఎవ్వడూ సాహసించలేదు. అంతవరకూ అల్లరిచేసినవారంతా బిలబిలలాడుతూ క్రిందికి దిగేరు. పావెల్ రీటాను పైకెక్కించేడు.

"నువ్విక్కడే వుండు. వీళ్ళసంగతి నేనుచూస్తా."

రీటా ఆతనిని ఆపడానికి ప్రయత్నించింది.

"వీళ్ళతో పేచీఏమిటిలెద్దూ."

"నీకు తెలియదు. ఇప్పుడే వస్తా."

ఆతడుమళ్ళీ కిటికీతెరిచేడు. ప్లాట్‌ఫారమ్‌మీదికి వురికేడు. ఇదివరలో తాను చెకాలో పనిచేసినప్పుడు తనపై వుద్యోగిగావున్న లెట్టిష్‌వానితో కొద్దిసేపు మాట్లాడేడు. వెంటనే పెట్టెలనుంచి జనాన్నిదింపేసి కాగితాలు తనిఖీచెయ్యడానికని ఆయన బయలుదేరేడు.

తనిఖీ జరుగుతున్నంతసేపూ ఆ ఆఫీసరు గొణుగుతూనేవున్నాడు.

"పెట్టెలనిండా దొంగవ్యాపారులేనని చెప్తూనేవున్నా. ఒక్కరూ వినిపించుకోరు.

పదిమంది 'చెకా' మనుష్యులువచ్చి పెట్టెలన్నీ ఖాళీ చేయించేరు. పావెల్ వాళ్ళకి సాయంనిలబడి కాగితాలు తనిఖీచేయించేడు. ఆతడు ఆశాఖతో సంబంధాలు పూర్తిగా తెంచుకోలేదు. కామ్‌సోమాల్ కార్యదర్శి అయ్యేక గట్టి

పడుచువాళ్ళని ఎందరినో ఏరి 'ఛెకా'లో పనిచెయ్యడానికని పంపుతూనేవచ్చేడు. తనపని పూర్తిఅయ్యేక ఆతడు పెట్టెలోకి వచ్చేడు. బళ్ళు మళ్ళీనిండేయి. కాని, ఈమారుఎక్కినజనం వేరు : రెడార్మీసైనికులు, ఫ్యాక్టరీలకూ, ఆఫీసులకూ వెళ్ళే జనమూ ఈమారు నిండేరు.

పెట్టెలో ఒకమూల పైబెర్తుమీద రీటా, పావెల్ కూర్చున్నారు. వాళ్ళు కూడా తెస్తున్న కాగితాలకట్టలతో అబెర్తుమీదఖాళీయేలేదు.ఏలాగోఇరుక్కుని రీటా పడుకుంది.

"ఏలాగో కష్టపడదాం."

ఎట్టకేలకు రైలుకదిలింది. ప్రక్కనే ప్లాట్‌ఫారంమీద తమపెట్టెలూ, నూనెడబ్బాలూమధ్యకూర్చుని ఆ లావుపాటి యామె అరుస్తూండడం వారి చెవుల పడింది.

''ఒరేయ్ దుంకా! నా నూనెడబ్బా ఏమయిందిరా?"

కాగితాలకట్టలమధ్యకూర్చుని ఇద్దరూ తమతోతెచ్చుకొన్న రొట్టెలూ, పళ్ళూ తింటూ, జరిగినఘట్టం చెప్పుకొని నవ్వుకొన్నారు.

రైలు, శిథిలం అయిపోయినపెట్టెల్ని ఈడ్చుకుంటూ నెమ్మదిగా బయలుదేరింది. క్రమంగా చీకటిపడింది.

రీటా అలసిపోయివుండడంచేత మూటలకుజేరబడగానే ఇట్టే నిద్రపోయింది. పావెల్‌కూడా అలసివున్నాడు. కాని పడుకునేందుకు చోటులేదు. చల్లనిగాలి కిటికీలోంచి రివ్వున విసురుతూ జోకొడుతూంది. బండి ఒకచోట కుదిపినప్పుడు రీటాకు తెలివివచ్చింది. పక్కనే పావెల్ సిగరెట్టు చివర నున్న నిప్పురవ మిలమిలలాడుతూ కనబడుతూంది. ఆమెకు

ఎక్కడ ఇబ్బంది కలుగుతుందోనని ఆతడక్కడే ఆలాగే ఎంతసేపయినా కూర్చుంటాడు. అతని స్వభావం అది.

"కోర్చాగిన్ ! బూర్జువా అలవాట్లు కట్టిపెట్టి, ఇల్లా పడుకో."

ఆమె మాటలుసర్ది, పక్కకుజరిగి, అతనికోసం చోటు చేసింది. పావెల్ ఆమె పక్కనే పడుకొని, కాళ్ళుచాపు కున్నాడు. తిమ్మిరులు ఎక్కిపోయిన కాళ్ళు జిలజిలలాడేయి.

"రేపు బోలెడంత పనుంది. మాట్లాడక పడుకో."— అంటూ ఆమె ఆతనిని పడిపోకుండా పొదివిపట్టుకొంది. ఆమె జుట్టు ఆతని చెక్కిళ్ళమీద గిలిగింతలు పెడుతూంది.

పావెల్‌కు రీటాఅంటే అమితగౌరవం. ఆమె స్నేహి రాలు, కామ్రేడ్‌గాక, రాజకీయ గురువుకూడా. అయినా ఆమెలోని స్త్రీత్వం అతనిని ఆకర్షిస్తూనేవుంది. బ్రిజ్జికింద ఆతడామె శరీరాకర్షణను గమనించేడు. ఇప్పుడామె స్పర్శ పరవశత్వం చెందిస్తూంది. ఆమె నిశ్చింతగా పడుకొనివుంది. కాని, ఆమె ఊపిర్లుతనికి వెచ్చిపుట్టిస్తున్నాయి. తన ముఖా నికి సమీపంలోనే ఆమె పెదవులున్నాయి. ఒక్కమారు ముద్దుపెట్టుకోవా లనిపించింది. కాని, అతికష్టంమీద నిగ్ర హించు కొన్నాడు.

ఆతని కదలికలలో రీటా ఆతనిభావాల్ని గ్రహించి చిరు నవ్వునవ్వింది. పురుషవాంఛలోని సుఖమూ, ప్రేమపాత్రుని మరణంవలని దుఃఖమూకూడా ఆమె ఎరుగును. ఆమె ఇద్దరు బోల్షివిక్కులను వరసగా ప్రేమించింది. కాని, ఇద్దరూ 'వైట్ గార్డ్'ల తుపాకుల కెరఅయిపోయేరు. మొదట బ్రిగేడ్

కమాండరు ఆమెను ఆకర్షించేడు. రెండోమారు ఒక నీలి కళ్ళకుర్రవాడు–సెర్జీ–ఆమెప్రేమకు పాత్రమయ్యేడు.

త్వరలోనే బండివూపులో పావెల్‌కు నిద్రపట్టిపోయింది. మరునాడుదయంకాని ఆతనికి తెలివిరానేలేదు.

* * *

ప్రతిరోజూ పనులు తెముల్చుకొనేసరికి బాగారాత్రి అయిపోతూంది. రీటాకు డైరీవ్రాసేటందుకు తీరికే వుండడంలేదు. కొంతవ్యవధితర్వాత మళ్ళీ ఒకటీ, అరా మాటలు పుస్తకంలో కనబడసాగేయి.

అగస్టు, 11.

గుబెర్నియా సమావేశం అయిపోయింది. అఖిలయూక్రేనియన్ మహాసభకని అకిమ్, మిఖైలో వగైరాలంతా వెళ్ళిపోయేరు. రిపోర్టులూ వగైరా కాగితంపనిఅంతా నామీదపడింది. డుబావానూ, పావెల్‌నూ గుబెర్నియా కమిటీలో పనిచేయమని పంపేరు. పెచోర్‌స్క్– జిల్లాకమిటీ కార్యదర్శిఅయ్యేక డిమిట్రీ పాఠాలకు రావడంలేదు. పావెల్ చదవాలని తాపత్రయపడుతున్నాడు. కాని, ఆతనికి ఖాళీవుంటే నాకుపని! నాకు ఖాళీవున్నప్పుడాతనికిహడావిడి. రైల్వేలలో పని మరీ ముమ్మరంగా వుండటంచేత కామ్‌సోమాల్ కుర్రవాళ్ళని ఏదో పనిచెప్పి తరుచు తీసుకుపోతున్నారు. నన్ను చూడ్డానికి నిన్న జార్యూ– వచ్చేడు. తనవద్దవున్నవాళ్ళని తరచు పిలుస్తున్నారనీ, మనుష్యులులేక తనపని మొండిపడుతూందనీ అతడంటూడు.

అగస్టు, 23.

నిన్న నేను వరాండాలోంచి వెనుతూంటే మేనేజరు ఆఫీసుముందు పాంక్రాటోవ్‌తోనూ, మరొకరితోనూ కలిసి పావెల్‌కనిపించేడు. నేనువచ్చేసరికి పావెల్‌మాట వినిపించింది.

"కూర్చున్న ముండాకొడుకుల్ని కాల్చిపారెయ్యాలంటాను, 'నాఆజ్ఞలు కాదనడానికి నువ్వెవర'వన్నాడు. వైల్వేవంటచెరుకు కమిటీదట, ఇక్కడ మాప్రభుత్వం ఏమీలేదట. ఇక్కడ పోగుబడ్డజనం అంతా అదేమాదిరి బటాచోర్‌లు"... అవెనక ఒక్కవరసన బూతులు. పాంక్రాటోవ్ నన్నుచూసి పావెల్‌ను పొడిచేడు. ఆతడు గిర్రున తిరిగిచూచేడు. నన్ను చూడగనే వెర్రిమొగంవేసేడు. ఇంక నావేపుకూడా తిరిగి చూడకుండా వెళ్ళిపోయేడు. మళ్ళీ కొన్నాళ్ళవరకూ ఇటు ముఖంచూపడు. బూతుల్ని సహించనని అతడెరుగు...

అగస్టు, 27.

ఈవేళ బ్యూరో సమావేశం అయింది. పరిస్థితులు చాల ఆందోళనకరంగా వున్నాయి. అవన్నీ వివరాలు వ్రాయడం ఇప్పుడు సాధ్యంకాదు. అకిమ్ ప్రాంతీయ మహాసభనుంచి వచ్చినప్పటినుంచీ ఏదో దిగాలుగావున్నాడు. నిన్నటికోజున ఆహారపదార్థాలు తెస్తున్న మరోరైలును పడగొట్టేరు. ఇంకోరైలు రీని వ్రాయగలుగుతా ననుకోను. ఇప్పటికే ఉండుండి వ్రాయడం జరుగుతూవుంది. కోర్సాగిన్ ఎప్పుడొస్తాడో మొన్న కనిపించి, తానూ, జూర్కా, మరోముగ్గురూ కలిసి 'కమ్యూన్' ప్రారంభించబోతున్నామంటూ చెప్పేడు.

* * *

ఒకరోజున సైల్వేవరుక్ షాపుల్లో పనిచేస్తుండగా పావెల్‌ను రీటా షాప్‌లో పిలిచింది. ఆనాటిసాయంకాలం ఆవిడకు పనేమీలేదు. తాము చదువుతూ మధ్యలో వదిలిపెట్టిన పుస్తకాన్ని పూర్తిచేద్దాం రాగలవా అని అడిగింది.

ఆమె యూనివర్శిటీవీధిలో కాపురంవుంటూంది. కొంచెం చీకటిపడేవేళకి పావెల్ వెళ్ళేడు. వీధిలోనుంచి చూస్తే పైనమేడమీద ఆమెగదిలో దీపంవెలుగు కనిపిస్తూంది. గబగబా మెట్లుఎక్కి, తలుపుతోసి లోపలఅడుగుపెట్టేడు.

ఆమె మంచంమీద కూర్చోమేజున్‌ని ఎవ్వరినీ కూర్చోనివ్వదు. అల్లాంటిది ఇప్పుడు సైనికదుస్తుల్లోవున్న ఒకపడుచువాడు దానిమీదపడుకునేవున్నాడు. ఒకరివాల్వారు, కిట్‌బాగ్, ఎర్రని నక్షత్రంకుట్టినటోపీ ప్రక్కనేవున్న టేబిల్‌మీద కనబడుతున్నాయి. ఆతనిపక్కలో రీటా కూర్చుని కబుర్లుచెప్తూంది. పావెల్‌నుచూడగానే ఆమెముఖం ఉద్దీప్తమయింది.

పడుకునివున్న వ్యక్తికూడా ఆతనిని చూడగనే లేచికూర్చున్నాడు.

రీటా వారిద్దరికీ పరిచయం చేయబోయింది.

"పావెల్, ఈయన..."

నూతనవ్యక్తి పావెల్‌తో కరచాలనంచేస్తూ తన పేరు తానే చెప్పుకొన్నాడు.

"దావీద్ ఉస్తినోవిచ్..."

రీటా ఎంతో సంతృప్తీ, సంతోషమూ వెల్లివిరిసేలా నవ్వింది.

"తలవని తలంపుగా వచ్చేడు."

పావెల్ ఏవిధమైన ఉత్సాహమూ చూపలేదు. దావీద్‌తో కరచాలనం చేసినా, ఎందుకు వచ్చేనా అన్నట్లు చూసేడు. దావీద్ కోటుచేతిమీద నాలుగు చదరాలు కుట్టి వున్నాయి. కంపెనీ కమాండరుగుర్తు అది. దానిమీదనే పావెల్ చూపు లున్నాయి.

రీటా ఏదో చెప్పబోయింది. కాని మధ్యలోనే పావెల్ అందుకున్నాడు.

"ఈ వేళ సాయంకాలం వార్పులవద్ద కలప ఎగుమతి పనివుంది. తీరికవుండదని చెప్పడానికే వచ్చేను. నీకూ చుట్టం వచ్చేరు. ఇంకపోతా. క్రిందమిగిలినవాళ్ళంతా కనిపెట్టుకొని నిలబడ్డారు."

మారుమాటకుకూడా వ్యవధిఇవ్వకుండా ఆతడు వెళ్ళిపోయేడు. గబగబ మెట్లుదిగడం వినిపించింది. తలుపువేసిన చప్పుడు. మరల నిశ్శబ్దం.

దావీద్ ఏమిటిది అన్నట్లు చూసేడు.

"ఏదో గంద్రగోళంలోవున్నాడల్లేవుంది."—అంది రీటా.

దూరాన వంతెనవద్ద ఒకరైలుఇంజను బుసలుకొడుతూ వుంది. దాని ఊపిరితోపాటు మిణుగురులు గాలిలోఎగురుతూ కొంతసేపు మిలమిలలాడి బొగలో అదృశ్యం అవుతున్నాయి.

రేలింగుల్ని ఆనుకొని పావెల్ నిలబడివున్నాడు. ఎదురుగా రైల్వేలైన్‌మీద సిగ్నల్ రంగుదీపాలు కన్నుగిలుపు

తూంటే చూస్తూన్నాడు ఏవేవో ఆలోచనలు కొట్టుమిట్లాడు తున్నాయి.

"రీటాకు మగడున్నాడంటే నాకు బాధఏమిటి! తనకు మగడులేడని ఆమె ఎన్నడన్నా చెప్పిందా? మగడున్నాడు. ఉంటేనేం? ఎందుకా బాధ? ఇదంతా వాంఛారహితమైన శుద్ధ ప్రేమతప్ప వేరేమీకాదనుకున్నానుగా... ఈ పరిస్థితి ఏలావచ్చింది?"

పావెల్ తననుతానే సవాలోటి ప్రశ్నలతో సమాధాన పరచుకోచూసేడు.

"ఆతడామె భర్త అవునో, కాదో. దావీద్ ఉస్తినోవిచ్ ఆమె అన్నకావచ్చు. పినతండ్రికావచ్చు. అదే నిజం అయితే ఆయనవిషయంలో చాలా అన్యాయం చేసేనన్న మాట. నాకన్న అధముడు వేరేవుండడు. ఆయన అన్నో, మగడో తెలుసుకోవడం పెద్దకష్టమేంకాదు. అన్నో, పిన తండ్రో అవుతాడు. ఆయనతో అంత అసభ్యంగా వ్యవహరించినందుకు సమాధానం ఏచెప్తాను? లాభంలేదు. ఇంక ఆమెను తరుచుచూడడం తగ్గించాలి."

ఇంజను గీపెట్టడంతో అతని ఆలోచనల కంతరాయం కలిగింది.

"చాలునీబాధ భూద్దుపోయింది ఇంటికి చేరుకోవడం మేలు.

* * *

రైల్వేపనివారు నివసించే పేట సోలోమెంకాలో అయిదుగురు యువకులు ఒక చిన్న కమ్యూన్ ప్రారంభించేరు.

జార్యూక్, పావెల్, క్లావిసెక్ అసే జెక్ యువకుడు, రైల్వే యార్డులలోని కామ్సోమాల్ సంస్థ కార్యదర్శి నికోలాయ్ ఓకునేవ్, చెకాలో పనిచేస్తున్న స్టెపాన్ ఆర్స్యుఖిన్ ఈఅయిదుగురూ కమ్యూనులో సభ్యులు.

ఓగది అద్దెకుతీసుకున్నారు. మూడురోజులపాటు దానిని ఊడ్చి, కడిగి, వెల్లవేసి శుభ్రంచేసేరు. ఎన్నినీళ్ళుమోశారో లెక్కలేదు. చుట్టుప్రక్కలవాళ్ళు ఏదన్నా తగులబడ్డంలేదుగదా యనుకొన్నారంటే ఆశ్చర్యంలేదు.

పడుకునేందుకు గడమంచాలు తయారుచేసుకొన్నారు. పార్కులోరాలినఆకు సంచులలోతెచ్చి గోనెగుడ్డసంచులలో కూరి పరుపులు కుట్టుకున్నారు. గోడమీద పెట్రోవ్స్కీ పటం ఒకటీ, పెద్దమ్యాపూ వేలగట్టేసు. గది మెరిసిపోతూంది.

కిటికీలమధ్య గోడనిచేరబెట్టి మెల్ళ్ళు, దానినిండా పుస్తకాలు. దేవదారుగుల్లలు తెచ్చి వానిమీద కార్డుబోర్డు ముక్కలుకొట్టి కూర్చుందుకు కుర్చీపీటలుగా తయారుచేసుకొన్నారు. అల్లాంటిదే పెద్దపెట్టె తెచ్చి చిన్నబీరువాచేసుకున్నారు. వేర్‌హౌస్‌లో గుడ్డచిరిగిపోయిన బిలియర్డ్సు బల్ల ఎొకటుంటే నలుగురూ సాయంపట్టి తెచ్చి గదిమధ్యపెట్టేరు. పగటిపూట దానినిటేబుల్‌గా వుపయోగిస్తారు. రాత్రి క్లావిసెక్ దానిమీద పడుకొంటాడు. అయిదుగురూ తమ సామానులన్నీ తెచ్చేరు. క్లావిసెక్ వాటన్నింటిని లిస్టువ్రాసేడు. దాని నాతడు గదిలో వ్రేలగడతానన్నాడు. కాని మిగతా వాళ్ళు అభ్యంతరంచెప్పేరు. గదిలోవున్న సామానులన్నీ

సమష్టి ఆస్తియని ప్రకటించేరు. సంపాదనలు, రేషన్లు, అప్పుడూ, అప్పుడూ ఇళ్ళనుంచివచ్చే సరుకులు అన్నింటినీ అంతా సమానంగా అనుభవించాలిసిందే. ఇంక స్వంతఆస్తి అనేదల్లా ఆయుధాలు ఒక్కటే. ఎవరన్నా సమష్టిహక్కును అతిక్రమించినా, మిత్రుల్ని మోసగించినా తక్షణం కమ్యూన్ లోంచి తొలగించాలని ఏకగ్రీవంగా నిర్ణయించేరు. ఆ బహిష్కరణతోపాటు గదిలోంచికూడా తరిమెయ్యాలని ఓకునేవూ, క్లావిసెకూ పట్టుపట్టేరు. అదికూడా ఆమోదించ బడింది.

గృహప్రవేశంరోజున జిల్లా కామ్‌సోమాల్ కార్య కర్తలంతా వచ్చేరు. బొరుగింటివాళ్ళ దగ్గర పెద్దబాయిలర్ ఎరువు తెచ్చేరు. టీపార్టీకోసం వాళ్లు నలుగురూ పోగుచేసుకున్న శక్తరకాస్తా సెలవైపోయింది. టీ తాగేక ఇల్లంతా అదిరిపోయేలాగ పాటకు అందుకున్నారు.

దుఃఖమయంబీ జగమూ
కష్టమయం మన జీవితమూ
కలకాలం కష్టాలుంటాయా ?
ఆగు, అదే అరుణోదయవేళా.

పొగాకుఫ్యాక్టరీనుంచివచ్చిన తాల్యాలగూటినాపాట ప్రారంభించింది. తలమీద కట్టుకున్న ఎర్రజేబురుమాలు ఓ పెడకు జారిపోయింది. కళ్ళెగరేస్తూ, నవ్వుతూంది. ఆమె నవ్వుతూంటే ఆ చుట్టుప్రక్కల విచారంఅనేది నిలబడ లేదు. పద్దెనిమిదేళ్ళపడుచుదనపు ఆనందోత్సాహాలలో ఆమె

కళ్ళకి జగమంతా అరుణారుణోదయవేళా శోభాపరిప్లావితం గానే కనబడుతూంది. ఆమె చేయివిసురుతూ గొంతెత్తింది.

మన కంఠం జగద్రంగమున
ప్రతిధ్వనితం కానీ,
మన జెండా వియదంచలమున
పరిభ్రమితం కానీ
మన కర్తవ్యస్ఫురధిరరోచి
జగముద్దీప్తం కానీ...

ఆరోజున ఆకూటం విడిపోయేసరికి చాలాపొద్దుపోయింది.

*　　*　　*

కెలిభోను మోగింది. జార్జూ రిసీవరు నందుకొన్నాడు.

సెక్రటరీఆఫీసులో కామ్‌సోమాల్ కార్యకర్తలుచేరి గగ్గోలుచేస్తున్నారు. వాళ్ళని ఆదిలించేడు.

"ఊరుకోండి. ఏమీ వినిపించడంలేదు."

గొడవ కొంచెం తగ్గింది.

"నువ్వా. అల్లాగే. ఇప్పుడే... ఆ జెండా ఏమిటి?... మామూలుపాటే. వార్ఫులనుంచి వంటచెరుకు మోయడమేనా?... ఏమిటన్నావు?... లేదు. ఎక్కడికీ పంపలేదు... ఇక్కడేవున్నాడు... మాట్లాడాలా?... ఒక్కక్షణం ఆగు..."

జార్జూ పావెల్‌ను రమ్మని సంజ్ఞ చేసేడు.

"ఉస్తినోవిచ్ పిలుస్తూంది."

పావెల్ రిసీవరు నందుకొన్నాడు. రీటాగొంతు వినబడింది.

"ఛాన్స్‌లో లేవనుకొన్నా. ఈవేళసాయంకాలం నాకు ఖాళీయే. రాకూడదూ? మా అన్నయ్య వెళ్ళిపోయేడు. ఛాన్స్‌మీదుగా వెడుతూ, దార్లో నన్ను చూసిపోదామని దిగేడు. రెండేళ్లుదాటిపోయింది, ఒకరినొకరుచూసుకొని..."

ఆమెఅన్నగారు!

పావెల్ ఇంకేమీ వినలేదు. ఆరోజు సాయంకాలం తానుచేసిన అవకతవకలనీ, వంతెనవద్ద ఆరోజురాత్రి తాను చేసినప్రతిజ్ఞా జ్ఞాపకంవచ్చేయి. ఈవేళ సాయంకాలం ఆమెను చూసి, ఇదేదో కడముట్టించాలి. ప్రేమ ఎంతో బాధా, మనస్తాపమూ కలిగించింది. వీటన్నింటికీ ఇది సమయంకాదు.

ఫోన్‌లో గొంతు పిలుస్తూంది.

"వినబడ్డంలేదూ?"

"వినిపించకేం, వినిపిస్తూంది. అల్లాగే. బ్యూరో మీటింగు పూర్తికాగానే అల్లావస్తా.

* * *

ఓక్ చెక్కలతోచేసిన బరువైన ఆకేబిల్‌ను రెండు చేతులతోనూ పట్టుకుని పావెల్ ఎదురుగావున్న రీటా కళ్ళల్లోకి చూసేడు.

తన మాటలకు ఆశ్చర్యంతో ఆమె కళ్ళార్పడం కనిపించింది. కాగితంమీద పరుగులు వారుతున్న వెన్నిలు ఒక్కమారుగా నిలబడిపోయింది.

"ఏంచేత?"

"తీసుబడి వుండటంలేదు. నువ్వుమాత్రం ఎరగవూ? ఎంత ఇబ్బందిగావుందో! ఏం చెయ్యను. తప్పదు. మానుకోవలసిందే."

చివరమాటలలో మొదటిబిగువు లేదని ఆతనికే అర్థం అయింది. మనస్సులోనే విసుక్కున్నాడు.

"ఎందుకీ నసుగుడు? సరాసరి ఎదురొక్కగలధైర్యం లేదన్నమాట."

మనస్సు దృఢపరుచుకొని పుల్లవిరిచినట్లు మాట్లాడేసేడు:

"అదీగాక, నీతోనే కొన్నాళ్ళనుంచి చెప్పాలనుకొంటున్నాను. నువ్వుచెప్పే సమాధానాలు నాకేమీ అర్థం కావడంలేదు. సెగాల్ ఉన్నప్పుడు చదివిందేదో అంతే. నీదగ్గిరచదువు బ్రతకెక్కడంలేదు. పాఠాలుకాంగనే టోకరేవ్ దగ్గిరికెళ్ళి మళ్ళీచెప్పించుకొంటున్నా. తప్పనాదే నసుకో. ఈ బ్రతసరిగ్గా పనిచెయ్యడంలేదు. మరికాస్త తెలివిగలవాణ్ణి చూసుకోవాలసిందే."

ఆమె అతనిముఖంలోకి పరీక్షగాచూస్తూంది. ఆమె చూపులనుంచి తప్పించుకోవడానికై తలతిప్పుకొన్నాడు. ఇంక అనుమానం ఏమీలేకుండా చెప్పేసేడు.

"ఇంకీపాఠాలు సాగించడం శుష్కదండుగ."

ఆతడు లేచేడు. కాలితోనెమ్మదిగా కుర్చీ పక్కకు నెట్టేడు. ఆతనిముఖాన కత్తెవాటువేస్తే నెత్తురుచుక్కలేదు. తలవొంచుకొని టోపీ నెత్తినపెట్టుకొన్నాడు.

"సరి, సెలవా! నీపని చాలసేపు పాడుచేసేను. క్షమించు. ఈవిషయం ఇదివరకేచెప్పేస్తే బాగుండిపోయేది. చెప్పక పోవడం నాదేలోపం."

రీటా అనాలోచితంగానే కరస్పర్శచేసింది. కాని, నిజానికి ఆతనిమాటల కామె నిస్తబ్ధురాలయిపోయింది.

"పావెల్. నీదేం తప్పుకాదు. నీకు అర్థంఅయ్యేలాగ పాఠం చెప్పలేకపోతే ఆతప్పు నాది కాని..."

పావెల్ ఎంతో బరువుగుండెతో గుమ్మంవేపుగా నడిచేడు. మెట్లక్రింద ఒక్కనిముషం నిలబడ్డాడు. కాని, ఏం చెప్పేటందుకూ వేళదాటిపోయింది.... చెప్పిమాత్రం ఏం లాభం? ఎందుకూ చెప్పడం? అవిడ వేళాకోళంచేస్తే తల వ్రేలవేసుకుని రావడమేగా? ఊహు.

* * *

శిధిలమైపోయిన రైలుపెట్టెలూ, ఇంజన్లూ సైడింగులలో చేరుకున్నాయి. గాలి సుళ్ళుతిరుగుతూ కలపఅడితీల లోని రంపపుపొట్టు తెచ్చి వాటినిండా చల్లుతూంది.

పట్టణంచుట్టూ అడవులు. అడవులనిండా ఆర్నిక్ బండెపోటుమూక. పగటిపూట చుట్టుప్రక్కలనున్న పల్లెల్లోనో, చిట్టడవుల్లోనో దాగుకుంటారు. చీకటిపడగానే రైలుకట్టవెంబడే చేరి, పట్టాలు పీకేస్తున్నారు. ఆపనికాస్తా చేసేసి మళ్ళీ మదుగుల్లోకి చేరుకుంటున్నారు.

ఆ విధ్వంసక్రియల ఫలితంగా ఎన్నో ఇంజన్లు దొర్లిపోయేయి. పెట్టెలు తునాతునక లయేయి. నిద్రలోవాళ్ళు

నిద్రలోనే పెళ్లెలమధ్య చిక్కుకుని చచ్చిపోయేసు. ఎంతో ధాన్యం, గోధుమ మట్టిపాలయింది.

ఉన్నట్లుండి ఈ బండెబోటు దొంగలగుంపు ఏదో ఘూరిమీద పడుతుంది. దిక్కు-తెలియకుండా నాలుగు తూటాలు కాలుస్తారు. సోవియట్ కార్యాలయం ఎదుట కాస్సేపు కాల్పులు సాగుతాయి. ఓమూల అక్కడయుద్ధం జరుగుతూండగానే మరికొందరు గుర్రాలమీద ఘూళ్ళోపడ తారు. కనిపించినవాని నల్లా నరికేస్తారు. కట్టెలు కొట్టినట్లే, అంత నిశ్శంకగానూ మనుష్యుల్ని నరికేస్తారు. తూటాలు కరువుకావడంచేత తుపాకు లుపయోగించడం తగ్గించేరు.

హత్యాకాండ ముగియగానే వాళ్ళు వచ్చినవాళ్ళు వచ్చినట్లే మాయమైపోతారు. వాళ్ళకి అన్నిచోట్లా కళ్ళూ, చెవులూ పనిచేస్తున్నాయి. ఆకళ్ళే గ్రామసోవియటులో ఏంజరుగుతూందోచూస్తాయి, మతబోధకుడి ఇంటికీ, గ్రామం లోని ధనికరైతుల ఇళ్ళకూ అడవులతో సంబంధాలు చాలా వున్నాయి. అక్కడినుంచే తూటాలపెట్టెలు, మాంసం కట్టలు, సారాసీసాలు, వార్తలు అడవులకు చేరుతున్నాయి. క్రమంగా ఆర్లిక్ చెవికంటావెడతాయి.

ఆతనిచేతిలోవున్న వాళ్ళంతా కలిపి రెండుమూడు వందలమందికి మించరు. కాని, వాళ్ళు ఇంతవరకూ పట్టు పడకుండా తప్పించుకుపోతున్నారు. కారణం వేరేవుంది. వాళ్ళంతా రెండోమూడో చిన్నగుంపులుగా విడిపోయి రెండుమూడు జిల్లాలలో ఒకేమారు దోపిళ్ళు నడిపిస్తారు.

వాళ్ళందర్నీ పట్టుకోవడం అసాధ్యంగావుంది. ఆ వెనకటి రాత్రి బండెపోటు అరోజున ఏమీఎరుగని రైతులా పొలంలో శాంతంగా పనిచేసుకొంటూంటాడు. ఏ గుర్రానో మేపు కొంటూంటాడు. గస్తీ గుర్రపుస్వైనికులు రోడ్డేవెడుతూంటే ఏమీ ఎరగనట్లు చుట్టకాల్చుకుంటూ గుమ్మంలోనిలబడి చూస్తూంటాడు.

అలగ్జాండరు పుజూరేవ్‌స్కీ తన రెజిమెంటుతో ఈ దోపిడిమూకల వెంటబడి విధీవిరామం లేకుండా మూడు జిల్లాలలో తరుముతున్నాడు. ఒకటి రెండుమార్లు వాళ్ళపోబడి దొరికింది. దెబ్బతీసేడు. ఇంక ఆర్లిక్ తన జనాన్ని రెండు జిల్లాలనుంచి ఉపసంహరించుకోక తప్పిందికాదు. ఇప్పుడు వాళ్ళో జిల్లాలో, కొంతభాగంలో మాత్రమే తమ దురంతాలు సాగించగలుగుతున్నారు.

*　　*　　*

నగరంలో జీవితం మామూలుగానే జరిగిపోతుంది. అయిదుమూరెక్కట్లూ జనసమ్మర్దంగా వుంటున్నాయి. వాళ్ళందరియూవా ఒక్కటే. సాధ్యమైనంత తక్కువఇచ్చి, వీలయినంత ఎక్కువ లాగెయ్యాలనే అంగుడిలేని అమితలాభపరుల పని మహాజోరుగావుంది. నీతీ న్యాయం ఏ కోశానా ఎరగని కొందరు జనమధ్యంలో కలిసిపోతున్నారు. పేడమీద ఈపు టీగలుచేరినట్లు నగరంలోని దుష్టస్వభావులంతా ప్రజల్ని మోసగించి, దొరికినంతవరకూ నొల్లుకొనేటందుకు బజార్లలో పడ్డారు. వస్తున్న కొద్దిపాటిసైళ్ళు ఇల్లాంటివాళ్ళనే మరి

కొందరిని తెచ్చిదిగవిడుస్తున్నాయి. దిగేదిగడంతోో వాళ్లు మూటా ముల్లెతోో మార్కెట్లోో పడిపోతున్నారు.

రాత్రిపూట బజార్లు నిర్మానుష్యంగా వుంటాయి. చీకట్లో భారులుతీర్చివున్న ఆ కొట్లని చూస్తూంటే భయం కూడా వేస్తుంది.

ఎంతో ధైర్యంవుంటేతప్ప, చీకట్లో ఇక్కడికెవరూ రారు. ఏకొట్టుమూలలో ఎవరుదాగివున్నారో. తరుచుగా ఇక్కడ రాత్రిళ్ళు హత్యలుజరుగుతున్నాయి. పహరావాళ్లు ఒంటరిగా రావడానికి భయపడి, నలుగురిని చేర్చుకొని వచ్చే సరికి అక్కడోశవం, రక్తపుకొల్లూ తప్ప మరేమీకనబడవు. హంతకులు ఎప్పుడో పారిపోయివుంటారు. ఈ గలభాలతోో సాధారణంగా మార్కెట్లలో బసచేసేజనం ఎక్కడివాళ్ళక్కడ మాయమైపోయేరు.

మార్కెటు కెదురుగా వీధిలోనే 'ఒరయన్' సినీమాహాలుంది. దీపాలవెలుగులో వీధివీధిఅంతా పట్టపగలులావుంది. హాల్ముంగిట జనం మూగివున్నారు. హాలులోని తెరమీద ఏదో ప్రేమదృశ్యాల్ని చూపిస్తూ ప్రొజక్టరు ఝుమ్మంటూంది. మధ్యమధ్య ఫిలిం తెగిపోతూంది. దీపాలు వెలుగుతున్నాయి. ప్రేక్షకలోకంలోంచి ఒకకేగంద్రగోళం.

నగరం మధ్యభాగంలోనూ, పేటల్లోనూ జీవితం యథాపూర్వంగా నడిచిపోతూన్నట్లుగానే కనబడుతూంది. పరిపాలనావ్యవస్థకి గుండెకాయ అనదగిన గుబెర్నియాపార్టీ కమిటీ కార్యాలయంకూడా ప్రశాంతంగావుంది. కాని ఈ ప్రశాంతత కేవలం చూపులకి మాత్రమే.

నగరంలో పెద్దకల్లోలానికి సన్నాహాలు సాగుతున్నాయి. పల్లెలనుంచీ, దూరప్రదేశాలనుంచీవచ్చి తుపాకులు చంకల్ని తగిలించుకొని తిరుగుతున్న జనానికి ఏదో కల్లోలం రాబోతూందని తెలుసు. ధాన్యంవ్యాపారులపేరుతో రైలుబళ్ళటాపుల మీదా, పెట్టెలమెట్లమీదా నిలబడి ఏదోవిధంగా వచ్చిపడ్డ వాళ్ళూ ఎరుగుదురు. వాళ్ళు తమమూటల్ని బజారుకు పట్టుకెళ్ళేదానికి బదులు, తాముఎరిగివున్న చిరునామాలకు తీసుకుపోయి అందిస్తున్నారు.

వీళ్ళంతా ఎరుగుదురు. కాని, కార్మికపేటలకీ తెలియదు. బోల్షివిక్కులూ ఎరగరు. వారికి తెలియకుండానే తుపాను రేగుతూంది.

నగరంలో ఏంజరుగుతూందో అయిదుగురు బోల్షివిక్కులకి మాత్రమే తెలుసు.

రెడార్మీ, పెట్లూరాస్సైన్యాల్ని చిందరవందరచేసి పోలెండులోకి తరిమివేసింది. కాని, హతశేషులు కొందరు దేశంలో వుండిపోయేరు. వాళ్లు విదేశీయుల మద్దత్తుతో తిరుగుబాటుకు తయ్యారీలు చేస్తున్నారు. అలామిగిలిపోయిన పెట్లూరామూకని చేర్చి ఒక దళం తయారుచేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

కుట్రదారుల కేంద్రకమిటీక్రింద పెపెటోవ్కాలో ఒకసంస్థ పనిచేస్తూంది. దాంట్లో నలభయ్యేడుగురు సభ్యులున్నారు. వాళ్ళల్లో చాలమంది గతంలో విప్లవవిద్రోహ కార్యకలాపాలలో గట్టిగా పనిచేసినవాళ్ళే. అయినా ఇంకేం చేస్తాగులే యని 'చెకా' వాళ్ళని వదలివేసింది.

ఫాదర్ వాసిలీ, విన్నిక్ అనే సైన్యోద్యోగి, పెట్లూరా సైన్యంలో వుద్యోగిగా పనిచేసిన కుజ్మెంకోలు ఆ సంస్థకు నాయకులు. సామూతిన్యా అనే ఒకడు జిల్లాఎక్జిక్యూటివ్ కమిటీ ఆఫీసులో వీలాగో దూరేడు. అక్కడుండి రహస్యాలన్నీ చేరవేస్తున్నాడు. వానికి ఫాదరీ కూతుళ్ళిద్దరూ, విన్నిక్ తండ్రీ, తమ్ముడూ సహాయం.

సరిహద్దులోవున్న స్పెషల్ డిపార్టుమెంటు కార్యాలయంమీద ఒకరాత్రివేళ చేతిబాంబులతో దాడిచేయడమూ ఖైదీల్ని విడిపించడమూను. అవకాశాలుంటే రైలుస్టేషను పట్టుకోవడం-ఇదీ కుట్రదారుల కార్యక్రమం.

ఈలోపున కుట్రదళాలకు ఆఫీసర్లను రహస్యంగా నగరంలోకి చేరుస్తున్నారు. తిరుగుబాటుకు నగరమే కేంద్రంగా వుంటుంది. బందెపోటుదొంగలముఠాలు నగరాన్ని ఆనుకొని వున్న అడవుల్లోకి చేరుకొనివున్నాయి. వీటిద్వారా రుమేనియాలోకీ, పెట్లూరాదగ్గరికీ ఏజంట్లు వస్తూపోతూవున్నారు.

* * *

ఫియోడోర్ జకరయ్ ఆరురోజులనుంచి తన ఆఫీసు వదలి బయటకిరాలేదు.నిద్రాహారాలులేవు. నగరంలో జరుగుతున్న తిరుగుబాటు ప్రయత్నాలనుగురించి తెలిసిన అయిదుగురు బోల్షివిక్కులలో అతడొకడు. పెద్దపులిని వెంటాడి, మదుగు సమీపంలో మాటువొడ్డిన వేటగాడల్లే అతడు మంచిబిగువులో వున్నాడు.

గంద్రగోళం చెయ్యకూడదు. హడావిడి పనికిరాదు. అరవడానికూడా వ్యవధానం ఇవ్వకుండా పులిని హత మార్చెయ్యాలి. అప్పుడుగాని ప్రశాంతంగా పనిచేసుకోవడం కుదరదు. అంతవరకూ బెదురే. కాని, ఆలోపున పులిని బెదర కొట్టెయ్యకూడదు. ఈమాదిరి జీవన్మరణ ఘట్టాలలో ఓర్పూ పట్టుదలామాత్రమే విజయాన్ని సాధించిపెడతాయి.

గడ్డుసమయం సమీపించింది. రేపురాత్రి తిరుగుబాటు నడపాలని కుట్రదారులు నిర్ణయించుకొన్నారు.

కాని, ఆ రహస్యం ఎరగని బోల్షివిక్కులు అయిదు గురూ తామే మొదట దెబ్బతియ్యాలని నిర్ణయించుకొన్నారు. తిరుగుబాటుకు సమయం రేపని వాళ్ళనుకొంటే దెబ్బతీయడానికి సమయం నేడేనని వీళ్లు నిశ్చయించుకొన్నారు.

ఆరోజు సాయంకాలంవేళ రైల్వేయార్డులోంచి సాయుధ రైలు చడీచప్పుడూ లేకుండా బయటకువచ్చింది. మళ్ళీ తలుపులు యథాపూర్వంగా మూసుకొన్నాయి.

రహస్యభాషలో కెలిగ్రాములు ఉరకలువేసేయి. వెంటనే ఎక్కడివాళ్ళక్కడ హెచ్చరికగా నిలబడ్డారు.

అకిమ్ జార్యూకు కెలిఫోన్ చేసేడు.

"సమావేశం పూర్తయిందా? ఇక్కడ మీటింగొకటుంది. జిల్లాకమిటీ సెక్రటరీని తీసుకొని వెంటనే రా. వంటచెరకుసమస్య మరీగొడవగావుంది. వివరాలు ఇక్కడికొచ్చేక మాట్లాడుకొందాం."

"ఈ వంటచెరుకుసమస్య మన ప్రాణాలుతీస్తూంద"ని జార్యూ విసుక్కున్నాడు.

లిట్కే- కార్యదర్శి లిద్దరినీ యమస్పీడులో హెడ్ క్వార్టర్సుకి తీసుకెళ్ళి పదిలేసు. ఆఫీసులోకి వెళ్ళేకగాని వంట చెరుకుచుగురించి మాట్లాడేంపకు తమరిని పిలువలేదని వాళ్ళకి తెలియదు.

ఆఫీసుమేనేజరు టేబిల్ మీద మరతుపాకీ ఒకటి అమర్చి వుంది. స్పెషల్ సైన్యానికి చెందినవాళ్ళిద్దరు దానిసరంజామా అంతా చూస్తున్నారు. ఔన్ పార్టీనుంచీ, కామ్సోమాల్ సంస్థలనుంచీ వచ్చినవాళ్ళు పరాండాలచుట్టూ నిశ్శబ్దంగా నిలబడి కాపలాకాస్తున్నారు. ఆఫీసులో గుబెన్నెయాకమిటీ బ్యూరోసమావేశం అప్పుడే ముగిసింది.

గదిలోంచి వీధిలోకి రెండు ఫీల్డ్ టెలిఫోన్ తీగలువేసి వున్నాయి. వానిమీదుగా గదిలోంచి లోస్థాయిలో సంభాషణ సాగుతూంది. గదిలో అకిమ్, రీటా, మిఖైలోలున్నారు. యుద్ధరంగంలో రాజకీయసలహాదారుగా పనిచేసినప్పుడువేసిన యూనిఫారంలోవుంది రీటా. తలని సైనికులటోపీ, ఖాకీ దుస్తులు. చర్మపుకోటు బెల్టునుంచి వూజరు.

జార్కా ఆశ్చర్యంగా అడిగేసు—''ఏమిటిదంతా ?''

''హెచ్చరిక కవాతు. సరాసరి మీ జిల్లాకు వెడుతున్నాం. అయిదో కాల్బల పాఠశాలలో ఈవేళ ప్రాక్టీసు కోసం రాలీజరుగుతూంది. సెల్ మీటింగులనుంచి కామ్సోమాల్ సభ్యులు సరాసరి అక్కడికే వచ్చేస్తున్నారు. అసలు సంగతేమిటంటే చడీచప్పుడూలేకుండా అక్కడికి చేరుకోడమే.''

పాతమిలిటరీస్కూళ్లు ఆవరణ నిశ్శబ్దంగావుంది పెద్ద పెద్ద ఓక్ చెట్లుకింద నీడలు నల్లగా దయ్యాలలా కనబడుతున్నాయి. ఒక పెద్దచెరువునిండా గాంధారితీగా, రెల్లుదుబ్బులతోనిండి నీరుకనబడకుండా మూసుకుపోయివుంది.

మైదానంమధ్యన తెల్లని ఎత్తయిన గోడవెనకాల స్కూలుభవంతివుంది. అందులోనే ఇప్పుడు రెడార్మీకమాండర్ల పాఠశాలవుంది.

అర్ధరాత్రి కావచ్చింది. ఎక్కడా కదలికా, మెదలికా వున్నట్లులేదు. దారినపోయేవాళ్ళెవరయినా చూస్తే పాఠశాలలోవాళ్ళంతా నిద్రపోతున్నారనుకోంటారు. కాని అంతా నిద్రపోతూంటే గేట్‌తలుపులు బార్లా ఎందుకు తెరచివుంటాయి? గుమ్మంలో నిలబడ్డ ఆ చీకటిపోగులు రెండూ ఏమిటో? అక్కడచేరినవాళ్ళందరూ ఆరోజున పాఠశాలలో ఒక్కరూ నిద్రపోవడంలేదని ఎరుగుదురు. ఒక మారు హెచ్చరిక వినవడ్డాక నిద్ర ఎవరికేనా సాధ్యమా? ఎక్కడ ఏంపనిచేస్తున్నవాళ్ళు అక్కడే ఆ పని వదిలిపెట్టి పరుగెత్తివచ్చేరు. సెల్‌మీటింగ్‌లనుంచి, కామ్‌సోమాల్ సమావేశాలనుంచి సరాసరి వచ్చేశారు. నిశ్శబ్దంగా ఒకళ్లూ, ఇద్దరూచొప్పున వచ్చేరు. ముగ్గురికిమించిన జట్లులేదు. వచ్చేటప్పుడు పార్టీకార్డులు, కామ్‌సోమాల్ కార్డులు తెచ్చికోవలసిందే. అవి లేనివారిని పాఠశాల ఆవరణగుమ్మంలో అడుగు పెట్ట నివ్వలేదు.

మీటింగ్‌హాలులో అప్పటికే చాలమంది చేరేరు. కిటికీలకు దట్టమైన కాన్వాసుగుడ్డ తెరలు బిగించేరు. ఈపనికి

రప్పించబడిన బోల్షివిక్కులు ప్రశాంతంగా చుట్టలు కాల్చుకుంటూ కబుర్లు చెప్పుకుంటున్నారు. మామూలు డ్రిల్లుకు ఇంత రహస్యం ఏమిటని వాళ్ళ ఆశ్చర్యం. ఇది నిజమైన హెచ్చరికే ననేది ఎవ్వరికీ తెలియదు. స్పెషల్ దళాలలో క్రమశిక్షణ పద్ధతులు అలవాటుచేసేటందుకు ఈహడావిడి అంతా చేస్తున్నారని వాళ్ళభూమా. కాని, అదివరలో యుద్ధ రంగాల అనుభవం వున్న వాళ్ళుమాత్రం పాఠశాల ఆవరణలో అడుగుపెడుతూనే ఏదోవుందని గ్రహించేసేరు. పట్టినే అయితే అంత జాగ్రత్తలు తీసుకోరు. మిలిటరీ పాఠశాల విద్యార్థులు బయట ప్లాటూన్లుగా నిలబడుతున్నారు. గుస గుసలలో ఆజ్ఞలు జారీఅవుతున్నాయి. మరతుపాకుల్ని నిశ్శబ్దంగా ఆవరణలో జేరవేస్తున్నారు. భవంతిలో ఏకిటికీలోంచీ కూడ ఇంత వెలుతురురేఖ కనబడ్డంలేదు.

"ఏమోపెద్ద ఏర్పాట్లే జరుగుతున్నయ్యే"—అన్నాడు పావెల్, దుబోవ్‌తో. దుబోవ్ కిటికీలో ఎవరో అమ్మాయి ప్రక్కన కూర్చునివున్నాడు. ఆమె నాతడు రెండు రోజుల క్రితం జారూక్-ఇంటివద్ద చూసిన జ్ఞాపకం.

దుబావా నవ్వుతూ పావెల్ భుజంతట్టేడు.

"ఏం భయంవేస్తూందా? భయంలేదులే. యుద్ధం ఎల్లాచెయ్యాలో మేము నేర్పుతాం. ఈవిణ్ణి ఎరుగుదువా? ఎరగవు. ఈవిడపేరు అన్నా. ఇంటిపేరు తెలియదు. కాని, ఆవిడ వుద్యోగం తెలుసు. ప్రచారకేంద్ర కార్యాలయంలో ఆందోళనశాఖ ఈమెచేతిలో నడుస్తూంది."

ముఖంమీద పడుతున్న ముంగురులు వెనక్కి తోసుకొంటూ అన్నా పావెల్‌వంక ఆశ్చర్యంగా చూసింది. కోర్చాగిన్ అమెవంక పరీక్షగాచూసేడు. ఒక్కనిముషం ఇద్దరూ ఒకరినొకరు అనిమేషంగా చూసుకొన్నారు. అన్నా కళ్ళు ఆతనిని సవాలు చేస్తున్నట్లున్నాయి. పావెల్ సిగ్గుపడి తలతిప్పుకొన్నాడు. లేనినవ్వు తెచ్చుకొని "మీలో ఆందోళనభాగం ఎవరిది?—అన్నాడు.

ఇంతలో హాలులో ఏదో హడావిడి వినిపించింది. కంపెనీకమాండరు ఒకక్షణంలోక్కి "మొదటికంపెనీ, పంక్తిలో నిలబడండి. వేగం—" అన్నాడు.

గుబర్నియా కార్యవర్గ అధ్యక్షుడితోనూ, అకిమ్ తోనూకలిసి జకరయ్ హాలులోకి వచ్చేడు. వాళ్ళిద్దరూ అక్కడి కప్పుడప్పుడే వచ్చేరు. హాలంతా ఆమూలనుంచి, ఈమూలకి జనం నిండిపోయేరు.

మరతుపాకీ పీటమీద గుబెర్నియా కార్యవర్గాధ్యక్షుడు ఎక్కినిలబడి, చేయిఎత్తేడు. అంతా నిశ్శబ్దంఅయింది.

"కామ్రేడ్స్! చాల అవసరమైన, ప్రమాదకరమైన పనిమీద మిమ్మల్నందరినీ రప్పించేము. ఇప్పుడు మీకు చెప్తున్నవిషయాల్నే దేశరక్షణావసరాలదృష్ట్యా ఒక్కక్షణం క్రితంకూడా చెప్పడానికిపీలులేకపోయింది. ఈపట్టణంలోనూ, యూక్రెయిన్‌లోని ఇతరపట్టణాలలోనూ రేపురాత్రి విప్లవ వ్యతిరేకుల తిరుగుబాట్లకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. పట్టణంనిండా వైట్‌గార్డు ఆఫీసర్లు నిండిపోయేరు. పట్టణంచుట్టూ

బండెపోటుదొంగల గుంపులు మోహరించివున్నాయి. కుట్ర దారులలో కొందరు నాయుధశకటదళాలలో ప్రవేశించి, డ్రైవర్లుగాచేరేరు. ఈ కుట్రనంతనూ సకాలంలో 'చెకా'కని పెట్టింది. అందుకే పార్టీశాఖకూ, కామ్‌సోమాల్ శాఖలకూ ఆయుధాలిచ్చి సంసిద్ధంచేశాం. ఒకటోదీ, రెండోదీ కమ్యూనిస్టుపటాలాలు సైనికపాఠశాల యూనిట్లతోనూ, చెకా దళాలతోనూ కలిసి పని ప్రారంభిస్తాయి. సైనికపాఠశాల యూనిట్లు అప్పుడే తపుపనిమీద వెళ్ళిపోయేయి. ఇప్పుడింక మీదీ వంతు. పది హేనునిముషాలలో ఆయుధాలు తీసుకొని వరసలో నిలబడాలి. కామేడ్ జకరయ్ ఈ పనిలో నాయకత్వం వహిస్తాడు. యూనిట్లనాయకులు ఆయన ఆజ్ఞలను పాలించాలి. పరిస్థితులు ఎంత క్లిష్టంగావున్నాయో మీకు నేను వేరేచెప్పనక్కర్లేదు. చేపటి తిరుగుబాటును ఈనేలే అణిచెయ్యాలి."

ఒక్క పావుగంటలో వారంతా ఆయుధాలతోసహా స్తూలుముంగిట బారుతీరి నిలబడ్డారు.

కదలమెదలకుండా నిలబడిన ఆ సైనికుల్ని జకరయ్ ఒక్కనూరు అమూలనించి ఈమూలకు చూసేడు. ఆపంక్తికి మూడుఅడుగులుముందు ఖోలుపటాలతో నడుములుబిగించిన యిద్దరు నిలబడివున్నారు. వాళ్ళల్లో ఒకడు బొల్షేవియన్ కమాండరు. అతనిపేరు మెన్యేలో. వృత్తికి ఒక ఫౌండ్రీలో పనివాడు. భేతాళు డంతమనిషి. ఉరల్ను ప్రాంతంవాడు. రెండోవాడు కమిస్సార్ అకిమ్. ఒకటోకంపెనీ పటాలాలు ఎడమపక్కగా నిలబడివున్నాయి, వారికి రెండడుగులుముందు

కంపెనీ కమాండరూ, రాజకీయశిక్షకుడూ నిలబడివున్నారు. వారివెనక మూడువందలమంది కమ్యూనిస్టులు.

జకరయ్ సంకేతం ఇచ్చేడు.

"బయలుదేరండి."

మూడువందలమంది నిశ్శబ్దంగావున్న నగరవీధులలోకి కదిలేరు.

నగరం నిద్రిస్తూంది.

లోవ్‌స్కాయావీధిలో దికాయా కెదురుగా పటాలం దళాలుగా విడిపోయింది. ఇదే వారి కార్యరంగం.

వారు నిశ్శబ్దంగా అక్కడున్న భవనాలను చుట్టు ముట్టేరు. ఒక దుకాణం మెట్లమీద సేనాధిపతి కార్యాలయం పెట్టేరు.

నగరమధ్యభాగంనుంచి ఒక కారు హెడ్ లైట్ల వెలుతుర్లో చీకట్లను చీల్చుకుంటూ లోవ్‌స్కాయా వీధికివచ్చి, బెటాలియన్ కమాండర్ కార్యాలయంవున్న దుకాణం అరుగుప్రక్కన నిలబడింది.

హ్యూగో లిక్కే ఈమారు కారులో తన తండ్రిని తీసుకువచ్చేడు. కారు నిలబడగానే కమాండెంటు క్రిందికురికేడు. లెట్టిష్‌భాషలో కొడుక్కి ఏదో చెప్పేడు. కారు బయలుదేరింది. క్షణంలో రోడ్డుమలుపు తిరిగి అదృశ్యం అయిపోయింది. లిక్కే చేతులు స్టీరింగ్‌మీదా, కళ్ళు రోడ్డుమీదా అతికేసి, వెర్రివేగంలో కారును పోనిస్తున్నాడు.

ఆ రోజురాత్రి అంతవేగంగా కారును నడపవలసిన అవసరంవుంది. ఏదన్నాప్రమాదం జరిగినా ఈవేళ ఆతనిని శిక్షించే పరిస్థితులు లేవు.

ఉల్కాలా లిచ్చే వీధుల్లో దూసుకుపోతున్నాడు.

కారులో నగరం ఆమూలనుంచి, ఈమూలకు ప్రయాణించవలసివచ్చిన జకరయ్ ఆతని నేర్పును అభినందించేడు.

"ఈవేళరాత్రి ఎవరిమీదా కారెక్కించకపోతే రేపు నీకు ఒక బంగారువాచీ బహుమానం ఇస్తా."

హ్యూగోముఖం వికసించింది.

"ఆ మూలమలుపులో పదిరోజులశిక్ష తప్పదనుకున్నా..."

కుట్రదారుల ప్రధానకార్యాలయంమీద మొట్టమొదట దెబ్బతీసేరు. కొద్దిసేపట్లోనే ఖైదీలూ, కాగితాల కవిళ్ళూ స్పెషల్ డిపార్టుమెంటుగుమ్మంలో హాజరుపెట్టబడ్డాయి.

దికాయావీధి 11 వ నెంబరుఇంట్లో జుబెర్టుఅనే ఆతడు వుంటున్నాడు. తిరుగుబాటు వ్యవహారాలలో ఆతడు చాల ప్రముఖపాత్ర వహిస్తున్నాడని 'చెకా'కువచ్చిన సమాచారం వల్ల తెలిసింది. బోడోల్ ప్రాంతంలో పనిచేయవలసిన ఆఫీసర్ల పట్టిక ఆతనివద్దనే వుందట.

సీనియర్‌లిచ్చే ఆతనిని పట్టుకోవడానికి స్వయంగా దికాయావీధికి వచ్చేడు. జుబెర్టు నివసిస్తున్నవాటా కిటికీలు తోటలోకివున్నాయి. తోటగోడఆవలే సన్యాసినుల మఠం. ఆవేళప్పుడు జుబెర్టు ఇంటివద్దలేడు. ఆరోజుఅంతా కనబడనే

లేదని ఇరుగుపొరుగువాళ్ళు అన్నాసు, సోదాచేసేరు. వాళ్ళకి కావలసినవేర్లూ, చిరునామాలూ దొరికేయి. ఒకమూల పైట్టెనిండా చేతిబాంబులు కనబడ్డాయి. తన మనుష్యుల్ని గదిలో రహస్యంగావుంచి, దొరికినకాగితాలు పరీక్షించడం కోసం ఒక్కడియ గదిలో నిలబడ్డాడు.

దిగువనతోటలో మిలిటరీస్కూలులో చదువుతున్న పడుచువాడు ఒకడు సెంట్రీడ్యూటీలోవున్నాడు. ఆతనికి దూరాన మూలగదిలో దీపం వెలుతురు కనబడింది. చీకట్లో బంటరిగా తోటలో కావలావుండడం విసుగనిపిస్తూంది. కొంచెం భయంగాకూడావుంది. గోడమీదనుంచి ఎవరూ పారిపోకుండానూ, రాకుండానూ చూస్తుండమన్నారు ఆతణ్ణి వెలుతురుచూడగానే ప్రాణంలేచివచ్చింది. ఉన్న ఇబ్బందు లకుతోడు చంద్రుడు మబ్బుల్లోదూరిపోతున్నాడు. మసక చీకట్లో తుప్పలూ, పొదలూ భయంపుట్టిస్తున్నాయి. తన వైర్‌లెట్‌తో చీకట్లోనే రెండుపోట్లుపొడిచేడు. అక్క డేంవుంది?

"వాళ్ళు నన్నిక్కడ ఎందుకువుండమన్నట్లు? ఆగోడ ఎవరు ఎక్క గలరు? అంత ఎత్తుంటే... ఓమాటు ఆ కిటికీ దగ్గరకెళ్ళి చూసొద్దాం."

ఓమారు గోడకేసిచూసి, చెమ్మగా, కుళ్ళిన ఆకుల వాసనవేస్తున్న మూలలోంచి బయటకు వచ్చేడు కిటికీవద్దకు వచ్చేసరికి లిఫ్ట్‌కు అప్పుడే వేబిల్ మీది కాగితాలు తీస్తూ న్నాడు. అదేక్షణంలో గోడమీదనీడ ఏదో కనబడింది. అక్క-డినుంచి గదిలోని మనిషీ, కిటికీవద్దనున్న సెంట్రీకూడా

స్పష్టంగా కనిపిస్తున్నారు. ఆ సీడ గోడపక్క నేవున్న చెట్టు కొమ్మలు పట్టుకొని పిల్లిలాచప్పుడు చేయకుండా తోటలోకి దిగేడు. నెమ్మదిగా పాకుకుంటూ వచ్చేడు. కైజారుతో ఒక్కపోటు గొంతులో పొడిచేసరికి కిమ్మనకుండా సెంట్రీ నేలని చాపచుట్టలా దొర్లిపోయేడు.

తుపాకీ పేల్చినచప్పుడు తోటలో నాలుగువేపులా కాపలాపెట్టిన సెంట్రీలు పెచ్చరికగా నిలబడ్డారు. వాళ్లల్లో అయిదారుగురు ధ్వని వినవచ్చినవేపుగా ఒత్తుకువచ్చేరు. వారి అడుగుల చప్పుడు తోటలో ప్రతిధ్వనిస్తూంది. గదిలో లిక్కేబల్లమీదకు వొరిగిపోయేడు. తలనుంచి రక్తంకారుతూంది. ఆయన చచ్చిపోయేడు. కటికీతలుపులు బద్దలయేయి. కాని, హంతకుడు గదిలోని కాగితాలు అందుకోనేటందుకు వ్యవధి లేకపోయింది.

సన్యాసినుల మఠంగోడవేపునుంచి ఇంకా కాల్పులు కొంతసేపు సాగేయి. హంతకుడు గోడఎక్కి వీధిలోకివురికేడు. లుక్యానోవ్‌ల తోటమీదుగా పారిపోవడానికి ప్రయత్నిస్తూ వెంటబడ్డవారిమీద కాలుస్తున్నాడు. కాని ఇంతలో ఒక గుండు దెబ్బతగిలి పడిపోయేడు.

ఆరాత్రి రాత్రంతా సోదాలు జరుగుతూనేవున్నాయి. గృహకమిటీల రిజిస్టర్లలో పేర్లుకనబడనివారూ, అనుమానకరమైన పత్రాలున్నవారూ, ఆయుధాలున్నవారూ వందలకొద్ది మందిని అరెస్టుచేసేరు. వారందరినీ చెకాఆఫీసులో విచారణ చేస్తున్నారు.

ఒకటిరెండుచోట్ల కుట్రదారులు ఎదురొక్కొన్నారు. ఫిలిప్పాన్ స్కా-యావీధిలో సోదాకివెళ్ళినప్పుడు ఆంటన్ లెబదేవ్‌ను ఒకడు ముఖాముఖీ కాల్చివేసేడు.

సోలోమంకాబెటాలియన్‌లో ఆరాట్రి అయిదుగురు చచ్చిపోయారు. అరితేరిన కమ్యూనిస్టయోధుడు జాన్‌లిక్సే మరణం 'ఛెకా'కు చాల నష్టకరం.

అయితేనేం విద్రోహుల తిరుగుబాటు మొగ్గలోనే తుంచివేయబడింది.

ఆరాట్రి పెట్రోవ్కా-లో ఫాదర్ వాసిలీ ఇద్దరు కూతుళ్ళతోసహా ఎరస్టులయ్యేడు.

పరిస్థితులు కొంచెం శాంతపడ్డాయనుకొంటే మరో ప్రమాదం ముంచుకొచ్చింది. రైల్వేలమీద నడక స్తంభించిపోయింది. అంటే నగరంలో తిండి దొరకదు. శీతాకాలం వస్తూంది. ఆచలిలో మంటవేసుకోవాలంటే ఇంత కర్రపుల్ల అయినా దొరకదు.

పొయ్యిలోకీ, పొయ్యిమీదికీ—ఇదే ఇప్పుడు అత్యవసరంగా కావాలి.

ప్రకరణం 2

జికరయ్ నోట్లోంచి పైప్ తీసి, నుసి దులిపేసి. నిప్పు ఆరిపోయింది.

గుబర్నియా కార్యవర్గం సమావేశం జరుగుతూంది. చైర్మన్తో, సభ్యులూ కాలుస్తున్న చుట్టపొగ గదిఅంతా చుట్టుకుపోయింది. ఆ పొగలో గదిలోకూర్చున్న వాళ్ళ మొగాలుకూడా సరిగ్గా కనబడ్డంలేదు.

చైర్మన్ ప్రక్కనేకూర్చున్న తోకరేవ్ చిరాకుగా తన పిల్లిగడ్డం పీక్కుంటున్నాడు. అర్థంలేని సుదీర్ఘ పదజాలంతో వుపన్యాసం కొడుతున్న ఒక బట్టతలమనిషివేపు కొరకొరా చూస్తున్నాడు.

అకిమ్కు ఆ చూపులుసూస్తుంటే చిన్నతంలోచూసిన పందెపుకోడిచూపు గుర్తువచ్చింది.

సమావేశం ప్రారంభమై గంటకైగా అయింది ఆ బట్టతలఆయన రైల్వేవంటచెరుకుసంఘం అధ్యక్షుడు.

ఆయన తన ఎదురుగావున్న కాగితాలబొత్తినోమారు తిరగేసి, మళ్ళీ వుపన్యాసం ప్రారంభించేడు.

''...ఈ పరిస్థితులలో గుజెర్నియాకటిటీ నిర్ణయాల్ని రైల్వే మానేజ్‌మెంటు నిర్ణయాల్ని అమలుజరపడం ఏమాత్రం సాధ్యంకాదు. ఇంకో నెల్లాళ్ళకికూడా నాలుగు వందల ఘనమీటర్లకన్న ఎక్కువపంటచెరుకు సప్లయిచేయ లేము. కావలసింది లక్షాఎనభయివేలు ఘనమీటర్లు, అది కేవలం..."ఒక్కక్షణం సరియైనమాటకోసం తడుముకులాడుకొని..."...అసంభవం."—అన్నాడు. తనకేదో ఎవరో బాధకలిగించినట్లుపెదవులురెండూ ఇంతబాడుగున ముడిచేడు.

చాలసేపు ఎవ్వరూ మాట్లాడలేదు.

జకరయ్ పైప్‌ను చిటికెనవేలితోగిలికి బూడిద పార పోసేడు. చివరకు తోకరేవ్ నిశ్శబ్దాన్ని భంగించేడు.

"అనవసరంగా కబుర్లు ఎందుకు? రైల్వేవంటచెరుకు సంఘంవద్ద వంటచెరకులేదు. ఇక వుండదు...అంతేనా?"

బట్టతలఆయన భుజాలు కుముపుకున్నాడు.

"క్షమించు, కామ్రేడ్! మేమయితే వంటచెరుకు లాట్లుపెట్టేం. కాని, తెచ్చేందుకు మార్గం..."—కాని మాట పూర్తిచేయలేకపోయేడు. జేబురుమాలుతో బట్టతల తుడుచుకొన్నాడు. మళ్ళీ దానిని జేబులోపెట్టాలని తడుముకులాడి, చివరకు తనకాగితాలమీద పడేసేడు.

ఒకమూలగా కూర్చున్న డెనెరోక్ ప్రశ్నించేడు.

ఆ కుట్రదారులతో చేరిన నిపుణుల్ని అరెస్టుచేసి చాలరోజులయిందిగదా, ఇన్నాళ్ళూ ఏంచేస్తున్నారు? వంట చెరుకు తీసుకురావడానికై మీరుచేసిన పనేమిటి?"

బట్టతలాయన ఆవేపు తిరిగేసు... "తగినన్ని పెట్టెలు సరఫరా చెయ్యకపోతే వంటచెరుకు తీసుకురావడం సాధ్యమే కాదని ఇక్కడికి మూడుమార్లు రైల్వేమంత్రిత్వశాఖకు వ్రాసేను."

తోకరేవ్ ఆతనిని ఇంక మాట్లాడనివ్వలేదు.

"చెప్పేవు. విన్నాం. అవునుగాని, మమ్మల్ని చవటల క్రింద జమకడుతున్నావాయేం? ..."

బట్టతలఆయన హడలిపోయేసు.

"విప్లవవ్యతిరేకులు అల్లరిచేస్తూంటే ఆశ్చర్యత నాదా?"

"కాని, నీకు తెలుసునా, లేదా? రైల్వేలైన్‌కు దూరంగా ఎక్కడో కలపకొడుతున్నారని నువ్వు ఎరగవు?"

"విన్నాను. కాని నాకు సంబంధంలేని విషయంలో నేను పైవాళ్ళకి ఫిర్యాదు ఎల్లా చెయ్యను?"

ఈమారు ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ప్రశ్నించేడు.

"మీ మనుష్యులు ఎంతమంది పనిలోవున్నారు?"

"రమారమి రెండు వందలు."

"అంటే ఒక్కొక్క అన్నఖరాబీగాడు ఏడాదికో ఘనమీటరు చొప్పున తెస్తాడన్నమాట."— అని తోకరేవ్ బుస్సుమన్నాడు.

ట్రేడ్‌యూనియన్ ఛైర్మన్ వదలలేదు.

"రైల్వే కలపకిమిటీకి స్పెషల్ రేషన్లు ఇస్తున్నాం. పనివాళ్ళకి తిండిపెడుతున్నాం. మీరు చేస్తున్నపనేమిటో

చూస్తున్నావా? మీకు రెండువేగన్ల గోధుమపిండి పనివాళ్ళ కోసమని ఇచ్చేం. అదేమయింది?"

నాలుగువేపులనుంచీ ప్రశ్నలు వర్షంలా కురుస్తున్నాయి. చుట్టుముసురుకుంటున్న రుణదాతలను తప్పించుకోప్రయత్నిస్తున్న రుణగ్రస్తుడిలాగ బట్టతలాయన ఏవేవో సమాధానాలు చెప్తున్నాడు. సరాసరి సమాధానాలు చెప్పకుండా కాలిది మెడకీ, మెడది కాలికీ వేస్తున్నాడు. అక్కడుంచే చిక్కులున్నాయని గ్రహించేడు. బయటబడడం క్షేమమనిపించింది. ఇంటిదగ్గర పడుచుపెళ్ళాం, తనకోసం కనిపెట్టుకూర్చుని వుంటుంది. పోయికబుర్లు చెప్పుకుంటూ శుభ్రంగా తిండితినక ఏమిటీపీడ అనుకొన్నాడు.

ఆయనఇస్తున్న సమాధానాలనువింటూ జకరయ్ తన నోటుబుక్‌లో వ్రాసుకుంటున్నాడు.—"ఈ మనిషిని నిగాలో వుంచాలి. ఇతనిది కేవలం చేతకానితనంకాదు. ఇతని సంగతులు రెండుమూడు ఇదివరకే నా చెవిని పడ్డాయి...ఇంక చర్చలుఆపి, మనిషినిపంపేస్తే పనిచూసుకోవచ్చు."

ఆ మాటలు అధ్యక్షుడుకూడా చదివేడు. సరే నన్నట్లు తలవూపేడు.

జకరయ్ లేచి, వరాండాలోకి వెళ్ళి ఎక్కడికో ఫోన్ చేసేడు. తిరిగివచ్చేసరికి అధ్యక్షుడు తీర్మానం చదువుతున్నాడు:

"...విధ్వంసక్రియలదృష్ట్యా రైల్వేవంటచెరుకుసంఘం నిర్వాహకుణ్ణి తొలగించడానికీ, కలపకోత వ్యవహారాలను పరిశీలనకై అధికారులకు వప్పచెప్పడానికీ నిర్ణయించబడింది."

ఏం పీకకి చుట్టుకుంటుందోయని బట్టతలవాడు భయపడ్డాడు. కాని, ఇంత తేలిగ్గా బయటపడినందుకు సంతోషమే కలిగింది. 'విధ్వంసక్రియలదృష్ట్యా' వుద్యోగంనుంచి తొలగించడం మొత్తంమీద తనపై సమ్మకం లేకుండా చేస్తుంది. కాని, అదోపెద్ద సమస్యకాదు. ఇంక బోయాకాక్‌లో జరుగుతున్న అల్లరా? అది తన వ్యవహారానికి సంబంధించినది కాదు. "ఏదోపేచీ తవ్వితెచ్చేరనుకున్నా. చావుతప్పి కన్ను లొట్టపోయినట్లయింది.

ధైర్యం చిక్కింది. కాగితాలు సంచిలో పెట్టుకొంటూ ఆతడు నోరుపెట్టుకు దబాయించాలనుకొన్నాడు.

"నేనెంత స్పెషలిస్టునయినా పార్టీ వాణ్ణికాను. మీరు అనుమానిస్తే అనుమానించండి. నాదేం తప్పులేదనడానికి నా అంతరాత్మే సాక్షి. నాకు వప్పచెప్పిన పనిని చెయ్యలేక పోయానంటే సాధ్యంకాకపోవడంచేతనే..."

ఎవ్వరూ ఏమీ అనలేదు. బట్టతలఆతడు గది వదిలేడు. మెట్లు గబగబా దిగి, వీధిలోపడి, 'బతికేనురా బాబూ!' అనుకొన్నాడు.

"మీ పేరేమండి?"

తన పేరు అడుగుతున్న మనిషి సైనికులు వేసుకొనే ఓవర్‌కోటు తొడిగివుండడం చూసేసరికి ఆతని గుండెలు ఝల్లుమన్నాయి.

చె...ర్వి...న్స్కీ...

చెర్విన్‌స్కీ గదివదలగానే కమిటీసభ్యులు పదముగ్గురూ టేబిల్ చుట్టూ దగ్గరగా కుర్చీలు లాక్కున్నారు.

జకరయ్ ఒక మ్యాపువిప్పి టేబిల్ పైన పరిచేడు.

ఇదిగో బోయాగార్కా-స్టేషన్ ఇది. ఇక్కడికి ఆరువెర్స్టు లలో కలప కొడుతున్నారు. అక్కడ రెండులక్షల పదివేల ఘనమీటర్ల వంటచెరుకు లాట్లు పెట్టివుంది. కొన్నివందల మంది ఎనిమిది నెలలపాటు కష్టపడి పనిచేసి అదంతా వేర్చేరు. కాని లాభంఏమిటి? మహాద్రోహం జరిగింది. నగరానికీ, రైల్వేలకూకూడ కట్టెలులేవు. ఆ వంటచెరుకును ఆ ఆరువెర్స్టులూ స్టేషనుకు చేర్చాలంటే అయిదువేల బళ్ళు నెలరోజులు, రోజుకు కనీసం రెండు తడవులు తిరిగితే జరుగుతుంది. అక్కడికి వ్యాళ్ళు కూడా దగ్గర్లోలేవు. దగ్గరవూరు 15 వెర్స్టులలోవుంది. పైగా ఆర్లికూ, వాడి బందిపోటుజట్లూ ఆచుట్టుప్రక్కలే వున్నారు. అంటే ఏమిటన్నమాట? అసలు పథకంప్రకారం చెట్లకొట్టుడు ఇక్కడ ప్రారంభించి స్టేషన్ వేపు నరుక్కుంటూరావాలి. కాని, అదొంగవెధవలు అల్లా అడవుల మధ్యవేపు నరుక్కుంటూపోయేరు. వంటచెరుకు స్టేషన్‌కు చేర్చకుండా చెయ్యడానికే వాళ్ళీపనిచేసేరు. వాళ్ళు సరిగ్గానే అంచనా వేసేరు. తీరా చేసి నూరుబళ్ళు కూడా మనకి దొరకడంలేదు. మనల్ని దొంగ దెబ్బ కొట్టేరు. వాళ్ళు ప్రారంభించదలచిన తిరుగుబాటుకన్న ఇది తక్కువ ప్రమాదకరమేంగాదు...''

జకరయ్ పిడికిలి బిగించి మ్యాపుమీద ఒక్కగుద్దు గుద్దేడు. అతడు చెప్పకపోయినా పరిస్థితులు ఎంత ప్రమాదకరంగావున్నాయో అందరికీ అర్థంఅయింది. శీతాకాలం వస్తూంది నుంచు పడుతుంది. హాస్పిటళ్ళు. సుగ్గళ్ళు, ఆఫీ

సులు, లక్షలమంది ప్రజానీకమూ ఆమంచులో బిగిసిపోవల సిందే. స్టేషన్లు జనంతో నిండివుంటున్నాయి. వారిని కదిలించ డానికి బళ్ళులేవు వారాని కొకటితప్ప.

ఎవరికివారే నిశ్శబ్దంగా కూర్చుని ఆలోచనలోపడ్డారు.

మరల జకరయ్యే ప్రారంభించేడు.

''కామ్రేడ్స్! ఇప్పుడున్నదారి ఒక్కటే. ఈ మూడు నెలలలోపున స్టేషనునుంచి కలపలాట్లవరకూ ఏడువెర్స్ట్ల దూరమూ సన్న రైలుదారి వెయ్యాలి. అందులో మొదటి భాగం ఆరువారాలలో పూర్తిచెయ్యాలి. గడిచిన వారం రోజులనుంచీ ఇదే ఆలోచిస్తున్నాను. పనికి మూడువందల ఏభయిమంది పనివాళ్ళు, ఇద్దరు ఇంజనీర్లూ కావలసివుం టారు. పుష్కా – వోదిత్సాలలో కావలసినన్ని రైలుపట్టా లున్నాయి. ఏడు ఇంజన్లున్నాయి. వేర్‌హౌసులలోంచి కామ్‌సోమాల్స్ వాటన్నింటినీ బయటకి తీసేరు. యుద్ధానికి పూర్వం పుష్కా – వోదిత్సానుంచి పట్టణంలోకి రైలుబాట కలపాలనే ప్రయత్నంపుండేది. ఉన్నచిక్కల్లా ఒక్కటే. బోయారాక్‌లో పనివాళ్ళు బసచేసేటందుకు చోటులేదు. ఉన్నగుడిసెలు కూలిపోయేయి. పదిహేనేసిరోజులలో జట్లు చొప్పున అక్కడికి పనివాళ్ళని పంపాలి. అంతకుమించి ఏక బిగిని ఎవడూ నిలబడలేడు. అకిమ్! కామ్‌సోమాల్స్‌ని పంపు దామా?''

తనప్రశ్నకి సమాధానంకోసంకూడా ఎదురుచూడ కుండానే అతడు తన వుపన్యాసం కొనసాగించేడు.

"కామ్‌సోమాల్ ఎంతమందివుంటే అంతమందినీ వెంటనే అక్కడికిపంపాలి. సోలోమెంకా కామ్‌సోమాల్ వుంది. పట్టణంలో కొందరున్నారు. పని చాలా చాలాకష్టం. సందేహంలేదు. కాని, ప్రమాదం ఎంత భయంకరంగా ఎదుర్కొంటూందో తెలియచెప్తే వాళ్లు తప్పకవస్తారు. చేస్తారు. నాకా నమ్మకం వుంది."

నమ్మకంలేనట్లు తలతిప్పేడు, రైల్వేఅధికారి.

"ఏమీ లాభంలేదనుకొంటాను. ఓమూల పల్లాలు ఏ మూలంలోనైనా ప్రారంభం అయ్యేరోజులు. వెంటనే మంచు పడుతుంది. ఈ పరిస్థితుల్లో ఏడు వెర్స్ట్‌ల పొడుగున-సన్నదే అయితేనేం—రైలుదారి వెయ్యడం...."

జకరయ్ మధ్యలోనే గయ్‌మన్నాడు.

"ఆండ్రీవాసిలీవిచ్! వంటచెరుకునుగురించి ఏంచెయ్యాలాయని నువ్విందివరకే ఆలోచించివుండాలిసింది. కాని నీకా తీరికలేకపోయింది. ఇప్పుడు తప్పదు. ఆరైలుదారి వేసితీరాలిసిందే. చేతులుముడుచుకుకూర్చుని చలిలోబిగిసి చావదలచుకోలేదు. ఏమంటావు?"

* * *

కావలసిన పనిముట్లతో పెట్టెలన్నీ రైలుకెక్కించేరు. జనం ఎక్కుతున్నారు. సన్నని తుంపరపడుతూంది. రీటా తొడిగిన తోలుచొక్కామీద స్వచ్ఛమైన వర్షపు బిందువులు జారిపోతున్నాయి.

ఆమె తోకచేవ్‌తో కరచాలనంచేసి సన్నని గొంతుతో వీడ్కోలు ఇచ్చింది.

''పని పూర్తిచేసుకురా.''

ఆ ముసలివాడామె నెంతో అపేక్షగాచూసేడు.

''ఆముండాకొడుకులు, అక్కర్లేనిబెడద తెచ్చిపెట్టేరు. ఓరంతా ఇక్కడి పని చూసుకోండి. అక్కడ పనేదన్నా మొండిపడిందంటే, ఏంచెయ్యాలో ఎక్కడ దబాయించాలో కాస్త చూస్తుండండి. ఇక్కడి జనం సరాసరి పనిచెయ్యరు. ఆఫీసుపైళ్ళు పైకి క్రిందకీ తిరుగుతూంటేతప్ప ఓపనీజరగదు. ఇంక బండిలోకి పోతా. వెళ్ళమ్మా!''

ముసలాడు కోటు బొత్తాలు బిగించుకొన్నాడు. ఆఖరు నిముషంలో ఆమె యాధాలాపంగా అడిగినట్లు కోర్చాగిన్ వస్తున్నాడా అంది.

''ఎక్కడా కనిపించినట్లులేదు. ఆతడు రావడంలేదా?''

''లేదు. నిన్ననే ఆతడూ, సూపరింటెండెంటూకలిసి అక్కడి ఏర్పాట్లుచూడ్డానికి ట్రాలీలో వెళ్ళేరు.''

భుజంమీద ఓకోటు వ్రేలాడేసుకొని, చేతిలో సిగరెట్టుతో అన్నాబోర్‌హార్ట్ జారుకా, దుబావాలతో కలసి అటువచ్చింది.

వాళ్ళువచ్చేలోపున రీటా మరోప్రశ్న వేసింది.

''కోర్చాగిన్ పాఠాలకి వస్తున్నాడా?''

ముసలివాడు ఆశ్చర్యంతో చూసేడు.

''పాఠాలేమిటి? వాడు నీ దగ్గరకాదా చదువుతూంటే? నిన్నుగురించి ఎన్నోచెప్పేడు. నువ్వంటే మహాగురి.''

నిజమేనా అన్నట్లు చూసింది, రీటా—"నిజమేనా ? నేను పాఠం చెప్పేక, తెలియలేదంటూ ఆతడు నీ దగ్గిరి కెన్నడూ రాలేదూ ?

ముసలివాడు పకపక నవ్వేడు :

"నాదగ్గిరికా ? ఒక్కమాటుకూడా రాలేదు."

ఇంజన్ గీపెట్టింది. పక్కపెట్టెలోవున్న క్లావిసెక్ కేకేసేడు.

"కామ్రేడ్ ఉస్తినోవిచ్! మాతాతని జడులు. ఆతడు రాకుంటే మాపని ఏంకాను ?"

తోకచేవ్ ఏదో అనడానికి నోరు తెరిచేడు. కాని, ఆలస్యంగా వస్తున్న ఆ ముగ్గురూ ఆతనికంట బడ్డారు. మాట తిప్పుకొన్నాడు. దుబాపాకు వీడ్కోలిస్తున్న అన్నాకళ్ళల్లో కనబడ్డ విచారరేఖలు గమనించి తలతిప్పుకొన్నాడు.

* * *

వర్షం ముఖానకొడుతూంది. సీటితోనిండిన నీలిరంగు మబ్బులు భూమిమీద పాకుతున్నాయన్నంత దిగువన కదులు తున్నాయి. ఆకు రాలిపోయి చెట్లన్నీ మోళ్ళలావున్నాయి.

అడవిమధ్యన దిక్కులేనిదానిలాగ స్టేషనువుంది. గుడ్సుస్లాట్‌ఫారమ్‌నుంచి అడవిలోకి కొత్తగా తవ్వివోసిన మట్టిగట్టు నల్లగా కనిపిస్తూంది. ఆగట్టుకు ఇరువేపులా జనం చీమలలాగచేరి పనిచేస్తున్నారు.

కాళ్ళకింద జుర్రుపాములు లేస్తున్నాయి. కొందరు గడ్డపలుగులతో తవ్వుతూంటే, కొందరు పారలతోకొట్టి

మన్ను ఎత్తుతున్నారు. దెబ్బదెబ్బకీ ఏ రాయోతగిలి ఖంగ్ మని ధ్వని వినిపిస్తూంది.

ధారకట్టి పోస్తున్నట్లు వర్షం కురుస్తూనేవుంది. చల్లని నీరు పనిచేస్తున్న వాళ్ళ చుస్తుల లోపలికంటా ప్రవేశిస్తూంది. జల్లులకి గట్టుగా పేరు స్తున్న మన్ను కరిగి అండలు దిగజారు తున్నాయి.

బట్టలు, వొళ్ళు తడిసిముద్దయినా, బాగా చీకటిపడే వరకూ వాళ్ళు పనిమానడంలేదు. రోజూ చీకటిపడేసరికల్లా, పోతగట్టు అడవిలోపలికంటా పాకుకుంటూపోతూంది.

స్టేషనుకు అంతదూరాన శిథిలమైపోయిన ఇల్లుఒకటి కనబడుతూంది. లాక్కు-పోడానికి వీలయినవన్నిటిసీ ఇదివరకే లాక్కు-పోయేరు. కిటికీలూ, దర్వాజాలబహులు గోడల్లో పెద్ద పెద్ద కంతలున్నాయి. గాడిపొయిమీది ఇనపతలుపు లాక్కు-పోయేరు. పైనవేసినపెంకు జారిపోయి వాసాలూ, గుజ్జులూ అస్థికంకాళాల్లా కనబడుతున్నాయి.

నాలుగు పెద్దగదుల్లోనూ నేలకుచేసిన కాంక్రీటు మాత్రం చెక్కు-చెదరలేదు. రాత్రిపూట ఆ నాలుగువందల మందీ ఆచెమ్మనేలనే తడిగుడ్డలతోనే పడుకొని నిద్రపోతు న్నారు. గదిలోకి వచ్చేముందు గుమ్మంలో వారు బట్టలు పిండుకొన్నప్పుడు నల్లని బురదనీరు మెట్లమీద జాలుకడు తూంది. వర్షాన్ని బురదనీ నానాబూతులూతిడుతూ తడినేలని గడ్డిపరుచుకొని పడుకుంటారు. వెచ్చదనానికై ఒకరిడొక్కల్లో ఒకరుదూరుతారు. తడిబట్టలనుంచి ఆవిరులు పైకిలేస్తాయి. కాని ఆవి ఆరడంఅంటూవుండదు. కిటికీలకీ, గుమ్మాలకీ జల్లు

కొట్టకుండా గోనె తెరలు మేకులతో దిగకొట్టేరు. జల్లుకొట్టక పోయినా తెరలమీదపడినసీపు గదుల్లో జాలువారుతూంది. జారిపోగా మిగిలిన పెంకులమీదా, రేకులమీదా వర్ష పుజల్లులు మృదంగం వాయిస్తున్నాయి. ఈదురుగాలి ఈలలు వేస్తూంది.

కూలిపోయిన వసారామూలని వంటశాలపెట్టేరు. తెల్ల వారేసరికి ఇంత మసగుతున్న టీ ఇస్తారు. అది తాగి పనిలోకి వెడతారు. ఉడకపెట్టినదుంపలూ, ఉక్కుముక్కలా బిగిసి పోయిన నల్లనిరొట్టె రోజురోజూతినలేక నోరుచచ్చిపోతూంది.

పట్టణాధికారులు అంతకన్న మరొకటి సప్లయిచెయ్య లేదు.

సూపరింటెండెంటు వలేరియన్ నికోడిమోవిచ్ పాటోష్కినూ, టెక్నీషియన్ వకులెంకోలు ఇద్దరూ స్టేషన్‌మాస్టర్ ఇంటివద్ద మకాంపెట్టేరు.

స్టేషన్‌లోని చెకాఆఫీసరు ఖోల్యావాగదిలో తోకచేవ్ మకాంపెట్టేడు.

ఎంతో ఓర్పుతో జనం కష్టాల్నిసహించేరు. రోజు రోజూ రైలుకట్ట అడవిలోపలికంటా చొచ్చుకుపోతూంది.

వాళ్ళల్లోంచి కొందరు పారిపోతూనూవున్నారు. ఓ మూరు తొమ్మిదిమంది, మరో రోజున అయిదుగురూను.

పని ప్రారంభం అయిన ఓ వారంరోజులకి మొట్ట మొదటిమారు మహాకష్టం వచ్చిపడింది. రాత్రిబండిలో రావలసిన రొట్టెలు రాలేదు.

దుబావా తోకచేవ్‌నులేసి ఆవార్త అందించేడు. ఆతడు బుర్రబరుక్కుంటూ ఆలోచనలోపడ్డాడు.

"అసలుకథ ఇప్పుడుంది."—అంటూ అతడు వడివడిగా దుస్తులువేసుకొన్నాడు.

ఖోల్యావా అప్పుడే గదిలోకివచ్చేడు. అతనిని చూడగనే తోకిరేవ్ చేయవలసిన పనిచెప్పేడు.

"స్పెషల్ డిపార్టుమెంటుకు ఫోనుచెయ్యి."—అంతలోనే ఆయన "రొట్టెరాలేదన్నవార్త ఎవ్వరికీ తెలియనీయవద్దు" అని దుబాయిను హెచ్చరించేడు.

రైల్వేఫోలిఫోన్ ఆపరేటర్లతో ఓ గంటసేపు దెబ్బలాడి, ఖోల్యావా జకరయ్ ఆఫీసును పిలవగలిగేడు. స్పెషల్ డిపార్టుమెంటు సహాయాధికారి జకరయ్ ఫోన్ దగ్గరకు వచ్చేవరకూ తోకరేవ్ కంగారుపడుతూనే వున్నాడు.

వార్త వినగానే జకరయ్ మండిపడ్డాడు.

"ఏమిటి? రొట్టెరాలేదు? ఆపనిచేసిందెవరో కనుక్కుంటూ వుండు."

తోకరేవ్ మహాకోపంగా వున్నాడు.

"అదిసరే. రేపు జనానికి ఏం తినపెట్టను?"

జకరయ్ ఏంచెయ్యాలా యని ఒక్కగడియ ఆలోచించేడు.

"ఈవేళరాత్రే లిక్కు ద్వారా కారులో రొట్టెపంపుతాను. అతడు దారి ఎరుగునులే. తెల్లవారేసరికి తెచ్చి ఇస్తాడు."

తెల్లవారేసరికి రొట్టెలబస్తాలు వేసుకొని కారు స్టేషన్ ముందు హాజరయింది. రాత్రి తెల్లవార్లూ నిద్రలేకపోవడంతో కళ్ళుమూసుకుపోతూంటే లిక్కు అతిఅలసటగా కారుదిగేడు.

రైలుబాట నిర్మాణానికి అనేక అటంకాల నెదుర్కో వలసివస్తూంది. పట్టాలక్రింద పెయ్యడానికి స్లీపర్లులేవని రైల్వే శాఖవారు ప్రకటించేరు. పట్టాలనూ పెట్టెల్నీ బాటవేస్తున్న చోటికి తీసుకెళ్ళడానికి తమవద్ద బళ్ళూ, లారీలూ ఏవీలేవని పట్టణాధికారులు తెలియపరిచేరు. తీరాచూస్తే ఇంజన్లకో చాలా మరమ్మత్తులు కావలసివున్నట్లు కనబడింది. మొదటి జట్టు పదిహేనురోజులూ పనిచేసివెళ్ళిపోతే వాళ్ళస్థానంలో రెండోజట్టు రావాలంటే మనుష్యులు లేరు. ఉన్నవాళ్ళు బాగా నలిగిపోయేరు. వాళ్ళని ఉంచడంలో అర్థంలేదు.

పార్టీసభ్యులలోని నాయకులు ఆరాత్రి స్టేషన్ మెడ్డులో కూర్చుని తెల్లవార్లూ పరిస్థితుల్నిగురించి ఆలోచించేరు.

మరునా డుదయమే తోకరేవ్, దుబోవా, క్లావిసెక్‌లు పట్టణంవెళ్ళేరు. ఇంజన్లను మరమ్మత్తుచేసి, పట్టాలు త్వరగా తెచ్చేటందుకని తమతో ఓ అరడజనుమందిని వెంటబెట్టుకు వెళ్ళేరు. క్లావిసెక్ రొట్టెలపనివాడు. కనక ఆతనిని పనివాళ్ళకి రొట్టెల సప్లయిబాధ్యత ఇచ్చిపంపేరు. మిగతావాళ్ళంతా పుహ్చ్-వోదిత్సా వెళ్ళేరు.

ఇక్కడ నిర్మాణప్రదేశంలో వర్షం విధీవిరామం లేకుండా ఒక్కలా కురుస్తూనేవుంది.

* * *

పావెల్ కోర్చాగిన్ బురదలో కూరుకుపోయిన పాదాన్ని అతికష్టంమీద లాక్కున్నాడు. కాలికి చల్లగా తగిలింది. బూట్ మడమజారిపోయిందనుకొన్నాడు. అదివరకే జోళ్లుఅరిగి

బొత్తులుపడి పనిలో చాలబాధ కలుగుతూంది. అవి ఆరడం అంటూలేదు. అడుగేసేసరికి లతలతలాడుతున్నాయి. ఇప్పుడు మడమే వూడిపోయింది. చల్లగా మంచులావున్న బురద తగిలి కాలు జివ్వుమనిపోతూంది. ఎంతో విసుగుగా తిట్టుకొన్నాడు. ఒక కాలికి చెప్పులేకుండా పనిచెయ్యడం సాధ్యమే కాదు. చేసేదిలేక తిరిగివచ్చేడు. వంటశాలలో గాడిపొయ్యి ప్రక్కనేకూర్చుండి కాలినున్న బురదగుడ్డ విప్పేసి, మొద్దు బారిపోయిన కాలు నిప్పులవేపు జాపేడు.

లైన్‌మన్ భార్య ఓదార్క వంటవానికి సహాయంగా వుంటూంది. పావెల్ వెళ్ళేసరికి బీట్‌దుంపలు తరుగుతూంది. ఓదార్కా ప్రౌఢవయస్క. స్థూలశరీరం. మంచిబలిష్ఠురాలు. ఆవిడచేతిలోని కత్తి మహావేగంతో ఆడుతూంటే, రెండో వేపున తరిగిన ముక్కలు చిన్నగుట్ట పడిపోతున్నాయి.

పావెల్ రాకను ఓరగంట గమనించి ఆమె కట్టెవిరిచి నట్లు అనేసింది.

''తిండికోసం వచ్చేవేమో. ఇంకా వేళకాలేదు. అలా పని ఎగకొట్టి వచ్చినందుకు సిగ్గులేదూ ? పొయ్యిమీదినుంచి ఆ కాళ్ళుతియ్యి. ఇది వంటశాల అనుకున్నావా, నీళ్ళగది అనుకున్నావా ?''

వంటవాడు గదిలోకి వచ్చేడు.

వేళకానివేళ తాను వంటగది కెందుకు వచ్చేడో సమాధానం చెప్పుకొన్నాడు.

''దీనిదుంపతెగ! ఈబూటు చిరిగిపోయింది.''

వంటఆతడు చిరిగిపోయిన బూట్ పరీక్షించి ఓదార్చా వేపుచూపేడు.

"ఆమె మగడు జోళ్ళుకుట్టగలడు. వెళ్ళిబాగుచేయించుకో. లేకపోతే లాభంలేదు. జోడులేందే ఒక్కఘడియ జరగదు"

ఆ సలహా విని ఓదార్కా ఈమారు పావెల్‌ను పరిశీలనగా చూసింది. మనిషిని తప్పుఅర్థం చేసుకొన్నానని గ్రహించింది.

నిర్మొగమాటంగా తనతప్పు ఒప్పుకుంది.

"వట్టి త్రిపాదిగాడి వనుకొన్నా"

తనకు కోపంరాలేదన్నట్లు పావెల్ చిరునవ్వు నవ్వేడు. ఓదార్కా అతనిబూట్ చేతతీసుకొని పరీక్షగా చూసింది.

"దీనికి మాసికవేసి లాభంలేదు. అయితేనేం, వుండు చెప్తా. మా ఇంట్లో పాతజోడు ఒకటి పడుంది. అదిస్తా. ఈబూట్ మీద తొడుక్కో. కాలునెప్పిపుట్టదు. వట్టికాలితో తిరగబోకు. నిమ్మోకరణం చచ్చిపోతావు. మంచుకురిసే రోజులు వచ్చేయి.

ఓదార్కా తన చిరాకునంతనూ మరచిపోయింది. కత్తిక్రిందపెట్టి, హడావిడిగా ఇంటికెళ్ళి పాతచడావుజోడూ, పొడుగుపాటి గుడ్డపీలికా తీసుకొచ్చింది.

ఆమె తెచ్చినగుడ్డ కాలికి చుట్టుకొని చడావుతొడిగే సరికి ప్రాణం హాయిఅనిపించింది. పావెల్ కృతజ్ఞత దీపించే చూపులతో ఓదార్కాను అభినందించేడు.

* * *

తోకరేవ్ నగరంనుంచి ధుమధుమలాడుతూవచ్చేసు. కమ్యూనిస్టుపార్టీ సభ్యులు ముఖ్యమైన వారిని ఖోల్యావాగదికి పిలిచేసు. దుర్వార్త వారి చెవిని వేసేసు.

"పొడుగునా ఆటంకాలే. ఎక్కడికెళ్ళినా పనిసాగి పోతున్నట్లే కనబడుతుంది. తీరాచూస్తే ఏమీజరగదు. ప్రతి చోటా విద్రోహులు పుట్టలు, పుట్టలుగా వున్నారు. మన ప్రభుకంతా వాళ్ళతో పేచీలోనే గడిచిపోయేలావుంది. ఇదిగో, పరిస్థితులేం బాగాలేవు. మనకు బదిలీ మనుష్యులింతవరకు లేరు. అసలెంద రున్నారో తెలియదు. పిండమంచు పడడం ఏ రోజయినా ప్రారంభం కావచ్చును. ఆనాటికి ఏవిధంగా అయినాసరే చిత్తడినేలలుదాటి ముందుకుపోవాలి. లేకపోతే నేలబిగిసిపోయిందా ఇంకేపని నడవదు. నానా కంగాళీచేస్తున్న వ్యక్తుల్ని అక్కడ పట్నంలో దులుపు తూండగానే,మనం ఇక్కడ రెట్టింపువేగంతో పని నడపాలిసి వుంది. ఈ రైలుపూర్తం వేసితీరాలి. వేస్తాము. చచ్చినా మానం. వేయలేకపోతే మనం బోల్షివిక్కులమే కాము."

అతని కంఠం ఖంగుఖంగుమంది. చూపులు నిశిత మైనాయి.

"ఈవేళనే మనం సమావేశాలు జరపాలి. పార్టీసభ్యులందరికీ కబురందించండి. మనం అందరం రేపటినుంచి పనిలో దిగుదాం. పార్టీసభ్యులు కానివాళ్ళని వెళ్ళిపొమ్మందాం. మిగతా అందరం వుందాం. ఇదిగో గుబర్నియా కమిటీ తీర్మానం."

తోకరేవ్ చేతిలోని కాగితాన్ని పాంక్రాటోవ్ తీసుకొని మడతవిప్పేడు. ఆతని వెనకనే నిలబడ్డ పావెల్‌కోర్చాగిన్ వైకిచదివేసేడు :

"అత్యవసర పరిస్థితులదృష్ట్యా కామ్‌సోమాల్ సభ్యులంతా పనికొనసాగించవలసిందే వంటచెరుకు బళ్ళకెక్కించి పంపేవరకూ వారక్కడే వుండాలి.

(సం.) రీటా ఉస్తినోవిచ్.

(గుబర్నియాకమిటీ కార్యదర్శిస్థానే.)

వంటవసారా జనంతో కిక్కిరిసిపోయింది. ఆకాస్త ప్రదేశంలో నూటఇరవై మంది నిలుచున్నారు. గోడల్ని వొత్తుకొని, బల్లలెక్కి, కిటికీ బారియల్లో ఎక్కడ కాస్త చోటు దొరికితే అక్కడల్లా నిలబడ్డారు.

పాంక్రాటోవ్ సమావేశాన్ని ప్రారంభించేడు. తోకరేవ్ కొద్దిసేపు మాట్లాడేడు. ఆతడు చేసిన ప్రకటన సభలో దిగ్భ్రమ కలిగించింది.

"కమ్యూనిస్టులూ, కామ్‌సోమాలూ పనివదలివెళ్లరు."

దానికి తిరుగులేదన్నట్లూతడు చేయివూపేడు. ఆచేయి వూపులో ఇంటికి తిరిగిపోవడంకోసం పెట్టుకొన్న ఆశలన్నీ తుడుచుకపోయేయి.

కొద్దిక్షణాలసేపు పెద్ద రణగుణధ్వని. అసలే మసకగావున్న గుడ్డిదీపపు వెలుతురు జనం కదలికతో అసలే కనబడకుండా పోయింది. కనుచీకట్లో గలభా మరింతఎక్కువయింది. ప్రతివారికీ 'ఇంటి'మీద చూపువారింది. ఇంక ఒక్కక్షణం

ఈకష్టాలు తట్టుకోలేము అనేసేకు. కొద్దిమంది ఆలోచనలో పడ్డారు. కాని పనివొదిలిపోతానని బయటపడ్డవాడు ఒక్కడే.

ఒకమూలనుంచి ఎవ్వరో బండబూతుల ఆసరాతో తాను ఇంటికి పోతానానే భావాన్ని ప్రకటించేడు.

"ఉరిపెట్టుకు చావమనండి. నేనిక్కడింక ఒక్కరోజు కూడా వుండేదిలేదు తప్పుచేసినవాడిచేత కఠినమైనపని చేయిస్తారు. దానికిఅర్థం వుంది. కాని, మేంచేసిన నేరం ఏమిటి? ఇంతవరకు వుండడమే మా తెలివితక్కువ. ఇప్పటికే వచ్చి రెండువారాలయింది. చాలు. కూర్చుని తీర్మానాలుచేసే వారెవరో వారినేవచ్చి పనిచెయ్యమనండి. ఈ బురదలో మగ్గిపోవాలనుకొనేవా రెవరన్నావుంటే వుండండి. నాకు మాత్రం సాధ్యంకాదు. రేపు వెళ్ళిపోయేదే."

ఓకునేవ్ వెనకనే ఆమాటలు వినబడ్డాయి ఎవరో చూద్దామని ఆతడు అగ్గిపుల్లగీసేడు. క్షణకాలం ఆ వెలుతురులో కోపోద్రిక్తమైన ముఖమూ, ఆవేశంతో తెరిచిననోరూ కనబడ్డాయి. గుర్తుతెలిసింది. గుబర్నియా ఆహారశాఖలో గుమాస్తాకొడుకు.

"ఏం? ఎవరని చూసుకుంటున్నావా? నాకేం భయంలేదు. దొంగతనం ఏమీచెయ్యలేదు."

అగ్గిపుల్ల ఆరిపోయింది. పాల్రాకోవ్ లేచేడు:

"ఏమిటామాట? పార్టీ బాధ్యతను కఠినవరకం అనే పెద్దమనిషి ఎవరయ్యా?"

ఆతడా గుడ్డివెలుతురులోనే ప్రథమశ్రేణిలో నిలబడ్డ వారి ముఖాలను పరీక్షించడానికి విఫలప్రయత్నం చేసేడు.

"లేదు. కామేడ్స్! మళ్ళీ పట్నంపోయేటందుకు అవకాశంలేదు. మనపని ఇక్కడేవుంది. మనంవెళ్ళిపోయేమాట జనంఅంతా చలికి బిగుసుకుచచ్చిపోతారు. ఈపని నెంత త్వరగాపూర్తిచేస్తే అంతత్వరగా ఇళ్ళకిపోతాం. వెనకనుంచి మాట్లాడిన ఆయనమాదిరిగా పారిపోవడం మన ఆశయాలకు విరుద్ధం. క్రమశిక్షణకు భంగకరమూను..."

పాంక్రాటోవ్ అసలు దీర్ఘోపన్యాసాలుచేయగలవాడు కాదు. కాని, ఆతని ఈచిన్న ఉపన్యాసాన్నికూడా వెనుక నుంచి వినవస్తున్న గొంతుకే అడ్డుకొట్టింది.

"పార్టీసభ్యులుకానివారు పోవచ్చుకాదా?"

"నిరభ్యంతరంగా."

పొట్టికోటు తొడుక్కున్న ఒక కుర్రడు జనాన్ని వొత్తి గించుకుంటూ ముందుకు వచ్చేడు. కామ్సోమాల్ కార్డు ఒకటి గదిమూలనుంచి ఎగిరివచ్చి, పాంక్రాటోవ్ గుండెలకు తగిలి బల్లమీద పడింది.

"ఇదిగో నీకార్డు. నువ్విచ్చే ఓ అట్టముక్కకోసం నా ఆరోగ్యం చెడగొట్టుకోవడంలేదు."

చివరిమాటలను మింగేస్తూ నాలుగు దిక్కులనుంచీ కుపిత కంఠాలు లేచేయి.

"ఏమనుకొంటున్నావు, ఆలా గిరాటు వేస్తున్నావు?"

"ద్రోహపువెధవ."

"కామ్సోమాల్ అంటే గార్లో,బూర్లో అనుకున్నాడు."

"పొమ్మనండి."

"ఏడీ ఎక్కడున్నాడు, ఈ పేనుగాడు?"

ఆతడు తలవంచుకొని గదిలోంచి వెళ్ళిపోయేడు. కుష్ణువానినిచూచి అసహ్యించుకొన్నట్లు ఆతని కంతా దారి ఇచ్చి పక్కకు తప్పుకొన్నారు. ఆతడు వెళ్ళిపోయేక తలుపు జేరవేసేరు.

ఆతడు పారవేసిపోయిన పార్టీ కార్డును పాంక్రాటోవ్ తీసి దీపంబుడ్డికి ముట్టించేడు.

అట్టకు నిప్పుముట్టుకొని, మెలికలు చుట్టుకుపోతూ కాలిపోయింది.

* * *

అడవిలో తుపాకీచప్పుడు ప్రతిధ్వనించింది. ఒకరౌతు శిధిలగృహం పక్కనుంచి అడవిలోకి గుర్రాన్ని పరుగెత్తించేడు. ఒకక్షణం తర్వాత శిధిలగృహం లోపలినుంచి జనం పరుగెత్తుకొంటూ వచ్చేరు. ఎవరో తలుపుగొళ్ళెంలో దోపివున్న కర్రముక్కచూసేరు. దానికో కాగితం చుట్టివుంది. అగ్గిపుల్ల గీసేరు. గాలికి ఆరిపోకుండా చేయిఅడ్డంపెట్టి ఆవెలుతురులో కాగితంముక్కను చదివేరు.

"లేచిపోండి. ఇంటికి తిరిగిపోండి. లేదా, అందరినీ కాల్చిపారేస్తాం. రేపురాత్రిలోపు లేచిపోవాలి.-అటామన్ చెస్నోక్."

చెస్నోక్ ఆర్లిక్ బండెపోటు ముఠావాడు.

* * *

రీటా బల్లమీద ఆమె డైరీ తెరిచిపెట్టుకూర్చుంది.

డిసెంబరు, 2

ఈ వేళనే మొట్టమొదటి పర్యాయం మంచుపడింది. పిండమంచు చాల తీవ్రంగా పడింది మెట్లమీద వ్యాచెస్లావ్ ఓల్షన్‌స్కీ ఎదురయ్యేడు. ఇద్దరం వీధిపిలకారు బయలుదేరేం.

"మంచుపడ్డరోజున నా కెంతో హాయిగావుంటుంది. ఇల్లాగ పిండమంచు పడుతూంటే మరీ సరదాగా వుంటుంది. కదూ."

"నా ఆలోచనలన్నీ బోయార్డామీదనే వున్నాయి. అందుచేతనే మంచూ, పిండమంచూ నాకు సరదాగా తోచడంలేదు. పైగా ఎంతో బాధఅనిపిస్తూంది. ఆమాటే చెప్పేను. కారణంతోసహా..."

"అది కేవలమూ ఆత్మప్రత్యయనేయ భావధోరణి అన్నాడు. ఆలాగేఅయితే యుద్ధకాలంలో ఆనందం, సరదా అన్నీ మన్నాచేయవలసిందే. కాని, జీవితం అలా సాగదు. దుఃఖం, బాధ మొదలయినవన్నీ యుద్ధం జరుగుతున్న అగ్రశ్రేణికి మాత్రమే పరిమితం. అక్కడ మృత్యువుతాండవిస్తూంటుంది. అయినా అక్కడకూడా జనం నవ్వుతూనే వుంటారు. యుద్ధరంగానికి వెలుపలఅన్నీ మామూలుగా జరిగిపోతూనే వుంటాయి : జనం నవ్వుతారు. ఏడుస్తారు. ఆనందిస్తారు. బాధలు పడతారు. ప్రేమకలాపాలు సాగిస్తారు. వినోదిస్తారు. హుషారు పడతారు."

"ఓల్షన్‌స్కీ మాటలలో ఎగతాళీ, అపహాస్యమూ ఎక్కడాలేదు. ఆయన విదేశాంగశాఖలో వుద్యోగి. 1917 నుంచీ పార్టీలో వున్నవాడు శుభ్రమైన బట్టలువేస్తాడు.

నున్నగా గడ్డం గీసుకొంటాడు. అత్తగు పులుముకొంటాడు. మాయింట్లోనే, సెగాల్ వాటాలో వుంటున్నాడు. ఒక్కొక్కప్పు డెప్పుడేనా చూడ్డానికి నాగదికి వస్తుంటాడు. సరదాగా మాట్లాడతాడు. యూరపునంతనూ ఎరుగును. ఎన్నో ఏళ్ళపాటు పారిస్‌లో వున్నాడు. కాని, ఆయనతో స్నేహం నాకు సాధ్యంకాదు. కారణం ఏమంటే ఆతనిదృష్టిలో నేను వర్ధి ఆడదానిని. అంతే. నాపార్టీ సభ్యత్వం అంత ప్రధానం కాదు ఆయనకు. ఆవిషయంలో తన అభిప్రాయాల నెన్నడూ దాచుకోలేదు. నిజమే. నిర్భయంగా తన అభిప్రాయాలు చెప్పేస్తాడు. ఆలాగని నాతో వ్యవహరించేటప్పుడు పెద్ద మనిషితరహా తప్పడు. మంచి లజ్జలు కనబరుస్తాడు. కాని నా కాతడంటే ఇష్టంలేదు.

"ట్లిన్‌స్కీ చూపే యూరపియన్ మర్యాదలకన్న జకరయ్ నిరాడంబరత్వం అంటే నాకిష్టం.

"బోయార్కానుంచి వచ్చేవార్తలన్నీ చాల సంగ్రహంగావుంటున్నాయి. రోజుకో వంద *సాజెనేల రైలుమార్గం వేస్తున్నారు. రైలుకట్ట రాయికట్టకుపోయింది. దానిమీద చిన్నచిన్న గాడికొట్టి స్లీపర్లువేస్తున్నారు. మొత్తంఅంతా కలిపి రెండువందల నల్భై మంది పనిచేస్తున్నారు. కొత్తగా పంపించిన జనంలో సగంమంది పారిపోయేరు. అక్కడి పరిస్థితులు చాల భయానకంగావున్నాయి. ఈ పిండమంచు పడుతూంటే వాళ్ళు పని ఎల్లా సాగించగలుగుతారో. దుబావా

---

* సాజెనే : రష్యను మానము —సాజెనే ఏడు ఇంగ్లీషుఅడుగులకు సమానము.

వెళ్ళి వారంఅయింది. పుష్కా-వోదిత్సాలోవున్న ఎనిమిది ఇంజన్లలో అయిదింటినిమాత్రమే మరమ్మతుచేయగలిగేరు. మిగిలినవాటిలో వేయడానికి కావలసిన యంత్రభాగాలు దొరకలేదు.

"ట్రామ్‌కార్ అధికారులు డిమిట్రీమీద దొంగతనం నేరం ఆరోపించేరు. పుష్కా-వోదిత్సానుంచి పట్టణానికి నడుస్తున్న ట్రాంకార్లను ఆతడూ, అతని అనుచరులూ ఆపేసి, జనాన్నిదింపేసి, వాట్లలో బోయారాక్ జైలుబాటకోసం జైల్వేస్లీపర్లు ఎక్కించి తీసుకుపోయేరు. ట్రామ్‌లద్వారా వాటు స్టేషన్‌కు పంధొమ్మిదివేగన్ల స్లీపర్లూ, పట్టాలూ చేరవేసేరు. ట్రాంపనివాళ్ళు హుషారుగా వాళ్ళకిసహాయంచేసేరు.

"ఇంకా పట్టణంలో మిగిలిన సోలోమెంకా కామ్‌సోమాల్స్ రాత్రి తెల్లవార్లూపనిచేసి పట్టాలు వెల్తోలా కెక్కించేరు. డిమిట్రీ, అతనిమనుష్యులూ వాళ్ళనికూడా వెంట బెట్టుకొని బోయారాక్‌కు వెళ్ళిపోయేరు.

"దుబావాచేసిన పనినిగురించి కామ్‌సోమాల్ బ్యూరోలో విచారణ జరపడానికి అక్‌మ్ వొప్పుకోలేదు. ట్రామ్‌శాఖలో సాగుతున్న అధికార దుర్వినియోగంగురించీ, ఫైళ్ళ తిప్పట గురించీ దుబావా ఎన్నోసంగతులుచెప్పేడు. రెండు కార్లను మించి ఇవ్వము అనేశారట, వాళ్ళు.

"అయినా, తుష్తా రహస్యంగా దుబావాను పందలించేడు. ఈ గొరిల్లాదాడుల్ని ఈపాటికి ఆపమని బెదిరించేడు. లేకపోతే జైలుతప్పదన్నాడు. పేచీలుతప్ప సఖ్యపడడానికి మార్గమేలేకపోయిందా అన్నాడు.

"దానితో దుబావాకు ఎంత కోపంవచ్చిందని—

"నువ్వూ కలంబోటుగాడివే కా? పోయి మాట్లాడక పోయేవూ? చింతపండుబుట్టలా కుర్చీలో చతికిలబడి కబుర్లు చెప్తావు. పైలుపట్టాలు తీసుకెళ్ళకుండా బోయూర్కా వెడతానని అనుకొన్నావా? ఇక్కడ కూర్చుని అందరికీ అడ్డం వచ్చేబదులు కొంతవుపయోగమేనా అవుతుంది, నిన్నక్కడికి తోసేస్తే. తోకరేవ్ నీకు బుద్ధిచెప్తాడు—అంటూ డిమిట్రీ ఆఫీసంతా ఎగిరిపోయేలాగ అరిచేసేడు.

"తుష్తా వెంటనే దుబావామీద నేరారోపణపత్రం తయారుచేసేడు. అకిమ్ నన్నుపంపేపి పదినిముషాలు గట్టిగా చీవాట్లుపెట్టేడు. తుష్తా వెర్రిమొగంవేసుకొని వెళ్ళిపోయేడు.

డిసెంబరు, 1

గుబెర్నియాకమిటీకి ఈవేళ మగోకంప్లెయింటువచ్చింది. ఈమారు ఇది రహదారిశాఖ చెకానుంచివచ్చింది. పాంక్రాటోవ్, ఓకునేవ్ మొదలయినవాళ్ళంతా మోటోవిలోవ్కా స్టేషన్కువెళ్ళి, అక్కడ ఖాళీగాపడివున్న ఇళ్ళతాలూకు కిటికీలూ, ద్వారాలూ పీక్కుపోయేరట. వాటిని వేగనుకి ఎక్కిస్తూంటే స్టేషనులోని చెకావుద్యోగి వారిని అరెస్టుచేయబోయేడు. దానితో వాళ్ళు ఆతనివద్దవున్న ఆయుధాలు లాగేసుకొన్నారట. రివాల్వరు తోటాలుతీసేసి, బండిబయలుదేరాకగాని అవట్టి రివాల్వరు ఇవ్వలేదట. కిటికీలూ, దర్వాజాలూ పట్టుకుపోయేరు.

''మరోఛార్జీ: భోయారాక్ రైల్వేనిలవలనుంచి తోక రేవు ఇరవై *పూడ్లమేకులు తీసుకుపోయేడని రైల్వేసరఫరా శాఖవారి ఆరోపణ. స్లీపర్లుగాపనికివచ్చే కలప లాగితెచ్చి, సాయపడిన రైతులకు ఆమేకులు కూలికిబదులుగా ఇచ్చేడట.

''ఈ సంగతులన్నీ జకరయ్‌కిచెప్పేను. ఆయన నవ్వేసేడు. 'వాటిసంగతి నే చూస్తాలే' అన్నాడు.

''రైలుబాట నిర్మాణం చాల ధూకుడుగా జరిగిపోతూంది. ఒక్కొక్కరోజుకు ఎంతెంతో విలువ. ప్రతిచిన్న పనికీ ఇక్కడ ఎంతో రభసచేయవలసివస్తూంది. ఆటంకాలుల్ని ఉండీ, ఉడిగి గుబర్నియాకమిటీ ఆఫీసుకిపిలిపించి దబాయించవలసివస్తూంది. అక్కడవాళ్ళు ఆఫీసుపనిపద్ధతులకు తిలాంజలి ఇచ్చేసి అవసరాన్ని పట్టి పనిచేసుకుపోతున్నారు.

''ఓల్గిన్‌స్కీ నాకో చిన్న ఎలక్ట్రిక్ స్టవ్ బహుమతి తెచ్చేడు. దానిమీద నేనూ, ఓల్గాయురెనేవా ఇద్దరం చేతులు వెచ్చకాచుకొన్నాం. దానిని వెలిగించినా గది వేడిఎక్కలేదు. అల్లాంటిది అడవిలో ఆగడ్డుచలిలో వాళ్ళెల్లావుంటున్నారో. హాస్పిటలులో రోగులు ఎన్నికంబళ్ళు కప్పినా వొణికిపోతున్నారని ఓల్గాచెప్పింది. రెండేసిరోజుల కోమారు అక్కడ నెగళ్ళు వెలిగిస్తున్నారట.

''వద్దు. కామ్రేడ్ ఓల్గిన్‌స్కీ! యుద్ధరంగంలోని దుఃఖం, వెనకపీటీనకూడా బాధేకలిగిస్తుంది.

---

* పూడ్ : రష్యను మానము—నిరీ షానుల బరువుకు సమానము.

డిసెంబరు, 4

రాత్రిఅంతా మంచుకురుస్తూనేవుంది. మంచుకప్పేసిందనీ, రైలుబాటలో మంచుతీసెయ్యడానికి పనులు ఆపవలసివస్తూందనీ బోయారాక్‌నుంచి వార్తాసేగు. జనవరి 1 (1922) నాటికి రైలుబాట ప్రథమభాగం కలపఅడితుల ప్రారంభం దాకా వేసెయ్యడం పూర్తికావాలని ఈవేళ గుబర్నియా కమిటీ ఒకతీర్మానంచేసింది. ఆవార్త తెలియగానే తోకరేవ్ ''ఈలోపునే చచ్చిపోకుండావుంటే తప్పకుండా ఆరోజు నాటికి పూర్తిచేస్తాం, లే.'' అన్నాడట.

''కోర్చాగిన్‌నుగురించిన వార్తలే తెలియడంలేదు. పాంక్రాటోవ్‌లాగ ఆతడూ ఏదోనెత్తికి తెచ్చుకోకుండావుండడం ఆశ్చర్యంగానేవుంది. ఆతడు నాచాయలకికూడా రాకుండా తప్పించుకుపోవడం ఎందుకో అర్థంకావడంలేదు.

డిసెంబరు, 5

రైల్వేనిర్మాణప్రదేశంమీద నిన్న బంబెపోట్లు దాడిచేసేరట.

* * *

మొత్తంగా, దిగబడిపోతున్న మంచులో గుర్రాలు కాళ్ళీడ్చుకుంటూ నడుస్తున్నాయి. మధ్యమధ్య మంచులో కప్పడిన ఏపుల్లమీదనో అడుగుపడి ఫటుక్‌మంటుంది. గుర్రంబెదిరి ముందుకు అడుగువెయ్యకుండా మొరాయిస్తుంది. వెనకనుంచి కొరడా ఛెళ్ళుమంటుంది. ఆదెబ్బతో పరుగెత్తి ముందుకుపోతున్నవాటిని కలుసుకొంటుంది.

మంచులో కప్పడిపోకుండావున్న పోతగట్టుకి దిగువన కొండవంచలో పదిపన్నెండుమంది రౌతులు కనబడ్డారు. కొంతదూరంవచ్చి గుర్రాల్ని నిలబెట్టేరు. కళ్ళెం, జీనులింకులు తగిలి సన్ననిధ్వని వినిపిస్తూంది. నాయకుడిగుర్రం ఒళ్ళు విదిలించుకొంది.

దళనాయకుడు యూక్రేనియన్ భాషలోనూట్లాడేడు.

"చచ్చినంతమంది వున్నారు. కానీ, లే. దెబ్బకి దెయ్యం వదిలిపోతుంది. రేపు తెల్లవారేలోపున తరిమెయ్య మని అటామన్ దొరవారిఆజ్ఞ. వంటచెరుకు అడితులకి దగ్గరపడ్డారు."

చిన్నలైన్ వెంబడే ఒకేవరసలో వారు స్టేషన్ దాకా వెళ్ళేరు. పాతస్కూల్ బిల్డింగ్ దగ్గరలోవున్న వెల్లడికనబడ గానే నడకవేగం తగ్గించేరు. చెట్లగుంపుచివర ఆగిపోయేరు. వెల్లడిలోకి రావడానికి ధైర్యంచాలలేదు.

నిశీధి నిశ్శబ్దాన్ని చీరుకుంటూ తుపాకీ కాల్పులు వినిపించేయి. వెన్నెలలో తెల్లగా వెండిచెట్లులా మెరిసిపోతున్న బిర్చిఆకులనుంచి మంచుపిండలు జలజలరాలేయి. చెట్లమధ్య తుపాకులు కాలుస్తున్నప్పుడు మెరపుల్లే చిన్నచిన్న వెలుగులు కనబడుతున్నాయి. చవుకురికిన గోడలగిలాబా మన్ను వెళ్ళలు తూటాలుతగిలి జలజలరాలిపోతూంది. పాంక్రాటోవ్ ఎంతో పేచీ తెచ్చుకొని సంపాదించిన కిటికీలూ, అద్దాలూ, తుంపులు, తుంపులయిపోయేయి.

మొదటిచప్పుడు వినగానే గదిలోవున్న జనం చటుక్కున లేచేరు. కాని, గదిలోకే తుపాకీగుళ్ళు ఎగరడం ప్రారంభంకావడంతో ఎవరికివారే చదికిలబడ్డారు.

పావెల్ బయలుదేరుతూంటే దుబావా ఆతనికోటు పట్టుకొని లాగికూర్చోపెట్టేడు.

"ఎక్కడికి?"

"చూసొస్తా."

"తల పైకిచూపితే చస్తావు. పడుకో. చవటతలకాయి."

ఇద్దరూ దర్వాజాపక్కనే పక్కపక్కగా పడుకున్నారు. రివాల్వరుతో ద్వారాన్ని కమ్ముకుంటూనే దుబావా నేలని కరుచుకు పడుకున్నాడు. పావెల్ లేచి గొంతుకూర్చుని రివాల్వరు సవరించుకున్నాడు. దాంట్లో అయిదే తూటాలున్నాయి. ఒకగది ఖాళీగావుంది. బేరల్ తిప్పేడు.

హఠాత్తుగా కాల్పులు ఆగిపోయేయి. ప్రతిఒక్కరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

"ఆయుధాలున్నవాళ్ళంతా ఇటురండి."—దుబావా సన్నగా ఆజ్ఞాపించేడు.

పావెల్ ఎంతో నెమ్మదిగా తలుపుతీసేడు. వెల్లడిలో ఒక్క మనిషికూడా లేడు. మంచుపింజెలు దట్టంగా పడుతున్నాయి.

పదిగుర్రాలు అడవిలో పరుగుపెడుతూ పోవడం కనబడింది.

మరునాడు పట్టణంనుంచి ఒకరైలుకారు వచ్చింది. దాంట్లో జకరయ్, అకిమ్‌లు వచ్చేరు. వారిని స్టేషనులో

తోకరేవ్, ఖోల్యావాలు కలుసుకొన్నారు. ఆబండిలోనే ఒక మాక్సిం మరతుపాకీ, మరతుపాకీ తూటాలబెల్టులతో పెట్టెలు, రెండు డజన్ల రైఫిళ్ళూవచ్చి, ప్లాట్‌ఫారంమీద దిగేయి.

నలుగురూ రైలుబాట బోస్తున్నచోటికివెళ్ళేరు. జకరయ్ తొడిగిన పొడుగుకోటుచివరలు మంచులో జీరాడుతున్నాయి. సముద్రంలో నౌక వూగుతూంటే ఆచుకుంటూ నడవడం అలవాటు ఆతడికింకాపోలేదు. ఆతడు ఒకప్పుడు నౌకలలో పనిచేసేడని ఆ నడకపట్టిచ్చేస్తుంది. అకిమ్ ఆతని పక్కనే అడుగులకలిపి నడుస్తున్నాడు. వాళ్ళతో సమానంగా నడవడానికి తోకరేవ్ మధ్యమధ్య పరుగెత్తవలసివస్తూంది.

"బందెపోట్లు దాడిచెయ్యడం భయం ఒక్కటేకాదు మన ఇబ్బంది. లైన్‌వేసేదారిలో మిట్ట ఒకటుంది. దురదృష్టం. ఏంతవ్వినా తవ్వాలి."

తోకరేవ్ నిలబడి అరచేతులు దోసిలిపట్టి, సిగరెట్టు వెలిగించేడు, నాలుగు గుక్కలుపీల్చి మళ్ళీవాళ్ళని అందుకోడానికి పరుగెత్తేడు. ఆతని రాకకోసం అకిమ్ కొంతదూరములో నిలబడ్డాడు. కాని, జకరయ్ నడిచిపోతున్నాడు.

"అనుకొన్ననాటికి పనిపూర్తవుతుందనే అనుకొంటున్నావా?"— అన్నాడు అకిమ్.

తోకరేవ్ ఒక్కక్షణం ఆలోచించేడు.

"ఇదిగో, అసలుసంగతి ఇది. మామూలుగా అయితే పనిపూర్తికాదు, కాని, చేసితీరాలి.

ఇద్దరూ వేగంగా నడిచి జకరయ్‌ని అందుకున్నాక తోళ్ళకేక్ చెప్పుకుపోతున్నాడు

"ఈ పరిస్థితులలో రైల్వేలైన్ వేయడం అసాధ్యమని పాటోస్కినూ, నేనూమాత్రం ఎరుగుదుం. జనంలేరు. పని ముట్లు తక్కువ. కాని, మిగతాఅందరూ ఏమైనాసరే అనుకున్నాటికి పనిపూర్తిచేసితీరాలనే పట్టుదలతోవున్నారు. మంచుకు బిగిసి చచ్చిపోకుండావుంటే పనిపూర్తిఅవుతుందన్నది అందుకే. మీరే ఆలోచించండి. నెలరోజులనుంచి తవ్వకం సాగుతూంది. ఈ పాటికి నాలుగోబడిలీ మనుష్యులు వచ్చివుండాలి. రాలేదు. ఈనాడు పనిచేస్తున్నవాళ్ళల్లో ఎక్కువమంది మొదటవచ్చినవాళ్లే. పడుచుదనపు బిగువులో పనిచేసుకుపోతున్నారు. అందులో సగంమంది వణికిపోతున్నారు. వాళ్ళని చూస్తూంటే బాధకలుగుతుంది. అల్లాంటి జనం దొరకడం కష్టం. ఈదిక్కుమాలిన ప్రదేశం వాళ్ళల్లో ఎందర్ని పొట్టపెట్టుకుంటుందో..."

* * *

స్టేషనుకు ఒక కిలోమీటరువరకూవచ్చి చిన్నరైలుబాట ఆగిపోయింది. అక్కడనుంచి ఒకటిన్నర కిలోమీటర్లవరకే స్లీపర్లు పడ్డాయి. ఆదిగువన మిట్టదాకా గట్టు మాత్రమే పడింది.

ఈభాగంలో పాంక్రోటోవ్ నాయకత్వాన పనిచేస్తున్న ఒకటోదళం నిర్మాణం సాగిస్తూంది. నలభయిమంది స్లీపర్లు తెచ్చి అమరుస్తున్నారు. ఒక పిల్లిగడ్డంవాడు కర్ర

దుంగలు తెచ్చి పోతగట్టుమీద పడేస్తున్నాడు. పొడుగునా అదేవిధంగా స్లైజ్జిబళ్ళు దుంగలు జేరేస్తున్నాయి. పక్కనే పొడుగుపాటి ఇనపకమ్మీలు రెండు పడేసివున్నాయి. స్లీపర్లు ఎగుడుదిగుళ్ళు లేకుండా చూసుకోడానికి వీటి నుపయోగిస్తున్నారు. ఇంక గట్టుమీద రాయిరప్పా వేసి దిమ్మిసా వేయడానికి గుద్దలి, గునపం, పార వీదివుంటే దానినే వుప యోగిస్తున్నారు.

*　　*　　*

స్లీపర్లు వేయడం ఎంతో శ్రమతో కూడినపని. త్వరగా జరగదు. అవి నేలలో గట్టిగా కుదురుకొనేటట్లు చేయాలి. లేకపోతే పట్టాలు సమానంగా ఆనవు.

స్లీపర్లు అమర్చే నేర్పు అక్కడున్న వాళ్ళల్లో ఒక్కడికే వుంది. లైన్‌ఫోర్మన్ లగూటిన్ వీధయినాలు గేళ్ళవాడు. మధ్యకు పాపిడితీసి రెండువేపులకూ విగిచిమవ్విన నల్లనిగడ్డం. ఆతడు మొదటినుంచీ బోయారాక్ పనిలోవున్న వాడే. పడుచువాళ్ళతో సమంగా కష్టపడుతున్నాడు. అందరిమన్న నలూ పొందినవాడు. లగూటిన్ పార్టీసభ్యుడుకాడు. కాని, పార్టీసభ్యుల సమావేశాలకు ఆతనిని పిలిచి, గౌరవస్థానం ఇస్తున్నారు. ఆలా పిలవడం, గౌరవించడం ఆతని కెంతో ఉత్సాహంగావుంది. ఆపని వీదోపూర్తి అయితేగాని ఇంటికి వెళ్ళనని వుండిపోయేడు.

"మీరే చూసుకోండని వెళ్ళిపోతే ఎల్లాగ? అనుభవంవున్న వాళ్ళు చూసుకొంటూంటేతప్ప వీదయినా పాడు

కావచ్చు. నాకు ఆ అనుభవంవుంది. బుద్ధిఎరిగింది మొదలు ఈనాటివరకూ ఎన్ని చోట్ల ఎన్ని స్లీపర్లు బిగించేనో నాకే జ్ఞాపకంలేదు.''

ఆలాగే వుండిపోయేడు.

* * *

లగూటిన్‌కి పనిబాగా తెలుసునని పాటోమ్కిన్ చూసేడు. అందుచేత ఆ ప్రదేశానికి తనిఖీకోసం ఎప్పుడో గాని రాడు. తోకరేవ్ అకిమ్‌నూ, జకరయ్‌నీ తీసుకొని పని జరుగుతూన్న చోటికివచ్చేసరికి పాంక్రాటోవ్ ఒక స్లీపరు బిగించడానికై గాడితవ్వుతున్నాడు. శ్రమకి ముఖం జేవురించి పోయింది. అంత చలిలోనూ చెమటలు కారిపోతున్నాడు. అకిమ్ ఆతనిని గుర్తేపట్టలేకపోయేడు. మనిషిబాగా చిక్కేడు. చప్పిదవడలు పడ్డాయి. కళ్ళు గుంటలు పట్టేయి.

అకిమ్‌ను చూడగానే చాలఉత్సాహంతో కరచాలనం చేసేడు.

''అమ్మయ్య ! పెద్దలు వచ్చేరే.''

అందరు పని నిలిపేరు. పారకొట్టుడు చప్పుడు ఆగింది. తనచుట్టూ చేరినవాళ్ళ ముఖాలు పీక్కుపోయివుండడం అకిమ్‌చూసేడు. వాళ్ళు కోట్లుతీసి మంచులోనే ఒకపోగుగా పడేసేరు.

లగూటిన్‌తో కొద్దిసేపుమాట్లాడేక తోకరేవ్ వచ్చిన వారిద్దరినీ తవ్వేపని జరుగుతున్నచోటికి తీసుకెళ్ళేడు. పాంక్రోటోవ్‌నికూడా తనతో రమ్మన్నాడు. ఆతడూ బయలు

దేరేడు. జకరయ్ ఆతనిని పక్క-నపెట్టుకొని నడుస్తూ సంభాషణ కుపక్రమించేడు.

"పాంక్రాటోవ్! మోటోవిలోవ్కా-లో ఏం జరిగిందో ఏమిటో చెప్పు. ఛెకామనిషిచేతిలో ఆయుధం లాక్కోవడంలో నువ్వు కొంచెం అతిగా పోయేవనుకుంటున్నా.

పాంక్రాటోవ్ చిరునవ్వు నవ్వేడు.

"అతనూ, నేనూ కలిసి ఆలోచించి చేసినపనేఅది.తన ఆయుధం లాక్కోమని ఆతడే చెప్పేడు. కుర్రవాడు మంచివాడు. అతడికి సంగతు లన్నీ చెప్పేను. విని ఏమన్నాడో తెలుసా ?—ఇదిగోనయ్యా! మీకష్టాలు నాకు తెలుసు,కాని ఆకిటికీలూ, దర్వాజాలూ మిమ్మల్ని పట్టుకుపోనిచ్చే అధికారం నాకులేదు. రైల్వే ఆస్తులు ఎవరూ దోచుకుపోకుండా కాపలాకాయమని కామ్రేడ్ జెర్ఝిన్స్కీ- ఆజ్ఞలు మాకున్నాయి. ఇక్కడి స్టేషన్మాష్టరుకి నామీద పీకలవరకూ వుందికోపం. నేను వచ్చేక వాడిదొంగతనాలు సాగటంలేదు. పక్కా-బందిమాన్. ఇప్పుడు మీరు కిటికీలూ, దర్వాజాలూ పట్టుకుపోతూంటే చూస్తూఊరుకున్నానా నామీద రిపోర్టు చేస్తాడు.రివల్యూషనరీ ట్రిబ్యునల్ వాళ్లు నాపీకపట్టుకుంటారు. కాని, మీరోపని చెయ్యండి. నాచేతిలో తుపాకీ లాగేసుకొండి. సామాను తీసుకునిపోండి. స్టేషనుమాష్టరు రిపోర్టు చెయ్యకపోతే కథేవుండదు.''— అన్నాడు. మేము చేసేదేము. అవునుగాని, ఈ తలుపులూ, దర్వాజాలూ మాస్వంత ఇళ్ళ కోసంకాదుగదా...''

జకరయ్ కళ్ళల్లో కనబడిన హాసరేఖనుచూసి పాంక్రాటోవ్ ధైర్యంగా అనేసేడు.

"కామ్రేడ్ జకరయ్ ! కావాలంటే మాకు శిక్ష వెయ్యి. కాని ఆకుక్రాణ్ణి ఏమీ చెయ్యకు."

"అయిపోయిందేదో అయిపోయింది లే. మళ్ళీఅల్లాంటి పనులుమాత్రం చెయ్యకు. అది క్రమశిక్షణకు భంగం. ఒక క్రమపద్ధతిలో అధికారవర్గాన్ని అణిచివేయగల స్తోమతు మనకిప్పుడు చిక్కింది. అది వదిలెయ్. మనం మాట్లాడుకొనే దింకో ముఖ్యవిషయం వుంది.

జకరయ్ బండెపోట్లదాడిని గురించిన వివరాలు అడగడం మొదలు పెట్టేడు.

* * *

బోయూర్కా స్టేషనుకి నాలుగున్నర కిలోమీటర్ల దూరంలో రైలుబాట కడ్డంగా మిట్టవుంది. జనం మిట్ట తవ్వి తూంటే ఏడుగురు రక్షణగా నిలబడ్డారు. కోల్యావా రైఫిలూ, కోర్చాగిన్, పాంక్రాటోవ్, దుబావా, ఖోముటోవ్‌ల రివాల్వర్లూ వాళ్ళ ఆయుధాలు,

పక్కనేవున్న రాతిమీద కూర్చుని పాటోష్కిన్ ఏదోలెక్కలు వేస్తున్నాడు. ఈపనిమీదవున్న ఇంజనీరు ఆతడొక్కడే. దొంగలచేతిలో చచ్చిపోయేకన్న పనివదలి పారిపోయినందుకు తిట్లుతినడమే మెరుగు అనుకొని కొక్కిమియన్ వకులెంకో ఆవేళవుదయమే పారిపోయేడు.

"నేలంతా నల్లరాయయిపోయింది. ఇది తవ్వేందుకు కనీసం రెండువారాలయినా పడుతుంది."—అన్నాడు పాటోష్కిన్, పక్కనే దిగాలుగా నిలబడివున్న ఖోముటోవ్‌తో.

ఖోముటోవ్ దుబ్బుమీసాలు పెదవులతో లాక్కుంటూ 'హు' అన్నాడు.

"ఈలైనంతా వెయ్యడానికి మనకి ఇరవయ్యయిదు రోజులు వ్యవధిఇచ్చేరు. దాంట్లో పదిహేనురోజులు ఇక్కడే పడుతుందంటున్నావు."

"ఏమో, జరుగుతుందనుకోను. ఇల్లాంటి పరిస్థితుల్లో, ఇటువంటి పనివాళ్ళతో నేనెప్పుడూ పనిచేయించలేదు. అయినా నాదీ పొరపాటుకావచ్చు. ఇదివరకు నా అంచనాలు రెండుమూట్లు తప్పేయి."

ఈమాటలు జరుగుతూంటే జకరయ్, అకిమ్, పాంక్రాటోవ్‌లు మిట్టదగ్గిరికి వచ్చేరు.

రైల్వేవర్కుషాపులలో మెకానిక్‌గా పనిచేసిన పీటర్ త్రోఫిమోవ్ కోర్చాగిన్‌ను మోచేతితో పొడిచి ఆగంతుకులను చూపేడు.

"ఎవరు వచ్చేరో చూసేవా?"

వాళ్ళనిచూడగానే కోర్చాగిన్ చేతిలోని పారతోనే మిట్టదిగి పరుగెత్తేడు. జకరయ్‌తో కరచాలనం చేస్తూంటే అతని కళ్లు ఆనందంతో మెరిసేయి.

"పావెల్! ఈవేషంలో నిన్ను గుర్తుపట్టనే లేక పోయేనే."

కాంక్రాటోవ్ నీరసంగా నవ్వేడు:

"దానికి వేషం అనేది చాలపెద్దమాట. అన్నీ చిరుగులే. పనిమాని పారిపోయినవాళ్ళు ఆతనికున్నకోటు ఒక్కటీ ఎత్తుకు పోయేను. ఇప్పుడున్నచొక్కా ఓకునేవ్‌ది. వాళ్ళంతా ఒక కమ్యూన్ పెట్టుకున్నారు ఎరుగుదువుగా. పావెల్‌కి ఫర్వా లేదులే. పడుచుర క్తం. ఇంకో వారంపదిరోజులు సిమెంటు నేలమీద పడుకోగలడు. గడ్డిపడేసినా అదంత వుపయోగ కరంగా వుండడం లేదులే. ఆ పదిరోజులూ పూర్తిఅయ్యేసరికి మంచి పైన్‌కర్ర చెక్కలతో శవపుపెట్టె సిద్ధంచేయించడం మరిచిపోకు."

ఓకునేవ్ ఫర్వాలేదన్నాడు.

"ఫర్వాలేదు. పావ్‌లూషాని మేం జాగ్రత్తపెడ తాం. వంటశాలలో ఓదార్కాకి సాయంగా పనిచెయ్య మంటాంలే. తెలివితేటలుంటే చాటుసీ, మాటునీ ఓ పిడికెడు నోట్లో వేసుకొంటాడు, పొయ్యిదగ్గర చేరచ్చు. లేకపోతే ఓదార్కానే అంటకాగచ్చు."

ఆమాటకు అంతా పకపక నవ్వేరు. ఆ రోజున వాళ్ళు నవ్వడం అదే మొదటిమాటు.

* * *

జకరయ్ మిట్టనాలుగువేపులూ చూసి, స్లెజ్జిలో బయలు దేరి కలపలాట్లదగ్గరికి వెళ్ళేడు. ఆతనితో తోకరేవూ, పాటో షిక్‌నూ వెంబడించేరు. ఆతడు తిరిగివచ్చేవేళకింతా పనివాళ్లు తవ్వుతూనేవున్నారు. వీపు ఎత్తకుండా పారకొట్టుడు సాగి స్తూనేవున్నారు. జకరయ్ అకిమ్‌వేపుతిరిగి నెమ్మదిగాఅన్నాడు:

"ఇక్కడ మీటింగు లక్ష్యం లేదు. ప్రచారం, ఆందోళన అవసరం లేదు. తోకచేవ్ చెప్పినట్లు వీళ్ళు రక్తాల మొలకలు. ఇల్లాంటి చోట్లనే యోధులు కాకలుతీరడం."

తవ్వుతున్న వాళ్ళని జకరయ్ ఎంతో ఆత్మీయతతో చూసేడు. కొద్దిరోజుల క్రితమే వీరు సైన్యాలలోకి వచ్చేరు. విప్లవం ప్రారంభమైననాడే వాళ్లు కత్తిపట్టేరు. ఈవేళ ఏకాగ్రతతో రైలురోడ్డు వేస్తున్నారు.

* * *

ఎంతో మర్యాదగానే, అనుమానానికి తావియ్యకుండా పాటోమ్కిను ఆమిట్టను రెండువారాలలోపున తవ్వడం సాధ్యంకాదని జకరయ్‌తోచెప్పేడు. ఆతడా వాదనలను పరధ్యానంగా విన్నాడు. మనిషి ఏదో ఆలోచనలలో మునిగిపున్నాడు.

చివరకు ఆలోచనలలోంచి బయటపడ్డాడు:

"మిట్టతవ్వకం ఆపి, దిగువన పని ప్రారంభించండి. దీనిని మరోపద్ధతిలో పగలకొడదాం."

స్టేషనుకెళ్లేక ఆతడు చాలసేపు టెలిఫోన్ వద్దనే కూర్చున్నాడు. బయటగుమ్మంలో ఖోల్యావా కాపలానిలబడి ఆతని మాటలు వింటున్నాడు.

"ఏరియా మిలిటరీ కార్యాలయాధికారిని పిలు. వెంటనే రైలుబాట వేస్తున్నచోటికి పుజూరేవ్‌స్కీ పటాలాన్ని పంపమన్నానని నామాటగా చెప్పు. ఒక్కక్షణం ఆలస్యంలేకుండా బండెపోట్లని ఇక్కడనుంచి తరిమెయ్యాలి. మందుగనులు

నాకేవాళ్ళతో సాయుధరైలును పంపమను. మిగిలింది నే చూసుకుంటా. నేను తిరిగివచ్చేసరికి ఆలస్యం అవుతుంది. అర్ధ రాత్రివేళకి కారుతో స్టేషన్ వద్ద సిద్ధంగా వుండమన్నానని లిక్కేతో చెప్పు."

బారకాసుల్లో జనంఅంతా సమావేశంఅయ్యేరు. కొద్ది సేపు అకిమ్‌మూట్లాడేక జకరయ్ ప్రారంభించేడు. ఇష్టాగోష్టిగా ఒక గంటసేపు గడిచిపోయింది. రైలుబాట జనవరి ఒకటి నాటికి పూర్తికావలసిందేనని జకరయ్ ఖండితంగాచెప్పేడు.

"ఈ క్షణంనుంచీ ఈపనికి యుద్ధరంగపుస్థాయి నిస్తున్నాం. ఇక్కడున్నవారిలో పార్టీసభ్యులంతా దుబావా నాయకత్వాన ప్రత్యేక కంపెనీగా పనిచేస్తారు. ఆరుదళాలకీ వేరేవేరే పనులు ఏర్పాటుచేస్తాము. ఇంక జరగవలసిన పని భాగాన్నంతసీ అరుగా విడతీస్తాం. ఒక్కొక్క విభాగం ఒక్కొక్క దళానిది. ఎవరి పని ముందయిపోతే వారు వెళ్ళిపోవచ్చు. ప్రతిదళంలోనూ బాగాపనిచేసినవారికి "ఎర్రజెండా పదకం" బహూకరించవలసిందని గుబర్నియా కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరుతూంది."

వేర్వేరు దళాలకు నాయకుల్నికూడా ఏర్పాటుచేసేరు. కామ్రేడ్ పాంక్రాటోవ్, కామ్రేడ్ దుబావా, కా. ఖోముటోవ్, కా. లగూటిన్, కా. కోర్చాగిన్, కా. ఓకునేవ్‌లు దళనాయకులు.

"ఈపనిబాధ్యత, రాజకీయనాయకత్వం, అధికారం ఇదివరకులాగే. అంటన్‌నికోఫోరోవిచ్ తోకరేవ్ చేతిలోనే వుంటుంది."—అంటూ జకరయ్ తన వుపన్యాసం ముగించేడు.

గాలిలోకి ఎగరేసిన పావురాలు రెక్కలు టపటపలాడించినట్లు సభ్యులంతా చప్పట్లుకొట్టి హర్షధ్వనులుచేసేరు.

ఆక్‌మ్‌నూ, జకరయ్‌నూ సాగనంపడానికై ఇరవై మంది వరకూ స్టేషన్‌దాకా వెళ్ళేరు.

కోర్చాగిన్‌తో కరచాలనంచేస్తూ జకరయ్ ఆతని చిరుగుబూట్లు చూసేడు.

"నీ కాళ్ళు కొయ్యబారిపోలేదుగద. వుండు, వెళ్ళగానే కొత్తబూట్లు పంపిస్తా."

"కాళ్ళువాచినట్లు కనబడుతున్నాయి."

పావెల్‌కు ఇంతలోనే మరొకటి గుర్తువచ్చింది. చటుక్కున జకరయ్ చేయిపట్టుకొని ఆతురతగా అడిగేడు.

"నా రివాల్వరులో మూడే తూటాలున్నాయి. మరికొన్ని వుండాలి. నీదగ్గరేమన్నా వున్నాయా?"

జకరయ్ విచారంగా తలతిప్పేడు. పావెల్ కళ్ళల్లో నిరాశ ప్రతిబింబించింది. వెంటనే తన పటాకానుంచి మూజరు తీసేడు.

"ఇదిగో, ఇది నీకు బహుమతి."

తన చిరకాలవాంఛితం సమకూరుతూందన్న సంగతి చూస్తున్నా పావెల్‌కు నమ్మకం కలగలేదు. కాని మూజరును పటాకాతోసహాతీసి జకరయ్ ఆతని మెడలోవేసేడు.

"తీసుకో. తీసుకో. చాలరోజులనుంచి దీనిమీదనీకన్ను పడింది. కాని, దీనిని మనవాళ్ళమీదే ఉపయోగించేవు గనక. జాగ్రత్త. ఇవిగో దానికి తూటాకట్టలు."

ఇతరుల కళ్ళల్లో కనిపించిన ఆశల్ని పావెల్ గమనించేడు.

"ఏయ్ పావ్కా! ఒక జతబూట్లూ, కోటూ ఇస్తాను, అది నాకిస్తే"—అని ఎవరో అన్నారు.

పాంక్రాటోవ్ పావెల్‌వీపుమీద పొడిచేడు.

"నేను ఫెల్టుబూట్లు ఇస్తాను ఇచ్చేయ్యి. అదివుండి మాత్రం లాభం ఏమిటి? ఆ ఛడావ్రులతోనే వున్నావా క్రిస్టమస్ దాకా వుండవు."

రైలుకారు మెట్టుమీద కాలువేసి, అది వొత్తుగా చేసుకొని జకరయ్ రివాల్వరుంచుకొనే అధికారపత్రంమీద సంతకంచేసి అందించేడు.

* * *

మరునాడుదయమే సాయుధరైలు ఝుణఝుణలాడుతూ వచ్చి స్టేషనులో నిలబడింది. ఇంజనునుంచి తెల్లని ఆవిరి మంచు గాలిలో అదృశ్యమైపోతూంది. ఊక్కకవచాల వెనుక నుంచి తోలుదుస్తులువేసిన సైనికులు దిగేరు. మరో కొద్ది గంటలలో మందుగనులునాటేవాళ్ళు ముగ్గురువెళ్ళి గుమ్మిడికాయల్లాంటి రెండు నల్లనివస్తువుల్ని మిట్టమీదనాటి, వానికి రెండు పొడుగుపాటి ఫ్యూజులు తగిలించేరు. జనానికి హెచ్చరికగా రెండుమార్లు తుపాకీ కాల్చేరు. ఆ చప్పుళు వినగానే ఎక్కడివాళ్ళక్కడ సర్దుకొన్నారు. అగ్గిపుల్లగీసి ఫ్యూజు ముట్టించేరు. అది చురచురలాడుతూ అంటుకుంది.

ఒక్కక్షణం అంతా శ్వాసకూడా బిగపట్టి నిలబడ్డారు. ఆంతలో భూమి అదిరింది. ఒక బ్రహ్మాండమైనశక్తి మిట్టను

చీల్చి, పెద్దపెద్ద రాతిఅండలను ఆకాశంలోకి ఎగచిమ్మింది. రెండో ప్రేలుడు మొదటిదానికన్న చాల బలమైనది. అది చేసిన ధ్వని చుట్టూవున్న అరణ్యంలో ప్రతిధ్వనించింది.

పొగ, దుమ్ము అణిగింది. ఇదివరకు మిట్టగావున్న చోట ఇప్పుడో పెద్దగొయ్యి పడింది. రాళ్ళూ, మంచు ముక్కలూ ఎంతో దూరంవరకూ చెదిరిపడ్డాయి.

ప్రేలుడుమూలంగా ఏర్పడ్డ గోతివేపు జనం పారలూ, పలుగులూ తీసుకొని పరుగెత్తేరు.

* * *

జకరయ్ వెళ్ళిపోయేక పని ముందు పూర్తిచెయ్యాలని దళాలమధ్య పోటీ ప్రారంభమైంది.

బాగారాత్రివుండగానే కోర్చాగిన్ చప్పుడుకాకుండా లేచేడు. ఇతరులులేవకుండా పిల్లిలా అడుగులు వేసుకుంటూ వంటశాలలోకి వెళ్ళేడు. మంచులావున్న సిమెంటునేలమీద తిమ్మిగెక్కిపోయినకాళ్ళు ఆనుతున్నదికూడా ఆతనికి తెలియడంలేదు. పొయ్యి వెలిగించి టీ తయారుచేసి, తన దళాన్ని లేపడానికి వెళ్ళేడు.

మిగతా దళాలవాళ్ళంతా లేచేసరికి తెల్లగా తెల్లారిపోయింది.

ఆరోజువుదయం దుబావాదళం చల్దులు తింటూన్నప్పుడు పాంక్రాటోవ్ వచ్చేడు. ఆతడు మహోవ్రేకంతో "చూసేవా మిత్యా" అన్నాడు దుబావాతో.

క్షేల్ల వారకుండానే పావ్కా తన దళం వాళ్ళని తీసుకు పోయేడు. ఈపాటికి వాళ్ళు పది సాజెనేలయినా వేసేసి వుంటారు. నే చెప్తున్నా విను. ఇరవయ్యయిదో తేదీకి తమపని పూర్తిచేసెయ్యాలని రైల్వేకార్ఖానా కుర్రాళ్ళందరికీ కిరెక్కించేడట. మనల్నందర్నీ దిగతొక్కాలనికాబోలు. అదేం సాగదు."

దుబావా ప్లూనహాసంచేసేడు. రైల్వేకార్ షాప్ వాళ్ళు చేసినపనికి ఈతని కింత అక్కసు ఎందుకో తెలుసు. అసలు విషయం ఆతనిస్నేహితుడు పావెల్ మిగిలిన అందరిమీదా సాడ్డుచేసేడు. ఒక్కమాటేనా చెప్పకుండా అక్కడున్న వాళ్ళందర్నీ సవాలుచేసేడు.

స్నేహితుడుకానీ, మరొకళ్ళుకానీ నెగ్గినవాడే ఉత్తముడు— అన్నాడు పాంక్రాటోవ్.

నడియధ్యాహ్నమప్పుడు కోర్చాగిన్ దళం మంచిపట్టుగా పనిచేస్తున్నసమయంలో విష్ణుం వచ్చింది. రైఫిళ్ళ వద్ద కాపలాగా నిలబడ్డ సెంట్రీ దూరాన అడవిలో కొందరు గుర్రపురౌతులు తమవేపుగా వస్తూండడంచూసి హెచ్చరిక్కై తుపాకీ కాల్చేడు.

పావెల్ వెంటనే అందర్నీ పిలిచేడు.

"బండెపోట్లు! తుపాకులు తియ్యండి."

ఆతడు తనచేతిలోవున్న పార క్రిందపారేసి, కొమ్మకి తగిలించిన మూజర్ అందుకోడానికై చెట్టువేపుగా పరుగెత్తేడు.

మిగిలినవాళ్ళుకూడా చటుక్కున రైఫిళ్ళు అందుకొన్నారు. రైలుబాట అంచువెంబడే మంచులో బోరగిలా

పడుకొని రక్షణ తీసుకొన్నారు. గుర్రాలమీద వస్తున్న వాళ్ళు దూరంనుంచే టోపీలుఊపుతూ ఏదో సంజ్ఞ చేసేరు.

"కామ్రేడ్స్! కాల్చకండి. ఆగండి."

బుడెన్నీటోపీలు, దానిమీద ఎర్రని నక్షత్రాలతో ఏభయిమంది రోడ్డు ఎక్కేరు.

పనిప్రదేశాన్ని చూసుకోవడానికై పుజూరేవ్స్కీ రెజిమెంటుకు సంబంధించిన దళం అది. ఆ దళనాయకుడి గుర్రం చాల అందంగావుంది. నుదుటన తెల్లనిమచ్చ. నలుపుకుతిరిగిన ఎరుపురంగు గుర్రం. దాని ఒక చెవి చివరి భాగం తెగిపోయింది. పావెల్ ముందుకెళ్లి కళ్ళెం పట్టుకొన్నాడు. గుర్రం సంకోచంతో పక్కకు అడుగువేసి నిలబడింది.

"ఓలిస్కా! మళ్ళీ కనబడతావనుకోలేదే." — అంటూ పావెల్ మెడ కౌగలించుకొని ముఖం తట్టేడు.

దళనాయకుడు పావెల్‌వంక ఒక్కక్షణం పరీక్షగా చూసేడు. మనిషిని గుర్తుపట్టేడు.

"కోర్చాగిన్ కాదూ! గుర్రాన్ని గుర్తుపట్టగలిగిన వాడివి నీ పాతస్నేహితుడు సెరెదాని గుర్తుపట్టలేకపోయేవా? బాగున్నావా?"

* * *

ఈలోపున రైల్వేలైన్ నిర్మాణాన్ని త్వరితపరచడానికై ఆయుర్దా పట్టణంలో ఎక్కువైంది. అది నిర్మాణంలో కూడా కనబడసాగింది. కామ్సోమాల్ జిల్లాకమిటీలోవున్న

మగవాళ్ళనందరినీ జార్ఖా- హడావిడిగా బోయార్కా-కు రవాణాచేసేడు. సోలోమెంకాలో ఆడవాళ్ళుమాత్రమే మిగిలేరు. రైల్వేస్కూ-లునుంచి కొంతమంది విద్యార్థుల్ని కూడా పంపేటట్లు చేసేడు.

తను చేసినదానిని అకిమ్‌తో చెప్తూ హాస్యమాడేడు.

"స్త్రీకార్మికులుమాత్రమే మిగిలేరు. నా కుర్చీలో తాల్యాలగూటినానుకూర్చోబెట్టి, గుమ్మంలో 'మహిళాశాఖ' అని బోర్డు తగిలించెయ్యాలి. తిన్నగా బోయార్కాకి పోవాలి- అని ఆలోచిస్తున్నా. ఇంతమంది ఆడవాళ్ళమధ్యన మగాణ్ణి నేనొక్క-డినీ వుండడం ఎల్లాగోవుంది. వాళ్ళ చూపులు చూస్తే ఒంటిమీద జెర్రులు పాకుతున్నట్లుంటూంది. 'అందర్నీ తోలేసి తానొక్కడూ బైతాయించేడు' — అన్నట్లుంటాయి ఆ చూపులు. ఇంకా ఏమన్నా తిట్టుకొంటున్నారో ఏమో. నువ్వు నన్ను ఎదిలిపెట్టాలి."

కాని, అకిమ్ నవ్వివూరుకున్నాడు.

బోయార్కా-కు కొత్తపనివాళ్ళు వస్తున్నారు. రైల్వే పాఠశాలనుంచి అరవైమంది వచ్చేరు.

రైల్వేఅధికారులతో జకరయ్ మాట్లాడి కొత్తవాళ్ళు బసచేయడంకోసం నాలుగు పెట్టెలు పంపేటట్లుచేసేడు.

ముఖావాదళాన్ని పనిలోంచితీసి, ఇంజన్లూ, అరవయ్యో యిదు మూతలేని రైలుకార్లూ తీసుకురావడానికై పుష్కా-వోదిత్నాకు పంపేరు. ఇదికూడా వాళ్ళవంతు పనిలో భాగంగానే లెక్క-కడతామన్నారు.

వెళ్లేముందు దుబావా తోకరేవ్‌ను పిలిచి, క్లావిసెక్‌ను పట్టణంనుంచి రప్పించమనీ, కొత్తగావచ్చినవాళ్ళదళం ఒకటి ఆతని బాధ్యతలో వుంచమనీ సలహా ఇచ్చాడు. తోకరేవ్ వెంటనే ఆ విధంగాచేసేడు. దుబావా కోరికలోని ఆంతర్యం ఆతనికి తెలియదు. కొత్తగావచ్చినవాళ్ళు తమతో ఒకజాబు తెచ్చేరు.

సోలోమెంకానుంచి అన్నా వ్రాసిం దది :

డిమిట్రీ! నీకోసం నేనూ క్లావిసెకూ కలిసి పుస్తకాలు ఏరి తీసేం. నీకూ, అక్కడ పనిచేస్తున్న వీరశ్రామికులకూ అభివందనలు. మీరంతా మహాగట్టివాళ్లు. ఓపిగ్గా పని చెయ్యండి. నిన్నటితో ఇక్కడున్న కలపకాస్తా చుప్తాగా పంచిపెట్టేసేం. క్లావిసెక్ నిన్నుఅడిగేనని చెప్పమన్నాడు. ఆతడు చెడ్డవాడు. బోయారాక్కు పంపవలసిన రొట్టెలన్నీ ఆతడే తయారుచేస్తున్నాడు. పిండి జల్లించడం, చోవి తయారుచెయ్యడం అన్నీ అతడే చేస్తున్నాడు. ఇంకెవళ్లనీ నమ్మి ఆపని వప్పచెప్పడు. ఎక్కడ సంపాదించేడో మంచి పిండి తెచ్చేడు. రొట్టె మహాబాగుంటూంది. సాయంకాలం లగూటినా, అర్క్యుఖిన్, క్లావిసెక్ అప్పుడప్పుడు జారూక్ వగైరా మన మిత్రులంతా నాగదిలో చేరుతుంటారు. అప్పుడప్పుడు చదివినా మొత్తంమీద అనేక విషయాలమీద, ముఖ్యంగా దోయారాక్ గురించి చర్చలు ఎక్కువగా సాగిస్తూంటాం. తమరినికూడా పనికి రానివ్వలేదని ఆడపిల్లలకి తోకరేవ్‌మీద కోపం పీకెల మట్టుకుంది. మిగిలినవాళ్ళల్లాగ మేంమాత్రం కష్టపడలేమా అంటారు. వాళ్లనాన్న చొక్తా

ొొమ్ముకొ్ని వెళ్లతా. ఎల్లా రానివ్వరో చూస్తానంటూంది ఖాల్యా.

"అది చెప్పినంతపనీ చెయ్యగలదిమాత్రం అవును. పావెల్ కోర్చాగిన్‌ను అడిగేనని చెప్పు.

అన్నా."

* * *

ఉన్నట్లుండి మంచుతుపాను వచ్చిపడింది. కారు మేఘాలు ఆకాశాన్నంతనీ మూసేసేయి. మంచు దట్టంగా కురుస్తూంది. చీకటిపడేసరికి గాలి అందుకుంది. చెట్లు వూగి పోతున్నాయి. మంచుపింజెల్ని విసిరికొడుతూ వూళ్లేస్తూంది.

తెల్లవార్లూ మంచుతుపాను విసురుతూనేవుంది. గదులలో తెల్లవార్లూ నెగళ్ళు మండుతూనేవున్నా జనం వొణికిపోతూనేవున్నారు. శిధిలం అయిపోయిన ఆ భవనపుగోడలు వేడిని నిలపలేకుండావున్నాయి.

పొద్దుట మోకాలిలోతు మంచులో దున్నుకుంటూ తమతమ సెక్షనులకు వెళ్ళవలసివచ్చింది. ఆకాశంలో ఇంత మబ్బు పిసరుకూడా లేదు. సూర్యుడు చరచరా ఎక్కివస్తున్నాడు.

కోర్చాగిన్ తన బంటాను తీసుకొని తన సెక్షన్‌లోని మంచు తీసెయ్యడానికి వెళ్ళేడు. చలికి మనిషి ఎంత బాధపడతాడో అప్పుడు తెలిసినంతగా మరెప్పుడూ అతనికి తెలియలేదు. ఓకుసేవ్ ఇచ్చిన పల్చనికోటు చలి నాపలేకుండావుంది. కాలినున్న చఖావుల నిండా మంచే. మంచులో

జారుతూంది. అవికూడా విచ్చిపోయేటట్లున్నాయి. చల్లని నేలమీద పడుకోవడంచేత మెడమీద రెండు పెద్దపెద్ద గడ్డలు లేచేయి. మెళ్ళో చుట్టుకొనేటందుకు తోకరేవ్ తన తుండు తెచ్చి యిచ్చేడు.

కళ్ళు నిప్పుల్లా వున్నాయి. మహా పట్టుదలగా మంచు పారతోకొట్టి, మంచుఎత్తి విసురుతున్నాడు. ఆ సమయంలో ప్యాసింజరు ట్రెయిన్ ఒకటివచ్చి స్టేషన్‌లో ఆగింది. ఇంజనులో నిప్పు దిగజారిపోయింది. ఎల్లాగో కళేబరాన్ని స్టేషనులో జేరవేసింది. బొగ్గుపెట్టెలో ఒక్క క్రమక్కగాని, బొగ్గుపిసరుగాని లేదు.

క్రిందో బొగ్గో ఇచ్చేరా వెళ్ళిపోతాం. లేదా సైడింగు ఖాళీ ఇవ్వండి. ఇంజనులో శక్తివుండగానే లాగించేస్తా"—నని ఇంజన్ డ్రైవరు స్టేషనుమాస్టరుకు కేకపెట్టిచెప్పేడు.

బండి సైడింగ్‌కు పోయినిలబండింది. ప్రయాణీకులకు పరిస్థితి చెప్పేరు. ఆ ఇంజనుతో బండిని అక్కడికి తేవడమే గగనమై పోయింది. ప్రయాణీకులు అరిచేరు, తిట్టేరు.

ట్రైయినుగార్డులు వెంటబడుతూంటేవెళ్ళి తోకరేవ్‌తో మాట్లాడమని స్టేషన్‌మాస్టరు ఆయనను చూపించి పంపేడు.

"నిర్మాణం పనిబాధ్యత అంతా ఆయనది. స్లైజ్జిమీద కలపతెప్పించి ఇవ్వవచ్చు. స్లీపర్లకోసం వాళ్ళు దుంగలు వాడుతున్నారు."

గార్డులు తోకరేవ్‌ను కలుసుకొన్నారు.

"ఇస్తాను. కాని దానికి వెలఇవ్వాలి. అది మాకలవాడ కదా, ఎన్ని చెప్పినా మంచుతో మాషనిఅడ్డింది. మీబండిలో కనీసం ఆరేడువందలమంది జనం వుంటారు. ఆడవాళ్ళనీ పిల్లల్నీ బండిలో వుండనివ్వండి. మగవాళ్ళనివచ్చి సాయం కాలందాకా మంచుతీసెయ్యమనండి. కలప ఇస్తాను. కాదంటారూ సంవత్సరాదిదాకా అందులోనే వుండమనండి, మా అభ్యంతరంలేదు."

* * *

తామున్న వేపుగా వస్తున్న జనాన్నిచూసి పావెల్ ఆశ్చర్యపడ్డాడు. వాళ్ళముందు తోకరేవ్ వస్తున్నాడు.

"చూడు ఆ జనం. ఇల్లాగే వస్తున్నారు, ఆడవాళ్ళు కూడా."

తోకరేవ్ పావెల్‌ను పిలిచేడు.

"ఇదిగో వందమందిజనం వస్తున్నారు. వాళ్ళకి పని చెప్పు. కూర్చోనివ్వకు."

వచ్చినవారందరికీ కోర్చాగిన్ పనిచూపించేడు.నీటుగా వున్న యూనిఫారం, బూచ్చుకాలరు, వెచ్చని కార్కాల్ టోపీ ధరించిన ఒకపాడుగుపాటి వ్యక్తి తనచేతిలోవున్న మంచుపార నావల విసిరికొట్టేడు. అతని ప్రక్కనే ఒకపడుచు వుంది. ఆమెకూడా విలువైన దుస్తులలోనే వుంది.

"నేను మంచు ఎత్తను. నాచేత ఈ పనిచేయించే టందు కెవరికీ అధికారంలేదు. నేను ఇంజనీరుని. అడిగితే ఈపనిచేయింపిస్తా. కాని, ఈ మంచు ఎత్తేటందుకు నీకూ,

నాకూ కూడ నిర్బంధంలేదు. రూల్సుకిది వ్యతిరేకం. ఈ ముప్ప లాడు శాసనాన్ని ధిక్కరిస్తున్నాడు. అతనిని జైలులో పారేయించగలను.—" అంటూ ఆతడు పక్కనున్న పని వానిని పిలిచేడు.

"మీ మేస్త్రీ ఎవరు?

గోర్కాగిన్ వచ్చేడు.

"మీరు పనిచెయ్యడంలేదేం?"

ఆవ్యక్తి ఎంతో అసహ్యం పుట్టిపడేటట్లు పావెల్‌ను ఆపాదమస్తకం పరిశీలించేడు.

"నువు ఎవరేం?"

"నేనో పనివాణ్ణి."

"నీతో నాకేం పనిలేదు. మీ మేస్త్రీయో, ఎవరున్నారో పంపు..."

గోర్కాగిన్ కనుబొమ్మలు ముడిపడ్డాయి.

"మీకిష్టంలేకుంటే పనిచెయ్యకండి. కాని, మేము టిక్కట్టుమీద సంతకంపెట్టనిదే మిమ్మల్ని రైలు ఎక్కనివ్వరు. అది మా అధికారి ఆజ్ఞ."

"మీమాటేమిటమ్మా!"—అని ఆత డామెవంక తిరిగేడు. ఎదుట తోన్యాతుమనోవా. ఆతని కెంతో ఆశ్చర్యం కలిగింది.

చిరుగుగుడ్డలూ, తాళ్ళుకట్టిన చెప్పులూ, మెడలో కుళ్ళుగుడ్డా ఆతడూ తానెరిగిన పావెలేనని తోన్యా నమ్మలేకపోయింది. ఆతని కళ్ళనుపట్టి తప్ప మనిషిని గుర్తుపట్టడమే

సాధ్యంకాదు. పావెల్‌కళ్ళ నామె మరవలేదు. ఈమాదిరి మనిషినేనా తాను మొన్నమొన్నటివరకూ ప్రేమించినది ?

ఆమె యీమధ్యనే పెళ్ళిచేసుకొంది. మగనితోకలసి ఆయన ఉద్యోగపుఊరు వెడుతూంది. ఆయన రైల్వేడిపార్ట్‌మెంటులో మంచిపుద్యోగంలోవున్నాడు. చిన్ననాడుప్రేమించిన మనిషి ఇల్లాదారిలో అగతగులుతాడని ఎవరనుకొంటారు ? ఆతనితో కరచాలనంచేయడానికి సందేహించింది. వాసిలీ ఏమనుకొంటాడోఏమో. కోర్చాగిన్ చివరికిల్లాతయూరయ్యేడేమిటి ? చివరకి కూలిపనిలోంచి బయటపడలేకపోయేడన్నమాట.

ఆమె సందేహిస్తూ నిలబడింది. తనభార్యవేపు వీడెవడో తేరిపారచూస్తున్నాడే అనే కోపంతో రైల్వేఇంజనీరు విసురునవెళ్ళి ఆమెపక్క నిలబడ్డాడు.

"తోన్యా! పోదాం నడు. ఈ లాజరోస్నిని చూస్తేనే మంటపుట్టుకొస్తూంది."

రైసెప్పీ గారీబాల్డీచదివిన కోర్చాగిన్‌కు లాజరోస్నీ ఎవరో తెలుసు.

"నేను లాజరోస్నినైతే కావచ్చు కాని నువ్వు వళ్ళి బూర్జువా ఛండాలుడివి."

కోర్చాగిన్ ఈమారు తోన్యావంక తిరిగేడు.

"కామ్రేడ్ తుమనోవా ! పారతీసుకో. ఈ ఆంబోతా నీకు ఆదర్శం...ఝమించు నీకేమన్నాబంధువు కాదుగద !"

పావెల్ ఆమె కాళ్ళనున్న బొచ్చుబూట్లవంకచూసి చిరునవ్వు నవ్వేడు.

"మీ రిక్కడ నిలబడ్డం ఆట్టే శ్రేయంకాదు. మొన్న రాత్రే బందెపోట్లదాడి జరిగిం దిక్కడ."

మారుమాటకు అవకాశం ఇవ్వకుండా అతడు వెను తిరిగి పోయేడు. చిరిగిపోయిన చద్దావుపుడమ ఈడిగిలబడుతూ అతని నడకను దిగపీకుతూంది.

పావెల్ ఆఖరుమాటలతో నైల్వేఇంజనీరు బ్రతికి గింది. తోన్యాకూడా ఆతడు ఆగి, పనిచేసేటట్లు చేయగలి గింది.

సాయంకాలం పనిముగియగానే బాటసారులంతా స్టేషన్ వేపు బయలుదేరేరు. బండిలో చోటుండదేమోనని తోన్యా భర్త అందరికన్నాముందే పరుగెత్తేడు. తనవెనకనేవున్న పనివాళ్ళకి దారివదలి తోన్యాపక్కకు నిలబడింది. వెన కాల బాగా అలసిపోయి కాళ్ళుఈడ్చుకుంటూ పావెల్ వస్తున్నాడు.

ఆమె ఆతనిపక్క నే నడుస్తూ "పావ్లూషా" అని పిలి చింది.

"నువ్వు ఈ స్థితిలోవుండగా చూడవలసివస్తుందని నే నెప్పుడూ అనుకోలేదుసుమా. ఇంతకన్న సులువుపని ఇవ్వవలసింది నీకు. ఈపాటికి ఏ కమిస్సారుపో అయివుంటా వనుకున్నా. ఎంత దురదృష్టవంతుడివి..."

పావెల్ నిలబడి ఎంతో ఆశ్చర్యంతో ఆమె నెగాదిగా చూసేడు.

"అంత...వన్నెల విసనకర్రలా తయారవుతావని నేనూ అనుకోలేదు..."

తోన్యా చిన్నపుచ్చుకుంది.

''మాటమరుసుతనం పోనిచ్చుకున్నాపుకాదు.''

అంతవరకూ నేలనానించి నడుస్తున్న పారను భుజాని కెత్తుకొని కోర్చాగిన్ పదడుగులుపేసి నిలబడ్డాడు.

''నీ వినయం కన్నా నా మరుసుమాట ఎక్కువబాధ కలిగించపులే కామ్రేడ్! ఇంక నాబ్రతుకునుగురించి నువ్వేం విచారపడకు. చెడిపోయిందేమీలేదు. అసలు చెడినది నీ జీవితం. ఇల్లా తయారవుతావని నేనెన్నడూ అనుకోలేదు. రెండేళ్ళక్రితం ఇల్లాగే వున్నావా? కూలివాడితో కరచాలనం చేయడానికి సందేహించేవుండేదానివా? ఈవేళ కలరావుండలతో వాసన ఎత్తిపోతున్నావు. నిజానికి మన ఇద్దరిమధ్యా మాటలకేం అవకాశంలేదు.''

* * *

ఆర్టెమ్ తాను పెళ్ళిచేసుకోబోతున్నాననీ, పెళ్ళికి తప్పకరావలసిందనీ పావెల్‌కు జాబువ్రాసేడు.

ఉత్తరం చదువుకుంటే గాలివిసురుకు చేతిలోనికాగితం ఎగిరిపోయింది. ఇప్పుడు పెళ్ళివేడుకలూలేవు. ఏమీలేవు. ఈపరిస్థితులలో కదలడానికి వీలా? నిన్ననే పాండ్రాటోవ్ దళం మహావేగంగా పనిచేసి ముందుకు సాగిపోయింది. ఎల్లాగేనా మొదటివాడుగా రావాలని ఆతనిప్రయత్నం. వెనకటిలా 'హోసీలే' అన్నట్లులేదు. తనదళంవాళ్ళని తరుముతున్నాడు.

జనం పనిలోచూపుతున్న పట్టుదలచూసి పాటోమ్కిన్ బుర్రగోక్కున్నాడు. ''వీళ్ళు మనుష్యులా, రాక్షసులా?''—

అని ఆతని ఆశ్చర్యం. ''వీళ్లకీబలం ఎక్కడిది? ఎనిమిది రోజులపాటు వాతావరణంలో మార్పురాకుండావుంటే కలప కొట్టుళ్ళదగ్గిరి కెళ్లిపోతాం.'' నిజంగా చూడతగిందవును. వీళ్ళు అంచనాలు, వూహలు మించి పనిచేస్తున్నారు.''

తాను తయారుచేసిన రొట్టెలు ఆఖరుమూటలు తీసుకొని క్లావిసెక్ నగరంనుంచివచ్చేడు. వస్తూనే తోకరేవ్‌తో మాట్లాడేడు. అక్కడినుంచి కోర్చాగిన్‌ను వెతుక్కుంటూ బయలుదేరేడు. ఆతనిని కలుసుకోగానే అమితానందంతో కరచాలనంచేసేడు. క్లావిసెక్ మూటలోంచి స్వీడన్‌లో తయారుచేసిన అందమైన చర్మంకోటు పైకితీసేడు. మెత్తని బొచ్చుచర్మంతో దానికి లైనింగ్ వేసేడు. క్లావిసెక్ ఎంతో అభిమానంతో చర్మాన్ని చేతితో దువ్వేడు.

''ఇదిగో, ఇది నీకే. ఎవరిచ్చేరో తెలుసా? చెప్పుకో! ఎరగవు? చెప్పుకోలేవు? వట్టిమొద్దువన్నమాట. కామ్రేడ్ ఉస్తినోవిచ్ నీ వెక్కడ కొంకరించుకుపోతావోనని దీనిని పంపింది. ఓల్గిన్‌స్కీ- దీని నామె కిచ్చేడట. అల్లా ఆతని చేతిలోంచి తీసుకొని నీకిమ్మని సరాసరి నాచేతిలో పెట్టింది. ఓసన్నని చొక్కాతో మంచులో నువ్వు పనిలోకి పోతున్నావని అకిమ్ చెప్పేడు. తానిచ్చిన కోటు ఇల్లాపంపుతూంటే చూసి ఓల్గిన్‌స్కీ- వెర్రిమొగంవేసేడు. ''నేనాకామ్రేడ్‌కి బకమిలిటరీకోటు పంపిస్తా'' నన్నాడు. కాని రీటా నవ్వేసింది. ''ఫర్వాలేదులే. ఈకోటుతోడుక్కుంటేనే బాగా పని జరుగుతుంది.''—అంది.

పాపెల్ ఆశ్చర్యపడ్డాను. ఒక్క నిముషం ఆలోచించి చాల ఖరీదయిన ఆకోటు తొడిగేసుకొన్నాడు. తొడిగే తొడగడంతో చలికి మొద్దుబారిన చేతులూ, గుండెలూ వెచ్చబడినట్లయింది.

*　　*　　*

రీటా తనడైరీలో వ్రాసింది.

డిసెంబరు, 20.

వరసన ఒకదాని తర్వాత మరొకటిగా మంచుతుపానులు. మంచూ, హోరుగాలీను. బోయారాక్-లో ఇంచుమించు పని ఆఖరుకావచ్చింది. ఇంతలో ఈతుపానులువచ్చి పని ఆగింది. పీకలమట్టుకు మంచులో దిగబడి పోతున్నారు. రాయిలా బిగిసిపోయిన నేలని తవ్వడం మాటలుకాదు. ఇంకొక్క ముప్పాతిక కిలోమీటరుదూరం మిగిలింది. కాని, అదే మరీ కష్టంగా వుంది.

జనంలో పైఫాయిడ్ జ్వరం బయలుదేరిందని తోక రేవ్ వ్రాసేడు. అప్పుడే ముగ్గురు మనుష్యులు పక్కేసేరట."

డిసెంబరు, 22.

కామ్‌సోమాల్ గుబర్నియా కమిటీ విస్తృత సమావేశం జరిగింది. బోయారాక్-నుంచి ఎవ్వరూ రాలేదు. అక్క-డికి పదిహేడు కిలోమీటర్ల అవల బండెపోటు దొంగలు ధాన్యపురైలు కూలదోసేరు. రైలుకట్టపనిలోవున్న వాళ్ళందరినీ అక్క-డికి వెళ్ళమని ఆహారశాఖ ప్రతినిధి ఆజ్ఞలు పంపేడు.

డిసెంబరు, 23.

బోయారాక్‌నుంచి మరో ఏడుగురు టైఫాయిడ్ రోగుల్ని హాస్పిటలుకి తీసుకొచ్చేరు. వాళ్ళల్లో ఓకునేవ్ ఒకడు. ఖారోక్‌వ్‌నుంచి వస్తున్న రైలులో మెట్లమీద కూర్చుని ప్రయాణంచేస్తూ చలికి కొంకరించుకొని చాలమంది చచ్చిపోయారు. ఆ శవాల్ని తీసేస్తూంటే చూసేను. హాస్పిటళ్ళలో ఒక్కనెగడి మండటంలేదు. ఈ దిక్కుమాలిన మంచు తుపానులు ఎల్లా పోతాయో గాని?

డిసెంబరు, 24.

జకరయ్‌ని ఇప్పుడే చూసేను. నిన్నరాత్రి ఆర్లికూ, ఆతనియావత్తు బండెపోటు బలగమూ బోయారాక్‌మీద దాడిచేసినాడన్న వార్త నిజమేనని చెప్పేడు. రెండుగంటల సేపు యుద్ధంసాగింది. తీగెలు తెగిపోయేయి. తెల్ల వారేవరకూ జకరయ్‌కికూడా అసలువార్త వివరంగా తెలియదు. బండెపోట్లని తరిమేశారు. కాని తొకరేవ్ గాయపడ్డాడు. తూటా రొమ్ములోంచిపోయింది. ఈవేళ పట్టణంలోకి ఆయనను తీసుకొస్తారు. ఫ్రాంజ్‌స్లావిసెక్ రాత్రి గార్డుదళంనాయకుడు. ఆతడు చచ్చిపోయేడు. దొంగల్ని మొదటచూసి హెచ్చరిక ఇచ్చినది ఆతడే. దొంగలమీద ఆతడు కాలుస్తూనేవున్నాడు. కాని బిల్డింగులోకి వెళ్ళేలోపుగానే మీదపడిపోయేరు. స్లావిసెక్‌ను నరికేసేరు. పనివాళ్ళలో పదకొండుమంది గాయపడ్డారు. ఈపాటికి రెండుస్క్వాడ్రన్లు గుర్రపుసైన్యమూ, ఒక సాయుధరైలూ అక్కడికి చేరుకొనే వుంటాయి.

"నిర్మాణంశాధ్యత పాంక్రాటోవ్ చేతిలోపెట్టేరు. ఈవేళ గ్లూఖోక్రీ గ్రామంలో దాగివున్న బండెపోటుగుంపులో ఒకభాగాన్ని పుజూరేవ్‌స్కీ– చుట్టుముట్టి పూర్తిగా తుడిచి పెట్టేసేడు. పార్టీకి సంబంధించని కొందరుపనివాళ్ళు రైలు గోసంకూడా చూడకుండా, రైలురోడ్డువెంబడే నడిచిబయలు దేరేరు.

డిసెంబరు, 25

గాయపడ్డ తోక్రేవునూ, తదితరుల్నీ తీసుకొచ్చి హాస్పిటలులో చేర్చేరు. ముసిలాడిని బ్రతికించగలమని డాక్టర్లు అంటున్నారు. ఆతడి కింతవరకు స్మృతిరాలేదు. మిగిలిన వాళ్ళకి ప్రాణభయంలేదు.

మాకూ, గుబర్నియాకమిటీకీ బోయార్కా–నుంచి కెలిగ్రాంవచ్చింది–"బండెపోటుదొంగల దాడికి సమాధానంగా మేమూ, సాయుధరైలులోని సైనికులూ, గుర్రపుసైన్యం లోనివాళ్ళూకలిసి సమావేశం జరిపేము. దానిలో ఎన్ని కష్టాలువచ్చినా చిన్నరైలుదారిని పూర్తిచేసి జనవరి బకటో తేదీకి పట్టణంలోకి వంటచెరుకుతేవాలనీ తీర్మానించుకున్నాము. జనాన్నిఅందరినీ సమీకరించి పనికి పూనుకొంటున్నాం. కమ్యూనిస్టుపార్టీ జిందాబాద్!

సమావేశం అధ్యక్షుడు : కోర్చాగిన్.

కార్యదర్శి : బెర్జిన్.

స్లావిసెక్‌కు సైనికమర్యాదలతో సోలోమెంకాలో అంత్యక్రియలు జరిగేయి.

* * *

గమ్యం చాల సన్నిహితం అయింది. కాని పని బహు నెమ్మదిగా జరుగుతూంది. ప్రతిదినం చాలమంది సైఫాయిడ్‌తో పక్కలేస్తున్నారు. పనిలో అవసరంగా వున్న చేతులు లోటవుతున్నాయి.

ఒకరోజున తూలిపోతూ కోర్చాగిన్ స్టేషనుకివచ్చేడు. ఆతనికి కాళ్ళు నిలబడ్డంలేదు. కొద్దిరోజులనుంచి జ్వరం వస్తూంది. తోసుకు తిరుగుతున్నాడు. కాని, ఈవేళ కదల లేకుండావున్నాడు.

అదివరకే సైఫాయిడ్‌తో పనివాళ్ళసంఖ్య తగ్గిపో తూంటే ఇప్పుడు మరొకడు రోగపడ్డాడు. కాని, పావెల్ శత బండ. జ్వరంవస్తూన్నా నాలుగైదురోజులు ఏలాగో ఓపిక చేసుకొని అందరితోపాటు పనిలోకి వెళ్లేడు. కాని, ఈవేళ మరి ఆతని బండతనం పనిచెయ్యలేదు. కోటుతొడిగినా, జకరయ్ ఇచ్చిన బూట్లుతొడిగినా చలి ఆగడంలేదు.

అడుగువేసినప్పుడల్లా గుండెల్లో శూలంపుచ్చుకు పొడిచి నట్లు బాధ. కళ్ళు కటకటలాడిపోతున్నాయి. కళ్ళు తిరిగి పోతున్నాయి.

ఎల్లాగో కాళ్లు ఈడ్చుకొంటూ స్టేషన్‌లోకి చేరుకొన్నాడు. అక్కడేదో హడావిడిగావున్నట్లుతోచి నిలబడ్డాడు. జ్వరంతో కళ్ళు ఎర్రబడిపోయివున్నాయి. అతికష్టంమీద కళ్ళు తెర చేడు. ప్లాట్‌ఫారంపక్కన పొడుగునా గుడ్సుబండి నిలబడి వుంది. దానివన్నీ గూడులేని ప్లాట్ కార్ లే. వాటినుంచి సన్న రైలుదారికి కావలసిన పట్టాలనీ స్లీపర్లనీ జనందింపుతున్నారు. చూస్తూనే పావెల్ తూలిపోయేడు. బోర్లాపడ్డాడు. తల నేలని

కొట్టుకున్నప్పటి నెప్పీ, జ్వరంతో కాలిపోతున్న ముఖానికి మంచునేల తగిలినప్పుడు హాయి అనిపించిన చల్లదనమూ...

ఎన్నోగంటలకి అతనినిచూసి, బారకాసులకి తీసుకు పోయేరు. మనిషి వొళ్ళుఎరగడు. తెగ ఆయాసపడుతున్నాడు. సాయుధరైలులోవున్న చిన్నడాక్టరు వచ్చిచూసేడు. ప్లైఫాయిడూ, న్యుమోనియా కలిసివున్నాయని చెప్పేడు. జ్వరం నూటఆరు డిగ్రీలుంది.కీళ్ళువాచేయి. మెడమీదపుళ్ళు. కాని డాక్టరు వాటివలన ప్రమాదంలేదనీ, న్యుమోనియా, ప్లైఫాయిడ్‌లు ప్రాణంతీయడానికి చాలుననీ అన్నాడు.

పట్టణంనుంచి తిరిగివచ్చిన పాంక్రాటోవూ, దుబావాలు పావెల్‌ను బ్రతికించడానికై శాయశక్తులా పనిచేస్తున్నారు.

పావెల్ వూరివాడే అయిన అల్యోషాకోఖాన్‌స్కీకి వప్పచెప్పి ఆతనిని వాళ్ళఇంటికి చేర్చమన్నారు.

కోర్చాగిన్ దళంవాళ్ళంతా వచ్చేరు. ఖోల్యావా పొట్టేలులా జనాన్నితోసుకుంటూ లోపలిదూరబడ్డాడు. వాళ్ళని చుట్టూపెట్టుకొని పాంక్రాటోవ్, దుబావాలు ఏలాగో కష్టంమీద కిక్కిరిసిపోయివున్న రైలుపెట్టెలోకి పావెల్‌ను జేరవేసేరు. ప్రయాణీకులు ఆతడు ప్లైఫస్‌రోగి అని అనుమానించేరు. లోపలికి రానివ్వమన్నారు. దారిలో కిటికీలోంచి బయటికి తోసేస్తామన్నారు.

ఖోల్యావా తుపాకీ తీసేడు. "ఇది అంటురోగంకాదు. మిమ్మల్నందర్నీ బయటకిఈడ్చివేసి అయినా ఇతణ్ణీ రైలులో

పంపుతాం. జాగ్రత్త. రైలుస్టేషన్లన్నిటికీ కబురుచేస్తున్నాం. ఆతనిమీద చెయ్యిపడిందంటే ఇంతమందినీ బొక్కలో తోయిస్తా. ఇదిగో అల్యోషా! పావ్కామూజర్ తీసుకో. దగ్గిరి కెవడువచ్చినా కాల్చిపారెయ్యి.''

బుస్సుమంటూ రైలు స్టేషనులోంచి బయలుదేరింది. నిర్జనంగావున్న ప్లాట్‌ఫారంమీద దుబావా నిల్చుని రైలు పోయినవేపే చూస్తున్నాడు. పాంక్రాటోవ్ ఆతనిదగ్గిర కెళ్ళాడు.

''బతికి బట్టకడతా డంటావా?''

ఆ ప్రశ్నకు సమాధానం రాలేదు.

''మిత్రెయ్. నడు. ఏంచేస్తాం. ఇంక బాధ్యత అంతా మనమీద వుంది. ఆబళ్ళన్నీ రాత్రి దింపించి పొద్దుటే ఇంజన్లలో నిప్పువేయిద్దాం.''

రోగపడి రైలులో ప్రయాణంచేస్తున్న కోర్చాగిన్‌ను ఎక్కడా ఎవ్వరూ దింపకుండా చూడవలసిందని ఖోల్యావా రైలుదారి పొడుగునావున్న చెకా మిత్రులకు తంతివార్తలు పంపేడు. వాళ్ళు అలాగే అని తిరుగువార్త పంపేవరకు నిద్రకుపడలేదు.

* * *

రైలుమార్గంలో దిగువన ఒక జంక్షన్‌లో గుర్తుతెలియని ఒకయువకుని శవాన్ని బండిలోంచితీసి ప్లాట్‌ఫారంమీద పడేసేరు. ఆతడెవరో, చావుకు కారణం ఏమిటో ఎవరూ ఎరగరు. స్టేషన్‌లోని చెకావుద్యోగులు ఖోల్యావా తంతి గుర్తుచేసుకొని, పసుగెత్తివెళ్ళేరు. చనిపోయిన ఆ యువకుడి

శరీరాన్ని 'మోర్గ్' (శవాలను పెట్టేగది)కు పంపించి, ఖోల్యావాకు అతనిమిత్రుడు చనిపోయేడని తంతిపంపేసు.

కోర్చాగిన్ మరణవార్త బోయార్కా-నుంచి గుబర్నియా కాంసోమూల్ కమిటీకి తంతిద్వారా తెలియపరచబడింది.

ఈలోపున అల్యోషాకోఖాన్‌స్కీ పావెల్‌ను అతని యింట్లో దిగబెట్టి, తాను జ్వరపడి మంచంఎక్కేడు.

జనవరి, 9.

ఎందుకు నాకీ బాధ? ఇదిరాస్తూంటే వీపుపొస్తూంది. రీటా వీడుస్తుందనీ, అంతబాధ పడుతుందనీఅంటే ఎవరన్నా నమ్ముతారా? కన్నీళ్ళు బలహీనతకు నిదర్శనమా? నాకన్నీళ్ళే నాకళ్ళ ముందే మనస్సు కోతఫలితాలు. విజయం లభించింది. చలిబాధ భయంతగ్గింది. రైలుస్టేషన్లన్నింటా వంటచెరుకు పుష్కలంగా పేర్చివుంది. విజయోత్సవంజరిగింది. నగరసోవియటు విస్తృత సమావేశంలో రైలుదారి నిర్మాణంలో పాల్గొన్న యోధులందరికీ సన్మానం జరిగింది. ఇటువంటిరోజున నాకీ దుఃఖం ఏమిటి? ఈ విజయసాధనలో ఇద్దరు ప్రియమిత్రులు క్లావిసెక్, కోర్చాగిన్ ప్రాణాలుబలిఇచ్చేరు.

పావెల్ మరణవార్తతో నాకళ్ళువిడ్డాయి. ఆతడు నాకంతప్రేమపాత్రుడనే సంగతిని నేనింతవరకు గుర్తించనేలేదు.

ఇంకీ డైరీ ఆపుతా. మళ్ళీ తెరుస్తాననే నమ్మకంలేదు. యూక్రేనియన్ కామ్‌సోమూల్ కేంద్రకమిటీలో వుద్యోగం ఇస్తాననన్నాసు. అంగీకరిస్తూ కేపే ఖార్కోవ్‌కు వ్రాస్తా.

ప్రకరణం 3

కొని పటుచురక్తం విజయం సాధించింది. పావెల్ టైఫాయిడ్ జ్వరంనుంచి బయటపడ్డాడు. నాలుగోనాటు చావుతప్పి బయటపడ్డాడు. కాని, ఆతడు మంచందిగి క్రింద కాలుబెట్టేసరికి నెల తిరిగివచ్చింది. బక్కచిక్కేడు. పాలిపోయేడు. కాళ్ళలోశక్తిలేదు. గోడ ఆసరాచేసుకుని తూలుతూ నడిచేడు. తల్లి సాయంతోవెళ్ళి కిటికీపద్దచాలసేపు నిలబడ్డాడు. వసంతోదయ మయింది. ఎండ వేడికి కరిగిన మంచునీరు రోడ్డు మీద పల్లాలలోచేరి ఎండలో మిలమిలలాడుతూంది. ఆ రోజునే మంచు కరగడం ప్రారంభమయింది.

కిటికీకి ఎదురుగా చెక్కచెట్టు కొమ్మమీద కూర్చుని పిచిక ఒకటి బొచ్చుసవరించుకొంటూనే మధ్యమధ్య పావెల్ వేపు అనుమానంగా చూస్తూంది.

పావెల్ నెమ్మదిగా ప్రేలితో కిటికీతలుపుమీద కొట్టేడు.

"నువ్వూ నేనూ శీతాకాలపు గండంగడిచి బయటపడ్డామన్నమాట."

ఆతని తల్లి ఉలికిపడింది.

"ఎవరితోటిరా మాటలు?"

"పిచిక ... అదిగో చూడు, ఎగిరిపోతూంది."-అంటూ పావెల్ మందహాసంచేసేడు.

వసంతరుతువు సగం గడిచేసరికి పావెల్ మళ్ళీపట్నం పోవాలనే ఆలోచనలోపడ్డాడు. మనిషికి నడవగల శోపిక వచ్చింది కాని, ఏదో అనారోగ్యం ముంచుకొస్తూంది. ఒక రోజున దొడ్డిలో నడుస్తూంటే వెన్నులో చెప్పలేనంత బాధ కలిగింది. కాళ్ళు నిలబడ్డంలేదు. అతికష్టంమీద గదిలోకి చేరగలిగేడు. మరునాడు డాక్టర్లు జాగ్రత్తగా పరిశీలించేరు. వీపుపరీక్షిస్తుండగా డాక్టరుకు వెన్నుపూసమీద లోతయిన గుంట కనిపించింది. ఆశ్చర్యం కలిగింది.

"ఈదెబ్బ ఎక్కడ తగిలింది?"

"రోవ్నోయుద్ధంలో. మూడంగుళాల ఫిరంగిగుండు ఒకటి మా వెనకాల రోడ్డుమీద పేలింది. ఆపేలుడులో ఒక రాయి ఎగిరివచ్చి వీపున తగిలింది."

"అయితే ఎల్లా నడవగలిగేవు? ఎప్పుడూ బాధకలిగించ లేదూ?"

"లేదు. దెబ్బతగిలేక గంటో, రెండుగంటలో లేవలేక పోయేను. తర్వాత నెప్పితగ్గింది. గుర్రం ఎక్కేను.మామూలు గానే సాగిపోయింది. ఆనాటి కీనాడు ఈబాధ కనిపించింది."

ఆ గాయపుమచ్చ పరిశీలిస్తూ డాక్టరుముఖం చాల గంభీరమయింది.

"ఔనయ్యా! పరిస్థితి నాకేమీ నచ్చలేదు. వెన్నుపూసకి అంత దెబ్బతగలడం బాగులేదు. కానీ, ఇదివరకటల్లేనే తగ్గిపోతుందేమో చూద్దాం."

పావెల్ చొక్కాతొడుక్కుంటూవుంటే డాక్టరు ముఖంలో సానుభూతీ, సంతాపమూ ప్రతిబింబించేయి.

* * *

ఆర్టెమ్ అత్తవారింట్లో వుంటున్నాడు. అతనిభార్య పేరు స్త్యోషా. చాల అమాయికంగా కనిపిస్తుంది. బీదరైతు కుటుంబంలోపుట్టి పెరిగింది. ఒకరోజున పావెల్ అన్నగారిని చూడబోయేడు. చెత్తా చెదారంతో అసహ్యంగావున్న చిన్నముంగిలివాకిట్లో మన్నుకొట్టుకొనివున్న చిన్నకుర్రవాడు గంతులేస్తున్నాడు. పావెల్ వాకిట్లో అడుగుపెట్టగానే వాడు నిలబెట్టేడు :

"ఏం కావాలి? ఏదన్నాఎత్తుకుపోదామనా? జాగ్రత్త! మా అమ్మ చంపేస్తుంది."

ఆ మాట వినబడగానే ఆ పాతఆకుటింటి కిటికీ ఒకటి తెరుచుకుంది. కిటికీలోంచి ఆర్టెమ్ తొంగిచూసేడు.

"రా రా. పావెల్"

పచ్చబడి బెరడులావున్నముఖమూ ఆవిడా ఒకముసిలిది పొయ్యివద్ద కూర్చునివుంది. పావెల్ పక్కనుంచి వెడుతూంటే ఆమె అయిష్టంగా కోరచూపుచూసి తలతిప్పుకొంది.

చిన్నచిన్న జడలువేసిన ఇద్దరు ఆడపిల్లలు పొయ్యి పక్కనున్న తిన్నెమీదకూర్చుని కొత్తవానివంక ఆశ్చర్యంతో చూస్తున్నారు.

బల్లవద్దకూర్చున్న ఆర్టెమ్ ఏదోచికాకుగా కనిపించేడు. తల్లికిగాని, తమ్ముడికిగాని తానీ పెళ్ళిచేసుకోడం ఇష్టంలేదని

ఆతడెరుగును. కొన్నితరాలనుంచి పట్టణాల్లో పనిచేసుకు బ్రతుకుతున్న కుటుంబం తమది. మూడేళ్ళపాటు పొరుగింటి తాపీమేస్త్రి సూత్రం గాల్యా అంటే మోజుపడి తిరిగేడు. ఆమె కూడా కుట్టుపని నేర్చుకొందిగాని వట్టినేలేదు. ఆమెను కాదని ఏమీ తెలియని ఈ మొద్దుని పెళ్ళిచేసుకొన్నాడు. అయిదు నోళ్ళకి ఆతడొక్కడే సంపాదన. పగలల్లా రైల్వేవర్క్‌షాపులో రెక్కలు ముక్కలుచేసుకొని, ఇంటికొచ్చేక మూలబడ్డ వ్యవసాయాన్ని పునరుద్ధరించడానికై నాగలి దున్నుతున్నాడు.

* * *

అన్నగారు పెటీబూర్జువా వాతావరణంలో పడిపోయేడని పావెల్ అనుకొంటున్నాడనీ, ఇప్పుడు అక్కడి పరిస్థితులను పరిశీలిస్తున్నాడనీ ఆర్టెమ్ ఎరుగును.

ఇద్దరు ఎరిగున్న వ్యక్తులు ఏదోదారిలో కలుసుకొన్నప్పుడు మాట్లాడుకొన్నట్లు అన్నదమ్ములిద్దరూ యాధాలాపంగా రెండుమాటలు మాట్లాడుకొన్నారు. కొంతసేపున్నాక పావెల్ వెడతానని లేచేడు. కాని ఆర్టెమ్ ఆపేడు.

"కాస్సేపుఆగు. తిండితిని పోదువుగాని. స్త్యోపా పాలు తెస్తుంది. అయితే రేపు వెడతానంటావు. బాగా ఎోపిక చేరిందా ?"

స్త్యోపా ఇంట్లో కివచ్చింది. పావెల్‌ను పలకరించి రెండు మాటలు చెప్పేక, పాకలోంచి ఏదో తేవాలనీ, సాయంపట్టడానికి రమ్మనీ ఆర్టెమ్‌ను పిలిచింది. ముటముటలాడుతున్న మనిషి పావెలూమాత్రం అక్కడ మిగిలేడు. కిటికీలోంచి

దూరాన చర్చిగంటలు వినిపిస్తున్నాయి. అవి వినబడగానే ముసలామె చేతిలోని గరిట కిందపెట్టి గొణుగుడు ప్రారంభించింది.

"ఈదిక్కుమాలిన ఇంటిచాకిరీతో కాస్సేపు ప్రార్థన చేసుకోండామన్నా కుదిరిచావడంలేదు."

పావెల్ వంక ఓరగంటచూస్తూనే ఆమె పైనకప్పుకొన్న దుప్పటి చిలకకొయ్యకు తగిలించింది. మూలన ఒకబల్లమీద పొగచూరిపోయిన దేవతావిగ్రహాలున్నాయి. వాటిముందర పోయి నిలబడింది. పుల్లలమాదిరిగావున్న మూడువేళ్ళుదగ్గరగాపట్టుకొని, తన శరీరంమీద శిలువ గీసుకొంది.

పెదవులు కదుపుతూ నెమ్మదిగా ప్రార్థన సాగించింది.

"స్వర్గంలో నివసించే ఓ తండ్రీ నీకీర్తి అక్షయం..."

వాకిట్లో ఆడుకుంటున్న కుర్రవాడు అక్కడున్న ఒక నల్లపంది నడ్డిమీదకూర్చుని "చల్! చల్!" అంటూ చిన్ని మడమలతో దానిపక్కలలో పొడిచేడు.

పంది ఉలికిపడి దొడ్డిఅంతా పరుగులు ప్రారంభించింది. పీపునవున్న ఆ కుర్రవాడిని తోసెయ్యాలని దాని తాపత్రయం. కాని ఆ బండసన్యాసి పట్టువదలడంలేదు.

ముసలామె ప్రార్థన మాని కిటికీలోంచి బయటకు చూసింది.

"ఓరిభడవా! దిగు. నీచర్మం వొలిచేస్తా. నీదుంపతెగ."

పంది ఏలాగైతేనేం పీపుమీదవున్న బరువును దులపరించుకోగలిగింది. ముసలామె సంతృప్తిపడి మళ్ళీ బొమ్మల ముందు చేరింది.

''ఓ దేవా...''

ఆ క్రూరవాడు నెప్పితో ఏడుస్తూ, కళ్ళూ ముక్కూ మూసుకుపోతూంటే చొక్కాతో తుడుచుకుంటూ గుమ్మంలో హాజరయ్యేడు.

''అమ్మమ్మా! ఏదన్నా పెట్టవే...''

ముసలామె వానిని కసిరికొట్టింది.

''నేను ప్రార్థనచేసుకోవడం కనబడ్డంలేదట్రా గుడ్డి వెధవా! ఏమన్నా పెట్టాలీ... ఉండు పెడతా...''

ఆమె బల్లమీదనున్న బెత్తం తీసేసరికి క్రూరవాడు క్షణంలో మాయమయిపోయేడు. పొయ్యి అరుగుమీదవున్న ఆడపిల్లలు కిచకిచలాడేరు.

మళ్ళీ ముసలామె దైవప్రార్థన ప్రారంభించింది.

పావెల్ లేచేడు. అన్నగారు వచ్చేవరకూ ఆగకుండా వాకిట్లోకి వచ్చేసేడు. కోరడి తలుపుజేర వేస్తూంటే ముసలామె మూలకిటికీలోంచి తనను పరీక్షగా చూస్తున్నట్లు కనబడింది.

ఆర్టెమ్ ఇక్కడ ఎల్లావచ్చి పడ్డాడు? ఇంకింతే. యావజ్జీవం హోమ్యామి. స్త్రోమా ఏడాదికో పిల్లని కని పడేస్తుంది. పేడలోపురుగులా ఆర్టెమ్ ఈ జంజాటంలో అతుక్కుపోతాడు. చివరకు వక్కపొడుపని మానుకోడంకూడ తటస్థపడుతుందో ఏమో.''

పావెల్ నిర్జనంగావున్న ఆ నగరవీధుల్లో నడుస్తూ అనేకవిధాల ఆలోచనలలో మునిగిపోయేడు.

''వాడిని రాజకీయాలలోకి లాగాలనుకొన్నాను.''

మరునాడు ఈ చిన్నపట్టణం వదలి పెద్దపట్టణానికి పోతున్నాననీ, మళ్ళీ తన మిత్రుల్నీ సహచరుల్నీ కలుసు కొంటాననీ పావెల్ హుషారుపడ్డాడు. పెద్దపట్టణం ఆతనిని బాగా ఆకర్షించింది. ఎప్పుడూ సమ్మర్దంగావుండే ఆవీధులు, అంతులేని జనప్రవాహం, హడావిడి, ట్రాముల గణగణ, కార్ల అరుపులు ఆతని కేదో చెప్పలేనంత ఉజ్జీవం కలిగి స్తాయి. అన్నింటికన్నా పెద్దపెద్ద ఫ్యాక్టరీ బిల్డింగులు, పొగచూరినకార్ఖానాలు, యంత్రాలు, గుమ్మాని రొదచేసే ట్రాన్స్‌మిషన్ బెల్టులు మళ్లీ ఎప్పుడు కనబడతాయాయని ఆతనిమనస్సు కొట్టుకుపోతుంది. పెద్దపెద్ద ఫ్లైవీల్స్‌కోసం, యంత్రాల నూనెవాసనకోసం, ఆతనిమనస్సు ఉత్కంఠపడు తూంది. ఈచిన్నపట్టణం వీధుల్లోనడుస్తూంటే ఏదో దిగులుగా వుంది. పొరుగూరు వచ్చినట్లుంది. వీధుల్లో పగటిపూట నడుస్తున్నా ఏదో బాధగానేవుంది. గుమ్మాల్లో కూర్చుని బాతాఖానీవేసే ఆడవాళ్ళకబుర్లు వినకూడదనుకొన్నా చెవిని పడతాయి :

"ఎవరీ అక్కుపక్షి."

"ఓయకోగపక్షిలావున్నాడు."

"కోటు మంచిదే తొడిగేడు. ఎక్కడెత్తుకొచ్చేడో గాని."

అదేధోరణిలో వ్యాఖ్యానాలూ, ఉపాఖ్యానాలూ, అవస్నీ వింటూంటే పావెల్‌కు అసహ్యమనిపిస్తూంది.

చాలకాలమయింది, ఇవన్నీ మరిచిపోయి. తాను పని చేసి, స్నేహితుల్ని సంపాదించిన పెద్దపట్టణంతో ఏదో సన్ని హిత సంబంధం ఏర్పడింది.

ఆలా నడిచినడిచి పైన్ అడవిసద్దకు వచ్చేసేడు. అక్కడ బాటచీలివుంది. కుడివేపున అడవికి ఆవల పాతజైలు గోడలమీద నాటిన ఇనప ఈటెలబారూ, దాని వెనక ఎత్త యిన తెల్లని భవనాలూ కనిపిస్తున్నాయి.

దానికి ఎదురుగావున్న మైదానంలోనే వాల్యాను పురితీసేరు. ఆమెతోటివాళ్ళని కాల్చిచంపేరు. ఊరిస్తంభం నాటిన ప్రదేశానికివెళ్ళి పావెల్ నిశ్శబ్దంగా ఒక్కనిముషం నిలబడ్డాడు. తర్వాత మిట్టఎక్కి, విప్లవవ్యతిరేకుల దౌర్జన్యా లకు గురిఅయినవా రందరినీ సమాధిచేసిన గోతివేపునడిచేడు.

మరణించినవారి ప్రియబంధువులు ఎంతోప్రేమగా నాటిన స్ప్రూస్ మొక్కల సీడల్లో సమాధిస్థలం చల్లగావుంది. మిట్టమీద పైన్ చెట్లు, కొండసొలుపుల్లో సిల్కుతివాసీ పరి చినట్లున్న పచ్చిక కన్నులకు చల్లగా కనిపిస్తున్నాయి.

పట్టణం చివరిభాగాలలో ఏమిటోలావుంటుంది మనస్సు. చెట్లు గుసగుసలాడుతుంటాయి. వసంతరుతుశోభలో భూమి పునరుజ్జీవితమయింది... ఈ ప్రదేశంలోనే పావెల్ మిత్రులు బీదతనంలో మగ్గిపోతున్నవారు సుఖజీవితం గడపగలిగేటం దుకని తమప్రాణాలుబలిపెట్టేరు. బానిసపుట్టుకలనుంచివిముక్తి చేయడానికే వారు బలిదానంఅయ్యేరు.

పావెల్ నెమ్మదిగా తలమీదిటోపీతీసేడు. అతనిమనస్సు శోకాకులితమైపోయింది.

మనుష్యజీవితం అతడిప్రియతమమైనఆస్తి. దానినాతడు ఒక్కమారుమాత్రమే అనుభవించగలడు. పశ్చాత్తాపంతో కుమిలిపోనక్కర్లేకుండా, గతజీవితాన్ని తలుచుకొని దుఃఖపడనక్కర్లేకుండా ఆబ్రతుకు వెళ్ళబుచ్చుకోవాలి. చచ్చిపోయేటప్పుడు "ప్రపంచంలోకల్లా మానవ స్వాతంత్ర్యపోరాటం ఉత్తమోత్తమమైనది. దానిలోనే నా శక్తియుక్తులన్నీ వినియోగపరిచేను."—అని సంతృప్తిపడగలిగేటట్లు బ్రతకాలి. ఏక్షణంలో మృత్యువువచ్చిపడుతుందోనన్నట్లు బ్రతికివున్న ప్రతి ఘడియా ఉపయోగంలో పెట్టాలి.

ఈ ఆలోచనలతో కోర్చాగిన్ సమాధిదగ్గరనుంచి వెనుతిరిగేడు.

* * *

కొడుకు ప్రయాణానికి ఏర్పాట్లుచేయడం తల్లికెంతో బాధగావుంది. ఆమెకళ్ళల్లో నీళ్ళుతిరుగుతున్నాయనీ, తన దుఃఖం కనబడకుండా దాచుకొనేటందుకు ప్రయత్నిస్తున్న దనీ పావెల్ చూసేడు.

పాప్లూషా! వుండిపోరాదట్రా. ముసలిదాన్ని ఒక్కర్తినీ వుండాలి.పిల్లలెందరుంటే నేం లాభం? పెరిగిపెద్దవాళ్ళయ్యేదాకానే తర్వాత మనకి ఒక్కడూకాడు. ఇప్పుడుపట్నం ఎందుకోచెప్పూ? ఇక్కడేశుభ్రంగా వుండొచ్చునే. ఎవర్నేనా చిలక అక్కడుందా? కుర్రాళ్ళంతాఇంతే. ఒక్కడూ తల్లితో నన్నా చెప్పరు. ఒక్క మాటాపలుకూలేకుండా ఆర్టెల్‌మే పోయి పెళ్ళిచేసుకు లేచిపోచ్చేడు.వాడితాతవు నువ్వు. కాలో,

చెయ్యో విరిగితేతప్ప నువ్వు కనబడవు."—అంటూ ఆమె నెమ్మదిగా మూటకట్టింది.

పావెల్ తల్లిని కౌగలించుకొన్నాడు.

"నాకింకా ఎనర్జీ ఏర్పడలేదమ్మా! బొనుకాని, ఏ పక్షికాపక్షి అంతకి తగినబొంతని ఏరుకొంటుంది. నేను చిలకనే నంటావా?"

కొడుకుమాటలకు తల్లి నవ్వుకుంది.

"ప్రపంచంలోవున్న బూర్జువాలందరికీ సెలవిచ్చేసే వరకూ నాకు పిల్లా పీచూ ఎవరూవొద్దు చెప్తున్నావిను. ఎంతకాలంలో అంటావా? ఫర్వాలేదు. వాళ్ళింక ఎంతో కాలం నిలబడలేరు. త్వరలోనే ప్రపంచప్రజలందరూ ఒకే ఒక రివల్లికుగా ఏర్పడతారు. అప్పుడు యావజ్జీవం నానా కష్టాలూపడ్డ నీబోటివాళ్ళని ఏ ఇటలీకో విశ్రాంతికోసం పంపిస్తాం. అక్కడ సముద్రంవొడ్డున వెచ్చగా, సుఖంగా వుంటుంది. అక్కడ శీతాకాలంఅంటూ వుండదట. కోటీశ్వరుల పెద్దపెద్ద భవనాలుంటాయి. వాటిల్లో మీకు విశ్రాంతి. మేముపోయి అమెరికాలోని బూర్జువాలని ఖతంచేసేస్తాంలే మీరు నులివెచ్చనిఎండలో విశ్రాంతి తీసుకొందురుగాని."

"నువ్వుచెప్పింది బాగానేవుంది, కథలాగ. కాని, అంతవరకూ నేనుబ్రతికివుండొద్దూ...సరిగ్గా మీతాత ఇల్లాగే వుండేవాడు. ఎప్పుడూ ఏవోకలలుకంటూవుండేవాడు. మహా పొగరుబోతు. చచ్చి ఏస్వర్గానవున్నాడో. సెబాస్టోపల్ యుద్ధంలో ఓ చెయ్యీ, కాలూ పోయి ఇంటికిచేరేడు. ఆతడు

చేసినసేవకి రెండుక్రొసుబూ, రిబ్బన్లమీద రెండు వెండి బిళ్ళలూ చొక్కాకి గుచ్చిపంపేరు. బాగా పండుముసిలితనం దాకా బతికేడు. బతికినంతకాలం మహాదరిద్రం అనుభవించేడు. మహాకోపిష్ఠి. ఎవడో ఆఫీసరుని చేతిలోవున్న వూతంకర్రతో నెత్తినికొట్టేడు. ఆ నేరానికి ఓ ఏడాదిపాటు బంకోలులో పడేసేరు మిలిటరీక్రొసులు చూసన్నా వాళ్ళు వదలలేదు.ఆ మీతాతపోలికే సువ్వు. ఏమీసందేహంలేదు."

"వెళ్ళిపోయేటప్పుడు ఈ మాటలెందుకమ్మా! ఏదీ. అకార్డియన్ ఓమాటల్లా ఇయ్యి. ఎన్నాళ్ళయిందో మీట్లు కొని..."

ఆతడు తలవంచుకొని అకార్డియన్ వాయించడం ప్రారంభించేడు. అతని సంగీతజ్ఞానంలో పొడసూపిన కొత్త గమకాలు విని తల్లి ఆశ్చర్యపడింది. ఆతడెప్పుడూ ఇల్లా వాయించగా ఆమె విసలేదు. ఆ పాటలుకూడా కొత్తవే. వేళ్ళు వెనకట్లల్లే మెట్లమీద బహుసున్నితంగా పరుగులు తీస్తున్నాయి. కాని, ఈమారు అవి సృష్టిస్తూన్న స్వరాలు కొత్తవి. అతిగంభీరంగా వున్నాయి.

* * *

పావెల్ బక్కడే స్టేషనుకువెళ్ళేడు.

బండి బయలుదేరేటప్పుడు దుఃఖంభరించలేక ఏడ్చేస్తుందని ఆతడుతల్లిని రావొద్దన్నాడు.

ప్లాట్‌ఫారంమీద కాచుకొనివున్న జనం తోసుకుంటూ బండిలో ఎక్కేరు. పావెల్ పై బల్లఎక్కి సర్దుకు కూర్చు

న్నాడు. కింద ఎక్కుతూ, దిగుతూ అటూ ఇటూ కదులుతున్న జనం కేకలు వెడుతూ, వాదనల్లో ఏమేమిటో అభినయం చేస్తున్నారు.

బండిలోకి వచ్చినవాళ్ళు తమ చేతుల్లో మూటలు కనబడకుండా కూర్చుండే బల్లలక్రిందికి తోసెయ్యడం ఇంకా సాగుతూనే వుంది.

రైలు బయలుదేరేక హడావిడి చల్లారింది. ప్రయాణీకులు సర్దుకుకూర్చుని మూటలువిప్పి తినడం ప్రారంభించేరు. పావెల్ నిద్రపోయేడు.

* * *

కీవ్‌లో బండిదిగేడు. నగరం నడిబొడ్డునవున్న క్రెష్చాతిక్ వీధికి బయలుదేరేడు. నెమ్మదిగా వంతెన ఎక్కేడు. ఏమీ మార్పులేదు. రైలింగులమీదచేయి జారుస్తూ నెమ్మదిగా నడిచేడు. క్రిందికి దిగేముందు ఒక్కక్షణం నిలబడ్డాడు. వంతెనమీద ఆ సమయంలో ఒక్కమనిషికూడా లేడు. చీకట్లో తన ఎదుట కనిపిస్తున్న విశాలదృశ్యం ఎంతో ఆకర్షణంగా వుంది. దిగంతాలవరకూ చీకటి నల్లగా వెల్వెట్ గుడ్డపరచినట్లు కనిపిస్తూంది. ఆకాశంలో నక్షత్రాలు భాస్వరం ముక్కల్లా మెరుస్తున్నాయి. దిగువన దూరంగా మన్నులు, మిన్నులు కలిసినచోట లక్షలకొలది దీపాలు చీకట్లని చెదరగొట్టేస్తూన్నాయి.

ఎవరో గట్టిగా వాదించుకొంటూ తనవేపురావడంతో పావెల్ ధ్యానభంగం అయింది. నెమ్మదిగా నగరదీపాలనుంచి చూపులు తిప్పుకొని వంతెన దిగేడు.

ప్రాంతీయ స్పెషల్ డిపార్టుమెంటు ఆఫీసులో వాకబు చేస్తే జకరయ్ చాల నెలలక్రితమే పట్నంపదిలి వెళ్ళిపోయేడన్నారు.

ఆరోజున డ్యూటీలోవున్నమనిషి పావెల్‌ను ఎరుగడు. నిజంగా ఈతడు జకరయ్‌కి స్నేహితుడేనా యని చాలసేపు నిదానంగాచూసి, చివరకి చెప్పేడు. తుర్కి-స్థాన్‌లో పని చెయ్యడానికి ఆయనను తాష్కెంట్ పంపేరు. పావెల్‌కు ఆవార్త దిగ్భ్రమకలిగించింది.మారుమాట్లాడకుండా వెనక్కి-తిరిగేడు. ఎంతో నీరసం అనిపించి మెట్లమీద చదికిలబడ్డాడు.

పక్క-నుంచి ఝుణఝుణలాడుతూ ట్రామ్‌కారు పరుగెత్తింది. జనం వస్తూపోతున్నారు. ఆడవాళ్ళ నవ్వులు, యువకులు హుషారుకబుర్లు, ముసలివాళ్ళ తొక్కు-మాటలు వినిపిస్తున్నాయి. జనప్రవాహానికి తగ్గుదలేలేదు. దీపాలతో మెరిసిపోతున్న ట్రాములు, కన్నులు మిరిమిట్లుగొలిపే కారు హెడ్ లైట్లు, దగ్గరనేవున్న సినీమాహాలుముందున్న దీపాలు-ఎక్క-డపడితే అక్క-డజనం – వాళ్ళసంభాషణలు- రాత్రివేళ నగరంస్వరూపంఅంతా ఎట్టఎదుట కనబడుతూంది !

జకరయ్ వెళ్ళిపోయేడని వినడంలో కలిగిన దుఃఖం అసందర్భం చూస్తూంటే తగ్గింది. ఇప్పుడెక్క-డికి వెళ్ళాలి ? తన స్నేహితులంతావుండే సోలోమెంకా పోవాలంటే చాలదూరం వుంది. దగ్గరలోనే యూనివర్సిటీ వీధివుండాలనిగుర్తువచ్చింది. అక్క-డికి వెళ్ళొచ్చు. జకరయ్ తర్వాత చూడాలనుకొన్నది రీటానేకదా. ఆ రాత్రికి అకిమ్ ఇంట్లో గడపొచ్చు.

దూరంనుంచే కిటికీలో వెలుతురు కనబడింది. ఒక్క క్షణం భావోద్వేగాన్ని చిక్కబట్టుకొని తలుపుతోసేడు. ఒక్కక్షణం మెట్లమీద నిలబడ్డాడు. లోపలినుంచి మాటలూ, గైటర్ మీద వాయిస్తున్న పాటా వినబడ్డాయి.

"ఓహో! గైటర్లూ అవీ రానిస్తూంది. బింకం సళ్ళిం దన్నమాట."— అనుకొన్నాడు. మెల్లెక్కి తలుపుమీద నెమ్మదిగా తట్టేడు.

గిరజాలజుట్టు పడుచు ఒకామె తలుపుతీసింది. ఆమె కోర్సాగిన్ వేపు ప్రశ్నార్థకంగా చూసింది.

"ఎవరు కావాలి?"

ఆమె తలుపు జేకవేసి పట్టుకొంది. పరిస్థితిని అర్థం చేసుకొన్నాడు. తన ప్రయత్నం ఇక్కడా వృథాయే నని పించింది.

"ఉస్తినోవిచ్ వున్నదా?"

"ఆమె ఇక్కడలేదు. గతజనవరిలోనే ఆమె ఖార్కోవ్ వెళ్ళింది. ఇప్పుడు మాస్కోలో వుంటూందని విన్నాను."

"కామ్రేడ్ అకిమ్ ఇక్కడున్నారా? ఆయన వెళ్ళి పోయాడా?"

"ఆయనా లేడు. ఒడెస్సాగుబర్నియా కామ్‌సోమాల్‌కి ఆయన ఇప్పుడు కార్యదర్శి."

వెనక్కి తిరగడంతప్ప చేయగలదిలేదు. పట్నం వచ్చి నప్పటి వుత్సాహం సగం చచ్చిపోయింది.

రాత్రి గడిపేటందుకు ఏదోచోటు చూసుకోవాలి.

వెనకటి స్నేహితు లెవరూ వున్నట్లులేదు. వాళ్ళ కోసం తిరిగేసరికి కాళ్ళరిగిపోతున్నాయి."—అనుకుంటూ పావెల్ ముందుకునడిచేడు. అయినా పాంక్రాటోవేనా పట్నంలో వుండకపోతాడా, ప్రయత్నించి చూద్దామను కొన్నాడు. అతడు వాళ్ళలదగ్గర్లోవుండేవాడు. సోలోమెంకా కన్న అది దగ్గరలోవుంది.

పాంక్రాటోవ్ ఇంటిసమీపానికి చేరేసరికి పావెల్ బాగాఅలిసిపోయేడు. "ఇతడుకూడా లేకపోతే ఇంకెవ్వరిసి వెతకను. పోయి ఆ పడవక్రింద పడుకొని రాత్రిగడిపేస్తా" ననుకొంటూవెళ్ళి తలుపుతట్టేడు.

ముసలామె తలుపు తెరిచింది. ఆమె పాంక్రాటోవ్ తల్లి.

"ఇగ్నాత్ వున్నాడా, మామ్మా."

"ఇప్పుడే వచ్చేడు."

ఆమె పావెల్‌ను గుర్తుపట్టలేదు. వెనక్కి-తిరిగి కొడుకుని పిలిచింది.

"ఇగ్నాత్ ! నీకోసం ఎవరోవచ్చేరు నాయనా !"

పావెల్ ఆమె వెనకనే ఇంట్లో అడుగుపెట్టి గదిలో భుజానవున్న 'కిట్ బాగ్' దింపుకున్నాడు. పాంక్రాటోవ్ బల్లవద్దకూర్చుని భోజనం చేస్తున్నాడు. కొద్దిగా వెనక్కి-తిరిగిచూస్తూ...

"నేనే. కూర్చుని మాట్లాడండి పొద్దుటినుంచి కడుపులో ఏమీపడలేదు."—అంటూ క్రవ్రెడ్డు తీసుకొన్నాడు.

పావెల్ ఒక పక్క-గావున్న కాలుకట్టుకట్టిన కుర్చీలో కూర్చున్నాడు. తలనున్న టోపీతీసి, తన అలవాటు ప్రకారం దానితో మొహం తుడుచుకొన్నాడు.

"ఇగ్నాత్ కూడా నన్నుగుర్తుపట్టలేకపోయేడే. అంతగా మారిపోయేనా"- అని ఆతని ఆశ్చర్యం.

పాంక్రాటోవ్ ఒకటిరెండు గరిసెలపులుసు జుర్రుకొన్నాడు. ఎంతసేపటికీ వచ్చిన ఆతడు మాట్లాడకపోయే సరికి వెనక్కి-తిరిగేడు.

"ఏం మాట్లాడవేం? చెప్పు."

నోట్లోపెట్టుకోదలచిన రొట్టెముక్క- మధ్యలోనే ఆగిపోయింది. వచ్చిన ఆతనివేపు గుడ్లుమిటకిరించిచూసేడు.

"ఎవరిది..."

పాంక్రాటోవ్ కంగారూ, ఆశ్చర్యమూచూసి పావెల్ పకపక నవ్వేడు.

పాంక్రాటోవ్ వెర్రిగా కేకవేసేడు. "పావ్కా!"

"కాని, నువ్వుపోయేవనే అనుకుంటున్నాము. ఆగు. నీ పేరేమిటన్నావు?"

ఆతని అరుపులువిని పాంక్రాటోవ్ పెద్దఅక్కా, తల్లీ పక్క-గదిలోంచి పరుగెత్తివచ్చేరు. ముగ్గురూ పావెల్‌ను ప్రశ్నలతో ముంచెత్తేరు. చివరకాతడు పావెల్ కోర్కాగినే నని ధృవపరచుకొన్నారు.

ఇంట్లోఅంతా నిద్రకుపడ్డాకకూడా పాంక్రాటోవ్ గడచిననాలుగునెలల ఘటనలనూ పావెల్‌కువినిపిస్తూనేవున్నాడు.

''థీత్రాకాలంలో జారూక్, మిత్రైలు ఖారోక్‌వ్ వెళ్ళేరు. సన్యాసులు, ఎక్కడికెళ్ళేరని నీవూహా? కమ్యూనిస్టు యూనివర్సిటీకిసుమా. ప్రవేశపరీక్షకు చదువుతున్నారు. మొదట్లోమేమంతా పదిహేనుమందిమి వుండేవాళ్ళం! 'భవదీయుడు' గాడుకూడా చదువుకుంటానంటూ దరఖాస్తు పెట్టేడు. రంపందుమ్ముతో ఎంతకాలంలే అనిపించింది నాకూను. కాని పరీక్షబోర్డువాళ్ళు నన్ను పొమ్మన్నారు.''

ఆనాటి ఘటనలు తలచుకొని పాంక్రాటోవ్ గురగుర లాడేడు.

''మొదట్లో అంతా బాగానేవుంది. అన్నీ బాగానే వున్నాయి: నాకు పార్టీ కార్డువుంది. కామ్‌సోమాల్‌లో చాలకాలం వున్నా. నా గతచరిత్ర, కుటుంబగాథలు అన్నీ బాగానే వున్నాయి. కాని, రాజకీయాలదగ్గిరే వచ్చిపడింది చిక్కు.''

''పరీక్షబోర్డులో ఒకరితో వాదం వేసుకున్నాను. ఆతడువేసిన ముండాప్రశ్న చూడు, ''కామ్రేడ్ పాంక్రాటోవ్! నీకు తత్వశాస్త్రం ఏమన్నా తెలుసా?'' వెధవది నాకాసంగతి కించిత్తూ తెలియదు. కాని, మాతోపాటు వాళ్ళలదగ్గిర ఒకడు పనిచేసేవాడు. చిన్నతనంలో గ్రామర్ స్కూలులో చదివేడు. మధ్యలో కొంతకాలం బలామూరుగాతిరిగేడు. సరదాకోసం రేవుపనిలోకి వచ్చేడు. ఆత డేమి కేమిటో చెప్పేవాడు. గ్రీసుదేశంలో కొందరు మహాబుద్ధిమంతు లుండేవారట. ఏమి అడిగినా వాళ్ళు సమాధానం ఇచ్చేవారనీ, వాళ్ళని తత్వవేత్త లనేవారనీ చెప్పేవాడు.

డయోజనీజ్, ఏదో పేరు చెప్పేడు. ఆతడు బ్రతికివున్నంత కాలం ఒక నీళ్ళతొట్టిలోనే కూర్చున్నాడుట... వాళ్ళల్లో కల్లా మహా తెలివిగలవాడుండేవాడట. నలుపును తెలుపనీ, తెలుపును నలుపనీ నలభైకూట్లైనా తిరగేసీ, బోర్లవేసీ ఒప్పించేవాడట. వట్టిభాతాఖానీరాయుళ్ళు అన్నమాట. ఆ ప్రశ్నకురాగానే "బోల్తాకొట్టించాలనా నీ ఎత్తు" — అనుకొన్నా. పరీక్షకుడు కన్ను మెమపుతూ నావంక చూస్తున్నాడు. అడగడం తమవు తపీమని సమాధానం చెప్పేసేను. "తత్వశాస్త్రం వట్టిభాతాఖానీ, మసిపూసి మారేడుకాయ చేయడం. దానితో నా కేమీ ప్రసక్తిలేదు. కామ్రేడ్స్! పార్టీచరిత్రఅంటారా? అడగండి. చెప్తా."- అన్నాను. తత్వశాస్త్రమంటే ఈతమాషా అభిప్రాయం ఎల్లా పట్టుబడిందా యని ఇంక ప్రశ్నలు ప్రారంభించేరు. చెప్పేను. ఆ విద్యార్థి సంగతీ, అతడుచెప్పిన కథలూ వినేసరికి వాళ్ళు పక్కలు పట్టుకొని ఒకటే నవ్వు. నాది తప్పేకావచ్చు. కాని మహా తల్లుకాలు వేసుకొచ్చింది. "ఏం వెర్రిపీనుగు ననుకొంటున్నారా యేం?" అని లేచి చక్కాపచ్చాను.

"తరవాత గుబర్నియాకమిటీ మీటింగులో ఆ పరీక్షకుడు నన్నులంకించుకొని పక్షామాసాలుగంటలు పుపన్యాసంతో పూదర పెట్టేసేడు. వార్కుల్లో పనికివచ్చినకుర్రాడు అయినవీ, కానివీ కలిపిచెప్పినట్లుతోస్తుంది.తత్వశాస్త్రం మంచిదే నని పిస్తూంది. చాలా ముఖ్యమైనదటకూడా.

"దుబావా, జార్యాలు పరీక్షలు వ్యాసయ్యేరు. మిత్యై ఎప్పుడూ బాగానే చదువుతాడు. కాని జార్యా-

నాలాంటివాడే. అయినా పతకం పనిచేసిందని తోస్తూంది. ఏదేమయితేనేం, నేను వెనకబడిపోయేను. వారు వెళ్ళిపోయేక నాకు వార్ఫుల్లో అసిస్టెంటుగా వేసేరు. అంతవరకూ పడుచు వాళ్ళనిగురించి మేనేజర్లని వేపుకుతినేవాణ్ణి. ఇప్పుడు నేనే మేనేజరునయ్యేను. ఇప్పుడెవడన్నా పనిలో బద్ధకిస్తున్నట్లు కనిపించేడా మేనేజరుహోదాలోనూ, కామ్‌సోమాల్ కార్య దర్శి హోదాలోనూ దెండాడిపారేస్తున్నా. నా కళ్ళల్లో దుమ్ముకొట్టడం ఎవళ్ళకరంకాదు. అదీ నా వ్యవహారం. ఇంక అకిమ్‌సంగతి నీకు తెలియనే తెలుసు. వెనకటివాళ్ళలో తుప్తొఒక్కడే ఇప్పుడు గుబర్నియాకమిటీలోవున్నాడు. వెన కటిపనేఇప్పుడూ. తోకరేవ్ సోలో మెంకా జిల్లాకమిటీ కార్య దర్శి. నీతోకమ్యూన్‌లోవుండేవాడే, ఓకుసేవ్, ఆతడిప్పుడు కామ్‌సోమాల్ జిల్లాకమిటీలోవున్నాడు. తాల్యా రాజకీయ విద్యాశాఖలో పనిచేస్తూంది. నువ్వు కారుషాపులలోచేస్తూం డినపనిలో ఇప్పుడు త్సెన్‌తాయేవ్ పనిచేస్తున్నాడు. మేమంతా ఎప్పుడన్నా గుబర్నియాకమిటీలోనే కలుస్తుం టాం. త్సెన్‌తాయేవ్ తెలివిగలవాడేగాని, కొంచెం గర్విష్ఠి. అన్నాబోర్డార్టు జ్ఞాపకంవుందా? ఆవిడకూడా సోలోమెంకా లోనేవుంది. పార్టీ జిల్లాకమిటీ మహిళాశాఖ నామెచూస్తూంది. ఇక్కడికి అందర్నిగురించీచెప్పేను. పాల్యూషా! పార్టీచాల మందిని చదువుకోనేందుకు పంపింది. వెనకటికార్యకర్తలంతా గుబర్నియా సోవియట్‌స్కూలుకో, పార్టీస్కూలుకో వెడు తున్నారు. నన్నుకూడా వచ్చేఏడాది పంపుతామన్నారు."

నాళ్లుపడుకొనేసరికి అర్ధరాత్రి దాటిపోయింది. మర్నాడు దయం పావెల్ లేచేసరికి పాంక్రాట్‌సోవ్ నాస్కులకి వెళ్ళిపోయేడు. సరిగ్గా ఆతనిపోలికలతోనేవుండే ఆతనిచెల్లెలు మూశ్కా పావెల్‌కి టీ పెచ్చియిచ్చి, దగ్గరకూర్చుని ఒకటే కబుర్లు ప్రారంభించింది. అతని అన్నగారు మెరైన్ ఇంజనీరు. ఇంటి వద్ద వుండడంలేదు.

పావెల్ వీధిలోకి బయలుదేరబోతూంటే మూశ్కా జ్ఞాపకం చేసింది.

"మరిచిపోకు. భోజనానికి రా."

* * *

పార్టీ గుబర్నియా కమిటీ ఆఫీసు ఎప్పటల్లే మహా హడావిడిగావుంది. తలుపుతియ్యడం, వెయ్యడం-విధీవిరామం లేదు. ఆఫీసునిండానూ, వసారాలలోనూ జనమే. లోపలి గదిలోంచి టైపురైటర్ల కటకటధ్వని వినిపిస్తూంది.

ఎవళ్ళయినా ఎరిగినవాళ్ళు కనబడతారేమోనని పావెల్ కాస్సేపు వసారాలో తచ్చాడేడు. కాని, ఎరిగిన మొఖాలేవీ కనబడలేదు. ఇంక సరాసరి కార్యదర్శి దగ్గిరికెళ్ళేడు. ఆతడు నీలిరంగుకోటు తొడిగి పెద్దటేబిలు వెనక కూర్చునివున్నాడు. పావెల్ గదిలోకిరాగానే ఒక్కమారు తలపైకెత్తి చూసి, మళ్ళీ తన ప్రాతలో మునిగిపోయేడు.

పావెల్ ఆతనిఎదుటకూర్చుని, అక్కమ్‌తర్వాత కార్యదర్శిగావచ్చిన ఈకొత్తవాని రూపురేఖలు పరిశీలించేడు.

కార్యదర్శి తనప్రాతపూర్తిచేసుకొని తల పైకెత్తేడు.

"నీకేం కావాలి?"

పావెల్ తన కథనంతనూ చెప్పేడు.

"కామ్రేడ్ ! ఇప్పుడు చేయవలసిందల్లా పార్టీ సభ్యత్వపుటట్టికల్లో నాపేరు మళ్లీ చేర్చడమే. తర్వాత రైల్వేవర్కుషాపులకు పంపండి. ఆ విధంగా సూచనలనివ్వండి."

కార్యదర్శి తనకుర్చీలో జేరగిలబడ్డాడు.

"నీపేరు సభ్యత్వపులిస్టులో చేర్చడానికేముంది, సులభమే." తర్వాత కొంత సందేహంలో పడ్డాడు."

"వర్కుషాపులకి పంపడమే కొంచెం ఇబ్బంది. అక్కడ ట్వెత్వాయేవ్ పనిచేస్తున్నాడు. ఆతడు గురించియాకమిటీ సభ్యుడుకూడాను. మీకు మరోపని ఏదన్నా చూడవలసి వుంటుంది."

కోర్చాగిన్ కనుబొమ్మలు ముడిపడ్డాయి.

"ట్వెత్వాయేవ్ పనికి నేను అడ్డంపోబోను. పార్టీ కార్యదర్శిగాగాక నాపనిలోకిపంపమని అడుగుతున్నా.నాఆరోగ్యం ఇంకా పూర్తిగా కుదుటపడలేదు. కనక నన్ను మరో పనిలోకి పంపకండి."

కార్యదర్శి ఒప్పుకొన్నాడు. ఒక చిన్న కాగితంముక్క మీద ఏదో గిలికేడు.

"ఇది కామ్రేడ్ తుఫ్తా కివ్వండి. ఆతడే అన్ని సంగతులూ చూస్తాడు."

తుఫ్తా దగ్గిరికి వెళ్ళేసరికి అతను తన అసిస్టెంటుని చీవాట్లు వెడుతున్నాడు. ఆ నాగ్వాదం వింటూ పావెల్ ఒక్క

నిముషం నిలబడ్డాడు. అదెంతకూ తెమిలేలాగ కనబడకపోయేసరికి ఎదుటపడ్డాడు.

"తుఫ్తా! మరోమాటు తీరుబడిగా వాగ్వాదం పెట్టుకొందువుగాని, నా వ్యవహారం గురించి సర్దడానికి ఇదిగో జాబు తెచ్చేను."

తుఫ్తా కాగితంకేసీ, మనిషికేసీ మార్చి మార్చి చూసేడు. ఎంతో సేపు అతనికేమీ అర్థంకాలేదు. ఆఖరుకి తెలిసింది.

"ఓరి నువ్వుట్రా? అయితే చచ్చిపోలేదన్నమాట? ఇప్పుడేమిటి చెయ్యడం? నీపేరు పట్టికల్లో కొట్టేసేర్లేవుంది. నాచేత్తో నేనే నీ పార్టీ కార్డును కేంద్రకమిటీవాళ్ళ కిచ్చేను. పైగా జనాభా లెక్కల్లోనూడా నీపేరు లేకుండాపోయింది. ఆ లెక్కల్లో చేరనివాళ్ళు లేనట్లేనని కామ్‌సోమాల్ కేంద్ర కమిటీ ఆదేశం పంపింది. అందుచేత ఇంక మామూలు పద్ధతిలో దరఖాస్తు పెట్టుకోవడమే నీకున్నదారి."

తుఫ్తాకంఠం సమాధానం కోరడంలేదు.

పావెల్ ముఖం చిట్లించేసు.

"మళ్ళీ వెనకటినాటకం ప్రారంభించేవన్నమాట. నీకు వయస్సు అట్టేలేకపోయినా కాగితాలపురుగుకన్న కనాకష్టం. ఇంక నీకు జ్ఞానం రావడం ఎప్పుడు వొలోద్కా!"

తేలుకుట్టినట్లు తుఫ్తా ఎగిరిపడ్డాడు.

"నాకేం సలహా లివ్వనక్కర్లేదు. ఇక్కడి పనిబాధ్యత నాది. ఆదేశాలన్నవి ఆచరించడానికిగాని, అతిక్రమించ

డానికికాదు. నీ తిట్లుబోతుతనం ఏమిటోచూస్తా. నన్ను పురు గంటావేం?''

ఈ ఆఖరుమాటలు బెదిరింపుస్వరంతో ఉచ్చరించేడు. చేయివిసిరి ఇంక పొమ్మన్నట్లు సూచించేడు. ఎదట పెట్టివున్న వృత్తరాలబొత్తి దగ్గరకు లాక్కున్నాడు.

పావెల్ నెమ్మదిగా లేచేడు. గుమ్మందాకా వెళ్ళేక ఏదో గుర్తువచ్చి మళ్ళీతిరిగేడు. తుప్తాఎదురుగా కేబిల్ మీదపడివున్న చీటీ-తాను రాసిచ్చినది-తీసుకొన్నాడు. ఆతడు చూస్తూవూరుకున్నాడు. పక్కనున్నగుమాస్తా అన్నీ గమనిస్తూన్నాడు.

పావెల్ వెనక్కితిరుగుతూ అవహేళనగా ఎత్తిపొడిచేడు.

''అంతాబాగానేవుంది. లెక్కలన్నీ నేనుతారుమారు చేసేను. సరే. చెప్పకుండా, చెయ్యకుండా చచ్చివూరుకొంటున్న వాళ్ళతో ఎల్లా వ్యవహరిస్తున్నవోగాని, పాపం! అయినా ఎవడూ రోగపడకూడదనికాని, చావకూడదనికాని, ఆదేశాలలో వుండివుంటుం దనుకోను.''

తుప్తాగుమాస్తా పట్టలేక ! 'హూ! హూ! హూ!' అని నవ్వేడు.

తుప్తా వ్రాస్తున్న పెన్సిలుమొన విరిగిపోయింది. విసుగుతో దాని నాతడు నేలబెట్టికొట్టేడు. ఆతడూ ఏదో అన బోయేడు. కాని, అలోపునే గదిలోకి నవ్వుతూ తుళ్ళుతూ చాలమంది తోసుకువచ్చేరు. వాళ్ళల్లో ఓకునేవ్ కూడా వున్నాడు. పావెల్‌ను గుర్తుపట్టగానే మహానందపడ్డాడు. అంతు

లేనిప్రశ్నలు వేసేడు. మరోకాస్తసేపటికి మరింతమంది వచ్చేరు. వారిలో ఓల్గాయురినేవా కూడావుంది. పావెల్‌ను చూడ్డంతోనే ఆశ్చర్యం, ఆనందంతో చాలసేపటివరకూ ఆతనిని పట్టుకొని వదిలిందేకాదు.

వచ్చినవారికల్లా తన కథ మళ్ళీ మళ్ళీ చెప్పేడు. తన మిత్రుల ఆనందం, సానుభూతి, కౌగలింతలు, కరచాలనాలు హడావిడిలో పావెల్ తుష్తాతోడి అనుభవాన్ని ఒక్కనిముషం మరచేడు.

తనకథంతాచెప్పి తుష్తాతోజరిగిన సంభాషణ విని నలుగురూ గంయ్‌మన్నారు. తుష్తాను తినేసేలాగచూస్తూ ఓల్గా కార్యదర్శిగదిలోకి విసవిస నడిచింది.

ఓకునేవ్ మిగిలినవాళ్ళని 'రాండి' అన్నాడు.

"రాండి. నెజ్దానోవ్‌ను చూద్దాం. ఈసంగతేదో అతడు చూస్తాడు."

పావెల్‌ను రెక్కబట్టుకొని ఓకునేవ్ లాక్కుపోతూంటే, మిగిలినవాళ్ళంతా వెంటబడ్డారు. బిలబిలలాడుతూ అందరూ ఓల్గావెనకనే కార్యదర్శి ఆఫీసులో జొరబడ్డారు.

"తుష్తాని ఆఫీసులోంచితీసేసి ఓ ఏడాదిపాటు పాంక్రాటోవ్‌క్రింద మూటలుమోయించాలి. ఆతడికి అధికారమదం..."

ఓకునేవ్, ఓల్గాలు తదితరులు తుష్తాను ఆఫీసులోంచి తీసెయ్యాలని డిమాండుచేస్తూంటే గుబ్బియాకమిటీ కార్యదర్శి సానుభూతిగా వినాడు.

అస్నీవిని కోర్చాగిన్‌ను మళ్లీ తీసుకుంటాం, అంటూ ఆతడు ఓల్గాకు భరోసాయిచ్చేడు.

"సందేహం అక్కర్లేదు. కోర్చాగిన్‌ను తీసుకుంటాం. వెంటనే ఆతనికి కొత్తకార్డు ఇస్తాం. తుఫ్తా వట్టి అభంద్రా మనిషి. నేను ఎరుగుదును. కాని, తనకు వప్పచెప్పిన పనిని బాగాచేస్తాడు. నేను అనేకచోట్ల చూసేను. కామ్‌సోమాల్ జనాభాలెక్కలు ఒక్కచోటా సరిగ్గాలేవు. ఒక్కఅంకెను నమ్మడానికి వీల్లేదు. ఇక్కడమాత్రం అస్నీసక్రమంగా వున్నాయి. తుఫ్తా తరుచుగారాత్రి తెల్లవార్లూకూర్చుని పనిచేస్తూంటాడు. మీరూఎరుగుదురు. అందుచేత నా అభిప్రాయం ఇది : ఆతనిని తీసెయ్యడం ఎంతోసేపుకాదు. కాని, ఆతని స్థానంలో వచ్చేవాడు వళ్ళి కబుర్లపోగయినా, పని తెలియకపోయినా, మనకి అధికారమదమత్తులూ వుండరు, ఆఫీసులో ఒక్కపనీ జరగదు. ఆతనిని పనిలో వుండనిద్దాం. కాస్త గట్టిగా చీవాట్లు పెడతాను. దానితో కొన్నాళ్ళు తిన్నగావుంటాడు. తరవాత చూసుకొందాం."

ఓకునేవ్ వొప్పుకొన్నాడు.

"సరే, వుండనీ. రా, పావ్లూషా! మనం సోలో మొంకాపోదాం. ఈవేళ రాత్రిక్లబ్బులో కార్యకర్తల మీటింగుంది. "కోర్చాగిన్ మాట్లాడుతారు"—అన్నామంటే ఎంత ఎల్లావుంటుంది! నువ్వు చచ్చిపోకపోవడం వుండే చాల అద్భుతంగావుంది పావ్లూషా. చచ్చిపోతే శ్రామికవర్గానికి నీ వల్ల ప్రయోగం ఏం వుంటుంది?"

—అంటూ అతడు మిత్రుని భుజంమీద చెయ్యి వేసి తీసుకుపోయేడు. "స్వర్గా ! నువ్వూ వస్తావా"

"ఆహా."

* * *

కోర్చాగిన్ భోజనానికి పాంక్రాటోవ్‌లయింటికి వెళ్ళనేలేదు. అసలు ఆరోజునే అటువెళ్ళలేదు. సోవియట్ భవనంలోని తనగదికి ఓకునేవ్ అతనిని తీసుకుపోయేడు. సంపాదించగలంతలో మంచిభోజనం సమకూర్చేడు. అతని ఎదురుగా ఒకకట్ట వార్తాపత్రికలూ, జిల్లాకామ్‌సోమాల్ బ్యూరో సమావేశాల మినిట్స్‌వాసిన రెండు పెద్దఫైళ్ళూ అతని ఎదుట పడేసేడు.

"ఇవన్నీ ఓమారు చూడు.నువ్వు లైఫ్‌తో మంచాన పడివున్నప్పుడు ఎన్నెన్నో జరిగిపోయేయి. మళ్ళీ సాయంకాలం వస్తా. ఇద్దరం కలిసి క్లబ్బుకివెడదాం. ఆయాసం అనిపిస్తే, కాస్సేపు పడుకో."

ఓకునేవ్‌కు బోర్షుభోలియో చేతపట్టడమంటే తగని అసహ్యం. అది పరుపుక్రింద పడేసివుంచేడు. ఇంక అన్ని రకాలకాగితాలూ జేబుల్లో కూరుకొని, వెడుతున్నానని చెప్పి వెళ్ళిపోయేడు.

సాయంకాలం అతడు వచ్చేసరికి గదిఅంతా కాగితాలే. పరుపుకిందవున్న పుస్తకాలుకూడా బయటికి వచ్చేసేయి. వాటిలో కొన్ని కేబిల్ ఎక్కేయి. తన మిత్రుడి

తలగడక్రింది కివబడిన కేంద్రకమిట్టే జాబుల్ని చదువుతూ పావెల్ మంచంమీద కూర్చునివున్నాడు.

ఓకునేవ్ కోపం అభినయించేడు.

"గది మహా అందంగా చేసేవుకాదూ. వుండుండు. అవన్నీ రహస్యపత్రాలు. నీబోటిగాడికి గది వప్పచెప్తే ఇంతకన్న మరొకటి అవుతుందా?"

పావెల్ నవ్వుతూ వుత్తరం ముగించి పక్కన పెట్టేడు.

"ఇదేం రహస్యం వుత్తరం కాదులే. కాని దీపానికి నీడకోసం చాటుపెట్టిన వుత్తరంవుంటి చూడు, దానిమీద వుంది, రహస్యం అని చూడు. ఇది చివరలు ఎల్లా కాలిపోయిందో."

"ఆ దిక్కుమాలిన వుత్తరంకోసం మూడురోజుల నుంచి వెతుకుతున్నా. ఏమైపోయిందో అనుకొంటున్నా. ఆ, జ్ఞాపకంవస్తోంది. వోలించ్నేవ్ దాన్ని నీడకోసం అడ్డం పెట్టేడు. తర్వాత దానికోసం గదంతా తిరగేసేడు."

ఓకునేవ్ ఆ జాబుతీసుకొని జాగ్రత్తగా మడిచి పక్కకింద దోపేడు.

"అన్నీ మళ్ళీవచ్చి సర్దుకుందాం. లే, కాస్త ఎంగిలిపడి క్లబ్బుకిపోదాం. రా, టేబిల్ దగ్గరకు లాక్కో."

కాగితాన్ని చుట్టబెట్టిన ఎండుహెూరింగుచేప నోక జేబులోంచీ, రెండురొట్టెలు మరోజేబునుంచీ తీసేడు. టేబిల్ మీద వార్తాపత్రిక కాగితంబకటి పరిచేడు. హెూరింగ్ చేప తల చేతిలోపట్టుకొని, టేబిల్ పంచనేసి కొట్టిదులిపేడు.

గోబెల్ మీది కర్చీఫ్‌ని, వనపడలు ఆడిస్తూ నీకు నేవ్ మహా సూపాకుగా అనాటినా స్వరాలన్ని వినిపిస్తూ, హాస్యాలాడు తున్నాడు.

* * *

క్లబ్బుదగ్గర కెళ్ళిక వెనకదారిని వేదిక వెనకనున్న తలుపుగుండా ఓకునేవ్ పావెల్‌ను లోపల ప్రవేశపెట్టేడు. విశాలమైన ఆహాబులో వేదిక సమీపంలోవున్న పియానో పక్కన తాల్యాలగూటినా, అన్నా బోగ్డార్టులు రైల్వేజిల్లా కామ్‌సోమాల్ సభ్యులతోకూర్చుని మాట్లాడుతున్నారు. రైల్వేవర్కుషాపుల్లోని కామ్‌సోమాల్ సంస్థ కార్యదర్శివోలిన్ ష్నేవ్ అన్నా కెదురుగా కూర్చున్నివున్నాడు. ఆతనిముఖం మిగుల మగ్గిన ఆపిల్‌పండులావుంది. గట్టిమబ్బులా జట్టూ, మరీ మాసి రంగు పెలియకుండావున్న తోలుకోటూను.

ఆతనిపక్కనే, పియానో మూతమీద మోచేయి ఆనుకొని ష్వెతాయేవ్ నిలబడివున్నాడు. అతనిముఖం చాలా అందమైనది. మలచినట్లుంటాయి పెదవులు. ఎర్రనిజుట్టు. చొక్కాపై బొత్తం తగిలించకుండా వొదిలేసేడు.

ఓకునేవ్ గదిలోకివచ్చేసరికి అన్నామాట వినబడింది.

"కొత్తవాళ్ళని చేర్చుకోడానికి కొంతమంది లేనిపోని వన్నే తెచ్చిపెడతారు. ష్వెతాయేవ్ అదే తంతు."

ష్వెతాయేవ్ చాల కటువుగా సమాధానంఇచ్చేడు.

"కామ్‌సోమాల్ అంటే వనభోజనం అనుకున్నావా యేంటి"

భార్యా ఓకుసేవ్‌ను చూడగానే ''అడుగో, వికో లాయ్!'' అంది.

''ఏమిటబ్బా! అంత హుషారుగావున్నాడు.''

నలుగురూ ఓకుసేవ్‌ను తమమధ్య కూర్చోబెట్టుకొని ప్రశ్నలతో ముంచెత్తేరు.

''ఎక్కడి కెళ్ళేవు?''

''పని ప్రారంభిద్దామా?''

ఓకుసేవ్ ఆగమన్నట్లు చేయిఎత్తేడు.

''ఒక్కనిముషం వుండండి. తోకరేవ్ రాగానే ప్రారంభిద్దాం.''

''అడుగో వచ్చేసేడు'' అంది అన్నా.

జిల్లాపార్టీకమిటీ కార్యదర్శి రానే వచ్చేడు. ఆతనిని కలుసుకోడానికి ఓకుసేవ్ పరుగెత్తేడు.

''రా, బాబాయ్! నాస్నేహితుడి నొకరినిచూపిస్తాను. ఇల్లా వేదిక వెనక్కి రా. జడుసుకోకేం.

తోకరేవ్ సిగరెట్టు పీలుస్తూ ''ఏమిటది?'' అన్నాడు. కాని, ఓకుసేవ్ వదలలేదు. చేయిపట్టుకొని లాగేడు.

* * *

ఓకుసేవ్ చేతిక్రింద గంట 'గంయ్' మంది. వట్టి వాగుడు గుల్లలుకూడా వులిక్కిపడి మాటలు కట్టిపెట్టేరు.

తోకరేవ్ వెనుకవేపున పచ్చని ప్రేములో 'కమ్యూనిస్టు మానిఫెస్టో' రచయిత సభాసదుల్ని అవలోకిస్తున్నాడు. ఓకుసేవ్ సభను ప్రారంభిస్తూంటే తోకరేవ్ వేదిక ఎక్కి

వింగ్‌లో నిలబడి సమయంకోసం వేచివున్న గోర్బాచెవ్‌ను ఎంతో ఆప్యాయంతో చూస్తూన్నాడు.

"కామ్రేడ్స్! ఈవేళ అజెండాలో ప్రస్తుతనిర్మాణ సమస్యలచర్చ ప్రధానాంశం. దానిని ప్రారంభించడానికి ముందు ఒక కామ్రేడ్ మాట్లాడ్డానికి అనుమతికోరేడు. ఆయన మాట్లాడనివ్వాలని నేనూ, తోకరేవూకూడ ప్రతిపాదిస్తున్నాం."

సభికులు అంగీకరించేరు. ఓకునేవ్ పిలిచేడు.

"మాట్లాడవలసిందిగా పార్టీ గోర్బాచెవ్‌ను ఆహ్వానిస్తున్నా."

సభలోవున్న నూరుమందిలో కనీసం ఎనభయిమంది గోర్బాచెవ్‌ను ఎరుగుదురు. స్లైట్‌లైట్లు వెలుతురులో తమకు పరిచితమైన విగ్రహం నిలబడి వుపన్యాసం ప్రారంభించగానే అందరూ సంతోషం, ఉత్సాహంతో చప్పట్లు కొట్టేరు.

"కామ్రేడ్స్!"

గోర్బాచెవ్ కంఠంలో వుద్రేకం వినబడకపోయినా మనిషి చాల ఉత్సాహంగా వున్నాడు.

"మిత్రులారా! మీతో కలిసి పనిచేయడానికి మళ్ళీ వచ్చేను. వచ్చినందుకు చాల ఆనందంగావుంది. ఇక్కడ నా మిత్రులు చాలమంది కనిపిస్తున్నారు. సోలోమెంకాలో కామ్‌సోమాల్ సభ్యులసంఖ్య వెనకటికన్న నూటికి ముప్ఫయి పెరిగిందని విన్నాను. వర్క్ షాపుల్లో సిగరెట్ లైటర్లు తయారు చెయ్యడం మానేసేరనీ, రైల్వేయార్డుల సమాధుల్లోంచి

పాతకళేబరాల్ని పైకితీసి మరమ్మతులకోసం పంపుతున్నారనీ చెలిసింది. అంటే మనదేశం పునరుజ్జీవం పొందుతున్నదన్న మాట. శక్తికూర్చుకొంటున్నదని అర్థం. మన జీవితాల కొక గమ్యం చిక్కింది. ఈ సమయంలో నేను చచ్చిపోతానా?''

కోర్చాగిన్ ముఖాన చిరునవ్వు వెలిసింది.

జనం చప్పట్లుకొడుతూ, హర్షధ్వనులు చేస్తూండగా పావెల్ వేదిక దిగి అన్నా, తాల్యాలు కూర్చున్నచోటికి వెళ్ళేడు. వాళ్ళిద్దరూ అతనివేపు చేతులుచాచి తమమధ్య కూర్చోబెట్టుకున్నారు. తాల్యా అతని చేయిపట్టుకొని చాల సేపుదాకా వదలలేదు. అన్నా తెరిచిన కన్ను మూయకుండా అతనివంక ఆశ్చర్యంగా చూస్తూంది.

* * *

రోజులు గడిచిపోతున్నాయి. కాని, గడుస్తున్నట్లే అనిపించడంలేదు. రోజూ ఏదో కొత్తే. పొద్దుటేలేచి పావెల్ ఈవేళ ఈపనిచెయ్యాలనుకొంటాడు. కాని, తీరాచూసేసరికి అనుకొన్న పనంతా జరగదు. రోజులో గంటలు చాలడం లేదనుకొంటూంటాడు.

ఆతడు పావెల్‌గదిలోకి మారేడు. రైల్వేవర్క్‌షాపుల్లో ఎలక్ట్రికల్ ఫిట్టరుకు అసిస్టెంటుగా పనిలోచేరేడు.

కామ్‌సోమాల్ నాయకత్వం ప్రస్తుతానికి తీసుకోను అన్నప్పుడు అతనికి ఓకునేవ్‌తో పెద్ద చర్చపడింది. కాని, చివర కాతడు ఒప్పుకొన్నాడు.

"వర్క్-షాపులో కాలుసాచుకు కూర్చుంటానంటే ఇక్కడ మనుష్యులు లేరు. జబ్బుగావున్నానని సాకు చూపించకు. సైఫస్‌నుంచి బయటపడ్డాక నెలరోజులపాటు కర్ర పుచ్చుకొని తూలితూలిపడుతూ పనిచేసేను. నాకన్ను కప్పబోకు, పావ్కా! నీ వ్యవహారం నాకు తెలుసు. ఇందులో రహస్యం వేరు. చెప్పు."

"కోల్యా! నీమాట అబద్ధంకాదు. నిజమే. చదువుకోవాలని చూస్తున్నా."

ఓకునేవ్ ఎగిరిగంతేసేడు.

"నేచెప్పలేదూ. అసలు సంగతి వేరు. నాకుమాత్రం చదువుకోవాలని లేదంటావా? పెద్ద నువ్వే మొనగాడివైనట్లు. నువ్వు చదువుకోవడానికి వెడితే ఈ బండిని మేం లాగాలేం? అదేం పనికిరాదు. రేపుపొద్దుటినుంచి ఆర్డనైజరుగా పనిచూడు."

కాని, చాలసేపు వాదన జరిగేక ఓకునేవ్ వొప్పుకొన్నాడు.

"సరే. రెండునెలలపాటు మాట్లాడను. నీవిషయంలో యెంతో మెత్తగా వుంటున్నా. తెలుసా? కాని త్వెర్తాయేవ్‌తో ఈవ్యవహారం సాగదు. అతడు కాస్త పెంకెఘటం. ఏమనుకున్నావో."

వర్క్-షాపులో పావెల్ అడుగు పెట్టగానే త్వెర్తాయేవ్ బెదిరేడు. ఇంక నాయకత్వంకోసం తగువు ప్రారంభమవుతుందని అతడు అభిప్రాయపడ్డాడు. అది

తనకు అమూనంగా భావించేడు గట్టిగా ఎదురోక్కాలని దృఢపరచుకొన్నాడు కాని, త్వరలోనే తన అభిప్రాయం తప్పు అని గ్రహించేడు. తనను కామ్‌సోమూల్ బ్యూరో సభ్యుణ్ణిగా చెయ్యడానికై ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలియగానే కోర్చాగిన్ కార్యదర్శి ఆఫీసుకు వెళ్ళేడు. ఓకునేవ్‌తో మాట్లాడేడనీ, తనపేరు ఎజెండానుంచి తీసెయ్యమనీ అడిగి తీయించివేసేడు.

షాప్సులో వున్న కామ్‌సోమూల్ సెల్‌లో పావెల్ రాజకీయతరగతులు తీసుకొన్నాడు. కాని, బ్యూరోలో పనికి వొప్పుకోలేదు. నాయకత్వంలో అతనికి స్థానం లేకపోయినా సమిష్టికార్యక్రమా లన్నింటా అతని పలుకుబడి స్పష్టంగా కనిపిస్తూనేవుంది. సహచరుడుగా, ఆర్కాటం ఏమీలేకుండా అనేక సందర్భాల్లో తెల్నొతాయేవ్‌ను చిక్కుల్లోంచి బయట పడేసేడు.

ఒకరోజున తెల్నొతాయేవ్ షాపులోకి వచ్చేసరికి అందరు కామ్‌సోమూల్ సభ్యులూ, పార్టీసభ్యులుకానివారు మూడుడజన్ల మంది కిటికీలన్నీ కడిగేవారూ, మిషన్ల వద్ద పేరుకుపోయిన మడ్డినీ, మట్టినీ గోకేవారూ, యార్డులో వున్న చెత్తనంతనూ బయటకు తీసుకుపోయి పారేసేవారూ మహా హడావిడిగావున్నారు. పావెల్ పెద్దచీపురు తీసుకొని సిమెంటునేలని పట్టుకొన్న నూనెమరకలూ, గ్రీజుమరకలూ, తుడుస్తున్నాడు.

''వసంతోత్సవాలాయేం?'' ఏమిటీ అలంకరణం?''

"ఈమడ్డి చూస్తూంటే ఆసహ్యం వేస్తూంది. ఇరవ స్యోళ్ళ ఈమధ్య చీఫ్‌గుకట్టమొహం చూసినట్లులేదు. నిక్క వారంలో చూడు కొత్తవాడిలాగ చేసేస్తాం."

త్వెంతాయేన్ భుజాలు కదుపుకొని వెళ్ళిపోయేడు.

తమ వర్క్‌షాపును శుభ్రంచేసుకొన్నాక ఎలక్ట్రిక్ పనివాళ్ళు ఫ్యాక్టరీయార్డులోనున్న పడ్డారు. పనికిరాని వస్తువులన్నీ తెచ్చి ఆయార్డులో పడేస్తూండడం మామూలు. అల్లాగ ఏళ్ళతరబడి పడేసిన సామాను లక్కడ పేరుకొనివున్నాయి. రైలుబండిచక్రాలు, ఇనుములు, తుప్పుపట్టిన ఇనుము, రైలు పట్టాలు, బఫర్లు, ఇనుముచివరవుండే చెక్కెలు (కుంచాలు) ఒకటేమిటి వేలకొద్దీటన్నుల సామగ్రి తుప్పుపట్టిపోతూంది. కాని, ఫ్యాక్టరీమేనేజ్‌మెంటు ఆపనిచువాళ్ళని అడ్డగించేరు.

"ఇంతకన్న ముఖ్యమైన పనులు చాలా వున్నాయి. యార్డు కేంతొందరొచ్చిందీ?"

ఇంక ఎలక్ట్రిక్ పనివాళ్ళు చేసేదేముంది? తమ షాపు కెమురుగా కొంతమేర బాగుచేసుకొని, గుమ్మంబయట తీగలతోఅల్లినచాప కాళ్ళుతుడుచుకొనేటందుకు పడేసి సంతృప్తి పడ్డారు. కాని షాపులోపల పనిపూర్తిఅయ్యేక శుద్ధికార్యక్రమం కొనసాగుతూనేవుంది. ఒక వారంపోయేక చీఫ్ ఇంజనీర్ స్ట్రెజ్ చూడవచ్చేసరికి పాపు దీపాలకాంతిలో ధగధగలాడిపోతూంది. ఇనపచువ్వల కిటికీలను పట్టివున్న దుమ్ము సాలెగూళ్ళు పోవడంతో వెలుతురు శుభ్రంగా ప్రవేశిస్తూంది. మెరుగుపెట్టిన డీసిల్ ఇంజన్ల భాపతు రాగి భాగాలు

ఈ పెలుతురులో మిలమిలలాడుతున్నాయి. యం.ఎల్.ఎ. బంగళా భాగాలకు కొత్తగా ఆకుపచ్చరంగు వేసేరు. చక్రాల ఆకులకి పసుపురంగుతో చారలు గీసేరు.

స్ప్రింజ్ చాల ఆశ్చర్యపడ్డాడు.

"బాగుంది..."

మాపులో ఒక మారుమూల ఇంకా కొంతమంది చేరి బాగుచేత కొనసాగిస్తున్నారు. స్ప్రింజ్ ఆవేపుబయలుదేరేడు. దారిలో రంగుడబ్బాలు కెడుతూ కోర్చాగిన్ ఎదురయ్యేడు.

"మాట"—అని ఇంజనీరు ఆతనిని ఆపేడు.

"మీరుచేస్తున్నపని చాలాబాగుంది. కాని, రంగులు ఎక్కడ సంపాదించేరు? నా అనుమతిలేనిదే రంగులుముట్టుకో వద్దని గట్టిగా చెప్పలేదూ? ఇల్లాంటివాటికూడా రంగులు ఎక్కడతేగలం? మనకున్నది ఇంజన్లకే చాలదుకదా."

"లేదు, మీరు పారేసిన డబ్బాల అడుగులుగోకితీసేం. రెండురోజులు కష్టపడితే కష్టపడ్డాం. కాని ఇరవయ్యైదు పౌనులరంగు తీసేం. క్వార్టర్‌మేడ్ ఇంజనీర్! మేమిక్కడి నిబంధనలు వేటిని అతిక్రమించడంలేదు.

ఇంజనీరు బిక్కమొగంవేసేడు. అనవసరంగా తొందరపడ్డామే అనుకొన్నాడు.

"అయితేకానీండి... బాగుంది... ఈ పనెందుకు ప్రారంభించేరు... వర్క్‌షాపు శుభ్రంగావుంచాలనే ప్రయత్నం ఎందుకువచ్చింది? ఎవరి పని వారు పూర్తిచేసేకనే చేసేరు కదు?"

ఇంజనీరుస్వరంలో దిగ్భ్రాంతి విషణ్ణమయ్యింది.

"కాని, మీరు చేసుకొన్నారు!"

"కాని..."

కామేడ్ స్త్రైజ్! ఇందులో ఆశ్చర్యం ఏమీలేదు. చమూర్మా, భూళీగురించి కమ్యూనిస్టులు పట్టించుకోరని మీరు కెందుకు అపోహపడ్డారు?"

రంగు ఇంజనీరుమీదపడకుండా తప్పించుకొని బోర్చాగిన్ వెళ్ళిపోయేడు.

ప్రతిరోజూ సాయంకాలం పావెల్ లైబ్రరీలో హాజరవుతాడు, ఓరాత్రివరకూ అక్కడేవుంటున్నాడు. లైబ్రేరియన్లతో స్నేహంచేసేడు. వాళ్ళని ఒప్పించి తనకి కావలసిన పుస్తకాలకోసం బీరువాలలో వెతుక్కొనేటందుకు అధికారం సంపాదించేడు. నిశ్చ్నచేసుకొని గంటలతరబడి ఒకటితర్వాత ఒకటిగా పుస్తకాలన్నీ తిరగేసేడు. అక్కడివన్నీ పాతపుస్తకాలే. ఆధునికగ్రంథాలన్నీ ఒక్కబీరువాడు మాత్రమే వున్నాయి. మార్క్సువాసిన 'కాపిటల్', జాక్ లండన్ వ్రాసిన 'ఐరన్ హీల్' (ఉక్కుపాదం) వగైరాలన్నీ దాంట్లోవున్నాయి. పాతపుస్తకాలు తిరగేస్తుంటే 'స్పార్టకస్' కనబడింది. దానిని రెండురాత్రులలో పూర్తిచేసేడు. బాగా నచ్చింది. తెచ్చి బీరువాలో మాక్సింగోర్కీ రచనలప్రక్కనపెట్టేడు. ఈవిధంగా విప్లవభావోద్దీపకాలయిన ఆధునికసాహిత్యాన్ని వెతికితియ్యడంలో కొన్నాళ్ళు గడిచింది.

ప్రైవేటీయస్లు ఏమీ అనలేదు. ఏమన్నకం ఎక్కడున్నా వాళ్ళకేం పట్టలేదు.

* * *

ఒక చిన్నఘటనతో అంతవరకూ ప్రశాంతంగా సాగిపోతున్న ప్రైవేట్వేవస్కు-పాపుల కామ్సోమాల్ జీవితం అల్లకల్లోలంఅయింది. మరమ్మతుల పనిచేసే కోస్ట్యాఫిజిన్ విదేశాలనుంచి జెప్పించిన మంచి ఖరీదయిన డ్రిల్లును ఒక ఇనప ముక్కమీద విరగకొట్టేడు. ఫిజిన్ పరమబద్ధకుడు. చప్పిడి ముక్కు, స్పోటకంమచ్చలమొగం అతడూ సెల్కమిటీ సభ్యుడు. నిర్లక్ష్యంమూలంగానే డ్రిల్లు విరిగిపోయింది. అంత కన్నా అధమం, దానినిపాడుచెయ్యాలనే చేసేడాఅనిపించిన ఘటన అది.

అదొకరోజు పొద్దున్నే జరిగింది. మరమ్మతులపనిలో సీనియరుఫోర్మను కోస్ట్యాకు ఒకఇనపముక్క ఇచ్చి దానిమీద చిల్లులు కొయ్యమన్నాడు. కోస్ట్యా మొదట నిరాకరించేడు. కాని, ఫోర్మన్ బలవంతంమీదతీసుకొని డ్రిల్లింగ్యంత్రంలో పెట్టేడు. ఫోర్మన్మీద పనివాళ్ళకి అంత సద్భావనం లేదు. ఒకప్పుడు మెన్షివిక్ పార్టీలో వుండేవాడు. ఫ్యాక్టరీ జీవితంలో ఏమీకలగచేసుకోడు. కామ్సోమాల్స్అంటే ఆతని కిష్టంలేదు. ప్రాణాలుతోడేసి పనిచేయించే రకం. పని తెలుసును. ఏమాత్రం ప్రాల్మాలిక లేకుండా తన పని చేసుకుపోతాడు. కోస్ట్యా డ్రిల్లులో నూనెవెయ్యకుండా 'పాడి' గానే బొత్తకోస్తున్నాడని ఫోర్మన్ ఖోడోరోవ్ చూసేడు. వెంటనే వెళ్ళి, మిషన్ ఆపేడు.

''కళ్ళు లేవాయే! అంతకన్న డ్రిల్లుచేసేపద్ధతి తెలియదా!''—అవిధంగాచేస్తే డ్రిల్లు ఎంతోకాలం మనదనే వుద్దేశంతో అతడు కోస్త్యాను కేకలువేసేడు.

కోస్త్యా ఎదురుతిరిగేడు. లేతు మళ్ళీనడిపేడు. ఆవిషయం చెప్పడానికై ఫోడోరోవ్ వెంటనే డిపార్టుమెంటు అధికారివద్దకు వెళ్ళేడు కాని, ఊళ్ళోవున్న కోస్త్యా డ్రిల్లుపని చేస్తుండగానే దానిసల్లా వదిలి నూనెతేవడంకోసం వెళ్ళేడు. ఫోడోరోవ్ మళ్ళీ నచ్చేసరికి నూనెవేసి అతడు అనవసరంగా అల్లరిచేసేడనిపించాలని అతనివ్యూహం. కాని, నూనె 'కాక'తో వచ్చేసరికి డ్రిల్లు విరిగిపోయింది. ఫిషిన్‌ను బర్తరఫుచేయాలని సిఫార్సుచేస్తూ డిపార్టుమెంటుఅధికారి పైకి రిపోర్టుచేసేడు. కామ్‌సోమాల్ సెల్లుబ్యూరోలో ఫిషిన్‌తరఫున నిలబడి కామ్‌సోమాల్స్‌కంటె ఫోడోరోవ్‌కు కష్టపున్నదనీ, అదే దీనికి కారణమనీ వాదన ప్రారంభించేరు. మేనేజ్‌మెంటు ఫిషిన్‌ను బర్తరపు చేయాలన్నారు. కేసును వర్కుషాపులోని కామ్‌సోమాల్ కార్యవర్గంముందు పెట్టేరు. గొడవప్రారంభమయింది.

కోస్త్యాను చీవాట్లుపెట్టి, మరోపనికి పంపేస్తే చాలునని కార్యవర్గసభ్యులయిదుగురిలో ముగ్గురి అభిప్రాయం. వారిలో తెస్త్వతాయేవ్ ఒకడు. ఫిషిన్‌ను అసలు శిక్షించనే కూడదన్నారు, తతిమ్మా ఇద్దరూ.

తెస్త్వతాయేవ్ ఆఫీసులో కార్యవర్గం సమావేశం పిలిచేరు. ఎర్రని గుడ్డపరిచిన పెద్దటేబిలుచుట్టూ బెంచీలు, బల్లలు వేసివున్నాయి. వాటన్నింటిని వడ్రంకార్ఖానాలో యువ

కమ్యూనిస్టులే తయారుచేసుకొన్నారు. గోడలమీద నాయకుల బొమ్మలున్నాయి. టేబిలువెనకనున్న గోడనంతనూ ఆవరించేటంత పెద్ద రైల్వేవర్క్‌షాప్ బ్యానరువుంది.

ట్సెస్లావోయేవ్ ఇప్పుడు 'హోల్‌టైమ్‌వర్కరు' గా వుంటున్నాడు. వృత్తిలయితే ఫోండ్రీపనివాడు. కాని నిర్మాణ వ్యవహారాలలో కుశలత వుండడంచేత కామ్‌సోమాల్ నిర్మాణంలో నాయకుడుగా నియమించబడ్డాడు. కామ్‌సోమాల్ జిల్లాకమిటీ కార్యవర్గసభ్యుడు గుబర్నియా కమిటీసభ్యుడూను. యంత్రతంత్రాగారానికి సంబంధించిన ఫోండ్రీలో పనిచేసేడు. ఈమధ్యనే రైల్వేషాపుల్లోకి వచ్చేడు. ప్రధమంనుంచీ మేనేజ్‌మెంటు వ్యవహారాలు తనచేతిలోకే తీసుకొన్నాడు. ఆత్మవిశ్వాసంగలమనిషి. కాని, కొంచెం తొందరపాటువుంది. మొదటినుంచీ ఇతర కామ్‌సోమాల్ సభ్యులలో చొరవ తల ఎత్తనివ్వకుండానే చేసేడు. ప్రతిదీ తానే చేసుకొనేవాడు. కాని, అన్నిపనులూ చెయ్యలేకు. దానితో విసుక్కొని ఇతరులెవరినో పనిచెయ్యడం లేదనేవాడు.

ఆఫీసులో అలంకారాలుకూడా ఆయన చేతిమీదుగానే జరిగేయి.

మేత్తలున్నసోఫా ఒకటి క్లబ్బుగదిలోంచి తెప్పించి తనగదిలో వేయించేడు. ఇప్పుడాతడు దానిలోనే కూర్చుండి సమావేశాన్ని నిర్వహిస్తున్నాడు. కార్యవర్గ సభ్యులకు మాత్రమే ప్రవేశంవున్న రహస్యసమావేశం అది. పార్టీ ఆర్గనైజర్ ఖోముటోవ్ మాట్లాడబోతూంటే తలుపుకొట్టిన చప్పు

డయింది. త్వెర్జాయేవ్ విసుక్కున్నాడు. మళ్ళీ చప్పుడయింది. కాళ్యాజెలెనోవా లేచివెళ్ళి తలుపు తీసింది. గుమ్మంలో కోర్చాగిన్ నిలబడివున్నాడు. ఆతనిని లోనికి రానిచ్చి ఆమె మరల తలుపునేసేసింది.

అక్కడ ఖాళీగావున్న ఒకకుర్చీలో పావెల్ కూర్చోబోతూంటే త్వెర్జాయేవ్ పిలిచేడు.

"కోర్చాగిన్! కార్యవర్గం రహస్యంగా సమావేశమవుతూంది.

పావెల్ సిగ్గుపడ్డాడు. మొగం కందిపోయింది. నెమ్మదిగా టేబిలువంక తిరిగేడు.

"నాకు తెలుసు. కాని, ఫిడిన్ వ్యవహారంలో మీ అభిప్రాయం తెలుసుకోవాలని వచ్చేను. ఆసందర్భంలో నేను చెప్పవలసిందొకటుంది. ఏమంటారు? నేను వుండడం మీకేమన్నా అభ్యంతరమా?"

నాకేమీ అభ్యంతరంలేదు. కాని, రహస్య సమావేశాలన్నవి కార్యవర్గసభ్యులకే పరిమితం. ఆసంగతి నీ వెరగవా? జనం ఎక్కువైనకొద్దీ చర్చలు సాగారి, పర్యవసానం తేల్చడం కష్టంఅవుతుంది. అయినా వచ్చేవుగనక కూర్చో."

కోర్చాగిన్‌కు ఇంత చిన్నపుచ్చుకోవలసిన పరిస్థితి ఎన్నడూ తటస్థపడలేదు. ముఖం చిట్లించేడు.

"ఏమిటీ ఆర్భాటం"—అని ఖోముటోవ్ అయిష్టం కనబరిచేడు. కాని పావెల్ ఏమీఅనవద్దని నివారించి మాట్లాడక కూర్చున్నాడు. ఖోముటోవ్ తన ప్రసంగం ప్రారంభించేడు.

''నే చెప్పదలచుకొన్న దిది. ఖోఖ్లోవ్ పాత్ర కాలం మసిపే. కాని క్రమశిక్షణగూడ లేమిటి? కామ్సోమాల్స్లంతా డ్రిల్లులు విరిచెయ్యడం ప్రారంభిస్తే పని ఎల్లాజరుగుతుంది? అంతేకాదు. పార్టీసభ్యులు కానివారికి మనంచూపే ఆదర్శం ఇదా? నావ్యదేశ్యంలో కోస్త్యాకు గట్టి హెచ్చరిక నివ్వాలి.''

అతడు పూర్తిచేసేవరకన్నా ఊరుకోకుండా త్వెతాయేవ్ అభ్యంతరంచెప్పేను. పదినిముషాలు గడిచింది. సభికుల ఆలోచనలెల్లావున్నాయో కోర్చాగిన్ పసికట్టేడు. చర్చ నుగించి వోటుకి పెట్టబోయేసమయంలో తానూ మాట్లాడు తానన్నాడు. త్వెతాయేవుకి ఇష్టంలేదు. అయినా అంగీకరించేడు.

పావెల్ ప్రారంభించేడు.అప్రయత్నంగానే అతనికంఠస్వరం కఠినం అయింది.

''ఫిజిన్ వ్యవహారంలో నా అభిప్రాయం చెప్పాలను కొంటున్నా, కామ్రేడ్స్! ఫిజిన్ వ్యవహారం మనకో హెచ్చరిక అనాలి. కోస్త్యా చేసినపనిలో లేదు అసలువిషయం. నేను నిన్న కొన్ని లెక్కలు సంగ్రహించేను.''

పావెల్ జేబులోంచి ఒక నోటుబుక్కుతీసి చదవడం ప్రారంభించేడు.

''వీటిని 'సైమ్కీపర్' దగ్గర తీసుకొన్నాను. వినండి జాగ్రత్తగా : మన కామ్సోమాల్స్లో నూటికి ఇరవై ముగ్గురు రోజూ పనిలోకి అయిదునుంచి పదిహేనునిముషాల వరకు ఆలస్యంగా వస్తున్నారు. అదో మామూలైపోయింది.

ప్రతినెలా ఒకటిరెండురోజులపాటు చెప్పనన్నా చెప్పకుండా పనిలోంచి గైర్‌హాజరయ్యేవాళ్ళు నూటికి పదిహేడుగురు దాకా వున్నారు. పార్టీవాళ్ళుకాని పనిచువాళ్ళలో నూటికి పధ్నాలుగుమంది గైరుహాజరుఅవుతున్నారు. ఇదిచూస్తూంటే కర్రుతాల్చి పెట్టినట్లుంటుంది. ఇంకా కొన్ని లెక్కలు ప్రాసుకొచ్చేను. వినండి : పార్టీసభ్యులు నాలుగుశాతంమంది నెలలో రోజు పని ఎగవేస్తున్నారు. నాలుగుశాతం పనికి ఆలస్యంగా వస్తున్నారు. పైవాళ్ళలో పదకొండుశాతం నెలలో రోజు గైర్‌హాజరవుతున్నారు. పదమూడుశాతం తప్పకుండా ఆలస్యంగా పనిలోకి వస్తున్నారు. విరిచివేసిన పనిముట్లలో నూటికి తొంభయివరకూ పనిచువాళ్ళచేతుల్లోనే విరుగుతున్నాయి. వాళ్ళల్లో ఏడుశాతం కొత్తగావచ్చినవాళ్ళు. దీనిఅర్థం ఏమిటి? పార్టీసభ్యులకన్నా, పైవాళ్ళకన్నా కాన్‌సోమాల్స్, ఎక్కువ నాశనంచేస్తున్నామన్నమాట. అన్ని చోట్లా ఇదేమాదిరిగా లేదు. ఫౌండ్రీలో పని బాగావుంది. ఎలక్ట్రిక్ పనివారిలోకూడ ఫరవాలేదు మిగతా అంతటా ఇంచుమించు ఒకేమాదిరిగా వుంది. క్రమశిక్షణగురించి చెప్పవలసిందాంట్లో శతాంశంకూడా భోమ్‌టోవ్ చెప్పనేలేదని నాఅభిప్రాయం. ఈ ఎగుడుదిగుళ్ళన్నీ సరిచెయ్యడానికి వెంటనే పూనుకోవాలి. ఇక్కడ ఆందోళన ప్రారంభించడం నావుద్దేశంకాదు. కాని, ఏదోచోట ప్రారంభించాలికదా. ఈ నిర్లక్ష్యాన్నీ, బద్ధకాన్నీ తుదముట్టించాలి. పెట్టుబడిదారీ యజమానులకోసం పనిచేసినరోజుల్లో ఇంతకంటె బాగా పని జరిగేది అని పెద్దవాళ్ళు నిర్మొగమాటంగా చెప్తున్నారు.

ఇప్పుడు యాజమాన్యం మనదే. ఇంకెందుకు సరిగ్గా పని చెయ్యకూడదు? తప్పు కోస్తాడా, మరొకరిదా యనికాదు. తప్పు మనదే. తప్పు జరిగినప్పుడు వెంటనే చర్యతీసుకోడానికి బదులు, మనమే కోస్తావంటి చాళ్ళని వెనకేసుకువస్తున్నాం.

"ఇప్పుడే కోస్తావంటి ఉత్తమోత్తముడు లేడని సామోఖినూ, బుటిల్యాగూ అన్నారు. మంచి కార్యకర్త యట. చురుకైనవాడట. ఒక డ్రిల్లుకు విరిచేస్తే వేరేపారపాటు ఎవరికేనా వస్తుందట. అతడు మనవాడూ, ఫోర్మన్ పరాయి వాడూ నట. ... ... మనలో ఎవరన్నా ఫోడ్రోవ్‌తో ఎప్పుడన్నా మాట్లాడిచూశారా? ఆతనికి ముప్పయ్యేళ్ళ పని అనుభవం వుంది. మనం ఇప్పుడాతని రాజకీయాల్నిగురించి చర్చించబోవడంలేదు. ఈ వ్యవహారంలో ఆయన దేమీ తప్పులేదు. మనం ఎంతో విలువైన పనిముట్లని ధ్వంసం చేస్తూంటే బయటవాడైనా ఆయన ప్రభుత్వఆస్తిని కాపాడటానికి ప్రయత్నించేడు. ఈ పరిస్థితుల్ని ఏమంటారు? మనం వెంటనే చర్యతీసుకొని, ఈ వ్యవహారం సరిదిద్దుకోవాలనంటాను.

"పని బద్ధకముగా, ఉత్పత్తిని పాడుచేస్తున్నవాడుగా, ఫిడినును కామ్‌సోమాల్‌నుంచి బర్తరఫు చెయ్యాలి. ఈ వ్యవహారం అంతనూ గోడవార్తాపత్రికలో చర్చకుపెట్టాలి. ఫలితాలకు భయపడకుండా ఈ లెక్క లన్నింటినీ సంపాదకీయ వ్యాసంలో చర్చించాలి. మనం బలీయంగా ఉన్నాం. తగినంతమంది గట్టివాళ్ళున్నారు. మనవాళ్ళలో అరవైమంది

పరిపాలనా యంత్రాంగంలో పనిచేసినవాళ్ళున్నారు. అక్కడి పరిస్థితులకు భాగా నిలబడ్డవాళ్ళే. వాళ్ళ సహాయమూ, తోడ్పాటుతో మనం కష్టాలనుంచి బయటపడగలం. అయితే మన దృక్పథంలో మార్పురావాలి."

సాధారణంగా శాంతంగా మాట్లాడే కోర్సాగిన్ చూపిన ఆవేశాన్ని చూసేసరికి త్వెర్తాయేవ్‌కు ఆశ్చర్యం కలిగింది. పావెల్ నిజరూపం చూడ్డం అతని కిదే ప్రథమం. అతడు చెప్పింది నిజమేనని ఎరుగును. కాని, బహిరంగంగా ఆమాట ఒప్పుకోడానికి దమ్ములులేకపోయేయి. ప్రకృతం కామ్‌సోమాల్‌లోవున్న నిర్మాణపరిస్థితుల్ని తీవ్రంగా విమర్శిస్తున్నాడనీ, తన్ను అధికారంనుంచి పీకేసేటందుకు పూను కొన్నాడనీ వూహించుకొన్నాడు. తన శత్రువును నేల కరిపించెయ్యాలనుకొన్నాడు. మెన్షెవిక్ ఖోడోరోవ్‌ను సమర్థిస్తున్నాడంటూ పావెల్‌మీద విరుచుకుపడ్డాడు.

చర్చలు మూడుగంటలసేపు తీవ్రంగా సాగేయి. పర్యవసానానికి వచ్చేసరికి రాత్రి భాగా పొద్దుపోయింది. సత్యవిషయాల్ని కాదనలేక, సభ్యులలో హెచ్చుమంది కోర్సాగిన్‌ను సమర్థిస్తూంటే ఉండబట్టలేక త్వెర్తాయేవ్ మండిపోయేడు. ఆ ఆవేశంలో తొందరపడ్డాడు. వోటు తీసుకొనేముందు కోర్సాగిన్‌ను బయటకుపొమ్మని ఆదేశించి ప్రజాతంత్రపద్ధతుల నుల్లంఘించేడు.

"అలాగే. వెడతా. నీ వ్యవహారం భాగులేదు. కామ్రేడ్ త్వెర్తాయేవ్! నీ ధోరణిలోనే కొనసాగించే

టట్లయితే నేను ఈవిషయాన్ని సర్వసభ్యసమావేశంలో పెడతాను. లక్కడ నీ మెజారిటీ చెల్లదు. క్వెస్టాయేవ్! పార్టీ కూపుతో! కామ్రేడ్ భోములోవ్! సర్వసభ్యసమావేశానికి ముందు పార్టీగూపులో ఈ విషయం ఆలోచించవలసిన బాధ్యత నీమీద వుంది."

క్వెస్టాయేవ్ పెంకెతనంగా కేకలుప్రారంభించేడు.

"బెదిరిస్తున్నావాయేం? పార్టీగూపుముందు ఆపెట్టే దేదో నేనే పెడతాను. నీ వ్యవహారంకూడా తేల్చవలసిందే. ఏని బాధ్యతతీసుకోడానికి సిద్ధంగాలేనప్పుడు ఇతరులకి అడ్డంరాకు."

పావెల్ బయటకువెళ్ళి తలుపు జేరవేసేడు. నుదురంతా ఉడికిపోతూంది. చేయితో ఒత్తుకొన్నాడు. నిర్జనంగా వున్న ఆఫీసువరండాలు దాటి వీధిలోకివచ్చేడు. సిగరెట్టు వెలిగించి ఒక్కదమ్ము పీల్చేడు. సరాసరి తోకరేవ్ వుంటున్న బెల్యేవామిట్టవేపు బయలుదేరేడు.

వెళ్ళేసరికి తోకరేవ్ రాత్రి భోజనప్రయత్నంలో వున్నాడు.

"రా, లోపలికి. కబుర్లేమిటి? దార్యా! వీడికో ప్లేటుతో జావపట్టుకురా."

తోకరేవ్ భార్య దార్యాభోమినిచ్నా మొగుడిలాగాక పొడుగ్గా, పుష్టిగా వుంటుంది. పావెల్‌కోసం ఒకప్లేటులో జొన్నఅంబలితెచ్చి బల్లమీదపెట్టింది.

"రా, నాయనా!"

* * *

తోకచేవ్ లైబ్రేవరుక్ మాప్రుల్లో పనిచేసేవారోజుల్లో పావెల్ వాళ్ళయింటికి అప్పుడప్పుడూ వస్తూపోతూండేవాడు. సరదాగా కాలక్షేపంచేసేవాడు. కానీ, ఈ పర్యాయం పట్నం వొచ్చేక అక్కడికిరావడం ఇదే మొదటిసారి.

పావెల్ చెప్పినదంతా తోకచేవ్ శ్రద్ధగావిన్నాడు. మధ్యమధ్య ఆ, ఊ, అనడంతప్ప వ్యాఖ్యానాలేవీ చేయలేదు. అంబలితాగేసేక జేబురుమాలుతో మీసాలు తుడుచుకొని కంఠం సవరించుకొన్నాడు.

"నీఅభిప్రాయం బాగానేవుంది. ఈసమస్యని ఏనాడో ఎత్తుకోవలసివుంది జిల్లాలో మరెక్కడావున్నకంటె లైబ్రేవరుక్-మాపుల్లో పార్టీసభ్యులు చాలమందివున్నారు. అందుచేత పని అక్కడే ప్రారంభించాలి. చివరకు నువ్వూ ల్యెతాయేవూ పేచీపడ్డారన్ననూట. అబ్బే అదేంబాగులేదు. అతడు కొంచెం తలబిరుసుమనిషి. కాని, నువ్వందరితో సర్దుకుపోయేమనిషివేనే! అవునుగాని వరుక్-మాపుల్లో నీ పనేమిటి?

"ఒక డిపార్టుమెంటులో పనిచేస్తున్నానంతే. అయితే సాధారణంగా ప్రతిపనిలోనూ కలగచేసుకొంటూనేవున్నాను. మా సెల్లులో రాజకీయ అధ్యయనతరగతులు నేనే తీసుకొంటున్నాను."

"కార్యవర్గంలో వున్నావా?"

కోర్చాగిన్ సందేహించేడు.

"అంతగా పోపికి చేరలేదుగదాయనీ, కాస్తచదువుకొందామనీ, నాయకిత్వంలో కొంతకాలం దూరంగావుందామనుకొన్నాను."

తోకరేవ్ అసంతృప్తి ప్రకటించేడు.

"అదాసంగతి. ఆరోగ్యంఅంటున్నావుగనకగాని నిన్ను చీవాట్లు పెట్టివుండేవాడిని. ఇప్పు డెల్లావున్నావు? ఓపిగ్గావున్నావా?"

"ఆ."

బాగుంది. ఇంక పనికి దిగు. తటపటాయింపులు కట్టిపెట్టు. దూరంగాకూర్చుంటే ప్రయోజనం ఏమీవుండదు. బాధ్యతకాస్తా తప్పించుకుందామని నీ ఎత్తు. బొనాఫే లేపు అన్నీ దారిలోపెట్టుకో.ఓకుసేవ్‌తోఓమూటుమూట్లాడుతానులే

పావెల్ అదుర్దా కనబరిచేడు.

"వద్దు! బాబాయ్! నాకు పనేమీచెప్పవద్దని నేనే అడిగేను."

తోకరేవ్ ఎకసెక్కెంగా 'ఆ' అన్నాడు.

"నువ్వడిగేవు, అత డొదిలేసేడు. ఇంక మీతోఎల్లాగ వేగడం?...సరే. కూర్చుని ఆ పేపరు చదువు, వింటాను. కళ్ళు కనబడకుండావచ్చేయి."

* * *

వర్కుషాపుల్లోని పార్టీ కార్యవర్గం కామ్‌సోమాల్ కార్యవర్గంలో అల్పాధికసంఖ్యాకులుచేసిన నిర్ణయాన్ని ఆమోదించింది. పనిలో క్రమశిక్షణను ప్రవేశపెట్టడానికై పార్టీ, కామ్‌సోమాల్ గ్రూపులు పూనుకొన్నాయి. కార్యవర్గ సమావేశంలో త్వెర్తాయేవ్‌నుగట్టిగాదుయ్యబట్టేసు. మొదట డబాయించబోయేడు. కాని కార్యదర్శి లోపాషన్ పట్టు

కొన్నాడు. ఇంకా మాట్లాడలేదు. లొంగిపోయి తన తప్పు ఒప్పుకున్నాడు.

మరునాడు గోడవార్తాపత్రికల్లో పచ్చిన వ్యాసపరంపర చూసేసరికి రైల్వేవర్కుషాపులో పెద్దఅలజడి బయలుదేరింది. వ్యాసాలను చదివేరు. చర్చించేరు. ఆరోజు సాయంకాలంజరిగిన యువకుల సమావేశంలో ఎన్నడూలేనంతమంది హాజరయ్యేరు. ఆ సభలో ప్రధానంగా దీనిమీదనే చర్చలు జరిగేయి.

ఫిజిన్‌ను కామెసోమాల్‌నుంచి బహిష్కరించేరు. కోర్చాగిన్‌ను కార్యవర్గంలోకి తీసుకొని, ఆతనికి రాజకీయాధ్యయన తరగతుల నిర్వహణను వప్పచెప్పేరు.

ఈ మాతనదశలో రైల్వేవర్కుషాపుల్లో పరిష్కరించవలసివస్తున్న మాతనసమస్యలనుగురించి నెజ్దానోవు చెప్తూంటే అంతా బహుశ్రద్ధగా విన్నారు.

సమావేశానంతరం పావెల్ తనకోసం కాచుకుర్చున్నాడని త్వెతాయేవ్ చూసేడు.

"నీతో మాట్లాడాలి. కలిసివెడదామా?"—అన్నాడు పావెల్.

త్వెతాయేవ్‌కు కోపంతీరలేదు.

"ఏం మాట్లాడాలి?"

పావెల్ నిశ్శబ్దంగా ఆతనిచేయి పట్టుకొన్నాడు. ఇద్దరూ పదిఅడుగులువేసి బెంచీవద్ద ఆగేరు.

పావెల్ బెంచీమీదకూర్చుంటూ, ఆతనిని కూడా రమ్మన్నాడు.

''ఒక క్షణం కూర్చుంచామా?''

త్వెర్‌స్కాయేపు కూర్చున్నాడు. ఆతనినోట్లో సిగరెట్టు ఎర్రగా వెలుగుతూ, చల్లబడుతూ కాలుతూంది.

''త్వెర్‌స్కాయేవ్! నామీద నీకెందుకు కోపం?''

ఒక్కక్షణం ఎవ్వరూ మాట్లాడలేదు.

త్వెర్‌స్కాయేవ్ ఆశ్చర్యం నటించబోయేడు. కాని కంఠం వణికింది.

''అదాసంగతి. ఇంకా ఏదో మాట్లాడుతావనుకొన్నాను.''

పావెల్ ఆతని మోకాలిమీద చేయివేసేడు.

''దిమ్కా! ఎరగనట్లు నటించకు. డిప్లొమాట్లకిగాని మనకామాట లెందుకు? నే నంటే నీవ్యతిరేకతకి కారణం ఏమిటి?''

త్వెర్‌స్కాయేవ్ పల్లేరుకాయలమీద కూర్చున్నట్లు బల్ల మీద అటూయిటూ కదిలేడు.

''ఏమిటామాట? నీమీద నాకు కోపంఏమిటి? నా అంతట నేనే నిన్ను పనిచెయ్యమన్నానా, లేదా? అప్పుడు చెయ్యనన్నావు. ఇప్పుడు పని ఇవ్వడం లేదంటున్నావు.''

కాని ఆతని పలుకుల్లో ఆత్మవిశ్వాసంలేదు. పావెల్ వదలలేదు.

''నువ్వు చెప్పడంలేదు, కాని నేనుచెప్పేస్తా. నీపనికి అడ్డంరాదలచేనని నీవుద్యోగం వూడలాక్కోవా లనుకొంటు న్నాననీ నీవూహ. ఆవూహ నీకు లేకపోతే కోస్ట్యా వ్యవహా రంలో మునిద్దరికీ పేచీవచ్చేదికాదు, మనం ఇదేమాదిరిగా వున్నామా మనపని తగులడుతుంది.మనిద్దరికిమాత్రమే సంబం

ఫించిన గదులనే వేడెల్లాపున్నా బాధలేదు. నన్ను గురించి నువ్వేమనుకున్నా నాకు బాధలేదు. రేపటినుంచి మనం ఇద్దరంకలిసి పనిచెయ్యాలి. ఇల్లాపుంటే ఏంచేస్తాం? విను. మన మధ్య వేచీడ్డు మన మిద్దరం శ్రామికులం. అన్నిటికన్నా నీకు మన ఆదర్శంమీదనే అధిక ప్రేమన్నంటే, చేతిలోచెయ్యి వెయ్యి. రేపటినుంచి మనం మిత్రుల్లా పనిచేసుకొందాం. కాని నీమనస్సులోంచి ఈ దురభిప్రాయాలన్నీ కడుల్చుకో. కుట్ర బుద్ధి చూపించకు. లేకపోతే మన పనిలోవచ్చే ప్రతిదెబ్బకూ తన్నుకోవడం ప్రారంభిస్తాం. ఇదిగో నాచెయ్యి. స్నేహం కోరుతూ నీకందిస్తున్నా. తీసుకొంటావా?''

తెల్వెతాయేవ్ తనచేతిలో చెయ్యివేస్తూంటే, కోర్చాగిన్ సంతృప్తితో చిరునవ్వు నవ్వుకొన్నాడు.

* * *

ఒకవారం గడిచింది. పార్టీ జిల్లాకమిటీ ఆఫీసులో పని వేళ ఆఖరుకావచ్చింది. ఆఫీసులన్నీ నిశ్శబ్దంగావున్నాయి. తోకరేవ్‌మాత్రం ఇంకామేజావద్దనేవున్నాడు. పడకకుర్చీలో కూర్చుని, ఆరోజున వచ్చిన రిపోర్టులు చదువుతున్నాడు. తలపుతట్టిన చప్పుడయింది.

''రాండి.''

కోర్చాగిన్ గదిలోకివచ్చి రెండు ప్రశ్నావళులను పూర్తిచేసి టేబిలుమీద పెట్టేడు.

''ఏమిటిది?''

"ప్రయోజనం ఇంక పుంగవలుచుటలేదు బాబాయ్! ఇప్పటికే ఆలస్యమైపోయింది, వస్తాడిగితే. నువ్వూ అదే అభిప్రాయంలోవుంటే నీ సహాయానికి చాల కృతజ్ఞుడినై వుంటాను."

తోకిచేవ్ కాగితాల శీర్షికచూసి, పావెల్‌వంక దీక్షగా చూసేడు. పెన్ తీసుకొన్నాడు.

రష్యన్ కమ్యూనిస్టుపార్టీ (బోల్షివిక్) సభ్యత్వం కాండిడేట్‌గా పావెల్ ఆండ్రెయేవిచ్ కోర్చాగిన్‌ను సిఫారసుచేస్తున్న కామ్రేడ్స్‌ను పార్టీలోవున్న స్థానం—అనే కాలమునకు ఎదురుగా '1903' అని వ్రాసి క్రిందసంతకంచేసేడు.

"ఇదిగో, నువ్వు ఈ ముసిలివాడికెన్నడూ అవమానం తీసుకురావనే నమ్మకం నాకుంది. తీసుకెళ్ళు."

* * *

గదిలో ఉక్కపోత భరింపశక్యంగాకుండావుంది. ఎవరికివారే ఎప్పుడుపోతామా, ఎంతవేగంగా సోలోమెంకాలోని చల్లని షెల్టర్‌సిట్ చెట్లనీడల్లోపోయి కూర్చుందామా అనే ఆలోచిస్తున్నారు.

చెమటలు కారిపోతూంటే త్వెర్తాయేవ్ లేచేడు.

"మూసెయ్యి, పావ్కా! ఇంకొక్కనిముషం కూడా కూర్చోలేను."

కాత్యూషా, మిగిలినవాళ్ళూ అతనిని బలపరిచేరు.

వాళ్ళంతా లేస్తూంటే గోడనున్న పురానామోడల్ ఎరిక్సన్ టెలిఫోన్ గణగణలాడింది. త్వెర్తాయేవ్ రిసీవరు

తల్లి షిలిచేసుకికి ఆడపిల్ల ఒక్కత్తే, మగపిల్లవాడొకరూ చటుక్కున వచ్చి చెరోకుర్చీలోనూ కూర్చున్నారు. ఇద్దరూ వీపులానించి కూర్చున్నారు. ఆటతల్లి "పావురాలకి మేత పెట్టండి." అని కేక వేసింది. ఇంక కూర్చున్న వాళ్ళు కూర్చున్నట్లే వెనక్కి విరగబడి పెదవులు తాకించేసు. వాళ్ళ విరగ బాటుకు చుట్టూవున్న జనం విరగబడి నవ్వేరు.

తర్వాత 'రింగు'ఆట, 'పోస్టుబంట్రోతు'ఆటా ఆడేరు. ఈ రెండూకూడ ముద్దులుపెట్టుకొనే ఆటలే. పోస్టుబంట్రోతు ఆటలో ఆటగాళ్ళు నలుగురిమధ్యాగాక గదిలో దీపాలు ఆర్పేసి అక్కడ చాటుగా ముద్దుపెట్టుకోవాలి. ఈ ఆటల మీద ఇష్టంలేనివాళ్ళకోసం ఒకమూల కేబిలుమీద 'పువ్వుల ఆట' కార్డులకట్ట పడేసివుంది. పావెల్ ప్రక్కన పదహారేళ్ళ నీలికళ్ళపడుచు చేరి ఆ కార్డులకట్టలోంచి ఒక కార్డు తీసి చేతిలో పెడుతూ నెమ్మదిగా అంది.

"వైలెట్"

కొద్ది ఏళ్ళకితం పావెల్ ఈ మాదిరి వినోదాలకు హాజరయ్యేవాడు. ఈ ఆటలలో సరాసరి పాల్గోకపోయినా వీనిలో ఆతనికి తప్పేం కనపడలేదు. కాని, ఇప్పుడాత డీ మాదిరి పెట్టీబూర్జువా జీవితపద్ధతుల జోలీసాంతీ పట్టించుకోవడంలేదు. అందుచేత ఈ వినోదమంతా ఆతనికి అపహాస్యంగా కనబడింది.

అయినా తనచేతిలో కార్డువుంది.

దాంట్లో 'వైలెట్' కెదురుగా 'నువ్వంటే నాకెంతో ఇష్టం' అనేమాట వుంది.

పావెల్ ఆ అమ్మాయివంక చూసేడు. ఆమె అతని వంక బిడియపడుతూ చూసింది.

"ఎందుకు?"

అతని ప్రశ్నకు అర్థంలేదు. ఈమారు మూరా ఇంకో కార్డు చేతికిచ్చింది.

"గులాబీ"

గులాబీ కెదురుగా ఒకమాటవుంది.

"నువ్వే నాకు ధ్యేయం."

కోర్చాగిన్ సాధ్యమైనంతవరకు తన కంఠాన్ని సర్దుకొని ఆమెవంక జాలిగా చూసేడు.

"ఏమిటి ఈ తెలివితక్కువవ్యవహారం?"

మూరా వెర్రిమొగంవేసింది. ఏంచెప్పాలో అర్థం కాలేదు. బుంగమూతిపెట్టి మూరా "కోపంవచ్చిందా"—అని అడిగింది.

పావెల్ ఆ ప్రశ్నకు సమాధానం ఇవ్వలేదు. ఆమెను గురించి ప్రశ్నలువేయడం ప్రారంభించేడు. ఆమె సమాధానాలిస్తూంది. మూరా సెకండరీస్కూల్‌లో చదివింది. ఆమె తండ్రి కార్‌షాప్సులో పనిచేస్తున్నాడు. ఆమె పావెల్‌ను చాలరోజులనుంచి ఎరుగు. ఆతనితో పరిచయం పెట్టుకోవాలనుకొంది.

"నీ యింటిపేరేమిటి?"

"వాలెంట్సేవా"

"యార్డులలో కామ్‌సోమాల్ కార్యదర్శిగావున్నది మీ అన్నేకాదూ?"

"బ్రౌను."

ఇంక పేచీయేలేదు. జిల్లాగోకల్లామంచి కామ్రేడ్ కార్యకర్త అనిపించుకొంటున్న వాలెంట్సేవా తనచెల్లెలిని పట్టిమాస్కురాలినిగా నడిలిపెడుతున్నాడు. ఈపేడాదీ ఈమధ్య ఆమె తనస్నేహితులతో కలిసి ఈమాదిరి ముద్దులాట లెన్నింటికో హాజరయింది. ఆమె పావెల్‌ను తన అన్నగారిగదిలో చాలమార్లు చూసేనంది.

తన పక్కనున్న అతడికి తనప్రవర్తన నచ్చలేదని మూరా గ్రహించింది. ఆతనిముఖాన కనబడిన అపహాస్యపు నవ్వునుచూసేక 'పావురాలమేత' ఆటకి రమ్మన్నా ఆమె వెళ్ళడానికి నిరాకరించింది. మూరా అక్కడే కూర్చుని చాల సేపు కబుర్లుచెప్పింది. ఇంతలో జెలనోవా వాకకూర్చున్న చోటికి వచ్చింది.

"అకార్డియన్ తీసుకురానా?"

మూరావంక కొంటెగాచూస్తూ 'మీరిద్దరూ స్నేహం కలిపేశే'—అంది.

పావెల్ ఆమెను తమపక్కన కూర్చోబెట్టుకొన్నాడు. గదిలో జనం నవ్వుతూ, తుళ్ళుతూ గొడవగొడవ చేస్తున్నారు.

"నేను వాయించదలచుకోలేదు. మూరా నేనూ పోతున్నాం."

"అయితే మనసు కలిసిందన్నమాట"—అని జెలనోవా ఇద్దర్నీ చూర్చిచూర్చి చూసింది.

"అదిసరేగాని, కాత్యూషా! మనంతప్ప కామ్‌సోమాల్స్కక్కడిం కెవరేనా వున్నారా? లేక మనకొక్కళ్ళకేనా 'పావురాలమేత' అంటే యిష్టం."

"ఇప్పుడింక ఆ అల్లరిచిల్లరిఆటలు ఆడబోవడంలేదు. ఇంక డాన్సుచేస్తాం."

కోర్చాగిన్ లేచేడు.

"అదిసరే. నువ్వు డాన్సుచెయ్యి. నేనూ, మూరా పోతున్నాం."

* * *

ఒకరోజున సాయంకాలం అన్నాబోర్వార్టు ఓకునేవ్ గదికివచ్చింది. గదిలో కోర్చాగిన్ ఒక్కడే వున్నాడు.

"పావెల్! పనిలోవున్నావా? సిటీ సోవియట్ విస్తృత సమావేశంవుంది. నువ్వుకూడా వొస్తావా? ఒంటరిగావెళ్ళడం ఇష్టంలేదు. చాలరాత్రి కావచ్చు."

కోర్చాగిన్ వెంటనే బయలుదేరేడు. పరుపుమీద వున్న మూజరు తీయబోయేడు. కాని, బరువనిపించి వదిలేసేడు. డ్రాయరులోవున్న ఓకునేవ్ రివాల్వరుతీసి జేబులో వేసుకొన్నాడు. స్నేహితుడికో చీట్రాసి అక్కడపెట్టి గది తలుపు తాళంవేసి, తాళంచెవి గుర్తుగా పెట్టేడు.

విస్తృతసమావేశం జరుగుతున్న సినీమాహాలుపద్ద వారికి ట్లా, పాంక్రాటోవులు కనబడ్డారు. వారునలుగురూ ఒకేసోటకూర్చున్నారు. మధ్య విశ్రాంతిసమయంలో నలు

గురూ స్కూల్లో కాన్సెప్టు మీకారు తిరిగేరు. అన్నా అను కొన్నట్లే మీటింగు ముగిసేసరికి బాగా పొద్దుపోయింది.

రాత్రి బాగా పొద్దుపోయింది. చాలా దూరంపోవాలి కూడా. ఈవేళ నాగదికి రాకూడదు?''

అన్నా రానంది. ''ఇంటిదాకా దిగబెట్టడానికి పావెల్ వస్తానన్నాడు.

ఓల్గా, పాంక్రాటోవులు రాజబాటవెంబడేబడి బయలు దేరేరు. మిగతా ఇద్దరూ సోలోమెంకాకు వెళ్లే కొండ రోడ్డున బయలుదేరేరు.

రాత్రి ఉక్కగా, కటికచీకటిగావుంది. విస్తృతసమావేశం ముగిసి సభ్యులంతా ఇళ్ళకు బయలుదేరేసరికి పట్టణం మాటుమణిగింది. నగరమధ్యంనుంచి పావెల్, అన్నాలు వేగంగా నడుస్తూ బయలుదేరేరు. నిర్జనంగావున్న బజారులో గస్తీదళం వారిని ఆపింది. కాగితాలు పరీక్షించి వదిలేసేరు. మరల ఇద్దరూ పార్కుదాటి, ఖాళీజాగా మధ్యగావేసినరోడ్డు మీదికివచ్చేరు. ఎడమవేపుగా తిరిగి రైల్వేగోదాములకు పక్కగావున్న పెద్దరోడ్డు ఎక్కేరు. అన్నాకు భయంగా వుంది. భయంగా చీకట్లోకిచూస్తూ తనమిత్రుడి ప్రశ్నలకు సరిగ్గా సమాధానాలే ఇవ్వడంలేదు. చెలిగ్రాఫు స్తంభంచూసి జడుసుకొని, అదిఏమిటో తెలిసేక పకపకనవ్వింది. తనభయం ఆతనికిచెప్పి పక్కగాఅనుకొని నడవసాగింది.

''నా వయస్సంతా ఇరవైమూడేళ్ళు. కాని, ముసలమ్మలా వణికిపోతున్నా. ఆలాగని పిరికిదాన్ననుకోకు. ఈవేళ

ఎందుచేతనో మనస్సు ఎలాగోవుంది. నువ్వంటే భయం లేదు, కాని, నా భయం తలుచుకొంటే నాకే సిగ్గేస్తూంది."

పావెల్ నిర్భీకత, సిగరెట్టు వెలుగులో కనబడుతున్న కనుబొమ్మల వంపూ, చీకటిరాత్రిపుట్టిస్తున్న భయాన్ని పారదోలింది. నిన్నరాత్రి పట్టణపు శివార్లలో జరిగిన ఒక ఘోర హత్యగాధ విన్నాక కలిగినభయంకూడా సద్దుకొంది.

గోదాములిన్ని దాటేరు. చిన్న వాగుమీదున్నవంతెన దాటేరు. రోడ్డేబడి రైల్వేజిల్లానూ, పట్టణాన్నీ కలుపుతూ రైలుబాట క్రిందుగానిర్మించిన అండర్ బ్రిడ్జికేసి నడిచేరు.

కుడివేపున దూరంగా రైలుస్టేషను దాటిపోయింది. అక్కడరోడ్డు రైల్వేడిపోకేసితిరిగి అక్కడ ఆఖరవుతుంది. తమవీధికి వచ్చేసినట్లే. అండర్ బ్రిడ్జిపైన రైలులైనుమీద రంగురంగుల స్విచ్చిదీపాలూ, సెమాఫర్ దీపాలూ మిలమిల లాడుతున్నాయి. దూరంలో డిపోవద్ద షంటింగ్ ఇంజను బుసలుకొడుతూంది.

అండర్ బ్రిడ్జి ముఖద్వారంలో వీధిదీపంఒకటి వెలుగుతూంది. గాలిలో దీపంవూగుతూ ఓమారు ఆగోడమీదా, మరోమారు ఈ గోడమీదా వెలుతురు పడుతూంది.

అండర్ బ్రిడ్జి ముఖద్వారానికి పదిగజాలదూరంలో పెద్ద రోడ్డుపక్కన చిన్నఇల్లొకటుంది. రెండేళ్ళక్రితం ఫిరంగి గుండు తగిలి దానిగోడ కొంతభాగం కూలిపోయింది. ఆ రంధ్రం ఇప్పటికీ అల్లాగేవుంది. రోడ్డుపక్కన కూర్చుండి, తనదుస్థితి వెళ్ళబోసుకొనే ముష్టివాడిలాగ అది తన దీనదరి

[illegible]దావస్థను [illegible]ప్రదర్శిస్తూంది. [illegible]ైన [illegible]బ్జిమీద ఏదో[illegible]లు పడు[illegible]గె[illegible]త్తిపోయింది.

"అమ్మయ్య ఇంటికొచ్చేసేం." అని పెద్దనిట్టూర్పు విడిచింది అన్నా.

పావెల్ ఆమెపట్టుకొన్నచేయి వదుల్చుకొందామనుకొన్నాడు. కాని, ఆమె వదలలేదు. ఇద్దరూ శిథిలగృహం [illegible]ప్రక్క-నుంచి ముందుకు నడిచేరు.

హఠాత్తుగా వెనక నేదో చప్పుడయింది. ఒగరుస్తూ ఎవరో పడుగెత్తివచ్చి వారిని కలుసుకొన్నాడు.

కోర్చాగిన్ చేయి వదిలించుకోబోయేడు. కానిఅన్నా స్తంభించిపోయి చెయ్యి వదిలించేకాదు. ఎలాగో వదిలించుకొనేసరికి సమయం మించిపోయింది. ఎవరో ఆతనిగొంతు పట్టుకొన్నారు. మరునిముషంలో ఆతడిని వెనక్కి-తిప్పేడు. చేతితో చొక్కామెడపట్టీ పట్టుకొని మెలితిప్పుతూంచే గొంతు బిగిసిపోతూంది. రెండోవేపునుంచి రివాల్వరుగొట్టం కళ్ళ ముందు నిలబడింది.

పావెల్‌కళ్ళు ఆ గొట్టంతోపాటే కదులుతున్నాయి. మృత్యువుగొట్టంలోంచి తొంగిచూస్తూంది. ఆ గొట్టంనుంచి కన్ను మరలుపుకోవడంకూడా సాధ్యంకావడంలేదు. ఆఖరు గడియకోసం కనిపెట్టుకొనివున్నాడు. కాని, ఆ బొంగాడెందు చేతనో కాల్చలేదు. వాడి పెద్దతలకాయ, మాసినగడ్డం, మీసం, వెడల్పుఅంచు టోపీక్రిందనుంచి కనపడుతున్నకళ్ళు పావెల్ కంటబడ్డాయి.

దొంగలు ముగ్గురున్నారు. వాళ్ళలో ఒక్కడుభయంతో వొణికిపోతున్నఅన్నాను ఆ పాడుఇంట్లోకి లాక్కుపోవడం పావెల్ ఓరగంటచూసేడు. చేతులుమెలితిప్పి, వాడు ఆమెను క్రిందపడేసేడు. మూడోవాడు పావెల్‌వంక వచ్చేడు. శిథిల గృహంలో కొట్లాడుతున్న ధ్వని వినిపించింది. అన్నాఒక పట్టాన లొంగడంలేదు. వెర్రికేకవేసింది. కాని, ఆ దొంగ వెంటనే ఆమెనోట్లో టోపీకూరేసేడు. పావెల్‌ను పట్టుకొన్న దొంగ చూపంతా అన్నాను చెరిచేవాడిమీదనే వుంది. బహుశా వాడే ఈముఠాకి నాయకుడేమో. తనకు వాటా లేకుండాపోవడం వాడికిష్టంలేదు. తానుపట్టుకొన్నవాడు వట్టి కుర్రనాగమ్మలా కనిపించేడు. ఇల్లాంటివాడివలన భయం లేదనుకొన్నాడు.

"నెత్తిమీద రెండుమొత్తి పొమ్మంటే మళ్ళీ పట్నం లోకెళ్ళిగాని తిరిగిచూడడు." — అనుకొంటూ వాడు తన పట్టు విడిచేడు.

"ఒరేయ్‌లంజ... ఫో, నోరెత్తేవంటే జాగ్రత్త."

దొంగ తన రివాల్వరుగొట్టం కోర్చాగిన్ నుదుటి కానించేడు. "ఊ. ఫో." అని వాడు తన రివాల్వరు నేలకి వాల్చేడు.

కోర్చాగిన్ వెనక్కితూలిపోయేడు. ఓరగంట దొంగ వేపు చూస్తూ పక్కవాటుగా పరుగుప్రారంభించేడు. తాను కాలుస్తానేమోనని అక్కుర్రవాడింకా భయపడుతున్నాడను కొని దొంగ వెనుతిరిగి శిథిలగృహంవేపు నడిచేడు.

అందుకొన్నాడు. గడిలోవున్న గొడవలో మాట నిలబడ్డం లేదు. గట్టిగా అరుస్తున్నాడు.

సంభాషణ పూర్తిచేసి టెలిఫోను దించేసి కోర్చాగిన్ వేపు తిరిగేడు.

"స్టేషన్‌లో పోలిష్ కాన్సులేట్ కొలూకు రైలుకార్లు రెండు వున్నాయి. వాటిలో దీపాలు వెలగడం లేదట. వైరింగేదో చెడివుంటుంది. పావెల్, నువ్వు వెళ్ళి వాటిసంగతి చూడు. చాల అర్జంటు.

రెండుపెట్టెలూ, ఒకటో ప్లాట్‌ఫారంమీద వున్నాయి. అందులో ఒకదాంట్లో దీపాలు వెలుగుతున్నాయి. రెండోది చీకటిగావుంది.

పావెల్ వెళ్ళి పెట్టెలో ప్రవేశించడానికై కమ్మి పట్టుకొన్నాడు. ఇంతలో స్టేషన్ గోడపక్కనే వున్నవాడెవరో గబగబవచ్చి అతనిచేయి పట్టుకొన్నారు.

"ఎక్కడికయ్యా!"

ఎవరివో ఎరిగినగొంతుకే. పావెల్ వెనుతిరిగిచూసేడు. చర్మపుకోటు, ఆటోపీ, సన్నని కొసదేలిన పొడుగుపాటి ముక్కు, ఆ అనుమానపుచూపులు గుర్తుపట్టేడు.

అర్త్యుఖిన్. మొదట నాతడు పావెల్‌ను గుర్తించక పోయినా ఇప్పుడు తెలిసింది. భుజంమీద చెయ్యితీసేడు. అతనిభుజాన వేలాడుతున్న పనిముట్లసంచీ చూసేడు.

"ఎక్కడికి బయలుదేరేవు?"

పావెల్‌సంగతి చెప్పేడు. రైలుపెట్టె వెనుకనుంచి ఎవరో ఎదుటకు వచ్చేరు.

"ఒక్క క్షణం. కండక్టరును పిలుస్తానుండు."

కండక్టరుతోకలిసి పావెల్ పెట్టెలోకి వెళ్ళేసరికి సీటు యిన దుస్తులు ధరించిన వ్యక్తులు చాలమంది దానిలో మాట్లాడుకుంటూ కనిపించేరు. ఒక టేబులువద్ద గుమ్మం వేపు వీపుతిప్పి ఒక స్త్రీ కూర్చుని ఎదురుగావున్న పొడుగు పాటి ఆఫీసరుతో మాట్లాడుతూంది. ఆతడు రాగానే వారు తమ సంభాషణను నిలిపేరు.

అబండిలోని వైర్లు సరిగ్గానేవున్నాయి. అంతసేపూ ఆతనివెనక అడుగులో అడుగువేసుకుంటూ కండక్టరు కనిపెట్టుకొనేవున్నాడు.

"ఇక్కడేం లేదు. బేటరీ పనిచేస్తూనేవుంది. నడు రెండోపెట్టెలోకి. అక్కడే వుండాలి లోపం ఏదో."

కండక్టరు తాళం తిప్పేడు. ఇద్దరూ చీకటిగావున్న వైలుపెట్టె కారిడరులోకి వెళ్ళేరు. పావెల్ చేతిలోని టార్చితో జాగ్రత్తగా పరిశీలించి అసలు లోపం ఎక్కడుందో కని పెట్టేడు. మరమ్మతు పూర్తికాగానే కారిడర్‌లో దీపం ఓమారు వెలిగింది.

"పెట్టెలో బల్బులుమాడిపోయివుంటాయి. మార్చాలి."

"అయితే దొరసానిని పిలుచుకురావాలి. తాళంచెవి ఆమెవద్దవుంది."

పావెల్‌ను ఒక్కడినీ అక్కడ వదలడం ఇష్టంలేక కండక్టరు ఆతనినికూడా రమ్మని తీసుకెళ్ళేడు.

ఆమె ముందరపెట్టెలోకి వచ్చింది. వెనక కోర్చాగిన్ ఎక్కేడు. కండక్టరు గుమ్మంలో నిలబడ్డాడు. సీటుమీద

రెండు తోలుపెట్టెలున్నాయి. ఒక సిల్కు-బట్ట వాని ప్రక్కన నిర్లక్ష్యంగా పడేసివుంది. కిటికీప్రక్కనున్న మేజామీద అత్తరుబుడ్డీ, వానిటీబాగ్యూ వున్నాయి. సోఫాలో ఒక ప్రక్కన ఆమె చదికీలబడింది. జుట్టు వొత్తుకుంటూ పావెల్ పనిని గమనిస్తూంది.

కండక్టరు గుమ్మంలోంచి తొంగిచూస్తూ "మేజరు గారు బీరు కావాలంటున్నారు. నన్ను వెళ్ళమంటారా" అని అడిగేరు.

వెళ్ళమంది ఆమె.

ఆ సంభాషణ పోలిష్‌భాషలో నడిచింది.

కారిడరులోని దీపం వెలుతురు ఆ స్త్రీ భుజంమీద పడుతూంది. ఆమె తొడిగిన గౌను అతిసున్నితమైన లయాన్స్ సిల్కు-గుడ్డతో పారిస్‌లోని సుసమర్థులయిన కుట్టువనివాళ్ళు తయారుచేసినది. ఆ దుస్తుల్లో ఆమెభుజాలూ, చేతులూ బాగాకనిపిస్తున్నాయి. చెవులలో రత్నాలతమ్మంట్లు మిలమిలలాడుతున్నాయి. ముఖంమాత్రం నీడలోవుంది. పావెల్ స్క్రూడ్రైవరుతో బల్బులపైన తగిలించిన చిక్కంవిప్పేడు. మరునిముషంలో పెట్టెలో దీపం వెలిగింది. రెండోబల్బు ఆ స్త్రీ కూర్చున్నసోఫాకు పైనవుంది. ఇంక అదిచూడాలి.

కోర్చాగిన్ ఆమెఎదుట నిలబడ్డాడు.

"ఆబల్బు చూడాలి."

"లేస్తా." అని ఆమె పరిశుద్ధమైన రష్యనుభాషలో సమాధానంఇచ్చింది. ఆమెలేచి ఆతనిప్రక్కకువచ్చింది. ఆత

డామెను గుర్తుపట్టేడు. విలువంపుగావున్న ఆ కనుబొమ్మలు, ఆ పెదవులబిగువు అతనికి బాగా పరిచితమే. సందేహంలేదు. నెల్లీ లెజ్జిన్‌స్కీయే. ఆతనిముఖంలో ఆశ్చర్యం దీపించింది. ఆ సంగతిని ఆమె కనిపెట్టకపోలేదు. పావెల్ ఆమెను గుర్తుపట్టినా, ఆమె అతనిని గుర్తుపట్టలేదు. ఈ నాలుగేళ్ళలోనూ అతడు బాగా మారిపోయేడు.

అతడు ఆశ్చర్యంతో తనను నిదానించిచూడడం ఇష్టంలేక ఆమెగుమ్మంవేపు తిరిగింది పావెల్ దృష్టిమళ్ళించుకొని బల్బును పరిశీలించేడు. చిక్కంవిప్పి, బల్బుతీసేడు. దానిని వెలుతురులో పరీక్షగాచూస్తూ అప్రయత్నంగా పోలిష్ భాషలో ఆమెను ప్రశ్నించేడు.

''ఇక్టర్‌కూడా ఇక్కడేవున్నాడా?''

ఆమె ఆశ్చర్యానికి మేరలేదు. ప్రశ్నవేసేక వెనుతిరిగి చూడకపోయినా, చాలసేపటివరకూ సమాధానంరాకపోయే సరికి ఆమె కంగారు అర్థంఅయింది.

''అతన్ని ఎరుగుదువా?''

''బాగాఎరుగుదును. మా పొరుగునేగా వాళ్ళయిల్లు. నువ్వు నన్నెరగవా?''

పావెల్ ఆమెవంక తిరిగేడు.

నెల్లీ ఆశ్చర్యపడింది.

''నువ్వు... పావెల్‌వికావూ... మీ అమ్మ...''

''మాయింట్లో వంటపనిచేసేది.''—అని కోర్చాగిన్ ఆమెకు జ్ఞాపకంచేసేడు.

"ఎంతవాడవయ్యేవు? వట్టిఅల్లరివాడివిగా వుండేవాడివి. నే ఎరిగినప్పుణ్ణు."

నెల్లీ ఆతనిని ఆపాదమస్తకం పరిశీలనగాచూసింది.

"విక్టర్‌నుగురించి అడిగేవెందుకు? మీ యిద్దరికీ అంత నేస్తం లేదనుకుంటానే"— అంది ఆమె.

పావెల్ కోర్చాగిన్ స్టూల్ బిగించేడు.

"విక్టర్ నాకుకొంచెం బాకీవున్నాడు కనిసిస్తేచెప్పు. ఎప్పటికైనావసూలుచెయ్యగలననే అనుకుంటున్నానని..."

"ఎంత ఇవ్వవలసివుంటాడో చెప్పు. నే నిచ్చేస్తా."

కోర్చాగిన్ బాకీ ఏమిటో ఆమెకు బాగాతెలుసు. పెట్లూరాసైనికులకు పావెల్‌ను పట్టిచ్చినసంగతి ఆమె ఎరుగును. కాని, ఈ 'రౌడీ'ని అవహేళన చేయాలని ఆమె ఆవిధంగా అంది.

పావెల్ ఏమీ అనలేదు.

"బొనుకాని, మాయిల్లు దోచుకుపోయేరసి, ఆలనాపాలనాలేక శిక్షపడిపోతూందనీ విన్నాను. నిజమేనా? లతలూ, లతామంటపమూ పీకేసివుంటారనుకొంటా."

"ఆయిల్లు ఇంక మిగిలికాదు. కూది అది. మాఆస్తిని మేము పాడుచేసుకోము."

నెల్లీ ఎకసక్కెంగా నవ్వింది.

"నీకు పాఠాలు బాగానేవంటపట్టినట్లు కనబడుతూంది. అదృష్టవశాత్తూ ఈరైలుపెట్టె పోలీస్ రాయబారులదికావడం, నేనేదీనికి అధికారిణినికావడంజరిగింది. వెనకటిలాగే

ఇప్పుడూ నాకు సేవచేస్తున్నావునువ్వు. నేను హాయిగా ఫాలోసో పడుకొని చదువుకోగలిగేటంచుకోసం నువ్వు దీపాలు బాగుచేస్తున్నావు. మీ అమ్మ మాబట్టలు పుతికేదెప్పుడు. నువ్వు నీళ్ళు మోసుకొచ్చేవాడివి. మళ్ళీ వెనకటి పరిస్థితుల లోనే మనం కలుసుకోవడం తటస్థపడింది."

ఆమెకంఠంలో విషం, విజయగర్వం ప్రతిబింబించేయి. చాకుతో ఇన్సులేషన్ వైర్ చివరిభాగాన్ని గీకుతూ పావెల్ ఆమెవంక అసహ్యం పుట్టిపడేలా చూసేడు.

"సెకోసమే అయితే ఒక్క మేకుకూడా కొట్టివుండే వాడినికాదు. కాని, బూర్జువావర్గం డిప్లొమాట్లను సృష్టించింది. కనక ఆ ఆటే మేమూ ఆడవలసివస్తోంది. వాళ్ళ గొంతులు మేము కోయడంలేదు. పైగా ఎంతో మర్యాదఇస్తున్నాం. మీకంటె మేము ఎన్నో రెట్లు నయం."

నెల్లీ ముఖం కందిపోయింది.

"వార్నాను మీరు పట్టుకోగలిగివుంటే మమ్మల్ని ఏంచేసి వుండేవాడివి? నన్ను ఖైమాకొట్టివుండేవాడివా, ఉంపుడుకత్తెగా ఇంట్లో పెట్టుకొనేవాడివా?"

ఆమె సవిలాసంగా గుమ్మంలో నిలబడివుంది. కొకెయిన్ వేసుకోవడం అలవాటుతో ముక్కులుఅదురుతున్నాయి. సోఫామీది దీపం వెలిగింది. పావెల్ దిగివచ్చేడు.

"నిన్నా? నిన్ను చంపడం బెడదకూడా ఎందుకు? ఎప్పుడో ఆ కొకెయిన్‌తో నువ్వే చచ్చిపోతావు ఇంక నిన్ను వుంచుకోవడమూ? నీకంటె ఏ గుడిసెవేటుద్దైనా సయమే."

పావెల్ తన సంచీతీసుకొని గుమ్మంవేపు వచ్చేసాడు. ఆమె దారితొలగింది. అతడు కారిడర్‌లో కనుస్తూంటే వెనక నుంచి బుస్‌మన్న ధ్వని వినిపించింది.

"కమ్యూనిస్టుముండాకొడుకు."

* * *

ఆమరునాడు పావెల్ లైబ్రరీకి వెళుతూంటే కాత్యూషా మెజెలనోవా కనిపించింది. ఆమె అతనిచొక్కా చేయిపట్టుకొని, నవ్వుతూ నిలబెట్టింది.

"ఎక్కడికా హడావిడి? పాతరాజకీయాలూ, పరిజ్ఞానమూ బోసమేనా?"

పావెల్ అదే ఎకసక్కెపుధోరణిలో సమాధానం ఇచ్చేసాడు.

"లైబ్రరీకి మామ్మా!"

అత డామె భుజంపట్టుకొని పక్కకు ఒత్తిగించి ముందుకు అడుగేసేడు. కాత్యూషా చేయి వదిలించుకొని ఆతని పక్కపక్కనే నడిచింది.

"ఇదిగో పావ్లూషా! అస్తమానమూ చదువేనా? ఒకటి చెప్తా విను. ఈవేళ రాత్రి విందుకుపోదాం. అందరూ జినాగ్లాడిష్ ఇంట్లో చేరుతున్నారు. ఆడపిల్లలంతా నిన్ను తీసుకురమ్మంటున్నారు. నిన్ను చూస్తే రాజకీయాలు తప్ప మరోధ్యాసలేదు. ఎప్పుడన్నా కాస్త సరదాగా కాలక్షేపం చెయ్యాలని వుండదూ? మధ్యనోరోజు చదవకపోతే మునిగిపోతుందా?"

"ఏంచేయమంటావ్? ఏం చెయ్యాలంటావ్?"

కాత్యాషా నవ్వుతూ అతనిని వేళాకోళం పట్టించింది.

"ఏంచెయ్యాలట! ప్రార్థనలు చేయనక్కర్లేదు. సరదాగా కబుర్లు చెప్పుకుందాం. నువ్వు అకార్డియన్ వాయిస్తావుకావూ నేనెప్పుడూ వినలేదు. నాకోసమన్నా ఈవేళ వచ్చి వాయించు. జినా పినతండ్రివద్ద అకార్డియన్ వుంది. కాని వాయించలేదు. నువ్వో రాంభొణంపురుగులా తయారయేవు. ఆడపిల్లలకి నవ్వంటే మక్కువ. కామ్‌సోమాల్స్ వినోదించకూడదని ఎవరుచెప్పేరు? రా. నిన్ను సాగదియ్యలేనుబాబూ! ఇదిగో రాత్రిపోయావా మనిద్దరికీ జగడంతప్పదు. నీతో నెల్లాళ్ళదాకా మాట్లాడనుసుమా."

కాత్యా ఇళ్ళకు రంగులువేయడం వృత్తి. మంచి కామ్రేడ్. మంచి కామ్‌సోమాల్ కార్యకర్త. ఆమె మనసు నొప్పించడం పావెల్‌కు ఇష్టంలేదు. కనక తనకు ఇష్టంవున్నా లేకపోయినా వస్తానన్నాడు.

ఇంజన్‌డ్రైవరు గ్లాడిష్ ఇంటివద్ద పడుచువాళ్ళంతా చేరి హడావిడిగావున్నారు. పెద్దవాళ్ళంతా ఓ గదిలోకి తప్పుకొన్నారు. పెద్దహాలూ, పెనకాల పూలతోటలోకి గుమ్మంవున్న వసారానూ పడుచుకారు వినోదాలకోసం వదిలేసేరు. మొత్తం ఆడపిల్లలూ, మగవాళ్ళూ పదిహేను మందిదాకా అక్కడ చేరేరు. పావెల్‌తో కాత్యూషా వచ్చేసరికి 'పావురాల మేత' అనే ఆట సాగుతూంది. వసారాలో ఒకదానివీపు కొకటి ఆనించి రెండుకుర్చీలు వేసేరు. ఆట

పావెల్ చటుక్కున వెనుదిరిగి రివాల్వరు తీసేడు. గిరుక్కున తిరిగేడు. ఎడమచేయిచాచి, గిరిగిరిమని కాల్చేడు.

దొంగ తనతప్పు గ్రహించేడు. కాని, సమయం మించిపోయింది. చేయి ఎత్తేలోపున గుండు డొక్కలో దూసింది.

ఆడెబ్బకు వాడు తూలిపోయి బ్రిడ్జిగోడకి కొట్టుకొని మూలిగేడు. నెమ్మదిగా నీళ్ళకి దొర్లిపోయేడు. ఆ చప్పుడు విని ఒకదొంగ ఇంట్లోంచి బయటపడి రైఫ్లేషిపోనేపు పరుగెత్తేడు. పావెల్ వానిమీదికి కాల్చేసరం. కాని తగలలేదు. ఇంతలో మూడోవాడు దొంగిలపరుగెత్తుతూ బ్రిడ్జికింద చీకట్లలో కలిసిపోయేడు. పావెల్ రివాల్వరు పేలింది. కాని, అదీ తప్పింది. మకోమారు కాల్పు. బ్రిడ్జి ముఖద్వారంలో పడిపోయిన దొంగ మృత్యుబాధతో గిలగిల కొట్టుకొంటున్నాడు.

కోర్చాగిన్ వెళ్ళి అన్నాను లేవదీసేడు. తన భయంకరానుభవపు బాధలో ఆమెమనస్సు పనిచేయడంలేదు. గిలగిల కొట్టుకొంటున్న దొంగవేపు అనిమేషంగా చూస్తూంది. తనకింక భయంలేదనేదికూడా ఆమె మనస్సుకింకా పట్టలేదు.

కోర్చాగిన్ ఆమెచేయి పట్టుకొని దీపపువెలుతుర్లోంచి పట్టణంవేపు రోడ్డుమీద చీకట్లోకి లాక్కుపోయేడు. ఇద్దరూ రైలుస్టేషన్ వేపు పరుగు ప్రారంభించేరు. అండర్ బ్రిడ్జివద్ద రైలుకట్టమీద దీపాలు మిరుకుమంటున్నాయి. అప్పుడే ఆవేపునుంచి రైఫిల్ కాల్చిన చప్పుడు వినవచ్చింది.

* * *

నైట్క్యాప్‌లో మిట్టమీదకన్న అన్నాఇంటికి చేరుకొనే సరికి కోళ్ళుకూస్తున్నాయి. అలసి మంచంమీదపడుకుంది. సిగరెట్టుకాలుస్తూ, ఉంగరాలుచుట్టుతున్న పొగనుగమనిస్తూ కోర్చాగిన్ కేబిల్ వద్ద కూర్చున్నాడు. తనజీవితంలో ఈవేళ చంపినవాడు నాలుగోవాడు.

ప్రపంచంలో ధైర్యమంటూ ఒకటున్నదాయని అతనికి ఆలోచనకలిగింది. పరిశుద్ధసత్వమంటూ వుంటుందా? రివాల్వరు నోరు తనకళ్ళముందు ఆడుతున్నంతసేపూ భయముతో చేష్టలు ఆగిపోయేయి. కళ్ళు అంతబాగా కనబడకపోవడంచేతనూ, ఎడమచేత్తో కాల్చవలసిరావడంచేతనూ నాదొంగలిద్దరూ పారిపోగలుగుతా? ఏమీకాదు. కొద్దిదూరంలోనే అయివుంటే వాళ్ళు ఆకుల్లాగ రాలిపోయేవారు. కాని ఉద్రేకం, తొందరపాటు, కంగారు ఇవన్నీ అల్లరిపెట్టేయి.

కేబిల్‌దీపం వెలుతురులో పావెల్ తలనీడ గోడమీద పడుతూంది. అన్నా ఆనీడను చూస్తూంది. అతని కదలికలన్నీ గమనిస్తూంది. కళ్ళు ప్రశాంతంగా వున్నాయి. కాని మనస్సు ఏకాగ్రతను నుదుటిముడతలు వ్యక్తీకరిస్తున్నాయి.

"పావెల్! ఏమిటి ఆలోచిస్తున్నావు?"

ఆ హఠాత్ప్రశ్నతో అతని ఆలోచనలు చెదిరిపోయేయి. ఉలికిపడి చటుక్కున అసమయానికి తోచింది చెప్పేసేడు.

"కమాండెంటు ఆఫీసుకెళ్ళాలి. జరిగినసంగతి రిపోర్టు చెయ్యాలి."

ఎంతో బిస్సుబ్బుతున్నట్లనిపిస్తున్నాన్నా, బలవంతంగా లేచేడు.

ఇన్నాళ్ళు ఒంటరిగా వుండడానికి భయపడుతూంది. అతనిచేయిపట్టుకోకపోతే పడిలడిపోలేదు. అతరువాత నిద్దరోని గుమ్మంవరకూ సాగవంపింది. అయువకుడు చీకట్లో అదృశ్యం అయ్యేవరకూ అలా ఒక్కచోటే నిలబడింది.

అంతవరకూ అండర్‌బ్రిజ్జివద్ద జరిగిన హత్యచేసిం దెవరో అర్థంగాక పైద్యోగాస్థులు తికమకపడుతున్నారు. పావెల్ రివొల్టుతో ఆకాశస్థం మంచులాగ విడిపోయింది. చచ్చిపోయినవాని పేరు బిచూ— అని గుర్తుపట్టేరు. వాడు హంగేరియన్, బండెరోలు దొంగగా పేరుపడ్డవాడు. కొంత కాలం జైలులో వున్నాడు.

అండర్‌బ్రిజ్జిదగ్గర జరిగినసంఘటన మనుషాటికల్లా అంద రికీ తెలిసిపోయింది. పావెల్ త్స్వెతాయేవ్‌లు తలవని తలపుగా దానిమీదనే పడిపడ్డారుకూడాను.

పని మధ్యాహ్నంవుండగా త్స్వెతాయేవ్ వర్కుషాపు లోకి వచ్చేసరికి కోర్చాగిన్‌ను బయటకు పిలిచేడు. అతనిని వసారామూలకంటా తీసుకెళ్ళేడు. మనిషి ఎంతోఆందోళ నగావున్నాడు ఏం మాట్లాడాలో, ఎక్కడినుంచి ప్రారంభిం చాలో తెలియడంలేదు.

"నిన్న నేం జరిగిందో చెప్పు."

"నీకు తెలుసుననుకొన్నాన్నే."

త్స్వెతాయేవ్ భుజాలు కుదుపుకున్నాడు. బ్రిజ్జివద్ద జరిగినసంఘటన మిగిలినవాళ్ళందరికన్నా అతనికెక్కువ ఆందో

ళనకరం అయిందనేసంగతి పావెల్‌కు తెలియదు. పైకివీమీ ఎరగనట్లున్నా ఆతడు అన్నాబోర్షాప్టుమీద మనసునిలిపేడు. ఆమెకోసం తాపత్రయపడేవాళ్లు ఇంకాచాలమందేవున్నారు. కాని, అందరికన్నా త్సెల్వితాయేవ్ ఆమెను గాఢంగా అభిలషిస్తున్నాడు. బిజ్జివద్ద జరిగిందంతా ఇప్పుడే లగూటినా ఆతనితో చెప్పింది. ఇంక మనిషి మనిషిలోలేడు. అతనికొక సంగతి తెలియలేదు. ఆవిషయం సరాసరి పావెల్‌ను అడుగలేదు. అయినా తెలుసుకొనితీరాలి. తనభయం కేవలం స్వార్థపూరితమనీ, నీచమనీ అనిపిస్తూంది. కాని మనస్సంఘర్షణలో అవన్నీ మరచిపోయేడు.

"కోర్చాగిన్ ! ఇల్లా విను. ఈసంగతి మనిద్దరిమధ్యనే వుండిపోవాలి. అన్నాకోసమని నువ్వు రహస్యంగా వుంచుతూండివుంటావు. కాని నన్ను నమ్మవచ్చు. ఒక్కమాట చెప్పు. దొంగ నిన్ను పట్టుకొన్నప్పుడు మిగిలినవాళ్ళు అన్నాను చెరిచేరా?"

మళ్ళీ అంతలో సిగ్గుపడి తలవంచుకొన్నాడు.

పావెల్‌కు అసలుబాధ చూచాయగా అర్థమయింది.

"అన్నామీద మనస్సుపెట్టుకొని వుండకుంటే అంత ఆదుర్దాపడడు. అయినే ఆమెయెడ ప్రేమేవుంటే..." ఆ ప్రశ్నవేయడంలో అన్నాయెడ ప్రకటించిన అవమానకర ధోరణికి చాలాకోపం వచ్చింది.

"ఎందుకు?"

త్సెల్వితాయేవ్ ఏదో గొణిగేడు. ఆప్రశ్న పావెల్‌కు అర్థం అయిందని గ్రహించేడు. కోపం వచ్చింది.

"బాతాఖానీవద్దు. సూటిగా సమాధానం చెప్పు."

"అన్నాను ప్రేమిస్తున్నావా ?"

త్వెర్తాయేవ్ చాలసేపు నిశ్శబ్దంగా వూరుకొన్నాడు. ఆఖరుకి 'ఔను' అన్నాడు.

కోర్చాగిన్‌కు కోపం వచ్చింది. కాని, ఏమీ అన లేదు. మారుమాటాడకుండా వెనక్కితిరిగి వెళ్ళిపోయేడు.

* * *

ఒకరోజున పావెల్ పడుకొని చదువుకొంటున్నాడు. ఓకునేవ్ ఏదోచెప్పాలనే ప్రయత్నంలో చాలసేపు తటపటా యిస్తూ మంచంచుట్టూ తిరిగేడు. చివరకు ఒకనిర్ణయానికి వచ్చి, మంచంమీదకూర్చుని ప్రారంభించేడు.

"పావ్లూషా ! నీకొకటి చెప్పాలనుకొంటున్నా. ఒక విధంగాచూస్తే అది అంతప్రధానంగా కనిపించకపోవచ్చు. కాని, మరొకవిధంగా చాల అవసరం. చూడు, తాల్యాలగూటినా నేనూ కొంచెం ఘర్షణపడ్డాం. మొదట ఆమెయంటే నాకెంతో ఇష్టంగా వుండేది. కాని, తాల్యాధోరణి తెలుసుగా...ఆ వివరాలన్ని ఎందుకుగాని, నిన్ననే మేమిద్దరమూ సఖ్యపడ్డాము. ఇద్దరం కలిసివుండామనీ, మా దాంపత్యం ఎలానడుస్తుందో చూద్దామనీ అనుకొన్నాం. నాకు ఇరవై రెండేళ్ళవచ్చేయి. ఇద్దరికీ వోటుంది. సమానహోదాలో ఇద్దరం కలిసివుండాలనుకొంటున్నాం. ఏమంటావు ?"

కోర్చాగిన్ కాస్సేపు ఆలోచించేడు.

"నే నేం చెప్పను? మీరిద్దరూ నాకు మిత్రులే. మనం దరం ఒకే పార్టీకి చెందినవాళ్ళం. తాల్యా మంచిఅమ్మాయి. ఇబ్బందు లేమీ వుండవు."

మరునాడు కోర్చాగిన్ డిపోపనివాళ్ళ హాస్టలులోకి బసమార్చేసు. మరోకొద్దికోజులు పోయేక అన్నా నూతన దంపతులకు సన్మానం చేసింది. భోజనభాజనాలంటూ ఏమీ లేవు. నలుగురు కూర్చుని కబుర్లు చెప్పుకున్నారు. తమకిష్ట మైన పుస్తకాలలోంచి ఇష్టమైనభాగాలు తీసి చదివేసు. చాలాపాటలు పాడేరు. కాత్యూషా జెలనోవా, వోలిన్ త్సేవాలు అకార్డియన్ ఒకటి తీసుకొచ్చి, పావెల్ చేతిలో పెట్టేరు. అతడొకోజున ఎప్పటికన్న చాలబాగా వాయించేడు. పాంక్రాటోవ్ నాట్యం ప్రారంభించేడు. పావెల్ నోరు విప్పి అకార్డియన్‌తో గొంతు కలిపేడు.

పాపం! కోల్చకు పోయేడంటూ డెనికిన్ చెవిలో పడినాదంటే అయ్యో! ఎంతగ ఏడ్చేస్తాడో.

అకార్డియన్‌ను వోలిన్ త్సేవ్ చేతిలోపెట్టి పావెల్ 'యాబ్లోచ్కా' నృత్యం ప్రారంభించేడు. ఆతడు తన జీవితంలో నృత్యం చేయడం ఇది మూడోమాటూ, ఆఖరు మాటూకూడ.

ప్రకరణం 4

సరిహద్దు నిశ్శబ్దంగా శతృత్వాన్ని ప్రకటిస్తూ రెండు రాటలు ఒకదానికెదురుగా మరొకటిపాతివున్నాయి. వాటిలో ఒకదానికి చిత్రికపెట్టి తోమినలుపు, తెలుపురంగులువేసేరు. దానిపైన రాంబంచుబొమ్మ మేకులతో గట్టిగాకొట్టివుంది. రెక్కలువిప్పి, రాటను కాళ్ళతో గట్టిగాపట్టుకొని, కొనదేలిన వంపుముక్కు ముందుకుచాచి రాంబందు విషపూరితములయిన చూపులతో ఎదుటి రాటనున్న సుత్తి, కొడవలి చిత్రించిన పలకను తెగచూస్తూంది. మంచిబలంగా, గుండ్రంగా చెక్కిన ఓకురాటను గట్టిగాపాతి దానిమీద సుత్తీ కొడవలి చిహ్నంగా అమర్చేరు. రెండురాటలు చదునుగావున్న నేల మీదనే పాతేరు. కాని వానిమధ్య పెద్ద అగాధంవుంది. రెండురాటలకూ వెనక రెండు ప్రపంచాలున్నాయి. మధ్యనున్న ఆరడుగుల మేరలో ఎవరుకాలుపెట్టినా ప్రాణాపాయానికి సిద్ధపడవలసిందే.

అదో సరిహద్దు.

నల్లసముద్రంనుంచి ఆర్కిటిక్ సముద్రంవరకూ కొన్ని వేల కిలోమీటర్లపొడుగున ఈవిధంగా రాటలుపాతి, సుత్తీ

కొడవలి చిహ్నంచెక్కిన పలకలు దానికి అమర్చివున్నాయి. రాంబందుచిత్రం తగిలించినరాట బూర్జువా పోలండుకూ, సోవియటు యూనియనుకూ మధ్యసరిహద్దు. అది బెరెజ్దోవ్ పట్టణానికి పదిమైళ్ళ దూరంలోవుంది. దానికెదురుగానే పోలిష్‌పట్టణం కోరిన్‌వ్రంది. స్లూచ్‌నుంచి అనాపోల్ వరకూ ఈ సరిహద్దులో "ఏక్" సరిహద్దు పటాలం కాపలాలోవుంది.

సరిహద్దుస్తంభాలు మంచుకప్పిన మైదానాలగుండా, అడవులు నరికిన భూభాగాలలో, లోయలలో, పర్వతశిఖరాల మీద, నదిగట్లని వసగా నాటేరు.

ఆరోజున చలి కరిచేస్తూంది ఫెల్టుబూట్లక్రింద మంచు ముక్కలు గరగరలాడుతున్నాయి. ఒక పొడుగుపాటి రెడార్మీ సైనికుడు సుత్తీ, కొడవలి స్తంభందగ్గర బయలుదేరి గస్తీ ప్రారంభించేడు. పొడుగుపాటి బూడిదరంగుకోటు తొడిగి, ఫెల్టుబూట్లువేసేడు. ఆ పొడుగుకోటుమీద గొర్రెతోలుకోటు వేసేడు. పెద్ద మెడపట్టీతో మడమలదాకా వ్రేలాడుతూన్న ఆకోటు ఎంత మంచుతుపానులోనైనా చలి అనిపించనివ్వదు. అతడు తలమీద తలపాగా చుట్టేడు. చేతులకి గొర్రెతోలు 'మిట్టెన్లు' తొడిగేడు. భుజాన రైఫిల్ వ్రేలాడుతూంది. సెంట్రీకి నిర్దేశించినబాటలోనే నడుస్తూ చుట్ట కాలుస్తూ ఆనందిస్తున్నాడు. మైదానంభాముల్లో కిలోమీటరు కొకడు చొప్పున సోవియట్ గస్తీదార్లుంటారు. పోలండ్ వేపున ఇద్దరుంటారు.

పోలిష్‌గ స్త్రీవాదం సెంట్రీబాటవెంబడే రెడార్మ్ వాని వేపు వస్తున్నాడు. ఆకుపచ్చరంగు యూనిఫారమ్ అతనిది. రెండువరసల్లో దానిమీద బొత్తాములు మెరుస్తున్నాయి. తలమీద రాంబంగుచిహ్నం తిగిలించిన టోపీవుంది. భుజ పట్టీలమీదా, కాలర్ మీదా రాంబంగుబొమ్మలు దండీగా వున్నాయి. కాని, వాటివల్ల చలికొంచెంకూడా తిగ్గలేదు. గడ్డచలితో మూలుగుల్లోంచీ వణుకు ఘట్టుకొస్తోంది. చెవులు బండబారిపోయాంకే చేతులతో మద్దుకొంటున్నాడు. తిమ్మిర్లెక్కిపోతున్న కాళ్ళు నేలనిభాదుతున్నాడు. తొడుక్కున్న గ్లోవ్సులు పల్చనివి కావడంచేత చేతులు కొంకరించుకుపోతున్నాయి. ఆతడొక్కక్షణంకూడా నిలబడడానికిలేదు. నడుస్తూండవలసిందే. లేకపోతే చలికి కీళ్ళుబిగిసిపోతాయి. ఇద్దరు సెంట్రీలు దగ్గరపడ్డాక 'జోల్నీర్జ్' రెడార్మ్‌సైనికుడితో సమంగా నడకప్రారంభిస్తాడు.

సరిహద్దులో సంభాషణ నిషిద్ధం. కిలోమీటరు దూరంలోవున్న రెండోగస్త్రీవాదుతప్ప దగ్గరలో ఎవరూ లేకపోతే ఇద్దరుగస్త్రీవార్లూ మాట్లాడుకొంటున్నారో, అంత ర్జాతీయ న్యాయసూత్రాల్ని అతిక్రమిస్తున్నారో ఎవరు చూడబచ్చారు?

పోలిషుగస్త్రీవాసికి పొగ తాగాలనివుంది. కాని అగ్గి పెట్టె బారకాసుల్లో మరిచిపోయేడు. కసితీర్చుకుంటున్నట్లు సోవియటుదేశంపైపుకుంచి గాలి వీస్తూ, గస్త్రీదారు కాలుస్తున్న పొగ వాసనను మోసితెచ్చి పూచిస్తూంది. పోలిషు

వాడు ఆగి వెనక్కి తిరిగిచూసేడు. కొంపతవ్వి కెప్టెన్‌గాని, లెఫ్టినెంటుదొరగారుగాని తనిఖీకి గుర్రాలమీద ఏపుట్ట మాటునుంచో ప్రత్యక్షమైతే! కాని ఎన్నడూ కనబడలేదు. కనుచూపుమేరదాకా తెల్లగా ఒకేమంచు. ఆకాశాన ఒక్క మబ్బుతునకకూడా లేకుండా నిర్మలంగావుంది.

పోలిషుగస్తీవాడే మొట్టమొదట అంతర్జాతీయ న్యాయ సూత్రాన్ని అతిక్రమించేడు.

"కామ్రేడ్! లైటుందా?"

ఫ్రెంచిరైఫిలు భుజంమార్చి, కర్రలల్లే కొయ్యబారిన వేళ్ళతో కోటుజేబులోంచి సిగరెట్టుపెట్టె నతికష్టంమీద బయటికితీసేడు.

రెడార్మీసైనికుడు వానిమాటను విన్నాడు. కాని, సరిహద్దులో మాట్లాడరాదని నిబంధన. అదీగాక వానికి కావలసిందేమిటో స్పష్టంగా తెలియలేదు. అందుచేత సమాధానం ఇవ్వకుండా తనదారిని పోతున్నాడు. మొత్తని ఫెల్టు బూట్లక్రింద మంచుపెల్లలు నలిగిపోతూ గరగరలాడుతున్నాయి.

"కామ్రేడ్ బోల్షివిక్! లైటువుందా? ఓ అగ్గిపెట్టె ఇల్లా గిరవాటువేసినాసరే."

ఈమారు పోలిషువాడు రష్యన్‌లో మాట్లాడేడు.

రష్యనుసైనికుడు ఆతనిని ఆపాదమస్తకం ఒక్క మాటు పరీక్షగా చూసేడు. "అయ్యవారిపని అయిపోయినట్లుంది" అనుకొన్నాడు. "పాపం బూర్జువాసైనికుడైతేనేం

చస్తున్నాడు. ఆ గుడ్డల్లో ఈ చలిలోకి రానలసివచ్చింది. గంతులేసేటంతటి వెధవ్వికూడా. డానిత్‌తోడు పొగతాగేటందుకు అగ్గిపెట్టెకూడా చేతుకాలేదు." రెడార్మ్యైనికుడు అటు తిరిగి ఎండ్రకాయలాగ ఒక అగ్గిపెట్టె తయారుచేసేను. పోలీసువాడు అది క్రిందపడకుండా గాలిలోనే అందుకున్నాడు. ఎన్నో మార్లు ప్రయత్నం చేసిచేసి సిగరెట్టు ముట్టించేడు. ఈమాను ఇష్టంవున్నా లేకపోయినా రెడార్మ్యైనికుడు తానూ చట్ట ధిక్కారం చేసేడు.

"అది అట్టేపెట్టుకో. నాదగ్గర ఇంకొకటుందిలే."

సరిహద్దు అవలివేపునుంచి పోలీస్‌వాడు సమాధానం ఇచ్చేడు.

"థాంక్స్. వద్దు. ఈ అగ్గిపెట్టె నావద్దనూవేసంటే రెండేళ్ళు జైలులోవేస్తాను."

రెడార్మ్యైనికుడు అగ్గిపెట్టెను తీసుకొని బొమ్మవంక పరీక్షగానూసేడు. దానిమీద విచారంబొమ్మ ఒకటుంది. స్రోపెల్లరుబరులు దానికి పిడికిలి బిగించినచెయ్యి తగిలించినట్లుంది. దానిమీద "హెచ్చరిక" అనే మాటలు వ్రాసివున్నాయి.

"నిజమే. ఇది వాళ్ళకి భర్జించదు."

ఆ సైనికుడు రెడార్మ్యే వానితోపాటే అటూ, ఇటూ నడుస్తూనేవున్నాడు. కాని, ఆ అనంతనిర్జన మైదానభూమిలో ఏకాకితనం అనుభవిస్తున్నాడు.

* * *

మిట్టపల్లాలులేని చదునుభూమిమీద గుర్రాలు అడుగు తప్పకుండా నడుస్తున్నాయి. వాని కదలికలకు జీనులు లయ తప్పకుండా కిర్రుమని ధ్వనిచెస్తున్నాయి. చల్లనిగాలిలో గుర్రాలు ఫూపిరి వదిలినప్పుడల్లా పొగలూ, ఆవిర్లూ చిమ్ముతున్నట్లు కనబడుతూంది. నల్లగుర్రం ముక్కు-పుటాలచుట్టూ మంచుతుంపరులు తెల్లతెల్లగా కనిపిస్తున్నాయి. ఎంతో విలాసంగా అడుగువేస్తూ, పొడుగుపాటి మెడవంచి బెటాలియన్ కమేండరు ఎక్కిన పుచ్చలగోడిగ కళ్ళేన్ని నములడానికి ప్రయత్నిస్తూంది. ఇద్దరు కౌతులుకూడ పొడుగుపాటి కోట్లు తొడిగి, నడుములకు పటకాలు బిగించారు. చొక్కా-చేతులమీద మూడేసి ఎర్రని గుడ్డముక్కలు చదరాలుగా కుట్టివున్నాయి. వారిద్దరికిభ్యా తేడా ఒక్కటే బెటాలియన్ కమేండరు గాల్రివోవ్ కోటుపట్టీలు ఆకుపచ్చగా వున్నాయి. అయన సహచరుడివి ఎర్రగావున్నాయి. గాల్రివోవ్ సరిహద్దు గస్తీదళాలలో వుంటున్నాడు ఈ డెబ్భయి కీలో మీటర్లపొడుగు సరిహద్దుసే కాపలా కాయవలసినబాధ్యత ఆతనిది. అయన సహచరుడు బెరెజ్డోవ్‌నుంచి వచ్చిన బెటాలియన్ కమిస్సారు కోర్సాగిన్. సార్వజనిక సైనిక శిక్షణా కార్యక్రమంలో ఆతడొక ఉద్యోగి.

గడిచినరాత్రి బాగా మంచుపడింది. తెల్లనిమంచు పింజెలతో నేలంతా కొత్తతివాసీ పరిచినట్లుంది. ఇద్దరూ అడవిలోంచి వస్తున్నారు. సరిహద్దు గాటలకుఈవల నలభయి గజాలలోవున్న బయలులోంచి నడుచుతున్నారు. ఉన్నట్లుండి

గ్రావిలోవ్ గుర్రాన్ని నిలిపేసు. కోర్సాగిన్ ఏమిటోఅని వెనక్కి తిరిగేసు. గ్రావిలోవ్ గుర్రంమీదినుంచే వంగి మంచులో ఏదో లాగినట్లు కనిపిస్తున్న చారికను పరిశీలిస్తున్నాడు. ఏదో జిత్తులుమారిజంతువ పని అది. చానినిపట్టి అది ఏవేపుగావెళ్ళిందో చెప్పడం సాధ్యంకాదు. కాని బెటాలియన్ కమేండరు చూస్తున్నదాజాడను కాదు. దానికి రెండు అడుగులు ఆవలగా మంచుపిండెలక్రింద మనిషిఅడుగులు కనిపిస్తున్నాయి. అది మనిషిఅడుగు లనడంలో సందేహంలేదు. ఆజాడ సరాసరి అడవివేపుగకేర్వుంది. దానినిపట్టి ఆ వచ్చిన వాడెవరో పోలండు సరిహద్దుదాటిపోయుంచే వచ్చేడనడంలో సందేహంలేదు. బెటాలియన్ కమేండరు గుర్రాన్ని అదిలించి అడుగులజాడ వెంబడే గస్తీబాలవరకూ వెళ్ళేడు అక్కడినుంచిచూస్తే పోలిష్‌సరిహద్దుకవల పదిపన్నెండు అడుగుల దూరంవరకూ ఆ అడుగులు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

"ఎవడో రాత్రివేళ సరిహద్దు దాటిపోయాడు" అంటూ బెటాలియన్ కమేండరు గొణిగేడు.

"మూడో ప్లాటూన్ వాళ్ళు అజాగ్రత్తగా వున్నారు. ఈసంగతినిగురించి ఉదయం రిపోర్టులో ఏమీవ్రాయలేదు, వీళ్ళ ముండమొయ్యా."

అతని ఊపిరులు చలికి పేరుకొని మీసాలమీద తెల్లగా కనిపిస్తూంది.

దూరాన ఇద్దరుమనుష్యులు రోతులు నిల్చున్నవేపు వస్తూ కనిపించారు. ఒకరు నల్లనికోటు తొడిగేరు. మరొ

చేతిలోని రైఫిల్ చివర తగిలించిన పెడల్సాంటి ఫ్రెంచి బైనెట్ సూర్యకాంతిలో మిలమిలలాడుతూంది. రెండోవాడు పసుపుపచ్చని గోధుమరంగు రికాబుతో డొక్కలో అదమగానే చరచర నడిచింది. కాతులిద్దరూ గస్తీదారులకు యెదురువెళ్ళేరు. వారు దగ్గరకు వచ్చేరు. రెడార్మీసైనికుడు భుజానవున్న రైఫిల్ చేతిలోకి తీసుకున్నాడు. నోట్లోని సిగరెట్టుముక్కను మ్రింగేశాడు.

బెల్జియన్ కమేండరు సైనికుడితో కరచాలనం చేయడానికై చేయిచాచేడు.

"కామ్రేడ్! నీ బీటులో ఏమీ కొత్తలులేవుకద.

రెడార్మీసైనికుడు చేతికితొడిగిన మిట్టెన్ హడావిడిగా వూడలాగి కరచాలనచేసేడు. గురంమీదికుర్చున్నాడు చేయి అందుకోడానికి గాల్లోలో వంగే అవసరం లేకపోయింది. ఆ సైనికుడు అంత పొడుగున్నాడు.

హోష్ సైనికుడు మాట్లాడితే ఈ దృశ్యాన్ని చూసేడు ఇద్దరు రెడార్మీ ఫస్ట్ ఏసాయుధ్య సైనికులతో కరచాలనం చేయడమూ, స్నేహితుడితో మాట్లాడినట్లు మాట్లాడడమూ ఆతనికి ఆశ్చర్యం కలిగించింది. తాను మేజర్ జ్జకేవ్స్కీతో కరచాలనంచేస్తే ఎలావుంటుందో మనస్సులో నే కల్పనచేసుకొన్నాడు. కాని ఆ ఆలోచన తోచేసరికే భయంవేసి, దగ్గర ఎవరన్నా వున్నారేమోనని తిరిగిచూసుకొన్నాడు.

రెజార్స్సైనికుడు రిపోర్టుయిచ్చేడు.

''కామ్రేడ్ బెటాలియన్ కమేండర్! ఇప్పుడే డ్యూటీలోకి ఎక్కేను.''

''అజాడ చూసేవా?''

''ఖంకా లేదు.''

''రాత్రి రెండునుంచి ఉదయం ఆరుగంటలదాకా డ్యూటీ ఎవరు?''

''సుకోఖెంకో, కామ్రేడ్ బెటాలియన్ కమేండరు.''

''సరే. కొంచెం కనుగలిగివుండు.''

కమేండరు బయలుదేరబోతూ ఒక చిన్న హెచ్చరిక చేసేడు.

''వాళ్ళవెంట వెంటనే నడుస్తూండడం ఎంత తగ్గిస్తే అంతమేలు.''

మరల గుర్రాలు బయలుదేరేయి. బెరెజ్డోవ్‌రోడ్డు కెక్కి ఇద్దరు పక్కపక్కల్ని గుర్రాలు నడుపుతున్నారు. దారిలో కమేండరు సరిహద్దు ఇబ్బందులు గురించి చెప్పుకు పోతున్నాడు.

సరిహద్దులో ఎప్పుడూ కంట్లో వత్తులు పెట్టుకొనుకోవాలి. ఒక్కక్షణం ఏమరితివా, తర్వాత బాధపడవలసి వస్తుంది. మాపనిలో కనురెప్పవాల్చడానికి వీలులేదు. పగటిపూట సరిహద్దుదాటడం అంత సులభంకాదు. కాని, రాత్రి అనుక్షణం హెచ్చరికగా వుండవలసిందే, కామ్రేడ్ కోర్చాగిన్! నువ్వేచూడు. నాగస్తీ పరిమితిలో సరిహద్దు నాలుగుళ్ళనుచ్ఛ్వనుంచి పోయింది. దానితో కావలసినన్ని

చిక్కులు చుట్టుకొన్నాయి. గస్తీవాళ్ళని దగ్గరదగ్గరగా పెట్టినా ఈ పైపుచాళ్ళు ఆవైపునా, ఆవైపున్నళ్ళీవైపునా పురుడొచ్చినా, పుణ్యంవచ్చినా తప్పకుండా పోయివస్తుంటారు. వాళ్ళ యిళ్ళకావల పడవలుగట్లో వాగు. వాగులో కాలు తడికాదు. ఇంక ఎవరి నాపగలం దీనికింతోడు దొంగతనంగా సరుకులు జేరవేయడం జరుగుతూంది. అదంత హెచ్చుగా లేదనుకో. ఏ మనుషులమ్మో ఒకటిరెండు సీసాలు పోలిష్ వాడ్కో యో మరొకటో ఏదో తెస్తూంటుంది. కాని, సరిహద్దు నియమాలకు విరుద్ధంగా జనం రాకపోకలు విశృంఖలంగా సాగిపోతున్నాయి. వారివెనక చేతిలో బాగాడబ్బు ఆడుతున్న వాళ్ళు కొందరుపనిచేస్తున్నారు. పోలిష్‌వాళ్ళు సరిహద్దుగామాలన్నింటా పెద్దపెద్ద దుకాణాలు తెరిచేరు. విన్నావా? వాటిలో ఏ సరుకుకావాలన్నా దొరుకుతుంది. ఆ సరుకు అవ్వూళ్ళల్లోవాళ్ళకే నంటావా? అక్కడున్నదంతా దరిద్రులైతాంగమేకదా!"

బెటూలియన్ కమేండరు మాటలువింటూ, సరిహద్దులో అంతుపొంతులేని గస్తీజీవితం గడపవలసివుంటుందని కోర్చాగిన్ వూహించుకొన్నాడు.

"దొంగవర్తకమేనా, అంతకన్న ప్రమాదకరమైన వ్యాపారమేదన్నా సాగుతూందా?"

బెటూలియన్ కమేండరు ఆలోచనలోపడ్డాడు.

"అదే వచ్చిన చిక్కు."

* * *

బెరెజ్డోవ్ అడవులమధ్యవున్న చిన్న పట్టణం. యూదు జనాభా ఎక్కువ. అక్కడోపదీ ఇక్కడోనాలుగూగా రెండు మూడువందల ఇళ్ళున్నాయి. మధ్యన ఒక పెద్ద సంత మార్కెట్టు. దాంట్లో ఒక పాతిక దుకాణాలున్నాయి. మార్కెట్టంతా చెత్తా చెదారం, పెంటా, పేడతో మహా గలీజుగావుంటుంది పట్టణానికిచుట్టూ రైతుల ఇళ్ళున్నాయి. పట్టణంమధ్య యూదులయిళ్ళ నానుకొని, కసాయిసాలకి పోయే రోడ్డుమీద శిథిలమయిపోతున్న ఒక ప్రాచీనకాలపు సినగాగ్ (యూదుదేవాలయం) వుంది ఈనాటికీ ప్రతి శని వారం సినగాగ్‌లో జపం చేస్తుంటున్నా, వెనకటంత హెచ్చు లేదు. రబీ (యూదుపూజారి) కి చేతినిండా పనుచూపడం లేదు. ఈ మారుమూల వూళ్ళోకూడ పడుచుకారు తనను గౌరవించడంలేదంటే 1917 లో జరిగిన ఘటన చాల చెడ్డదే అని పించింది. ముసలివాళ్ళు ఇంకా కోమెక్ ఆహారమే తీసుకొంటూ వుండివుండొచ్చు. కాని పడుచుకారు చాలమంది బైవనిష్ధమైన పందిమాంసం తింటున్నారు. ఆ మాట తలుచుకొంటే ఒళ్ళు గరిపొక్కుస్తుంది రబీ బరూఖ్ విసుపూ కోపంతో దారిలో పెంటపోగులో తిరుగాని కేదన్నా దొరుకుతుందేమోనని కుళ్ళగిస్తున్న ఒక పందిని బలంకొద్దీ డొక్కలో ఒక్కతన్ను తన్నేడు. బెరెజ్డోవ్ జిల్లాకేంద్రం చేయబడిందనే సంతోషంలేదు. అక్కడికొచ్చిపడి, ఆచారాలన్నీ తలక్రిందులుచేసేస్తున్న కమ్యూనిష్టులమీద ఆయనకు ఏహ్యభావం సద్భావంలేదు. రోజూ ఏదోఒక అనాచారవార్త

వినబడుతూంది. నిన్నటికి నిన్న తన యింటిగుమ్మంమీద ఒక నోటీసు.

"యూ కైయిన్ యంగ్ కమ్యూనిస్టు లీగ్, బెరెజ్డోవ్ జిల్లాకమిటీ."

ఇదేదో ప్రమాదకరమైనదే అయివుంటుందనుకొన్నాడు రబీ. ఆలోచనలలోపడి కొట్టుకపోతూ ఆయనదగ్గరకు వచ్చే వరకూ సినగాగ్ గుమ్మంమీద అంటించిననోటీసును చూడనే లేదు.

"ఈవేళ క్లబ్బులో శ్రామికయువకులసభ జరుగుతుంది. కార్యవర్గాధ్యక్షుడు లిసిత్సిన్, కామ్‌సోమాల్, జిల్లాకమిటీ తాత్కాలిక కార్యదర్శి కోర్చాగిన్‌లు ప్రసంగిస్తారు. ఉపన్యాసాల అనంతరం తొమ్మిదో తరగతి పిల్లల వాద్యకచేరీ వుంటుంది."

మహాకోపంతో రబీ ఆ నోటీసును చింపిపారేసేడు.

"ప్రారంభమయిందీ?"

* * *

ఊళ్ళో చర్చిపక్కనున్న పెద్దతోట మధ్యగావున్న పాతభవంతి మతాచార్యుడిది. అంతయిట్లోనూ ఆతడూ, పెళ్ళాంమూమాత్రం వుండేవారు. ఇద్దరు ముసిలాళ్ళూ నిర్జీవమయినబ్రతుకు బ్రతికేవారు. వాళ్ళలాగే ఆ యిల్లుకూడా దుమ్ముకొట్లాడుతూ నిర్జీవంగానే వుండేది. ఇప్పుడాయింట్లోకి కొత్తజనం వచ్చేరు. పాతవాళ్ళు పోవడంతోపాటు ఆయింటి దరిద్రంకూడా పోదిలిపోయింది. చర్చి సెలవులరోజుల్లో అతి

ధులను ఆదరించడానికై వుపయోగిస్తూండిన ఆ పెద్దహాలు ఇప్పుడు ఎల్ల వేళలాజనసమ్మర్దంగానేవుంటూంది. ఆయింట్లో బెరెజ్డోవ్ కమ్యూనిష్టుపార్టీ కమిటీ ప్రధానకార్యాలయం పెట్టేరు. ముందుహాలులో అడుసుపెట్టగానే కుడివేపుగా గది కనిపిస్తుంది. ఆగదిద్వారంబూద సుద్దతో 'కామ్‌సోమాల్ జిల్లాకమిటీ' అని వ్రాసివుంది. సార్వజనిక సైనిక ద్వితీయ శిక్షణాపటాలంలో మిలిటరీ కమిస్సారుగావచ్చిన కోర్చాగినే కొత్తగా ఇక్కడస్థాపించిన కామ్‌సోమాల్ జిల్లాకమిటీకి తాత్కాలిక కార్యదర్శిగా నియమించబడ్డాడు. ఆతడు దినంకొంతసేపు ఈ ఆఫీసులో పనిచేస్తుంటాడు.

అన్నాయింటివద్ద యుక్తులంతా చేరి వినోదించి అప్పుడే ఎనిమిదినెలలు గడిచిపోయేయి. అది నిన్ననే జరిగిందనిపిస్తూంది. కోర్చాగిన్ తనఎదుటనున్న కాగితాలను పక్కకుతోసి, కుర్చీలో జేరగిలబడి ఏమేమో ఆలోచనలకు పడ్డాడు.

ఇల్లంతా నిశ్శబ్దంగావుంది. బాగా చీకటిపడింది. పార్టీకమిటీ ఆఫీసులోనూడా ఒక్కరూలేరు. కమిటీకార్యదర్శి త్రోఫిమోవ్ ఇంటికిపోయి చాలసేపే అయింది. కోర్చాగిన్ ఒక్కడే అంతయింట్లోనూ వున్నాడు. కిటికీద్దాలమీద మంచుపెదెలుపడి లతలు చిత్రించినట్లుంది. కొబిల్‌మీద కిరోసిన్ దీపం ఒకటి వెలుగుతూంది. దానిఎదుట కూర్చుని కోర్చాగిన్ తనగతజీవితం అంతా నెమరువేసుకుంటున్నాడు. రైల్వే కార్‌షాపులోని కామ్‌సోమాల్‌సభ్య ఆగష్టునెలలో మరమ్మత్తుల రైలుతో యెకటారినోస్లావ్‌కు పంపింది. ఆ

బండిలో నూటయాభయిమంది బయలుదేరేరు. వారు ప్రతి స్టేషనులోనూ ఆగుతూ కావలసిన మరమ్మతులుచేస్తూ పనికి రాని తుక్కు కార్లని పక్కకితీసేస్తూ ఇంచుమించు చలికాలం వచ్చేంతవరకూ పర్యటించేరు. వారు ఆవిధంగా సినెల్ని కోవోనుంచి హోలగీదాకా తిరిగేరు. ఈ దేశంఅంతటా ఒకప్పుడు మాఖ్నో బండిపోటుదళం నానాకల్లోలంచేసి విధ్వంసక్రియలు సాగించింది. గుల్యే–పోల్యేలో వాటర్ టవర్ భాగుచేయడానికే ఒకవారంపట్టింది. విధ్వంసకులు డైనమైట్‌తో వాటర్‌టాంక్‌ను పేలగొట్టేసేరు. ఇప్పుడు వారు ఇనపరేకులు తెచ్చి మళ్ళీ మూసికలు వేసేరు. ఫిట్టర్ పని తెలియకపోయినా, బరువుపనికిఅలవాటులేకపోయినా కోర్చాగిన్ గంటలతరబడి రెంచిపుచ్చుకొని వేలకొద్ది బోల్టులు బిగించేడు.

ఆకురాలుకాలం వెళ్ళిపోతూందనగా మరమ్మతుల రైలు తిరిగివచ్చింది. దానిలో వెళ్ళిన నూటఏభయిమందీ మళ్ళీ వరుక్–పాపుల్లో పనిప్రారంభించేరు.

ఈమధ్య కోర్చాగిన్ తరుచు అన్నాయింటికి వస్తూ పోతున్నాడు. మనిషిలో వెనుకటి ఆందోళన తగ్గింది. మళ్ళీ ఆతనిముఖాన నవ్వు కనబడుతూంది... ...

గ్రైల్వేవరుక్–పాపు యువజనం ఆతనిచుట్టూచేరి వెన కటికథలన్నీ ఆప్యాయంగా చెవ్వలు దొరబెట్టుకు వింటున్నారు. తమను అణచివేస్తున్న రాజరికాన్ని కూలదొయ్యడానికై రైతాంగంచేసిన త్యాగాలమగురించి, స్టెపాన్ రాజిన్,

పుగాచేవ్ వగైరాలునడిపిన తిరుగుబాట్లనుగురించి కోర్సాగిన్ వాళ్ళకి వరసన చెప్పేడు.

ఒకరోజున అన్నాయింట్లో చిన్న కారంతాచేరి కబుర్లు చెప్పుకొంటున్నప్పుడు పావెల్ ఆఖ్యానంనుంచి తాను పోగ తాగడం మానివేస్తున్నానని ప్రకటించేడు.

"ఇకనుంచీ నేను పోగ తాగను."

అదంతా తలవనితలంపుగా తట్టుస్తపడింది. ఆరోజున అక్కడికి వచ్చినవాళ్ళలో ఒక పడుచువాడు ఏదో మాటల సందర్భంలో పోగతాగడంవంటి అలవాట్లను మనుష్యుడు వదుల్చుకోలేడన్నాడు. అందరూ తర్కోవిధంగా మాట్లాడేరు. మొదట కోర్సాగిన్ ఏమీ అనలేదు. కాని, తాల్మా వదల లేదు. చివరకు చర్చలో అతడూ కలగచేసుకొన్నాడు.

"మనుష్యుడి అలవాట్లు ఆతనిమనస్సుకు అధీనంలో వుంటాయి. అంతేగాని మనస్సు అలవాట్లకు బానిసగా వుండ కూడదు. అలాకాకపోతే యింక మనం సాధించేది ఏముంటుంది?"

త్వెర్తాయేవ్ ఒకమూలనుంచి అంటించేడు.

"పెద్దకబుర్లకేం? చెప్పడానికి బాగానేవుంటాయి. కోర్సాగిన్ ఇన్నికబుర్లు చెప్తున్నాడే, వాటిని తానే ఎందుకు చేసిచూపించడు? అతడు సిగరెట్టుకాలుస్తాడు. అదో దుర లవాటు. మీరంతా ఆమాటఎరుగుదురు. ఆతనికీ తెలుసు. కాని దానిని మానడంలేదు. ఈసుధ్యదాకా అధ్యయన తరగతుల్లలో "విజ్ఞానప్రచారం" చేసేడు. కాని, తనమట్టుకు

తాను బూతులు మాట్లాడడం మానలేదు. వెనకటంతగా లేకపోయినా, అప్పుడప్పుడేనా బూతులు మాట్లాడుతున్నాడని ఆతనితో పరిచయం వున్న వాళ్ళందరికీ తెలుసు. ఎందుకొచ్చినమాటలు?... పరోపదేశ పాండిత్యం..."

అంతా నిశ్శబ్దం. త్స్వెతాయేవ్ కంఠంలో వినిపించిన వెక్కిరింత అక్కడున్న వారందరిలోనూ ఉత్సాహాన్ని చల్లార్చింది. కోర్చాగిన్ ఒక్కనిముషం ఏమీమాట్లాడలేదు. నెమ్మదిగా నోట్లోవున్న సిగరెట్టుదీసి నేలనురాసేసేడు.

"ఇక పోగ త్రాగబోవడంలేదు."

ఒక్కనిముషం వూరుకొని మళ్ళీ అన్నాడు:

"దిమ్కా అన్నాడనిగాక నా ఆరోగ్యంకోసమే దీనిని మానుతున్నాను. దురలవాటు మాన్చుకోలేనివాడు నిష్ప్రయోజకుడు. ఇంక బూతులు మాట్లాడ్డం ఒకటుంది కాదు? ఆ దురలవాటును చాలవరకు మానుకొన్నాను. వెనకటంత ఎక్కువగా చిట్లింపుమాటలు నానోట రావడంలేదని దిమ్కాయే చెప్పేడు. నా రెట్టు మానిపేసినంత త్వరగా బూతులు నోట జారకుండా చేసుకోలేము. అందుచేతనే అదికూడా మానేసేనని ఇక్కడే చెప్పలేకపోయేను. కాని అదికూడా మానేస్తా."

* * *

మంచుపడటం ప్రారంభమవుతుందనగా నది దిగువకు వస్తున్న కలపతెప్పలతో నది కిటకిటలాడుతుండేది. ఆదివారాలు కాలంలోవచ్చే వరదలు వచ్చిపడ్డాయి. వరదనీటివిసురులో కలపకాస్తా కొట్టుకుపోయి మళ్ళీ పట్టణ

ములో కలవరపడుతుందనిపించింది. వెంటనే సోలో మెంకా వంటచెరకు తెప్పల్ని బయటకులాగడానికి జనాన్ని పురికించింది.

మిగిలినవాళ్ళకన్నా వెనకబడకూడదనే పట్టుదలతో కోర్చాగిన్ తనకు పడిసెం పట్టినమాట దాచిపెట్టేడు. కలప అంతా ఫ్లైకిలాగి గట్టుమీద పేర్చేసరికి వారంపట్టింది ఆ వారంరోజులూ మంచుగడ్డలా కరుస్తున్న నీటిలోనూ, చెమ్మలోనూ పనిచేసేడేమో పెద్దపెట్టున జ్వరంవచ్చింది. రెండు వారాలపాటు కీళ్ళవాతం తీవ్రరూపంలో బాధపెట్టింది. హాస్పిటలునుంచి తిరిగివచ్చేక పనిలోకివచ్చినా బెంచివద్ద నిల్చోలేకుండావున్నాడు. ఫోర్మన్ ఆతనివంకచూసి, విచారంతో తలతిప్పేడు. కొద్దిరోజులుపోయేక మెడికల్‌బోర్డు ఆతనిని పరిశీలించి పనిచేసేస్థితిలో లేడని తేల్చేరు. పనిలోంచి పంపేస్తూ, జీతం యిచ్చేసేరు. పెన్షన్ ఇవ్వాలని చెప్తూ అవసరమైనకాగితాలు అతనిచేతిలో పెట్టేరు. కాని అతడు పెన్షన్ తీసుకోడానికి నిరాకరించేడు.

వర్క్‌షాపులు వదలిపోవడంఅంటే కోర్చాగిన్‌కు ఎంతో బాధకలిగింది. చాల నెమ్మదిగా, క్రమంగా ఆనుకొనిగాని నడవలేకున్నాడు. అడుగుతీసి అడుగువేసేసరికి ప్రాణం జిలార్చుకుపోతూంది. ఇంట్‌కోమాటు వచ్చి చూసి బొమ్మని తల్లి తెగవుత్తరాలువ్రాస్తూంది. ఆమె గుర్తు వచ్చినప్పుడల్లా ఆఖరున ఆమె అన్నమాటలుకూడా జ్ఞాపకం వస్తున్నాయి.

''కాలో చెయ్యో విరిగినప్పుడుతప్ప నువ్వుకనపడవు ''

గుబర్నియాకమిటీ అతని కామ్‌సోమాల్ కార్డునూ, పార్టీకార్డునూ అతనికి తిరిగి ఇచ్చింది. బయలుదేరిపోయేటప్పుడు కొద్దిమందితోమాత్రం చెప్పి గప్‌చిప్‌గా బయలుదేరి స్వగ్రామంచేరేడు. రెండువారాలపాటు ముసలమ్మ కాళ్ళు కాచింది, తోమింది. నెలరోజులు తిరిగివచ్చేసరికి బెత్తం సాయంలేకుండా కదలాడగలిగేడు. రోజులు గడచినకొద్దీ అతనిముఖం ఆనందంతో ఉద్దీపించింది. మళ్ళీ రైలెక్కి గుబర్నియా కేంద్రానికివెళ్ళేడు. మూడురోజులు తిరిగేడు. చివరకు మిలిటరీశిక్షణదళంలో రాజకీయ ప్రబోధకుడుగా పుపయోగించుకోమని నిర్మాణశాఖ ప్రాంతీయ సైనికకార్యాలయాన్ని ఆదేశిస్తూ ఆజ్ఞాపత్రం పంపింది.

మరోవారం ప్రయాణంచేసి రెండో బెటాలియన్‌లో మిలిటరీ కమిస్సారుగా ఒక చిన్నపట్టణానికి వచ్చేడు. కామ్‌సోమాల్ ప్రాంతీయకమిటీకూడా అతనికి పని వప్పచెప్పింది ఆ చుట్టుప్రక్కలు చెదురుబొదురుగావున్న కామ్‌సోమాల్స్‌ను సమీకరించి జిల్లా యువజనసంఘాన్ని నిర్మించమన్నారు. ఆవిధంగా మరోమారు కొత్తజీవితం ప్రారంభమయింది.

* * *

బయట మహావేడిగావుంది. కార్యవర్గాధ్యక్షుని ఆఫీసు గది కిటికీలోంచి చెర్రీచెట్లుకొమ్మలోపలికి తొంగిచూస్తూంది. బాటకు ఆవల పోలీస్‌చర్చి గంట గోపురంమీదవున్న బంగారుశిలువ సూర్యుడిఎండలో మిలమిలలాడుతూంది. కిటికీ

ఎదుట పచ్చగడ్డిలో బాతుపిల్లలు తింటికోసం జీవులాడుతూ తిరుగుతున్నాయి.

కార్యవర్గం అధ్యక్షుడు అప్పుడే తనచేతికి అందిన రిపోర్టును కడమట్టా చదువుకొన్నాడు. ముఖం చింతాకుల మయింది. తల గోక్కుంటూ కూర్చుండిపోయేడు.

బెరెజ్డోవ్ కార్యవర్గఅధ్యక్షుడిపేరు నికోలయ్ విచ్ లిసిట్సిన్. అయన వయస్సు ఇరవైనాలుగేళ్ళకు మించదు. కాని ఆ మాటచెప్తే ఎవ్వరూ నమ్మరు. మంచి బలంగా, వలంగా, భయంచేసేలా వుంటాడు. చూస్తే ముప్ఫయ్యాయిదు ఏళ్ళవాడిలా కనిపిస్తాడు. పెద్దతల, బలిసినమెడ, ఉచ్చిపోయేటట్లుచూసే పిల్లికళ్ళు. బలమునూ, పట్టుదలనూ సూచించే చుబుకం. నీలిరంగు కాలిపట్టీలు ధరించేడు. నలిగిపోయి, రంగుమాసిన దుస్తులు వేసుకొన్నాడు. కోటుమీద జేబుకు ఎర్రజెండా పటకం తగిలించివుంది.

తండ్రీ, తాతాలాగే లిసిట్సిన్ కూడా చిన్నతనంనుంచీ కమ్మరంపనిచేసేడు. విప్లవంనాటికి తులాఫిరంగి కర్మాగారంలో లేతుమీద పనిచేస్తున్నాడు.

ఒకరోజురాత్రి ఈ తులాతుపాకీపనివాడు రైఫిల్ భుజానవేసుకొని కార్మికప్రభుత్వ సంస్థాపనకు లేచేడు. ఇంక అదే బయలుదేరడం. విప్లవమూ, దానిని నిర్వహిస్తున్న కమ్యూనిష్టుపార్టీ కోల్యాలిసిట్సినును మంచి ఒడుదుడుకుగా వున్న చోటికల్లా పంపుతూవచ్చేరు. అన్నిచోట్లా ఆతడు తనపనిని విజయవంతంగా నిర్వహిస్తూవచ్చేడు. సాధారణ

రెడార్మీసైనికుడుగా బయలుదేరినవాడు రెజిమెంటల్ కమేండరుగా, కమిస్సారుగా పైకివచ్చేడు.

యుద్ధజ్వాలలూ, ఫిరంగుల మోతలూ ఇప్పు డింక లేవు. ఈనాడు నికోలాయ్ లిసిట్సిన్ సరిహద్దు జిల్లాలో పని చేస్తున్నాడు. జీవితం విశేషంగా ఒడుదుడుకులు లేకుండా సాగిపోతూంది. పంటలకు సంబంధించిన రిపోర్టులు చదువుకోవడమే కార్యవర్గాధ్యక్షుడి కిప్పుడు పని. వాటిని చదువుకోడానికూడా అతనివ్యవధి చాలడంలేదు. ఎంతో రాత్రిదాకా వాటితోనే కూర్చుంటున్నాడు. కాని, ఇప్పుడు చేతికివచ్చిన లేఖ మళ్ళీ ఆయనను గతజీవితపు అనుభవాలలోకి ఈడ్చుకు పోయింది. క్లుప్తమైనభాషలో అది రాబోతున్న ప్రమాదాన్ని గురించి హెచ్చరిస్తూంది.

అతిరహస్యం

లిసిట్సిన్‌కు బెరెజ్దోవ్ కార్యవర్గం అధ్యక్షుడు...

"సరిహద్దులో ఈమధ్య సంచలనం ఎక్కువగావుంది. పోలిష్‌వాళ్ళు ఈమధ్య ఒక పెద్దగుంపును సరిహద్దుజిల్లాల్లో భయోత్పాతం కలిగించడంకోసం సరిహద్దులోపలికి పంపేరు. తగిన బందోబస్తుచెయ్యి. నసూలుచేసిన పన్నులడబ్బునూ, ఇతరవిలువగల వస్తువులనూ ప్రాంతీయకేంద్రానికి పంపెయ్యమని ఆర్థికశాఖకు తెలియపరచు. !!

జిల్లా కార్యవర్గంఆఫీసులోకి ఎవరువచ్చినా, లిసిట్సిన్ కదిలించిచూస్తే కనిపిస్తారు. ఆతడు తలయెత్తేటప్పటికి

మెట్లమీద పావెల్‌కోర్చాగిన్ కనబడ్డాడు. ఒకతుణానికి తలుపుతెట్టిన చప్పుడయింది.

పావెల్‌తో కరచాలనంచేస్తూ లిసిట్సిన్ ఆతనిని కూర్చోమన్నాడు.

"నీతో మాట్లాడాలి."

ఒక్క గంటసేపు యిద్దరూ ఒంటరిగా కూర్చుని మాట్లాడుకొన్నారు.

కోర్చాగిన్ ఆఫీసుగదిలోంచి బయటకు వచ్చేసరికి పొద్దు తిరిగిపోయింది. అతడు బయటకుపస్తూంటే గుమ్మంలో లిసిట్సిన్ చిన్నచెల్లెలు ఎదురయింది. చాల బిడియంగల అమ్మాయి. వయస్సుకుమించిన ఆలోచనలుగలది. కోర్చాగిన్ ఆమెనెప్పుడూ ముద్దుగా 'అన్యూత్తా' అనే పిలుస్తాడు. ఆమెకూడా ఆతడంటే అభిమానం చూపిస్తుంది. ఆతడు ఎదురుపడగానే జుట్టు వెనక్కి-తోసుకుంటూ పలకరించింది.

"అన్నయ్య పనిలోవున్నాడా? మీరియూ నికోలయేవ్నా అన్నం వడ్డించుకుక్కు-ర్చుంది."

"లోపలున్నాడు. ఎవ్వరూ లేరులే. వెళ్ళి పిలు."

మరునాడుదయం తెల్లవారకపూర్వమే మంచి బలమైన గుర్రాలుకట్టిన బళ్ళు మూడు కార్యవర్గకార్యాలయం ముందువచ్చి నిలబడ్డాయి. వానితోవచ్చిన మనుష్యులు ఏదో గుసగుసలాడుకొన్నారు. ఆర్థికశాఖ గదిలోంచి సీలు చేసిన పెట్టెలు తెచ్చి బళ్ళలో అమర్చేరు. మరో రెండ్దినిము షాలలో అవి బండ్ల కెక్కేయి. వాటికికావలాగా కోర్చా

గిన్ నాయకత్వాన ఒక సైనికదళంవెళ్ళింది. అక్కడినుంచి ప్రాంతీయకేంద్రం రమారమి నలభయి వెర్స్టులుంది. అందులో పాతికవెర్స్టులు అడవిలోంచి వెళ్ళాలి. రక్షక బలగం సహాయంతో విలువైన వస్తువులన్నీ సురక్షితంగా ప్రాంతీయ ఆర్థికశాఖ కార్యాలయంలోని ఇనుపపెట్టెల్లోకి చేరవేసేరు.

ఇది జరిగిన కొద్దిరోజులకు ఒక ఆశ్వికుడు నురగ కక్కుతున్న గుర్రంమీద బెరెజ్డోవ్‌కి వచ్చేడు. ఆతడు సరిహద్దువేపునుంచి వస్తున్నాడు. ఆతడు వీధుల్లోంచి గాలప్ మీద వస్తూంటే జనం ఆశ్చర్యంతో విరగబడి చూస్తున్నారు.

కార్యనిర్వాహకవర్గం కార్యాలయంముందు గుర్రాన్ని ఆపి క్రిందికి ఉరికేడు. మొలనున్న కత్తి మెట్లకి తగలకుండా చేతితో ఒత్తిపట్టుకొని ఆఫీసులోకి గబగబ ఎక్కివచ్చేడు. ఆతడు తెచ్చిన కవరుమీద సంతకంచేసి లిసిట్సిన్ లోపలి కాగితం తీసికొని చదివేడు. కాగితం యిచ్చివెయ్యగానే రౌతు వెనక్కితిరిగి గుర్రం ఎక్కేడు. ఒక్కక్షణంకూడా దానికి విశ్రాంతియివ్వకుండా గిరుక్కునతిప్పి మరల ఉరికించేడు.

ఈ కాగితంలో ఏంవుందో కార్యనిర్వాహకవర్గం అధ్యక్షుడికితప్ప ఎవ్వరికీ తెలియదు. కాని, పట్టణంలో వాళ్ళు ఏదో ముంచుకువస్తూందని పసికట్టేరు. ఇక్కడున్న చిన్న వర్తకుల్లో మూడువంతులమంది దొంగసరుకుల బేరగాళ్ళే. ఆ వ్యాపారం సాగించడంలో ఏదన్నా అపాయం వస్తూందంటే ఇట్టే పసికట్టేశక్తి పట్టుబడింది.

సైనిక శిక్షణాదళం ప్రధానకార్యాలయంవేపు ఇద్దరు వ్యక్తులు గబగబా నడిచివెళుతున్నారు. వారిలో పావెల్ కోర్చాగిన్ ఒకడు, ఆయన మొలని రివాల్వరుంది. అదెప్పుడూ ఆయనవెంటనేవుంటుంది. కనక దానిలోకొత్తలేదు. కాని రెండోమనిషి ప్రోఫిమోవ్ మెడలోకూడా రివాల్వరు వుండడంతో చూచినవాళ్ళంతా ఏదోవిశేషం వుందను కొన్నారు.

మరోకొద్దినిముషాలకు పదిపదిహేనుమంది రైఫిళ్ళతో బయటకువచ్చేరు. రైఫిళ్ళచివరలనన్నిలుతగిలించివున్నాయి. వారంతా వేగంగాకూడలిలోవున్నమిల్లువేపు వెళ్ళిపోయేరు. ఊళ్ళోవున్న పార్టీసభ్యులకీ, కామ్‌సోమాల్‌సభ్యులకీ పార్టీ కమిటీ ఆఫీసుల్లో రైఫిళ్ళు పంచిపెట్టేరు. నెత్తిన కోసకుక్కటోపీ, మొలధట్టీలో మాజపుతో లిసిట్సిన్ గుర్రంమీద గాలపులో వెళ్ళిపోయేడు. ఏదోవిశేషం వుందన్నమాటే. పెద్దబజారునుంచీ, పక్కవీధులనుంచీకూడ జనంజారుకున్నారు. ఒక్కపిట్టకూడా కనబడ్డంలేదు. ఒక్కక్షణంలో దుకాణాలన్నీ మూసేసేరు. తలుపులకి పెద్దపెద్దతాళాలు తగిలించేరు. ఎండ బాధిస్తూన్నా పెంటకుప్పల్లో నేముకుంటూ పందులూ, కోళ్ళూ తిరుగుతున్నాయి

పట్టణం చివరవున్నతోటల్లో కాపలాదార్లునిలబడ్డారు. అక్కడినుంచిచూస్తే చుట్టూవున్నపొలాలు కనుచూపుమేర వరకూ అద్దంలాగ కనిపిస్తాయి. వాటిమధ్యనుంచి బట్టలు పరిచినట్లున్నరోడ్డు చాలాదూరంవరకూ దృష్టిపథంలో వుంటుంది.

లిసిట్సిన్‌కు ఆరోజున అందినపత్రం చాల క్లుప్తంగా వుంది.

"గతరాత్రి పోడుబ్‌స్కీ ప్రాంతంలో చిన్న ఘర్షణ జరిగేక నూరుమందివున్న ఒక శత్రుదళం రెండు చిన్న మరతుపాకులతో సరిహద్దులో జొరబడింది. తగిన బందోబస్తు చేయి. ఆ శత్రుదళం జాడ స్లోవూటా అడవులవరకూ కనబడింది. తర్వాత ఎటుపోయేరో తెలియలేదు. వాళ్ళని వెంటాడ్డానికై రెడ్‌కోసక్కు కంపెనీని పంపుతున్నాను. వాళ్ళు ఈ పగలే బెరెజ్డోవ్‌వేపు వస్తారు. వాళ్ళే శత్రువు లనుకోకు.

గ్రాడిలోవ్.

(సరిహద్దుపటాలం కమేండరు)

మరోగంటలో పట్టణంరోడ్డుమీద ఒక ఆశ్వికసైనికుడువస్తూ కనిపించేడు. అతనికి ఒక కిలోమీటరు దూరంలో మరికొందరు అశ్వికులువస్తున్నారు. కోర్చాగిన్ బహుజాగ్రత్తగా వాళ్ళ పోకడలను పరిశీలిస్తున్నాడు. ముందువస్తున్న వాడు వీడోకోసక్కు రెజిమెంటు తాలూకుసైనికుడు. రికనైజాన్సు వ్యవహారాలకింకా కొత్త. అందుచేత అతడు ఎంతో జాగ్రత్తగావస్తూన్నా రోడ్డుపక్కనున్న తోటల్లోని కాపలాదార్లు అతనిని కనిపెట్టేసేరు. అతడు తెలుసుకొనకపూర్వమే రోడ్డుపక్క నేవున్న పొదల్లోంచి సాయుధులయిన జనం చటుక్కునవచ్చి చుట్టుముట్టేసేరు. వాళ్ళచొక్కాలమీద గుచ్చివున్న కామ్‌సోమాల్ బిళ్ళలుచూసి ఓ పెరినవ్వు నవ్వేడు. వాళ్ళతో కాస్సేపుమాట్లాడి వెనకనే వస్తున్న వారివేపు

గుర్రాన్ని పురికించేసు. కాపలాదార్లుకోసక్కు దళాన్ని దాటించి సాగనంపి, మళ్ళీ తమతమ స్థానాలలో కాపలా నిలబడ్డారు.

శత్రుబళం వుద్దేశం నెరవేరలేదు. వారిని కోసక్కు సేనలు వెంటాడి, నిలబడకుండా తపుముతూంటే వాళ్లు మళ్లీ సరిహద్దుఅవలకు జారుకున్నారు.

ఆ జిల్లాలో సోవియట్ జీవితాన్ని నెలకొల్పేటందుకై పందొమ్మిదియంది యువకులు బహుపట్టుదలగా పనిచేస్తున్నారు. ఇక్కడ పరిపాలనావ్యవస్థ కొత్తగా ఏర్పరచబడింది. కనక తూమొదలు తుపుమ్‌దాకా అన్నీ వెతుక్కోవడమే. దానికితోడు సరిహద్దు జగ్గరలోవుండడంచేత ఎప్పుడూ బహు జాగ్రత్తగా వుండకతప్పదు.

సోవియట్లకి ఎన్నికల ఏర్పాట్లుచేయడానికీ, దొంగలను తరమడానికీ, వైజ్ఞానిక కార్యక్రమాలు ఏర్పాటుచెయ్యడానికీ, దొంగవ్యాపారాలు సాగకుండాచెయ్యడానికీ లిసిట్సిన్, త్రోపిమోవ్, కోర్చాగిన్‌లు తమ కందుబాటులో వున్న కొద్దిమంది కార్యకర్తలనుపెట్టుకొని రాత్రీ పగలూ అనకుండా పనిచేస్తున్నారు. రక్షణలను బలపరచేటందుకై పార్టీలోనూ, కామ్‌సోమాల్స్‌లోనూ చేసేపనికి ఇవన్నీ అదనం.

గుర్రందిగి డగ్గుబల్ల దగ్గరకూర్చోడం, సైనికశిక్షణ ఇస్తున్నచోటికిపోయి చూసిరావడం, తర్వాత క్లబ్బుస్కూలు రెండోమూడో కమిటీమీటింగులు—ఇదీ రెండో బెటాలియన్ కమిస్సారు దినచర్య. మొలదట్టీలో మూజరు తగిలించు

కొని ఆతడు తరుచుగా రాత్రంతా గుర్రంమీద తిరుగుతూనే వుంటాడు. దొంగసరుకులు జేరవేసే బళ్ళను అటకాయిస్తూనే వుంటాడు.

బెరెజ్డోవ్ జిల్లా కామ్‌సోమాల్ కమిటీలో కోర్చాగిన్, లిడాపోలెవూఖ్ లున్నారు. లిడా వోల్గాప్రాంతంనుంచి వచ్చింది. మహిళాశాఖ వ్యవహారాలుచూస్తూంది. వారితో నున్న మూడోవ్యక్తి పేరు క్రెంకారజ్వాలిఖిన్. పొడుగాటి వాడు. అందమైన విగహమూను. కొద్దికాలంక్రితంవరకు జిమ్నాసియంలో చదివేడు. ఆయనకు సాహసగాథలూ, వీర గాథలూ చదవడమంటేమహాఇష్టం. షెర్లాక్ హోమ్సుకథలూ, లూయీబుస్సెనార్డ్ కథలూ హృత్తల్లి. ఈమధ్యవరకూ జిల్లా పార్టీకమిటీ మేనేజరుగా వుండేవాడు. కామ్‌సోమాల్‌లోచేరి అంతా నాలుగునెలలుకూడా కాలేదు కాని, మిగిలిన యువ కులవద్ద తా నేనాడో బోల్షివిక్ పార్టీలోచేరిన ఆరిందా పోకిళ్లు పోతాడు. పంపేటందుకు మరొకరెవ్వరూ లేకపోవడంచేత ఎంతో తటపటాయిస్తూనే ప్రాంతీయకమిటీ ఆతనిని బెరెజ్డోవ్ పంపింది. అక్కడ రాజకీయఅధ్యయన తరగతులు నడపడం అతని కిచ్చిన పని.

* * *

మిట్టమధ్యాహ్న మయింది. మహోడుకుగావుంది. ప్రాణిజాలం అంతానీడలు వెతుక్కుంటూంది. కుక్కలుకూడా పాకలక్రిందచేరి. వగరుస్తూ బద్ధకంగా కన్నుమూసుకొని పడి వున్నాయి. నూతిపక్కనున్న బురదగుంటలో దొర్లాడుతున్న ఘంటితప్ప మరోప్రాణి చూపుమేరలో కనబడ్డంలేదు.

గోర్కాగిన్ చెట్టుకుకట్టిన గుర్రాన్ని విప్పేసు. మోకాలు బాధకు పెదవులుబిగపట్టి ఎల్లాగో జీనులోచేరేసు. పాఠశాల గుమ్మంలో నిలబడింది.

"కామేడ్ కమిస్సార్! మళ్ళీ కనిపిస్తారుకదూ?"

గుర్రం హడావిడిపడుతూంది. మెడచాపి కళ్ళెంలాగుతూంది.

"సెలవు. కామేడ్ రకిటినా! ఆవిషయం తేలిపోయినట్లే. రేపు మొదటిపాఠం చెప్తావన్నమాటే."

కళ్ళెం వదలడంతో గుర్రం వేగంగా నడక ప్రారంభించింది. హఠాత్తుగా పెద్దపెద్ద కేకలు వినిపించేయి. ఇళ్ళు అంటుకొన్నప్పుడు వినిపించే ఏమ్బులాలనిపించింది. గుర్రాన్ని వెనక్కితిప్పేసు. ఎవరోనైతు స్త్రీ ఆయాసపడుతూ వూళ్ళోకి పరుగెత్తివస్తూంది. రకిటినా ఆమెను ఆపడానికి వెళ్ళింది. చుట్టూవున్న ఇళ్ళల్లోంచి ముసలాళ్ళూ, ముతకవాళ్ళూ బిలబిలాడుతూవచ్చిమూగేరు. పడుచువాళ్ళూ, పనిచెయ్యగల వాళ్ళూ ఆ సమయంలో పొలాలమీద పనులకుపోయేరు.

"ఏమ్బ్రోయి. రండి. రాండబ్రోయి. చంపేస్తున్నారు."-అని ఆ స్త్రీ ఒగరుస్తూ అరుస్తూంది.

గోర్కాగిన్ వెళ్ళేసరికి ఆమెచుట్టూ జనం అంతా మూగేరు. తెగప్రశ్నలు వేస్తున్నారు. కాని ఆమె అరవడం తప్ప ఏమీ చెప్పడంలేదు. "చంపేస్తున్నారబ్రోయ్ ... నరికేస్తున్నారబ్రోయ్ ..."

ఒక ముసిలివాడికి విసుగేసింది,

"ఏమిటా అరుపు! ఎవరు చంపుతున్నారు? ఎవరినిచంపుతున్నారు? నీ ఏడుపుమండ."

"మనవాళ్ళా పోదుబ్ట్సీనాళ్ళా కొట్టుకొంటున్నారట్రా. సరిహద్దులదగ్గిర పేచీవచ్చింది. వాళ్ళు మనవాళ్ళని చంపేస్తున్నారు."

అర్థంఅయింది. ఆడవాళ్ళు ఏడ్పులు ప్రారంభించేరు. ముసలివాళ్ళు చిందులుతొక్కడం ప్రారంభించేరు. క్షణంలో ఆవార్త వూరంతా వ్యాపించింది.

"పోదుబ్ట్సీనాళ్ళు మనవాళ్ళని కోసేస్తున్నారు. సరిహద్దులపేచీయే మళ్ళీ..."

మంచాలమీదనుంచి లేవలేనివాళ్ళుతప్ప తతిమ్మా అందరూ బయలుదేరేరు. బరిసెలు, గొడ్డళ్ళూ తీసేరు కోరడిరాటలుపీకి భుజానవేసుకొన్నారు. దెబ్బలాట జరుగుతూందన్నచోటికి బయలుదేరేరు. ఏటా ఆ పేచీ ఓ మామూలయిపోయింది.

ఒక్కడెబ్బవేసేసరికి కోర్చాగిన్ గుర్రం ముందు కురికింది. ఆతని కేకలూ, అదిలింపులతో వేగం హెచ్చించింది. కాళ్లు నేలనికూడా ఆననంతవేగంతో పరుగెత్తుతున్నజనాన్ని దాటుకొని గాలప్ తీసింది. ఎదురుగా చిన్నమిట్టమీద గాలిమిల్లుచక్రం ఆకులు చేతులుబారచాపి ఆపుతున్నట్లు కనిపించింది. కుడివేపుగా నదిగట్టున పల్లపుబీళ్ళు వున్నాయి. ఎడమవేపున చూపు ఆనేటంతమేర రైపొలాలే. గాలిలో రైచేలు కెరటాలు వేస్తున్నాయి. రోడ్డుపక్కన పాపీపువ్వులు

ఎర్రగా కనిపిస్తున్నాయి. వాతావరణం ఎంతో వేడిగావుంది. ఎక్కడా ఉలుకూ, పలుకూ లేదు. కాని దూరాన నదివొడ్డు వేపునుంచి వుండిపుండి కొట్లాడుతున్న వాళ్ళ కేకలు వినిపిస్తున్నాయి.

బీళ్ళ వేపుగా గుర్రం పరుగెత్తిపోతూంది. "కాలు బెసికిందా, మా యిద్దరినీ ఆఖరికి"– అనిపించింది, పావెల్‌కు. కాని, ఇప్పుడు ఆగడానికి వీల్లేదు. గుర్రం మెడమీదికంటా వొరిగి గాలిహోరుమంటూ చెప్పుల్ని చూసుకోకుండా వినడం తప్ప చేసేదిలేదు.

జనం ఒళ్ళెరగని ఆవేశాలతో కొట్లాడుకొంటున్న చోటికి ఆకడు సుడిగాలిలా విరుచుకుపడ్డాడు. అప్పటికే చాలమందికి వొళ్ళంపట రక్తాలు కారుతున్నాయి.

ముఖాన రక్తంకారుతూంటే పరుగెత్తిపోతున్న ఒక యువకుణ్ణి ఒకముసిలాడు కొడవలివూపిపోయిన పిడికిలితో కొట్టి తరుముతున్నాడు. పక్కనే భేతాళుడంతమనిషి ఒకడు క్రిందపడిపోయినవాని నోరణ్ణి బూటుకాలితో ముడ్డిమీద తన్నుతున్నాడు. పావెల్ గుర్రం విసురుకు ముసిలాడు బొక్కబోర్లా పడిపోయేడు.

చేతులుకలిపి తలబడిన జనంమధ్యకు గుర్రాన్ని వురికించేసరికి నలుగురూ బెదిరి, చెదిరిపోయేరు. వాళ్ళు తేరుకొనే లోపుగానే గుర్రాన్ని అటూఇటూ వురుకులెత్తించి జనాన్నింకా తరిమేడు. భయపెడితేతప్ప వీళ్ళని తరమలేమనుకున్నాడు. నివాల్వరు తీసేడు. "ఫోండి. దొరా్భగ్యుల్లారా! ఒక్కొక్కణ్ణీ కాల్చిపారేస్తా, దొంగకీనుగుల్లారా!"

మహా ఉగ్రరోషంతో వికారంగా అరుస్తున్న జనం మీదుగా పైకి రివాల్వరు కాల్చేడు. గుర్రం సున్నాలుతిరుగుతూంటే పిస్టలు టపటపలాడుతూంది. దొమ్మిలోని జనం కొందరు కత్తులూ, కొడవళ్లూ కిందపారేసి పరుగెత్తిపోయేరు. ఆచోటంతనూ కలగదొక్కుతూ, విధివిరామంలేకుండా రివాల్వరు కాలుస్తూ ఎట్టకేలకు ఆతడు పరిస్థితుల్ని అదుపులో పెట్టేడు. దొమ్మినేరం తమమీదకు ఎక్కడవచ్చి పడుతుందోనని ఎవరికివారే రైతులంతా పారిపోయేరు. రెండోవేపున ఈ దాతుకూడా, ఒకేమొయిని రివాల్వరు కాల్చేస్తున్నాడు.

అదృష్టవశాత్తూ దొమ్మిలో ఎవ్వరూ చచ్చిపోలేదు. గాయాలు తగిలినవాళ్లు నెమ్మదిగా తేరుకున్నారు. శ్వరలోనే జిల్లాజడ్జి పోదుబ్‌ట్సీలో కోర్టుపెట్టి విచారణ జరిపేడు. కాని, పేచీకి అసలుకారకులెవరోమాత్రం బయటపడలేదు. జడ్జీ బోల్షివిక్కులకుండే పట్టుదలా, ఓపికాతో వాళ్ళుచేసినదెంత దుర్మార్గపుపనో రైతులకుచెప్పడానికి ప్రయత్నించేడు. అటువంటి దౌర్జన్యాలను సాగనివ్వం అన్నాడు.

"కామ్రేడ్ జడ్జి! తప్పంతా సరిహద్దుల్లోవుంది. అవి ప్రతిఏటా పేచీలుతెస్తున్నాయి."

తప్పుసరిహద్దులవైనా కొందరురైతులు ఆ దొమ్మికి బాధ్యత వహించవలసివచ్చింది.

ఒక వారంరోజులుపోయేక ఒక సంఘంవచ్చి భూమి కొలచి తగాదాప్రదేశంలో రాళ్ళుపాతేరు.

సర్వేయరు కోర్చాగిన్‌తో మాట్లాడుతూ –"ఇక్క-డికి ముప్పయ్యేళ్ళనుంచి చూస్తున్నా. ఎప్పుడూ పేచీలు వచ్చేది సరిహద్దుల్లోనే"– అన్నాడు. ఎండలో నడిచి ఆ ముసిలివాడు చెమటలు కక్కు-తున్నాడు. ఎండకీ నడకకూ బాగా అలసిపోయివున్నాడు.

''బీళ్ళుపంచిన పద్ధతిచూ-స్తే మనకళ్ళని మనమే నమ్మ లేము. తాగి తూలిపోతున్న వాడుకూడా ఇంతకంటె తిన్నగా గీతలుగీస్తాడు. ఈ పొలాల హద్దులంతకన్న అధ్వాన్నంగా వున్నాయి. మూడేసిఅంగల వెడల్పు వీలికలు. ఒక వేపున దీంట్లోకి,మరో వేపున దాంట్లోకీ తోసుకుపోతుంటాయి.ఒక్కొక్క తరం పంచుకోవడంతో అవి ఇంకా చిన్నచిన్న ముక్క-లయి పోతున్నాయి. నే చెప్తున్నావిను. మరో ఇరవై యేళ్ళపోయే సరికి గట్లేగాని పొలాలు మిగలవు ఇప్పటికీ నూటికి పదివంతుల మేర ఈ విధంగా నిరుపయోగం అయిపోతూంది.''

కోర్చాగిన్ చిరునవ్వు నవ్వేడు.

"కాన్ట్రమేడ్ సర్వేయర్. ఇరవై యేళ్ళనాటికి అసలు గట్లనేవే వుండవండీ.''

ముసలివాడు ఆతనివంక పరీక్షగాచూచేడు.

"కమ్యూనిస్టు సమాజంలోననా? అబ్బో! అదేనాటి మాటో.''

''బుదనోవ్కా– కోల్ఖోజ్ పేరు విన్నారా?''

''సీ ఆలోచన అర్థమైంది, లే.''

''మరిం కేం?''

నే బుదనోవ్కా వెళ్ళేను. కాని, అల్లాంటిది నూటి కొకటీ, కోటి కొకటీను."

సర్వేయర్లు భూముల్ని కొలుచుకుంటూ పోతున్నారు. ఇద్దరు పడుచువాళ్ళు సరిహద్దులో కొయ్యనీలలు పాతుకు పోతున్నారు. ఇదివరకు పాతినసీలలు చిదికి, చెదలుపట్టి గడ్డిలోకనబడీ కనబడనట్లున్నాయి. సరిగ్గా అక్కడే కొత్త సీలలు పాతుతున్నారో లేవోనని ఇసువేపులానిలబడి రైతాంగం మహాపరిశీలనగా చూస్తున్నారు.

* * *

బక్కచిక్కిపోయిన గుర్రాన్ని బాదేస్తూ బండివాడు బాటసారులతో వటవటవాగేస్తున్నాడు.

ఈ కామ్సోమాల్‌లంతా ఎక్కడనుంచిపుట్టుకొచ్చేరో గాని, మారోజుల్లో ఇల్లాంటివి ఎరగం. ఆ పంతులమ్మే మొదట దీనిని తలపెట్టింది. ఆవిడ నెరుగుదురా? రకిటినా ఆవిడపేరు. పడుచులంజ. అంత యోగ్యతవున్న దేంకాదు. వూళ్లోవున్న ఆడవాళ్ళందరికీ ముడ్డిగిల్లుతూంది. వాళ్ళకి ఏమిటేమిటో చెప్తూంది. ఇంక ఏంచెప్పమంటారు. ఒకటే రభస. ఈవేళ కట్టుకొన్న పెళ్ళాన్ని కొట్టడానికి వీలులేదు కదా? ఇదివరకిల్లా వుండేదా? కాస్తచిరాకు పుట్టినప్పుడల్లా ఒకటో, రెండో తగిలించేవాళ్ళం. మళ్ళీమాట్లాడేవాళ్ళా? నెత్తినగుడ్డేసుకుపోవలసిందే. ఇప్పుడల్లాకాదు. ఎంత రభస. ఎంతగోల. ఎందుకుచెయ్యిచేసుకొన్నామురా యనిపించేటట్లు ఒకటేఅల్లరి. ప్రజాకోర్టుల్లో పెడతామని బెదిరింపు. ఇంక

పడుచువాళ్ళున్నారు. వాళ్ళతాడు తెగ, మాట్లాడుతే చట్టాలూ, శాసనాలు వప్పచెప్పేస్తున్నారు. ఏమన్నా అంటే చాలు విజాకులిచ్చేస్తామంటున్నారు. మా గాంకావుంది. నోట్లో నాలికవుండా అడకించేది. అలాంటిది ఇప్పుడో ప్రజా ప్రతినిధిఅయి కూర్చుంది. ఆడవాళ్ళకి పెద్దఅయిపోయిం దన్నమాట. ఊళ్ళు, వూళ్ళనుంచిజనం ఆవిడకోసం వస్తు న్నారు. ఆసంగతి వినేసరికి నా అరికాలిమంట నెత్తికెక్కింది. ఓవరస ఉతుకుదామనుకున్నా. కాని తమాయించుకొని,ఛెన్, ఎవరేమనుకుంటారు మనకెందుకులే అని వూరుకొన్నా, ఇంట్లోపనిపాటలు మామూలుగా నడీచిపోతున్నాయి. ఇంకే గోతిలో దిగితేనేం అనుకున్నా.''

చొక్కా కాలరులోంచి కనబడుతున్న రొమ్ము నోమారు గోకుకొని బండివాడు చబుకువిసిరేడు. గుర్రం ఓ అడుగు చురుగ్గావేసింది. బండిలో ఇద్దరున్నారు వాళ్ళెవరో కాదు. రజ్వాలిఖన్ ఒకడు. లిడా ఒకామె. ఇద్దరూ పోదుబ్ టీన్లకే వెళుతున్నారు. మహిళా ప్రతినిధుల్ని సమావేశపరచ డానికి లిడా వెళుతూంది. స్థానికసెల్లుకి సహాయపడి పని చేయించేటందుకు రజ్వాలిఖన్‌ను పంపేరు.

లిడా ఎగతాళిగా బండివాడిని ఓ ప్రశ్న వేసింది.

''అయితే కామ్‌సోమాల్స్ అంటే నీకు ఇష్టంలేదన్న మాట.''

బండీవాడు గడ్డం దువ్వుకుంటూ ఒక్కక్షణం ఆలో చించేడు.

"ఇష్టం లేకపోవడానికేముంది? వాళ్ళకదో ఆటగా వుంది. నాటకాలూ అవీ ఆడుతున్నారు. ఆడుకోనీ, వాళ్ళ సరదాలు ఇప్పుడుగాక మరెప్పుడు? మొదటిరోజుల్లో కుర్ర కారు చెప్పినమాట వినకుండా అయిపోతున్నారనుకొన్నాం. కాని, ఇప్పుడాభయం అనిపించడంలేదు. త్రాగడంఅంటేనూ, తాగి అల్లరిచేయడం అంటేనూ వాళ్ళకేమాత్రం ఇష్టంలేదని చెప్తూంటారు. అంతా చదువుమీదపడ్డారు. ఒక్కటి ఆ దేవుడిమాట తలపెట్టకుంటే బాగుండును. చర్చి లాగేసి క్లబ్బుగా వ్రపయోగించుకోవాలని వాళ్ళ్రపయత్నం. అదేం బాగులేదు. దానితో జనం ఎదురుతిరుగుతున్నారు. కాని, మొత్తంమీద ఫర్వాలేదు. బాగానేవుంది. కాని, నన్నడిగితే వూళ్ళోవున్న చెత్తకారీ జనాన్నందర్నీ చేర్చుకోవడం తప్పంటాను. ఒక్కడికి పైమీద గుడ్డవుండదు. కూలిచేసుకుంటేగాని పొట్టగడవదు. చారెడునేల ఒక్కళ్ళకీవుండదు. అదీ వీళ్ళ సామాజికం. కాస్త డబ్బుగలవాళ్ళ పిల్లల్ని ఆదరి మానాలకూడా రానివ్వరు."

బండి బడబడలాడుతూ మిట్టదిగి, స్కూలుబిల్డింగు కెదురుగా ఆగింది,

* * *

స్కూలులో పనిచేసేఆమె వారిద్దరికీ గదులుచూపించి, తాను గడ్డిపరచుకుని నిద్రకుపడింది. లిడా, రజ్వాలిఖన్‌లు అప్పుడే ఏదోమీటింగుకివెళ్ళివచ్చేరు. సభముగిసేసరికే పొద్దు పోయింది. స్కూలుపాక లోపలంతా చీకటిగావుంది. లిడా

వస్తూనే బట్టలుతీసేసి పక్క-మీదచేరింది. వెంటనే నిద్రపట్టేసింది. ఒకరాత్రివేళ రజ్వాలిఖన్ ఆమెవొళ్ళు తడుముతూంటే తెలివివచ్చింది. ఆతనిప్రయత్నం అర్థంఅయింది.

"ఏమిటది?"

"నన్ మాట్లాడకు. ఒక్క-ణ్ణీపడుకుంటే తోచడంలేదు. నీకు నిద్రతప్ప మరోగొడవలేదా."

"ఇంకచాలించు. తియ్యిచెయ్యి. మంచం దిగు."

లిడా ఆతనిని మంచంమీదినుంచి తోసేసింది. రజ్వాలిఖన్ నవ్వుచూస్తే ఆమెకు తగినమంట. పట్టుకొని ఓవరస తిట్టేదే. కాని నిద్రముంచుకువస్తూంటేమో మళ్లీపడక వేసింది.

రజాలిఖన్ వడలలేదు.

"ఆ. రద్దూ. ఇవోసరదా. సన్యాసంగాని పుచ్చుకొన్నావేమిటి, కొంపతీసి. ఏమీఎరగనిదానిలాగ నటించకు. నన్ను మభ్యపెట్టకు. నిజంగానువ్వు ప్రజాసేవకురాలినైతే, నాసరదా తీర్చు. తర్వాత నిద్రపోదువుగానీలే."

ఆమె నిద్రలో ఆతనిమాటలు వినలేదు; సమాధానం చెప్పనూలేదు. ఆమె మాట్లాడకపోయేసరికి అంగీకరించినట్లే ఆతడు భావించేడు. మంచంమీదకూర్చుని, లిడా భుజంమీద చెయ్యివేసేడు.

లిడాకు తెలివివచ్చింది. చర్రుమని లేచింది.

"జాగ్రత్త. రేపుపొద్దున్న కామ్రేడ్ కోర్చాగిన్‌తో చెప్పిచూస్తా నీ వ్యవహారం ఏమిటో."

రజ్వాలిఖిన్ ఆమెచేయిపట్టుకొని సవ్వగా బతిమాలుకున్నాడు.

"మీరోర్చాగిన్‌తో చెప్తే నాకేం భయమనుకున్నావా? నేచెప్తున్నావిరు. వినకుంటే వదులుతాననుకోకు."

ఒకచిన్న కుమ్ములాట. రెండు లెంపకాయలు చెళ్ళు మని ఆ చీకట్లో వినిపించేయి. రజ్వాలిఖిన్ తప్పుకున్నాడు. లిడా తడుముకుంటూ వెళ్ళి తలుపుతీసి వీధిలోకి పరుగెత్తింది. వీధిలో నిలబడి గంయ్‌మంది.

రజ్వాలిఖిన్ పళ్ళుకొరికేసేడు.

"లోపలికి తగులడవే, చవటముండా!"

ఆతడు తన పక్కచుట్టలీసుకొని చూరుకిందపరచుకొని ఆరాత్రిగడిపేసేసేడు. లిడా లోపలికివెళ్ళి తలుపుగడియవేసేసేసుకుంది.

పొద్దుటే ఇద్దరూ తిరిగి బయలుదేరేరు. రజ్వాలిఖిన్ ఈచూపుబండిలోకూర్చోకుండా, బండివానిప్రక్కన కూర్చున్నాడు. సిగరెట్లు తెగకాల్చేస్తున్నాడు.

"ఈదూలగొండిలంజ నిజంగాపోయి కోర్చాగిన్‌తో చెప్పేస్తుందోయేమో. దీని చంపతెగ. ఇంత కొరకరాని కొయ్యలా వుంటుందనుకొన్నానా? ఆవేషం, భాషాచూస్తే రంభా, వూర్వసీ అనిపిస్తుంది. కాని, తీరాచూడాలంటే దీనిలో అందమా? కాని, దీనితోపేచీపెట్టుకొంటే అల్లరి చేస్తుంది. ఇదివరకే ఆకోర్చాగిన్‌గాడు ననుు ఓకంట కనిపెట్టివుంటున్నాడు."

రజ్వాలిఖిన్ నెమ్మదిగా బండిలోపలికిచేరేడు. తాను రాత్రిచేసినపనికి సిగ్గుపడుతున్నట్లూ, విచారపడుతున్నట్లూ ముఖంపెట్టేడు. తలవొంచుకొని ఉపమార్పణచెప్పుకుంటూ గొణిగేడు.

ఆతనిఎత్తు నెరపేరింది. ఫూసుదగ్గరికి వెళ్ళిపోయేరాత్రి ఘటనగురించి తానెవరికీచెప్పనోసని లిడా ఆతనికి మాటఇచ్చింది.

* * *

సరిహద్దుగ్రామాలన్నింటా పనిసగా కామ్సోమాల్ సెల్లులు ఏర్పడ్డాయి. కమ్యూనిస్టు పుస్తకమంయొక్క ఈ మొల కల్ని జిల్లాకమిటీసభ్యులు అతినేర్పుతో ప్రోదిచేసేరు. కోర్చాగిను, లిడాలు రోజులో అత్యధికభాగం స్థానికసంఘసభ్యులతోనే గడుపుతున్నారు.

పల్లెటూళ్ళకిపోవడం అంటే రజ్వాలిఖిన్‌కు ఇష్టంలేదు. రైతుయువకుల్ని కూడగట్టుకోవడం ఏలాగో తెలియక, వ్యవహారాలుపాడుచేస్తున్నాడు. వాళ్ళతో కత్తుకలపడం లిడాకూ కోర్చాగిన్‌కూ అవసరం. అడపిల్లలకు లిడా అంటే మహా అభిమానం. ఆమె వాళ్ళల్లో కలిసిపోతుంది. వాళ్ళల్లో కామ్సోమాల్ పుస్తకమంమీద ఆసక్తి కలిగించింది. ఇంక కోర్చాగిన్‌ను జిల్లాలోవున్న యువకులందరూ ఎరుగుదురు. సైన్యాలలో చేరదగిన వయస్సువచ్చిన యువకులలో పదహారువందల మంది ఆతని బెటాలియన్‌లోనే ప్రాథమికశిక్షణ పొందేరు. ఇక్కడి గ్రామాలలో ప్రచారానికి ఆతని ఆకార్డియన్ ఎంతో

పనిచేసింది. ఆ సంగీతం పనిముట్టుమూలంగా కోర్చాగిన్‌కు జిల్లాలోని యువకులలో ఎంతో మంచి పేరువచ్చింది. ఆతడు వూళ్ళోకి వచ్చేడంటే సాయంకాలం పనిపాటులు అయిపోగానే వారాతనిచుట్టూ చేరేవారు. పాటలు వినేవారు. చాలమంది యువకుల్ని కామ్‌సోమాల్ వుద్యమంలోకి తీసుకురావడంలో తోడ్పడినది ఆ మధురసంగీతమే ఆ సంగీతంతో పాటు, ఆ పడుచువాడి మాటలుకూడా వారు వినేవారు. మిలిటరీ కమిస్సారుగా, కామ్‌సోమాల్ కార్యదర్శిగా తమ మధ్యకువచ్చిన ఆ సైద్ధాంతికవాని మాటలకు వారు ముగ్ధులయ్యేవారు. గ్రామాలలో కొత్తకొత్తపాటలు పినబడసాగేయి. బైబిళ్ళు, సువార్తలక్రిక్కిన ఇళ్ళలో కొత్త కొత్త పుస్తకాలు ప్రత్యక్షం అవుతున్నాయి.

ఈదశ వచ్చేసరికి దొంగవ్యాపారులపని మరింత ఇరుకునపడింది. సరిహద్దుదళాల్నేగాక కామ్‌సోమాల్ సభ్యుల్ని కూడా వారు కాచుకోవలసివచ్చింది. కామ్‌సోమాల్ సభ్యులు ప్రభుత్వాన్ని బలపరుస్తూ గట్టిగా తోడ్పడుతున్నారు. ఒక్కొక్కప్పుడు కామ్‌సోమాల్‌సభ్యులే ఆ వుత్సాహంలో శత్రువులవెంట బడుతున్నారు. కోర్చాగిన్ వారికి సహాయంగా పరుగెత్తవలసివస్తూంది.

గ్రిషుట్కా-ఖోరోవోద్రా మహాదుందుడుకు కుర్రవాడు. బోదుబ్‌స్కీ-సెల్లు కార్యదర్శి. ఆవేశపరుడు. ఎప్పుడూ ఏదో వాదన వేసుకూర్చునుంటాడు. మతవ్యతిరేకప్రచారంలో మహా పట్టుదలగలవాడు. ఆతడికో రోజున దొంగవ్యాపారులు కొందరు వూళ్ళో మిల్లులోకి రాత్రివేళ దొంగసరుకులు జేర

వేసే ప్రయత్నంలోవున్నారని తెలిసింది. వెంటనే కామ్‌సో మూల్ సభ్యులందర్నీ కూడదీసేసు. కాల్చడం నేర్చుకొనే టందు కుపయోగించే ఓరైఫిలూ, రెండుసన్నీలూ వాళ్ళ చేతిలోవున్నాయి. వాటితోనే అర్ధరాత్రివేళ బయలుదేరి మిల్లు కంతదూరంలో కాపలాకాచేరు.

దొంగవ్యాపారుల ప్రయత్నాలవార్త సరిహద్దులోని గూఢచారిశాఖకు కూడా తెలిసి, వారోదళాన్ని పంపేరు. చీకట్లో రెండుదళాలూ కలబడ్డాయి. కాని సరిహద్దుదళం వాళ్లు మెలకువమూలంగా తప్పించిందిగాని, కామ్‌సోమూల్‌దళం చాల నష్టపడివుండేది. వాళ్ళు ఆ క్రూరవాళ్ళనద్దనున్న ఆయుధాలు లాగేసుకొని, నాలుగుమైళ్ళదూరంలోవున్న పూరికంటా లాక్కు-పోయి, కొట్టులోపెట్టి తాళంవేసేరు.

ఆ సమయానికి యాదృచ్ఛికంగా కోర్చాగిన్ గ్రామ్రి లోవ్ ఆఫీసులో వుండడం తటస్థపడింది. మర్నాడుదయం బెటాలియన్ కమాండరు రాత్రిజరిగిన వృత్తాంతాన్ని కోర్చా గిన్‌తో చెప్పేడు. ఆతడు వెంటనే గ్రుర్రంమీద ఆ యువ కుల్ని జైలునుంచి తప్పించడానికై బయలుదేరేడు.

బందిఖానాలో ఆ యువకులకు కాపలాగావున్న గూఢ చారిశాఖవాడు కోర్చాగిన్‌కు రాత్రికథఅంతాచెప్పి పకపక నవ్వేడు.

"కామ్రేడ్ కోర్చాగిన్! వీళ్ళ నేం చెయ్యబోవడం లేదు. దిట్టమైనవాళ్ళులే. కాని, ఇకిముందు మా పనికి అడ్డంరాకుండా కాస్తగట్టిగా చీవాట్లుపెట్టు."

కాపలాదారు తలుపుతీసేడు. కోర్చాగిన్ లోపలి కెళ్ళేడు. పడకొండుమంది కామ్‌సోమాల్ సభ్యులూ లేచి నిల బడ్డారు. తల ప్రేలవేసుకొని, బొటనవ్రేళ్ళతో నేలవ్రాస్తూ సిగ్గుపడుతున్నారు.

కాపలాదారు తెచ్చిపెట్టుకొన్న కంఠంతో గద్దించేడు.

"చూడు. మా పనంతా వీళ్ళు తితర్ బితర్ చేసేసేరు. ఇప్పుడింక ఏరియా హెడ్ క్వార్టర్సుకిపంపి వీళ్ళసంగతేమిటో కనుక్కుంటాం."

గ్రిషుట్కా తల ఎత్తేడు.

"కామ్రేడ్ సఖారోవ్! మేంచేసిన తప్పేమిటేం? ఎంతోకాలంనుంచి ఆ బందిమాన్‌గాళ్ళని కనిపెట్టివుంచేం. సోవియట్ ప్రభుత్వానికి తోడ్పడాలనేదే మా వుద్దేశం. కాని, మీరువచ్చి మమ్మల్ని బందిఖానాలో పెడతామంటున్నారు."

కోర్చాగినూ, సఖారోవూ కొంతసేపు ఒకరు ప్రతి మాలుతున్నట్లూ, ఒకరు ససేమిరాఅంటున్నట్లూ నటించేరు. చివరకు ఆ కుర్రవాళ్ళకి తగినంతబెదురు పుట్టించేమనిపించేక సఖారోవ్ మెత్తబడ్డట్లు నటించేడు.

"ఇంకెప్పుడూ సరిహద్దుల్లో షికారుకొట్టబోమని వాళ్ళు వాగ్దానంచేస్తే, మీరు హామీ నిలబడితేంలో వాళ్ళని వదిలేస్తాను. మాకు సహాయం చెయ్యాలనుంటే వాళ్ళు చెయ్యవలసినవి బోలెడున్నాయి.

"అల్లానే. వాళ్ళకి నేపూచీ. ఇంకెప్పుడూ ఇల్లాంటి పనులు చెయ్యరులే"

కుర్రవాళ్ళు పాటలుపాడుకుంటూ బోడబ్‌స్కీకి తిరిగి పోయేరు. ఈ సంఘటన ఫైల్ పోకుండా మాత్రం చేసేనేరు. తర్వాత కొద్దిరోజులకు ప్రభుత్వాధికారులు మిల్లుయజమానిని అరెస్టుచేసేరు.

* * *

మైదాన్—విల్లా అడవులలో కొంతమంది జర్మన్ ధనికవైరులు వలసవచ్చి కాపురం వుంటున్నారు. ఒక్కొక్క పొలంలో ఒకొక్కవైరు చిన్న కోటల్లాంటి యిళ్ళుకట్టుకొని వ్యవసాయాలు చేయిస్తున్నారు. ఒకొక్కయింటికి కనీసం అరకిలోమీటరు దూరంవుంటుంది. అంతోన్యూక్ బండెపోటుమూక ఇక్కడనుంచే తమ బండెపోట్లు సాగిస్తున్నారు. అంతోన్యూక్ జార్‌స్కైన్యాలలో సార్జంట్ మేజరుగా వుండేవాడు. ఆతను తనదగ్గరి బంధువుల్నే ఏకుగురిని చేరదీసేడు. వారంతా పరమకిరాతకులుగా పేరుపడ్డవాళ్ళే. అందరికీ పిస్తోళ్ళు సరఫరాచేసి, వారిసహాయంతో దారులు కాచి దోపిడీలు సాగిస్తున్నాడు. మనుష్యుల్ని చంపడానికి వాళ్ళెన్నడూ వెనుదీయరు. డబ్బున్న జట్టీబేరగాళ్ళనైనా దోచుకోవడానికి ఆతనికి అభ్యంతరంలేదు. సోవియట్ కార్యకర్తల్ని హింసించడానికి వెనుతీయడు. అంతోన్యూక్ ఎప్పుడూ ఒక్కచోటనే వుండడానికి ఇష్టపడడు. ఒకరోజున ఇక్కడ ఇద్దరు GPU అపరేటివ్ గుమాస్తాలను నిలువునా దోచు

కుంటాము. రేపు ఇరవైకిలోమీటర్లు దూరాన హాజరయి ఏ పోస్టుబంట్రోతునో అడ్డుకొట్టి కట్టుగుడ్డలతోసహా వూడ్చుకు పోతాడు. ఈతడికి మరోబండెబోటుదొంగ గార్డీ తోడు. వీళ్ళిద్దరూపోగడి ఆ ప్రాంతంలోని సైనికదళాల్నీ, రహస్యశాఖ దళాల్నీ మహాతిప్పట పెడుతున్నారు. అంతోన్యూక్ బెరెజ్డోవ్ చుట్టుప్రక్కలనే తిరుగుతూ అల్లరిచేస్తున్నాడు. పట్టణానికి పోయేబాటల్లోప్రయాణించడంకూడా ప్రమాదకరంగావుంది. ఆతడిని పట్టుకోవాలంటే దొరకడంలేదు సైనికదళాలు వెంటబడి పట్టుకొంటాయని తోచినప్పుడు చక్కగా సరిహద్దు దాటేసి, పోలండులో కొన్నాళ్ళుకూర్చుంటాడు. సర్దుమణిగేక హఠాత్తుగా ఏదోమూల హాజరవుతాడు, దొరకకుండా తప్పించుకుపోగలుగుతూండడం మరీ ప్రమాదకరంగా తయారయింది. వాడుచేసిన దోపిడీవార్త వచ్చినప్పుడల్లా లిసిట్సిన్ ఏళ్ళుకొరకడంతప్ప ఏమీ చేయలేకుండావున్నాడు.

"ఈ శాపపాము తల ఎప్పుడు చితకబాదుస్తామో? బద్మాష్" వీడి పనిపట్టడానికి నేనే స్వయంగా బయలుదేరవలసివస్తుంది."

జిల్లాకార్యవర్గం అధ్యక్షుడు రెండుమార్లు కోర్చాగిన్‌నూ, మరోముగ్గురు కమ్యూనిస్టుల్నీ తోడుచేసుకొని అంతోన్యూక్ వెంటబడ్డాడు. కాని, రెండుమార్లూకూడ వాడు తప్పించుకుపోయేడు.

ప్రాంతీయ కేంద్రంనుంచి బెరెజ్డోవ్‌కు ఒక ప్రత్యేక దళాన్ని తెచ్చేరు. బండెబోటుదొంగల్ని నిర్మూలించడం

నోసమే వీరిని తీసుకొచ్చేరు. ఆ దళం నాయకుడిచేరు ఫిలా టోవ్. సైబీరియన్ట్రైలోకి రాకపూర్వం ఆతడు పట్టికలివాడు. యువకుడు. సరిహద్దుకు రాంగనే నిబంధనలప్రకారం ఆతడు తనదళం రాకను జిల్లా కార్యనిర్వాహ్యక్షునికి తెలియపరచాలి. కాని. ఆతడల్లాగ చేయలేదు. ఆ దొంగల వ్యవహారం ఏమో తానే చూసెయ్యాలనే పట్టుదలతో ఆవేశంతో సరాసరి సరిహద్దు దగ్గరలోవున్న సెంట్రీకి ఆనవాలు చేసుకొన్నాడు. ఆతడక్కడికి వచ్చేసరికి అర్ధరాత్రి అయింది. వస్తూనే వూరు చివరగావున్న ఒకయింట్లో మకాంచేసేడు.

ఈ సాయుధదళం ఎవరో, గ్రామస్థులకి తెలియదు. వారు మకాంచేసిన యింటిప్రక్కనే ఒక కామ్సోమాల్ సభ్యుడున్నాడు. అతడు వీరి రాకను గమనించి వెళ్ళి గ్రామ సోవియట్ అధ్యక్షునికి చెప్పేడు. అయనకు ఫిలాటోవ్ దళం సంగతి తెలియదు. బండెపోటుదొంగలే వచ్చేరనుకొన్నాడు. వెంటనే ఒక యువకమ్యూనిస్టును పంపి జిల్లాకేంద్రం సహా యంకోరేడు. ఫిలాటోవ్ మూర్ఖత్వం ఆరోజున చాలమంది ప్రాణాలు తీసేదే. గ్రామసోవియటునుంచి వార్త రాగానే రాత్రికిరాత్రి లిసిట్సిన్ పది పన్నెండుమంది సైనికుల్ని తీసు కొని బయలుదేరేడు. వారు సరాసరి ఫిలాటోవ్ దళం విడిసిన ఇంటివద్ద గుర్రాలుదిగేరు. గోడఎక్కి లోపల జొరబడ్డారు. గుమ్మంలోవున్న సెంట్రీని ఒక దెబ్బతో పడగొట్టేరు. తలు పులు తోసుకొని లోపల ప్రవేశించేరు. లిసిట్సిన్ ఒక చేతి బాంబు తీసేడు.

"చేతులెత్తాలి. లేదా ముక్కలక్రింద పేలగొట్టేస్తా."

అతని గర్జనకు టిటికేతలుపులు ఝణఝణలాడేయి.

మరునిమిషంలో నిస్సహాయంగా నిల్చున్నవాళ్లు ఉలికిపడి లేచేరు. నిలబడడానికి ప్రయత్నించివుంటే గుండ్లవర్షం కురిసి అందరూ చచ్చిపడుండేవాళ్ళే. కాని చేతిబాంబుతో నిలువెత్తుమనిషి గుమ్మంలో కనిపించేసరికి మాట్లాడకుండా చేతులుఎత్తేసేరు. కొద్దిసేపటిలోనే ఈ 'బంచెపోట్లు'ని వీధిలో పరసన నిలబెట్టేరు. అప్పటికి ఫెలాటోవ్ తమ పరిస్థితిని గమనించేడు. లిసిట్సిన్ చొక్కామీదవున్న చిహ్నం చూడ్డంతోనే తా మెవరో, ఎందుకొచ్చారో చెప్పబోయేడు.

లిసిట్సిన్‌కు మతిపోవడం వచ్చింది. అసహ్యంతో తుపుక్కున ఉమ్మేసేడు.

"చవటా."

* * *

జర్మనీలో విప్లవం వచ్చిందనీ, హాంబర్గులో వీధిపోరాటాలు జరుగుతున్నాయనీ వార్తలు సరిహద్దులో కర్ణాకర్ణిగా వినిపించేయి. ఆప్రాంతం అంతా మహోద్రిక్తంగావుంది. ఎంతో ఆతురతతో ప్రజలు పత్రికలు చదువుతున్నారు. పడమటిదేశాలలోకూడ విప్లవజ్వాలలు కనిపిస్తున్నాయి. యువకమ్యూనిష్టులు ఎర్రసైన్యాలలో చేరడానికై వేలసంఖ్యలో దరఖాస్తులు పడేస్తున్నారు. కోర్చాగిన్‌కు బాగా పనితగిలింది. సోవియట్ రాజ్యం శాంతివిధానాన్ని

అనలంబించదగ్గదిఅని, ప్రాంతరాజ్యాలమీదికి దాడిచేయ బోయేముందే ఆతడు పదవినుంచి వైదొలగాలని ప్రయత్నిస్తున్నాము. కాని, వారికలను ఫలితం అంతగా వుండటంలేదు. మతిభ్రాంతుడై ఇంటికి వెడుతున్న స్తోబ్లో రోజూ జిల్లా అంతటినుంచీ వచ్చే యువమ్యూనిస్టులు సమావేశాలు జరుపుతున్నారు. ఒకరోజున పోటుబెట్టిన యువమ్యూనిస్టులు సాయుధంగా జిల్లాకమిటీ ఆఫీసుముందుకు వచ్చి నిలబడ్డారు. వాళ్ళాకాశం కిటికీలోంచిచూసి కోర్చాగిన్ బైటకు వచ్చేసాడు. ఖోరోవోవోర్కో నాయకత్వాన పదకొండుమంది పదుచువాళ్ళు మిలిటరీయూనిఫారాలూ, కిట్ బాగ్‌లతో సహితంగా గుమ్మంముందు నిలబడివున్నారు.

కోర్చాగిన్ ఆశ్చర్యంతో ప్రశ్నించేడు.

"ఏమిటి దిగ్రహా!"

సమాధానం చెప్పడానికిబదులు ఖోరోవోవోర్కో కనుబొమలు ఎగరేసేడు. కోర్చాగిన్‌తో కలిసి యింట్లోకి వెళ్ళేడు. లిజా, రిజ్వాలిఖిన్ వగైరాలంతా నూతనాగంతుకునిచుట్టూ చేరి ఏమిటో హడావిడి అయని ప్రశ్నించేరు. ఖోరోవోవోర్కో తలుపులు జేరవేసి, కనుబొమ్మలు చిట్లిస్తూ తమ రాకవుద్దేశ్యం తెలిపేడు.

"కామ్రేడ్స్! ఇదొకహూదిది సమూనా సైన్య సమీకరణ అని చెప్పాలి. ఇల్లాచేయాలని నాకే తోచింది. మనం జర్మన్ బూర్జువాజీతో యుద్ధం చేయబోతున్నామనీ, పోలిష్ పానూతో (దొరలు) కూడా యుద్ధం తప్పదనీ జిల్లాకేంద్రం

నుంచి రహస్యంగా తంతివచ్చినట్లు ఈవేళ పొద్దుటే వీళ్ళతో చెప్పేను. యువకమ్యూనిస్టులందర్నీ సైన్యాలలోకి తీసుకోవలసిందిగా మాస్కోనుంచి ఆదేశాలు వచ్చేయని చెప్పేను. యుద్ధంలోకి పోవడానికి భయంవేసేవాళ్ళు ఆమాట ప్రాణి యిచ్చి, ఇంటిపద్ద దిగబడిపోవచ్చునని చెప్పేను. యుద్ధం మాట రెండోమనిషి చెవినిపడనీయవద్దన్నాను. ఒక రొట్టె, ఇంతమాంసమూ తెచ్చుకొమ్మనీ, మాంసం దొరకకపోతే నాలుగు వుల్లిపాయలు తెచ్చుకోమన్నాను. అందరూ రహస్యంగా పూరుబయటికి చేరుకొని, సరాసరి జిల్లాకేంద్రానికి వెడదామనీ, అక్కడ ఆయుధాల నిస్తారనీ చెప్పేను. దాని ఫలితం ఇది. నన్ను కభుర్లలోపెట్టి వివరాలు లాగాలనుకొన్నారు. కాని, నేనేం చెప్పలేదు. ఏర్పాట్లు చూసుకొని బయలుదేరమని గదిమేసేను. ఇళ్ళవద్ద వుండిపోవాలంటే చెప్పెయ్యమన్నా. ఇష్టాపూర్తిగా రావాలంటేనే రమ్మన్నా. అంతా ఇళ్ళకు బయలుదేరేరు. ఎవరువస్తారో, ఎవరు జారుకుంటారో యని చాల మధనపడ్డా. ఎవరూరాకపోతే ఏం చెయ్యడం? సెల్లును రద్దుపరచి మరోపూరికి లేచిపోవడం తప్ప దారిలేదనిపించింది. గుండెలు పీచుపీచుమంటూవుంటే పూరిబయట అనుకున్నచోటికి చేరేను. కొద్దిసేపటికి ఒక్కొక్కరే రావడం ప్రారంభించేరు. వారిలో కొందరికి భయంగా వుంది. వాళ్ళమొగాలే చెప్తున్నాయి. ఎంతదాస్తే మాత్ర మేం? పదిమందీ వచ్చేరు. ఒక్కడూ తప్పిపోలేదు. మా పోదుబ్‌సీక్రెట్ అంటే ఏమిటనుకున్నారో."

లిడా భోలెవ్నూఫ్ ఆశ్చర్యపడింది. తేరుకుని చీవాట్లు పెట్టబోయింది. ఈమారు కతడు ఆశ్చర్యపడ్డాడు.

"ఏమిటామాట. వాళ్ళని పరీక్షించడాని కిదే మంచి పద్ధతి. వాళ్ళంతరూ ఏలాంటివాళ్ళో తేలిపోయింది. ఇంతలో మోసం, దగా ఏముంది? మొదట చెప్పినట్లుగా వాళ్ళని ప్రాంతీయ కేంద్రానికి ఈవ్వుసుపోడామనుకున్నాను. కాని, పాపం అలిసిపో యేరు. కాళ్ళు తేలిపోతున్నాయి. కోర్చాగిన్! మీరో చిన్న ఉపన్యాసం యివ్వండి. ఏం, ఇవ్వరూ? ఉప న్యాసం లేకపో తే బాగుండదు. సైనిక సమీకరణ ప్రస్తుతం నిలిపేసేమనో, మరొకటో చెప్పండి. వాళ్ళని కాస్త వుబ్బే యండి."

* * *

ప్రాంతీయ కేంద్రానికి పోవాలంటే కొన్ని రోజులు ప్రయాణంచేయాలి. జిల్లాలో పనివత్తిడి చాల ఎక్కువగా వుంది. అందుచేత కదల వీలుగాక కోర్చాగిన్ ప్రాంతీయ కేంద్రానికి వెళ్ళడమేలేదని చెప్పాలి. కాని సందుదొరికితే చాలు రజ్వాలిఖిన్ పట్టణానికి పరుగెత్తుతూంటాడు. ఫెన్ని మోర్‌కూపర్ కథలలోని నాయకుల్లే ఆచేతా, ఈచేతా ఆయుధాలు పట్టుకొని గుర్రం ఎక్కి బయలుదేరేవాడు. అడవిలో వెడుతూ ఉడతల్నీ, పక్షుల్నీ కాలుస్తూండేవాడు. దారిపోయేవారిని వారెవరో, ఎక్కడికిపోతున్నారో అడిగి దబాయించేవాడు. పట్టణానికి దరిదాపులలోకి వచ్చేక ఆయు

ధాలు జేబుల్లోదాచి ఏమీఎరగనట్లు కామ్‌సోమాల్ ప్రాంతీయ కమిటీ కార్యాలయంలో ప్రవేశించేవాడు.

ఒకరోజున ప్రాంతీయకమిటీ కార్యదర్శి ఫెడోటోవ్ ఆతనిని ''బెరెజ్డోవ్ కబుర్లేమిట''ని అడిగేడు.

ఫెడోటోవ్ ఆఫీసు ఎప్పుడూ హడావిడిగానే వుంటుంది. ఒకరిమాట ఒకరికి వినబడకుండా పదిమంది ఒకే మాటు మాట్లాడేస్తుంటారు ఆ పరిస్థితుల్లో పనిచేసుకోవడం సాధ్యమయ్యేపనికాదు.నలుగురు మాట్లాడుతూంటే వింటూ, అయిదోవానికి సమాధానం ఇస్తూనే ఏమేమో ప్రాసుకొంటూంటాడు, ఫెడోటోవ్, అష్టావధానం చేస్తున్నట్లు. ఆతడు చిన్నవాడే. కాని, 1919 నుంచీ పార్టీసభ్యుడుగా పనిచేస్తున్నాడు. ఆ విప్లవదినాల్లో తప్ప మరోరోజుల్లో అయితే పదిహేనేళ్ళ కుర్రవాడికి పార్టీసభ్యత్వం దొరకదు.

ఆతని ప్రశ్నవిని రజ్వాలిఖిన్ దగ్గరగా వచ్చేడు.

''ఓ, బోలెడన్ని విషయాలున్నాయి. నిల్చున్న పాటున చెప్పడం సాధ్యంకాదు. తెల్లవారింది మొదలు రాత్రి పడుకునేదాకా ఒకటే నలుగురు. ఒకటా రెండా చూడటానికీ! తూనుంచి తుడుందాకా అన్నీ చూసుకోవలసిందే. నేను రెండు సెల్లులు ప్రారంభించేను. తెలుసుగా? బొనుగాని, నన్ను పిలిపించిన పనేమిటి?''

ఏదో పెద్దవ్యవహారం పూర్తిచెయ్యవలసినవాడిలాగ రజ్వాలిఖిన్ పడకకుర్చీ దగ్గరకులాక్కొని కూర్చున్నాడు.

ప్రక్కనే టేబుల్‌వద్ద కూర్చుని కాగితాలు చూసుకొంటున్న ప్రేమ్‌స్కీ అతని మాటవిని తలఎత్తిచూసేడు.

మేము నిన్ను రమ్మన్లేదే. కోర్చాగిన్‌కు కబురం పేముగాని.''

రజ్వాలిఖిన్ సిగరెట్టు ఒక్క పీల్చుపీల్చి పొగవూదేడు.

''కోర్చాగిన్‌కు ఇక్కడికిరావడం ఇష్టంవుండదు. అందుచేత మిగతావాళ్ళకు తోడు ఇదికూడా నామీదనే పడుతూంది... మొత్తంమీద కార్యదర్శులపని మహావీలుగావుందిలే. వాళ్ళు చేస్తూ ఒక్కపని చేయనక్కర్లేదు. గాడిద చాకిరీఅంతా నాభుజాలమీదళ్ళమీద పడుతుంది. కోర్చాగిన్ సరిహద్దువేపు వెడితే మళ్ళీ రెండునూడు వారాలదాకా దర్శనం ఇవ్వడు. అన్నిరోజులూ ఆపని నామీదే పడుతుంది.''

జిల్లాకార్యదర్శి పదవికి తనకంటె సమర్థుడు దొరకడన్నభావం అతని మాటల్లో ధ్వనించింది. ఆ సంగతిని అందరూ గ్రహించేరు.

రజ్వాలిఖిన్ వెళ్ళిపోయేక ఫెడోటోవ్ ప్రక్క-వాళ్ళతో ఆతనిమాటలమీద వ్యాఖ్యానించేడు.

''ఈతడి ధోరణి నాకు నచ్చలేదు.''

రజ్వాలిఖిన్ ఎత్తులన్నీ ఓరోజున తలవనితలంపుగా నలుగురిలో బయటపడిపోయేయి.

సాధారణంగా జిల్లా కేంద్రంనుంచి వచ్చినవారు ఫెడోటోవ్ ఆఫీసుకువచ్చి తమ కేంద్రానికి సంబంధించిన టపా

అంతా పట్టుకుపోవడం అలవాటు. అలాగే ఓరోజున యూదు చ్చికంగా లిసిట్సిన్ వచ్చేడు. అతనితో మాట్లాడటంలో రజ్వాలిఖిన్ ఎత్తు బయటపడింది.

లిసిట్సిన్ వెళ్ళిపోయేటప్పుడు ఫెడోటోవ్ మరీమరీ చెప్పేడు.

"కోర్చాగిన్‌ను ఓమారు పంపించు. అతడు మొగం చూపడమే లేదు."

"అల్లాగే. కాని, ఆతనిని అట్టేపెట్టుకోనేప్రయత్నం మాత్రం చెయ్యొద్దు. మేము ఒప్పుకోము సుమా."

* * *

ఈఏడాది అక్టోబరు విప్లవోత్సవాలు సరిహద్దుప్రాంతంలో ఎప్పటికన్న ఉత్సాహంగా జరిగేయి. సరిహద్దు గ్రామాలలో ఉత్సవాలను జరిపించేబాధ్యత కోర్చాగిన్ నాయకత్వాన ఏర్పడిన ఒక కమిటీకి వప్పజెప్పేరు. ఆరోజున పోడుబ్‌ట్స్కీలో మూడూళ్ళ జనం పెద్దసభ జరిపేరు. సభానంతరం అయిదువేలమంది అర కిలోమీటరుపొడుగున వరుసలుదీరి నిలబడి పెద్ద వూరేగింపు జరిపేరు. మిలిటరీబ్యాండు వాయిస్తూంటే ఎర్రజెండాలతో సైనికశిక్షణ పొందుతున్న బెటాలియన్ ముందునడిచింది. సరిహద్దుగీతకు అంతదూరంలో సోవియట్ హద్దులోపలనే ఆ వూరేగింపు సాగింది. సరిహద్దు మూలంగా రెండుగా చీలిపోయిన గ్రామాల గుండా ఆ వూరేగింపు నడిచింది. అటువంటి వూరేగింపును పోలండ్ వేపు ప్రజలెన్నడూ ఎరుగరు. వూరేగింపు ముందుభాగాన

బెటాలియన్ కమాండరు గాల్విన్‌తోవ్, కోర్సాగిన్ గుర్రాలమీద వెళుతున్నారు. వారి వెనక భ్యాండు మోగుతూంది. గాలిలో ఎర్రజెండాలు రెపరెపలాడుతున్నాయి. వూరేగింపులో పాటే పాటలు దిగంతాలలో ప్రతిధ్వనిస్తున్నాయి. దారిపొడుగునా పండుగముస్తాబుచేసుకొని రైతు యువకులు వినోదంగావచ్చి చేరుతున్నారు. రంగురంగుల దుస్తుల్లో యువతులు కిలకిలలాడుతున్నారు. నయసుచిరిగినవాడు గంభీరంగా నడుస్తున్నారు. ముసలివాళ్ళు విజయోత్సవంలో బోసినవ్వులు చిలకరిస్తున్నారు. కనుచూపుమేర ఒకటే జన ప్రవాహం. వారికోప్రక్కన సరిహద్దు కరకట్ట లాగవుంది. అన్నివేలమందిలో ఒక్కడుకూడా ఆ కరకట్ట దాటడానికి ప్రయత్నించలేదు. జనం తన ప్రక్కనుంచి ముందుకు సాగిపోతూంటే కోర్సాగిన్ వారినిచూస్తూ గుర్రాన్ని ప్రక్కకు తీసి నిలబెట్టేడు.

కీకారణ్యాలనుంచి ఇంగ్లీషుచానలుదాక

ఎర్రసేన కెదురేముందీ...——అన్న కామ్‌సోమాల్ పాట పక్కప్రక్కనే ఆడపిల్లలపాట వినబడుతూంది.

కొండపక్క కోనలోన

పదుచుపిల్ల పాటపాడె...

సంతోషాన్ని వెలిబుచ్చుతూ చిరునవ్వులతో సోవియటుసరిహద్దు కాపలాదార్లు వూరేగింపుకు స్వాగతమిచ్చేరు. పోలిష్‌గార్డులు ఆశ్చర్యంతో నోరు తెరిచేరు. సరిహద్దుగ్రామాలలో జరిగిన ఈ వూరేగింపుహద్దుకు ఆవల విపరీతమైన సంచల

నాన్ని కలిగించింది. జెండార్మ్ గుర్రపుగస్తీసైనికులు వెనక్కి-ముందుకీ గుర్రాల్ని నురికించేరు. పోలీషు సరిహద్దుబళాల్ని అయిదింతలుపెంచేరు. అవసరం వస్తుందేమోనని దగ్గరలో వున్న పర్వతాలమాటున రిజర్వుసేనల్ని పెట్టేరు. ఈ వూరేగింపుసంగతిని సోవియట్ అధికారులు పోలీష్ సైన్యాధిపతికి ముందే తెలియపరచినా ఇంత హడావిడిచేసేరు. సరిహద్దుకు ఆవల ఎంతో గంభీరశోకం జరుగుతున్నా వూరేగింపు అనుకొన్నప్రకారం సాగిపోయింది. పాటలు, ఆటలు, ఉత్సాహధ్వనులతో సోవియటు సరిహద్దుగ్రామాలు ప్రతిధ్వనించిపోయేయి.

సరిహద్దుకు ఆవల ఒక దిబ్బమీద పోలీష్ సెంట్రీ నిలబడివున్నాడు. వూరేగింపు క్రమం తప్పకుండా అడుగులు వేసుకుంటూవచ్చింది. కవాతుపాట మొదటిచరణాలు ఘుణిల్లు మనివినిపించేయి సెంట్రీ చటుక్కున ఎత్తెన్షన్‌లోకివచ్చేడు. రైఫిల్ చేతిలోకితీసుకొని 'సాయుధవందనం'(*Present arms*) చేసేడు. "కమ్యూన్ జిందాబాద్" అన్నమాటలు స్పష్టంగా కోర్చాగిన్ చెవినిపడ్డాయి.

పావెల్ తిరిగిచూసేడు. ఆ అభివాదనచేసినది తానే నన్నట్లు పోలీష్ సెంట్రీచూపులు చెప్పేయి. పావెల్ ఆశ్చర్యానికీ, ఆనందానికీ హద్దులేదు. ఆతనివంక కళ్ళువప్పగించి చూస్తూ నిలబడిపోయేడు.

మిత్రుడు ! సైనికుడుస్తులక్రింద ఆ మానవహృదయం వూరేగింపుదారులయెడ సానుభూతితో సంతప్తమవుతూంది. పావెల్ నెమ్మదిగా పోలీష్ భాషలో అభివాదన తెలిపేడు.

"నమస్తే, కామ్రేడ్ !"

ఊరేగింపు సాగిరోయేవరకూ పోలిష్ సెంట్రీ అలాగే నిలబడివున్నాడు. పావెల్ ముందుకడుగుతూ పశ్చాత్తాపంతో తిరిగి చూస్తూనేవున్నాడు. ఊరాన ఆ నల్లనిసీడ అలాగే నిలబడివుంది.

ఆతడు నిలబడిన చోటికి దగ్గరలో మరొక పోలిషు సెంట్రీ వున్నాడు. మీసాలు నెరిసివున్నాయి. ఉక్కురంగులోవున్న ఆతనికళ్ళు ఉత్సాహాన్నిగాని, కోపాన్నిగాని ప్రకటించడంలేదు. అంతకుపూర్వమే విన్న అభివాదనఇంకా పావెల్ చెవుల్లో గింగురుమంటూనేవుంది తనదగ్గరలోవున్న సెంట్రీకూడా అభివాదనచేసినట్లే ఆతడు భావించి పునరభివాదనంచేసేడు.

"నమస్తే, కామ్రేడ్ !"

సమాధానంలేదు.

గాబ్రిలోవ్ చిరునవ్వు నవ్వేడు. ఆతడంతవరకూ జరిగిందంతా చూస్తూనేవున్నాడు.

"నీకోరికలు చాల పెద్దవయ్యా ! ఇక్కడపెట్టిన వాళ్ళందరూ వట్టి కాల్బలసైనికులే అనుకోకు. వాళ్ళలో కొందరు జెండార్మేలున్నారు. ఇతగాడి చొక్కాచేతిమీద ఆగుర్తు చూడలేదు? ఇతడుమాత్రం జెండార్మేయే సందేహంలేదు."

ఊరేగింపు ముందుభాగం మిట్టదిగి సరిహద్దుమూలంగా రెండుగా చీలిపోయిన గ్రామంలోకి ప్రవేశిస్తూంది. సోవి

యుట్ హద్దులోవున్న గ్రామభాగం పెద్ద సంరంభంతో సభకు సన్నాహాలుచేసింది. గ్రామస్తులంతా సరిహద్దులో వున్న వాగుమీది వంతెనదాకా వూరేగింపుకు ఎదురువచ్చి స్వాగతం ఇచ్చేరు. గ్రామంలోని పడుచుకారు రోడ్డు కిరు వేపులా బారులుతీరి నిలబడ్డారు. పోలండ్ సరిహద్దు గ్రామ భాగంలోని జనంఅంతా ఇళ్ళూ, చెట్లూ ఎక్కి ఆ విసో దాన్ని పరిశీలిస్తున్నారు. పైకి ఎక్కలేనివారు తమ కుటీ రాల ముంగిళ్ళలోనూ, కోరడి గుమ్మాలలోనూ నిలబడి వాగువంతెన జరుగుతున్న కార్యకలాపాల్ని చూస్తున్నారు. ఊరేగింపు రోడ్డుప్రక్కల నిలబడ్డ యువజన పంక్తులమధ్యకు రాంగనే బ్యాండు అంతర్జాతీయ గీతాన్ని అందుకుంది.

"ఆకలిమంటల మలమలమాడే — అనాధు లంతా లేవండోయ్!"

తర్వాత విశాలంగావున్న మైదానంలో సభ ప్రారంభ మయింది. రంగానికి ఒకవేపున ఎత్తయిన వేదిక అమర్చేరు. దానిని పచ్చనిమొక్కలూ, తీగలతో సుందరంగా అలంక రించేరు. అనేకమంది ఒకరితర్వాత నొకరుగా ఉపన్యాసా లిచ్చేరు. పడుచువాళ్ళూ, జుట్టునెరిసినవాళ్ళుకూడ ఉపన్య సించేరు. కోర్చాగిన్‌కూడా యూక్రేనియన్ భాషలో వుప న్యాసం ఇచ్చేడు. ఆతని కంఠస్వరం సరిహద్దు ఆవలకంటా ఖంగున వినిపిస్తూంది ఆ వుపన్యాసాన్ని ప్రజలువింటే ఏమి వుత్పాతాలు పుట్టుకొస్తాయోనని జెండార్మే అధికారుల భయం. ఇంక ఒక్కక్షణం అగల్‌బగల్‌న వుండకుండా

జనాన్ని తరమడం ప్రారంభించేరు. నగ్గెకాలు గాలిలోకి తుపాకులు కాల్చి జనాన్ని భయపెట్టేరు.

కాల్పులు వినబడగానే పోలిస్ గ్రామభాగంలో పేగులన్నీ నిర్మానుష్యం అయిపోయేయి. జెండార్మే తుపాకీ కాల్పులు ప్రారంభంకాగానే యువకులు ఇళ్ళకప్పులూ, చెట్లు కొమ్మలూ దిగేసేరు. సోవియట్ భాగంలోని ప్రజలా దృశ్యాన్నిచూసి నీరవంగామూస్తూ వుండిపోయేరు. ఆ దృశ్యాన్నిచూసిన ఆవేశంలో ఒకముసలి గొర్రెలకాపరి విసవిసావచ్చి వేదికనెక్కి– వుపన్యాసం ప్రారంభించేడు. అతని కంఠం వుద్రేకంలో వొణుకుతూంది.

''చూసేరా, నాయనలారా! ఒకప్పుడు మననీ ఆలాగే పీక్కుతినేవారు. ఈవేళ మనకాస్థితి తొలగింది. వైతే నేడు గ్రామంలో పెద్ద. నగ్గెకాలు మచ్చుకుకూడా కనబడరు. పెద్దకుటుంబాలవాళ్ళ పెత్తనంవూడింది. మనవీపులు బెత్తాల దెబ్బలకి తట్టుతేరడంలేదు. మళ్ళీ ఆపెత్తందార్లువచ్చి వీపు మీద కూర్చోకుండా చూసుకోనేబాధ్యత మీది. ముసిలాడి నైపోయేను. పెద్ద వుపన్యాసాలివ్వగల శక్తాలేదు. చెప్పగల శక్తేవుంటే చెప్పవలసిందిమాత్రం బోలెడుంది. జార్ చక్రవర్తుల పరిపాలన సాగినంతకాలం కడుపు కాలుతూంటే, దరిద్రంలో కుంగిపోతూ దున్నల్లా పనిచేసేం... అదిగో అటు చూస్తున్నారా? అంతే..."

* పోలిస్ ఫాసిస్టు బలగానికి పేరు.

ఆతడు ఎండిపోయి పుల్లలాపున్న తనచేతిని పోలిష్ గ్రామభాగంవేపు చూపుతూ చంటిపిల్లవాడిలాగ గొల్లున ఏడ్చేడు.

తరువాత గ్రిషుట్కా- ఖోరోవోడాక్- పుపన్యసించేడు. మహాపుదేకకరంగావున్న ఆతని మాటలువింటూ గ్రావి లోవ్ పోలిష్ సరిహద్దువేపు చూసేడు. ఎక్కడన్నా ఏపోలీసు వాడన్నా కూచ్చుని ఆ పుపన్యాసాన్ని వ్రాసుకొంటున్నా డేమోనని ఆతని యనుమానం. కాని, అటువంటి వాళ్ళే వ్వరూ కనబడలేదు. వాగుగట్టు ఆవలఅంతా నిర్జనంగావుంది. వంతెనపక్కవుండే సెంట్రీనికూడా వాళ్ళు తీసేసేరు.

"బ్రతికేం. ఈవేళ పుపన్యాసాలమీద విదేశాంగ శాఖకు అసమ్మతిలేఖ రాదన్నమాటే"

ఆ మాటతోచి ఆతడు చిరునవ్వు నవ్వుకొన్నాడు.

* * *

ఒకరోజున రాత్రి మంచివర్షం కురుస్తున్న వేళ అంతో న్యూక్ బండెపోటుమూక గొడవ నిర్మూలమైపోయింది. మైదాన్ - విల్లాలోని ఒక ధనిక జర్మన్ భూస్వామి యింటి పెళ్ళికి అంతోన్యూక్ తన అనుచరవర్గంతోసహా హాజరయ్యేడు, విందులో ఆతడూ అతిథిగా పాల్గొన్నాడు. ఆవార్త క్రోలిన్‌స్కీ- గ్రామానికిచెందిన రైతాంగానికి అందింది.

పెళ్ళికి బండెపోటుదొంగలు వచ్చేరన్న విషయం అక్కడి ఆడవాళ్ళనోట అల్లా అల్లా పాకిపోయింది. వెంటనే

ఆ గ్రామంలోని కామ్రేడ్స్ సభ్యులు పన్నెండుమంది చేతికి అందిన ఆయుధమల్లా లేనుకొని బండితో మైదాన్ – విల్లాకు బయలుదేరేరు. బయలుదేరేముందు సహాయంకోసం వార్తాహరుణ్ణి బెరెజ్డోవ్‌కు పురికించేరు. సెమాకీవద్ద ఫిలాటోవ్ దళం కనబడేవరకి ఆ వార్తాహరుడు వెంటనే ఆ వార్తను వాళ్ళకెవిని వేసేడు. ఆ వార్తవినగానే ఫిలాటోవ్ ఎకాయెకీని మైదాన్ – విల్లాకు బయలుదేరేరు.

ఈ లోపున క్రోలిన్‌స్కీ కామ్రేడ్స్ మైదాన్ విల్లాకు చేరుకున్నాడు. పెళ్ళి జరుగుతున్న ఇంటిసమీపంలో అంతోన్యూక్ దళం మకాంచేసింది. ఆ యింటిని చుట్టుముట్టి కాల్పులు ప్రారంభించేరు. బందిపోట్లు ఇంట్లో గోడలవెనక రక్షణలు తీసుకొని ఆ చుట్టుప్రక్కలకు వచ్చినవాళ్ళందరి మీదా కాల్పులు సాగించేరు. వారు ఆయింట్లోంచి బయట పడడానికి ఎన్నోమాట్లు ప్రయత్నించేరు. కాని, కామ్రేడ్స్ ఆ ప్రయత్నాన్ని సాగనివ్వలేదు. అంతోన్యూక్‌కు ఇల్లాంటిచిక్కు లిదివరకు అనుభవమే. అన్నిమాట్లూ చేతి బాంబులూ, మరతుపాకలూతో గండికొట్టుకొని బయటపడి పోగలిగేడు. ఈ మారుకూడా అతడు తప్పించుకుపోగలిగే వాడేమో. క్రోలిన్‌స్కీ దళంలో అప్పుడే ఇద్దరు చచ్చి పోయేరు. కటికచీకటి. కాని మంచిసమయంలో ఫిలాటోవ్ దళం వచ్చిపడింది. తనరోజులు చెల్లిపోయేయని అంతోన్యూక్ గ్రహించేడు. లొంగడానికిబదులు చేతికివచ్చినట్లల్లా కాల్పులు సాగించేడు. తెల్లవారేముందు ఫిలాటోవ్ ఆ

యింటిని పట్టుకోగలిగేడు, దొంగలు ఏడుగురూ చచ్చేరే గాని, ఒక్కడూ లొంగలేదు. ఈ మూకని నిర్మూలించడానికి ఆరోజున నాలుగుప్రాణాలు బలిఅయిపోయేయి. వాళ్ళల్లో ముగ్గురు ఖోలిన్‌స్కీ– యువకులే.

*　　*　　*

ప్రాంతీయ సైన్యదళాలు ఆకురాలు కాలంలో నిర్వహించదలచిన మూకయుద్ధాలలో పాల్గొనేటందుకై కోర్చాగిన్ బెటాలియన్‌కుకూడా ఆహ్వానం వచ్చింది. ఒకరోజున హోరున వర్షం కురుస్తూంటే బెటాలియన్ బయలుదేరింది. ప్రాంతీయ కేంద్రకార్యాలయం అక్కడికి నలభై కిలోమీటర్లుంది. ఈ దూరంఅంతా వారు ఒక్కరోజులో నడిచేరు. తెల్లవారేముందు బయలుదేరి, ఓ రాత్రివేళకు చేరుకున్నారు. బెటాలియన్ కమేండరు గుసేవూ ఆయన కమిస్సారూ గుర్రాలమీద వచ్చేరు. ఆ దూరం నడిచేసరికి బెటాలియన్‌లోని ఎనిమిదివందలమందీ బాగా అలసిపోయేరు. వస్తూనే బారకాసుల్లోపడి నిద్రపోయేరు. మరునాటి వుదయమే మూకయుద్ధాలు ప్రారంభమవుతాయి. ప్రాంతీయ సైన్యం ప్రధాన కార్యాలయంవారు బెటాలియన్‌కు కబురంపేసరికే ఆలస్యమయిపోయింది.

ప్రొద్దుట పరిశీలనకోసం బెటాలియన్‌ను బారులుతీర్చి నిలబెట్టేసరికి దాని స్వరూపమే మారిపోయింది. యూనిఫారాలు, సరికొత్త ఆయుధాలలో వారంతా గుర్తుపట్టలేనంతగా మారిపోయేరు. ఈ బెటాలియన్‌కు మంచి శిక్షణ నిచ్చే

టందుకై గుసేపూ. కోర్సాగిన్ మళ్ళీ ప్రశ్న ఫ్లాను. తమ ప్రశ్న విఫలంకాలేదనీ, ఏమి బలగం పరీక్షకు నిలబడగలదనీ వారిద్దరకూ మంచి విశ్వాసమేవుంది. అధికారుల పరిశీలన ముగిసింది. కవాతు మైదానంలో ఔటాలియన్ నేర్పు ప్రదర్శించబడి మెప్పొందింది. అంతా అయినాక కమేండర్లలో ఒకడు గుర్రంమీదున్న కోర్సాగిన్‌ను చూసి రుసరుస లాడాడు.

"గుర్రమెక్కే దేం? ఔటాలియన్ కమేండర్లూ, కమిస్సార్లూ గుర్రాలమీద వుండే అధికారంచేసు. కజేశాలో గుర్రాన్ని ఎప్పచెప్పేసి కాలినడకన మూకయుద్ధాలలో వచ్చి పాల్గో."

గుర్రం దిగితే తానా మూకయుద్ధాలలో పాల్గొనలేనని కోర్సాగిన్ ఎరుగును. ఆ కాళ్ళవాపుతో ఒక్క కీలోమీటరు దూరంకూడా నడవలేడు. పటకాలు ప్రేలవేసుకొన్న ఈ డబ్బాగాడికి ఆ విషయం చెప్పడం ఎల్లాగ?

"కాలినడకన మూకయుద్ధాలలో పాల్గోలేను."

"ఏం?"

సమాధానం ఇవ్వాలి. తప్పనిసరిఅయి కోర్సాగిన్ నెమ్మదిగా తనస్థితి చెప్పేడు.

"నా కాళ్ళు వాచేయి ఓ వారంరోజులుపాటు నడవడమూ, పరుగులెత్తడమూ నాకు సాధ్యంకాదు. కాని, మీరెవరో తెలుసుకోవచ్చునా, కామేడ్!

"మీ రెజిమెంటుకు సంబంధించిన సైన్యాధికారి పర్యానికి అధ్యక్షుణ్ణి నేను. తెలిసిందా? గుర్రందిగమని మళ్ళీ చెప్తున్నా. అవధ్యుడివై తే సైన్యాలలోకి రాకూడదు."

పావెల్ కొరడాతో మొగానకొట్టినంత బాధపడ్డాడు. కోపంతో వణికిపోయేడు. కాని, గుసేవ్ ఆతనిచేయి గట్టిగా అదిమిపెట్టేడు. ఒక్క క్షణకాలం అభిమానమూ, ఆత్మ సంయమనం మధ్య ఆతనిమనస్సు కొట్టుమిట్టాడిపోయింది. కాని తనమాట సాగలేదని ఒక సైన్యదళంలోంచి మరో సైన్యదళంలోకి మారిన రెడార్మీసైనికుడు కాదిప్పుడు. తానో బెటాలియన్ కమిస్సారు. తనవెనకనే తాను శిక్షణ నిచ్చిన బెటాలియన్ నిలబడివుంది. పై అధికారి ఆదేశాన్ని తాను ధిక్కరించడం వాళ్ళకెంత అలుసుచిక్కుతుంది? మాట్లాడకుండా గుర్రాన్ని దిగేడు. బాధను అణచుకొనే టందుకు పళ్ళుబిగించి బెటాలియన్ కుడిపక్క నడిచేడు.

* * *

చాలరోజులపాటు వాతావరణం చాలబాగుంది. మూక యుద్ధాలు ముగిసిపోవచ్చేయి. అయిదోరోజున సైన్యాలు పెపెటోవ్కా సమీపానికి వచ్చేయి. అక్కడే మూకయుద్ధాలు ముగుస్తాయి. క్లిమెన్టోవిచీ గ్రామంనుంచి బయలుదేరి రైలుస్టేషన్ పట్టుకొనేబాధ్యతను బెరెజ్దోవ్ బెటాలియన్కు వప్పచెప్పేరు.

కోర్చాగిన్కు ఆ ప్రాంతమంతా కొట్టినపిండి. స్టేషనుకు ఏదారినివెడితే సులభంగా చేరుకోవచ్చునో ఆతడు

గుసేవ్‌కు చెప్పేడు. బెటాలియన్ రెండుభాగాలుగా చీలింది. రెండుభాగాలుగా చెరో దిశగా, ఎంతోదూరం చుట్టుతిరిగి వచ్చి వెనుకవైపునుంచి స్టేషన్‌లో జొరబడ్డాగు. ఆ ఎత్తుగడ నంతా అభినందించేరు. బెరెజ్డోవ్ బెటాలియన్ స్టేషన్‌లో తిష్ఠవేసింది. అంతవరకూ స్టేషన్‌ను కాపాడుతున్న పటాలం సగం జనాన్ని కోల్పోయినట్లు నిర్ధారణచేసేరు. ఆ పటాలం స్టేషనుకు ఎదురుగావున్న అడవుల్లోకి తప్పుకొంది.

బెటాలియన్ రెండుభాగాలలోనూ బటి కోర్చాగిన్ అధీనంలోవుంది. అతడు స్టేషన్ చేరగానే తన సైన్యదళం ఎక్కడెక్కడ నిలవబడాలో ఆదేశించేడు. మూడోకంపెనీ కమేండర్‌తోనూ, రాజకీయబోధకుడితోనూ మాట్లాడుతూ వీధిలో నిలబడివుండగా ఒక ఎర్రసైనికుడు పరుగెత్తివచ్చేడు.

"రైల్వే క్రాసింగులవద్ద మరతుపాకుల్ని కాపలా పెట్టేరో లేదో కమేండరు కనుక్కోమన్నారు. పరిశీలనసంఘం వస్తూంది."

పావెలూ, ఆతనితోవున్న కమేండర్లు ఒక క్రాసింగ్ వద్దకు వెళ్ళేరు. రెజిమెంటల్ కమేండరూ, ఆయన అంగరక్షకులూ అప్పటికే అక్కడున్నారు. విజయవంతంగా దాడి జరిపినందుకు ఆయన గుసేవ్‌ను కొనియాడేరు. ఓడిపోయిన బెటాలియన్ ప్రతినిధులుకూడా అక్కడేవున్నారు. తమ స్థితిని సమర్థించుకొనేటందుకు వా రొక్కమాటకూడా ఆడ లేదు. తలలువంచుకుని నిలబడ్డారు.

గుసేవ్ వినయంగా సమాధానం ఇచ్చేడు.

"తుగొప్ప నాదికాదు. కోర్చాగిన్ దారిచూపించేడు. అత డీ ప్రాంతాలవాడే."

సైన్యాధికారి వర్గాధ్యక్షుడు పావెల్ కేసి తిరిగి అప హాస్యమాడేడు.

"అయితే, నువ్వు బాగా పరుగెత్తగలవన్నమాట. గొప్పలోసం గుర్ర మెక్కివన్నమాట. అంతేనా?"

ఇంకా ఏదో అనబోయేడుగాని, కోర్చాగిన్ ముఖం చూసేక మరి నోరు పెగలలేదు.

ఉన్నతాధికారులు వెళ్ళిపోయేక పావెల్, గుసేవ్‌ను పిలిచేడు.

"అతడి పేరేమిటో చెప్పగలవా?"

గుసేవ్ అతని భుజం తట్టేడు.

"ఆ నడుమంత్రంగాడిని గురించి బాధపడకు. అతడి పేరు చుజానిన్. ఒకప్పుడు ఎన్‌సైన్‌గా వుండేవాడు అని జ్ఞాపకం."

ఆ పేరు ఎక్కడో విన్నట్లుంది గాని ఎక్కడవిన్నాడో ఎంతకొట్టుకొన్నా కోర్చాగిన్‌కు జ్ఞాపకంరాలేదు.

* * *

మూకయుద్ధాలు ముగిసేయి. బెటాలియన్‌ను అధికారులు చాల మెచ్చుకున్నారు. అది బెరెజ్డోవ్ తిరిగి వచ్చేసింది. కోర్చాగిన్ జబ్బుగావున్న తల్లిని చూడ్డానికి రెండు మూడురోజులు మెవెటోవ్కాలో ఆగేడు. ఆ రెండురోజు

ల్లోనూ రోజూ పన్నెండుగంటలపాటు ఏకబిగిని ఒళ్ళెరక్కుండా నిద్రపోయేడు. మూడోరోజున ఆర్టెమ్‌ను చూడటానికై రైల్వేయార్డులకు వెళ్ళేడు. బొగచూరి, నల్లగావున్న ఆ భవనంవద్దకు పోయేసరికి అతనిప్రాణం లేచివచ్చింది. బొగ్గు బొగ పీలుస్తూంటే ఎంతో సంతృప్తి అనిపించింది. అతని కష్టమైనచోటు అది. తన కర్తవ్యంత ప్రియమైన దేదో కోల్పోయినట్లు ఆతడు ఎంతో బాధపడ్డాడు. రైలుకూత విని ఎన్నో నెలలయిపోయినట్లు అనిపించింది. ఓడసరంగు చిరకాలం ఇంటివద్ద వుండిపోయినప్పుడు సముద్రంమీద ప్రయాణం కోసం సతమతమైపోయినట్లు ఆతడు తాను బొగ్గువేసిన రోజులూ, ఎలక్ట్రిషియనుగా పనిచేసినరోజులూ తలుచుకొని నిట్టూర్పులు విడిచేడు ఆ ఆలోచనలనుంచి ఎంతోసేపటికి గాని తేరుకోలేకపోయేడు. ఆర్టెమ్ ఇప్పుడు ఫోర్జివద్ద పనిచేస్తున్నాడు. ఆతనితోకూడ పావెల్ లెక్కపెట్టినట్లు మాట్లాడేడు. ఆర్టెమ్ నుదుట ముడతలు కనిపిస్తున్నాయి. ఆతని కిప్పుడిద్దరు పిల్లలు. బాగా ఇబ్బందులు పడుతున్నట్లు ఆ మొగమే చెప్తూంది. కాని, ఆతడేమీ పైకి తేలలేదు.

ఒక గంటసేపు ఇద్దరూ ఒకరిప్రక్క నొకరు కూర్చుని ఏవేవో పనులు చేసేరు. తర్వాత విడిపోయేరు.

రైల్వేక్రాసింగ్‌వద్ద పావెల్ గుర్రాన్ని నిలబెట్టేడు. చాలసేపు స్టేషన్‌వేపు చూస్తూ అక్కడే నిలబడ్డాడు. ఒక్కనిముషంపోయేక గుర్రాన్ని ఒక్కటేసేడు. అది రోడ్డువెంబడే అడవుల్లోంచి గాలప్‌తీసింది.

అడవిలో వెళ్ళడాని కిప్పుడేం భయపడనక్కర్లేదు. బోల్షివిక్కులు పెద్ద బందిపోటుముఠాలన్నీ, చిన్నచిన్న కన్న గాళ్ళనీ అణచివేసేరు. చుట్టుప్రక్కల గ్రామాలప్రజ లిప్పుడు గుండెలమీద చెయ్యివేసుకొని సుఖంగా నిద్రపోగలుగు తున్నారు.

ఒకరోజు మధ్యాహ్నం పొద్దు వాటాలినవేళకు పావెల్ బెరెజ్దోవ్ చేరుకున్నాడు. లిడాపోలెవ్కూఖ్ పరుగెత్తివచ్చి జిల్లాకమిటీ ఆఫీసు ముందు ఆతనికి స్వాగతం ఇచ్చింది.

ఆమె ఆతని భుజంమీద చేయివేసి లోపలికి తీసు కెళ్ళింది.

"సీవు లేకపోతే తోచడంలేదు."

కోటు విప్పి చేతులోకి తీసుకొంటూ పావెల్ ప్రశ్నిం చేడు.

"రజ్వాలిఖిన్ ఏడీ?"

అయిష్టంగానే లిడా సమాధానం యిచ్చింది.

"నాకు తెలియదు.... అన్నట్లు మరిచేను. జ్ఞాపకం వచ్చింది. నీబదులుగా సోషియాలజీమీద పాఠం తాను చెప్తానంటూ పొద్దుటే అన్నాడు. ఆ విషయం తనదేగాని నీదికాదు అన్నాడు."

పావెల్ కిది ఆశ్చర్యమూ, అయిష్టమూకూడా కలి గించింది. ఆతనికి మొదటినుంచీ రజ్వాలిఖిన్‌మీద ఏదో అసంతృప్తివుంది విసుక్కున్నాడు.

"స్కూలులో ఏంగొడవలు తెచ్చిపెడతాడో....."

"ఏమీ ఫర్వాలేదులే. సరేకాని, ఏమిటీ సంగతులు? గ్రుమేవ్కాకుగాని వెళ్ళేవా? అక్కడివాళ్ళు ఏమంటున్నారు?"

కీళ్ళు సలుపుతూంటే సోఫామీద పడుచుకుపడుకొని పావెల్ ఆమెచెప్పిన కబుర్లన్నీ విన్నాడు.

"మొన్న రకిటినాను పార్టీ సభ్యురాలుగాతీసుకొన్నారు. ఆమెకూడా రావడంతో మన హోమబ్స్కీ-సెల్లు మంచి బలంగా తయారయింది. రకిటినా చాల మంచిఅమ్మాయి. ఆమెఅంటే నాకెంతోఇష్టం. ఉపాధ్యాయులుకూడా మన వేపు చేరుతున్నారు. కొందరప్పుడే చేరిపోయేరు."

* * *

పార్టీ జిల్లాకమిటీకి కొత్తగా కార్యదర్శిగావచ్చిన లుచికోవ్తూ, కోర్చాగినూ తరుచుగా సాయంకాలాలప్పుడు లిసిట్సిన్ ఇంటివద్దకలుసుకొంటున్నారు. టేబిల్దగ్గరగా కుర్చీలు లాక్కుని ఇంచుమించు తెల్లవారేవరకూ ముగ్గురూ కలిసి చదువుతున్నారు.

వారు చదువుకొనే గదికి ఆనుకొని ఒడకగది వుంది. లిసిట్సిన్ భార్యా, చెల్లెలూ ఆ గదిలో పడుకొంటారు. తమ చదువువలన వారికి నిద్రాభంగం కలుగకుండేటందుకని రెండు గదులమధ్యవున్న తలుపు బిగించేస్తారు. ఇంక ఎంత సేపు కూర్చున్నా ఫర్వాలేదు. ముగ్గురూ ఏకోపుస్తకంపుచ్చుకొని సన్నగా చదువుకొంటారు. లిసిట్సిన్కు చదువుకోవా

లంలే రాత్రితప్ప మరోవ్యవధిలేదు. అయినా పావెల్ వూళ్లు తిరిగి వచ్చేసరికి మిగిలినవాళ్ళిద్దరూ చాలదూరం చదువుకు పోయేవారు. తాను వారిని కలుసుకొనేటందుకు ఆతడెంతో ఆతురతపడేవాడు.

* * *

ఒకరోజున రాత్రివేళ ఎవరో గ్రిషుట్కా ఖోరోవో దాకాను చంపి పారవేసినట్లు పోరుబ్‌సీకి కబురువచ్చింది. పావెల్ హడావిడిగా గురాలసాలకు పరుగెత్తేడు. మోకాళ్ళ బాధనుకూడా లెక్కచేయలేదు. గుర్రంమీదపడి సరిహద్దుల దిశగా దౌడుతీసేడు.

గ్రామసోవియట్ కార్యాలయంవున్న కుటీరంలో ఒక బల్లమీద సూర్యోస్ చెట్లు రెమ్మలుపరిచి గ్రిషుట్కా శరీరాన్ని వుంచేరు. శవంమీద ఎర్రజెండాకప్పేరు. సరిహద్దు కాపలాదారు ఒకడూ, కామ్‌సోమాల్ ఒకడూ గుమ్మంలో కాపలావున్నారు. అధికారులు వచ్చేవరకూ వాళ్ళు ఎవరినీ లోనకు అడుగుపెట్టనివ్వడంలేదు. కోర్చాగిన్ కుటీరంలో అడుగుపెట్టేడు. శవం ముఖంమీది గుడ్డతొలగించేడు.

శవం ముఖం తెల్లగా మైనంముద్దలావుంది. మరణ బాధతో కవళికలన్నీ వికృతంగావున్నాయి. తల ఒకవైపుగా ఒరిగివుంది. సన్నని ఆయుధంతో కొట్టేరుకాబోలు తలమీద లోతైన గాయం కనబడుతూంది.

ఆ యువకుడి ప్రాణాలు తీసినవాళ్ళెవరో? తల్లికాతడొక్కడే బిడ్డడు. తండ్రి మిల్లులో పనిచేసేవాడు. తర్వాత

బీదరైతుకమిటీకి సభ్యుడయ్యాడు. విప్లవకాలంలో యుద్ధంలో చచ్చిపోయేడు. అనాటినుంచీ భర్తని తన వీరపురుషుడిగానే ప్రాణంపెట్టుకుని జీవిస్తూంది.

కొడుకు చచ్చిపోయినవార్త విన్నాక ఆమె మరి లేవలేదు. ఇరుగుపొరుగులు ఆమెను పూరించడానికై సతమతమవుతున్నారు. అక్కడ కటీరంలో కొడుకు నిర్జీవంగా పడివున్నాడు. తనను కొట్టింది ఎవరోకూడా చెప్పలేదు.

గ్రీషుటాకును చంపినవార్తతో గ్రామం అంతా అట్టుడికినట్లయిపోయింది. కామ్‌సోమాల్ నాయకుడుగా, బీదరైతుల ప్రయోజనాల రక్షకుడుగా ఆతడు గ్రామంలో చాలమందికి ప్రేమపాత్రుడయ్యేడు.

ఆవార్తవిని నికితినా వీళ్ళూ కూస్సంది. కోర్చాగిన్ గదిలోకి వచ్చినప్పుకూడా ఆమె తలఎత్తలేదు.

ఆతడామె ప్రక్కనేవున్న కుర్చీలో చదికిలబడ్డాడు.

"నికితినా! ఇలనిని చంపింది ఎవరంటావు?"

"మిల్లువాళ్ళే అయివుంటారు. దొంగవ్యాపారులకి పక్కబల్లెంలా వున్నాడేమో, వాళ్ళే చంపేసివుంటారు."

* * *

ఖోరోవోద్దో అంత్యక్రియలకి రెండు గ్రామాలవాళ్లు హాజరయ్యేరు. కోర్చాగిన్ తన జెటూలియన్‌ను తీసుకొచ్చేడు. తమ కామ్రేడ్‌కు ఆఖరివీడ్కోలు నిచ్చేటందుకై కామ్‌సోమాల్‌లు అందరూవచ్చేరు. గావ్రిలోవ్ రెండువందల

యేభయిమంది సరిహద్దు రక్షకుల్ని తీసుకుని గ్రామంమధ్య నున్న చౌకలో హాజరయ్యేసరికి మిలిటరీ బ్యాండు చరమ గీతాల నాలాపిస్తూంటే, ఎర్రజెండాలు కప్పిన గ్రిషుట్కా శవపేటికను చౌకలోకి తీసుకొచ్చేరు. అంతర్యుద్ధకాలంలో వీరమరణం పొందిన యోధుల సమాధులప్రక్కనే సమాధి తీసేరు. శవపేటికను దానిలో సమాధిచేసేరు.

గ్రిషుట్కా మరణంతో గ్రామంలోని బీదప్రజ ఏక మయ్యేరు. వ్యవసాయ కూలీలూ, బీదరైతులూ కామ్సో మాల్‌ను బలపరుస్తామని ప్రతిజ్ఞలుచేసేరు. సమాధివద్ద జరి గిన సభలో చాలామంది వుపన్యసించేరు. అందరూకూడ హంతకుల్ని పట్టి శిక్షించాలనే వ్యగ్రతను ప్రదర్శించేరు. వారిని లాక్కునివచ్చి గ్రిషుట్కా సమాధివద్దనే విచారణ జరిపి శిక్షించాలన్నారు.

మూడుమార్లు తుపాకులు గర్జించేయి. అప్పుడే విరు చుకువచ్చిన సూర్యోదయకాంతులు సమాధిమీద పరిచేరు. ఆ రోజునే సాయంకాలం కామ్సోమాల్ సెల్లుసమావేశంఅయి రకిటినాను కొత్తకార్యదర్శిగా ఎన్నుకొంది. గూఢచారిదళం సరిహద్దుశాఖనుంచి కోర్యాగిన్‌కు కబురందింది. హంతకుల జాడలు దొరికేయి!

ఒకవారం పోయేక జిల్లాసోవియట్ల రెండో మహాసభ పట్టణంలోని సినీమాహాలులో జరిగింది. దానిలో లిసిట్సిన్ వుపన్యసించేడు.

"కామ్రేడ్స్! గతసంవత్సరం ఈ జిల్లాలో మనం చాలాపనిచేయగలిగేం. జిల్లాలో సోవియట్‌పాలన దృఢ

పడింది. బండెపోట్లని నిర్మూలించేం. రహస్య వర్తకుల్ని తుడిచిపెట్టేసేం. పల్లెల్లో బీదగొత్తుల సంఘాలు ఏర్పడ్డాయి. వీడాదికితంకంటే ఈవేళ కామ్‌సోమూల్ సంస్థ పదింతలు బలంగావుంది. పార్టీ నిర్మాణం వ్యాపించింది. ఈమధ్యనే పోదుబ్‌స్కీలో కులక్‌లు కామ్రేడ్ భోరోవోవ్‌ను చంపేసేరు. మిల్లుయజమానీ, అతని అల్లుడూ ఈ హత్యచేసేరని బయటపడింది. వాళ్ళని అరెస్టుచేసేరు. కొద్దిరోజుల్లో గుబెర్నియా కోర్టులో విచారిస్తారు. సాంతకులకు మరణశిక్ష విధించాలని కోరుతూ అనేక గ్రామాలనుంచి వచ్చిన ప్రతినిధులు మహాసభకు తీర్మానాలు పంపేరు."

సభలో హర్షధ్వనులు చెలరేగేయి.

"సోవియట్ ప్రభుత్వ శత్రువులు... ...ముర్దాబాద్."

లిడావోలెవ్‌ూఖ్ ఒక గుమ్మంవద్దకువచ్చి వేదికపై నున్న పావెల్‌ను సంజ్ఞచేసి పిలిచింది.

బయటకు రాగానే ఆమె ఒక కవరు నాతని కందించింది. దానిపై 'అర్జంటు' అని వ్రాసివుంది. చింపేడు.

"కామ్‌సోమూల్ బెరెజ్డోవ్ జిల్లాకమిటీకి.

జిల్లాపార్టీకి ఒక ప్రతి పంపడంఅయింది... ...

కామ్రేడ్ కోర్చాగిన్‌ను జిల్లానుంచి రప్పించి గుబెర్నియాకమిటీలో కామ్‌సోమూల్ సంస్థల బాధ్యతలను వప్పచెప్పాలని గుబెర్నియాకమిటీ తీర్మానించింది."

గతసంవత్సరం అంతా తాను పనిచేసిన జిల్లానుంచి పావెల్ సెలవుతీసుకొన్నాడు. అతడు వెళ్ళిపోయేముందు

పార్టీ జిల్లాకమిటీ సమావేశం జరిగింది. ఆ సమావేశంలో చర్చనీయాంశాలు రెండే. (1) కామ్రేడ్ గోర్ఖాగిన్‌కు పార్టీసభ్యత్వం ఇవ్వడం, (2) కామ్‌సోమాల్ జిల్లాకమిటీ కార్యదర్శిపదవినుంచి ఆయనను విముదలచేసినట్లు పత్రాన్ని ఆమోదించడం.

పావెల్‌ను లిసిట్సిన్, లిడాలు విముదలేక విడిచేరు. కరచాలనం చేసేరు. కౌగలించుకొన్నారు. ఆత డెక్కిన గుర్రం వాళ్ళ వాకిట్లోంచి రోడ్డుమీది కెక్కుతున్నప్పుడు వీడ్కోలునిస్తూ ఒక డజన్ రివాల్వర్లు నినదించేయి.

ప్రకరణం 5

వెహోటాస్లు లాగలేక గుర్రపుగుర్రమంటూంటే అతి కష్టంగా ట్రామ్‌కారు ఫుండుక్లుయేక్ గుట్ట ఎక్కింది ఓపెరా భవనంవద్ద దాంట్లోంచి చాలమంది యువకులు దిగిపోయేరు. తర్వాత అది ముందుకుపోయింది.

"ఇప్పటికే ఆలస్యమైంది. నడవండి చూస్తారేం?"– అని పాంక్రాటోవ్ తోడివాళ్ళని తొందరచేసేడు.

నాటకశాల గుమ్మంలో ఓకునేవ్ వాళ్ళని కలుసుకున్నాడు.

"జెంకా! మూడేళ్ళక్రితం మనం యిక్కడికి వచ్చినప్పుడుకూడా ఇవే పరిస్థితులు. జ్ఞాపకంవుందా? ఆనాడు 'కార్మిక ప్రతిఘటన' సంఘంఅంటూ దుబాలా వచ్చేడు. పెద్ద సభజరిగింది. మళ్ళీ ఈవేళరాత్రి వాడితో కుస్తీ పట్ట వలసివస్తుంది."

గుమ్మంలో ప్యాసులు చూపించి అందరూ హాలులో అడుగుపెట్టేరు.

"అదేచోట,అదేచరిత్ర పునరావృత్తం అవుతూంది." అన్నాడు ఓకునేవ్‌కు సమాధానంగా పాంక్రాటోవ్.

నాలుగుమూలలనుంచి "ఊశ్! ఊశ్!" మని విన బడడంతోనే ఆ మిత్రవర్గం మాటలు కట్టిపెట్టేసు. అప్పటి కప్పుడే మహాసభ సాయంకాల సమావేశం ప్రారంభమైంది. కనక వారంతా ఎవరికిదగ్గరగా ఏసీటువుంటే దాంట్లో చది కిలబడ్డారు. వాళ్ళు వెళ్ళేసరికి ఒకయువతి వేదికమీద ఉప న్యాసం ఇస్తూంది.

"వేళకొచ్చాం. ఆవిడ చెప్తూంది, వినూ"—అంటూ పాంక్రాటోవ్ చిన్నగా అంటూ పక్కనున్న ఓకునేవ్‌ను పొడిచేడు.

"... ... ఈవిషయాన్ని చర్చించడానికై మనం చాల కాలం వ్యయపరిచేం. ఎంతో ఓపికగా చర్చించేంకూడాను. ఈ చర్చలో మనకు చాలసంగతులు తెలిసివచ్చేయి. మన నిర్మాణంలో ట్రూట్‌స్కీ అనుచరులకు ఓటమి సిద్ధించింది. అది చాల సంతోషకరం. మా మాట నెవ్వరూ వినకైనా లేదని వారు చెప్పలేదు. వారికి తమ అభిప్రాయాలు చెప్ప డానికి పూర్తిఅవకాశం ఇచ్చేం. నిజంచెప్పాలంటే వారికి మనం కలిగించిన అవకాశాల్ని దుర్వినియోగం చేసేరు. అనేకవిధాల పార్టీశిక్షణను మీరి ప్రవర్తించేరు."

తాల్యా మంచి వుద్రేకంలో మాట్లాడుతూంది. కళ్ళ మీదికి పడుతున్న జుట్టును మాటిమాటికీ వెనక్కు తోయ డంలోనే ఆమె వుద్యోగం కనబడుతూంది.

"జిల్లాలనుంచి వచ్చిన కామ్రేడ్స్ చాలమంది ఇక్కడ మాట్లాడేరు. ట్రూట్‌స్కీవాదులు అనుసరిస్తున్న పద్ధతులు

ఏలావుంటున్నాయో చాలామందరూ చెప్పేరు. సిటీపార్టీ మహా సభలో వారు తమ అభిప్రాయాన్ని చెప్పుకోనేటందుకు అవకాశం కలిగించాలనే ఆభిప్రాయంతోనే జిల్లాసంఘాలు వారి సిక్కు డికి బుద్ధిపూర్వకంగా పంపించేయి. ఆ అవకాశాన్ని వారు పూర్తిగా వుపయోగించుకోలేకపోతే అ లోపం మనది కాదు. జిల్లాలోనూ తమరిని సమర్థించేవారు లేకపోవడంతో కొంత జ్ఞానోదయం అయిందేమోమరి. సభలో ఒక్కరూ లేవడంలేదు. నిన్నటి వాగుడు ఈవేళ రావడం లేదు."

తలుపువేపు మూలలోంచి కఠోరస్వరం వినిపించింది.

"మీ మింకా చెప్పవలసింది చాలావుంది."

తాల్యా ఆ ధ్వని వినవచ్చినవేపు చూసింది.

"అల్లాగే, దుబావా! రా, మాట్లాడు. వింటాం."

దుబావా ఆమెవంక కొరకొరా చూసేడు.

"సమయంవచ్చినప్పుడు మాట్లాడుతానులే."

తన స్వంతజిల్లాలోనే మొన్నటిరోజున తనకు కలిగిన పరాభవం గుర్తువచ్చి అతని మనస్సు మెరమెరలాడింది.

సభలో గుసగుసలు వినిపించేయి. ఉండబట్టలేక పాంక్రాటోవ్ ఒక్కకేక పెట్టేడు.

"పార్టీని ఇంకోవూపు వూపుదామనుకుంటున్నావేం?"

దుబావా ఆ కంఠస్వరాన్ని గుర్తుపట్టేడు. కాని, వెను తిరిగిచూడలేదు. పెదవులు కరుచుకొని, తలవంచుకున్నాడు.

తాల్యా మళ్ళీ ప్రారంభించింది.

"ట్రాట్‌స్కీవాదులు పార్టీశిక్షణను ఏలా ధిక్కరిస్తున్నారో దుబానా వ్యవహరించూస్తే చాలు అర్థం అవుతుంది. కామ్‌సోమాల్ సంస్థలో అతడు చాలకాలంవున్నాడు. మనలో చాలామందికి అతడు తెలుసు. ముఖ్యంగా ఆయుధాల ఫ్యాక్టరీలో పనిచేసేవాళ్ళకి బాగా తెలుసు. అతడు ఖారోక్వ్ కమ్యూనిస్టు విశ్వవిద్యాలయంలో చదువుతున్నాడు. అయినా మూడువారాలుగా అతడిక్కడే షుమ్‌స్కీతో కాలక్షేపం చేస్తున్నాడు. యూనివర్సిటీలో పాఠాలు జరుగుతున్న కాలంలో వాళ్ళేపనిమీదవచ్చేరు? పట్టణంలోని ప్రతిపేట లోనూ వాళ్ళు సభలుపెట్టేరు. కొద్దిరోజులనుంచి షుమ్‌స్కీ తిక్కతిరిగినట్లు తోస్తూంది. వీళ్ళ నిక్కడికి పంపిందెవరు? వీళ్ళకితోడు ఇతర సంస్థలనుంచి అనేకమంది ట్రాట్‌స్కీవాదులు వచ్చిచేరేరు. వాళ్ళంతా ఏదో ఒకప్పుడు ఇక్కడ పనిచేసినవాళ్ళే. వారంతా ఇక్కడ పార్టీలో గందరగోళం పుట్టించాలని వచ్చేరు. వీళ్ళంతా ఎక్కడున్నారో, ఏంచేస్తున్నారో వాళ్ళు సభ్యులుగావున్న పార్టీశాఖలకు తెలుసునా? తెలియదనే నా వుద్దేశం."

ట్రాట్‌స్కీవాదులు ముందుకువచ్చి తమ పొరపాట్లు నంగీకరిస్తారని సభవారు ఆశించేరు. వారువచ్చి తమ తప్పు పంథాను ఒప్పుకోవలసిందంటూ తాల్యా విజ్ఞప్తిచేసింది. వాళ్ళువస్తారనే ఆమె ఆశ. ముఖాముఖి మాట్లాడుకుంటున్నట్లే ఆమె వారికి విజ్ఞప్తిచేసింది.

"మూడేళ్ళ క్రితం 'కార్మిక ప్రభుత్వం' స్థాపించటం ద్వారా ఈ దాడులన్నింటికీ మార్గం సుగమం చేసింది. జ్ఞాపకం వుందా? ఆనాడతడు ఏమన్నాడు? "పార్టీ పక్షాన నేనన్నమాట కింద పెట్టను." అని. మూడేళ్ళలోపున అతను చేసిన దేమిటి? మనుషులిద్దరినీ చెప్పుతున్నా మంటూ పార్టీ పక్షాన వేటువాడేసేడు, ఇంకా ఏదో చెప్పాలిపెట్టడన్నవట. దాని అర్థం ఏమిటి? ఆతనూ, అతనిమిత్రులూ ఇంతవరకు చేసిన దాంతో తృప్తిపడలేదన్నమాట, ఇంకా కరవాయి మిగిలిందన్నమాట."

సభలో వెనకనున్నవారెవరో కేకవేసేరు:

"ప్రధానమంత్రి ఆ వెకిలిమాటను సంగతేమిటో చెప్పమనండి, వాళ్ళ వాచాలతనానికిముగింపు ఉంటుంది."

నాలుగువేపులనుంచీ చిరాకుపడడం వినబడింది.

"ఇప్పుడా వేళాకోళాలు?"

"పార్టీమీద యుద్ధంమాత్రమేనో లేదో స్పష్టంగా అడగండి."

"పార్టీ వ్యతిరేక ప్రకటన వ్రాసిందెవరో చెప్పమనండి."

అంతకంతకి ఆవేశాలు ఎక్కువౌతున్నాయి. జనాన్ని పూర్తుగోబెట్టడానికై అధ్యక్షుడు ఒకే మొయినిగంట కొడుతున్నాడు. ఆగొడవలో వాల్యాంశాలు ఎవరికీ వినబడ్డంలేదు. చాలసేపటివరకూ గంద్రగోళం తగ్గలేదు. తగ్గినాక ఆమె మరల ప్రారంభించింది.

పేటలలోని కామ్రేడ్స్ వ్రాస్తున్న వుత్తరాల్ని చూస్తే వారంతా మనతో నేవున్నట్లు కనబడుతూంది. అదో సంతోషకర విషయం మనకొచ్చిన ఒక వుత్తరంలో ముఖ్యభాగం చదువుతా వినండి. దీనిని వ్రాసింది ఓల్గాయరెనేవా. ఇక్కడున్న వారిలో చాలమందికి ఆమె తెలుసు. కామ్సోమాల్ ప్రాంతీయ కమిటీ ఆర్గనైజేషనల్ శాఖ బాధ్యురాలుగా ఆమె పనిచేస్తూంది."

తనఎదట బల్లమీదవున్న ఫైల్‌లోంచి ఆమె ఒక కాగితంతీసి పైనుంచి క్రిందికంటా ఒక్కమారు చూసింది.

"మిగిలిన పనులన్నీ ఆగిపోయేయి. పేటలలో ట్రూట్స్కీ వాదులు ఇదివరకెన్నడూ లేనంత అసహ్యకరమైన విధంగా దుమారం లేపుతున్నారు. దానితో బ్యూరోసభ్యులంతా నాలుగురోజులుగా పేటలకే చేరవలసివచ్చింది. నిన్ననో ఘటనజరిగింది. దానితో పార్టీ పార్టీ అంతా ఉడికిపోయింది. నగరంలోవున్న సెల్లులు వేటిలోనూ తమకు మెజార్టీ లేకపోవడంతో, ప్రతిఘటనవారు తమ జనాన్నందర్నీ చేర్చుకొని ప్రాంతీయ సైనికశాఖలోని పార్టీశాఖను ఆక్రమించాలని ప్రయత్నించేరు. ప్రాంతీయ విద్యాశాఖలోనూ, ప్రాంతీయ గ్రంథాలీకా సంఘంలోనూ పనిచేస్తున్న కమ్యూనిస్టులుకూడా ఆ పార్టీ శాఖ క్రిందనేవున్నారు. దానిలోవున్నది నలభయి రెండుమంది. అక్కడికి ట్రూట్స్కీవాదులంతా పోగయ్యేరు. పార్టీ వ్యతిరేక వుపన్యాసాలు గుప్పేసేరు. సైనికశాఖసభ్యుల్లో ఒకడు బయటపడి ''పార్టీ వాళ్ళు మేము చెప్పినట్లు వినకపోతే

తన్నేస్తా''అన్నాడు. ఆమాటకు ప్రతిఘటనజనం అంతా హర్షధ్వనులుచేసేరు. అప్పుడు కోర్చాగిన్ లేచేడు. ''ఆ ఘాసిస్టు బెదిరింపులకి హర్షం తెలుపుతున్నారే. మీరూ పార్టీ సభ్యులేనా?''—అన్నాడు. కాని వాళ్ళు ఎంతగొడవచేసేరని? ఒకటే కేకలు. బల్లలుగుద్దడం. కుర్చీలు బరబరలాడించడం. ఆతనిమాటలు సాగనిస్తేగా? ఈ అల్లరి చూసేసరికి పార్టీశాఖ సభ్యులందరికీ అసహ్యం వేసింది. కోర్చాగిన్‌ను మాట్లాడనివ్వాలన్నారు. కాని, ఆతడు మాట్లాడడానికి ప్రయత్నిస్తే గోల ప్రారంభమయింది. కోర్చాగిన్ గర్జించేడు. ''ఇదన్న మాట మీరుచెప్పే ప్రజాతంత్రం అంటే. మీరు ఎన్ని అరచినాసరే నే మాట్లాడతీరుతా.'' చాలమంది ఆతనిమీదపడి వేదికనుంచి లాగివేయబోయేరు. పెద్ద గందరగోళం జరిగింది. ఆతడు మానలేదు. వాళ్ళని తోసేసి వుపన్యాసం సాగించేడు. కాని వాళ్ళు చాలమంది బాగయి, ఆతనిని ఈడ్చుకుపోయేరు. మెట్లమీంచి తోసేసేరు. ఎవడో భటాచోర్ ఆతనిముఖం మీద కొట్టి గాయపరిచేడు. తర్వాత ఇంక ఒక్కడుకూడా మిగలకుండా పార్టీశాఖ సభ్యులంతా వెళ్ళిపోయేరు. ఈ ఘటనతో వాళ్ళకళ్ళు విడివడ్డాయి.

తాల్యా వేదిక దిగింది.

* * *

గుబెన్నెయా పార్టీకమిటీకి సంబంధించిన ప్రచారశాఖ పనిని సెగాల్ రెండు నెలలనుంచి చూస్తున్నాడు. ఆతడు కూడా సభలో అధ్యక్షవర్గంలోవున్నాడు. తోకరేవ్ ప్రక్కనే

కూర్చుని ప్రతినిధుల వ్యాఖ్యానాలన్నీ బహుశ్రద్ధగా వింటున్నాడు. ఆ నిమిషంనుంచీ కామ్రేడ్ సోమాల్‌లో పనిచేస్తున్న యువకులే సభలో మాట్లాడేరు.

"ఈ కొద్దిపిళ్ళలూ ఎంతటివాళ్ళయ్యేరో..." అనుకొన్నాడు, అతడా వ్యాఖ్యానాలు వింటూ.

"ప్రతిఘటనవాళ్ళకి అరికాళ్ళకింద మంటలు పెడుతున్నారు. అసలు వాళ్ళింకా రంగంలోదిగలేదు. ట్రాట్స్కీవాదులనీ ఈ బుద్ధిలేని పట్టేస్తున్నారు." – అన్నాడు సెమ్మదిగా తోకరెవ్‌తో.

తుష్తా హడావిడిగా వేదికనెక్కేడు. ఆతడు వస్తూంటేనే సభలో నవ్వులూ, వెక్కిరింతలూ బయలుదేరేయి. ఆ అవహేళనకు అసమ్మతి పెలిపేటందుకు ఆతడు అధ్యక్ష వర్గంవేపు చూసేడు. ఇంతలోనే గంద్రగోళం ఆగిపోయింది.

"ఇక్కడెవరో నన్ను కాలజ్ఞాని అన్నారు. మెజార్టీ కామ్రేడ్సు నా రాజకీయాభిప్రాయాల్ని గౌరవించే పద్ధతి అదన్నమాట..."

సభ అంతా పక్కున నవ్వింది. తుష్తా అధ్యక్షుడికి విన్నవించుకొన్నాడు.

"మీరు నవ్వొచ్చు. కాని నే చెప్తున్నా వినండి. యువకులు బరామీటరులాంటి వాళ్ళని లెనిన్ బోలెడన్నిసార్లు అన్నాడు."

ఊన్నట్లుండి సభ అంతా నిశ్శబ్దం అయింది.

సభలో ఒకమూలనుంచి ఎవరో ప్రశ్నించేరు.

''లెనిన్ ఏమన్నాడు ?

తుఫ్తాకు హుషారు పుట్టింది.

''అక్టోబరు విప్లవానికి ప్రయత్నాలు జరుగుతున్న ప్పుడు పట్టుబడగల కార్మికోద్యమనాయకుల్ని సమీకరించమనీ, వారికి ఆయుధాలనివ్వమనీ, నౌకాసైనికులతోచేర్చి మంచి కీలకస్థానాలకు పంపమనీ లెనిన్‌చెప్పేడు. ఆయన చెప్పిన మాటలు చదవమంటారా ? ఇట్లాంటివాటిని ప్రాసిపెట్టు కొంటూంటాను.''

తుఫ్తా తన పోర్టుఫోలియో వెతకడం ప్రారంభించేడు.

''బాధపడకు. మాకు తెలుసునులే.''

''కాని, ఐక్యతగురించి ఆయనేంప్రాసేడు ?''

''వెనకటి కామ్రేడ్స్‌కీ, కొత్త కామ్రేడ్స్‌కీ లెనిన్ పోటీపెట్టేడా ?''

తుఫ్తా ఈ ప్రశ్నలమధ్య తాను చెప్పున్న దేమిటో మరిచిపోయేడు.

''యురెసేవా ప్రాసిన వుత్తరాన్ని ఒకదానిని తాల్యా లగూటినా ఇప్పుడు చదివింది. వాదప్రతివాదాలలో ఎక్క డన్నా కాస్త అతిగాపోతే దానికిల్లా సమాధానం ఇవ్వవల సిందంటే సాధ్యమా ?''

షుమ్‌స్కీ- ప్రక్కనేకూర్చున్న త్వెతాయేవ్ చికాకు పడ్డాడు.

"చనటపీనుగ..."

షుమేస్కీ– నెమ్మదిగానే సమాధానం ఇచ్చేడు.

"ఈ వెధవపీనుగ మనపనికాస్తా పాడుచేసి కూర్చునేలా వున్నాడు."

తుప్తా పెద్దగొంతుతో అరుస్తున్నాడు.

"అధికసంఖ్యలోవున్న మీరంతా ముగ్గా కట్టగాలేనిది మేం కడితే వచ్చిందా?"

సభలో గగ్గోలు బయలుదేరింది. నలుమూలలనుంచి కుపిత కంఠాలు గర్జించేయి.

"అంటే మళ్ళీ బోల్షివిక్, మెన్షెవిక్ భేదాలా?"

"రష్యన్ కమ్యూనిస్టుపార్టీ పార్లమెంటులాంటిదేం కాదు."

"మ్యాస్కోనుంచి మాగ్నిటోగ్ దాకా అందరికీ వీళ్లు పూజచేస్తున్నారు."

తుప్తా నిరాశతో చేతులు పైకెత్తి ఝాడించేడు. మళ్ళీ గలగలా మాట్లాడేడు.

"గ్రూపులు కట్టేటందుకు మనకు అధికారంవుండాలి. లేకుంటే భిన్నాభిప్రాయాలు కలిగివుండడం ఏలాగ? మంచి కట్టుబాటుగా పనిచేస్తున్న అధికసంఖ్యాక ముఠాతో పోరాడేటందుకు మరోవిధంగా అయితే అవకాశం ఏముంటుంది?"

మరల అల్లకల్లోలం ప్రారంభమయింది. పాంక్రాటోవ్ లేచి ఒక్కకేక పెట్టేడు.

"మాట్లాడనివ్వండి. ఏంచెప్తాడో వినిదాం. ఇతరులు దాచిపెట్టాలనుకొన్నవి ప్రస్తావన చెయిపడేస్తాడు."

సభ అంతా నిశ్శబ్దమయింది. తాను చెప్పవలసిదేదో చెప్పేసేనని తుష్తాకు అర్థమయింది మనస్సులో ఆలోచనలన్నీ కలగుండుపడ్డాయి. నాలుగుమాటల్లో తన ప్రసంగం ముగించేసేడు.

"మమ్మల్ని పార్టీలోంచి బహిష్కరించవచ్చు. గెంటెయ్యవచ్చు. అల్లాంటిపని అప్పుడే ప్రారంభమయింది కూడా. కామ్‌నోమాల్ గుబెర్నియా కమిటీనుంచి నన్ను పంపేసేరుకదా? కానీండి. ఎవరుచెప్పింది సరియైనదో త్వరలోనే తెలుస్తుంది."

తుష్తా వేదికదిగి వచ్చేసేడు.

ట్వెర్‌తాయేవ్ ఒక చీటీవ్రాసి దుబావాకు పంపేడు.

"మిత్రో! నువ్వుహోయిమాట్లాడు. అంతమాత్రంచేత పరిస్థితులు చక్కబడతాయనుకోను. కథ అడ్డంతిరుగుతూంది. తుష్తా పాడుచేసినవరకేనా సరిదిద్దుకోవాలి. వాడిదో మట్టి బుర్ర. గవ్వలడబ్బా!"

దుబావా మాట్లాడుతానన్నాడు. వెంటనే అంగీకరించేరు.

అతడు వేదికపైకి వస్తూంటే సభ నిశ్శబ్దంగా ఎదురు చూసింది. సాధారణంగా ఉపన్యాసకులు ప్రారంభించబోయే ముందు సభ ఆవిధంగా నిశ్శబ్దంగావుండడం మామూలే. కాని దుబావా విషయంలో అది అయిష్టప్రకటనేతప్ప వేరు

కాదు. సెల్లుమోటింగులలో అతడుచూపిన ఆవేశం ఈరోజున చల్లారిపోయింది. రోజురోజుకీ వుత్సాహం సన్నగిల్లింది. వెన కటి మిత్రులందరూ గట్టిగా చీవాట్లుపెట్టేసరికి నెత్తిన నీళ్ళు పోసినట్లయింది. ఇంక మిగిలిందల్లా దురహంకారం. మన మాట చెల్ల లేదేయనే పట్టుదల. దానితో కసిపుట్టింది. తనది తప్పని వొప్పుకోవడానికి సిద్ధం కావడంలేదు. సభలో ఎక్కువ మందిని ఇంకా దూరం చేసుకొంటానేమోనన్న భయం వొకటున్నా మాట్లాడెయ్యాలనే నిశ్చయించుకొన్నాడు. ఆతని కంఠంలో వుత్సాహం లేకపోయినా విస్పష్టంగా వినిపించింది.

"నామాటకు అడ్డురావద్దు. గోలచేసి గంద్రగోళపరచవద్దు. ఏంచెప్పినా లాభంలేదని నాకు తెలుసు. అయినా మా అభిప్రాయాలుచెప్తా. చాలమంది మీపక్షానేవున్నారు."

ఆతడు మాట్లాడి ముగించేడు. సభలో పెద్దబాంబు పగిలినట్లయింది. నాలుగుమూలలనుంచీ కోపావేశంతో కేకలు వినిపించేయి. ఒక్కొక్కమాట ఆతనికి కొరడాదెబ్బలా తగులుతూంది.

"సిగ్గులేదూ."

"వీచీకోరులు ముద్దాఖాద్"

"ఈపాటికి చాలించు."

నాలుగువేపులనుంచీ నలుగురూ అపహాస్యం చేస్తూంటే దుఃఖావా తనచోటికిపోయి కూర్చున్నాడు. ఆనవ్వులతో అతడి వ్యవహారం కడ అంటింది. వాళ్ళు అతనిమీద కేకలు

వెట్టి, గంద్రగోళంచేస్తే అరెస్టుచేయిస్తామని అనుకొనివుండేవాడు కాదు. అవస్వరంలో పాలుపొందిన వటుకుని అవహేళనచేసి వట్లు ఆతనిని ఉల్లసింపచేస్తారు.

అధ్యక్షుడు తరవాత మాట్లాడేవారిని పిలిచేడు.

"షుమేస్కీ మాట్లాడుతాడు."

షుమేస్కీ లేచేడు.

"నేను మాట్లాడబోవడంలేదు."

పాంక్రాటోవ్ గర్జన వినిపించింది.

"నన్ను మాట్లాడనివ్వండి."

అతడు మహాకోపంతో వుడికిపోతున్నాడని ఆ కంఠ స్వారాన్ని పట్టి దుబావా గ్రహించేడు. చాల నొప్పికలిగినప్పుడాతని గొంతు ఆలాగేవుంటుంది. ఆ పొడుగుపాటి బలిష్ట విగ్రహం గబగబా అడుగులువేస్తూ వేదికవేపు నడిచివస్తూంటే దుబావా మొగం ముడుచుకొన్నాడు. పాంక్రాటోవ్ చెప్పబోయేది అతడికి తెలుసును. రెండురోజులక్రితం సోలోమెంకాలోవున్న తన పాత మిత్రులతో అతడు మాట్లాడేడు. వాళ్ళంతా 'ప్రతిఘటన' నుంచి లేచిరమ్మని తనకు ఎన్నో చెప్పేరు. త్స్వెతాయేవ్తూ, షుమేస్కీమాత్రం తనపట్టున నిలబడ్డారు. అంతా తోకరేవ్ బసలో కలుసుకొన్నారు. పాంక్రాటోవ్, టకునేవ్, తాల్యా, వోలింట్సేవ్, జెలెనోవా, స్తారోవెరోవ్, ఆర్త్యుఖిన్‌లు అక్కడున్నారు. పార్టీలో పేచీలు తీసుకురావద్దని ఎవరు ఎన్నిచెప్పినా దుబావా వినిపించుకోలేదు. చర్చలు సడుస్తూండగా త్స్వెతాయేవ్‌ను తీసుకుని

లేనిపోయేదను. దాని అర్థం స్పష్టమే. తనతప్పను అతడు మార్పుకోగలచలేదన్నమాట. షుమ్‌స్కీ వెళ్ళిపోలేదు.ఆగేదు. అతడీప్పుడు తానేమీ మాట్లాడవలచడంలేదన్నాడు. "కలేజా లేని పుస్తకాలపురుగు. వీడని దిగిపోకేసేరన్నమాట—" అనుకొన్నాడు దుబావా. అతని కెంతో కోపంగావుంది. ఈ వేచీలో మిత్రులందరూ దూరంఅవుతున్నారు. యూని వర్సిటీలో జార్యూతో చెడింది. తమకు సంభయ్యాసమందీ చేసిన ప్రకటనను అతడు పార్టీ బ్యూరో సమావేశంలో సునిశితంగా విమర్శించేదు. తర్వాత వేచీ ముదిరింది. ఇంక మాటలుకూడా లేకుండాపోయేయి. అటుతర్వాత అతడు చాలమార్లు అన్నాను చూడ్డానికి వచ్చేడు. దుబావా అన్నాలకు ఏడాదిక్రితం చెళ్ళయింది. కాని, ఇప్పుడు ఇద్దరూ వేరు వేరుగానే వుంటున్నారు. ఆమెకీ తనకూ అభిప్రాయాలు కలవలేదు. అసలే అంతంతగావున్న తమ యిద్దరిమధ్యా సంబంధం జార్యూ రాకతో మరింత బెడిసింది. ఆమెమీద తనకేమీ అనుమానంలేదు. అతనమీద ఈర్ష్యాలేదు. ఐనా తామున్న పరిస్థితుల్లో జార్యూవచ్చి అన్నాను చూసిపోతూండడం అతని కెంతో కోపంగావుంది, జార్యూతో స్నేహం మానమని అతడు చెప్పేదు. ఆమె కంయ్యమంది. దానితో తమ యిద్దరిమధ్యా మరింత చెడింది. ఆమెతో చెప్పనేనా చెప్పకుండా అతడీ సభకోసం లేచివచ్చేడు.

పాంక్రాటోవ్ గొంతు అతని ఆలోచనలను చెదర గొట్టింది.

"కామ్రేడ్స్!"

పాంక్రాటోవ్ సహాయకి వేదిక చివరకంటూ వచ్చి నిల బడి తన వ్యవహారం ప్రారంభించేడు.

"ఇక్కడికి తొమ్మిదినెలలుగుంచి 'ప్రతిఘటన' వారి ఉపన్యాసాలు వింటున్నాం. ఒక్క-విషయం చెప్పడం అవ సరం. తోటి విప్లవకారుల్లాగా, సహచరుల్లాగా వారు ప్రవ ర్తించలేదు. శత్రుత్వంతోటో, కసితోటో, తిట్లుతోటుతనంతోటో మాట్లాడేరు. కేవలం తిట్లుతోటుతనం మాత్రమే చేసేరు. బోల్షె విక్కులు పార్టీలో చొచ్చుకొని ఇప్పటికి నవలంబిస్తున్నా రన్నారు. నర్దానికీ, విప్లవానికీ ద్రోహం చేస్తున్నారన్నారు. పార్టీ అంటే ప్రేమ, విశ్వాసం కలిగి నట్టిగా పనిచేస్తున్న వాళ్ళని పెత్తందార్లని తిట్టేరు. కమ్యూనిస్టుపార్టీని నిర్మిం చుకువచ్చినవారికి, జారిస్ట జైళ్ళతో నానాతిగచాట్లు పడిన వారికి, కామ్రేడ్ లెనిన్ నాయకత్వాన మెన్షెవిక్-లతోనూ, ట్రాట్స్కీ-తోనూ ఎడతెగని పోరాటాలు సాగించినవారికి వాళ్ళిచ్చిన మర్యాద అది. శత్రువులుకూడా ఆమాట లన లేరు. పార్టీకీ, పార్టీ కార్యకర్తలకీ తేడా ఏమిటి? ఈ గంద రగోళంఅంతా దేనికి? దెబ్బతిన్న యువకుల్ని సేనాధిపతుల మీదికీ, కమిస్సార్లమీదికీ, సైన్యకార్యాలయాలమీదికీ ఎగతోలేవారిని ఏమనాలి? అందులోనూ శత్రువులు చుట్టి ముట్టివుండగా? నేను మెకానిక్‌గా పనిచేస్తున్నంతవరకూ మంచిదేనంటాడు ట్రాట్స్కీ. కాని, రేపు ఏపార్టీ సెక్రట రీనో అయితే నిల్చున్నచోటనే పెత్తందారునైపోతాను. 'కుర్చీ కుంపటి' గాణ్ణయిపోతాను. ఆశ్చర్యకరంగావూ?

'ప్రతిఘటన'కు చెందినవారిలో పెత్తందారీతనాన్ని వ్యతిరేకించి, ప్రజాతంత్రపద్ధతులకోసం పోట్లాడుతున్నవారెవరో చెప్తారా? తుప్తాయా? ఉద్యోగివర్గ దొరతనం చూపినందుకు అతని సీమధ్యనే పదవి తగ్గించేరు. తెల్వాతాయేవ్ కాదుగదా? ఆతడి ప్రజాతంత్రాభిమానాన్ని సోలోమెంకా ప్రజలందరూ ఎరుగుదురు. పోదోల్స్క్ జిల్లాలో తన యిష్టంవచ్చినట్లల్లా వ్యవహరించి నానాగందరగోళాలూ తెచ్చినందుకు గుబెర్నియా కమిటీనుంచి మూడుమార్లు తీసేసిన అఫనాసియేవ్ వీళ్ళతోనే వున్నాడు. పార్టీశిక్షణకు గురిఅయినవారంతా ఏకంఅయ్యేరన్నమాట. ట్రాట్స్కీ ఏపాటి బోల్షివిక్కో పాతవాళ్ళని చెప్పమనండి. బోల్షివిక్కులతో ఆత డేవిధంగా పోరాడేడో, తరుచుగా పార్టీలు మారేడో వాళ్ళు చెప్పగలరు. అదంతా వింటే కొత్తప్రవాళ్ళకి వుపయోగమేనా వుంటుంది 'ప్రతిఘటన' వారితో చేసిన పోరాటంలో మన పడుచుకారంతా గడితేరేరు. సిద్ధాంతసమస్యలు అర్థం అయ్యేయి. పెట్టీబూర్జువా ధోరణులకు వ్యతిరేకంగా సాగించిన పోరాటాలలో మన పార్టీసభ్యులూ, కామ్సోమాల్ సభ్యులూ దిట్టపడ్డారు. ఆర్థికంగానూ, రాజకీయంగానూ సర్వనాశనమైపోతామని 'ప్రతిఘటన'వాదు లంటున్నారు. జోస్యాలు చెపుతున్నారు. వారి జోస్యాల విలువేమిటో కాలం చెప్తుంది. మంచి అనుభవంవున్న తోకచేవ్‌లాంటి వాళ్ళని పనిలో వొంగేసి, దుబావాలాంటివాళ్ళని పార్టీ నాయకత్వానికి తీసుకురావాలంటున్నారు. పార్టీతో సాగిస్తున్న పోరాటం ఏదో మహా వీరకృత్యంలాగా భావిస్తు

న్నాడు దుబావా. అల్లాంటివాళ్ళ నాయకత్వానికి మేము వొప్పుకోము. పాత బోల్షివిక్కుల స్థానాలకు కొత్తవాళ్ళను తీసుకొస్తాం. కాని, దుబావాలాగా మనం చిక్కుల్లో వున్నప్పుడు పార్టీమీద విరుచుకుపడేవాళ్ళని మాత్రం తీసుకురాము. మనపార్టీలోని ఐక్యత చెడదీయడానికి వొప్పుకోము. పాత సభ్యులూ, కొత్తసభ్యులూ మధ్య పేచీలు రానివ్వం. లెనిన్ నాయకత్వాన, పెట్టీబూర్జువా ధోరణులతో నిరంతరాయంగా పోరాటం సాగించి, విజయం సాధిస్తాము."

హర్షధ్వనులమధ్య పాత్రికాటోవ్ వేదిక దిగేడు.

* * *

ఆ మరునాడే పదిమంది తుప్తా బసలో చేరేరు.

దుబావా తన కార్యక్రమం వారిముందు పెట్టేడు.

"షుమ్‌స్కీ, నేనూ ఈవేళ భూరోవ్ వెడుతున్నాం. ఇంక ఇక్కడ చేసేదేమీ లేదు. మీరు సాధ్యమైనంతవరకు ఒకకూటంగా వుండటానికి ప్రయత్నించండి. ఇంకిప్పుడు చేయగలిగిందల్లా కొన్నాళ్ళు కనిపెట్టి చూడడమే. అఖిల రష్యామహాసభ మనల్ని ఖండిస్తుంది. కాని, మనమీద అప్పుడే నిర్బంధాలుప్రయోగిస్తారనుకోను. మెజార్టీవాళ్ళు మనకింకోమాసు అవకాశంయిచ్చి చూద్దామనే ధోరణిలో వున్నారు. ఇంకిప్పుడు, ఈమహాసభ అయ్యేక, మనప్రచారం సాగించామా పార్టీలోంచి నెట్టేస్తారు. అప్పుడేంచెయ్యాలనేది మనమింకా ఆలోచించుకోలేదు. ముందేమవుతుందో ఇప్పుడేమీ చెప్పలేము. అంతే. ఇంక చెప్పేదేముంది?"

అజానుబాహువయిన స్తారోవోరోవ్ నత్తుతూ ఆఖరి కానికి అభ్యంతరం చెప్పేసాడు.

"నీ ధోరణి ఏమీ అర్థం కానడంలేదు, మిత్రా! మహాసభ నిర్ణయానికి మనం బద్ధులం కానక్కరలేదా?"

త్వెర్తాయేవ్ మధ్యలో అందుకొన్నాడు.

"మాటవరుసకి మాం తమే బద్ధులం. లేకపోతే నీపార్టీ కార్డు లాగేసుకుంటారు. కొన్నాళ్ళు ఆగిచూద్దాం, ఏమవు తుందో. ఇంక పోదామా?"

తుష్తా ఏదో చికాకుతో కుర్చీలో తెగకదిలేడు. షుమ్‌స్కీ తెల్లమొగంవేసి, గోళ్ళుకొరుక్కుంటూ కిటికీదగ్గర తల వేలవేసుకూర్చున్నాడు. త్వెర్తాయేవ్ మాటలతో గిరుక్కున తిరిగేడు.

"ఆ పద్ధతులు నా కిష్టంకాదు. మహాసభ నిర్ణయానికి కట్టుబడి వుండాలని నాఅభిప్రాయం. మనకు కొన్ని నమ్మకాలున్నాయి వాటికోసం నిలబడి దెబ్బలాడేం ఇంకిప్పుడు మెజారిటీ నిర్ణయానికి కట్టుబడాలసిందే..."

స్తారోవోరోవ్ అంగీకారం కనబరచేడు.

"నేనూ అదే చెప్పాలనుకొన్నా."

దుబావా షుమ్‌స్కీ వేపు వెక్కిరింతగా చూసేడు.

"నువ్వేదో చెయ్యాలని ఎన్నడూ అనడంలేదు. గుబెర్నియా మహాసభలో 'లెంపలు' వేసుకొందువుగానిలే."

షుమ్‌స్కీ చప్రున లేచాడు.

''కిమి లో! సినిమాలు చూసినంత తాకేం సచ్చలేదు. నిజం చెప్తా వీళ్ళు చేసేవాటిలో సగం కన్యాశుల్కం మనిషిస్తున్నాయి. ఓ రూపాయి ఇల్లా చేశారనుకో ఎన్ని వైరైటీలూ చూసుకో బుద్ధిపుడుతోంది.''

చుట్టూరా ఎవరో ఒకరు అన్నమ్మ చేయిపూసేరు.

''నువ్వొకర్నా నీకోసం చస్తాడని చేసే అనుకోలేదు. వెళ్ళుమరి ఆలస్యమెందుకు?''

మళ్ళా నవ్వులు మొదలయిన వాళ్ళలో వీడ్కోలనం చేసి, వెళ్ళిపోయేడు. నెలరోజుల వ్యవధిలో– స్టాక్‌హోమ్‌లో ఒలింపిక్‌లు వెళ్ళిపోయేరు.

* * *

1924వ సంవత్సరం జనవరి. విపరీతమైన చలి. మంచుతో నిండిపోయి దేశంఅంతా బిగిసిపోతూంది. నెలలో పదిహేనురోజులు గడిచేటప్పటికి తుపానులు, మంచువర్షాలు ప్రారంభమైనాయి.

దక్షిణపశ్చిమ రైల్వేలన్నీ మంచుతో కప్పబడిపోయాయి. చెలరేగుతున్న ప్రకృతి శక్తులతో మానవులు యుద్ధాలే చేస్తున్నారు. మంచునాగళ్ళతాలూకు ఉక్కుపారలు మంచు పొరల్ని తవ్వితీసేస్తున్నాయి. రైళ్ళు పోవడానికై బాటలు సరిచేస్తున్నాయి. ఇంజిన్‌గాఫ్‌తీసెలు మంచు బరువుగా వ్రేలబడి, తుపానుగాలివిసురుకు తెగిపోతున్నాయి. వున్న పన్నెండు ఇంజిన్‌గాఫ్‌లైన్లలో ఇండియా – యూరపు

లైన్ ఒకటి, రెండు ప్రభుత్వం లైన్లూ మొత్తం మూడు మాత్రమే పనిచేస్తున్నాయి.

పెపెటోవ్కా స్టేషన్‌లోని టెలిగ్రాఫ్ ఆఫీసులో మూడుయంత్రాలు విధివిరామం లేకుండా కటకట – టక్ టక్ మంటున్నాయి. బాగా అలవాటున్నవానికి గాని ఆ మాటలు అర్థంకావు.

యంత్రాలవద్దవున్న ఆపరేటర్ పదుచుల కింకా అనుభవం తక్కువ. వాళ్ళు పైపుచేసిన టేపు పొడవు ఇంకా ఇరవై కిలోమీటర్లేనా అయివుండదు వారి ప్రక్కనే పని చేస్తున్న ముసలిఅతడు రెండువందల కిలోమీటర్ల కన్నా ఎక్కువే పైపు చేసేడు. ఆ టేపు చదివి తేగాని వస్తున్న వార్త అర్థం కాదనేబాధ లేదు. కఠినమైన మాటలూ, నానుడులూ వచ్చినప్పుడు ఏమిటా దీనిఅర్థం అని ఆలోచనలోనూ పడనక్కర్లేదు. యంత్రం టిక్కు–టిక్కు మంటూంటే అతడా ధ్వనులు చెప్పే అక్షరాల్ని కాగితంమీదికి ఎక్కించేస్తున్నాడు.

"అందరూ, అందరూ, అందరూ"

ఆమాటలు వ్రాసుకున్నాడు ముసలిఅతడు.

"మంచు తీసెయ్యి మంటూ మరో సర్క్యూలరు కాబోలు."

బయట మంచుతుపాను హోరుపెడుతూంది. మంచు ముక్కలు వచ్చి కిటికీలకు కొట్టుకొంటున్నాయి. ఎవరో తలుపు తట్టుతున్నట్లనిపించి అతడు ద్వారంవేపు తిరిగి

చూసేడు. కిటికీ అద్దాలకు మంచు అతుక్కుని బొమ్మలు గీసినట్లు కనబడుతూంది. ఆ వింతవింత చిత్రాలు మానవ మాత్రుడెవ్వరూ గీయడం సాధ్యంకాదు.

ఏమేమో ఆలోచనలలో పడి ఒక్క-నిమిషం అతడు కెలిడాస్కోప్‌ధ్వనులు వినలేదు. అంతలో జ్ఞాపకం వచ్చింది. చటుక్కున లేచి అందుకొని చదివేడు.

"జనవరి 21. సాయంకాలం ఆరుగంటల పదియి నిముషాలకు..."

ఆ మాటలు వ్రాసుకొని అతడు లేచి నడచిపెట్టేడు. తరువాయి మాటలు వినడానికై శ్రద్ధగా కూర్చున్నాడు.

"...నిన్న గోర్కీ-లో మరణించినాడు..."

అతడు నెమ్మదిగా ఆ మాటల్ని కాగితంమీద వ్రాసుకున్నాడు. తన దీర్ఘజీవితంలో శుభవార్తలూ, అశుభవార్తలూ ఇల్లాంటివి అతడు అనేకం వ్రాసుకొన్నాడు. సుఖమో దుఃఖమో ముందు అతని చెవినిపడుతుంది. అతని చేతిమీదుగా ఇతరులకు అందుతుంది. కెలిడ్రాములలో వచ్చే చిన్న మాటలూ, క్లుప్తమైన పదాలూ గుర్తించి ఆలోచించడం మానేసి అతడు చాలకాలమయింది. యంత్రంచేసే ధ్వనులు వింటాడు. మరోయంత్రలాగ వాటిని కాగితంమీదికి ఎక్కించుకొంటాడు.

ఇప్పుడూ ఎవరో చచ్చిపోయేరు. ఎవరికో తెలియబడుస్తున్నాడు. మొదటిమాటలు ఏమిటో ముసిలిఅతడు మరిచిపోయేడు. మళ్ళీ యంత్రం మొదటికి వచ్చింది.

"అందరూ, అందరూ, అందరూ" తర్వాత ఒక్కొక్క అక్షరాన్నే యంత్రం కట్ కటలలో చెప్పుకుపోతూంది.

"వ్లా...డి...మి...ర్ ... ...ఇ...లి...చ్"

ముసలి కొలిగాథరు ఆ మాటలను ఎక్కడికక్కడ కాగితంమీద వ్రాసుకొన్నాడు, అతనికి వినువుగానేవుండే గాని, విచారం అనిపించడంలేదు. ఎవరో వ్లాడిమిర్ ఇలిచ్ అనే అతడు ఎక్కడో చచ్చిపోయేడు. ఈ విచారవార్త ఎవరికో పంపబడుతూంది. వాళ్ళు దుఃఖ బాధతో కుమిలి పోతారు. కాని, తనకేమీ ఆ వార్తతో సంబంధంలేదు. ఏదో యాదృచ్ఛికంగా ఇది తనకు తెలిసిందేగాని, ఆయన నెవడో, ఏమో.

యంత్రం కట్...కట...కొట్టింది. మళ్ళీ కొన్ని కట్ కట్‌లు. కొన్ని కటకటలు. పరిచితమైన ఆ ధ్వనులనుంచి అతడు అక్షరం కూర్చుకొని వ్రాసుకున్నాడు. మొదటక్షరం "లె". రెండోది "ని", తరువాత "న్" వ్రాసి పొల్లు నిలిం దాగా రెండు మెలికలుతిప్పి ఏటవాలుగా రానిచ్చి వ్రాసేడు.

యంత్రం ఒక్కక్షణం ఆగింది. ఆ వ్యవధిలో ముసలి వాడు తానువ్రాసిన అక్షరాలకేసి చూసుకున్నాడు.

"లె...ని...న్"

యంత్రం తనపనిచేసుకుపోతూంది. కాగితంమీది అక్షరాలు పరిచితంగా కనబడగానే ముసలివాడు ఉలిక్కిపడ్డాడు. మళ్ళీ తానువ్రాసిన వార్తకేసి చూసుకొన్నాడు.

"లెనిన్."

ఏ లెనిన్? పెలిగ్రామునంతనూ మళ్ళీ చదివేడు. తన ముప్పయ్యేళ్ళ వృత్యోగకాలంలో తాను వ్రాసిన వార్తను తానే నమ్మలేనిస్థితి కలగడానికిదే ప్రథమం.

మళ్ళీ రెండుమూడుసార్లు పెలిగ్రాం చదువుకొన్నాడు. ఎన్నిమార్లు చదివినా అదేవార్త.

"వ్లాడిమిర్ ఇలిచ్ లెనిన్... మరణించేడు.

ముసలివాడు ఆవేశంతోలేచేడు. టేపు చేతిలోకి తీసుకొని మళ్ళీ చదివేడు. రెండు మీటర్ల పొడుగునవున్న టేపు, తాను నమ్మలేకుండావున్న వార్తను మళ్ళీ కనబరిచింది. వెల్లకిలా వేసేడు. వెర్రిగా కేకేసేడు.

"లెనిన్ చచ్చిపోయేడు."

* * *

ఆ మరణవార్త పెలిగ్రాఫ్ ఆఫీసునుంచి స్టేషన్‌లో పడింది. అక్కడినుంచి మంచుతుపానుకు అడ్డుపడి రోడ్లెక్కింది. పట్టాలు దాటింది. మూసినతలుపులు తోసుకొని రైల్వేషాపుల్లో జొరబడింది.

షాపులో మొదటిగాడిమీద ఒక ఇంజను నిలబడివుంది. దానిచుట్టూచేరి కావలసిన చిన్నచిన్న మరమ్మతులు చేస్తూ పనివాళ్ళు కొందరు హడావిడిగావున్నారు. పోలెన్‌టోవ్‌స్కీ ఇంజను అడుగున కూర్చుని ఏయేభాగాలు ఇబ్బందిపెడుతున్నాయో మెకానిక్కులకు చూపుతున్నాడు.

నిప్పుపెట్టెలోని ఇనపకడ్డీలకు వంపులుతీస్తూ జఖార్ బ్రూజకూ, ఆర్టెమూ వంగుని వున్నారు. జఖార్ కడ్డీకింద దిమ్మెపట్టు కొనివుంచే ఆర్టెమ్ సమ్మెటతో కొడుతున్నాడు.

జఖార్ ముద్దవాడైపోయేడు. ఈ కొద్ది ఏళ్ళల్లో ముఖం ముడతలుపడింది. జుట్టు నెరిసింది. నడుం వంగింది. కళ్ళు గుంటలుపడ్డాయి.

ద్వారంలో ఎవరో మనిషివచ్చి నిలబడ్డట్లయింది. సందెచీకట్లలో ఆ మనిషెవరో తెలియలేదు. ఆతడేదో అన్నట్లనిపించింది. కాని సమ్మెటదెబ్బలలో మాట వినబడలేదు. ఆతడు మరింతదగ్గరకువచ్చేడు. ఆర్టెమ్ సమ్మెట నిలిపేడు.

"కామ్రేడ్స్! లెనిన్ చచ్చిపోయాడు."

ఆర్టెమ్ చేతిలోనిసమ్మెట నెమ్మదిగా నేలకు జారింది. ఆ వార్త చెప్పినవాని చొక్కాచేయి గట్టిగా పట్టుకొన్నాడు.

"ఏమిటి? ఏమిటన్నావు?"

ఆవార్తతెచ్చిన ఆతడు ఆయాసంతో వగురుస్తున్నాడు.

"నిజమే, కామ్రేడ్స్! లెనిన్ చచ్చిపోయేడు."

ఆతడు నెమ్మదిగా చెప్పడంతో ఆర్టెమ్ ఆ వార్త నిజమేననుకొన్నాడు. అప్పుడుకాని, ఆ వార్తను తెచ్చినది స్థానికపార్టీ కార్యదర్శి అని అర్థంచేసుకోలేదు.

ఆవార్త వినబడగానే ఇంజనుక్రింద గోతిలోనూ, పక్కన చక్రాలవద్దా పనిచేస్తున్నవారంతా బిలబిలలాడుతూ

వచ్చేసేరు. అనేక ప్రశ్నలువేసి తమనాయకుని మరణవార్త వివరాలు తెలుసుకొన్నారు.

బయట నెక్కడనో ఒక ఇంజను గీపెట్టింది. ఆధ్వని విన్నవాళ్ళందరి గుండెల్లో అనుద్వేగం పుట్టించింది. దానికూత ఆగేసరికి మరోమూలనుంచి మరొకటికూసింది. దానితోపాటు మూడోది అందుకొంది ఈ ధ్వనులతో ప్రతికలుపుతూ పవర్‌స్టేషన్‌లోని సైరన్ అందుకుంది. ఈ కూతలన్నింటినీ వినబడకుండా చేస్తూ కీవ్‌కు బయలుదేరుతున్న ట్యాసింజరు ట్రెయిన్ తాలూకు రాపిడిఇంజన్ గంయ్‌మంది.

మెటెలోవ్కానుంచి వార్సావెళ్ళే ఎక్స్‌ప్రెస్ స్టేషనులోవుంది. ఈకూతలు ఒక్కమారు ప్రమాదసూచకంగా వినబడ్డంతో కారణం అడిగేడు. లెవిన్ మరణవార్త వినగనే ఒక్కక్షణం ఆలోచించి నెమ్మదిగా చేయిఎత్తి విజిల్‌కువున్న గొలుసులాగేడు. ఈపనిచేసేక మరి తనకు ఇంజనుమీదికి ఎక్కవలసిన పనివుండదని ఆతడెరుగును. మళ్ళీ ఆతనిని ఈ రైలు నెక్కనివ్వరు. అయినా ఆతడా గొలుసులాగేడు. ఇంజను కూత ప్రారంభం కావడంతో రైలులోవున్న పోలిష్ అధికార్లూ, రాజకీయనాయకులూ ఉలికిపడి పరుగెత్తివచ్చేరు.

ప్రజలు వందలసంఖ్యలలో రైల్వేయార్డులలో గుమికూడేరు. తలుపులుతోసుకొని ఆ పెద్దభవనంలో జొరబడ్డారు. హాలులు, వరండాలు, గదులు జనంతో నిండిపోయేయి.

అందరూ నిశ్శబ్దంగావున్నారు. స్మారకసభ ప్రారంభమయింది. మెటెలోవ్కా ప్రాంతీయకమిటీ కార్యదర్శి మరాబ్రిన్ వుపన్యాసం ప్రారంభించేడు.

"కామ్రేడ్స్! ప్రపంచ శ్రామికవర్గనాయకుడు లెనిన్ ఇకలేడు. బోల్షివిక్ పార్టీని నిర్మించి, శత్రువుల్నేధ్వం చేసిన ఆమహావ్యక్తి మరణించడంతో పార్టీకితీరనిలోటుకలిగింది... మనపార్టీనాయకుడూ, మనవర్గనాయకుడూ మరణించడంతో కార్మికవర్గంలో సుసమర్థులయిన యోధులంతా పార్టీలోకి వచ్చిచేరాలి..."

బ్యాండుమోద చరమగీతం ఆలాపించబడింది. సభలో వారంతా టోపీలుతీసేసేరు. పదిహేనేళ్ళ ఈ మధ్యకాలంలో ఏడ్చిఎరగని ఆర్టెమ్ వెక్కి-వెక్కి ఏడ్చేడు.

* * *

రైల్వేషనివారి క్లబ్బులో సభ ప్రారంభమయింది. ఇసకవేస్తే రాలకుండావున్నారు జనం. చోటుచాలక క్లబ్బు బయట, చలిలో వొణికిపోతూ ఎందరో నిలబడివున్నారు. క్లబ్బు గుమ్మంలోవున్న ఫర్ చెట్లకొమ్మలనుంచి మంచు ముక్కలు లస్తరులా వ్రేలాడుతున్నాయి గదిలో ఉక్కకి ఊపిరాడడంలేదు.

అంతసభలో ఒక్కరుకూడా మాట్లాడటంలేదు. దుఃఖంతో అందరి గొంతులూ నిండివచ్చేయి. ఏదన్నా మాట్లాడినా గుసగుసలతోనే సంభాషణ సాగిపోతూంది. తుపానులో సరంగునుపోగొట్టుకొన్న ఓడలోనిజనంలాగ వారంతా విచారవదనాలతో వున్నారు.

బ్యూరోసభ్యులు నిశ్శబ్దంగావచ్చి తమస్థానాలలో కూర్చున్నారు. సిరోజెంకో నెమ్మదిగా గంటనెత్తి అందు

బాటులో పెట్టుకొన్నాను. నెమ్మదిగా చాయించి మళ్ళీ బల్ల మీద పెట్టేసేను. అంతా నిశ్శబ్దం.

* * *

ప్రధానోపన్యాసం అయిపోయేసరికి పార్టీ కార్యదర్శి సిరోకెంకో మాట్లాడడానికి లేచేసరికి స్మోకింగ్‌రూమ్‌లో సాధారణంగా అటువంటి ప్రకటన వినబడలేదు. అయినా అతడు చేసిన ప్రకటన ఎవరికీ ఆశ్చర్యం కలిగించలేదు.

"తమరిని పార్టీలో చేర్చుకోవలసిందిగా కోరుతూ చాలమంది పనివారు దరఖాస్తు పంపించేరు. ఈ దరఖాస్తులమీద ముప్పయ్యేడుమంది సంతకాలుపెట్టేరు. వారిదరఖాస్తు ఇది.

'దక్షిణ-పశ్చిమ రైల్వేలోని మెకెటోవ్కా స్టేషన్ బోల్షివిక్ పార్టీకి—

మన పార్టీనాయకుని మరణం బోల్షివిక్ పార్టీలోకి నూతనసభ్యులను ఆహ్వానిస్తూంది. లెనిన్ పార్టీలో చేరేఅర్హత మాకున్నదేమో విచారించవలసిందిగా ఈసభ వారిని కోరుతున్నాము."

దానికిందన పెంపువరసలలో సంతకాలున్నాయి.

సిరోకెంకో ఒక్కొక్కపేరునే ఆచిఆచి చదివేడు.

"స్టానిస్లావ్ జిగ్మ్రాంటోవిచ్ పోలెంటోవ్‌స్కీ—ఇంజన్ డ్రైవరు—ముప్పయ్యారేళ్ళ పని అనుభవం—"

సభలో అంగీకార సూచకమైన కలకలం వినబడింది.

"ఆర్టెమ్ అంద్రెయేవిచ్ కోర్చాగిన్--మెకానిక్--పది హేడేళ్ళపని అనుభవం——"

"జఖార్ ఫిలిప్పోవిచ్ బ్రూజక్——ఇంజనుడ్రైవరు——ఇరవయ్యొక్క- ఏళ్ళ పని అనుభవం——"

రైల్వేపనివారిలోకల్లా జెట్టీలనదగిన వారిపేర్లు ఒక్కొక్కటే చదువుతున్నకొలదీ సభలో సమ్మతిసూచకమైన ధ్వనులు అంతకంత కెక్కువయ్యేయి.

పేర్లన్నీ చదవడం పూర్తిఅయ్యేక మొట్టమొదటి పేపువాడు——పోలెన్‌టోవ్‌స్కీ——మాట్లాడడానికి లేచేడు. మరల సభ నిశ్శబ్దం అయింది.

"..... నే చెప్పేటందు కేముంది? వెనకటిరోజుల్లో పనివాడి బ్రతుకు ఎల్లావుండేదో మీరందరూ ఎరుగుదురు. జీవితకాలంఅంతా బానిసలా నానాచాకిరీచేసేను. ముసలితనం వచ్చేసరికి ముష్టివాడిస్థితిలో వున్నాను. విప్లవం వచ్చేసరికి సంసారభారం, పెద్దతనంతో పార్టీలోకి రాలేకనేపోయేను. శత్రుపక్షాన ఎన్నడూచేరకపోయినా పోరాటాలలో ఎన్నడూ పాల్గొలేదనే చెప్పాలి. 1905లో వార్సా కార్‌షాపుల్లో సమ్మె వచ్చినప్పుడు సమ్మెకమిటీ సభ్యుడుగా వుండేవాడిని. బోల్షివిక్కులన్నే బలపరుస్తూవచ్చేను. ఆరోజుల్లో నేను మంచి పడుచుతనంలో వుండేవాడిని. మాటవస్తే మూసుకోమనే రోజులు. అయితేనేం, గతాన్ని చెప్పుకొని ప్రయోజనం ఏంవుందిలెండి. ఇలిచ్ మరణంతో నా కడుపు తరుక్కు-పోయింది. మన మిత్రుడు, మన బంధువు, మన రక్షకుడు

పోయేను. ఇంక ఈ వేళలో కాదు. ముసలివాడవైపోయేనని మాట ఇంక నాలోంచి రానివ్వను. నా మనస్సులో వున్నది ఎల్లాగచెప్పాలో అర్థంకావటంలేదు. నేను పెద్ద మాటకారిని కాదు. ఈ ఒక్కమాటే చెప్తా —నాదీ బోల్షివిక్కులదీ ఒకటే దారి. అంతే....."

ఆతను చెప్పిన జుట్టుగుండా చేతివేళ్ళు పోనిస్తూ ఏం చెప్తారన్నట్లు సభకేసి చూసేను.

ఆయన విజ్ఞప్తికి సభలో ఒక్కసుకూడా వ్యతిరేకత తెలుపలేదు. పార్టీసభ్యులు కానివాసుకూడా తమ అభిప్రాయం తెలపాలని ఆహ్వానించేసు. కాని ఎవ్వరూ బోలెన్‌టోవ్‌కు వ్యతిరేకం చెప్పలేదు.

ఆతనిని కమ్యూనిస్టుపార్టీలోకి తీసుకొన్నాను.

ఏదో గొప్పవిషయం తమకళ్ళముందు జరిగిపోతున్నట్లు ప్రతివారికీ అనిపించింది. బోలెన్‌టోవ్‌సీ వేదిక దిగివచ్చేసు. ఆర్టెమ్ ఆ స్థానంలో నిలబడ్డాడు. ఆతనికి తన చేతుల్ని ఎక్కడపెట్టుకోవాలో తెలియలేదు. నెత్తినున్న టోపీ తీసి రెండుచేతులతో నలిపేస్తున్నాడు. బాగా నలిగి పాతబడిపోయిన గొర్రెచర్మపు కోటుకు బొత్తాలు తగిలించకుండా వదిలివేసేడు. లాపలవేసిన సైనికచొక్కా మెడపట్టీకున్న ఇత్తడిబొత్తాలు రెండూ తగిలించివున్నాయి. మొత్తం వేషం అంతాచూస్తే మనిషి విలాసంగా, ఖాళీగా తిరుగుతున్నవాడల్లే కనిపిస్తున్నాడు.

ఆర్టెమ్ సభనంతనూ ఒక్క-మారు కలయచూసేడు. ఒక్క-ప్రక్క-న పరిచితమైన స్త్రీముఖం కనబడింది. తమ యింటిపోరుగున వుండిన తాపీమేస్త్రీకూతురు గాలినా. తనతోపాటు కుట్టుదుకాణంలో పనిచేస్తున్న పడుచులతో కలసి ఆమె సభకు వచ్చింది. ఆమె చిరునవ్వు తనను తుమిస్తున్నట్లూ, తానుచేస్తున్నపనికి అంగీకారం తెలుపుతున్నట్లూ అనిపించింది.

"ఆర్టెమ్! నీవిషయం చెప్పు"-అన్నాడు సిరోఫెంకో.

కాని తనవిషయం చెప్పుకోవడంఅంటే ఆర్టెమ్‌కు అంత సులభంకాదు. అంతమందిముందు నిలబడి మాట్లాడడం అలవాటూకాటిలేదు. తన మనస్సులో పేరుకునివున్న భావాల సన్నింటిసి ఏలా బయటపెట్టాలో ఆతనికి అర్థం కాలేదు; సాధ్యమూ అనిపించలేదు. మాటలకోసం తడబడ్డాడు. కంగారుపుట్టింది. మరి నోట మాటరావడమే కష్టమయింది. అలాంటి చిక్కు-పరిస్థితి అతని కెన్నడూ కలగలేదు. తన జీవితంలోకల్లా అతిప్రధానమైన చర్య తీసుకోబోతున్నాననీ, ఆ చర్య తన కష్టమయజీవితంలో నూతనానందాన్ని కలిగించగలదనీ అత డెరుగును.

ఎట్టకేలకు అతడు ప్రారంభించేడు.

"మేము నలుగురం వుండేవారం."

హాలు అంతా నిశ్శబ్దంగా వింటూంది. ఆసువందల మంది అతడేంచెప్తాడో యని అత్యాతురతగా వింటున్నారు.

"డబ్బున్న వాళ్ళ యిళ్ళల్లో మాయమ్మ నంటపుట్టిగా పనిచేసేది. మానాన్న ఎలావుండేవాడో నాకు ఇంచుమించు జ్ఞాపకం లేదనే చెప్పాలి. ఆయనకూ మాయమ్మకూ ఎప్పుడూ సరిపడేదికాదు. మహా తాగేవాడు. అందుచేత మమ్మల్నందర్నీ మాఅమ్మే సాకేది. అంతమందిని పోషించడంఅంటే మాటలుకాదు. మహాకష్టపడేది. నెలరోజులూ తెల్ల వారింది మొదలు రాత్రి పొద్దుపోయేవరకూ నానాచాకిరీ చేస్తే తిండి పెట్టి నాలుగు రూబుళ్ళు ఇచ్చేవారు. రెండేళ్ళపాటు స్కూల్లో చదివే అదృష్టం నాకు కొరికింది. అక్కడికి అదే గొప్ప. అక్కడ చదవడం, వ్రాయడం మాత్రం నేర్చేరు. నాకు తొమ్మిదేళ్ళప్పుడు అమ్మ నన్ను మెషీన్‌షాపులో పనినేర్చుకొనేటందుకు వప్పజెప్పింది. ఆమె చేయగలదిమాత్రం ఏం వుంది ? మూడేళ్ళపాటు అక్కడున్నా. ఆ మూడేళ్ళూ నాకింత గంజిపోయడమే నాకిచ్చిన జీతం.... ఆ షాపు యజమాని ఒకజర్మనీవాడు. పేరు ఫాయెర్‌స్టర్. మరీకుర్రవాడినని మొదట నన్ను పెట్టుకోనన్నాడు. కాని, మంచికండపుష్టివున్న వాడిని. మా అమ్మకూడా మరో రెండేళ్ళు వేసింది. ఆజర్మను వాడిదగ్గర మూడేళ్ళు వున్నాననన్నాకదూ. అక్కడ నాకేమీ నేర్పలేదు. ఇంటిపనులు చేయించేడు ఆ యజమాని శుద్ధ తాగుబోతు. వానికి పోడ్డా అందించలేక నాచేతులు నొప్పులుపుట్టేవి ... పోడ్కా ఒక్కటేనా ? బొగ్గులు తెమ్మనీ, ఇనుము తెమ్మనీ పంపేవాడు ... ఇంక ఆయన భార్యవుండేది నాచేత నానాచాకిరీ చేయించేది. కూరలు తరగాలి. అంట్లు తోమాలి. చెయ్యి దురదగా వుండేదో

యేమో, ఓకారణం అని లేకుండా అస్తమానం మొడుతూం
డేది. గూబలు సాగతీసేది... మొగుడు తాగుబోతన్నాడని
ఆయనతో బోట్లాడేది. బోట్లాడి నన్ను బాదేది. ఆ దెబ్బలు
తప్పించుకోనేటందుకు వీధిలోకి పరుగెత్తేవాడిని. అంతకంటె
వెళ్ళడం ఎక్కడికి? మాఅమ్మ వుంటున్నచోటు అక్కడికి
నలభైమైళ్ళుంది. తీరా వెడితేమాత్రం నన్ను పోషించ
గలదా?...పోనీ షావులో మాత్రం అంతకన్న బాగుందా
అంటే అదీలేదు. అక్కడి వెత్తసంఅంతా యజమాని తమ్ముడిది. వాడో పాడుపీనుగ. నన్ను ఏడిపించడంఅంటే వాడికో సరదా. పిలిచి 'ఒరేయి, ఆ వాషరుపట్రా' – అనేవాడు. తీరా పరుగెత్తివెళ్ళి తీసుకురావడానికి పట్టుకొనేసరికి చేతులు అంటుకుపోయేవి. అప్పుడే దాన్ని కొలిమిలోంచి తీసివుంటారు. మామూలుగా, నల్లగానేవున్నా ముట్టుకొనేసరికి చేతులు చుర్రుమనిపోయేవి. నేను గొల్లున మంటకు ఏడుస్తూంటె, వాడు నవ్వలేక దొర్లిపోయేవాడు. ఈ బాధలు పడలేకపోయేను. చెప్పకుండా ఇంటికి పారిపోయేను. నన్నేం చెయ్యమనాలో అమ్మకేమీ తెలియలేదు. మళ్ళీ ఆ జర్మనీ వాడిదగ్గిరికే తీసుకెళ్ళింది. దారిపొడుగునా ఆమె యేడ్చిన యేడ్పు నాకిప్పటికీ గుర్తు. మూడో ఏడాదిలో వాళ్ళు నాకు పనిసేర్పడం ప్రారంభించేరు. కొట్టడం, తిట్టడం మామూలే. నేను మళ్ళీ పారిపోయేను. ఈసూరు స్తారోకాన్స్టాంటినోవ్‌కు పారిపోయేను. అక్కడ వొక రొట్టెలదుకాణంలో పనికి కుదిరేను. వీణ్ణర్థంపాటు గిన్నెలూ, కప్పులూ కడగడంలో వ్యర్థం చేసుకున్నా. ఇంతలో యజమాని జూదమాడి ఫ్యాక్టరీ

అమ్మేసుకున్నాడు. నాలుగు నెలలపాటు మాతొక్క కోపెక్కు కూడా జీతం ఇవ్వలేదు. చివరకు కినబడకుండా పారిపోయేడు. అక్కడినుంచి జెర్మంకాకెళ్ళి పనిచూసుకొంటానని రైలు ఎక్కేను. అక్కడ ఒక స్నేహితుడు నన్నుచూసి, నా కిష్టంలేని పని జాలిపడ్డాడు. నాకేదో కొద్దిగా పనిచేతనవునని చెప్పేను. అతడు నన్ను తమపై అధికారివద్దకు తీసుకెళ్ళేడు. నేను తినమేనల్లుణ్ణని చెప్పి, ఏపనన్నా పని ఇప్పించమన్నాడు. నా ఆకారంచూసి వాళ్ళంతా నాకు పదిహేడు ఏళ్ళన్నా వుంటాయనుకొన్నారు. అక్కడే మెకానికుకు సహాయం కోసం తీసుకున్నారు. ఇంక ఈనాడు నేను చేస్తున్న పనిలో నంటూరా! ఇందులో ఎనిమిదేళ్ళనుంచివున్నాను. ఇంతకన్న నాగత చరిత్రనుగురించి చెప్పడానికి ఏముంది? ప్రస్తుత చరిత్ర మీ అందరికీ తెలిసిందే."

చేతిలోని టోపీతో నుదుటినున్న చెమట వొత్తుకొని ఆర్టెమ్ ఒక్క నిట్టూర్పువిడిచేడు. అతడు అసలు చెప్పవలసిందేదో చెప్పనేలేదు. చెప్పడం కష్టంకూడా. అయినా తప్పదు. ఎవరో ఒకరు అడిగితీరుతారు. అతడు ముఖం చిట్లించేడు. మరల ప్రారంభించేడు.

"విప్లవకాలంలోనే నేను పార్టీలో ఎందుకు చేరలేదు? మీలో ఎవ్వరయినా ఆ ప్రశ్న అడగవలసిందే. కాని ఏం చెప్పేది? ఇప్పటికేనా మించిపోయిందేమీలేదు. వయస్సు మీరిపోలేదు. కాని, పార్టీలో చేరాలనే ధోరణి ఈనాటి వరకు ఎందుకు కలగలేదు? చెప్తాను. దాచవలసిందేమీ లేదు. ఆనాడు గుర్తించలేకపోయేం. జర్మనీవాళ్ళమీద

తిరగబడిననాడే 1918 లో పార్టీలో చేరివుండవలసింది. సరంగు జకరయ్ ఎన్నోమార్లు చెప్పేడు. 1920 దాకా నేను వైఫిల్ పట్టుకోనేలేదు. గొడవలన్నీ ఆగిపోయేయి. తెల్ల సేనల్ని నల్లసముద్రం ఆవలకంటా తరిమేసి ఇంటికొచ్చేం... తర్వాత సంసార జంజాటంలో పడిపోయేను. పెళ్ళామూ, పిల్లలూ... ఇప్పుడు తెలిసివచ్చింది. లెనిన్ చచ్చిపోయేడు. పార్టీ పిలుపునిచ్చింది. అది వినబడగానే ఒక్కమారు జీవితం వేపు తిరిగి చూసుకున్నా. అంతవరకూ లోటుగా బాధ కలిగిస్తున్నదేమిటో తెలిసింది. మన ప్రభుత్వాన్ని కాపాడుకొన్నమాత్రంతో చాలదు. లెనిన్ చనిపోయినాక మనమందరం ఒక కుటుంబంలాగ కలిసివుండాలి. వుంటేనే సోవియటు రాజ్యం పర్వతంలాగ నిలబడగలుగుతుంది."

ఆ విధంగా ఎంతో అభిమానం ప్రదర్శిస్తూ మెకానిక్ తన వుపన్యాసం ముగించేడు. ఉపన్యాసం అలవాటులేకపోయినా, అనర్గళంగా ఆతనినోట మాటలు దొర్లివచ్చేయి. ఆ నాలుగు మాటలూ చెప్పేసేక ఆతని మనస్సు ఎంతో తేలికపడింది. నిటారుగా, ప్రశ్నలకోసం ఎదురుచూస్తూ నిలబడ్డాడు.

సభఅంతా నిశ్శబ్దంగావుంది. సిరోశెంకో ప్రశ్నలకోసం పిలిచేడు.

"ప్రశ్నలు వేస్తారా?"

సభవారంతా ముఖముఖాలు చూసుకున్నారు. మొదట ఎవ్వరూ ఏమీ అడగలేదు. ఇంతలో రైలులో బొగ్గు వేసే

వాడొకడు లేచేడు. ఆకడక్కుండే. సరాసరి పనిలోంచి వచ్చే డేమో నల్లగా బొగ్గులాగ వున్నాడు.

"అడిగేందుకు ఏముంది? అతడి కెరగనివారెవరు? అతనిని చేర్చుకోండి. పనిచెప్పండి. అంతే."

కమ్మరం పనిచేసే గిల్యాకా లేచేడు. లోనున్న ఆవేశమూ, బయటనున్న వుక్కాతో ఆతనిముఖం కందివుంది.

"ఈ కామేడ్ మంచివాడే. బురఖాలు మార్చేరకం కాదు. నమ్మవచ్చు. సిరోకెంకో! వోటుకి పెట్టవయ్యా!"

సభలో పైనకభాగంలో కామ్సోమాల్స్ కూర్చున్న చోటినుంచి ఒక కంఠం వినవచ్చింది.

"కామ్రేడ్ కోర్చాగిన్ వ్యవసాయంపెట్టేడు. వైతు జీవితానికీ, కార్మికభావాలకీ సమన్వయం ఏలాచేస్తాడోచెప్తే బాగుంటుంది."

సభలో ఆ ప్రశ్నకు అయిష్టం తెలుపుతూ గుసగుసలు వినబడ్డాయి. ఎవరో అసమ్మతి తెలిపేరు.

"మాబోటి పామరులకి అర్థంఅయ్యేలా చెప్పు, అదే మిటో. కభుర్లు చేతనవునుగదాయని..."

కాని, ఆర్టెమ్ సమాధానం చెప్పబోడానికి పూనుకొన్నాడు.

"అడగవలసిందే. నేను వ్యవసాయం పెట్టినమాట నిజమే. అయినా నాకున్న శ్రామికవర్గ చైతన్యాన్ని వదులుకోలేదు. సరే. గతంలో ఏమయిందో. ఈరోజునుంచీ ఇంక

అటుపోను. నా కుటుంబాన్ని రైల్వేయార్డులకి దగ్గర్లోకి తెచ్చేసుకుంటాను. ఇక్కడే సుఖం. ఆ దిక్కుమాలినభూమి నా ప్రాణానికివచ్చినట్లు తయారయింది."

సభ్యులంతా ఆతనిని పార్టీలో చేర్చుకొనేటందుకు సమ్మతిగా చేతులు ఎత్తేరు. ఆనందంతో ఆల్టెమ్ వేదికదిగి తన స్థానంవేపు నడిచేడు. వెనుకవేపునుంచి సిరోచెంకో కంఠం వినిపించింది.

"ఏకగ్రీవంగా....."

తర్వాత జఖార్ బ్రూజక్ వేదికమీదికి వచ్చేడు. ఇదివరలో ఉపతడు పోలెనోటీవ్‌స్కీకి సహాయంగా వుండేవాడు. కాని, ఈమధ్య ఆతడు స్వయంగానే ఇంజన్లు నడుపుతున్నాడు. ప్రశ్నాపకుడుగా తాను గడిపిన జీవితాన్ని ఆతడు వివరించి ప్రస్తుతకాలానికి వచ్చేడు.

"నా బిడ్డలు ప్రారంభించిన పనిని కొనసాగించడం నా కర్తవ్యం. దుఃఖంతో మూలబడి వుండడం వాళ్ళకి ఇష్టంగావుండదు. నేను మూలబడి వుండడానికికాదు వాళ్ళు మరణించినది. వారి మరణంవలన ఏర్పడిన ఖాళీని భర్తీ చెయ్యాలనే ఆలోచనేనా ఇంతకాలం నాకు కలగలేదు. కాని, నాయకుడే మరణించడంతో నా కళ్ళు విడ్డాయి. గతం గురించి నన్నేమీ అడక్కండి. ఇకముందు నూతన జీవితాన్ని ప్రారంభిద్దాం."

ఆతని కంఠం మందగించినా స్పష్టంగా, అందరికీ వినిపించింది. బాధాకరమైన ఘటనలు జ్ఞాపకంవచ్చి ఆతని

ముఖం మ్లానమయింది. సభికులంతా అతనిని పార్టీలో చేర్చుకొనేటందుకు ఆమోదం తెలుపుతూ చేతులెత్తేశారు. దానిని చూసేసరికి ముఖం విప్పింది. తలవంచి అభినందనం చేసేడు.

కొత్తగా పార్టీలోకి సభ్యుల్ని చేర్చుకొనేటందుకై ప్రారంభమైన ఈ సభ చాలరాత్రి గడిచేవరకూ సాగింది. అందరూ ఎన్నిగన్యక్తుల్నో, ఉత్తములన్నవారినో, జీవితంలో మచ్చ అనేది లేనివారినే మాత్రమే చేర్చుకొన్నారు.

లెనిన్ మరణంతో లక్షలమంది కార్మికులు బోల్షివిక్-పార్టీలో చేరేరు. నాయకుడు మరణించేడు. కాని, పార్టీసభ్యులు నిరుత్సాహపడలేదు. నేలలో బాగా వేళ్ళు పాతుకున్న చెట్టు చివరకొమ్మలు నరికేసినంతమాత్రాన చచ్చిపోదు.

ప్రకరణం 6

హోటలులోని నాట్యసుందిరం గుమ్మంలో ఇద్దరు మనుష్యులు నిలబడి వున్నారు. వారిలో పొడుగాటివ్యక్తి 'ఫిన్స్‌నెజ్' పెట్టేడు. జబ్బకు 'కమాండెంట్' అనే అక్షరాలతో ఎర్రనిపట్టీ వుంది.

రీటా ప్రశ్నించింది.

'యుక్రేనియన్ ప్రతినిధులసభ జరుగుతున్న దిక్కడేనా?'

పొడుగుపాటి ఆ వ్యక్తి గుమ్మానికి అడ్డుగా నిలబడ్డాడు.

"ఔను. మీకేంకావాలి. డెలిగేట్ టికెట్టుందా?"

రీటా జేబులోంచి ఒక కార్డు తీసింది. దానిమీద "కేంద్రకమిటీ సభ్యుడు"—అనే అక్షరాలు ఉబ్బెత్తుగా గిల్టుచేయబడినవి వున్నాయి. అది చూడగానే వెంటనే ఆతడు ఆమెకు మర్యాద చూపేడు.

"వెళ్ళు కామ్రేడ్ ! అలా ఎడమచేతిమీదుగా కొన్ని సీట్లు ఖాళీగా వున్నాయి."

రీటా లోనికి వెళ్ళి భారీ కార్పస్ ఒక సీటులో కూర్చుంది.

సభ అప్పుడే ముగిసింది. ఆధ్యక్షోపన్యాసం ముగింపు మాటలు చెప్తున్నాడు. ఆయన కంఠం ఎక్కడో బాగా విన్నట్లనిపించింది.

"అభిల రష్యన్ కాంగ్రెసుకు కౌన్సిల్ను ఎన్నుకోవడం పూర్తి అయింది. కాంగ్రెసు మరో రెండుగంటలలో ప్రారంభం కాబోతోంది. ఒక్కమారు ప్రతినిధుల పేర్లు చదువుతా వినండి."

ఆ కంఠం అకీమ్‌ది. అతను పేర్లు చదువుకుపోతూంటే రీటా శ్రద్ధగా వింటూంది. తమ పేరు రాగానే ఒక్కొక్కరూ ప్రతినిధే చేయి ఎత్తుతున్నాడు. వారిచేతులలో ఎర్రవీ, తెల్లవీ కార్డులు కనబడుతున్నాయి.

మధ్యలో బాగా పరిచితమైన పేరు వినబడింది—పాంక్రాటోవ్. రీటా తిరిగి చూసింది. మూరాన ప్రతినిధుల వరుసల మధ్య ఎత్తిన చేయి కనబడింది. మనిషి ముఖం కనబడలేదు. పేర్లు మరల ముందుకు సాగిపోయేయి. తెలిసిన పేరే మరొకటి వినబడింది,

"ఓకునేవ్ ... ..."

వెను వెంటనే మరొకటి—

"జార్యూ ... ..."

సభ్యుల ముఖాలకేసి పరీక్షగా చూసి జార్యూను గుర్తు పట్టింది. ఎంతో దూరంలో లేడు. పక్కవాటుగా కూర్చుని వున్నాడు. అతడికి వాన్యాయే సందేహం లేదు. ఆ ముఖం

కూడా ఏలావుంటుందో పూర్తిగా మరచిపోయింది. ఎన్ని ఏళ్ళయిందో! నూసిమరి.

పేర్లు చదువుతున్నారు. హఠాత్తుగా ఒక పేరు విన బడి రీటా ఉలిక్కిపడింది.

"కోర్చాగిన్ ... ..."

దూరాన ముందువరుసలో ఒకచేయి లేచింది. దిగి పోయింది. రీటా మనస్సు అవ్యక్తిని చూడాలని గుబగుబ లాడిపోయింది. ఆ పేరుగల తన ప్రియమిత్రుడు ఎన్నాళ్ళ క్రితమో చచ్చిపోయేడు. ఆచేయి కనబడినచోటునే కళ్ళార్పకుండా చూస్తూంది. కాని తనముందున్న ముఖాలన్నీ ఒక్కలాగే కనిపిస్తున్నాయి. రీటాలేచి గోడప్రక్కగా ముందువరసలకేసి నడిచింది.

అకిమ్ పేర్లు చదవడం పూర్తిఅయింది. జనం ఒక్కమారు లేచేరు. కుర్చీలుజరిగి బరబరలాడేయి. నవ్వులూ, కబుర్లూ వినిపించేయి. ఆ రణగొణధ్వనిని మించిపోయేలా అకిమ్ అరుస్తున్నాడు.

"బోల్షోయ్ థియేటర్లో ... ఏడుగంటలకి ... మరవకండి..."

ఆ హాలుకువున్నది ఒకటే ద్వారం. ఆ ద్వారంవేపుగా జనం తోసుకుంటూవస్తున్నారు. ఆ జనసమ్మర్దంలో తన పాతమిత్రుల్ని పట్టుకోవడం చాలకష్టం. అకిమ్ వెళ్ళిపోయే లోపున అతనిని పట్టుకోవాలి. మిగిలినవాళ్ళని అతడే చూపిస్తాడు.

కొంతమంది గుంపుగా రీటాపక్కనుంచే ద్వారంవేపు వెళుతున్నారు. వారిలో ఒకరు కోర్చాగిన్ పేరు ఎత్తడం విని పించింది.

"ఏమయ్యోవ్, కోర్చాగిన్! తోసుకుపోదాం నడు."

తనకు బాగా పరిచితమైన కంఠస్వరం వినబడింది. ఆ స్వరాన్ని ఆమె ఎన్నటికీ మరవలేదు.

"సరే. కానియ్యి. నడు."

రీటా చటుక్కున వెనకతిరిగింది. ఎదురుగా నల్లని, పొడుగుపాటి యువకుడొకడు భూకీ యూనిఫారంలో కనిపిం చేడు.

రీటా ఆశ్చర్యంతో కళ్ళింతచేసి ఆతనివంకచూసింది. మరుక్షణంలో ఆతడామెను కౌగలించుకొన్నాడు.

"రీటా."

అస్వరం పావెల్ కోర్చాగిన్‌దే.

"బ్రతికివున్నావన్నమాట."

ఆ మాటలతో ఆతనికి కథ అర్థంఅయింది. తనమరణ వార్త నిజంకాదని ఆమె ఎరగనే ఎరగదు.

హాలులోంచి జనంఅంతా వెళ్ళిపోయారు. నగరం లోని ముఖ్యమైనబజారు, ట్వెర్‌స్కాయా వీధిలోవుంది ఈ హోటలు. హోటలు హాలులోపల నిశ్శబ్దంగావున్నా కిటికీ లోంచి వీధిలోబళ్ళు, మనుష్యులు వస్తూ పోతూన్నధ్వని విని పిస్తూంది. హాలులో గడియారం ఆరుకొట్టింది. కాని, వారిద్ద రికీ కాలం త్వరగా గడిచిపోతున్నట్లనిపించింది. ఊణంక్రితమే

కదా కనబడిం దనిపించింది. కాని వేళ అయిపోతూంది. ఏడు గంటలకి బోల్షోయ్ థియేటరుదగ్గరుండాలి ఇద్దరూ కదిలేరు. మెట్లుదిగుతూ రీటా పావెల్‌కంక ఒక్కమారు పరీక్షగా చూసింది మనిషి బాగా ఎదిగేడు. తానిప్పుడాతని భుజాల దగ్గరకేవచ్చింది. ముఖం గంభీరంగావుంది. అంతకుతప్ప మనిషిలో మార్పులేదు.

"ఇప్పుడేంచేస్తున్నావు? ఎక్కడుంటున్నావు?—అడగనేలేదు."

పావెల్ చిరునవ్వు నవ్వేడు.

"కామ్‌సోమాల్ ప్రాంతీయకమిటీ కార్యదర్శిగా పని చేస్తున్నాను. దుబావా చెప్పినట్లు "గుమాస్తాగిరీ."

"దుబావాను చూసేవా?"

"ఆ. తలుచుకుంటే విచారం కలుగుతుంది.

ఇద్దరూ వీధిలోకివచ్చేరు. కార్లు గుంయ్‌మంటూ దూసుకుపోతున్నాయి. పేవ్‌మెంట్లన్నీ వస్తూ పోతూన్న జనంతో 'ఝుం' అంటున్నాయి. ఇద్దరూ ఏవేవో ఆలోచనలలో పడి బోల్షోయ్ థియేటరువరకూ మాటామంతీ లేకుండా నడిచేసేరు. వెళ్ళేసరికి థియేటరువద్ద జనంగుమికూడివున్నారు. ద్వారాలవద్ద రెడార్మీసైనికులు కాపలావున్నారు. వారిని ఏమరించి నెట్టుకొనిపోవడానికి జనం ప్రయత్నిస్తున్నారు. కాని కాపలాదార్లు ప్రతినిధుల్నేగాని లోనికి పోనివ్వడంలేదు. తమ అధికారపత్రాలను చేతిలోపట్టుకొని ప్రతినిధులు లోపలికి పోతున్నారు.

ధియేటరుచుట్టూ కావేసోయాల్ జనసముద్రం. మహా సభ ప్రారంభానికి గంటలయేటందుకు వారికెవ్వరికీ టిక్కట్లు దొరకలేదు. అయినా ఏదోవిధంగా లోపలమారాలని వారి ఆలోచన. కొంతమంది తెలివిగలవాళ్ళు ప్రతినిధుల మధ్య చేరి, వీధిలో ఎరకాగిర్రంయుక్క- చూపిస్తూ ద్వారంవరకూ నెట్టుకు పోగలిగేరు.

కొంతమంది ఏదో మోసంచేసి ద్వారంకూడా దాటి లోపల అడుగుపెట్టేరు. అక్కడకూడా స్వాగత్ సెంట్రల్ కమిటీ సభ్యులో, వస్తున్నవాళికి స్థానాలు చూపుతూ, పంపుతున్న కమాండెంటో పట్టుకొంటున్నారు. నిర్మొగమాటంగా బయటకు పంపేస్తున్నారు. వారి అవస్థచూసి టిక్కట్లులేని సోదర ప్రేక్షకులు మహానందపడుతున్నారు.

సభలోకి రావాలని అక్కడచేరిన వారిలో పదోవంతు మందికికూడా ధియేటరులో చోటుదొరకదు.

రీటా, పావెల్‌లు చాలశ్రమపడి ద్వారంవరకు నెట్టుకు వెళ్ళేరు. కార్లమీద, బస్సులమీద, ట్రాములమీద ప్రతినిధులు వచ్చిపడుతున్నారు. అలావచ్చినవారు ద్వారంవద్ద పెద్దగుంపు అయ్యేసరికి రెడార్మీమనుష్యులూ, ఇతర ప్రేక్షకులూ వారికి దారిఇచ్చి గోడలప్రక్కగా నిలబడ్డారు. ఆసమయంలో ద్వారంవద్ద ఒకకేక వినిపించింది.

"బౌమన్ ఇన్‌స్టిట్యూట్ వాళ్ళురాండి."

"రాండి కామ్రేడ్స్! మనపక్షం నెగ్గింది."

"హుర్రా."

పావెల్, రీటాలతో కామ్‌సోమాల్ బాడ్జిధరించిన ఒక యువకుడుకూడా ద్వారంలోంచి దూరేడు. కమాండెంటు కన్నుగప్పి సరాసరి ప్రతినిధుల సీట్లనేపు నడిచేడు. మరు క్షణంలో జనం మధ్య కలిసిపోయేడు.

వెనకగా వున్న రెండుసీట్లూ చూపి రీటా వానిలో కూర్చుండామంది.

ఇద్దరూ కూర్చున్నారు.

"నిన్ను ఒకటి అడగా లనుకొన్నా. వెనకటి సంగతే ననుకో. అయినా సమాధానం చెప్పాలి సుమా. అప్పుడు మన తరగతులకు రావడం మానేసి, స్నేహం తెగ తెంపులు చేసేవు. ఏమిటి కారణం?"

రీటా కనిపించినప్పటినుంచి ఈ ప్రశ్న వస్తుందనుకొంటూనే వున్నాడు. కాని, ప్రశ్నవచ్చాక పావెల్‌కు ఏం చెప్పాలో తోచలేదు. ఆమెముఖంవంక చూసేడు. ఇద్దరి చూపులూకలిసేయి. తనరహస్యం ఆమెకూ తెలుసునని అర్థం చేసుకొన్నాడు.

"ఎందుకో నువ్వూ ఎరుగుదు వనుకుంటా, రీటా. అదంతా మూడేళ్ళనాటిమాట అనుకో. కాని ఆనాడు చేసిన పని చాలతప్పు అని అనిపిస్తూంది. కోర్చాగిన్ తనజీవితంలో పెద్దవీ, చిన్నవీ అనేకతప్పులు చేసేడు. అది వాటిల్లోఒకటి."

రీటా ఒక చిరునవ్వు నవ్వింది.

"ఉపోద్ఘాతం బాగానేవుంది. ఇంక అసలు సంగతికి రా."

పాపెల్ నెమ్మదిగా చెప్పుకుపోయేడు.

"అది నా గొప్పతనమని చెప్పే అవకాశానికి వీలు లేదు. గాడ్‌ఫ్లే, అతని విప్లవ శృంగారమూ అంతమని చేసేయి. తమ ఆదర్శాలకోసం జీవితం అంకితం చేసిన వీరపురుషుల జీవితాలు ఆకోజుల్లో తెగచదివేవాణ్ణి. వాళ్ళలా వుండాలనేది నా ఆశయం. నేమొంద నాకెంతో మనస్సు వుండేది. కాని గాడ్‌ఫ్లే దానిని అణచివేసేసేడు. అదంతా తెలివితక్కువ వ్యవహారం అని ఇవాళ అనుకొంటున్నా. ఎంతో విచారమూ కలుగుతూంది."

"అయితే గాడ్‌ఫ్లే విషయమై నీఅభిప్రాయంమార్చుకొన్నావా?"

"లేదు. రీటా. అడేంకాదు. మన మనోబలాన్ని పరీక్షించుకొనేటందుకు అనవసరపు బాధలు పడకూడదనేది నా కిప్పుడు అర్థమయింది. గాడ్‌ఫ్లే సాహసం, కష్టసహనశక్తి, ముఖం చిట్లించకుండా, మూలగకుండా ఓర్చుకోగల ప్రతిభా, వీటిని నేను చాల మెచ్చుకుంటాను. సమాజంలోని ఏ ఒకవ్యక్తిజీవితంతోనూ బోల్చడానికి వీలులేని ఉత్తమ జీవితం గడపాలనేది నా ఆశయం."

రీటా ముఖాన చిరునగవు కనపడింది. ఆమె ఆలోచనలు భూతకాలంలో విహరిస్తున్నాయని ఆమె ముఖమే చెప్పింది.

"మూడేళ్ళక్రితం ఈమాట చెప్పివుంటే ఎంతబాగుండేది."

"బాగుండేది. నేను నీకు ఒక మామూలు స్నేహితుణ్ణి మాత్రమే..."

"అంతకన్న ఎక్కువే అయివుండే వాడివి"

"ఆ పొరపాటు దిద్దుకోలేనూ?"

"లేదు. సాధ్యంకాదు కామ్రేడ్ గాడ్ఫ్లే! మించిపోయింది."

రీటా చిరునవ్వుతో తనభావాన్ని విశదీకరించింది.

"నాకో చిన్న కూతురుంది, ఎరుగుదువా? వాళ్ళ నాన్న అంటే నాకు అమిత ఇష్టం. మేము ముగ్గురం విడిపోలేము."

ఆమె పావెల్ చేతిని నెమ్మదిగా తట్టింది. అత డెంత వ్యథ పడతాడోనని ఆమె ఎంతో భయపడింది. కాని ఆమె భయం అకారణమని గ్రహించగలిగింది. ఈ మూడేళ్ళలో అత డెంతో గట్టిపడ్డాడు. శారీరకంగానే కాదు. మానసికంగాకూడా దృఢపడ్డాడు. తనమాట కాతని మనస్సు చాల నొచ్చుకుంది. కాని అదేమీ మాటల్లో తేలలేదు.

నేను పోగొట్టుకున్నదానికన్న పొందవలసిందే చాలావుంది"

ఏదో మాటవరుసకు చెప్పింది కాదనీ, హృదయపూర్వకంగా అంటున్నదే అనీ, రీటా గ్రహించింది.

వేదిక సమీపంలో వున్న స్థానాలకు పోవలసిన సమయమయింది. లేచి, యూక్రేనియన్ ప్రతినిధులు కూర్చున్న ముందు వరుసల్లోకి వెళ్ళేరు. బ్యాండు ప్రారంభ

మైంది. 'భవిష్యత్తు మనదే.' – ననే మాటలు ।వాసిన బేనర్లు హాలంతా రెపరెప లాడుతున్నాయి. వేలకొద్దిమంది హాలులో, 'బాక్స్'లలో, గేలరీలలో కూర్చుని వున్నారు. అంతు పొంతు లేని శక్తి, స్తోమతులు గల ఒక మహా త్తర సంస్థలో వారంతా సభ్యులు. వేదిక వెనుక నున్న తెరమీద ''భవిష్యత్తు మనదే'' అన్న మాట పెద్ద పెద్ద అక్షరాలతో చిత్రించబడింది. వేలకొలదిమంది కళ్ళు దానిమీదనే వున్నాయి.

ఇంకా జనం వస్తూనే ఉన్నారు. మరో కొద్ది నిము షాలు గడిచేయి, తెర తొలగించబడింది. రష్యను కమ్యూ నిస్టు యువజనసంఘ కేంద్రకమిటీ కార్యదర్శి తడబడుతూ వచ్చి ప్రకటనచేసేడు.

''రష్యన్ కమ్యూనిస్టు యువజన సంఘం ఆరవమహా సభ ప్రారంభమయింది. విప్లవంయొక్క ఉత్తేజ, శక్తి ఆక్షణంలో కనిపించినంతగా పావెల్ కోర్చాగిన్‌కు అంతకు పూర్వం ఎన్నడూ అనుభవం కాలేదు. ఏదో చెప్పలేని ఆనందం, అభిమానం అతనిలో వుప్పొంగాయి. బోల్షివిక్ యువవీరుల మధ్య నిలబడగలిగిన అదృష్టాని కాతను ఎంతో గర్వపడ్డాడు.

మహాసభ జరిగిననాళ్ళూ అతనికి వూపిరితిరక్కుండా పని తగిలింది. తెల్లవారింది మొదలు రాత్రి ప్రొద్దుపోయే వరకూ ఏదోపని. అందుచేత రీటాను మరల ఆఖరురోజునే గాని కలుసుకోవడం పడలేదు. ఆరోజున యూక్రేనియన్ ।పతినిధులు కొందరితో ఆమె వచ్చింది.

"మహాసభ పూర్తికాగానే రేపే వెళ్ళిపోతున్నా. మళ్ళీ మాట్లాడుకొనేటందుకు వీలుచిక్కుతుందో, చిక్కదో. అందుచేత నాడైరీ రెండు నోట్‌బుక్కులలో వ్రాసిపడిఇస్తాను. ఒక చిటీకూడా వుంది. పుస్తకాలు చదివి పోస్టులో నాకు పంపించు. నీతో చెప్పాలనుకొన్నా, చెప్పివుండని సంగతులన్నీ వాటిలో చూచుకో, కనబడతాయి."

పావెల్ ఆమెతో కరచాలనం చేశాడు. ఆమె ముఖ కవళికలను మనస్సులో ముద్రించుకొనేటందుకు ప్రయత్నిస్తున్నట్లు చాలసేపు ఆమెవంకనే చూస్తూ నిలబడ్డాడు.

అనుకొన్న ప్రకారం మరునాడు థియేటరు మెయిన్ గేటులో వారిద్దరూ ఒకరినొకరు కలుసుకొన్నారు. ఒకచిన్న పుస్తకాల కట్టనూ, సీలుచేసిన కవరునూ, రీటా అతనిచేతిలో పెట్టింది. చుట్టుప్రక్కల అంతా జనమే. కనక వారిలో ఒక్కరూ సెలవు తీసుకొంటున్నప్పు డెట్టివ్యక్తీకాలను ప్రదర్శించ లేదు. రీటా కళ్ళు చెమ్మగిల్లాయి. ఆమెకు తనయెడ గల అభిమానం గల లోతులను అత డా కళ్ళలో చూచుకొన్నాడు.

మరునాడిద్దరూ చెరో రైలులోనూ చెరో దిశగానూ వెళ్ళిపోయేరు. పావెల్ ఎక్కిన బండిలోనే యూక్రేనియన్ ప్రతినిధులు చాలామంది ప్రయాణంచేస్తున్నారు. కీవ్ నుంచి వచ్చిన కొంతమంది ప్రతినిధులు అతని బండిలో ఎక్కారు. సాయంకాలం ప్రయాణికులంతా పక్కలు పరుచుకొన్నారు.

ఓకునేవ్ ప్రక్కనున్న బల్లమీద గుర్రుపెడుతున్నాడు. పావెల్ నెమ్మదిగా దీపం దగ్గరకు జరుపుకొని జాబువిప్పేడు.

"పావెల్ ! ఈ మాటలు నీతో చెప్పేవుంటను. కాని అంతకన్న జాబులో వ్రాయడమే మేలులే – ఒక్కటిమాత్రం గుర్తుంచుకో – మహాసంభవమంది మనం మాట్లాడుకొన్న విషయం, నీ జీవితాన్ని మోడుచేయడానికి, నీవు మంచి మనోధైర్యం గలవాడివనీ, నువ్వు ఆమాటను మాటవరసకు అనివుండలేదనీ నాకు తెలుసును. జీవితంవిషయంలో ఏదోలే అన్నట్లు నేను వ్యవహరించ లేదు. హృదయపూర్వకమైన ప్రేమ వున్నప్పుడు, వ్యక్తిగత సంబంధాలు మార్పుపొందితే పొందవచ్చు. నీ విషయంలో నేను ఆ విధంగా వ్యవహరించేను. కాని యీవనోద్రేకాలకు నేను లోనుకాదలచలేదు. అందులో మన కిద్దరకుకూడా సుఖం వుండదు. కాని, నువ్వు నీ స్వవిషయంలో అంత కఠోరంగా వ్యవహరించి వుండకూడదు. పావెల్ ! మన జీవితం మొదటినుంచీ, చివరకంటా పోరాటంగానే వుండనక్కర్లేదు. నిజమైన ప్రేమకు, అందువల్ల కలిగే సుఖాలకూ జీవితంలో నిషేధాలుండనక్కర్లేదు.

"ఇంక నీ జీవితగమ్యంగురించి, నా కేమీ అభ్యంతరాలేదు. అభివందనలు...

"కిటా"

పావెల్ ఏమేమో ఆలోచించుకుంటూ జాబును చింపేసి, కిటికీలోంచి బయటకు పారేసేడు.

రీటా యిచ్చిన నోటుబుక్కులు రెండూ తెల్లవారే సరికి చదివేసేసు. కాగితంలో చుట్టి పోస్టు చెయ్యడానికి సిద్ధం చేసేసు. ఓకుసేవ్, పాంకాటోవ్ వగైరాలతో కలిసి అతడు ఖారోకవ్‌లో దిగేసు. కీవ్‌లో అన్నాతో వున్న శాల్యాను తీసుకురావడానికై ఓకుసేవ్ కీవ్‌కు వెళుతున్నాడు. యూకే నియన్ కామ్‌సోమాల్ కేంద్రకమిటీ సభ్యులుగా పాంక్రాటోవ్‌ను ఎన్నుకొన్నారు. అతనికి కీవ్‌లో పనుంది. వాళ్ళతో వెళ్ళి, కీవ్‌లో అన్నానూ, దుబావానూ చూడాలను కొన్నాడు పావెల్.

కీవ్‌లో పోస్టాఫీసుకు వెళ్ళి, రీటాకు పుస్తకాలపార్సెల్ పంపేసు. తిరిగి వీధిలోకి వచ్చేసరికి మిగతా అందరూ వెళ్ళి పోయేసరు. ఇంక ఒంటరిగానే బయలుదేరేసు. అన్నా, దుబావాలు కాపురంవుంటున్న ఇంటిముందరే ట్రాము ఆగింది. అతడు దిగి మెల్లెక్కి రెండోఅంతస్థుకి వెళ్ళేడు. మెట్లకు ఎడమచేతిప్రక్కన అన్నా గది వుంది. తలుపు తట్టేడు. ఎవరూ పలుకలేదు. అంత ప్రొద్దున్నే పనిలోకి ఎందుకు వెళుతుంది? ప్రక్కగది తలుపు తెరుచుకొంది. నిద్రమొఖంతో దుబావా బయటకు వచ్చేడు. ముఖం బొగ్గులామూడిపోయింది. కళ్ళు గుంటలుపడ్డాయి. మనిషి మాట్లాడితే ఉల్లిపాయల వాసన. సగం తెరచివున్న తలుపులోంచి లోపలమంచంమీద ఎవరో ఆడదిపడుకొన్నట్లు కనిపించింది.

అతడు తలుపులోనికి చూస్తున్నాడని కనిపెట్టి దుబావా బయటకు వచ్చి తలుపులు మూసేసేడు. అతని మొగంకేసిచూడకుండానే మాట్లాడుతున్నాడు.

"కాబోయే భార్యాభర్తలకోసం వచ్చేవనుకుంటా, ఆమె ఇక్కడ వుండటం లేదని కాకి సంగతి చెలియుదా?

కోర్చాగనే ఆమెని మాట్లాడించటానికి ఇలా చూసేడు.

"తెలియదు, ఎక్కడుంటూంది?"

దుబాలా వున్నట్లుగా మండిపడ్డాడు.

"వచ్చింది."

"...దుబాలా లేనుస్తూ నెక్కిరింతగా మొదలు పెట్టేడు.

"ఊరుకో జెడదాయని వచ్చేవు కాబోలు పాపం. ఖాళీభర్తీ చేయొచ్చు. మంచి సమయానికివచ్చేవు. ఫర్వాలేదు. వద్దంటుండని భయపడకు. నీమీద ఎంతో యిష్టమని అదే ఎన్నోమాట్లు చెప్పింది లే. ఈ ఛాన్సు పోగొట్టుకోకు... ఆ వేడిమీదే వెళ్ళి మీరాయిద్దరి మనస్సులూ, శరీరాలూ కలుస్తాయిలే..."

పావెల్‌కు ఎంతో కోపంవచ్చింది. కాని మనస్సు నతి కష్టంమీద నిగ్రహించుకొన్నాడు.

"ఏమిటిల్లాఅయ్యేవు, దుబాలా! ఇల్లా తయారవు తావని ఎప్పుడూ అనుకోలేదు. వెనక ఇల్లా వుండేవాడివి కాదు. ఎందుకు పాడయిపోతావు?"

దుబాలా సిమెంటుగోడకు జేరబడ్డాడు. గోడ, నేల చల్లగావుంది కాబోలు. వణికేడు.

తలుపు తెరుచుకుంది. బుంగమొహం ఆడదొకర్తె కనిపించి దుబాలాను పిలిచింది.

''లోపలికిరా. ఎందుకక్కడ నిల్చున్నావు?''

ఆమెకు మరోమాట అనడానికి అవకాశం ఇవ్వకుండా తలుపులు మూసేసి దుబాసా అడ్డంగా నిలబడ్డాడు.

''వ్యసహారంమాత్రం బాగుంది. ఎల్లాంటి స్నేహాలు చేస్తున్నావో తెలుస్తూందా! నీగతి ఏమవుతుంది?''

ఇంక దుబాసా ఒక్కమాటకూడావినిపించుకోదలచలేదు.

''నే నెవర్తి పక్కలో పడుకోవాలోకూడ నువ్వే చెప్పాలా? నీ ఉపదేశా లింక చాలించు. వచ్చినచోటి కెళ్లు. దుబాసా త్రాగి, బజారుముండలతో దొర్లుతున్నాడని చెప్పుకో.''

పావెల్ ఆతని దగ్గరకువెళ్ళి ఆవేశాన్ని, అసహ్యాన్నీ అణచుకొంటూ హితవు చెప్పబోయేడు.

''మిత్యా! ఆ ఆడదాన్ని వొదుల్చుకో. చెప్తున్నా వినుం...''

దుబాసాముఖం నల్లబడింది. మరు మాట్లాడకుండా తనగదిలోకి వెళ్ళిపోయేడు.

''చవట'' - అనుకుంటూ పావెల్ నెమ్మదిగా మెట్లు దిగిపోయేడు.

* * *

రెండేళ్ళు గడిచిపోయేయి. నిత్య నూతనఘటనలతో రోజులూ, వారాలూ, నెలలూ దొర్లిపోయేయి. ప్రపంచంలో మొట్టమొదటిమారు తమదేశ సంపదలను, దేశ

భవిష్యత్తును తమచేతులలోకి తీసుకొని పదహారు కోట్లమంది ఒక మహా త్వరమైన పూనికతో పని ప్రారంభించేరు. యుద్ధాలలో విధ్వస్తమైన ఆర్థికవ్యవస్థని పునర్నిర్మించుకొన్నారు. దేశం బలపడింది. కొత్త ఉత్సాహం పుట్టుకొచ్చింది. పని మాని మూలబడిన ఫ్యాక్టరీలు మళ్ళీ తెరిచేయి.

ఈ రెండేళ్ళూ పాపెల్ వంచిననడుం ఎత్తకుండా పని చేసేడు. వట్టినే కూర్చుంటే ఆ మనిషికి తోచదు. బద్ధకంగా నిద్రలేచి పదికొట్లసరికి నీరసంగా పక్క-మీదికిచేరే స్వభావం గలవాడుకాదు. ఒక్క-క్షణం వ్యర్థంచేయడం జరిగితే ప్రాణం కొట్టుమిట్టాడిపోతుంది.

ఆ రెండేళ్ళూ నిద్రకూడా సరిగాపోలేదు. రాత్రి పొద్దు పోయేవరకూ ఆతనిగదిలో దీపం వెలుగుతూనేవుంటుంది. కిటికీలవద్ద నలుగురో, అయిదుగురోచేరి ఏదోపుస్తకం చదువుకుంటూ కనిపిస్తారు. ఈ రెండేళ్ళలోనూ మార్క్స్ ప్రాసిన 'కాపిటల్' మూడోభాగాన్ని క్షుణ్ణంగా చదివేడు. పెట్టుబడిదారీ విధానంలో నొప్పికలగకుండా జలగలా పీల్చి పిప్పి చేయడం ఎల్లా జరుగుతూందో వాళ్ళకి అర్థంఅయింది.

కోర్చాగిన్ పనిచేస్తున్న ప్రాంతంలోనే పనిచేయడానికి రజ్వాలిఖిన్ వచ్చేడు. జిల్లా కామ్‌సోమాల్ సంస్థకు కార్యదర్శిగా నియమించవలసిందని గుబెర్నియాకమిటీ సిఫారసు వుత్తరం ఇచ్చి ఆతనిని పంపింది. ఆతడు వచ్చినవేళకి కోర్చాగిన్ ఏదో పనిమీదవెళ్ళేడు. ఆతడు మరల వచ్చేసరికి బ్యూరో రజ్వాలిఖిన్‌ను జిల్లాలోకి పంపించింది.

ఒక నెలరోజులుపోయేక పావెల్ రజ్వాలిఖిన్ జిల్లాకు చూడడానికివెళ్ళేడు. పెద్దగా సాధ్యంలేకపోయినా కొత్త కార్యదర్శినిగురించి అనేక కథలు వినిపించేయి. ఆతడు త్రాగుడు ప్రారంభించేడు. జోహుళుమ్‌గాళ్ళని చుట్టూ చేర్చుకొన్నాడు. పార్టీపనిమీద శ్రద్ధాభక్తులున్నవాళ్ళని గదిమేస్తున్నాడు. ఆ వివరాలన్నింటిని ఆతడు బ్యూరోముందుంచేడు. అంతా విన్నాకకూడా బ్యూరోలో కొందరు రజ్వాలిఖిన్‌ను గట్టిగా మందలించి వదులుదామనేసరికి పావెల్‌కు ఎంతో తామసం కలిగింది. లేచేడు.

"ఆతనిని మళ్ళీ పార్టీలోకి తీసుకోకూడదనీ, బహిష్కరించాలనీ నా అభిప్రాయం."

ఆ ప్రతిపాదనకు అందరూ నిస్తబ్ధులయ్యేరు. అది చాలకఠోరశిక్ష అని అభిప్రాయపడ్డారు. కాని పావెల్ తన పట్టుదల విడవలేదు.

"ఆ చవటని పార్టీనుంచి త్రోసెయ్యడం అవసరం. మానవుడుగా అభివృద్ధిపొందేటందుకు అతనికి అన్ని అవకాశాలూ వున్నాయి. కాని కామ్‌సోమాల్స్‌లో కలియలేక పోయేడు."

పావెల్ బెరెజ్డోవ్‌లో జరిగిన ఘటనను వివరించేడు.

రజ్వాలిఖిన్ ఉగ్రుడయ్యేడు.

"వ్యక్తిగత కక్ష తీర్చుకొనేటందుకు పావెల్ పూను కొన్నాడు. వట్టి నీలాపనింద విని ఇదంతా ప్రారంభించేడు. తన కేమన్నా సాధ్యంవుంటే ఎదుట పెట్టమనండి. కోర్చా

గిన్ ఏదో దొంగవ్యాపారం చేస్తున్నాడని నేనంటే, ఆమాట పట్టుకొని ఆతనిని పార్టీనుంచి బహిష్కరిస్తారా? ఏమున్నా వుంటే వ్రాతమూలకమైన సాక్ష్యం తెమ్మనండి.

"ఏంఫర్వాలేదు. కావలసిన సాక్ష్యంఅంతాతీసుకొస్తా."

రజ్వాలిఖిన్ గది విడిచిపోయేడు. ఓ అరగంటసేపు పావెల్ తన నాయ్యాధారంచూపి, బ్యూరోను వప్పించేడు. కామ్‌సోమాల్‌లో వుండదగనివాడుగా నిర్ణయించి రజ్వాలిఖిన్‌ను బ్యూరో బహిష్కరించింది.

* * *

వేసవి సెలవు లిచ్చేరు. ఒకరితర్వాత ఒకరు పావెల్ తోడి కార్యకర్తలందరూ సెలవులమీద వెళ్ళేరు. ఆరోగ్యం బాగుండనివాళ్ళు సముద్రతీర ప్రాంతాలకు వెళ్ళేరు. శానిటోరియములలో వుంచేటందుకు కావలసిన ఆర్థిక సదుపాయాలు సమకూర్చుకోవడంలో వారికి పావెల్ సహాయపడ్డాడు. పనికి నలిగి, నీరసపడి వారు సెలవుదొరికేసరికి పరుగెత్తిపోయేరు. వారు చేయవలసిన పనికూడా పావెల్‌మీదనే పడింది. ఆతడు గొణగగనైనా గొణగకుండా ఆ భారాన్ని తీసుకున్నాడు. వెళ్ళినవాళ్ళు ఆరోగ్యం కూర్చుకొని తిరిగి వస్తే కొత్తవాళ్ళు సెలవుతీసుకొంటున్నారు. వేసవికాలం పొడుగునా ఆఫీసులో మనుష్యులు తక్కువగానే వున్నారు. కాని, ఏపని మానుతుంది? పావెల్‌కు ఒక్కరోజుకూడా విశ్రాంతిలేదు.

వేసవి గడిచిపోయింది. అకురాలుకాలం, శీతకాలమూ వస్తూందంటేనే ఆతడికి భయంఅవుతూంది. గాలిమారడంతో శరీరంలో బాధలు మళ్ళీ హెచ్చుతాయి.

ఆ ఏడాది వేసవి ఎప్పుడువస్తుందాయని ఆతడు రోజులు లెక్కపెట్టుకున్నాడు. పైకి చెప్పడానికి ఒప్పుకోకపోయినా ఏకేటా తనశక్తి దిగజారిపోతూందనేది ఆతనికి అర్థం అయింది. తానున్న స్థానంలో పని చాలావుంది. ఇంక చెయ్యలేనని కాడి క్రిందపడేసి పనిచెయ్యలేని స్థితిలోవున్నట్లు సర్టిఫికెట్ తీసుకొనిపోవడమో లేక కదలగలిగినంతవరకూ అక్కడేవుండి పనిచెయ్యడమోతప్ప మారుదారిలేదు. ఆతడు కదలగలిగినంతవరకు తనపని మానరాదనే అనుకున్నాడు.

ఒకరోజున ఏరియాకమిటీ (పార్టీ) మీటింగు జరుగుతూంది. డాక్టర్ బార్టెలిక్ సభలో పావెల్‌పక్కనే కూర్చున్నాడు. ఆయన ఏనాడో బోల్షివిక్ పార్టీలోచేరి రహస్య కార్యకర్తగా పనిచేసినవాడు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ప్రజారోగ్యశాఖ డైరెక్టరుగా వుంటున్నాడు.

"కోర్చాగిన్! నువ్వు ఆరోగ్యంగా కనబడ్డంలేదు. ఏలావుంటున్నావు? మెడికల్ కమిషన్ నిన్ను పరీక్షించిందా? పరీక్షచేయించుకోలేదు అనుకున్నాఅబ్బాయి! నీవొళ్ళంతా మరమ్మతు చేయవలసివున్నట్లు కనిపిస్తూంది. గురువారం నాడు ఓమారు రా. పరీక్షచేస్తాం."

పావెల్ వెళ్ళనేలేదు. ఆతనికి తీరికలేదు. కొన్నాళ్ళు చూసి ఆయనేవచ్చి పావెల్‌ను మెడికల్ కమిషన్ ముందుకు

లాక్కు-పోయేము. ఆ కమిషన్‌లో ఆయనొక సభ్యుడు. నరము లకు సంబంధించిన వ్యాధులలో ఆయనకు ప్రత్యేకనైపుణ్యం వుంది. మెడికల్ కమిషన్ ఆయనను పరీక్షించింది" – దీర్ఘ కాలం సెలవుఇచ్చి క్రీమియాలోవుంచాలి. వైద్యం చేయిం చాలి; లేకపోతే చాల ప్రమాదకరం."

ఈ సిఫార్సుకుముందు అతని శారీరకరోగాల లాటిన్ పేర్ల పట్టిక ఒకటిచ్చేరు. దానివలన పావెల్‌కు అర్థం అయి నది వొక్క-టే—అసలుజబ్బు అతని కాళ్ళల్లోలేదు. అసలు నరాలకూడలి దెబ్బతింది. ఆ దెబ్బకూడా చాలాతీవ్రమైనది.

కమిషన్ నిర్ణయాన్ని బొల్షెవిక్ పార్టీ బ్యూరోముందు వుంచేరు. కోర్చాగిన్‌ను వెంటనే విడుదలచేసి, సెలవు ఇవ్వా లనే ప్రతిపాదన ఏకగ్రీవంగా ఆమోదించబడింది. ఆర్డనై జేషనల్ డిపార్టుమెంటు అధ్యక్షుడు స్బిత్నేవ్ వచ్చేవరకు తనకు సెలవు ఇవ్వవద్దని కోర్చాగినే కోరేడు. మనిషి అనే వాడు లేకుండా కమిటీని వదిలిపోవడం అతనికి ఇష్టంకాలేదు. బ్యూరో అంగీకరించింది. బొల్షెవిక్ కాదన్నా అతనిమాట సాగలేదు.

మరో మూడువారాల్లో పావెల్ సెలవుమీద వెడ తాడు. అదే అతనిజీవితంలో తీసుకొనే మొదటి సెలవు. యూపటోరియా శానిటోరియంలో అతనికి మంచం కేటా యింపు జరిగింది. ఆ వార్తను తెలుపుతూ ఆయనకో జాబు కూడా వచ్చింది.

ఈ మూడువారాలూ ఆతడు మరింత కష్టపడి పని సాగించేడు. ఏరియా కామ్రేడ్‌ల విస్తృతసమావేశం జరిగించేరు. సగంసగంగావున్న పనులు పూర్తిచేసెయ్యడానికి పూనుకొన్నాడు. పని మధ్యలో వదలిపోతే, కొత్తవాళ్ళకు అర్థంకాదని ఆతని ఆలోచన.

సముద్రతీర ప్రయాణసమయం దగ్గరపడింది. సరిగ్గా ఆ రోజుల్లోనే చాల అసహ్యకరమైన ఘటన ఒకటి జరిగింది.

నమ్మశక్యంకాని ఘటన అది.

ఆ రోజున పార్టీ ప్రచారశాఖ కార్యాలయంలో మీటింగువుంది. తనపని పూర్తిఅయ్యేక పావెల్ అక్కడికి వెళ్ళేడు. వెళ్ళేసరికి ఆఫీసులో ఎవరూలేరు. ఇతరులు వచ్చే దాకా ఏదో పుస్తకం తీసుకుని, బీరువావెనకాల కిటికీవద్ద కూర్చున్నాడు. మరి కాస్తసేపటికి నలుగురూ వచ్చేరు. బీరువా అడ్డంపుండడంచేత ఆతడికి వాళ్ళూ, వాళ్ళకి అతడూ కనపడ్డంలేదు. కాని ఫయిలోకంఠం గుర్తుపట్టగలిగేడు. అతడు ప్రాంతీయ ఆర్థికశాఖలో పనిచేస్తాడు. పొడుగయిన వాడు. మనిషి చూడముచ్చటగా చురుగ్గా వుంటాడు. తాగుతాడనీ, ఆడవాళ్ళవెంట పడతాడనీ చెప్పుకుంటారు.

ఫయిలో ఒకప్పుడు పార్టిజాన్ దళాలలో పనిచేసేడు. ఆ రోజుల్లో మాఖ్నోమనుష్యుల్నో, మరొకళ్ళనో తరిగేసేనని తెగ గొప్పలు చెప్పుకొంటూంటాడు. అతనినిచూస్తేనేచాలు పావెల్‌కు సరిపడదు. ఒకనాడు ఒక కామ్రేడ్ పడుచు ఏడుస్తూవచ్చి పావెల్‌వద్ద అతనిమీద ఫిర్యాదుచేసింది.

ఫయిలో ఆమెను పెళ్ళిచేసుకొంటానంటూ వగ్గిరికి చేశేడట. ఇద్దరూ ఓవారం రోజులు కాపురంకూడా చేసేరట. తర్వాత ఆతడు వెళ్ళిపోయేడు. ఇప్పుడు కనిపించినా మాట్లాడడు. ఆ సమస్య కంట్రోల్ మిమిషనే ఎదుట విచారణకు వచ్చింది. కాని, ఆ అమ్మాయి తన ఆరోపణకు సాక్ష్యంచూపలేక పోయింది. ఫయిలో బయటపడ్డాడు. కాని, పావెల్‌కు ఆ అమ్మాయి చెప్తున్నది నిజమేనని తోచింది. ఇప్పు డాతడున్నట్లు ఎరగక వాళ్ళు స్వేచ్ఛగా మాట్లాడుకుంటూంటే పావెల్ ఆశ్చర్యంతో వింటున్నాడు.

"ఫయిలో! ఎల్లావున్నదేం వ్యవహారం?"

ఆ ప్రశ్న వేసినవాడు గ్రిగోవ్. అతడు ఫయిలో ప్రియమిత్రులలో ఒకడు. ఏమీ తెలియదు. మూర్ఖుడు. సంకుచిత స్వభావుడూ. అయినా ఆతడేలాగయాడో ప్రచారకుడయ్యేడు. అలా పిలిపించుకోవడం ఆతనికి మహాసరదా. ఏమీ సందర్భం లేకపోయినా తానొక ప్రచారక కార్యకర్త నని ఏదోవిధంగా చెప్తూనేవుంటాడు.

"ఒకేయి, నిన్ననో పిట్టనిపట్టుకొన్నా. కొరోతయేవాని ఎరుగుదువుగా. అది లొంగేఘటంకాదన్నావు జ్ఞాపకంవుందా చూశా. మనం రమ్మంటేకాని ఆడది వుంటుందేం?"

మరో బూతు అభినయంతో ఫయిలో తన విజయ వార్తను మిత్రులకు అందించేడు.

అమాటలు వినేసరికి పావెల్ మండిపోయేడు. కోపంతో వణికిపోయేడు. కొరోతయేవా మహిళాశాఖ అధ్యక్షురాలు.

తనతోపాటే ప్రాంతీయకమిటీలోకి వచ్చింది. ఉత్సాహవంతురాలనీ, పనికి విసుక్కోదనీ, మంచిస్వభావంగలదనీ పావెల్ ఎరుగును. స్త్రీ లెవరువచ్చి ఏసహాయం, ఏసలహాకోరినా జాగ్రత్తగా ఆలోచించి సమాధానం ఇస్తుంది. కమిటీలోవున్న ఇతర కార్యకర్తలకు ఆమెమీద ఎంతో అభిమానం. ఆమెకు చెల్లికాలేదని పావెల్ ఎరుగును. ఫయిలో మాట్లాడినది ఆమెను గురించేనని ఆతడు అర్థం చేసుకొన్నాడు.

ఇంతలో మరొకరెవరో ఫయిలో నిజాయితీని శంకిస్తూన్నట్లు నటిస్తూ రెచ్చగొట్టేరు.

"కోతలుకొయ్యకు. ఆవిడంటే మేము నమ్మం."

"కోస్తున్నానూ! మనమంటే ఏమనుకుంటున్నావేమిటి? మహామహావాళ్ళని లొంగదీసేను. ఇది లెక్కేమిటి? ఉన్నదల్లా ఏంచెయ్యాలో, ఎల్లామాట్లాడాలో తెలిసివుండాలి. వాళ్ళధోరణి తెలిసివుండాలి. ఒక్కొక్కర్తి పలకరిస్తేచాలు పక్కలోకివస్తూంది. అల్లాంటిరకం. ఛెస్! ఏం లాభంలేదు. ఇంక కొందరున్నారు. వాళ్ళు నెలరోజులైనా కదలిక చూపించరు. ప్రధానమైనది వాళ్ళ మనస్తత్వాన్ని అర్థం చేసుకోవాలి. సరిగ్గా అతికేటట్లు మాట్లాడాలి. ఒకేయ్. అదో పెద్దశాస్త్రంఅనుకో. మనకి ఇల్లాంటి వ్యవహారాలన్నీ కొట్టిపడేయి."

ఫయిలో ఆత్మసంతృప్తి కనబరుస్తూ పకపకనవ్వేడు. శ్రోతలంతా రెచ్చగొట్టి, ఆతడు చెప్తూంటే నోళ్ళు తెర్చి పెట్టి వింటున్నారు.

కోర్చాగిక్ లేచేను. పిడికిళ్ళు బిగించేడు. గుండెలు గుబగుబలాడిపోతున్నాయి.

''మామూలు అల్లాటప్పాకభుర్లకి కొరాతయేవా లొంగదని నాకు తెలుసు, కాని వదిలిపెట్టడం నాకు ఇష్టంగా లేదు. పైగా గిబోవ్‌తో పందెంకూడా వేసేను. పన్నెండు సీసాల బోర్డైనా పందెం. అందుచేత కొంచెం దొంగఎత్తులు ఎత్తేను. చెప్పొద్దూ. ఒకటిరెండు మాట్లు ఇంటికెళ్ళి పరిచయం చేసుకున్నా. కాని దానివలన ప్రయోజనం వున్నట్లు కనిపించలేదు. పైగా నన్నుగురించి నానా అవాకులూ ప్రచారంలో వున్నాయి. బహుశా అవి ఆమెకూడా వినేవుండొచ్చు... పెద్దగా చెప్పడానికేముంది. ముఖాముఖీ ప్రయత్నాలు లాభంలేకపోయేసరికి ఇంక పక్కదారులు తొక్కకతప్పింది కాదు. మా ప్లాన్ బలే తమాషాచేసేను. నా దుఃఖగాథ అంతా వినిపించేను. యుద్ధంలో ఎల్లా కష్టాలుపడ్డానో చెప్పేను, దేశం అంతా తిరిగేనని, అన్నిరకాల కష్టాలు చవిచూసేనని చెప్పేను. ఎక్కడా నామనస్సుకు నచ్చిన ఆడది దొరక్కపోవడంచేత ఇల్లా మంచంకోడులా వుండిపోయేనన్నాను. నాఅనిపలకరించే దిక్కుకూడా లేదన్నాను. అల్లాగే ఏవేవో చెప్పేను... ఆమె బలహీనత కనిపెట్టి కభుర్లుచెప్పేను. అయినా ఎంతఇబ్బంది పెట్టిందనీ ఓదశలో తిట్టి లేచిపోదామనిపించిందికూడా. కాని మరి ప్రతిజ్ఞమాటేమిటీ అదొకటి వచ్చిందాయె. అందుచేత వదలడానికి వీలులేదు, ఎల్లాగైతేనేం ఆ పెంకితనం వదలించేను. ఏమిటనుకొన్నారేం. దానికి

మగాడి మొహంకూడా తెలియదట్రా" అతడెవడోని! అతడెవడోని!"

ఫయిలో చెప్పుకుపోతున్నాడు.

పావెల్ మహాకోపంతో అదిరిపోతూ వచ్చేడు.

"వెధవా!"

"నేను వెధవనా? చాటునకూర్చుని ఇతరులాడుకొనే మాటలువింటున్న నువ్వెవరివి?"

పావెల్ ఇంకా ఏదోఅన్నాడు. ఫయిలో త్రాగిన నిషాలోవున్నాడు. వెంటనే చొక్కాకాలరుపట్టుకొని గుంజడం మొదలుపెట్టేడు.

"తిడతావటరా?"—అంటూ ఒక్కగుద్దు గుద్దేడు.

పావెల్ పక్కనున్న ఓకుర్చీని తిక్కొట్టేడు. ఆదెబ్బతో ఫయిలో నేలకరిచేసేడు. అదృష్టవశాత్తూ ఆసమయంలో పావెల్ దగ్గర రివాల్వరు లేకపోయిందిగాని, ఫయిలో ఖతం అయిపోయేవాడే.

ఏమైతేనేం, తెలివితక్కువ పని జరిగిపోయింది. క్రిమియాకు బయలుదేరవలసిన రోజున అతడు పార్టీకోర్టుముందు విచారణకు నిలబడవలసివచ్చింది.

నగరంలోని సినిమాహాలులో పార్టీనాయకులంతా సమావేశం అయ్యేరు. ఈ ఘటనమీద పెద్దపెద్ద చర్చలు ప్రారంభమైనాయి. పార్టీ నీతినియమాలు, వ్యక్తిగత సంబంధాలు గురించి తీవ్రమైన వాదోపవాదాలు జరిగేయి. అసలు

సమస్య మూలపడింది. దానికి సంబంధించిన సాధారణ సమస్యలన్నీ బయటకు వచ్చేయి. ఫయిలో మహోదుసుతనంగా వ్యవహరించేడు. అపహాస్యంగా నవ్వుతూ తన తల పగల కొట్టినందుకు ప్రజాకోర్టులో కోర్చాగిన్‌కు జైలుశిక్ష వేయిస్తానని బీరాలు ప్రారంభించేడు. ఎవరు ఏ ప్రశ్న అడిగినా సమాధానం చెప్పడానికి నిరాకరించేడు.

"నన్ను అడ్డం పెట్టుకొని నోటి దురద తీర్చుకుందామనుకుంటున్నారేం? ఊహు, మీకు తోచిన నేరాలు ఆరోపించండి. నామీద ఇక్కడున్న ఆడవాళ్ళందరికి కోపమే. వాళ్ళముఖాలుకూడా చూడనని అక్కడను. మీ రేమిటో అడుగుతున్నారు. ఈ కేసే అబద్ధం ఇదే 1918 రోజులయితే ఆవెర్రిపీనుగ కోర్చాగిన్‌గాడి పని చెప్పివుండేవాడిని. ఇప్పుడు మీది రోజు. చావండి."

ఫయిలో ఇంకేమీ చెప్పడాని కిష్టపడలేదు. ఇంకొక్కక్షణంకూడా అక్కడ నిలబడలేదు.

పార్టీకోర్టుఅధ్యక్షుడు పావెల్‌ను పిలిచేడు. ఏం జరిగిందో చెప్పమన్నాడు.

పావెల్ అతికష్టంమీద ఆత్మనిగ్రహం చేసుకొని, తొందరపడకుండా చెప్పడం ప్రారంభించేడు.

"ఇదంతా నేను ఆత్మనిగ్రహం చూపించలేకపోవడం చేత వచ్చింది. ఆలోచనకు పని చెప్పకుండా చేతులు మాత్రమే వుపయోగించేరోజులు గడిచిపోయేయి. ఏదో హఠాత్తుగా జరిగిపోయింది. ఆకోపంలో ఫయిలోను కొట్టేశాను. గడిచిన కొద్దియేళ్ళ యీమధ్య ఇల్లాగ దుందుడుకుతనంగా

నాకు నేనై చర్య తీసుకోవడం ఇదే మొదలు. వాడిని కొట్టడం తప్పకాదు గాని, కొట్టడం నాహారపాటే. ఫయిలో లాంటివాళ్ళని చూస్తే మంట పుడుతుంది. కమ్యూనిస్టు విప్లవకారుడు అతడిలా ఇరుపులాగా వ్యవహరించ గలుగుతాడంటే నమ్మలేకుండా వున్నాను. నేనుచేసినది తప్పేఅయినా దాని మూలంగా మన కమ్యూనిస్టులు వ్యక్తిగత జీవితంలో ఎలావుండాలనేది నలుగురి చర్చలోకి వచ్చింది. అంతవరకది మంచిది.''

అత్యధిక సంఖ్యాకులు ఫయిలోను పార్టీనుంచి బహిష్కరించాలని చెప్పేరు. అబద్ధపుసాక్ష్యం చెప్పినందుకు గ్రిబోవ్‌ను గట్టిగా చీవాట్లు పెట్టేరు. ఈమాటు మళ్ళీ అల్లాంటి పనిచేస్తే పార్టీలోంచి బహిష్కరించాలని తీర్మానించేరు. ఆరోజున ఆసంభాషణలో పాల్గొన్నవారంతా తమ అపరాధాన్ని స్వీకరించేరు. అందుచేత హెచ్చరికలు చేసి వదిలేసేరు.

పావెల్ నరముల బలహీనతను, అతని అనారోగ్య స్థితిని గురించి డాక్టరు బార్టెలిక్ సభముందు చెప్పేడు. అటు తర్వాత పావెల్ పనిని ఖండించాలని ఎవరన్నా చెప్పినా సభవారు స్వీకరించే స్థితిలోలేరు. అతనిమీది కేసును తీసేసుకొన్నారు. పావెల్‌ను విడుదల చేసేరు.

* * *

కొద్దిరోజులకు పావెల్ ఖార్కోవ్ బయలుదేరేడు. తనను పనినుంచి విడుదల చేయవలసిందని అతడు పదేపదే

కోరగా ప్రాంతీయకమిటీ చిట్టచివరకు అంగీకరించింది. అతనిని యూక్రేనియన్ కామ్‌సోమాల్ సంస్థకు వప్పచెప్పింది. మంచి కితాబు ఇచ్చేరు. అకిమ్ కేంద్రకమిటీ కార్యదర్శులలో ఒకడు. ఖార్కోవ్ చేరగానే పావెల్ అతనిని కలుసుకొని జరిగిన కథ అంతా చెప్పేడు.

అకిమ్ పావెల్ తెచ్చిన పత్రం తీసుకొన్నాడు. "పార్టీయెడ అంతులేని విశ్వాసం" వున్నదని దాంట్లో వ్రాసి వుంది. ప్రక్క నింకో వాక్యం.

"మంచి ఆలోచనాపరుడే, కాని ఒక్కొక్కప్పుడు ఆత్మనిగ్రహాన్ని కోల్పోతుంటాడు. ఆయనలో వీర్పడిన నరాల బలహీనతే దీనికి కారణం."

అకిమ్ దానిని చదివేడు.

మంచి కితాబే ఇచ్చేరు. కాని, ఆ ఘటనతో దాని గొప్పతనం కాస్తా పోయింది. సరిలే. ఏం చేస్తాం? ఎంతో జాగ్రత్త అయినవాడికికూడా అల్లాంటివి తటస్థపడతాయి. దిగువకు వెళ్ళు. ఆరోగ్యం కుదటపడ్డాకరా. అప్పుడు నీకిచ్చే పనేమిటో ఆలోచిద్దాం."

అకిమ్ అతనికెంతో ఆప్యాయంగా వీడ్కోలిచ్చాడు.

* * *

కేంద్రకమిటీ అధీనంలో వున్న కమ్యూనార్డ్ శానిటోరియానికి పావెల్ చేరేడు. గులాబీవనం మధ్య, జలయం ప్రాంతాలు చిమ్మే నీటిధారల మిలమిలలో లెల్లని శానిటోరియం

భవనాలున్నాయి. వానిచుట్టూ ద్రాక్షపందిళ్ళు. ఆప్రదేశం అంతా వేసవి సెలవుల్లో ఆరోగ్యం చేకూర్చునేటందుకు వచ్చినవారితో నిండివుంది ... ఒక లేడీడాక్టరు పావెల్ పేరును రిజిష్టరులో వ్రాసుకొంది. ఆ పెద్దభవనంలో ఒక చివరగా వున్న విశాలమైన గది నొకదానిని ఆయనకు కేటాయించేరు. గది అంతా అతిసీటుగావుంది. పక్కబట్టలు తెల్లగా మెరిసిపోతున్నాయి. వాతావరణం అతి ప్రశాంతంగా వుంది.

పావెల్ వస్తూనే స్నానంచేసి బట్టలు మార్చుకొన్నాడు. బీచ్‌కి బయలుదేరేడు.

ఆతడు కూర్చున్న చోటికి ఎదురుగా కనుచూపుమేర వరకూ చలవరాయి పరిచినట్లుగా సముద్రం ప్రశాంతంగా కనబడుతూంది. దూరాన దిగంతాలు కలిసినచోట ఎర్రని సూర్యకాంతి నీటిమీద జాలువారుతూంది. అరుణోదయ కాలపు మసకవెలుతురులో దూరాన పర్వతాల నల్లని ఆకారాలు ఆకాశపు టంచుల్లో మలిచినట్లుగా కనబడుతున్నాయి. ఆ స్వచ్ఛమైన సముద్రపుగాలిని ఊపిరితిత్తులలో నింపుకొంటూ, ఆ ప్రశాంత నీలసముద్రదృశ్యాన్ని చూసి, ఆతడు ఆనందించేడు.

ఒక తరంగం నెమ్మదిగా దొర్లుకుంటూవచ్చి ఆతని పాదాలను తాకి తిరిగిపోయింది.

ప్రకరణం 7

కేంద్రకమిటీ శానిటోరియానికి వెనకనే సెంట్రల్ పోలీక్లినిక్ వుంది. శానిటోరియంలో వుంటున్నవాళ్ళు బీచి నుంచి తిరిగి వచ్చేటప్పుడు పోలీక్లినిక్ ఆవరణకు అడ్డుపడి రావడం మామూలు. పోలీక్లినిక్ ఆవరణ గోడపక్కన ఒక ఖర్జూరపుచెట్టుంది. దానిక్రిందనున్న రాతిసోఫామీద పావెల్ ఒక్కడూ ఆ ప్రశాంత వాతావరణంలో విశ్రాంతిగా కూర్చుంటూ వుంటాడు. తోటల్లో వస్తూ, పోతూండే జనం అక్కడినుంచి కనిపిస్తూంటారు. శానిటోరియంలో సాయంకాలంపూట వాయించే బ్యాండుసంగీతాన్ని వింటూ ఆనందించవచ్చును.

ఆరోజునకూడా ఆతడు అక్కడికే వచ్చేడు. సముద్రస్నానం, ఆతపస్నానం అయ్యేక బద్ధకంగా ఆ రాతిసోఫామీద పడుకొని కునుకుతున్నాడు.

తుండు పక్కనే ఆరవేసేడు. దానిపక్కనే కుర్చీమీద ఫర్మానోవ్ వ్రాసిన 'తిరుగుబాటు' నవల వుంది.

శానిటోరియంలోకి వచ్చేకకూడా ఆతని తలపోటు తగ్గలేదు. ఆతనిజబ్బు ఏమిటో డాక్టర్లకు అంతుచిక్కలేదు.

ఈ బాధలకు మూలం ఎక్కడుందో పట్టుకోవాలని వాళ్ళింకా తంటాలుపడుతూనేవున్నారు. అస్తమానం ఎవరోఒకరు పరీక్షిస్తూనేవున్నారు. ఆ పరీక్షలకు విసుగు పుడుతూందికూడా. ఎంత బాధగావుందంటే—తనవార్డు డాక్టరుక్కూడా దొరక్కుండా తప్పించుకోనడం ప్రారంభించేడు. వార్డు డాక్టరమ్మ చాల మంచిది. పార్టీ సభ్యురాలు. తమాషాయైన పేరు—యెరుసాలిమ్‌చిక్. పావెల్ ఎక్కడున్నాడో పట్టుకొని, ఏ స్పెషలిస్టునో కలుసుకొనేటట్లు వొప్పించడానికి ఆమె తల ప్రాణం తోకకువస్తూంది.

"అబ్బ! విసువుపుట్టి పోతూందమ్మా! రోజుకు ఓ అరడజనుమాట్లు చెప్పిందేచెప్పడం! పైగా నానాఅభ్యంతర ప్రశ్నలూను. మీ అమ్మమ్మకిగాని కొనవెర్రి వుండేదా? ముత్తాత తండ్రికి కీళ్ళనెప్పు లుండేవా? ఏమిటీ ప్రశ్నలు. వాళ్ళకేం రోగాలుండేవో నేను చూసేనా? నే పుట్టి బుద్ధి ఎరిగినాక వాళ్ళ మొగంకూడా చూడలేదు. నాకు సెగరోగమో, సవాయిరోగమో వున్నదని చెప్పించాలనే ప్రతి డాక్టరు తాపత్రయమూ. తలకొంకె ఎగరకొడతాననేవరకూ వదలరే. నన్ను కాస్త విశ్రాంతిగా వుండనీయండి. అంతే చాలు. ఇక్కడవుండే ఆరువారాలు పరీక్షల్తోనే గడపవలసి వస్తే నిజంగా పిచ్చెత్తిపోతూంది. ఎవరి తలో పగలకొట్టినా ఆశ్చర్యపడొద్దు."

యెరుసాలిమ్‌చిక్ ఆతని మాటలకు నవ్వుతుంది. హాస్య మాడుతుంది. ఓ పదినిముషాలు ఆ కబుర్లూ, ఈ కబుర్లూ

చెప్పి కొక్కటుకొని లేవదీస్తుంది. బాతాఖానీ వేస్తూ ఇద్దరూ సర్జకవర్గరకు వెడతారు.

ఈవేళ అటువంటి పరీక్ష లేమీ లేవు. భోజనానికి ఇంకో గంట వ్యవధివుంది. అంపుచేతనే విశ్రాంతిగా కళ్ళు మూసుకొని పడుకోగలిగేడు. ఇంతలో ఎవరో వస్తున్నట్లు అలుకులచప్పుడయింది. ఆతడు కళ్ళు తెరవలేదు. "నిద్ర పోతున్నానను కొని వాళ్ళే లేపిపోతారులే"—అనుకొన్నాడు. కాని ఆ అశ ఫలించలేదు. కక్కనేచున్న కుర్చీ కిర్రుమంది. వచ్చినవాడు ఎవరో పాంట్లో కూర్చున్నాడు. సన్నని పరిమళం గాలిలో తేలివచ్చింది. కూర్చున్నవాడు రెవరో ఆడుదన్నమాట. కళ్లు తెరిచేడు. తెరవగానే కనిపించింది తెల్లగా మిలమిలలాడిపోతున్న గౌను. మొత్తని స్లిప్పర్లు తొడిగిన కాళ్ళు. ఇంకాస్త తెరిచేసరికి మగవాడల్లే కత్తిరించిన బాబ్‌డ్ జుట్టు. రెండు పెద్దకళ్ళు. ఎలకపళ్ళలా చిన్నగా, సన్నగావున్న పలువరస. పావెల్ కళ్ళు తెరవగనే ఆమె చిరునవ్వు వెలయించింది.

"నిద్రాభంగం చెయ్యలేదుగదా?"

పావెల్ సమాధానం ఇవ్వలేదు. అది మర్యాదకాదని ఎరుగును. కాని, ఆమె అక్కడుండడం అతనికి ఇష్టంలేదు.

ఆమె కుర్చీలోవున్న పుస్తకంతీసి పుటలుతిప్పింది.

"మీదా?"

"ఊ."

ఒక్కక్షణం నిశ్శబ్దం.

"మీరు కమ్యూనార్డ్ శానిటోయానికి వచ్చేరుకదూ?"

పావెల్ అయిష్టంగా అటుఇటు కదిలేడు. తన్ను వదిలి పోకుండావుండేం ఖర్మం? మంచివిశ్రాంతే. ఇంక నారోగం ఏమిటని ప్రశ్నలు ప్రారంభిస్తుందికాబోలు. ప్రశ్నలు ప్రారంభిస్తే లేచిపోవలసిందే.

"కాదు."

"మిమ్మల్ని అక్కడచూసిన జ్ఞాపకం?"

పావెల్ లేచి పోవాలనుకొంటుండగా వెనకనుంచి మరొక కంఠం వినిపించింది.

"ఏమిటి దారా! ఏంచేస్తున్నావు?"

పావెల్ కళ్లు పూర్తిగా విప్పేడు. బీచి దుస్తులలో ఒక పడుచు దోరా ప్రక్కన కూర్చేతెమిాద ఆనుకొని కూర్చుంది.

ఆమె కోర్చాగిన్ ముఖంవంక పరీక్షగా చూసింది.

"కామ్రేడ్! మిమ్మల్ని ఎక్కడో చూసిన గుర్తు. మీది ఖారోక్ కాదూ?"

"ఔను."

"నీవు రెక్కడ పనిచేస్తున్నారు?"

ఈ సంభాషణను తెంచెయ్యాలనుకొన్నాడు, పావెల్.

"పెంటా, తుకూక్ ఊడ్చే శాఖలో"

ఆమె పక్కన నవ్వేసరికి కోర్చాగిన్ వులికిపడ్డాడు.

"మీరు కోపంగా వున్నట్లున్నారు?"

ఆవిధంగా వారిద్దరిమధ్యా స్నేహం కలిసింది. ఖార్కోవ్ పట్టణకమిటీ బ్యూరోలో దోరాకోఫ్‌కూడా సభ్యురాలు. ఆ తర్వాత ఇద్దరిపరిచయం పెరిగాక ఆమె ఆనాటి ఘటన జ్ఞాపకంచేసి పకపకా నవ్వుతూనేవుండేది.

* * *

ఒకరోజు మధ్యాహ్నం తలాసా ఖానిటోరియంలో ఆరుబయలు డాన్సు జరుగుతున్న సమయంలో పావెల్ జార్జూను చూసేడు. అందులోనూ చిత్రంఏమిటంటే 'ఫాక్సు ట్రాట్' నాట్యంలో ఇద్దరూ ఒకరికొకరు సందర్భపడడం.

చాలా వుద్రేకకరమైన పాట—"యూవనావేశాల ప్రజ్వలద్రాత్రులు"—పూర్తికాగానే ఒక జంట నాట్య రంగంలోకి పురికింది. వారిలో మగవానినెత్తిన ఎర్రనిటోపీ వుంది. మొల నేవో మెరుస్తున్న జాలువంటిదుంది. చొక్కా కాలరు కొట్టవచ్చినట్లు కనబడుతూంది. మెడలో విల్లునూదిరి 'సై' బిగించేడు. అంతే. ఆటవిడి వేషాన్ని అనుకరించాలనే తాపత్రయంకాబోలు. ఆయన సహచరురాలు బుట్ట బొమ్మలా, గుడ్డలమూటలా వుంది. ఖానిటోరియంలోని రోగుల మంచాలకూ, కుర్చీలకూ వెనక నిలబడివున్న జనం వినోదంగా వ్యాఖ్యానాలు చేస్తూవుంటే ఆ జంట 'ఫాక్సు ట్రాట్' ప్రారంభించేరు. మహా అసహ్యంగా వుంది. ఆ వేషమూ, ఆ నాట్యమూ, దుబ్బుగావున్న ఆ మగాడూ, ఆతని నంటిపెట్టుకొని పట్టుకొన్న ఆ భూతకీ రంగంమీద అసభ్యకరమైన అభినయం చేస్తున్నారు. పావెల్ వెనక వేపున

ఎవరో లావుపాటిఆయన ఆవేశంతో వొగరుస్తున్నాడు. లేచిపోదామని బయలుదేరుతూంటే ముందుపంక్తిలోంచి కేకవినిపించింది.

"ఈ రంకుగోల ఈపాటికి చాలు."

ఆ కేక జార్జూది.

పియానో వాయించేవాడూ, ఫిడేలువాడు వాయించడం నిలిపేసు. వేదికమీదవున్న జంట మెలికలు తిరగడం మాని నిలబడ్డారు. కుర్చీలూ, మంచాలూ వెనకనున్న జనం ఈలలూ, కేకలూ మొదలుపెట్టారు.

"నాట్యం చేస్తూంటే ఆ వద్దనడం ఏమిటి?"

"యూరపులో డ్యాన్సు చేయడంలేదా?"

"మహా అన్యాయం."

కమ్యూనార్డ్ శానిటోరియంలో విశ్రాంతి తీసుకొంటున్న చెరెపో వెట్సు, కామ్‌సోమాల్ కార్యదర్శి సెర్గోజా జుబానోవ్ వేళ్ళు నోట్లోపెట్టుకొని చెవ్వులు గింగుర్లు ఎత్తేలాగ ఈల వేసేసు. ఆయనవెనక మరికొందరు. ఆ గొడవతో నాట్యానికిదిగిన జంట వేదికనుంచి జారుకుంది. ఆ వినోదప్రదర్శనాల అధిపతి వచ్చి తమట్రూపు వెళ్ళిపోతూందని ప్రకటించేడు.

"పెంట వొదులుతుంది."

నలుగురూ పకపక నవ్వేరు.

పావెల్ ముందుకువెళ్ళి జార్జూను కలుసుకున్నాడు. ఇద్దరూ పావెల్‌గది కెళ్ళేరు. కూర్చుని చాలసేపు బాతా

ఖాసి వేసేసు. పార్టీ ప్రాంతీయకమిటీ ఒకదాంట్లో అందో శన, ప్రచారశాఖలో కాను పనిచేస్తున్నట్లు జార్జ్‌కు చెప్పేసు.

"నేను పెళ్ళిచేసుకున్నాను, తెలుసా? త్వరలోనే బిడ్డతండ్రినికూడా కాబోతున్నాను."

హాజెల్ ఆశ్చర్యం ప్రకటించేసు.

"పెళ్ళిచేసుకొన్నావూ? ఎవరిని?"

జేబులోంచి ఒకఫొటోతీసి జార్జ్‌కు అతనిచేతి కిచ్చేసు.

"గుర్తుపట్టగలవా?"

జార్జ్‌కు పక్కన అన్నాబోర్డ్వార్ట్.

హాజెల్‌కు మరింత ఆశ్చర్యం కలిగింది.

"దుబావా ఏమయ్యేసు?"

"మాస్కోలో వుంటున్నాను. పార్టీలోంచి బహిష్కరించేసే యూనివర్సిటీనుంచి వెళ్ళిపోయేసు. ఇప్పుడు బౌమన్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్‌లో వుంటున్నాసు. అతడిని మళ్ళీ తీసుకొన్నారన్నారు. అదే నిజంఅయితే చాల చెప్పుగే నంటాను పూర్తిగా చెడిపోయేసు మనిషి. ఇప్పుడు పాంక్రాటోవ్ ఏంచేస్తున్నాడో తెలుసా? షిప్‌యార్డులో అసిస్టెంట్ డైరెక్టరు మిగిలినవాళ్ళసంగతి నాకు ఆట్టే తెలియదు. ఒకళ్ళ కొకళ్ళం దూరం అయిపోయేం. దేశం తలోమూలకీ చెదిరి పోయేం. అప్పుడప్పు డోమాటు కలుసుకొని పెనకటిరోజులు జ్ఞాపకం చేసుకోటంూంటే బాగావుంటుంది."

దోరా, ఆమె వెనక ఇంకా కొందరు గదిలోకి వచ్చేరు. ఆమె జార్కా కోటువున్న పతకం చూసి పావెల్‌ను ప్రశ్నించింది.

"మీ మిత్రుడు పార్టీ సభ్యుడేనా? ఎక్కడ పని చేస్తున్నారు?"

ఏంచెప్పాలో తోచక పావెల్ తికమకపడి ఏవో నాలుగు మాటలు చెప్పేడు.

"అయితే ఆయన వుండడానికేమీ అభ్యంతరంలేదు. ఈ కామ్రేడ్స్‌ను ఇప్పుడే మాస్కోనుంచి వచ్చేరు. అక్కడి పార్టీసంగతులు చెప్తారు. నీ గదికివచ్చి ఒకమాదిరిగా పార్టీ సభ్యుల సమావేశం జరుపుకొందా మనుకొన్నాం."

పావెల్ జార్కాలుతప్ప మిగతా అందరూ ఎంతో కాలంనుంచి పార్టీసభ్యులుగా వున్నవారే. బార్తామేవ్ మాస్కో కంట్రోల్ కమిషన్ సభ్యుడు. ట్రాట్‌స్కీ జినోవీవ్, కామనేవ్‌లు ప్రారంభించిన నూతన ప్రతిపక్షం పార్టీని గురించిన సంగతులు ఆయన చాలాచెప్పేడు.

"ఈ క్లిష్టసమయంలో ఎవరిస్థానాలలో వారుండాలి. నేను రేపు బయలుదేరిపోతున్నా."-అని ఆయన ముగించేడు.

ఇది జరిగిన మూడోరోజుకల్లా శానిటోరియం ఇంచుమించు ఖాళీ అయిపోయింది. పావెల్‌కూడా నియమితకాలం ముగియకుండానే బయలుదేరేసేడు.

కామ్‌సోమాల్ కేంద్రకమిటీకూడ ఆయనను ఆపడానికి ప్రయత్నించలేదు. పారిశ్రామిక కేంద్రాలలో ఒకచోట

ఆతనిని కాన్‌సోమాల్ కార్యదర్శిగా నియమించేరు. వారం తిరగకుండా అక్కడ పట్టణశాఖ సమావేశంలో ఆతడు ఉప న్యాసం ఇచ్చేడు.

ఆ సంవత్సరం ఆఖరాలుకాలంలో పావెలూ, మరి ద్దరు పార్టీకార్యకర్తలు ప్రయాణంచేస్తున్న కారు మంచులో జారి ఒక గోతిలోపడింది.

కారులో వాళ్ళంతా గాయపడ్డారు. పావెల్ కుడి మోకాలు చితికిపోయింది. పొద్దిపోజులకార్నాత ఆయనను ఖార్కోవ్‌లోవున్న సర్జికల్ ఇన్‌స్టిట్యూట్‌కు చేర్చేరు. డాక్టర్లు ఎక్సేరే పరీక్షచేసేరు. చివరకా కాలుకు వెంటనే ఆపరేషన్ జరగాలని నిర్ణయించేరు.

పావెల్ సరేనన్నాడు.

మెడికల్ కమిషన్ అధ్యక్షుడు లేచేడు. ఆయన వెన కనే మిగిలినవాళ్ళూ లేచేరు.

"అయితే రేపుపొద్దున్న."

ఒక చిన్నవార్డు. అందులో ఎనిమిదిమంచం వుంది. వార్డు చాలపరిశుభ్రంగా, అందంగా, హాస్పిటల్ మందుల వాసన వేస్తూవుంది. పావెల్ అటూ ఇటూ చూసేడు. మంచంపక్కన తెల్లని గుడ్డపరచిన కుర్చీబల్ల ఒకటుంది. అంతే.

నర్సు భోజనం తీసుకువచ్చింది. పావెల్ తిప్పేసేడు. మంచంమీదే కూర్చుని ఉత్తరాలు వ్రాసుకొన్నాడు.

మోకాలుబాధకి ఆలోచనలు తోచడంలేదు. ఆ బాధమూలంగానే తిండి తినాలనిపించలేదు.

నాలుగు వుత్తరాలువాసి పక్కనపెట్టేడు. నాలుగోది ముగిస్తూండగా తెల్లటిగౌనూ, టోపీపెట్టిన ఒక పడుచు నెమ్మదిగా తలుపుతోసుకొని లోన ప్రవేశించింది.

గదిలో మసకచీకటిగావుంది. ఆ గుడ్డివెలుతురులో ఆమె సన్నని కనుబొమ్మలూ, పెద్దపెద్ద కళ్ళూ అస్పష్టంగా కనిపించేయి. ఆమెచేతిలో పోర్టుఫోలియోవుంది. రెండో చేతిలో ఒక కాగితమూ, పెన్సిలూ వున్నాయి.

"నేను ఈ వార్డులో డాక్టర్ని. నిన్ను బోలెడు ప్రశ్నలు వేయనలసివుంది. నీకిష్టంవుండనీ, లేకపోనీ సమాధానాలివ్వక తప్పదు."

ఆమె మధురమందహాసం ప్రశ్నల విసుగును పోగొట్టింది. తన్నుగురించేకాదు, తాతముత్తాతల్ని గురించికూడా ఏకరువుపెడ్తూ పావెల్ గంటకుపైగా ఆమెతో గడిపేడు.

* * *

...ఆపరేషన్‌గది. మూతులమీదా, ముక్కులమీదా గాజ్‌గంతలతోవున్న జనం. నికెల్ పనిముట్లు మెరిసిపోతున్నాయి. ఒక పొడుగాటిబల్ల. దానిక్రింద పింగాణీబేసిన్.

పావెల్ బల్లమీద పడుకొంటున్నప్పటికింకా డాక్టరు చేతులు రుద్దుకుంటున్నాడు. మిగిలినవాళ్ళు ఆపరేషన్‌కు కావలసిన ప్రయత్నాలు హడావిడిగా చేసుకుపోతున్నారు.

పావెల్ నెమ్మదిగిచ్చుకొనేడు. వస్సు పిన్నెట్‌లనూ, లాన్సెట్‌లనూ సీటుగా అమరుస్తూంది.

హాస్పిటల్ డాక్టరు బాజనోవా ఆతని కాలు కట్టు విప్పుతూంది–"వెక్కిచూడకు, కోర్చుగిన్! బెదురుపుడుతుంది."

పావెల్ వెక్కిరించగా నవ్వేడు – "ఎవరికి, డాక్టరు!"

కొద్దినిముషాలతర్వాత తల కొక బుట్టలాంటిది తగిలించేరు. అది చాల బరువుగా వుంది. వెలుపలనుంచి డాక్టరు గొంతు వినిపిస్తూంది.

"క్లోరోఫారమ్ ఇస్తున్నాం. ముక్కుతో గాలి గట్టిగా పీల్చు. అంకెలు లెక్కపెట్టు."

బుట్టమూతలోంచే పావెల్ సమాధానం ఇచ్చేడు.

"అల్లాగే. కాని ఒళ్ళెరగనిదశలో ఏమన్నా అన్నా క్షమించండేం."

డాక్టరు చిరునవ్వు నవ్వుకున్నాడు.

క్లోరోఫారం చుక్కలు ఉక్కిరిబిక్కిరిచేసే తియ్యని వాసన.

పావెల్ గట్టిగా పీల్చుకున్నాడు. స్పష్టంగా వుచ్చరించడానికి ప్రయత్నిస్తూ లెక్కపెట్టడం ప్రారంభించేడు. విషాదాంత నాటకం ప్రథమాంకం ముగిసింది.

* * *

ఆర్లెమ్ కవరుచించేడు. మనస్సులో ఏదో బెదురుగా వుంది. చేతులు వణుకుతుండగా కాగితం పైకితీసేడు. అదు

ర్దాతో మొదటిపంక్తులు గబగబ చదివేసేడు. తర్వాత కాగితం అంతా ఒక్కమారు తిరగేసేడు.

"ఆర్టైమ్! మనం ఒకరికొకరం తరుచు జాబులు వ్రాసుకోవడమేలేదు. ఏడాదికోమాటో, రెండుమాట్లో, అంతే. కాని, ఎన్నాళ్ళకోమారు వ్రాసుకుంటామన్నది ముఖ్యం కాదు. బంధనాలు తెంచేసుకొనేటందుకు నువ్వు కుటుంబంతోసహా మెఫెటోవ్స్కినుంచి కజాటిన్ రైల్వేయార్డులకి కాపురం మార్చినట్లు వ్రాసేవు. స్త్రోహాదీ, ఆమె బంధువులదీ చిన్నరైతుల మనస్తత్వం. అదే నీకు బంధనంగావుంది. స్త్రోహాలాంటివాళ్ళని మరమ్మత్తుచేయడం కష్టం. మకాం మార్చినా నీ ఆశయం సఫలమవుతుందనే నమ్మకం నాకు లేదు. వయస్సు వచ్చింతర్వాత చదవడం కష్టంగావుందంటావు కాని, బాగానే చదువుతున్నట్లు కనిపిస్తూందే. ఫ్యాక్టరీని విడిచిపెట్టననీ, సిటీసోవియట్ ఛైర్మన్ అధికారం తీసుకోననీ నిరాకరించడం సరియైనపనికాదు. సోవియట్ అధికారం ఏర్పడ్డానికై నువ్వుకూడా తుపాకీ పట్టలేదా? అల్లాంటప్పుడు అధికారపదవి తీసుకోడానికేం? రేపే పట్టణ సోవియట్ అధ్యక్షపదవి తీసుకో. పనిచెయ్యి.

"ఇంక నా విషయం. నాజబ్బువీపిటో అర్థంకావడంలేదు. తరుచుతరుచుగా హాస్పిటళ్ళకి చేరుతున్నా. ఇక్కడికి రెండుమాట్లు తిరిగి చెక్కలుతీసేసేరు. రక్తం, బలం క్షీణించింది. కాని, ఇదంతా ఎప్పుడుముగుస్తుందో ఎవ్వరూ చెప్పడంలేదు.

"నేను చేసేపని వదిలేసేను 'కోగిస్టి'వుద్యోగం తీసుకున్నాను. ఎంతో బాధ ఓర్చుకుంటున్నా. ఇంతకీ ఫలితం ఏమంటే నా కుడిమోకాలు కదిలడం మానేసింది. ఒళ్ళంతా గాయాలమచ్చలు. ఇంక ఇప్పటికి వాళ్ళు కనిపెట్టిందేమిటో చెప్పనా? ఏడేళ్ళక్రితం నా పెన్నెముకకు ఏదో దెబ్బతగిలింది. దానివలన ఏదో చాల వ్యవహారం బెడిసిలా వున్నదంటారు. మళ్ళీ పనిలోకి వెళ్ళే అవకాశంవుంటే ఎంత బాధకైనా సిద్ధమే.

"పనికిరాకుండా పోవడంకన్న జీవితంలో దురదృష్టకరమైనది లేదని నాభావం. అటువంటి అవసరం ఏర్పడుతుందన్నా నామనస్సు వొప్పుకోడంలేదు, అందుకే వాళ్ళు ఏంచేస్తామన్నా నేనేమీ మాట్లాడ్డంలేదు. అయినా పెద్దగా ప్రయోజనం లేకుండావుంది. మబ్బులు మూసుకుపోతున్నాయి, అంతకంతకి. మొదటి ఆపరేషన్ అయ్యేక నడవగల ఓపిక రావడంతోనే పనిలోచేరేను. కాని, ఎంతోకాలం గడవకుండానే మళ్ళీ లాక్కొచ్చేరు. ఇప్పుడింక యుపటోరియా శానిటోరియానికి పంపుతారట. రేపే బయలుదేరుతున్నా. కాని, ఆర్టెమ్, నాగురించి అదుర్దాపడకు. అంత సులభంగా ప్రాణంవొదిలే ఘటం కాదిది. ఇంకా ముగ్గురికి సరిపడా ప్రాణశక్తివుంది. మనిద్దరం మళ్ళీకలుస్తాం. పని చేస్తాం. నీ ఆరోగ్యం సంగతి మరచిపోకు. తలకుమించినపని ఎత్తుకోకు. ఏమంటే మనశరీరాలు మరమ్మతులకొచ్చేయంటే పార్టీకి విపరీతంగా ఖర్చుఅవుతూంది. మనం సంపాదించిన

అనుభవాలూ, చదువుకుని సంపాదించిన జ్ఞానమూ హాస్పిటళ్ళకు బలిపెట్టవలసిందేనా? అభివాదనలు—

"పావెల్"

ఆర్టెమ్ ఈజాబు చదువుతున్నప్పుడే అక్కడ పావెల్ డాక్టరు బాజనోవావద్ద సెలవుతీసుకొంటున్నాడు.

బాజనోవా ఆతనితో కరచాలనం చేసింది.

"అయితే రేపే క్రిమియా ప్రయాణం అన్నమాట. మరి ఈరోజంతా ఏంచేస్తావు?"

"కామ్రేడ్ రోద్దినా ఇప్పుడిక్కడికి వస్తూంది. తన యింటికితీసుకెళ్ళి తనవాళ్ళతో పరిచయం చేస్తానంది. రాత్రి అక్కడేవుంటాను. రేపు ఆవిడే స్టేషన్‌లో దిగబెడుతుంది.

బాజనోవా దోరాను ఎరుగును. పావెల్‌కోసం ఆమె చాలమార్లు హాస్పిటలుకు వచ్చింది.

"కాని, కామ్రేడ్ కోర్చాగిన్, మా నాన్నగారికి చూపిస్తానంటే వొప్పుకున్నావు. అమాంతం మరిచిపోయేవన్న మాట. నీ జబ్బుసంగతి ఆయనకు చెప్పేను. ఆయనకూడా చూస్తానన్నారు. ఈవేళ సాయంకాలం వీలుపడదూ?"

పావెల్ వెంటనే వొప్పుకొన్నాడు.

ఆ సాయంకాలం బాజనోవా తన తండ్రిగదిలోకి పావెల్‌ను తీసుకెళ్ళింది.

ఆయన చాల ప్రసిద్ధికెక్కిన శస్త్రచికిత్సకుడు. కూతురు హాస్పిటలునుంచి ఎక్స్-రేచిత్రాలూ, రోగవివరణలూ అన్నీ

తీసుకువచ్చింది. ఆస్ని చూసినాక ఆయన లాటిన్ భాషలో ఏదో వ్యాఖ్యానించేడు. ఆమాట చెవినిబడగానే బాజనోవా నిర్ఘాంతపోవడం పావెల్‌కంటబడింది. తనమీద వొంగి పరీక్షిస్తున్న ముసిలిడాక్టరు బట్టతలవంకా, పక్కనే నిలబడి చూస్తున్న ఆయన కూతురువంకా మార్చిమార్చి చూసేడు.

పరీక్ష ముగిసేక పావెల్ లేచి బట్టలు వేసుకొన్నాడు. డాక్టరు సెలవుతీసుకొన్నాడు. తనకేదో సమావేశంలో పాల్గొవలసివున్నదనీ, తన పరీక్షాఫలితాన్ని తనకూతురు చెప్తుందనీ చెప్పి వెళ్ళిపోయేడు.

బాజనోవా ఆతనిని తన ఆఫీసుగదిలోకి తీసుకెళ్ళింది. అక్కడున్న సోఫాలో పావెల్ అర్ధశాయి అయికూర్చుని, ఆమె ఏంచెప్తుందో అని కనిపెట్టుకొనివున్నాడు.

ఆమె తండ్రిచెప్పిన విషయాన్ని చెప్పడానికి సాహసించలేకుండావుంది. ఎల్లాచెప్పాలా అని తటపటాయిస్తూంది. పావెల్ శరీరాంగాలలో వ్యాపిస్తున్న వాపు చాల భయంకరం. దాని నింతవరకు ఏమంమూ ఆపలేకుండావుంది. ఆమె తండ్రి పావెల్‌కు ఆపరేషన్ చేయడం తప్పుఅంటాడు. "ఈ పడుచువాడి శరీరాంగాలన్నీ బిగిసిపోతాయి. కదల్చలేడు. ఆ ప్రమాదాన్ని నివారించగలశక్తి మనకులేదు—"

అదీ ఆయనతీర్పు.

డాక్టరుహోదాలోగాని, స్నేహందృష్ట్యాగాని అసలు సంగతి అంతా అతనికిచెప్పడం మంచిది కాదని ఆమె స్థిర

పరచుకుంది. అంకుచేత అతిజాగ్రత్తగా తూచితూచి మాట్లాడింది.

"కామ్రేడ్ కోర్చాగిన్! యుపటోరియాలో మట్టి పట్టీలు వేయడంవలన మంచిఫలితాలే వుంటాయని నా అభిప్రాయం. మళ్ళీ ఆకురాలుకాలం వచ్చేసరికి నువ్వు పనిలో పెచ్చి చేరగలుగుతావనే నానమ్మకం."

అంతసేపూ అతడు తనవంక చాల పరిశీలనగాచూస్తూనే వున్నాడన్న విషయాన్ని ఆమె గమనించలేదు.

"నువ్వు చెప్పిందాన్నిబట్టి—నిజంచేత నువ్వుచెప్పకుండా దాచినదాన్నిపట్టిచూస్తే పరిస్థితి అంత భాగలేదని తోస్తూంది. నాదగ్గరేమీ దాపరికంవద్దని చెప్పేను. మరిచిపోయేవు. నాకు తెలియకుండా ఏమీ దాచనక్కర్లేదు. భయపడి మూర్ఛపోతాననో, నిరాశపడి పీక వుత్తరించుకుంటాననో అనుకోకు. కాని నా భవిష్యత్తు ఏమిటో నేను తెలుసుకొని ఉండడం మంచిది."

వేదో వేళాకోళంమాటలలోపెట్టి సమాధానం ఇవ్వకుండా తప్పుకోవాలని బాజనోవా చూసింది. పావెల్ ఆమె నుంచి ఆరోజున ఏమాటా లాగనేలేకపోయేడు.

వెళ్ళిపోయేటప్పుడు డాక్టరు ఆతనితో కరచాలనం చేసింది.

"మన స్నేహాన్ని మరచిపోకు కోర్చాగిన్! మన భవిష్యత్తులు ఏలావుంటాయో ఏంచెప్పగలం? ఎప్పుడేనా

నా సహాయంగాని, సలహాగాని కావలసివస్తే తప్పక్రవాయి. నే చేయగల సహాయం అంతా చేస్తాను."

ఆతను క్రమమాద బరువుగా ఆవుకొంటూ, ఎంతో కష్టంమీద వాకిట్లోవున్న బండిలోకి ఎక్కుతూంటే బాజ నోవాచూస్తూ ఒక్కనిట్టూర్పు విడిచింది.

* * *

పావెల్ యుషటోరియా చేరేసరి. ఎండలు తీక్ష్ణంగా వున్నాయి. డిప్పటోపీలతో జనం హడావిడిగా అటూఇటూ తిరుగుతున్నారు. పదినిముషాలలో కారు ఆగంతుకులను ఒక రెండంతస్థుల భవనంముందు దింపింది. అదే మైనాక్ శానిటోరియం.

డ్యూటీలోవున్న డాక్టరు వెంటనే పావెల్‌ను 11 వ నెంబరు గదికి తీసుకెళ్ళాడు. యూక్రేనియన్ కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ ఆతనికోసం ఒకగదిని రిజర్వుచేయించింది.

"మిమ్మల్ని కామ్రేడ్ ఎబ్నర్ గదిలోవుంచుతా. ఆయన జర్మనీదేశస్థుడు. తనగదిలో తోడుగా రమ్మను వెవరినైనా వుంచమనికోరేడు."

పావెల్ గదిలో ఒకపక్కగా తనచేతిసంచిపెట్టి తిరిగి చూసేడు. ఒక మంచంమీద అందమైన జుట్టూ, నీలిరంగు కళ్ళూ గల ఆసామీ ఆతనికి చిరునవ్వుతో స్వాగతమిస్తూ కనబడ్డాడు.

"గుట్టెన్ మోర్గెన్. జెనోస్సే. క్షమించండి. సుదినం."

జర్మనువాడు తనపోరపాటును సవిరించుకుంటూ, రక్తం లేక పాలిపోయివున్న సన్ననిచేతిని పావెల్ వంక చాచేడు.

మరుక్షణంలో ఇద్దరూ చిరపరిచితుల్లాగ కభుర్లు చెప్పుకొంటున్నారు. పావెల్ అతనిమంచం పక్కకు తనకుర్చీ లాక్కుని కూర్చున్నాడు. వారి సంభాషణలో మాటలు తక్కువా, అభినయం ఎక్కువా. ఈ 'అంతర్జాతీయభాష'లో మాట్లాడుకుంటూ వారు చాలసేపు అలాగే కూర్చుండిపోయేరు.

ఎబ్నర్ జర్మన్ శ్రామికుడు. 1923 లో హాంబర్గ్‌లో వచ్చిన తిరుగుబాటులో పాల్గొన్నాడు. అప్పుడు జరిగిన కాల్పుల్లో ఒకగుండు తుంటిమీద తగిలింది. అప్పటికి గాయం మానినా ఈమధ్య మళ్ళీ పచ్చిచేసింది. మంచంపట్టేడు. ఆతడు ఎంతబాధపడుతున్నా పైకి ఎప్పుడూ చిరునవ్వుతోనే వుంటాడు. దానినిచూసే పావెల్‌కు ఆయనయెడ ఎంతో అభిమానం, ఆసక్తి కలిగింది.

ఆయనా, తానూ ఒకేగదిలో వుండడం పావెల్‌కు నచ్చింది. ఉదయంనుంచి పడుకొనేదాకా రోగాలు ఏకరువు పెడుతూ, మూలిగిచంపే మనిషికాదు, ఈయన. పైగా ఆయనతోవుంటే కష్టాలు మరిచిపోతారు.

తనకు జర్మనుభాష రానందుకు పావెల్ ఎంతో చింతపడ్డాడు.

'జర్మన్‌భాష రాకపోవడం ఏం బాగులేదు,''

శానిటోరియమ్‌ అవరణలోనే ఒకిమూల తూగుడు కుర్చీలున్నాయి. వాటిక్కూడ పెద్దపెద్ద కలపతోచేసిన బల్లలూ కొన్ని పడక కుర్చీలూ వున్నాయి. ప్రతిరోజూ సాయంకాలం వైద్యుడు అయ్యేసరికి శానిటోరియంలోవున్న రోగులయిదుగురు ఇక్కడ చేరేవారు. చర్చలమధ్య కాలం గడిపేవారు. హోస్పిటలు వరిచారకుడు వీరయిదుగురికీ కాఫీ ఇవ్వడానికి కాబోలు 'కాఫీ వాలా' – అని పేరుపెట్టేరు.

ఎబ్నర్‌ ఒక పడక కుర్చీలో పడుకొనివుంటాడు. పావెల్‌కు నడవడానికి ఇబ్బందిగుండి. అతడు మరొకదాంట్లో వొరిగేడు. ఇన్‌స్టోనియాజాతికి చెందిన వీమన్‌ మూడోవాడు. ఛేతాళుడంతమనిషి. వ్యాపార, వాణిజ్యశాఖలో పనిచేస్తూండేవాడు అతను. మార్తాలారిన్‌ అనే లెట్టిష్‌వనిత. చూడ్డానికి పద్ధెనిమిదేళ్ళ పడుచులా కనబడుతుందామె. అయినో వాడు లెదెనేవ్‌. మంచి ఎముకపుష్టివున్న సైబీరియావాడు. ఆతనిజుట్టు అప్పుడే నెరిసింది. అక్కడున్న అయిదుగురూ అయిదుజాతులవాళ్ళు–జర్మన్‌, ఎస్టోనియన్‌, లెట్టిష్‌,రష్యను, యూక్రేనియను. మార్తా, వీమన్‌లు జర్మన్‌భాషను బాగా మాట్లాడగలరు. వారిని ఎబ్నర్‌ దుబాసీలుగా వుపయోగించేడు. ఒకేగదిలో వుండడంచేత ఎబ్నర్‌కూ, పావెల్‌కూ దోస్తీ బాగాపర్వడింది. మార్తా, వీమన్‌, ఎబ్నర్లు ఒకేభాష మాట్లాడగలరు. కనుక వారిమధ్య దోస్తీ పెంపొందింది. లెదెనేవ్‌కూ, పావెల్‌కూ చదరంగందోస్తీ.

లెదెనేవ్‌ రాకపూర్వం శానిటోరియంలో చదరంగం పండితుడు పావెల్‌ ఒక్కడే. అంతకుపూర్వం వీమన్‌ చద

రంగంలో నిపుణుడు. ఆతనిని పావెల్ ఓడించి పండితు డని పించుకొన్నాడు. ఆ ఓటమితో ఆ ఇన్‌స్టోనియన్ తల్లడిందు లయిపోయేడు చాలరోజులవరకూ పావెల్‌తో మనసిచ్చి మాట్లాడనుకూడా లేదు. కాని, హఠాత్తుగా ఓరోజున ఒక పొడుగాటివ్యక్తి శానిటోరియంలో చేరేడు. గోర్చాగిన్‌తో చదరంగానికి కూర్చున్నాడు. తనఆట ఓడించేవాడు వచ్చి వుంటాడని పావెల్ అనుకోనేలేదు. మామూలుగా రాజు ముందర గోటకట్టడం ప్రారంభించేడు. మధ్యమధ్య బంట్లను గెంటి లెదెనేవ్ ఎదురెత్తువేసేడు చదరంగంలో నిపుణుడనే పేరు వుందిగనుక వచ్చిన ప్రతివారితోనూ రెండాటలు వెయ్యడం పావెల్ విధి ప్రతిఆటకు బోలెడుమంది చుట్టూ చేరి మహా గంద్రగోళం చేస్తూంటారు. ఆరోజున తొమ్మిది ఎత్తులు వేసేసరికే పావెల్ ఆట చిక్కులోపడింది. లెదెనేవ్ నెమ్మదిగా బంట్లను తోస్తూ తనకు దారి లేకుండా చేస్తు న్నాడు. తన ప్రతికక్షి ఆటలో గట్టివాడేనని అప్పుడు అర్థం అయింది. ప్రారంభంలో అజాగ్రత్తగా ఆడినందుకు విచార పడ్డాడు.

తన తెలివీ, నేర్పూ అంతా ఉపయోగించి పావెల్ మూడుగంటలపాటు పెనుగులాడేడు. కాని లాభంలేక పోయింది. చూసేవాళ్ళ కింకా అర్థంకాకపోయినా ఆతనికి ఓటమి తప్పదనిపించింది. ప్రతికక్షివంక చూసేడు. లెదెనేవ్ కూడా ఆతనివేపే చూస్తూ చిరునవ్వు నవ్వుతున్నాడు. ఆయ నకూ అర్థం అయిందన్నమాట. తనను ఓడించిన గోర్చా

గిన్‌కు ఎప్పుడు పరాభవం కలుగుతుందా యని కనిపెట్టుకొని వున్న ఇస్తోమిన్‌ కింకా అర్థంకానేలేదు.

''ఒక్క బంటుకూడా లేకుండా బోయేరకమూ ఆట సాగించడమే నా అలవాటు.''

పావెల్ మాటలకు లెదెనేవ్ అంగీకారసూచకంగా తల ఊపేడు.

వారిద్దరూ అయిదురోజుల్లో పదిఆటలు ఆడేరు. వాటిలో ఏడింటిలో పావెల్ ఓడేడు. రెండింటిని గెలుచుకొన్నాడు. ఒకటి సరిసమానమయింది.

వీమన్ బ్రహ్మానందపడ్డాడు!

''మంచి ఆటఆడేవు, కామ్రేడ్ లెదెనేవ్! మంచి ఆట. చిత్తక్కొట్టేసేవుకామా. మమ్మల్నందర్నీ ఆత ఓడిస్తే ఆతడిని నువ్వోడించేవు. హా. హ్హా!''

''ఓడిపోయినప్పు డెల్లావుండేది?''— అని ఆతడు పావెల్‌ను హేళన చేసేడు.

పావెల్‌కు ''పండిత'' కితాబు పోయింది. అయినా లెదెనేవ్‌తో మంచి నేస్తం కలిసింది. తనకు చదరంగం ఆటలో మెలకువలు అంతంతగా మాత్రమే తెలుసుననీ, లెదెనేవ్‌కు ఆటలో సులువులు బాగా తెలుసుననీ ఆతడు గ్రహించేడు.

వారిద్దరిలో ఒక సమానత్వం వుంది. కోర్చాగిన్ పుట్టినవేడాదే లెదెనేవ్ బోల్షివిక్ పార్టీలో చేరేడు. పాతతరం బోల్షివిక్కుల కొకడూ, కొత్తతరాని కొకరూ ప్రతినిధులుగా వారిని పేర్కొనవచ్చును. లెదెనేవ్ తన జీవితం అంతా

రాజకీయపోరాటాలలోనే గడిపేడు. ఎన్నో ఏళ్ళు రహస్య జీవితం గడిపేడు. చాలఏళ్ళు జైళ్ళల్లో వున్నాడు. విప్లవానంతరం అతిప్రధానమైన ప్రభుత్వోద్యోగంలో చేరేడు. కౌండోవాడు మంచి పనిచుదనంలో వున్నాడు. అతడు పని చేసింది ఎనిమిదేళ్ళే అయినా ఒక జీవితకాలంలో చేయగల పనిని ఆ ఎనిమిదేళ్ళ అల్పావ్యవధిలో పూర్తిచేసేడు. ఈవేళ ఆ వృద్ధుడూ, ఈ యువకుడూకూడా జీవితంలో మహాఅనుభవాలను గడించి, ఆరోగ్యం చెడి శాంతిలోరియం చేరేరు.

ఎబ్నెర్, కోర్చాగిన్‌లు వుండే గది సాయంకాలం వేళల్లో ఒక మాదిరిగా క్లబ్బులా వుండేది. రాజకీయవార్తలన్నీ అక్కడికి వచ్చేవి. నవ్వులూ, కబుర్లతో గది ప్రతిధ్వనించిపోయేది. వీమన్ సంభాషణల మధ్యన ఏదో మోటు సరసం ఆడేవాడు. వెంటనే మార్తా ఓవేపునా, కోర్చాగిన్ ఒకవేపునా పట్టుకొనేవారు. ఏదోనూటిపోటిమాటతో మార్తా ఆతని నోరు నొక్కేది. కాని, అటువంటిది ప్రయోజనం లేకుండా పోయినప్పుడు కోర్చాగిన్ అందుకునేవాడు.

"నీ హాస్యం అడుక్కతిన్నట్లేవుంది"—అనేది మార్తా.

"ఇల్లాంటి ధోరణి నీకెల్లా పట్టుబడిందా యనిపిస్తూంది" అనేవాడు కోర్చాగిన్ కోపాన్ని అణుచుకొంటూ.

తుట్టెదవి తడుపుకుంటూ వీమన్ నలుగుర్నీ హేళనగా చూసేవాడు.

"రాజకీయ విజ్ఞానశాస్త్రం అంటూ తెరచి, కామ్రేడ్ కోర్చాగిన్ ఆధ్వర్యంలో వుంచి, బూతు, మంచిమాటలను

కేటాయింపచెయ్యడం అవసరంలా కనిపిస్తూంది. మార్తా అభ్యంతరాన్ని అర్థంచేసుకోవచ్చు. ఆమె ఆడది. అందరి ఆడవాళ్ళలాగే ఎడ్డెం అంటే తెడ్డెం అంటుంది. కాని, కోర్సాగిన్ ఏమీ అభంశుభం తెలియని అమాయకుడిలాగ నటిస్తున్నాడు. గుడ్డొచ్చి పిల్లను వెక్కిరించినట్లుంది, ఈతడి పద్ధతి... ..."

ఇంక కమ్యూనిస్టు నీతినియమాలమీద చాల తీవ్రంగా చర్చలు జరిగేయి. బూతువేళాకోళాల ఔచిత్యానౌచిత్యాలను గురించి చర్చలు జరిపేరు. ఒక్కొక్కళ్ళ వాదనలను మార్తా ఎబ్బనర్‌కు అనువదించింది.

"వైఎరోటికే అనస్డోట్—ఏం లాభంలేదు. పావెల్ అభిప్రాయం నాకు నచ్చింది."

వీమన్ వెనక్కితగ్గక తప్పలేదు. సాధ్యమైనంతవరకు వేళాకోళాలలోపెట్టి బయటపడడానికి ప్రయత్నించేడు. ఇంకెప్పుడూ బూతుకథలు చెప్పడం మానేసేడు.

మార్తాకు పంధొమ్మిదేళ్ళకంటె వుండవనీ, ఆమె కామ్‌సోమాల్ సభ్యురాలయివుంటుందనీ పావెల్ ఆలోచన. కాని ఆమెవయస్సు ముప్ఫయ్యొకటేళ్ళనీ, 1917లోనే పార్టీలో చేరిందనీ, లట్వియన్ కమ్యూనిస్టుపార్టీలో ప్రముఖ సభ్యురాలనీ విన్నప్పుడు అతని ఆశ్చర్యానికి మేరలేదు. 1918 లో వైట్స్ ఆమెకు వురిశిక్ష వేసేరు. కాని తర్వాత ఖైదీలమార్పకంలో సోవియట్ యూనియన్ ఆమెనూ, మరికొంతమంది కామ్రేడ్స్‌నూ తీసుకు తెచ్చుకుంది. ఇప్పుడామె ప్రావ్డా సంపా

దకవర్గంలో పనిచేస్తూంది. రెండో నేపున యూనివర్శిటీలో చేరి చదువుతూంది. పావెల్‌కూ, ఆమెకూ మధ్య స్నేహం ఏర్పడింది. అదివరలో ఎబ్నర్‌ను చూడ్డానికి తరుచుగా వస్తూపోతూవుండిన ఆమె ఇప్పుడాజట్టులో ఒక ర్తె అయింది.

ఈ కారణం చూపించి లట్వియన్ రహస్య కార్యకర్త ఎస్లిట్ ఆమెను హాస్యం పట్టించేవాడు. "మాస్కో-లో ఇంటి వద్ద పాపం ఓజోల్ నీకోసం ఎంతో బెంగపడివున్నాడే, మార్తా! ఇంత అన్యాయం వుంటుందా?"

ఒకరోజు పొద్దుటే, గంట మోగకపూర్వమే శానిటోరియం ఆవరణలో ఒక కాకి అరుపు వినబడింది. దానిని తరిమివెయ్యడానికై హాస్పిటలు అట్టెండెంట్లు అటూయిటూ పరుగులుపెట్టేరు. ఎబ్నర్ కాకికూతను చాల అద్భుతంగా అనుకరించగలడు. ఇప్పుడు కూసింది అతడే. ప్రతిరోజూ అలాగ కూసి అట్టెండెంట్లు కంగారుగా కాకికోసం వెతుకుతూంటే ఆనంది స్తుంటాడు.

పావెల్ శానిటోరియంలో ఒక నెలరోజులున్నాడు. వెళ్ళిపోయేరోజులు సమీపించేయి. హఠాత్తుగా వున్నట్లుండి ఆతనిస్థితి చెడింది. డాక్టర్లు ఆతనిని మంచం దిగవద్దన్నారు. ఆతని స్థితిచూసి ఎబ్నర్ చాల బాధపడ్డాడు. అంత వుత్సాహం, పట్టుదలావున్న ఆ యువకుడు అంత చిన్నతనంలోనే ఆరోగ్యం కోల్పోవడంచూసి ఆతడు చాల విచారపడ్డాడు. కోర్చాగిన్‌ను గురించి డాక్టర్లు చెప్పినమాటలు మార్తా ద్వారా విన్నాక ఆతడు మహా విచారపడ్డాడు.

అటుతర్వాత శానిటోరియంలో వున్నన్నిరోజులూ పావెల్ మంచంమీదనే వుండిపోయేవాడు. తాను పడుతున్న బాధ పక్కవాళ్ళకికూడా తెలియకుండా దాచేవాడు. కాని మాత్రం ఆకలి ముఖంలోని పెల్లదనంమాత్రం దాగకుండా చేసింది. మరోవారానికి పావెల్ శానిటోరియమ్‌నుంచి వెళ్ళిపోతూ డనగా యూనియన్ కేంద్రకమిటీనుంచి అతనికో లేఖ వచ్చింది. శానిటోరియం డాక్టర్లు పావెల్ పనిచేయగల స్థితిలోలేడని ప్రవాసినమోదట కేంద్రకమిటీ అతనికి మరో రెండునెలలు సెలవిచ్చింది. ఆ జాబుతోపాటు ఖర్చులకు డబ్బు కూడా పంపించేరు.

జకరయ్ వద్ద బాస్కింగ్ నేర్చుకొన్నప్పుడు తగిలిన దెబ్బల్ని ఎంత సంయతంగా స్వీకరించేవో అంత వోర్పునూ అతడు ఇప్పుడుకూడా కనబరిచేడు. అప్పుడు దెబ్బలతగిలి పడిపోయినా వెంటనే మళ్ళీలేచేడు.

ఇంతలో అతనికి తల్లి దగ్గరనుంచి ఓవుత్తరం వచ్చింది. యుపటోరియాకి దగ్గర్లోనే ఒక చిన్న సముద్రపువొడ్డు వూళ్లో ఆమె స్నేహితురాలు అల్బినాకుత్సం వుంటూంది. ఓసూటు వెళ్ళి చూసిరమ్మని ప్రవాసింది. వాళ్ళిద్దరూ కలుసుకొని పది హేనేళ్ళు దాటిపోయింది. క్రిమియాలో వుండగానే ఓమారు పోయి చూసిరమ్మంది. ఆజాబు పావెల్ జీవితంలో పెద్ద మార్పును తీసుకురావడానికి కారణభూతమయింది.

ఇంకో వారంరోజులకు తన శానిటోరియమ్ మిత్రుల సెలవుతీసుకొని పావెల్ పడవఎక్కేడు. ఎబ్బనర్ అతనిని

కొగలించుకొని, సోదరుడిలా ముద్దుపెట్టుకొన్నాడు. ఆవేళకి మార్తా లేకపోయింది. ఆమెతో చెప్పకుండానే ఆతడు బయలుదేరేసేడు.

మర్నాడుపొద్దుటే పడవదిగి రేవులో బండిచేసుకొని పావెల్ తనతల్లి స్నేహితురాలియింటికి వెళ్ళేడు. వాళ్ళదో చిన్నయిల్లు. ఇంటిచుట్టూ చిన్నతోటవుంది.

కుత్సుమ్ కుటుంబంలో అయిదుగురు జనంవున్నారు. అల్బినా గృహయజమానురాలు. వయస్సుమళ్ళిన మనిషి. కొంచెం లావుగా, నల్లగా వుంటుంది. ముసలిముఖంపడినా మనిషినిసూస్తే పడుచుదనంలో అందమైనదే ననిపించే లక్షణాలు కనిపిస్తాయి. ఆమె కిద్దరు కూతుళ్ళు. లోలా, తాయా వాళ్ళపేర్లు. లోలాకు ఒకకొడుకు చిన్నపిల్లడు. అయిదో వాడు ముసలి కుత్సుమ్. కోపిష్టి మోటుమనిషిను.

కుత్సుమ్ కోఆపరేటివ్ స్టోర్సులో పనిచేస్తున్నాడు. చిన్నపిల్ల తాయా ఆనాటికి ఏపనిదొరికితే ఆపని చేస్తూంటుంది. పెద్దామె లోలా పైపిట్ట. ఈమధ్యనే మగడినుంచి వేరుబడిపోయింది. ఆతడో శుద్ధ తాగుబోతు. అస్తమానం కొడుతూండేవాడు. ఇప్పుడామె ఏపనీ చెయ్యడంలేదు. ఇంటివద్దనే వుంటూ తల్లికి ఇంటిపనుల్లో సాయంచేస్తూంది.

ఈ ఇద్దరుకూతుళ్ళూ కాక అల్బినాకు జార్జి అనే కొడుకు ఉన్నాడు. పావెల్ వచ్చిననాటి కాతడు లెనిన్ గ్రాడ్ వెళ్ళేడు. కుత్సుమ్ కుటుంబం అంతా పావెల్‌కు

మహోదరంతో స్వాగతం ఇచ్చింది. మంగళవారం మాంగళ్యం అనుమానదృష్టులతో అయిష్టం కనబర్చేడు.

అల్బినా ప్రశ్నలన్నింటికీ పావెల్ ఓర్పుగా సమాధానాలిచ్చేడు. వాళ్ళని అడిగి కుటుంబ సంగతులు అన్నీ తెలుసుకున్నాడు.

లోలాకు ఇరవై రెండేళ్ళుంటాయి. పెద్దపోకడలు ఎరిగిందికాదు. కత్తిరింపుజుట్టు. తీర్చిదిద్దిన అవయవాలు. స్నేహపాత్రమైన ముఖం. మొదటిరోజుననే పావెల్‌కు బాగా పరిచయం అయింది. కుటుంబ రహస్యాలన్నీ చెప్పేసింది.

తండ్రి మహా కరోకుటకుడు. ఎదురుమాట వినబడనివ్వడు. సంకుచిత స్వభావుడు. దుర్గర్వి. బొగరుబోతు. ఆతని పేరుచెప్తే ఇంటిల్లిపాదీ వొణికిపోతూంటారు. ఆతని పిల్లలకే ఆతనియెడ అభిమానంలేదు. పాతికేళ్ళనుంచీ కాపురం చేస్తున్న భార్యకు ఆతనంటే వ్యతిరేకం. ఆడపిల్ల లెప్పుడూ తల్లి పక్షాన నిలబడేవారు. ఇంట్లో ఎప్పుడూ జగడాలే. ఆ జగడాలతో వాళ్ళజీవితాలు కుంగిపోతున్నాయి.

ఇంట్లో మరోపీడవున్నదని లోలా చెప్పింది. వాళ్ళ తమ్ముడు జార్జి వట్టి పనికిమాలిన మనిషి. కోతలరాయుడు. శుద్ధవెంకె. బట్టలు అందంగావుండాలి. విస్తట్లో ఏదీ లోటు కాకూడదు. కొంచెం త్రాగడంకూడా పట్టుబడింది. తల్లికి వానిమీద మహాప్రేమ. స్కూలుచదువు పూర్తికాగానే పట్నంవెళ్ళాలి, డబ్బు తెమ్మని కూర్చున్నాడు.

''యూనివర్సిటీలో చేస్తా. లోలావుంగరం అమ్మెయ్యి. ఇంకేమన్నా వుండకపోదు. చూడు; నాకు డబ్బుకావాలి. ఎక్కడోచూడు. ఎల్లాతెచ్చినాసరే.'' - అన్నాడు.

తానడిగినదానికి తల్లి కాదనదని జార్జికి తెలుసు. తన మీదవున్న ఆ ప్రేమను ఆతడు దుర్వినియోగపరుస్తున్నాడు. అక్కలంటే వానికి ఏమాత్రం అభిమానం, గౌరవంలేదు. అల్బినా మగడినుంచి తీసుకోగలిగినంత తీసుకుంది. తాయూ తెచ్చేది పుచ్చుకొంది. అదీ, ఇదీకలిపి కొడుక్కు పంపింది. అక్కడ జార్జి ప్రవేశపరీక్షలో డింకీకొట్టేడు. లెనిన్‌గ్రాడ్‌లో పినతండ్రివద్దవుంటూ హాయిగా తిరుగుతున్నాడు. మధ్య మధ్య డబ్బుకోసం కెలిగ్రాములుకొట్టి తల్లినిపీడిపిస్తూంటాడు.

పావెల్ వచ్చిననాడు సాయంకాలంగాని తాయూ కనబడలేదు. తల్లి ఆమెకు హడావిడిగా ఎదురెళ్ళింది. ఎవరో బంధువులు వచ్చేరని తల్లి కూతురుతో చెప్పడం పావెల్ విన్నాడు. తాయూ సిగ్గుపడుతూ గదిలో అడుగుపెట్టింది. సంకోచపడుతూ కరచాలనం చేసింది. ఆ కొత్తయువకుని చేయి తగిలేసరికి ఆమెముఖం కందగడ్డలా అయిపోయింది. ఆమె చేతులు బలంగా, కాయలుకాచివున్నాయని పావెల్ కరస్పర్శలో అర్థంచేసుకొన్నాడు.

తాయూకు పంధొమ్మిదేళ్ళుంటాయి. అంత అంద మైనదికాదు. పెద్దపెద్ద కళ్ళు. మంగోలియన్ వాళ్ళకిలాగ ఏటవాలుగావున్నాయి కనుబొమ్మలు. ముక్కు తీర్చిదిద్ది నట్లుంది. అమాయకత్వాన్ని తెలిపే నిండుపెదవులు; ఆకర్ష

ణీయమైన రూపం. చారలగౌనులో రొమ్ములు పిటపిటలాడుతున్నాయి.

ఆయింట్లో అక్క-చెల్లెళ్ళిద్దరికే చెరో గదీవుంది. తాయూ గదిలో సన్నని ఇనుపమంచం, ఒకటి, ఒక కేబిలూవున్నాయి. కేబిల్‌మీద ఏవో చిల్లరసామాన్లు, ఒక అద్దంవున్నాయి. గోడలనిండా ఫోటోలూ, బొమ్మలూ ప్రేలాడుతున్నాయి. కిటికీలో రెండు పువ్వులకుండీలున్నాయి. ఒకదాంట్లో ఎర్రగా జిరానియమ్ పువ్వులూ, గులాబిరంగు అస్టర్ పువ్వులు మరో దాంట్లోనూ ఆకర్షకంగా కనిపిస్తున్నాయి. కిటికీకివున్న లేస్ తెర లేతనీలిరంగు రిబ్బన్‌తో ఒకపక్క-కులాగి ముడేసేరు.

"తాయూ మగాళ్ళనెవ్వరినీ తనగదిలో అడుగుపెట్ట నివ్వదు. మరి నిన్నెలా రానిచ్చిందోగాని" – అని లోలా చెల్లెల్ని ఆటపట్టించింది

ముసలివాళ్ళుండే ఇంటిభాగంలో ఆతడు వచ్చిన మర్నాడు అంతా టీ టేబుల్ వద్ద చేరేరు. తన ఎదుట కూర్చున్న అతిథికేసి మధ్యమధ్యచూస్తూ కుర్రమ్ కప్పులోని టీ చెంచాతో కలుపుకున్నాడు.

"ఇప్పటి పెళ్ళిళ్ళకి ఓ నియమం అనీ కట్టుబాటు అనీ వున్నట్లు కనబడదు. ఈవేళ పెళ్ళిచేసుకున్నామంటారు. రేపు విడిపోయేమంటారు. వాళ్ళ చిత్తం. అడిగేవాడూ, చెప్పే వాడూ అంటూ వున్నాడా?"

ముసలాడు దగ్గుతెరవచ్చి ఉమిసేడు. కాస్త సర్దుకున్నాక వేలుపెట్టి పెద్దకూతుర్ని చూపిస్తూ సాయించేడు.

"దాన్ని చూడు. ఎవరితోటీ చెప్పనేనా చెప్పకుండా పోయి వాణ్ణి పెళ్ళిచేసుకులేచివచ్చింది. విడిపోవడంకూడా అంతసులువుగానే చేసింది. దానినీ, దానిపిల్లనాడినీ మేపడం మాత్రం నా నెత్తినపడింది."

లోలా బాధపడింది. సిగ్గుపడింది. కళ్ళనీళ్ళు తిరిగేయి. పావెల్‌కు కనబడకుండా వుండాలని తలతిప్పుకుంది.

పావెల్‌కు వుండబట్టలేదు.

"అయితే ఆచవట పెద్దమ్మతోటే పడివుండాలంటారా?"

"పెళ్ళిచేసుకోవాలనుకొన్నప్పుడు ఆమాత్రం తెలివి వుండొద్దూ?"

అల్బినాకు కోపం, విసుగూకూడ కలిగేయి.

"ఇంటికొచ్చిన పెద్దమనిషిఎదట ఆ మాటలేమిటి? మరోమాటలేమీ దొరకలేదా?"

ముసలాడు భార్యమీద విరుచుకుపడ్డాడు.

"ఏం మాట్లాడాలో నాకు తెలుసు. నాకు చెప్పే పాటిదాని వయ్యావే!"

ఆ రాత్రి చాల పొద్దుపోయేవరకూ కుత్సుమ్ కుటుంబాన్నిగురించి ఆలోచిస్తూ పావెల్ నిద్రపోలేదు. యాదృచ్ఛికంగా వచ్చి, ఆ కుటుంబపు గొడవల్లో చిక్కుకున్నాడు. ఈ గంద్రగోళంలోంచి బయటపడేటందుకు తల్లికీ, కూతుళ్ళకూ తానేవిధంగా సాయం చెయ్యగలనా అని ఆలోచించేడు. తన బ్రతుకే ఓదారిన పడలేదు. తాను సర్దుకోవలసిన సము

స్యలు బోలె డున్నాయి. ఏదన్నా పని గట్టిగా చేయాలను కుంటే వెనకటంత సులువుగా తెముల్చుకోలేకుండా వున్నాడు.

ఆ కుటుంబంలో వాళ్ళు సుఖపడాలంటే ఒక్కటే దారి. ఎవరికివారు విడిపోవాలి. తల్లీ, కూతుళ్ళూ ముసలాడిదగ్గర నుంచి పోవాలి. కాని, అనంత సులభంగా అయ్యేపనికాదు. ఆ కుటుంబంలో విప్లవాన్ని తీసుకొచ్చి నిభాయించగల శక్తి అవకాశం పావెల్‌కు లేవు. నాలుగురోజు లుండి తనదారిన తాను పోతాడు. మళ్ళీ వాళ్ళు కనబడనుకూడా కనబడక పోవచ్చు. గంద్రగోళం తెచ్చేకన్న ఎల్లావున్న దల్లాగే వొదిలేస్తే వాళ్ళతిప్పలు వాళ్ళుపడతారు—అనిపించింది. కాని, ముసలాడినాలకం, మాటలూ గుర్తువచ్చి ఆలాపనికి రాదనుకున్నాడు. ఎన్నో ఆలోచనలు కలిగేయి. కాని తర్వాత అవేవీ లాభంలే దనిపించింది.

మర్నాడు ఆదివారం. వీధిలో తిరిగి ఇంటికివచ్చేసరికి తాయా ఒక్కర్తే వుంది. మిగిలినవాళ్ళంతా ఎవరో బంధువుల్ని చూడబోయారు.

పావెల్ ఆమె గదిలోకి వెళ్ళి, సీరసంగా కుర్చీలో కూలబడ్డాడు.

"సరదాగా ఎక్కడికీ పోయిరావే?"

తాయా సన్నగా సమాధానం ఇచ్చింది.

"ఎక్కడికీ వెళ్ళాలనిపించదు."

రాత్రి తాను వేసుకున్న పథకం గుర్తువచ్చింది. దాని నామెకు చెప్పాలనుకొన్నాడు.

మిగిలినవా ళ్ళెవ్వరూ రాకపూర్వమే తాను చెప్ప వలసిందంతా చెప్పాలని ఆతడు సరాసరి అసలువిషయానికి వచ్చేసేడు.

"ఇల్లాంటిను తాయీ! మనిద్దరం నేస్తాలం. ఎందుకీ మొగమాటాలు? కొద్దిరోజుల్లో నేను వెళ్ళిపోతాను. నేను చిక్కల్లో వున్నప్పుడే మీ కుటుంబం బాధలుచూడ్డం తటస్థపడింది. కాకపోతే పరిస్థితులు మరొకవిధంగా వుండేవి. ఒక్క ఏడాదిక్రితం మనకు పరిచయం కలిసివుంటే అందరం కలిసి ఇక్కడినుంచి వెళ్ళిపోయేవాళ్ళం. ఎక్కడికెళ్ళినా నీకూ లోలాకూ బోలెడన్నిపనులు దొరికేవి. ముసలాడి దంతా అదోపద్ధతి. ఆయనగారికి నచ్చజెప్పడం ఎవరితరమూకాదు. ఏదెల్లాపున్నా ఇప్పుడు చేయగలది ఏంలేదు. నా భవిష్యత్తు ఏమిటో నాకే తెలియడంలేదు. ఇప్పటిమట్టుకి నేను కేవలం అవధ్యుణ్ణి. ఆ విషయమై అనుకుని లాభంలేదు. నన్ను మళ్ళీ పనిలోకి తీసుకోమని దెబ్బలాడదలచుకున్నా. డాక్టర్లు నన్ను గురించి ఏమేమిటో నానాచెత్తా వ్రాసిపెట్టేరు. ఎంతకాలమైనాసరే మందుపుచ్చుకు బాగుపడి రమ్మంటారు కామ్రేడ్సు. సరే ఆ సంగతి చూసుకొందాం.... ...సి విషయం అమ్మకి వ్రాసిచూస్తా ఆవిడ ఏమంటుందో విందాం. వ్యవహారాలు ఇల్లాగే వుండిపోవడం మంచిదికాదు. కాని, ఒక్కటి గుర్తు పెట్టుకో. నువ్వు నీ ప్రస్తుత జీవితపద్ధతులకు స్వస్తి చెప్ప వలసివుంటుంది. ఏమంటావు?"

తాయీ ఆతనివేపు చూసింది.

''మూర్ఖుడివా లక్ష్మంది. కాని, మూర్ఖుడివేక్కి వున్నదాయని?''

పావెల్ ఆమె సందిగ్ధస్థితిని అర్థంచేసుకున్నాడు.

''ఫర్వాలేదు తాయీ! ఆ అభిప్రాయంవల్లే క్రమంగా అన్నీ చక్కబడతాయి. మీ అమ్మనీ వాళ్ళనీ విడిచి వుండగలవా?''

ఆ ప్రశ్న కామె ఆశ్చర్యపడింది. ఒక్కక్షణం సందేహించింది.

''అమ్మని చూస్తే జాలివేస్తుంది. నాన్న ఓమూల ప్రాణాలు తీస్తున్నాడు. ఇప్పుడు జార్జిబికడు తయారయ్యేడు. వాడంటే ఆమెకు ప్రాణం. వాడు ఆమెనుపెడుతున్న ఇబ్బందులు చూస్తూంటే నాకే బాధ అనిపిస్తూంది... ...''

ఇద్దరూ చాలసేపు మనసిచ్చి మాట్లాడుకున్నారు. కాస్సేపటికి వాళ్ళంతా తిరిగివస్తారనగా పావెల్ ఆమెను వేళాకోళం చేసేడు.

''మీనాన్న ఎవరికో ఒకడి కిచ్చి ఈపాటికి పెళ్లిచేసి వుండవలసిందే, ఎందు కూరుకున్నాడో గాని.''

ఆ ఆలోచన తోచేసరికి తాయీ పడలిపోయింది.

''వద్దు. నాకు పెళ్ళీవద్దు, ఏమీవద్దు. లోలాపడ్డ సుఖం చూసేను. పెళ్ళీవద్దు, పెటాకులూ వద్దు.''

పావెల్ నవ్వేడు.

''అంతా నిర్ణయం చేసేసుకున్నానంటావు. కాని, జందమైన పడుచువాడెపడన్నా కనబడితే, అప్పుడు చెప్పాలి.''

"పద్దు. వెళ్ళి అయ్యేదాకా అంతా పెద్దమనుష్యులే."

ఆమెను సమాధానపరుస్తూ పావెల్ ఆమె భుజంమీద చెయ్యివేసేడు.

"అదిసరే. తాయా! మగడంటూ లేకపోతే బ్రతుకలేకపోవు. కాని, పడుచువాళ్ళందరిమీదా అంతకోపం ఐతే ఎలాగా? నేనుకూడా నీమీద కన్నేసేననుకోలేదుగద. అంత వరకు నయం"—అంటూ ఆత డామె భుజం తట్టేడు.

"నీబోటిగాళ్ళు నాలాంటివాళ్ళని వెళ్ళిచేసుకోరు.

* * *

కొద్దిరోజులు పోయేక పావెల్ ఖార్కోవ్ వెళ్ళిపోయేడు. తాయా, లోలా, అల్బినాలూ, ఆమెచెల్లెలు రోజా స్టేషన్‌వరకూ వచ్చి ఆతనికి వీడ్కోలిచ్చేరు. తన కూతుళ్ళని మరచిపోవద్దనీ, వాళ్ళ కేదన్నా దారి చూపవలసిందనీ అల్బినా ఆతనితో పదేపదే చెప్పింది. ఆత్మీయుడు విడిచి పోతున్నట్లు ఆతడు వెడుతూంటే ఎంతో విచారపడ్డారు. తాయా కళ్ళనీళ్ళు పెట్టుకొంది. లోలా ఆడిస్తున్న తెల్లని రుమాలూ, తాయా కట్టుకొన్న చారల గౌనూ కనబడేంత వరకు పావెల్ కిటికీలోంచి తలతియ్యలేదు.

ఖార్కోవ్‌కు చేరగానే ఆతడు పెట్యానావికోవ్ గదికి వెళ్ళేడు. ఆ సమయంలో దోరాని ఇబ్బందిపెట్టడానికి మన స్కరించలేదు. కొంచెంసేపు విశ్రాంతి తీసుకున్నాక కేంద్ర కమిటీ ఆఫీసుకు వెళ్ళేడు. అక్కడ అకిమ్‌పచ్చేవరకూ కూర్చు

న్నాడు. అతనువచ్చేసరికి ఇద్దరూ మాట్లాడుకుంటున్నారు. తనకు వెంటనే పనియివ్వాలని పావెల్ నిర్ణయించుకున్నాడు. అకిమ్ తల అడ్డంగా తిప్పేసాడు.

"పావెల్! అదేం కుదరదు. మెడికల్ కమిషన్ నిర్ణయం చూసేం. దానినిబట్టి నీకు పనిచెప్పవచ్చనీ, వైద్యంకోసం న్యూరో పాథలాజికల్ ఇన్‌స్టిట్యూట్‌కి పంపాలనీ కేంద్ర కమిటీ నిర్ణయం తీసుకుంది."

"కమిషన్ వాళ్ళేదో అంటేమాత్రం నాకేమిటి? నిన్ను బతిమాలుతుంటున్నా. అకిమ్! నాకేదో ఒకపనిచ్చిచూడు. ఒక హాస్పిటలునుంచి మరోహాస్పిటలుకు తిరగలేక నాప్రాణం చాలొస్తూంది."

అకిమ్ లొంగకూడదనే ప్రయత్నించేడు. "డాక్టర్లు చేసిన నిర్ణయమూ, మరొకటా? పావ్లూషా! చూడు. నీబాగు కోసమే చెప్పేరంటావా?"

పావెల్ వదలలేదు. చివరకు అకిమ్ లొంగకతప్పలేదు.

మరునాడే పావెల్ కేంద్రకమిటీ స్పెషల్ డిపార్టుమెంటులో పనిప్రారంభించేడు. పనిఅంటూ ప్రారంభిస్తే క్రమంగా బలంకలుగుతుందని అతనివూహ. కాని, అదంతా వట్టి పొరపాటు అభిప్రాయమని త్వరలోనే గ్రహించేడు. టేబిల్ దగ్గర ఏకబిగిని ఎనిమిదిగంటలూ పనిచేస్తున్నాడు. మధ్యలో భోజనానికికూడా లేవడంలేదు. మూడో అంతస్థునుంచి అన్నిమెట్లూదిగి వీధిలో అచివరవున్న ప్రభుత్వ భోజన గృహానికి పోలేకనే అతడు 'లంచి' కట్టిపెట్టేడు. ఉన్నట్లుండి

ఓకాలో, చెయ్యో మొద్దుబారిపోతూంది. కొద్ది నిముషాల వరకూ కదలలేడు. ఇంచుమించు రోజంతా జ్వరంగానే వుంటున్నాడు. ఒక్కొక్కరోజున పక్కమీదలేచి కూర్చోను కూడా సాధ్యంకాదు. ఆబాధతగ్గి లేవగలిగేసరికి ఆఫీసు వేళలకూడా మించిపోతున్నాయి. చివరకు ఓరోజున ఆఫీసుకు వెళ్ళకురాలేదని హెచ్చరించేరు. దానితో తానింక పనిలోవుండడం సాధ్యంకాదని పావెల్ గ్రహించేడు.

అకిమ్ అతనికి సాయపడ్డంకోసం రెండుమాట్లు ఒకపని నుంచి వేరోపనికి మార్చేడు. కాని తప్పలేదు. మళ్ళీ పనిలోకి వచ్చిననెలరోజులకే అతడు మంచంపట్టేడు. బాజానోవ్ వీడ్కోలునిస్తూ చెప్పినమాటలు గుర్తువచ్చేయి. వెంటనే జాబ్రావాసేడు. అది అందగానే ఆమెవచ్చింది. ఆతనికి తెలియకుండా దాచినసంగతులు చెప్పింది. హాస్పిటలులో వుంచడంవలన ప్రయోజనం ఏమీవుండదంది.

"అయితే హాస్పిటలుకు పంపవలసిన అగత్యం ఏమీలేనంతగా బాగుపడిందన్నమాట నా ఆరోగ్యం?"

పావెల్ హాస్యమాడి త్రోసిపేయబోయేడు. కాని, విఫలుడే అయ్యేడు.

కాస్త వోపిక చేరగానే అతడు కేంద్రకమిటీముందు హాజరయ్యేడు. ఈమారు అకిమ్ 'ససేమిరా' అన్నాడు. వీడనాన్న హాస్పిటలుకు పోవలసిందే ననాడు.

పావెల్‌కు విసుగు పుట్టింది.

"నేనెక్కడికీ పోవడంలేదు. వెళ్ళి లాభమూ లేదు. అన్నీ తెలిసినాయనే చెప్పేడామాట. నాఎనుట మిగిలిం దొక్కటేదారి-పెన్షను తీసుకోవడం, రిటైర్ కావడమూను. ఆ పనిచేయడానికి నేనేమాత్రం వొప్పుకోను. నేను పనిచేయ కుండా నువ్వుఆపలేవు. ఇంకా ఇరవై నాలుగేళ్ళుకూడా నిండ లేదు. అప్పుడే పనికి వుపయోగించనంటాచేం? హాస్పిటళ్ళకి తిరగడం నాకేంనచ్చడంలేదు. లాభంలేదని తెలిసి తిరగడం! అబ్బే. ఏదో ఒకపని, నేనుచేయగలిగేది ఇవ్వు. ఇంటిదగ్గరే వుండి పనిచేస్తాను. కాదంటే ఆఫీసుకే మకాం మార్చేస్తా. గుమాస్తాపనిమాత్రం వద్దు. వచ్చేకాగితాలకీ, పంపేకాగి తాలకీ ముద్దర్లుతగిలిస్తూ కూర్చోమంటేమాత్రం నాకు చేత కాదు. ఏదో కొద్దిగొప్ప వుపయోగపడుతున్నాననే సంతృప్తి కలిగించేపని ఇవ్వు."

పావెల్ ఆవేశంతో బిగ్గరగా అరవడం ప్రారంభించేడు.

ఆతనిదశకు అకిమ్ చాల విచారపడ్డాడు. తన జీవితా న్నంతనూ పార్టీకే అంకితంచేసిన ఈ యువకుడు పార్టీ కార్య క్రమాలకు దూరంగా వుండాలంటే ఎంతబాధపడుతున్నాడో అనిపించింది. ఆతనికి చేయగల సాయం చెయ్యాలనిపించింది. మూల కూర్చుండమంటే కూర్చోగలడా!

"అల్లాగే, పావెల్! గంద్రగోళపడకు. రేపు సెక్రటేరియట్ సమావేశంవుంది. నీసంగతి కామ్రేడ్స్‌కి చెప్తా. నేను చెయ్యగలది ఏమాత్రంవున్నా చేసితీరుతాను. సరా?"

పావెల్ అతికష్టంమీద లేచి, అకిమ్ చేయిపట్టుకొన్నాడు.

ఇంక మూలబడి, అణగారిపోవలసినవాడినేనంటూవా, అకిమ్ !''

అకిమ్‌చేయి తన గుండెలమీద పెట్టుకొని మళ్ళీ ప్రారంభించేడు.

''ఊపిరున్నంతవరకు నన్ను పార్టీకి దూరంగావుంచడం ఎవరితరమూకాదు. చచ్చిపోతే అదివేరుమాట. ఈ విషయం గుర్తుపెట్టుకో.''

అకిమ్ ఏమీ అనలేదు. పావెల్‌వి ఉత్తరకుమార ప్రజ్ఞలు కావని అత డెరుగును. యుద్ధంలో అపాయకరంగా గాయపడ్డ వీరుడి కేక అది. కోర్చాగిన్ లాంటివాళ్ళు మరొక లావుండలేరని అత డెరుగును.

రచనా కార్యక్రమానికి పనికివచ్చేటట్లుంటే అతని నొక పెద్ద పత్రికా కార్యాలయంలో నియమించ దలచినట్లు అకిమ్ రెండురోజులు పోయేక పావెల్‌తో చెప్పేడు. పత్రికా కార్యాలయంలో పావెల్‌కు ఎంతో మర్యాద చేసేరు. పత్రిక అసిస్టెంటు ఎడిటర్ వెనకటితరం పార్టీ కార్యకర్త, యూక్రేనియన్ పార్టీ సెంట్రల్ కంట్రోల్ కమీషన్ అధ్యక్షుడూను. ఆయన పావెల్‌తో మాట్లాడేడు :

''కామ్రేడ్ ! నువ్వేం చదువుకున్నావు ?''

''ఎలిమెంటరీస్కూల్‌లో మూడేళ్ళు చదివేను.''

పార్టీ నడిపిన రాజకీయ పాఠశాలలు వేనికన్నా వెళ్ళావా ?''

''లేదు.''

"కొంతమంది ఇవేమీ అక్కర్లేకుండానే మంచి జర్న లిస్టులు కాగలుగుతారు. కామ్రేడ్ అకిమ్ నిన్నుగురించి చెప్పేడు. ఇంటిదగ్గరే కూర్చుండి చేయగలపనినే ఇస్తాము. చేయడానికి కావలసిన సౌకర్యాలు కలిగిస్తాము. కాని, ఈ పనికి కొంత పరిజ్ఞానం కావాలి. ముఖ్యంగా సాహిత్యం, భాష తెలిసివుండాలి.

ఇక్కడకూడా పరాజయాన్నే ఎదుర్కోవలసివచ్చిం దని అతడు గ్రహించేడు. ఒక్క అరగంటసేపు సంభాష ణతో తనకున్న చదువు చాలదని తేలిపోయింది. అతనిచేత ఒక సమూనావ్యాసం వ్రాయించేరు. దాంట్లో స్పెల్లింగు తప్పులూ, రచనాదోషాలూ ఎర్రపెన్సిలుతో గుర్తుపెట్టి తన చేతికిచ్చేరు తప్పులు మూడు నాలుగు డజన్లున్నాయి.

ఎడిటరు అతని నోడార్చేడు.

"కామ్రేడ్ కోర్సాగిన్ ! నీకు సమర్థత వుంది. కాని, కష్టపడి బాగా వ్రాయడం అలవాటు చేసుకో. నీకు వ్యాక రణం రాదు. నీ వ్యాసం చూస్తే రష్యనుభాషకూడా బాగా రాదనిపిస్తూంది. అదో ఆశ్చర్యం కాదు. పాపం, నీకు చదువు కొనేటందుకు వ్యవధే దొరకలేదాయె. కాని ఏంచెయ్యం. నిన్ను వుపయోగించుకోగల అవకాశం మాకులేదు. నీకు సామర్థ్యం వుందన్నా. ఎందుచేతనో తెలుసా? నీ వ్యాసంలో విషయాలు బాగున్నాయి. వ్రాతను సంస్కరిస్తే మంచి బాగుంటుంది. కాని, మాకా వ్యవధానంలేదు ఇతరుల

వ్యాసాలనూ, వ్రాతలనూ సంస్కరించగల వ్యక్తులు మాకు కావాలి.''

కోర్చాగిన్ క్రమ్మిద ఆనుకొని అతిభారంగా లేచేడు. కుడికనుబొమ్మ అదిరింది.

''అర్థమయింది. నాకు జర్నలిజమ్ ఏమీ తెలియదు. బొగ్గువెయ్యడం పని బాగా తెలుసు. కొంతవరకు ఎలక్ట్రీషియన్‌గా పనిచెయ్యగలను. గుర్రపుస్వారి బాగా తెలుసు. కామ్‌సోమాల్ యువకులచేత పని చేయించగలను. కాని, మీపని నావల్ల నవుతుందనుకోను.''

ఆతడు అభివాదనం చేసి వెళ్ళిపోయేడు.

వసారా మూలలో తూలిపోయేడు. క్రిందపడేవాడే. కాని ఎదురుగా వస్తున్న ఒక మహిళ ఆతనిని పట్టుకొంది.

''ఏం కామ్రేడ్ ! అనారోగ్యంగా వున్నట్లున్నావే.''

మరల మామూలుస్థితికి వచ్చేసరికి చాలసేపు పట్టింది. అంతవరకూ ఆమె అతనిని అలాగే పట్టుకొంది. నెమ్మదిగా ఆమెచేయి విదిలించుకొని, క్రమ్మిద జేరబడి నెమ్మదిగా వెళ్ళిపోయేడు.

ఆదినం మొదలుకొని తన జీవితం క్రమంగా జీర్ణమై పోతున్నట్లనిపించింది. ఇంక పని లాభంలేదు. అంతకంతకి ఎక్కువగా మంచంమీదనే వుండిపోతున్నాడు. కేంద్రకమిటీ ఆతనిని పనినుంచి తప్పించి, పెన్షన్ ఏర్పాటుచేసింది. సకాలంలో ఆతడు అవధ్యుడయిపోయిన కార్మికుడనే సర్టిఫికెట్టూ

పెన్షనూ కలిసి నచ్చేయి. కేంద్రకమిటీ ఆతనికి డబ్బు ఇచ్చింది. తోచినచోట వ్రుండడానికి అనుమతిస్తూ పత్రాలనూ పంపింది.

మాస్కోకి వచ్చి విశ్రాంతి తీసుకోవలసిందని కోరుతూ మార్తా జాబు వ్రాసింది. ఆతడు మాస్కోకి వెళ్ళాలనుకొంటున్నాడు. అఖిలయూనియన్ పార్టీ కేంద్రకమిటీ అయినా తనకు ఏదో చిన్నపని—కూర్చుని కదలనక్కర్లేకుండా చెయ్యగలది—ఇస్తుందేమో ప్రయత్నించాలని ఆశ పీడిస్తూంది. మాస్కో వెళ్ళేడు. వైద్యసహాయం తీసుకోమనీ, మంచి హాస్పిటలులో ఏర్పాట్లు చేస్తామనీ—అక్కడా అదేమాట. పావెల్ నిరాకరించేడు.

మార్తా, ఆమె స్నేహితురాలు నాద్యా పెటర్సన్‌లు కలిసివుంటున్న ఇంటివాటాలోనే పావెల్ మకాం చేసేడు.

ఆత డక్కడ పంధొమ్మిదిరోజు లున్నాడు. ఆ ఆడవాళ్ళిద్దరూ పనిలోకి పొద్దున్నేపోయి రాత్రి తిరిగివచ్చేవారు. మార్తాదగ్గర మంచిపుస్తకాలు బోలెడున్నాయి. పావెల్ పగలంతా చదువులో కాలక్షేపం చేసేడు. సాయంకాలం ఆ పడుచు లుండేవారు. వాళ్ళ స్నేహితురాళ్ళు వచ్చేవారు. అందరూ కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేసేవారు.

కుత్సుమ్ కుటుంబం ఆతనిని తమవూరు రమ్మంటూ జాబువ్రాసేరు. వాళ్ళ ఇంటివద్ద పరిస్థితులు మరింత పాడుగావున్నాయనీ, ఆతని సలహా సహాయాలు కావాలనీ వాళ్ళు కోరేరు.

ఒకరోజు ఉదయమే గుస్యాత్నికోవ్ వీధిలోవున్న మూర్తాయిల్లు వదలి పావెల్ రైలు ఎక్కేడు. శిశిర ర్తువర్షాల బురదలోంచి రైలు ఆతనిని అతివేగంగాదక్షిణదిశగా వెచ్చని సముద్రతీరప్రాంతాలకు తీసుకుపోయింది. పావెల్ కిటికీవద్ద కూర్చుని తన ప్రక్క-నుంచి వెనకవేపుగా దూసుకుంటూ పరిగెత్తిపోతున్న టెలిగ్రాఫ్ స్తంభాలకేసి చూస్తున్నాడు.

ప్రకరణం 8

సముద్రతరంగాల ధాటికి పొడ్డురాళ్ళన్ని గుట్టలన్నీ రంపపు పళ్ళలాగ కోసుకొచ్చాయి. మూడో వున్న టర్కీ వేపునుంచి పొగలి మంచుగా కొడుతుంది. సముద్రంలో కట్టిన సిమెంటుగోడ వెనకాల హార్బరు ప్రశాంతంగా కనిపిస్తుంది. సముద్రం పొడ్డుదాకా కొండగట్టుల పాలుగర్తల్లో తెల్లని కటీరాలు వ్యాపించివున్నాయి.

పట్టణం నెలుకల మాదంగావున్న ఈ పాతపాకల్లో నిశ్శబ్దంగా వుంటుంది. పండి రాలిపోయిన మాపులో ఆకులు గడ్డి మొలిచిపోయిన పాకు బాటలమీద నిశ్శబ్దంగా దొర్లింతలు పెడుతున్నాయి.

పాపెల్ పట్టణంలోంచి ఒక పర్షియన్ వాని గుర్రం బ్బండీలో వచ్చి ఇక్కడ దిగేము. బాడుగ డబ్బులు ఇచ్చేస్తూంటే వాడింక వుండబట్టలేకపోయేడు.

ఇక్కడి కెందుకొచ్చేరు బాబూ! ఒక్క అడపిల్ల కన బడదు. ఓ వినోదం వుండదు... నక్కలుతప్ప కనబడవు... ఇక్కడేంచేస్తావు? మిస్టర్ తోవాకిష్! రా. పట్టణంలోకి పోదాం."

పావెల్ ఆతనికి డబ్బులిచ్చి పంపేసేసు.

పార్కు నిర్జనంగావుంది. సముద్రంవొడ్డున ఒకరాతి బండమీద బెంచీ వుందని ఆతడు గమనించేడు. నెమ్మదిగా అక్కడికి పోయి కూర్చున్నాడు. శిశిరర్తు సూర్యుడికేడి నులివెచ్చగా తగులుతూంది.

తన జీవితంలో వస్తున్న నూతన ఘట్టాల్ని గురించి ఆలోచించి పథకం నిర్ణయించుకోవడంకోసం అత డిక్కడికి వచ్చేడు. పరిస్థితులను సమాలోచనచేసి నిర్ణయాలకు రావల సిన సమయం వచ్చింది.

ఆతని రాకతో కుత్సుమ్ కుటుంబంలో గొడవలు పెచ్చు పెరిగేయి. అతడు వచ్చేడని వినగానే ముసిలాడు ఉగ్రుడై పోయేడు. పెద్దసభ లేపేసు. ప్రతిఘటనను ప్రారం భించవలసిన బాధ్యత హోర్చాగిన్‌మీద పడింది. ఆతని వెనక తనభార్యా కూతుళ్ళూ తనను ఎదుర్కోవడంతో ముసలాడికి మతే పోయింది పావెల్ ఇంట్లో అడుగు పెట్టిన రోజునే ఆకుటుంబం రెండు శతృశిబిరాలుగా మారిపోయింది. ముసలివాళ్ళుండే ఇంటి భాగానికి తాళం పడింది. రెండో భాగంలో ఒక చిన్న గదిలో పావెల్ అద్దెకు దిగేడు. ఆతడు ముందుగానే అద్దెచెల్లించేసేసు. ఈ యేర్పాట్లుచూసి, ముసి లాడు స్తంభించిపోయేడు. కోపం వచ్చింది. తన కూతుళ్ళు తను చెప్పినమాట వినడం లేదు గనక వాళ్ళని పోషించవల సిన బాధ్యత తనకు లేదు బొమ్మన్నాడు.

అచ్చిరాని యుక్తిముక్తంగా మగడితోనే వుంటూంది. ముసిలాడు లేవగానే వదలి ఈవల అడుగు పెట్టడు. పావెల్ ఎక్కడ ఎందుకు పడతాడో యని ఆవైపు తలఎత్తికూడా చూడడు అంత జ్వేషం. తాని వీధిలో మాత్రం మహా గొడవ చేస్తున్నాడు. ఇంట్లో పెత్తనం తనదేనని నిరూపించడానికి అదో మార్గం.

కో-ఆపరేటివ్ షాపులో పనికి వెళ్ళడానికిముందు కుర్రాడు జోళ్ళుపట్టడమూ, నడకసీ చేస్తుండేవాడు. తనయింటి వెనకనే చిన్ననడుక్-షాపు కట్టుకున్నాడు. ఇప్పుడు తమ ఇంట్లో అడ్డెకువచ్చినవానిని వీడ్వించడంకోసం ఆ దుకాణం లేచ్చి వీధిలో పెట్టాడు పావెల్‌కికి కెమురుగా గంటలతరబడి ఏదో చప్పుడు చేస్తున్నాడు. కోర్చాగిన్‌ను చదువుకోకుండా అల్లరిపెడతున్నా గదా యని సంతోషిస్తున్నాడు.

"ఉండు... నీ కుద్యోగం చెప్పకపోతే..." అంటూ గొణుక్కునేవాడు.

దూరాన సముద్రంమీద ఏదో ఓడతాలూకు పొగ గొట్టం ఆకాశంలో నల్లని చారికను గీస్తోంది, నీటికాకులు గుంపులు గుంపులుగా పెద్దరొదచేస్తూ సముద్రంవేపుగా ఎగిరి వస్తున్నాయి.

అరచేతిలో గడ్డం ఆనించుకూర్చుని పావెల్ ఏమేమో ఆలోచిస్తున్నాడు. చిన్ననాటి నుంచి నేటివరకూ ఆతని జీవితం అంతా కళ్ళముందు కనిపించినట్లయింది. తా నీ ఇరవై నాలుగేళ్ళ జీవితాన్ని ఎలా గడిపేడు? గర్వపడదగిన విధ

ముగా తన జీవితం పడిచిందా? ఒక్కొక్క- వీడాదే జ్ఞప్తికి తెచ్చుకున్నాడు. ఆ యా ఘటనలమీద నిష్పక్షపాతంగా తీర్మానం చేసేడు. మొత్తంమీద చూస్తే తాను సిగ్గిలవలసిన విధంగా జీవించి వుండలే దనిపించి అమ్మాయ్య అనుకున్నాడు. తప్పులయితే చాలా చేసేడు. పడుచుదనపు అనుభవరాహిత్యతనలన చేసిన తప్పులే అవి. ముఖ్యంగా అజ్ఞాన వశాన జరిగేయి. కాని, అన్నింటికన్నా గర్వపడదగిన పని అతడు చేసేడు. సోవియట్ విప్లవపోరాటాలలో అతడు పాల్గొన్నాడు. ఎర్రజెండా ఆదర్శమకు అతని నెత్తురుబొట్లుకూడా తోడ్పడ్డాయి.

కదలమెదలలేని స్థితి వచ్చేనరకూ పార్టీ కార్యకర్తల మధ్యనే ఉన్నాడు. ఇప్పుడైతే రోగపడిపోయేడు. అగ్రశ్రేణిలో నిలబడలేకు. హాస్పిటళ్ళకు చేరడం తప్ప, అతడు చేయగలదేమీ లేదు. వార్తాను ముట్టడించిన రోజులు అతని మనస్సులో మెదిలేయి. మంచిపట్టులో అతడు దెబ్బతిన్నాడు. గుర్రంమీదనుంచి పడిపోయేడు. అతని మిత్రులు లేవదీసేరు. గాయాలకు కట్లు కట్టేరు. స్ట్రెచరువాళ్ళకి వప్పచెప్పారు. అటుతరువాతనే వారు శత్రువు వెంటబడ్డారు. ఆ సైనికుడికోసం స్కార్వ్రడన్ నిలిచిపోలేదు. ఒక మహదాశయసాధనకోసం పోరాటం జరుగుతున్నప్పుడంతే. ఎవరికోసమూ, ఎవ్వరూ ఆగడానికి వీలులేదు... కాళ్ళు పోయిన 'గన్నర్'లు ఫిరంగిబళ్ళమీద ప్రయాణించడం అతడు అనేకమార్లు చూసేడు. వాళ్ళ పేరు చెప్తే శత్రువులు వణికి

పోతారు. మూర్ఖధైర్యం, మంచి గురీకు. శత్రువుల పంక్తుల మీద వాళ్ళు మృత్యువుకు నాట్యం చేయిస్తారు. వాళ్ళని పటాలాలు ఎంత అభిమానిస్తాయి! కాని అటువంటి వాళ్ళ సంఖ్య బహుస్వల్పం. తా నా సంఖ్యలోవాడు కాడు.

ఇప్పుడు తాను పరాజయం పొందినట్లు తేలిపోయింది. ఇంక పార్టీ కార్యకర్తలలో ఒకడ ననుకొనేటందుకు అవకాశం లేకుండా పోయింది ఇప్పుడేం చేయడం? తన భవిష్యత్తు ఇంకా దారుణంగా వుంటుందని బాజనోవా చెప్పేసింది. తన కింక మిగిలినవి బాధలే. ఏమిటి చెయ్యడం? ఆ ప్రశ్న, సమస్య అతనికళ్ళముందు పెద్ద అగాధంలా కనపడుతూంది.

తన జీవితంలో తాను కోరిం దొక్కటే. యుద్ధరంగం నుండి పోయి మూలపడవలసిన స్థితి రాకూడదనే దొక్కటే అతని కోరిక. కాని, అది విఫలమయింది. ఇంక బ్రతికి ప్రయోజనం ఏమిటి? ఏమి ఆనందం వుంది? రోజులు గడపడం ఎలాగ? తినడం, తాగడం కోసమేనా మన బ్రతుకు? కామేష్ను అంతా మంచుకుపోతుంటే దారితొలగి చూస్తూ నిలబడ నలసిందేనా? పోరాడుతున్న వాళ్ళకి తన బరువొకటా? తన ఆశలను విఫలం చేసిన ఈ శరీరాన్ని నేలగల పడం ఉత్తమోత్తమం కాదా? ఒక్క గుండు దెబ్బతో — వొదిలిపోతుంది. సమయం ఆసన్నమైనప్పుడు చావడం కన్న మంచిగా బ్రతికిన దానికి వేరేగు ర్తు వీముంటుంది? తన బాధలను విముక్తం చేసుకొన్న సైనికుడి నెవరు తప్పు పడతారు?

ఆతడు జేబు తడుముకున్నాడు. ఫౌంటెన్ పిన్నులు మడమ చదునుగా చేతికితగిలింది. నెమ్మదిగా దానిని వెలికి తీసాడు.

"చివరకిలా పడుతుందనుకోనన్నానా?"

నల్లని రివాల్వరుగొట్టం ఆతనివేపు చూసింది. ఆతడు పిస్తోలు ఒడిలోపెట్టుకొని, తన పరిస్థితిని పర్యాలోచించాడు.

"తెలివితక్కువవాడనికాక మరేమిటి? చావడానికేం, ఎవడైనా చావగలడు. పెద్ద కిష్టంకాదు. అది వీరత్వమూ కాదు. జీవితంలో కిష్టమనిపించినప్పు డెప్పుడైనా కాల్చుకు చావవచ్చు. కాని కష్టాల పధిగమించి సుఖమయ జీవితాన్ని అమర్చుకోవడంలోనే వుంది గొప్పతనం. కష్టాల, నష్టాల ఊక్కు చట్రంలోంచి బయటపడాలి. దానికోసం నువ్వేమన్నా కృషీ, ప్రయత్నంచేసేవా? నోహో గ్రాడ్—హోలిన్‌స్కీ వద్ద ఆరోజున పదిహేడుమార్లు ఎదురుదాడిచేసేం. ఎన్నో ప్రతికూల పరిస్థితుల్లో చివరకు నెగ్గేం. అంతకంటె ఎక్కువ కష్టమా యిది. రివాల్వరు ఆపలపెట్టెయ్యి. రెండోమనిషి కీది తెలియనివ్వకు. కష్టంగావున్నప్పుడే జీవించడం నేర్చుకో వాలి. ఇతరుల కుపయోగం అయ్యేవిధంగా జీవించు."

ఆతడు లేచి, రోడ్డువెంబడే క్రిందికిదిగేసు. ఒక బండి వాడు ఆతనిని ఎక్కించుకొని పట్టణందాకా తీసుకొచ్చేడు. పావెల్ అక్కడ బండిదిగి నడకప్రారంభించేడు. దారిలో వార్తాపత్రిక కొన్నాడు. ఆరోజున దెయ్యాన్ బెయ్యాన్ క్లబ్‌లో

సిటీ-దీనదయాదీపాలు వెలుగుతుందని చానిలో ఓ చా గ

అనిడా కోబుస ఇంటికి వచ్చేసరికి రాత్రి చాలా పొద్దు పోయింది. పార్టీమాటిమాటిలో అత మహత్యసించేము. ఆతని జీవితంలో అనేఅన్ని బహిరంగసభ ప్రశ్నార్థకమవుతుందని అనిపించేలాగా!

* * *

అరుణ ఇంటికి వచ్చేటప్పటికి తాయూ ఇంకా నిద్ర పోలేదు. పాపకి చాలాసా తెలకకూ ఇంటికి రాకపోయేసరికి ఆమెమనసు పరిపరివిధాలపోయింది. ఏమయిపోయేదో అనుకుంది. ఎప్పుడూ ఉత్సాహంతో దీపించే అతనికళ్ళు ఆరోజు వునయం ఎందుకోతక్కో విచారంగావున్నాయి. అతడు తన స్థితి ఇదియని ఎప్పుడూ, ఎవరితోనూ చెప్పడు. కాని, ఆ రోజున అతనిమూపు మానేక ఏదో చాలా భారంలో వున్నా డనిపించింది.

తల్లిగదిలో గడియారం రెండుగంటలు కొట్టింది. మరి కాస్తసేపటికి పిగ్గేట్ చప్పుడయింది. గౌరు తొడుక్కుం టూనే అమె తలుపుతీయడానికి వెళ్ళింది. లోలా తనగదిలో నిద్రపోతూ, ఏదో పలవరిస్తూంది.

పాపెల్ చావడిలోకి రావడంతో తాయూమనస్సు తేలికపడింది.

"ఏమయ్యేరో అని కొట్టుమిట్టాడిపోతున్నా."

"ప్రాణం వున్నంతవరకూ నాకేం భయంలేదు తాయీ! లోలా నిద్రపోతూందా? ఈవేళ ఎందుచేతనో నిద్రరావడం లేదు. నీతోటి మాట్లాడాలి. లోలా లేస్తుందేమో. నీగదికి వెడదామా?"

తాయీ సందేహించింది. అప్పటికి బాగా రాత్రి అయిపోయింది. ఆవేళప్పుడు ఆతడిని గదిలోకి రానివ్వడం బాగుంటుందా? అమ్మ ఏమంటుందో? కాని, ఈతడేమను కొంటాడో. ఏం చెప్తాడబ్బా! – అనుకుంటూనే ఆమె తన గదిలోకి దారితీసింది.

గదిలోని మసకవెలుతురులో ఆతడామెకు ఎదురుగా, చాల దగ్గిరిగా కూర్చున్నాడు.

"తాయీ! నే చెప్పవలసింది: మనజీవితం ఒక్కొక్కప్పుడు తమాషాల్టీలు కొడుతూంటుంది. వాటినిగురించి ఆలోచించడంకూడా ఆశ్చర్యమనిపిస్తూంది. గడచిన కొద్ది రోజులుగా నా మనస్సు బాగుండలేదు. ఇల్లా ఎంతకాలం బ్రతకడమో అర్థంకావడంలేదు. నా జీవితంలో ఇంతనిరాశ ఎప్పుడూ ఎరగను. ఈవేళ నాలో నేనే 'రాజకీయకమిటీ' సమావేశం జరిపించేను. ఎంతో ప్రధానమైన తీర్మానం చేసుకొన్నా. అదేమిటో చెప్తాను విను. ఆశ్చర్యపడొద్దు."

గడచిన కొద్దినెలలుగా తానుపడుతున్న బాధనీ, ఆరోజున పార్కులో తన మనస్సులోపడ్డ మథననూ ఆతడామెకు చెప్పేడు.

"ఇదీనాస్థితి. ఇంక ఆ ప్రసక్తానవిషయం ఏమిటో చెప్తా విను.మీకుటుంబంలో తుపాను ఇప్పుడే ప్రారంభమవుతోంది. ఇక్కడినుంచి వెళ్ళిపోదాం. వీలయినంతసూరం వెళ్ళిపోదాం. మనజీవితాన్ని సరికొత్తగా ప్రారంభిద్దాం. ఒకమాకు ఒక నిర్ణయం చేసుకొన్నాక దానిని తుదముట్ట సాగించే స్వభావం నాది. నీకీశాంతీ జీవితాలు ఇప్పటిమట్టుకు సుఖంగా లేక పోవచ్చు. కాని వాటికి జీవం పోస్తానులే. నేచెప్పింది అర్థం అయిందా? నాజీవిత సహచరివిగా, నాభార్యగా వుండటానికి అంగీకరిస్తావా?"

అతని మాటలను శ్రద్ధగా వింటూవూర్చున్న తాయూ ఆ చివరిమాటలు విని వులికిపడింది.

"నువ్వు ఇప్పటికిప్పుడే సమాధానం ఇవ్వాలనడంలేదు. ఆలోచించు బాగా. ఇల్లాంటి విషయాలలో ఇంతమోటుగా వ్యవహరిస్తున్నానని నీకు ఆశ్చర్యం అనిపించవచ్చు. కాని, నీకూ నాకూ 'కోర్టింగూ'వగైరా అభినయూ లనవసరం. నా చేయి అందిస్తున్నా. దానిని అందుకొనడంవల్ల విచారించ వలసిన పరిస్థితి కలగనివ్వను. మనిద్దరం ఒకరికొకరం బాగా వుపయోగపడగలం. నేననుకుంటున్నదీ, నిర్ణయించుకొన్నదీ యిది : నువ్వు నిజమైన బోల్షి విక్కు-వయ్యేవరకూ మన యీ సంబంధం అమలులోవుంటుంది.నిన్ను బోల్షి విక్కు-ను చెయ్యలేకపోతే నేను ఒక్క-పైసాకుకూడా కొరగాననవచ్చు. ఆ రోజువరకూ మనం కలిసివుందాం. పెద్దదానివయ్యేక నిన్నీ బంధనాలనుంచి విముక్తిచేస్తా. అప్పటి కెలావుంటుందో,

ఏమో. నేను పూర్తిగా పనికిరాకుండానే పోవచ్చు. అటువంటి పరిస్థితే ఏర్పడితే నాకు కట్టుబడి వుండనక్కర్లేదు."

ఆతడు కొద్దినిముషాలకాలం నిశ్శబ్దంగా కూర్చుని మళ్ళీ ప్రారంభించేడు :

"సరే. ప్రస్తుతానికి లేద్దాం."

ఆత డామెచేతినిపట్టుకొని కొద్దిసేపు మాట్లాడకుండా నిలబడిపోయేడు. ఆమె అంగీకరించినట్లే భావించేడు.

"నన్నెప్పుడూ వదలిపోనని ప్రతిజ్ఞ చేస్తావా ?"

"మాటతప్ప నేనివ్వగలది ఏముంది, తాయా ? నా వంటివాళ్ళు తమమిత్రులకి ద్రోహం తలపెట్టరని నమ్ము... వాళ్ళుకూడా నన్ను ద్రోహంచెయ్యరనే అనుకుంటాను."

"ఇంత హఠాత్తుగా ఇప్పుడే నీకు సమాధానం ఇవ్వ లేను."

పావెల్ లేచేడు.

"తెల్లవారిపోవచ్చింది. వెళ్ళి పడుకో."

ఆతడు తనగదిలోకివెళ్ళేడు. బట్టలుకూడా మార్చుకోకుండా అల్లాగే మంచంమీద వొరిగేడు. పడుకున్న మరుక్షణంలో నిద్రపట్టింది.

* * *

పావెల్‌గదిలో కిటికీప్రక్కగావేసిన టేబిల్‌నిండా పుస్తకాలు పేరుకుపోయేయి నగరపార్టీ లైబ్రరీనుంచి తెచ్చుకొన్న పుస్తకాలు పత్రికలు, నోట్‌బుక్కులు బొత్తులు

బొత్తులుగా పేరుకున్నాయి. ఒకమంచం, రెండుకుర్చీలు, తాయారుగదికి అతనిగదికీ మధ్యనున్న ద్వారాన్ని కప్పుతున్న పెద్ద చైనాషటం. అంతే ఆ గదిలోవున్న సామాన్లు. స్థానిక పార్టీ కమిటీవారు పావెల్‌కు పుస్తకాలు, పత్రికలు కావల సినవన్నీ పంపుతామన్నారు. పట్టణంలో పెద్ద పబ్లిక్ లైబ్రరీ వుంది. దాని మేనేజరుతో చెప్పి పావెల్‌కు ఏపుస్తకం కావల సినా పంపమన్నారు. ఇంక ఏకపార్శ్వాళ్ళే. తెల్లవారింది మొదలు రాత్రి ఎంతో వేళయ్యేవరకూ ఆతడు చదువుతూ, వ్రాస్తూ కూర్చోడం చూస్తూంటే తోలాకు ఎంతో ఆశ్చర్యంగావుంది. భోజనానికి ఏంలేచేవాడో, మిగిలిన కాలం అంతా చదువుతూనేవుండేవాడు. సాయంకాలంపూట అక్కచెల్లెళ్ళనిద్దర్నీ కూర్చోబెట్టుకొని తాను చదివినదంతా వాళ్ళకి చెప్పేవాడు.

అర్ధరాత్రిదాటేక ముసలికుర్తుమ్ ఎప్పుడన్నా వాకిట్లోకివస్తే పావెల్ కిటికీతలుపుల్లోంచి వెలుతురురేకలు కనబడేవి. ముసివేళ్ళమీద అటువెళ్ళేవాడు. తలుపు చెక్కల సందుల్లోంచిచూస్తే డ్రాయరువద్ద, దీపంప్రక్క పుస్తకం మీద వొరిగివున్న తల కనబడేది.

ముసలివాడు గొణుగుడు ప్రారంభించేవాడు.

"పెద్దమనిషైనవాడు ఈవేళప్పుడు నిద్రపోతాడేగాని ఇల్లా చముకుళుచ్చుచేయడు. తానే యింటిపెద్ద నన్నట్లుండే వీడి వ్యవహారం. వీడొచ్చినప్పటినుంచి ఆడపిల్ల లిద్దరూ చెప్పినమాట వినకుండా అయ్యేరు."

అతడు గొణుక్కుంటూ తన గదిలోకి పోయేవాడు.

ఎనిమిదేళ్ళకి ఈనాడు పావెల్‌కు కావలసినంత తీరుబడి దొరికింది. ఏబాధ్యతా నెత్తిమీదలేదు. తనకు దొరికిన వ్యవధానాన్ని అతడు చదువుకు వినియోగించేడు. రోజుకి పద్దెనిమిదిగంటలు చదివేడు. అతని ఆరోగ్యం అంత పరిశ్రమను భరించగలదా అంటే చెప్పడం కష్టం.

ఒకరోజున తాయూ మామూలుగా అన్నట్లే చెప్పిన మాట పరిస్థితులను పూర్తిగా మార్చేసింది.

"మన గదులమధ్యనున్న తలుపుకి అడ్డంగా డ్రాయరుంటే తీసేసేను. ఎప్పుడేనా వీదన్నా మాట్లాడవలసివుంటే సరాసరి వచ్చేసెయ్యి. లోలాగదిగుండా రానక్కర్లేదు."

పావెల్‌కు ఎంతో వుత్సాహం కలిగింది. తాయూ సంతోషంతో చిరునవ్వు నవ్వింది. ఉభయులమధ్యా బంధుత్వము స్థిరపడింది.

* * *

కిటికీ తలుపుచెక్కల సందుల్లోంచి వెలుతురింక కనబడ్డంలేదు. కూతురు కళ్ళల్లో దాచినా దాగని ఆనందరేఖల్ని తల్లి గమనించింది. రాత్రులు నిద్రపోవడంలేదని కళ్ళక్రింద వీర్పడిన నల్లనిసీడలు చెప్తున్నాయి. ఆమె పాటలూ, గైటర్ వాద్యధ్వనులూ ఆచిన్నయింట్లో తరుచుగావినబడుతున్నాయి. కాని, తాయూ పరిపూర్ణంగా ఆనందిస్తూందనడానికి వీలు లేదు. దొంగచాటుకాపురానికి ఆమెలోని స్త్రీత్వం తిరుగు

బాటుచేస్తూంది. చిన్న చప్పుడైతే తల్లి వస్తూందేమోనని భయపడుతూంటుంది. తలుపు గడియపెట్టుకొంటున్నావేంటని అడిగితే ఏం చెప్పడం? ఆమె కదే పెద్ద బాధగావుంది. పావెల్ ఆమె భయాలు పోగొట్టడానికి చాలా ప్రయత్నించేడు.

"ఎందుకమ్మా! భయం? ఎవ ళ్ళేమనుకోవడానికి ఏముంది? పునిద్దరం దంపతులం మనగదిలోకి ఎవ్వడికీ రావ డానికి వీలులేదు."

ఆ మాటలతో సంతృప్తిపడి తాయా ఆతని రొమ్ముపై తలపెట్టుకొని కౌగలించుకొని పడుకొనేది. ఆమె ఉచ్ఛ్వాస నిశ్వాసక్రమాన్ని వింటూ, తాను కదిలితే ఆమె కెక్కడ నిద్రాభంగం అవుతుందోనన్నట్లు ఆతడు కదలమెదలకుండా అలాగే వుండేవాడు.

తాయా కళ్ళల్లోని ఆనందరేఖల వెనకనున్న కార ణాన్ని మొదట గమనించినది లోలా. ఆ రోజునుంచి అక్క- డెల్లెళ్ళమధ్య దూరం వీర్పడింది. త్వరలోనే తల్లి గ్రహిం చింది. ఆమెకు చాల కష్టంకలిగింది. కోర్చాగిన్ ఇల్లాంటిపని చేస్తాడా అనిపించింది.

"ఆతని కిది తగిన పెళ్ళాంకాదు. చివరికీ సంబంధం ఎల్లా పరిణమిస్తుందో"—అని ఆమె లోలావద్ద భయం ప్రకటించింది.

మనస్సులో ఎంత బెంబేలుగావున్నా, ధైర్యంచేసి కోర్చాగిన్‌వద్ద ఆమాట తీసుకురాలేకుండావుంది.

క్రమంగా నగరంలోని యువకులు కొందరు పావెల్ గదికి రావడం ప్రారంభించేరు. వారు వచ్చినప్పుడు గది కూడా చాలడంలేదు. వాళ్ళ పాటలతో ఆ చిన్నయిల్లు ప్రతిధ్వనించిపోతూంది.

పావెల్‌కు అతి ఇష్టమయిన పాట ఒకటుంది.

ఈ ప్రపంచమంతా
దుఃఖమయం... ...

అదే తరుచు వినబడుతూంది.

ప్రచారకార్యక్రమం వప్పచెప్పవలసిందని వేధించగా పార్టీకమిటీ పావెల్‌కు అధ్యయనతరగతులు నడపమని వప్పజెప్పింది. ఈ యువకులకు విద్యావిజ్ఞానాలు కలిగించడంలో ఆతని రోజులు గడిచిపోతున్నాయి.

మళ్ళీ చుక్కానిపట్టు దొరికింది. ఆతని జీవితనౌక దారినపడింది. మధ్యలో మునిగిపోతుందేమో ననిపించేటంతగా వరిగింది. కాని ఇప్పుడా దశ దాటింది. చదువుకోవడం, తద్వారా కార్యరంగంలో కురకడం అనే ఆశ సఫలంఅయ్యే లక్షణాలు కనబడ్డాయి.

కాని బ్రతుకు ఆతనిబాటలో ముళ్ళకంచెల్నే నాటుతూంది. ఒక్కొక్క ఆటంకం ఆతని గమ్యాన్ని దూరం దూరంచేస్తూంది.

తాయాతమ్ముడు జార్జి ఒకరోజున ఉన్నట్లుండి లెనిన్ గ్రాడ్‌నుంచి భార్యను వెంటబెట్టుకొని వూడిపడ్డాడు. ఆతని

భార్యతండ్రి ఆ వూళ్లోనే ఒక బారిష్టరు. అత్తవారింటనే మకాంపెట్టి అతను డబ్బుకోసం తల్లిని వేధించడం మొదలు పెట్టేడు.

కుట్నమ్ కుటుంబంలో అదివరకేవున్న పేచీలు జార్జి రాకతో మరీ వక్రించేయి. అతనువస్తూనే తండ్రిపక్షం వహించేడు. అతడామామగారి కుటుంబంవాళ్ళకి సోవియట్ ప్రభుత్వంయెడ అయిష్టం. వాళ్ళతోకలిసి కోర్చాగిన్‌ను ఇంటినుంచి తరిమెయ్యడానికీ, అతనినుంచి తాయారును వేరుచెయ్యడానికీ కుట్రలు ప్రారంభించేడు.

జార్జి వచ్చిన మరో రెండువారాలకి లోలాకు మరో వూళ్ళో ఏదో ఉద్యోగం దొరికింది. పిల్లవాడినీ, తల్లినీ తీసుకుని ఆమె వెళ్ళిపోయింది. తర్వాత పావెల్, భార్యతోకలిసి దూరంగావున్న మరో సముద్రతీరనగరానికి వెళ్ళిపోయేడు.

*　　*　　*

ఆర్టెమ్‌కు తమ్ముడిదగ్గరనుంచి ఉత్తరాలు తరుచుగా వస్తూండవు. ఏదో ఎన్నో నెలలకో వుత్తరం సిటీ సోవియట్ కేబిల్‌మీద ఆతనిపేరుతో ప్రత్యక్షం అయినప్పుడు పరిచితమైన ఆ వ్రాత చూడగానే గుర్తుపట్టేస్తాడు. అమితమైన ఆనందం పొందుతాడు.

ఈవేళ అటువంటి ఉత్తరం ఆతనిచేతులకు వచ్చింది.

"పావెల్‌ది. వాడికక్కడుంటే ఎంతబాగుండేది ? ఎంత సాయంగావుండేవాడు !"—అనుకొన్నాడు.

''ఆర్టెమ్, ఈమధ్య నాకు సందర్భపడినవన్నీ వ్రాయాలని కూర్చున్నాను. అల్లాంటివి నీకుతప్ప మరెవరికీ చెప్పుకోను. నాసంగతి నువ్వెరుగుదువు. నన్ను అర్థంచేసుకుంటావు. అందుకే నీకు వ్రాస్తున్నా.

''నా ఆరోగ్యం అంతకంతకి చెడుతూంది. ఒకదెబ్బనుంచి తేరుకుని నిలబడేపరికి మరోదెబ్బ. అది మొదటిదాని కన్న భయంకరంగా తగులుతూంది. నేను దాని ముందర నిలబడలేకున్నా. మొదట నా ఎడమచెయ్యి పడిపోయింది. అది చాలదన్నట్లు ఇప్పుడు కాళ్ళకి వచ్చింది. నా గదిలో అతికష్టంమీద అటూయిటూ నడుస్తున్నా తప్ప మరో చోటికి పోవడంలేదు. ఇప్పుడు అదీ కష్టంఅయింది. మంచం మీదినుంచి కంచంముందుకు పోలేకున్నాను. ఇంకా బాధలున్నాయనిపిస్తూంది. రే పెల్లాపుంటుందో నాకేలెలియదు.

''ఇప్పుడు ఇల్లువదలి బయట పాదచలనం చేయడం లేదు. నా కిటికీలోంచిచూస్తే సముద్రం ఎదురుగా కనిపిస్తూంటుంది. నేను చూస్తున్న ప్రపంచంఅంతా అంతే. శరీరం చెప్పినమాట విననిస్థితి ఏర్పడితే అంతకన్న దౌర్భాగ్యం వేరుండదు. అందులోనూ మహాతుపానులో తోసుకుని ముందుకుపోతున్న నీవంటి యోధులమధ్య జీవించాలని కలలుగనే బోల్షివిక్కుకి అది మరీ దుర్భరం.

''ఇప్పటికీ అగ్రశ్రేణిలో నిలబడగలననీ, అందరితో పాటు ఈ పోరాటంలో పాల్గొగలననీ ఆశ చావలేదు. ఆ ఆశ పోగొట్టుకోవడం న్యాయంకూడాకాదు. పదేళ్ళుగా

కామ్‌సోమాల్, పార్టీ నాకు పోరాటపద్ధతులు నేర్పాయి. ''భోళ్లి విళ్కు-లు సాధించలేనిదంటూ లేదు''— అన్నాసు నాయకులు. ఆమాట నాకెంతగానో నచ్చింది.

''ఇప్పుడైతే నా కాలంఅంతా చదువుకోవడంలోనే గడచిపోతూంది. పుస్తకాలు తెగచదువుతున్నా ఆల్టైమ్! చదివినంతవరకు బాగానే చదివేను. ప్రాచీన గ్రంథాలన్నీ చదివేను.కమ్యూనిస్టు యూనివర్శిటీనడుపుతున్న పోస్టల్ పాఠాలతో మొదటిసంవత్సరం పరీక్షలలో ప్యాసయ్యేను. సాయంకాలాలప్పుడు కమ్యూనిస్టుయువకులకు అధ్యయన తరగతి ఒకటి నడుపుతున్నాను. పార్టీ కార్యక్రమాలతో ఈ యువకులద్వారానే సంబంధం పెట్టుకుంటున్నా. సరే. తాయారు ఒకామెవుంది. ఆమెకు రాజకీయాలూ, ప్రాపంచిక విషయాలు నేర్పడానికి నాశక్తియావత్తూ వుపయోగిస్తూన్నా. ఆమె నన్ను ఎంతో ప్రేమగా కాపాడుకొస్తుంది. మేమిద్దరం మంచి స్నేహంగావుంటున్నాం. మాయింట్లో పెద్దఖర్చులేం లేవు. నాకు ముప్ఫయిరెండు రూబుళ్ళు పెన్షన్ వస్తుంది. తాయారు కొంతసంపాదిస్తూంది. రెండూకలిపితే మాజీవితం బాగానే వెళ్ళిపోతూంది. పార్టీలోకి నేనెల్లావచ్చేసినో, తాయారు కూడా అలాగేవస్తూంది. కొంతకాలం ఎవరింట్లోనో పని మనిషిగా చేరింది. ఇప్పుడు ఒక ప్రభుత్వహోటల్‌లో పళ్ళేలు కడిగేపనికి కుదిరింది. ఈవూళ్ళో పరిశ్రమలు పెద్దవేంలేవు.

''మొన్ననే మహిళాశాఖవారు ఆమెను ప్రతినిధిగా ఎన్నుకున్నారు. అధికారపత్రంచూసుకొని ఎంతసంబరపడిం

దని? ఆవిడవిషయంలో అది వట్టి అట్టముక్క కాదు. ఆమె ఒక కొత్తమనిషే అయిపోయింది. ఆమె అభివృద్ధికి నేను చెయ్యగలదంతా చేస్తున్నాను. ఏదన్నా పెద్ద ఫ్యాక్టరీలో ఆమెకు పనిఇప్పించాలి. అంతమంది కార్మికులలో ఒక త్రెగా ఆమె రాజకీయాలలో పరిపక్వం కాగలుగుతుంది కాని, ఇక్కడవున్నంతలో మంచిపుంతే తొక్కింది.

తాయాతల్లి ఇక్కడికి రెండుపర్యాయాలు వచ్చింది. ఆమె తనకు తెలియకుండానే కూతుర్ని వెనుకటి జీవితపద్ధతులవేపు లాగాలని ప్రయత్నించింది. తను బ్రతికిన పాడు బ్రతుకే కూతురూ బ్రతకాలనడం మంచిదికాదని అల్బినాకు నచ్చచెప్పడానికి ప్రయత్నించేను. కాని, దానివలన ఫలితం లేదు. చివరకు ఆమెతో పేచీతప్పదని అనిపిస్తూంది. నమస్తే.

—"పావెల్."

* * *

పాత మాత్వెస్తాలో అయిదోనెంబరు శానిటోరియం. ఒక పెద్దకొండమీద కట్టేరు ఈ శానిటోరియం. మూడంతస్థుల భవనం. దానిచుట్టూ దట్టమైన అడివి. దానిగుండా సముద్రంకంటా వీటవాలుగా వున్నరోడ్డు. శానిటోరియం చుట్టూ వేడినీటి పూటలు, కిటికీతలుపులుతీస్తే నీటిపూటల మీదినుంచి గంధకపువాసన గుప్పున కొడుతుంది. గదిలో పావెల్ కోర్చాగిన్ ఒక్కడేవున్నాడు. రేపు మరో ఇద్దరు రోగులు వస్తారన్నారు. అప్పుడు ఆయనకు గదిలో మరొకరు తోడుగావుంటారు. గదిబయట అడుగులు చప్పుడు విని

పించింది. ఏదో పరిచితమైన కంఠంకూడా. చాలమంది మాట్లాడుతున్నారు. వారిగొంతులమధ్య ఆగొంతు బాగా పరిచితమైనదనిగా వినిపిస్తుంది ఎవరిదోగాని, క్రమంగా గుర్తు తెలిసింది. "లెదెనేవ్ ఇక్కోన్ కెంటీ హాల్‌లోవిచ్ ... అతడే."

పావెల్ తనమిత్రుణ్ణి చేసుకెట్టిలిచేసు. మరుక్షణంలో ఎవరో పిలుస్తున్నారంటూ లెదెనేవ్ గదిలో అడుగుపెట్టేడు. మంచంపైమీద కూర్చుని మహోసంతోషం ప్రకటించేసు.

"కోర్చాగిన్ ఇంకా దిట్టంగానే వున్నాడన్నమాట. బాగుంది. ఏమిటయ్యా విభుర్లు. ఇదిగో ఇంతే. ఇక మంచం దిగబోననిమాత్రం చెప్పకు. అదేం లాభంలేదు. నా సంగతేమయిందోచూడు. నన్నుకూడా గూట్లోకెక్కించెయ్యాలని డాక్టర్లు ఎంతో ప్రయత్నించేరు. కాని వాళ్ళతరమా?"

లెదెనేవ్ పకపకనవ్వేడు.

కాని ఆ నవ్వువెనక విచారం, దుఃఖం ఇమిడివున్నాయని గ్రహించడం పావెల్‌కు కష్టంకాలేదు.

రెండుగంటలసేపు ఇద్దరూ కభుర్లు చెప్పుకున్నారు. మాస్కోవార్తలన్నీ లెదెనేవ్ ఏకరువుపెట్టేడు. సమిష్టిక్షేత్రాల్ని నిర్మించాలనీ, గ్రామజీవితాన్ని నూతన పద్ధతులలో తీర్చిదిద్దాలనీ పార్టీ నిర్ణయించినట్లు ఆయనేచెప్పేడు. ఆ వార్తలు పావెల్‌ను ఎంతో ఉత్సాహపరిచేయి.

"ఎక్కడో మూల యూక్రెయిన్‌లో హడావిడిగా వున్నా వనుకుంటున్నాను. కాని, నువ్విక్కడనే వున్నావు.

బాగా లేదేమో. అది సరే. నేను నీ కన్న అధ్వాన్నంగా వున్నాను. మంచం దిగుతాననుకోలేదు. కాని, ఫర్వాలేదు. దిగేను. ఈ రోజుల్లో సుఖంగా కాలం గడిపేద్దా మనుకుంటే లాభం లేదు వీమీ ప్రయోజనం వుండదు. పని జరగదు. కాస్త విశ్రాంతిగా కూర్చుని ఊపిరి కూర్చుకుంటే బాగుంటు ననిపిస్తూంటుంది. వచ్చే కాలమూ. పోయే కాలమూ? రోజు లో ఏదో, పన్నెండో గంటలు పనిచేయడమంటే తలప్రాణం తోకకి వస్తుంది అలా అనుకోవడమే కాదు. కాస్త బరువు తగ్గించుకుంటాను కూడా. కాని, ఎంతో నేపా? మళ్ళీ రాత్రయ్యేసరికి అంతకి రెట్టింపు పని మీదపడిపోతుంది. ఎప్పుడూ అంతే. యంత్రం బలపడి, చక్రాలు వేగంగా తిరి గిన కొద్దీ మనం ఆ వేగాన్ని అందుకోనేటందుకు పడుచు వాళ్ళంగానే వుండిపోవాలి."

లెదెనేవ్ ఒక్క-మారు నుదురు తుడుచుకొని సన్నగా అన్నాడు :

"అదంతా అల్లా వుంచు. నీ సంగ తేమిటి?"

తమరు విడిపోయిన తర్వాత జరిగిన ఘటన లన్నిం టిని పావెల్ క్లుప్తంగా మిత్రుడికి చెప్పేడు.

* * *

డాబామీద చెట్ల నీడలో బక బల్లచుట్టూ శానిటో రియంలోని రోగులంతా చేరి కూర్చున్నారు. వాళ్ళల్లో ఒకడు ప్రావ్డా చదువుతున్నాడు. ఆతని నల్లనికోటూ, మాసి నలిగిన టోపీ, మాసిన గడ్డమూ, గుంటలు పట్టివున్న నీలి

కళ్లూ, ఆ ఆకారం అంతా అతడు చెయ్యితిరిగిన గని పని వాడని తోపింపచేస్తూంటుంది. క్రిషన్ చెర్నోకోజోవ్ గనుల్లో పని మాని పన్నెండేళ్ళయింది. అతి ప్రధానమైన ప్రభుత్వోద్యోగంలో ప్రవేశించడానికే అతడు గనులు వదిలి పెట్టేడు. అయినా అనాటి అలవాట్లుపోలేదు. అప్పుడే గని లోంచి బయటికి వచ్చినట్లు కనిపిస్తాడు. అతని ఆకారం నడక మాటతీరు అన్నీ అతడు వదిలిపెట్టినవృత్తిని జ్ఞాపకం చేస్తూంటాయి.

ప్రాంతీయ పార్టీ బ్యూరోలో చెర్నోకోజోవ్ సభ్యుడు. ప్రధానమైన ప్రభుత్వోద్యోగంలో వున్నాడు. ఏదో జబ్బు అతనిని తినేస్తూంది. కాలు కుళ్ళింది. ఇక్కడికి ఆరు నెలల నుంచి ఒకటే బాధ. మంచం దిగడం లేదు.

ఆయన కెదురుగా ఏదో ఆలోచనలోపడి సిగరెట్టును వూదేస్తూకూచుంది జిగారేవా. ఆమె పూర్తి పేరు అలెజ్జాండ్రా అలెజ్జెయేవ్నా జిగారేవా. ఆవిడ వయస్సు ముప్ఫయ్యే డేళ్ళు. తన పద్ధెనిమిదో యేటనే పార్టీలో చేరింది. సెంట్ పీటర్స్‌బర్గ్‌లో రహస్యంగా పనిచేసిన రోజుల్లో ఆమెకు 'షురోచ్కా' అని పార్టీసభ్యుల్లో పేరు. సైబీరియాకు ప్రవాసము పంపబడేనాటి కామె వయస్సు ఎంతోనా! ఇంకా బాల్యంకూడా వదల్లేదనాలి.

అక్కడున్న వారిలో మరొకతని పేరు పాన్‌కోవ్. అతడు తలవంచుకొని ఒక జర్మన్ పత్రిక చూచుకుంటున్నాడు. మధ్య మధ్య తలఎత్తి కళ్ళజోడు సవరించుకుంటున్నాడు.

ముప్ఫయ్యేళ్ళవాడు, వస్తాదులావుంటాడు. అటువంటివాడికి కాలు ఈచుకుపోయింది. మంచి వ్రాయసకాడు, పత్రికా సంపాదకుడు. అతడు ప్రభుత్వ విచ్యాశాఖలో పనిచేసేడు. యూరోపు వ్యవహారాలన్నీ ఆయనకు కరతలామలకం. చాలా భాషలు వచ్చును. పెద్దగా కలుపుగోలుతనంగా వుండడు. చెర్నోకోజోవ్‌కు ఆయనమీద అమిత విశ్వాసం.

పావెల్ కూర్చున్న కుర్చీవేపు తల ఎగరవేస్తూ జిగారేవా చెర్నోకోజోవ్‌ను ప్రశ్నించింది.

"నీ గదిలో వుంటున్నది ఆయన అన్నమాట!"

పేపరు చదువుకుంటున్నవాడల్లా చెర్నోకోజోవ్ తల ఎత్తి చూసేడు. అతని ముఖం ప్రఫుల్లమయింది.

"అవును. కోర్చాగిన్ అతడే. షూరా, నువ్వు తప్పకుండా అతనితో పరిచయం పెట్టుకోవాలి. పాపం, రోగపడిపోయాడు కాని, ఎంతో సాయపడేవాడు. కామ్‌సోమాల్ జనంలో మొదటి తరానికి చెందిన ఘటికుడు. అతనికి సాయపడ్డాలనే నిర్ణయానికి వచ్చేను. మనం కొంచెం చెయ్యి ఇచ్చామా? అతడింకా పనిచేస్తాడు."

చెర్నోకోజోవ్ మాటలు పావెల్ చెవిని పడ్డాయి.

"జబ్బేమిటి?"

"అంతర్వ్యాధిగలితం. వెన్నెముకకు సంబంధించిన జబ్బట. ఇక్కడి డాక్టరుతో మాట్లాడేను. పక్షవాతం శరీరానికంతకూ వ్యాపించే ప్రమాదం వుందన్నాడు."

"నన్ను పోలు తీసుకోస్తావుంటు —అని జిగా లేవా బయలు జేరింది.

అనిమెషలుకొని వార్డర్లకీకూడ స్నేహం కలిసింది. జిగా లేవా, పొలోన్నకోజోన్లు తన జీవితాంతం ఎంతో సన్ని హీసులుగా వుంటారనీ, జబ్బుపడి కదలలేనిదశలో ప్రాపుగా నుంటారనీ కోర్చాగిన్ ఆశించాడు.

జీవిత్రవంతి యథాప్రకారం దొర్లిపోతూంది. తాయా పనిచేస్తూంది. పావెల్ చదువుకొంటున్నాడు. మళ్ళీ అధ్య యన తరగతులు ప్రారంభిద్దామనుకొన్నాము. కాని ఇంతలో మరో సమస్యవచ్చింది. రెండుకాళ్ళూ పడిపోయేయి. ఒక్క కుడిచెయ్యిచూపుతమే ఆతని స్వాధీనంలోవున్నది. కళ్ళుబిగించి లేవడానికి మహాప్రయత్నంచేసేడు. కాని సాధ్యంకాలేదు. ఇంక కదలలేనని గ్రహించేడు. ఆతనికి సహాయం చేయలేక పోతున్నానేయన్న బాధను వైకి కనబడకుండా తాయా దాచుకొంటూంది. పావెల్ తుమార్పణ కోరుతున్నట్లు చిరు నవ్వుతో పలకరించేడు.

"తాయా! మనిద్దరం ఇంక విడిపోదాం. మన పరిస్థి ట్లులో ఈవిధంగా అయిపోతానేమోనానే ఆలోచనరాలేదు. ఆ విషయంలో ఏంచెయ్యాలో ఈవేళకూర్చుని ఆలోచిస్తా."

ఆమె అతని నింక మాట్లాడనివ్వలేదు. అతని గుండెల మీద తలపెట్టుకొని వెక్కి వెక్కి ఏడ్చింది.

తనతమ్ముని నూతనపరిస్థితి వార్త తెలియగానే ఆర్టెమ్ తల్లికివ్రాసేడు. మేరియా యాకోవ్‌లేవ్నా ఎక్కడిపని అక్కడ

వదిలేసి వెంటనే కొడుకుదగ్గిరికెళ్ళింది. ముగ్గురూకలిసి వుంటున్నారు. మొట్టమొదటినుంచీ ముసలితల్లీ, కోడలూ అరమరికలులేకుండా సఖ్యంగానే వున్నారు.

తాయూ సిటీసోవియట్‌లోకి ఎన్నికయింది. ఆనాటినెంతో వుత్సాహంతో వచ్చిచెప్పింది. ఆరోజుమొదలుకొని పావెల్‌కు ఆమె కనబడడమే తగ్గిపోయింది. పగలంతా శానిటోరియంలోని వంటశాలలో పనిచేసేది. పళ్ళేలుకడిగే పనికి అక్కడ కుదురుకుంది. అక్కడి పనికాగానే తిన్నగా సోవియట్‌కు వెళ్ళేది. తిరిగి వచ్చేసరికి ఎంతో రాత్రిఅయ్యేది. బాగా అలసిపోయివుండేది. కాని, అక్కడ పనిలోకలిగిన అనుభవాలు ఆమెనెంతో వుత్సాహపరిచేవి. త్వరలోనే ఆమె పార్టీ సభ్యత్వంకోసం దరఖాస్తుచేస్తుంది. చేయాలని ఆమె ఎన్నాళ్ళనుంచో వుబలాటపడుతూంది. ఆరోజు రావాలని ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తూంది. ఇంతలో పావెల్‌మీద మరో ఆపద వచ్చిపడింది. దురదృష్టం ఆతనిమీద మరో దెబ్బతీసింది. మొదట కుడికన్నులో మంట పోటు ప్రారంభమయింది. త్వరలోనే అది ఎడమకన్నుకు కూడా పాకింది. కళ్ళు పొరలువేసినట్లయేయి. ఏమీ కనబడ్డంలేదు. గుడ్డితనం ఎంత భయంకరమో పావెల్‌కు మొట్టమొదటిమారుగా అర్థమయింది.

ఆతని మార్గంలో ఇదోకొత్త ఆటంకం. చాల భయంకరమూ, అతిక్రమించలేనిదీ. దీనితో తాయూకూ, అతని తల్లికీ ఎంతో నిరాశకలిగింది. కాని, ఆతడు అతిశాంతంగా గంభీరంగా వారిని వూరడించేడు.

"చూద్దాం. ఏమన్నప్పటికీ. ఇంకేమీ ప్రయోజనం లేకపోయినా, పనిచేయడం అనేది ఇంక అసంభవమనిపిస్తే ఈ నాటకం కట్టిపెట్టెయ్యడమే మంచిది."

పావెల్ తన మిత్రులకు జాబులు వ్రాసేడు. వా రతనిని పూరడిస్తూ, ధైర్యంచెప్తూ తిరిగి వ్రాసేరు.

ఈ కష్టదినాలలోనే ఒకనాడున తాయా మహోత్సాహంతో ఇంటికివచ్చింది.

"పావ్లూషా! నన్ను పార్టీలో కేండిడేటుసభ్యురాలినిగా తీసుకున్నారు."

సెల్ సమావేశం ఏలాజరిగిందో, తన దరఖాస్తును ఏలా అంగీకరించేరో ఆమె మహోత్సాహంతో చెప్తూంటే తాను పార్టీలో చేరిననాటి దినాలు గుర్తువచ్చేయి.

"కామ్రేడ్ కోర్చాగినా! బాగానేవుంది. ఈ ఇంట్లో మనం ఇద్దరం ఒక ఫేక్షను"—అంటూ ఆత డామె చేయి పట్టుకున్నాడు.

ఒకమారు వచ్చి తనను చూడవలసిందని కోరుతూ ఆ మరునాడే పావెల్ జిల్లాపార్టీకమిటీ కార్యదర్శికి జాబు వ్రాసేడు.

ఆ సాయంకాలమే బురదకొట్టుకొనివున్న కారొకటి గుమ్మంలో ఆగింది. మరుక్షణంలో వాల్మర్ గదిలో అడుగు పెట్టేడు. ఆతడు లెట్టిష్ జాతివాడు. నడివయసువాడు. పెద్ద దుబ్బుగడ్డం. వస్తూనే పావెల్‌తో కరచాలనం చేసేడు.

"ఎల్లావుంది? నీపద్ధతేం బాగులేదుసుమీ. ఈపాటికి మంచంవొదులు. ఏదో వూరుకి పంపుతాం. ఏమంటావు?"
—అంటూ నవ్వేడు.

తాను వెళ్ళవలసిన మీటింగుమాటకూడా మరచి అతడు రెండుగంటలకాలం అక్కడే కూర్చుండి కబుర్లు చెప్పేడు. తాను చెయ్యగలదే ఏదోపని ఇవ్వమంటూ పావెల్ ప్రార్థిస్తూంటే ఏంచెయ్యడానికీ తోచక గదిలో అటూఇటూ పచారు ప్రారంభించేడు.

"అధ్యయన తరగతులమాట ఎత్తకు. కొంతకాలం విశ్రాంతితీసుకో. నీకళ్ళసంగతి చూస్తాం. ఏమన్నా కుదిరే అవకాశంవుందేమో, ప్రయత్నిద్దాం. మాస్కోవెళ్ళి ఎవరినన్నా స్పెషలిస్టును చూస్తే? ఆలోచించు..."

మాటమధ్యలోనే పావెల్ అడ్డంవచ్చేడు.

"కామ్రేడ్ వాల్కర్! జనంమధ్య వుండాలని నాకోరిక. ప్రస్తుతస్థితిలో అది మరీ అవసరం. ఒంటరిగా వుండలేను. ఏమాత్రం అనుభవంలేని చిన్నవాళ్ళని నాదగ్గిరికి పంపించు. పల్లెటూళ్ళలో కుర్రాళ్ళు మరీ అతివాదపోకడలు పోతున్నారు. అప్పుడే కమ్యూన్‌లు నిర్మించాలని వూనుకొంటున్నారు. కామ్‌సోమాల్స్ సంగతి నీకు తెలుసుగా? పట్టివుంచేవాళ్ళు లేకపోతే వెనక ఎవరన్నా వున్నదీ, లేనిదీ చూసుకోకుండా తోసుకుపోతారు. ఒకప్పుడు నేనూ అల్లాగే వుండేవాడిని."

పచారుచేస్తున్న వాడల్లా వాల్మాక్ గదిమధ్యలో నిల బడిపోయేను.

"నీకీసంగతి ఎల్లాతెలిసిందీ? నాదగ్గిరి కీవేళే వచ్చిం దీ వార్త."

పావెల్ చిరునవ్వు నవ్వేను.

"నాభార్యచెప్పింది, బహుశా ఆమెను ఎరిగేవుంటావు. నిన్ననే ఆమెను పార్టీలోకి తీసుకొన్నారు."

"ఓర్చాగినా, నీభార్యయా? ఏమిటీ, చెప్పేవుకావు."

వాల్మాకు కొద్దినిముషాలు నిశ్శబ్దంగా నిలబడ్డాడు. ఏదో ఆలోచన తట్టింది.

"జ్ఞాపకంవచ్చింది. లెవ్ బెర్సెనేవ్‌ని పంపిస్తాం. అంత కంటె మంచికామ్రేడ్‌ని చూడవు. నీకు సరిపడేమనిషి. మీ రిద్దరూ భేషుగ్గా కలిసిపోతారు. హైస్కూల్‌క్వెస్చ్ ట్రూన్స్మిటర్లు మీరిద్దరూ... నేనొకప్పుడు ఎలక్ట్రీషియనుగా పనిచేసేనులే. దానికి సంబంధించిన మాటలు దొర్లిపోతుంటాయి. లెవ్ ఓ రేడియో అమర్చిపెడతాడులే. అల్లాంటివాటికి ఆతడు పులి. వాళ్ళింట్లో ఇయర్‌ఫోన్లు తగిలించుకొని తెల్లవార్లూ కూర్చుంటూవుంటాను. మా ఆవిడ చివరకు అనుమానపడే టంతవరకు వచ్చింది. వేళకానివేళల్లో ఇంటికి రావడంలో వుద్దేశమేమిటని నిలేసింది."

ఓర్చాగిన్ చిరునవ్వు నవ్వేను.

"బెర్సెనేవ్ ఎవరు?"

"మన వకీలు. నిజంచెప్పాలంటే నాకు బ్యాలట్ నాట్యం ఎంతపాటి చేతనవునో, ఆతడికి వకాలతూ అంతేచేతనవును. ఈమధ్యదాకా ఒక ముఖ్యమైన వుద్యోగంలో వుండేవాడు. 1912 నాటినుంచీ మన వుద్యమంలోవున్నాడు. విప్లవంనాటి నుంచీ పార్టీసభ్యుడు. అంతర్యుద్ధం రోజుల్లో రెండో ఆశ్విక సైన్యంతాలూకు రివల్యూషనరీ ట్రిబ్యునల్‌లో సభ్యుడుగా వుండేవాడు. ఆరోజుల్లో ఆసైన్యం వైట్‌గార్డుల్ని ఏరి నలిపేస్తూంది. కొన్నాళ్ళు జారిట్సిన్‌లోనూ, దక్షిణరంగంలోనూ పనిచేసేడు. తర్వాత దూరప్రాచ్య రిపబ్లిక్‌కు సంబంధించిన సుప్రీం మిలిటరీకోర్టు సభ్యుడుగా పనిచేసేడు. అక్కడ చాల ఇబ్బందులుపడ్డాడు. చివరకు ఉద్యోగపట్టుకొంది. దూరప్రాచ్యం వదిలేసి కాకేషసుకి తిరిగివచ్చేడు. వచ్చినకొత్తలో గుబెర్నియాకోర్టులో అధ్యక్షుడుగా పనిచేసేడు. తర్వాత టెరిటోరియల్‌కోర్టు ఉపాధ్యక్షుడయ్యేడు. ఇంతలో ఊపిరితిత్తులు బాగా చెడిపోయేయి. ఇక్కడికివచ్చి విశ్రాంతి తీసుకోవడమూ చచ్చిపోవడమూ. అంతే. వచ్చేడు. మావకీలు అతడు. పెద్ద పనేంవుండదు. అతనికి తగినపని. క్రమంగా మనవాళ్ళు అతనికో సెల్లు వప్పచెప్పేరు. అక్కడినుంచి జిల్లాకమిటీలోకి ఎన్నుకున్నారు. కొద్దిరోజుల్లో ఒక రాజకీయపాఠశాల పని వప్పచెప్పేరు. ఇప్పుడు కంట్రోలు కమిషనులో సభ్యుడయ్యేడు. చిక్కుసమస్యల్ని విప్పడంకోసం వేసే ప్రతి కమిషనులోనూ అతడు తప్పకుండావుంటాడు. అతడికి వేటఅంటే మహాసరదా. రేడియోఅంటే చెవికోసుకుంటాడు. ఉన్నదొకే వూపిరితిత్తి. కాని అల్లా కనిపించడు. మహా హుషా

రైనవాడు. ఆరడెప్పుడేనా మరణించినా జిల్లాకిమిటీ ఆఫీసుకీ కోర్టుకీ మధ్య ఏరోడ్డుమీదనో మరణించవలసినవాడే."

పావెల్ అతని వాక్ప్రవాహాన్ని ఆపేడు.

"ఆతనికంత పని ఎందుకిచ్చేరు. ఇదివరకటికన్న ఆతనికి పని ఎక్కువయిందికదా."

వాల్కర్ ఆతనివంక చిత్రంగా చూసేడు.

"నీకు ఏ అధ్యయన తరగతినో ఇస్తాననుకో. అప్పుడు లెవ్ ఏమంటాడో ఎరుగుదువా? "అంతపని ఎందుకిచ్చేరు?"- అంటాడు. అయిదేళ్ళు హాస్పిటళ్ళలో ఇనపమంచాలమీద పాకురులాడేకన్న ఒక్క ఏడాది గట్టిగాపనిచేస్తే చాలదా అంటాడు. మనవాళ్ళ ఆరోగ్యంగురించి శ్రద్ధ తీసుకోనైనా తీసుకోకుండానే సోషలిజాన్ని నిర్మించవలసివస్తోంది."

"ఆయన అభిప్రాయం సరైనదే. అయిదేళ్ళు మూలబడి బ్రతికేకంటె ఒక్కఏడాది పనిచేయడం మేలంటాను. మనం ఒక్కొక్కప్పుడు మనశక్తియుక్తుల్ని దుర్వినియోగం చేసేస్తుంటాం. అది వీరత్వం అనను. చేతగానితనమూ, అజాగ్రత్తత్వమూ అంటాను. నా ఆరోగ్యంగురించి అశ్రద్ధ చేసినందుకు ఇప్పుడు విచారిస్తున్నా. అదిఅంతా అశ్రద్ధేగాని, వీరత్వంకాదు. ఆ తెలివితక్కువ దుస్సాహసానికి పూనుకొని వుండకపోతే ఇంకా కొన్నేళ్ళు పనిచేయగలిగేవాణ్ణే. నిజంచెప్పాలంటే అతివాదఘోరణి బొలారిష్టాలలో ఒకటంటాను."

''ఇష్టపడేమన్నా అంటాడు. కాని కాస్తవూపిరిచేరితే మళ్ళీ ఈ మాటవొక్కటీ గుర్తుండదు'' – అనుకొన్నాడు, వాల్మర్.

మర్నాడు సాయంకాలం లెవ్ బెర్నేవ్ వచ్చేడు. పావెలూ ఆతడూ అర్ధరాత్రివరకూ కూర్చుని కబుర్లు చెప్పుకొన్నారు. ఎన్నేళ్ళక్రితమో తప్పిపోయిన సోదరుడు మళ్ళీ కనబడినప్పుడు కలిగినంత ఆనందం ఇద్దరికీ కలిగింది.

పొద్దుటే కొందరువచ్చి కోర్చాగిన్ ఇంటికప్పుమీద రేడియోకోసం ఒకతీగలాగుతున్నారు. ఇంట్లో లెవ్ రేడియో సెట్ అమరుస్తూ పావెల్‌తో తన అనుభవాలన్నీ చెప్పుతున్నాడు. పావెల్‌కు కళ్ళుతేలకపోవడంచేత లెవ్ ఎల్లావుంటాడో ఎరగడు. తాయూ అతని ఆకారాన్ని వర్ణించింది. మంచి పొడుగైనవాడనీ, రాగిజుట్టూ, నీలికళ్ళూను. ఆవేశపరుడు—అనీ చెప్పింది. మొదట మాట్లాడినప్పుడు అతని ఆకారాన్ని పావెల్ అల్లాగే వూహించుకున్నాడు.

చీకటి పడేవేళకి గదిలోని మసకచీకట్లో రేడియో తాలూకు మూడు వాల్వులూ మిలమిలలాడడం ప్రారంభించేయి. లెవ్ 'ఇయర్‌ఫోను'లను పావెల్ చేతికిచ్చేడు. మొదట వేవేవో కూతలూ, అరుపులూ ఒకటేగొడవగా వినిపించింది. ఓడరేవ్రలోని ట్రాన్స్‌మిటర్లు 'బీప్, బీప్' అంటూ చెవిలో ఒకటేహోరు. ఎక్కడో సముద్రంమీదవున్న ఓడవొకటి 'కట్‌కట్, కట్‌కట్' అంటూ వైర్లెస్ సంకేతాల్ని పంపు

తూంది. కమ్మడిగా 'బటన్' తిరిగింది. ఆ గంద్రగోళం మధ్యన స్టేషన్‌ను పట్టుకొంది.

సన్నగా, స్పష్టంగా మాట వినిపించింది.

"మాస్కో ... రేడియో స్టేషను ... మాస్కో ... మాస్కో ..."

రేడియో సెట్టు చిన్నదే. అయినా రసూరమి అరవై స్టేషన్లు దానిమీద వినిపిస్తున్నాయి. ప్రపంచంలోని అన్ని ప్రాంతాలూ పాషెల్‌కు అందుబాట్లోకి వచ్చేయి. ఆతడికి దూరమైపోయిన ప్రపంచమూ, జీవితమూ 'ఇయర్ ఫోన్ల' గుండా ఆతనికి సన్నిహితం అయేయి. మరోమాటు జీవితపు నాడి దొరికింది.

పాషెల్ ముఖంలో కనబడిన దీప్తినిచూసేక, బెర్నెనేవ్ అంత నీరసంలోనూ సంతృప్తిపొందేడు.

ఇల్లంతా నిశ్శబ్దంగావుంది. తాయా నిద్రలో ఏదో పలవరిస్తూంది. ఈమధ్య ఆమె అతనికి కనబడడమే అరుదయింది. నీరసంగా, చలికి వణికిపోతూ ఎప్పుడో ఓరాత్రి వేళ ఇంటికివస్తుంది. అంతకంతకి ఆమెకు పని ఎక్కువవుతూంది. ఖాళీరోజంటూ వుండడమేలేదు. ఆ విషయంమీదనో ఓరోజున బెర్నెనేవ్ అన్నమాట లాతనికి జ్ఞాపకం వచ్చేయి.

"భార్యాభర్త లిద్దరూ పార్టీసభ్యులే అయితే వాళ్ళు ఒకరికొకరు కనబడ్డంకూడావుండదు. కాని దానివలన రెండు ఉపయోగాలున్నాయి. ఒకరిమీద ఒకరికి మోజుతగ్గదు. బెబ్బలాడుకునేందుకు వ్యవధివుండదు."

ఆతడేం అభ్యంతరంచెప్తాడు? అంతే జరిగేది. తాయా సాయంకాలం ఇంటికొచ్చి తనతోనే కూర్చున్న రోజులున్నాయి. ఆ రోజుల్లో వారిద్దరిమధ్యా ఈనాడున్నంత ఆదరమూ, అభిమానమూ లేవు. ఆనాడామె అతనిభార్య. సహధర్మిణి. కాని, ఈనేళ అమె అతనిశిష్యురాలూ, పార్టీ కామ్రేడూను...''

తాయా రాజకీయంగా అభివృద్ధి పొందినకొలదీ అమె తనతో గడిపే ఘడియలు తగ్గిపోతాయి. తప్పదు. అనుకొన్నాడు.

మళ్ళీ అతనికి అధ్యయన తరగతి నొకదానిని వప్పచెప్పేరు. మళ్ళీ యువకులు రాకపోకలు, మాటలు, పాటలు, చర్చలతో ఆయిల్లు ముఖరితమైపోతూంది. వాళ్ళతో కాలం గడుపుతూంటే పాపెల్‌లో నూతనోత్సాహం పుట్టుకు వస్తూంది.

వాళ్ళు లేని సమయంలో ఆతడు రేడియో వింటూ వుంటాడు. భోజనంవేళ 'ఇయర్‌ఫోన్'లు తీయించడం ఆతని తల్లికి ఇంచుమించు అసాధ్యంగా వుంటూంది.

కళ్ళు లేని లోపాన్ని రేడియో తీర్చింది. ఏదో తెలుసుకోవాలనీ, వినాలనీ, నేర్చుకోవాలనీ ఆతని కొకటే ఆశ. ఆ ఆశతోనే ఆతడు తన శరీరకష్టాలను మరవకలుగుతున్నాడు. కళ్ళబాధ, కాళ్ళబాధ ఏదీ కనబడ్డం లేదు.

పాపెల్ తర్వాతితరం కామ్‌సోమాల్స్ మాగ్నిటోస్ట్రాయ్‌లో సాధించిన విజయాల వార్తలు రేడియో వినిపించినప్పుడు అత డెంతో ఆనందించేడు.

మంచుతుపానులు, శరీరాన్ని బిగతీసేసే ఉరల్ పర్వతాల చలి ఏలాఉంటాయో మనస్సులోనే ఊహించుకొన్నాము. ఊరుగాని ఊరు, మంచుతుంపులు సుడులు తిరుగుతూంటే ఆకుబయట పెద్ద పెద్ద ఫ్యాక్టరీ బిల్డింగుల కష్టాలమీద, ఆర్క్-లైట్ల వెలుతురులో పనిచేస్తున్న యువకమ్యూనిస్టులు ఆతని కళ్ళముందు మెదిలేరు. ఆ కర్మాగారం, యంత్రాలూ మంచుతుపానులో పాడైపోకుండేందుకు వాళ్ళు అంత కష్టానికీ సిద్ధపడ్డారు. వాళ్ళంతా రెండో తరానికి చెందిన కామ్‌సోమాల్స్. వారితో పోల్చిచూస్తే తా మంతా అడవిలో రైలుమార్గం వేయడానికై పడ్డకష్టం ఒకకష్టమూ అనిపించింది. దేశం, దేశంతోపాటు ప్రజ ఎంత అభివృద్ధి పొందేరు?

దీన్నిపక్కనదిలో? ఉక్కు-చక్రాన్ని విరగతోసుకొని నీరు మనుష్యుల్నీ, యంత్రాల్నీ విసిరిపారేసింది. ఆ గండి పూడ్చడానికి కామ్‌సోమాల్ యువకుల్ని పిలిపించేరు. ఉరికించేరు. రెండురోజులు మహాపోరాటం జరిపి ఆ యువకులు ప్రవాహాన్ని అదుపులోకి తెచ్చేరు. ఈ పోరాటంలో కామ్‌సోమాల్ సంస్థకు చెందిన కొత్తతరం యువకులు ముందుండి పనిచేసేరు. ఆ వీరులలో తన మిత్రుడు ఇగ్నాత్ పాంక్రాటోవ్ పేరుకూడా వినపడ్డప్పుడు పావెల్ ఉత్సాహానికి మేర లేకపోయింది.

ప్రకరణం 9

మాస్కో వచ్చిన రెండ్రోజులవరకూ పావెల్ ఒక ఇన్‌స్టిట్యూటులో మకాంచేసేడు. దాని అధ్యక్షుడు అతనిని ఒక ప్రత్యేకఆస్పత్రిలో చేర్పించేటందుకు యేర్పాటుచేసేడు.

పడుచుదనమూ, ఆరోగ్యమూ వున్నప్పుడు మనిషి ఎంత ధైర్యంగా ఉండగలడో అతని కిప్పుడు అర్థమయింది. ఇప్పుడన్ని చిక్కులే తటస్థపడడంతో ధైర్యం అనేది ప్రతిష్ఠకు సంబంధించిన సమస్యగా అయింది.

* * *

పావెల్ కోర్చాగిన్ మాస్కోకు వచ్చి అప్పుడే వీణ్ణర్థమయింది. ఈ పద్ధెనిమిదిమాసాలు అతడు అంతులేని బాధపడ్డాడు.

కళ్ళ ఆస్పత్రిలోని ప్రొఫెసర్ అవెర్బాచ్ నిజపరిస్థితిని పావెల్‌కు స్పష్టంగా చెప్పేసేడు. చూపు వస్తుందనే ఆశ లేమీ లేవన్నాడు. భవిష్యత్తులో వాపు తీస్తే కనుగుడ్లు ఆపరేట్ చేయవచ్చును. ఈ లోపున వాపు వ్యాపించకుండా చూడడానికి ఒక ఆపరేషన్ జరగాలి అన్నాడు.

ఆపరేషన్‌కు పావెల్ అంగీకారం కోరేరు. అవసర మనుకుంటే ఏం చేసినా సరేనని అతడన్నాడు.

హైడ్రాయిడ్ తిత్తిని ఆపరేట్ చేయడానికి అతనిని బల్ల ఎక్కించేరు. గంటలతరబడి ఆపరేషన్ సాగింది. ఈలోపున మూడుమార్లు మృత్యుచ్ఛాయలు అలుముకొన్నాయి. కాని, పావెల్‌ది గట్టిప్రాణం. ఏమవుతుందో ఎల్లావున్నాడో నని ప్రాణం కొట్టుకుపోతూ తాయా వచ్చింది. ఎదురుగా పావెల్ ప్రశాంతంగా, చిరునవ్వుతో కనిపించేడు. అతను పడిన బాధ ముఖంలో కనిపిస్తున్న వెల్ల బాటునుబట్టి అర్థం చేసుకోవలసిందే.

ఆమెను చూడగనే అతడు ధైర్యం చెప్పేడు.

"ఏం ఫర్వాలేదమ్మా! నన్ను చంపడం అంత తేలికేం కాదులే. ఈ ధన్వంతరులమాటలు బోటు అయ్యేటట్లు చేయడానికేనా నేను బ్రతికివుంటాను. నా రోగం, ఆరోగ్యం గురించి వాళ్ళు చెప్తున్న వన్నీ నిజమే. కాని, వీ పనీ చేయలేనంటున్నారే అది మాత్రం పొరపాటు. చూస్తూవుండు."

నూతన జీవితాన్ని నిర్మించుతున్న పార్టీసభ్యులతో పాటుగా పనిచెయ్యాలని అతని దృఢసంకల్పం. తాను చెయ్యవలసిందేమిటోకూడా అతడు నిర్ధారణ చేసుకున్నాడు.

* * *

శీతాకాలం వెళ్ళిపోయింది. వసంతరుతువు వచ్చింది. అప్పుడే పావెల్‌కు మరో ఆపరేషన్ జరిగింది. మనిషి బహు నీరసంగావున్నాడు. ఆపరేషన్లు ఇంకవద్దనుకొన్నాడు. రోగం

బాధకన్న కోసుల మూలుగులు, ఏడ్పులు వినడం చాల కష్టంగావుంది. హాస్పిటలులో ఇంక వుండరాదనుకొన్నాడు.

డాక్టర్లు మరో అపరేషన్ చేస్తామన్నారు. కాని పావెల్ నిరాకరించేడు.

"వద్దు. ఇంక చాలునులేండి. వైద్య విజ్ఞానంకోసం నా రక్తం ధారబోసిందిచాలు. మిగిలింది నాకుండనివ్వండి. దానిపని వుంది."

ఆరోజుననే అతడు పార్టీ కేంద్ర కమిటీకి జాబు వ్రాసేడు. వైద్యంకోసం తిరగడంలో ప్రయోజనం ఏమీ లేదనీ, తన భార్య ఇక్కడే పనిచేస్తోంది కనక తానుకూడా మాస్కోలోనే వుండిపోతానని వ్రాసేడు. పార్టీని సహాయం కోరడం ఇదే ప్రథమం. పార్టీ అతని కోరికను అంగీకరించింది. మాస్కో సోవియట్ ఆయనకు యిల్లు చూపించింది. ఇంకెప్పుడూ అడుగు పెట్టకూడదనుకొంటూ పావెల్ హాస్పిటలు నుంచి లేచివచ్చేడు.

క్రోపాట్కిన్‌స్కాయాలోని ఒక పక్క వీధిలో పావెల్ బస. ఆ వీధి ప్రశాంతంగా వుంటుంది. ఇల్లుకూడా నిరాడంబరంగా వుంది. ఆ చిన్న యిల్లే అతనికి భవ్య ప్రాసాదం లా అనిపించింది. మధ్యలో అర్ధరాత్రి తెలివివచ్చినప్పుడు పావెల్ ఎంతో ఆశ్చర్యపడుతూంటాడు. హాస్పిటలుకు పోవలసిన అవసరం వుండదని నమ్మడం కష్టంగా వుంది అతనికి.

తాయా ఇప్పుడు పార్టీసభ్యురాలయింది. మంచి పని మంతురాలు. ఆమె జీవితం అంత సంతోషకరంగా లేకపో

యినా ఆమె ఫ్యాక్టరీలో చేరుమోసిన పనివాళ్ళల్లో ఒక స్థిగా లెక్క. పెద్ద వేషభాషలు ఎరగని ఆ పడుచుమీద తోడిపనివారి కెంతో ప్రేమా, అభిమానమూను. వా రా మెను ఫ్యాక్టరీలోని ప్రేడ్ యూనియన్ కమిటీకి ఎన్ను కున్నారు. మంచి బోల్షివిక్‌గా పరిణతిపొందుతున్న భార్యను చూచుకొన్న సంతోషంలో పావెల్ తన కష్టాలను మరిచి పోతున్నాడు.

* * *

ఒకనాడు బొజనోవా ఏదో పనిమీద మాస్కోవచ్చి కోర్చాగిన్‌ను చూడడానికి వచ్చింది. ఇద్దరూ చాలసేపు మాట్లాడుకొన్నారు. త్వరలోనే పార్టీసభ్యుల మధ్య పని చేయడానికి వస్తున్నానంటూ అతడెంతో ఉత్సాహపడ్డాడు.

పావెల్ తలలో నెరసినవెంట్రుకలు బొజనోవా కంట బడ్డాయి.

"నువ్వు చాలాబాధపడ్డావు. తెలుస్తూనేవుంది. కాని, నీ వుత్సాహం ఏమాత్రం తగ్గలేదు. అంతకన్న కావలసింది ఏముంది? గడచిన అయిదేళ్ళూ నువ్వొక లక్ష్యంతో సాధిక చేసేవు. ఆ సాధన గమ్యాన్ని చేరుకోనడానికై వుత్సాహ పడుతున్నావు. బాగుంది. ఏమిటి నీ పథకం?"

పావెల్ చిరునవ్వు నవ్వేడు.

"రేపు నా మిత్రులు ఒక స్టెన్సిల్, అట్ట తీసుకొస్తు న్నాడు. దాని సహాయంతో పంక్తిమీద పంక్తి పడకుండా వ్రాయొచ్చు. అటువంటిసాధనంఒకటి లేకపోతే నేను వ్రాయ

లేను. ఎంతో ఆలోచించగా, ఆలోచించగా ఆ ఉపాయం తట్టింది. అట్ట చివరిభాగం గట్టిగా వుంటుంది. కనుక నా చేతిలోని స్టెన్సిలు తిన్నగా నడిచిపోతుంది గాని, దారి తప్పడం జరగదు. ఏంవ్రాస్తున్నదీ చూడకుండా వ్రాయడం చాల కష్టమే. కాని, అసంభవం మాత్రం కాదు. ఒకమారు ప్రయత్నించి చూసేను. నాకు తెలుసు. దానికి అలవాటు పడాలంటే కొంతకాలం పడుతుంది. కాని, నెమ్మదిగా వ్రాయడానికి అలవాటు పడ్డాను. ప్రతిఅక్షరం ఎంతో ఆలోచించివ్రాయాలి. వ్రాసేను. ఆకష్ట ఫలితం సంతృప్తికరంగానే కనిపించింది.''

పావెల్ వ్రాత ప్రారంభించేడు.

కోటోవ్‌స్కీ– డివిజన్ వీరకృత్యాలను గురించి నవల వ్రాయాలని సంకల్పించేడు. ముందే దానికిపెట్టేపేరు మనస్సులో మెదిలింది : యోధసంతానం.

ఆతడు తనకాలాన్నంతనీ ఆ పుస్తకం వ్రాతకే వినియోగిస్తున్నాడు. నెమ్మదిగా ఒక్కొక్క పంక్తిచొప్పున పుటలు బయటపడ్డాయి. చుట్టూ వీంజరుగుతున్నా గమనించని నిష్ఠలో ఆతడు దానిని వ్రాస్తున్నాడు. కల్పితపాత్రలలో లీనమయిపోయి, వారి కష్టసుఖాలను పంచుకుంటూ ఆతడు వ్రాసుకుపోతున్నాడు. ఒక కళాఖండాన్ని సృష్టించేటందుకు రచయితలు పొందే బాధ, చికాకు ఆతడికి కనుభవమయ్యేయి. తాను ఎంతో రసాత్మకంగా వున్నాయనీ, మరచిపోలేమనీ అనుకున్న ఘట్టాలు కాగితంమీదికి ఎక్కేసరికి పేలవంగా కనిపించేయి.

తాను వ్రాసిన ప్రతిమాటా అతడు గుర్తుపెట్టుకోవాలి. చిన్న చప్పుడైతే అతని ఆలోచనాసూత్రం చటుక్కున తెగిపోతుంది. పని నిలిచిపోతుంది. కొడుకు తపనమానేసరికి తల్లికి ఎంతో భయం, ఆందోళనా కలుగుతున్నాయి.

ఒక్కొక్కప్పుడు పేజీలకు పేజీలు, ప్రకరణాలకు ప్రకరణాలు గట్టిగా వప్పచెప్పుతున్నట్లు చదివేవాడు. అటువంటి సమయంలో కొడుకును మతిపోవడంలేదుగదాయని తల్లి ఎంతో ఆందోళనపడేది. అతడు పనిచేసుకొంటున్నప్పుడు ఏమీ అనేదికాదు. కాని పనిపూర్తిచేసేక క్రిందపడివున్న కాగితాలను ఏరి బొత్తుపెట్టేటప్పుడు చిన్నగా అనేది:

"మరోపని చేయకూడదట్రా పాప్లూషా! ఇల్లా రోజంతా వ్రాస్తూకూర్చుంటే."

ఆమె భయాలు చూసి అతడు పకాలున నవ్వేడు. తనకు మతిపోలేదనీ భయపడవద్దనీ ఆశ్వాసించేవాడు.

* * *

పుస్తకంలో మూడు ప్రకరణాలు పూర్తిచేసేడు. వాటిని ఒడెస్సాలోవున్న తన సహాయోద్ధలకి పంపించి, వారి అభిప్రాయం తెలుపమన్నాడు. కొద్దిరోజులకే వారు అతని పనిని మెచ్చుకుంటూ జాబువ్రాసేరు. మెచ్చుకోలు వచ్చింది. కాని వ్రాతప్రతి రాలేదు. అది పోస్టులో ఎక్కడో గల్లంతు అయింది. ఆరునెలలు కష్టపడిచేసిన పని కొరగాకుండా పోయింది. అది ఎంతబాధ! తనవద్దరవున్న ఒక్కప్రతీ ఎందుకుపంపేనా అని తర్వాత అతడెంతో విచారపడ్డాడు. ఆ వార్త విన్నప్పుడు లెదెనేవ్ అతనిని కోప్పడ్డాడు.

"అంత అజాగ్రత్తగా ఎందుకున్నావంట'...సరేలే. ఏదో జరిగిపోయింది. అయిపోయినదానికి అనుకుని లాభం ఏమిటి? మళ్ళీ ప్రారంభించు."

"కాని, ఆరునెలల కష్టం నష్టపోయేను. రోజూ ఎనిమిదేసి గంటలు కొట్టుకున్నా. అబ్బ."

మిత్రుణ్ణి సముదాయించడానికి లెదెనేవ్ ఎంతో కష్టపడ్డాడు.

మళ్ళీ ప్రారంభించడంతప్ప ఏంచేస్తాడు? లెదెనేవ్ ఆతనికి కాగితాలు తెచ్చియిచ్చేడు. ప్రాతప్రతిని సైపు చేయించేటందుకు ఏర్పాట్లుచేసేడు. ఆరువారాలలో మొదటి ప్రకరణం పూర్తిఅయింది.

కోర్చాగిన్‌లున్న యింట్లోనే మరోవాటాలో అలజ్జెయీవ్‌ల కుటుంబం నివసిస్తూంది. ఆ యింటివాళ్ళ పెద్ద కొడుకు పేరు అలగ్జాండరు. కామ్‌సోమాల్ జిల్లాకమిటీలలో ఒకదాని కాతడు కార్యదర్శి. ఆతనికో చెల్లెలుంది. ఆమె పేరు గాల్యా. బహు చురుకైనది. పద్దెనిమిదేళ్ళ పడుచు. ఫ్యాక్టరీట్రైనింగ్ స్కూలులో చదువుకుంది. తనకు 'కార్యదర్శి' ప్రాతపని చూసిపెడుతుందేమో అడగమని పావెల్ తన తల్లిని గాల్యావద్దకు పంపేడు. ఆమె ఒకరోజున వచ్చింది. పావెల్ ఒక నవల వ్రాస్తున్నాడని విని చాల ఆనందపడింది.

"కామ్రేడ్ కోర్చాగిన్! నీకు సాయపడతా. వాటా కొంపల్లో ఆరోగ్యవిధు లనుసరించాలంటూ నాన్నగారికోసం సర్కులర్లు తయారుచేయడంకన్న యీ పని సరదాగా వుంటుంది."

ఆరోజుకంటి పావెల్ వ్రాత వెట్టింపువేగంతో నడిచింది. ఒకనెల పోయేక జరిగిన పని చూసుకుంటే ఆతనికే ఆశ్చర్యంవేసింది. గాల్యా ఉత్సాహంతో పనిచెయ్యడమూ, ఆమెకు ఆ పనిమెడ గల సానుభూతీ అతని కెంతో తోడ్పడ్డాయి. ఆమెచేతిలో కలం శాకితంమీద గరగరలాడుతూ పరుగెత్తి పోతూంది. వ్రాసిన భాగంలో వేదన్నా నచ్చిన ఘట్టంవస్తే దానిని ఒకటికిపదిసార్లు చదివేది. ఎంతో ఆనంద పడేది. పావెల్‌ను అభినందించేది. ఆ యింట్లో ఇతరులెవ్వరికీ ఆతనికృషి సఫలం అవుతుందనే ఆశలేదు. అబో కాలక్షేపంగా మాత్రమే భావిస్తున్నారు. ఆతనిమీద విశ్వాసం గలది ఒక్క గాల్యా మాత్రమే.

ఏదో పనిమీద పట్టణంవిడిచి పోయిన లెదెనేవ్ కొన్నాళ్ళకు తిరిగివచ్చేడు. పావెల్ వ్రాసినంత వరకు చూసేడు.

"పూర్తిచెయ్యి. నీ కృషి గట్టెక్కుతుంది. ఆనంద పడ గలుగుతావు. పార్టీ సభ్యులమధ్య నిలిచి పనిచెయ్యాలని నువ్వు కన్న కలలు త్వరలోనే సఫలం అవుతాయి. నిరాశ పడకు."

పావెల్ ఉత్సాహంచూసి ముసిలివాడు సంతృప్తితో వెళ్ళేడు.

గాల్యా ఒక్కరోజుకూడా మానకుండా వస్తూంది. మరపురాని గత జీవితఘట్టాలను పునరుస్మరింపచేస్తూ ఆమె చేతికలం కాగితాలమీద పరుగులు తీస్తూంది. ఏవేవో జ్ఞాపకాలతో ఉక్కిరిబిక్కిరయిపోతూ ఆతడు కూర్చుండిపోయి

నప్పుడు అతని కళ్ళకేసిచూస్తూ గాల్యా అతని మొహంలో పుడుతున్న ఆలోచనలను పసిగట్టడానికి ప్రయత్నిస్తూంటుంది. అంత నిర్లక్ష్యంగావున్న కుమార్లు ఏమీ చూడలేక పోవడం ఏమిటో అనుకొనేది

ప్రతిరోజూ పనంతా అయ్యేక ఆరోజున వ్రాసిన దానిని ఆమె అతనికి చదివి వినిపించేది. ఆతడెంతో శ్రద్ధగా విని కనుబొమ్మలు చిట్లించేవాడు.

"ఏం కామ్రేడ్ ! బాగానేవుందే ? బాగులేదా ?"

"లేదు. గాల్యా ! సచ్చలేదు."

తనకి నచ్చని భాగాలు మళ్ళీ తానే వ్రాసుకొనే వాడు. ఒక్కొక్కప్పుడు విసుగుపుట్టేది. స్టైన్నిలు పారేసే వాడు. జీవితమీద విసుగుపుట్టి కలం విరిచేసి గిరాటు వైట్టేవాడు.

పుస్తకం ముగియనస్తున్నకొద్దీ, ఏవేవో ఉద్రేకాలు ఉవ్వెత్తున తోసుకువచ్చేవి. ఎంతో విచారం కలిగేది. ప్రపంచంలో ఆనందం, ఆత్మీయత అనుభవించే అవకాశం తన కెందుకు లేకపోవాలని బాధకలిగేది. కాని, ఆ ఆవేశాలకు లోనవుతే ఫలితాలు మరీ పాడుగావుంటాయి.

ఫ్యాక్టరీనుంచి తాయా ఇంటికివచ్చేసరికి చాల పొద్దు పోతూంది. అప్పటికి అత డింకా పనిచేస్తూనే వుంటాడు. వచ్చి అత్తగారితో నాలుగుమాటలాడుతుంది. తమ సంభాషణ కొనసాగితే పావెల్ పని చెడుతుందని ఆమె భయం. అందుచేత నెమ్మదిగా పోయి పడుకుంటుంది.

* * *

ఎట్టకేలకు ఆఖరు ప్రకరణం వ్రాసేసాడు. కొన్ని రోజులు పడసగా వ్రాసిందంతా గాల్యా చదివి వినిపించింది.

పుస్తకం వ్రాత ప్రతిని లెనిన్‌గ్రాడ్ ప్రాంతీయ పార్టీ కమిటీ సాంస్కృతిక శాఖకు పంపుతారు. వాళ్ళకి నచ్చితే ప్రచురణ కర్తలు కిస్తారు... అప్పుడు...

ఆ ఆలోచనతోనే ఆతని హృదయం ఉద్విగ్నంలయింది. అదే నకమంగావుంటే మళ్ళీ కొత్తజీవితం ప్రారంభిస్తాడు. కొన్ని ఏళ్ళపాటు అవిశ్రాంతంగా కృషిచేసి సాధించిన జీవితం అది...

పుస్తకం భవిష్యత్తుతో పాటెల్ భవిష్యత్తూ తేలిపోతుంది. వ్రాత ప్రతిని వాళ్ళు తిరస్కరిస్తే దానితో ఆతని పని ఆఖరు. కొన్ని భాగాలు బాగులేవంటే వాటిని మళ్ళీ తిరగ వ్రాయొచ్చు.

అతనితల్లి వ్రాత ప్రతిని పార్శిలుగాకట్టి పోస్టుఆఫీసుకు పట్టుకెళ్ళింది. ఆనాటినుంచీ ఎంతో ఆతురతగా ఎదురుచూడడం ప్రారంభమయింది. పాటెల్ తన జీవితంలో ఎన్నడూ, ఏప్రత్తరంకోసమూ ఇంత ఆతురత చూపివుండలేదు. ప్రొద్దుటి టపా, సాయంకాలం టపా. మళ్ళా ప్రొద్దుటి టపా. కాని, లెనిన్‌గ్రాడ్‌నుంచి సమాధానం రాలేదు.

ప్రచురణకర్తలు మొకీభావం వహించడంతో ఇంక లాభంలేదనే అనిపిస్తూంది. రోజురోజుకీ నిరాశ పెచ్చు తూంది. పుస్తకం ఎందుకూ పనికిరాదనంటే తనబ్రతుకు వ్యర్థ మేనని పాటెల్‌కుకూడా అనిపించింది. ఆ ఆశాభంగాన్ని

ఆతడు భరించలేడు. అంతపని వ్యర్థమైతే ప్రతికి లాభం ఏమిటి?

అటువంటి సమయాలలో పార్కు-లో మిట్టగుర్తు వచ్చేది. ఆతని మనస్సులో ఒకే ఒక ప్రశ్న మెదులుతూంది.

ఈ ఉక్కు-బోనును విరగగొట్టి పార్టీ సభ్యులమధ్య నిల బడగలిగేటందుకై నా యావచ్ఛక్తి వినియోగించేనా?"

"చేసేను. చేయగలదంతా చేసేను."—అనుకొనే వాడు.

ఆ అనిశ్చితస్థితి దుర్భరమైపోయింది. మేరియా కొడుకు కంకె ఎక్కువగా లెనిన్‌గ్రాడ్ వృత్తరంకోసం ఎదురు చూస్తూంది. ఆమె ఒకరోజున పరుగెత్తుకువచ్చి శుభవార్త వినిపించింది.

"లెనిన్‌గ్రాడ్ నుంచి కెలిగామ్."

అది ప్రాంతీయకమిటీ పంపిన కెలిగ్రాం.

"నవల చాల బాగుంది. ప్రచురణ కిచ్చేం. అభివంద నలు."

ఆతని హృదయం ఎగిరి గంతేసింది. ఆతని కోరిక సఫల మయింది. ఉక్కు-బోనును విరిచేసేడు. నూతనాయుధం చేత బట్టి పార్టీ సభ్యులమధ్యవచ్చి నిలిచేడు.

★

ఇందులో వచ్చే కొన్నిమాటలు

అకార్డియన్ :

హార్మోనియంవంటి ఒక సంగీత సాధనం.

అటామన్ :

'పెద్ద' అని అర్థం. హెట్మన్, అని జర్మన్ ప్రాంతాల్లో పిలుస్తారు. కులపెద్దలు, జాతిపెద్దలు అటామన్లుగా పిలువబడతారు. తర్వాత రాష్ట్రాధికారులుకూడ ఈ పేరు ఉపయోగించారు.

ఈస్టర్ :

క్రీస్తు పునర్జన్మపొందిన రోజున జరుపుకొనే క్రైస్తవ పండుగ. ఏప్రియల్ మొదటివారంలో వచ్చే శుక్రవారం (Good Friday – గుడ్ ఫ్రైడే) తర్వాత వెంటనే వచ్చే ఆదివారం యీ పండుగ జరుపుకుంటారు.

కిలోమీటర్ :

రమారమి 5 ఫర్లాంగులు. వేయిమీటర్లు. మీటరు అంటే 39 అంగుళాల చిల్లర.

పార్టిజాన్ :

మామూలు జీవితం జరుపుకుంటూ కొన్ని సిద్ధాంతాల కోసమై ఆయుధాలు తీసుకొని అవసరం అయినప్పుడు యుద్ధాలలో పాల్గొనేటటువంటివారిని యీ పేరుతో పిలుస్తారు.

పెటూరా :

సోవియట్ విప్లవదినాళ్లలో యూక్రైన్ రాష్ట్రంలో చీఫ్ అటామన్‌గా తన్నుతాను ప్రకటించుకొన్న బూర్జువా జాతీయవాది.

పోగ్రోమ్ :

పుస్తకంలో పోగ్రామే అని ముద్రాపాటుసం జరిగింది. యూదులను హింసించేటందుకై జరిపించిన దారుణ చర్యలను పోగ్రోమ్ అనే పేరుతో వ్యవహరిస్తారు. యూరప్‌లో ఫ్యూడల్, బూర్జువా, ఫాసిస్టు ప్రభుత్వాలు ప్రజలదృష్టిని మళ్ళించేటందుకై ఒక క్రమపద్ధతిప్రకారం నడిపించేవారు.

బండిస్ట్ :

యూదుజాతి సోషలిస్టులు యీ పేరుతో పిలవబడే వారు. వీరు క్రమంగా బూర్జువా జాతీయవాద దృక్పథాన్ని అవలంబించి కమ్యూనిజాన్ని వ్యతిరేకించే స్థితికొచ్చేరు.

బోల్షివిక్ :

రష్యన్ సోషల్ డెమోక్రటిక్ లేబరుపార్టీ (మొట్ట మొదటిరోజుల్లో రష్యన్ కమ్యూనిస్టుపార్టీ రూపంయిది.) కార్యవర్గం కొన్ని సిద్ధాంతాలమీద అధికసంఖ్యాకులు అల్ప సంఖ్యాకులుగా ఓటుచేసింది. అందులో అధికసంఖ్యాకులని బోల్షివిక్ అన్నారు. అల్పసంఖ్యాకుల్ని మెన్షివిక్ అన్నారు. ఇవి పార్టీలో రెండు ధోరణులుగ స్థిరపడిపోయి చివరకు రెండుగా విడిపోయినాయి.

మెన్షివిక్ :

'బోల్షివిక్' అనేది చూడు.

రూబుల్ :

ఇదొక రష్యానాణెము. నూరు కోపెక్కులు ఒకరూబుల్.

రెడ్‌గార్డ్ :

రష్యాలో బోల్షివిక్ విప్లవం వచ్చిన మొట్టమొదటి రోజుల్లో ఫ్యాక్టరీలలోనూ, గ్రామాలలోనూ, పేటలలోనూ, ఆత్మరక్షణ దళాలు ఏర్పరచబడ్డాయి. ఈ దళాలను 'రెడ్ గార్డ్ దళాలు' అనేవారు. బోల్షివిక్‌లు ఏర్పరచిన యీ రెడ్ గార్డ్ దళాలకు పోటీగా స్వార్థప్రయోజనపరుల వర్గాలు కొన్ని దళాలను ఏర్పాటు చేసేరు. వాటిని వైట్‌గార్డ్ దళాలు అంటారు. రెడ్‌గార్డ్ దళాలే క్రమంగా ఎర్రసైన్యంగా మారాయి.

వెర్ష్ట్ :

రష్యన్ దీర్ఘమానం. 3500 అడుగుల పొడుగు, లేక ఇంగ్లీషు మైలులో రమారమి 2 వంతులు.

వైట్‌గార్డ్ :

రెడ్‌గార్డ్ చూడు.

సామోగా :

వంటసారా.

సామోవర్:

మన యిళ్ళలో నీళ్ళు కాచుకునేటందుకై ఉపయోగించే బాయిలర్ మాదిరిగా ఉంటుంది. దీనిని రష్యనులు టీ కాచుకొనేటందు కుపయోగిస్తారు.

సెర్వోజికా :

"క" అనే అక్షరంతో చేర్చి సెర్వోజికా, మిషాక్, పాషాక్, అని ముద్దుగా పిలవడంలో ఉపయోగిస్తారు. సంస్కృతంలో "స్వాధ్యేకేప్" అనేదానికి యిది సరిగా సరిపడుతుంది.

సోషలిస్ట్ రివల్యూషనరీ :

ఇదొక బూర్జువా జాతీయవాద పార్టీ. హెచ్చుగా యూక్రెన్‌కు పరిమితం. స్వతంత్రకోసక్ రాష్ట్రం అనే నివాదం యిచ్చి వీరు బోల్షివిక్ విప్లవాన్ని ప్రతిఘటించారు.

★